సమావేశము - VIII
రెండవ విడత సమాగమం
వాల్యూం - I
నెం. 5

వెల : రూ. 209-00
12 మార్చి, 2022
శనివారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	సభా సమక్షంలో ఉంచే పత్రం	...	24
3.	ప్రభుత్వ బిల్లులు :	...	24
	(1) 2022, తెలంగాణ కోశ బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు		
	(2) 2022, తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు		
4.	వాయిదా ప్రతిపాదన	...	30
5.	2022-2023 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెట్)	...	31

(a) 2022-2023 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై మూడవ రోజు ఓటింగ్

1. విద్యా శాఖ
2. క్రీడలు మరియు యువజన సేవలు
3. పర్యాటక, కళలు మరియు సంస్కృతి
4. వైద్య, ఆరోగ్య శాఖ
5. పురపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ
6. కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ
7. దేవాదాయ శాఖ
8. అటవీ శాఖ

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము – రెండవ విడత సమాగమం – ఐదవ రోజు)

శనివారం, మార్చి 12, 2022

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

ప్రశ్నోత్తరాలు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సభ్యులందరికీ మనవి, క్వశ్చన్స్ అడిగేటప్పుడు సూటిగా అడగండి. మంత్రులు కూడా జవాబులు సూటిగా చెప్పండి. గంటన్నర లోపల పది క్వశ్చన్స్ అయిపోవాలి, బిజినెస్ నడవాలి, అందరికీ అవకాశం ఇవ్వాలి కాబట్టి దయచేసి అందరూ సహకరించండి. క్వశ్చన్ నెం.991

చేపల పెంపకానికి ప్రోత్సాహం

ప్రశ్న నెం.991 (13) సర్వశ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బాలకిషన్ రసమయి, శ్రీమతి గొంగిడి సునీత, శ్రీ ముఠా గోపాల్, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో భారీ ఎత్తున చేపల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, గత నాలుగు సంవత్సరాలలో మత్స్యకారుల సామాజిక వర్గానికి సరఫరా చేసిన చేప పిల్లల పరిమాణం ఎంత; సాధించిన చేపల ఉత్పత్తి ఎంత;

ఇ) మత్స్యకారులకు, మత్స్యకార సొసైటీలకు సమకూర్చిన మార్కెటింగ్ సౌకర్యాల వివరాలు ఏమిటి;

ఈ) రహదారులపై చేపల ఔట్‌లెట్స్‌ను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ఉందా; అయితే ఆ వివరాలేమిటి;

ఉ) మత్స్యకారుల సామాజిక వర్గ సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్):-

అ) అవునండీ. రాష్ట్రంలో భారీ ఎత్తున ప్రభుత్వం చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, రాష్ట్రంలో చేపల ఉత్పత్తిని పెంచడానికి, మత్స్యకారుల జీవనోపాధిని పెంచడానికి 100 శాతం గ్రాంటుతో చేప పిల్లల, రొయ్య పిల్లల నిల్వను చేపట్టడమయింది.

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనసభ ప్రశ్న నెం.991 (బి) ఖండానికి వివరణ

గత నాలుగు సంవత్సరాలలో సరఫరా చేసిన చేప విత్తనం, రొయ్య పిల్లల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

I చేప :-

సంవత్సరం	జలవనరుల సంఖ్య	చేప విత్తనాల వ్యయం (రూ.కోట్లలో)	నిల్వచేసిన చేప పిల్లలు (రూ.కోట్లలో)	మెట్రిక్ టన్నులలో చేపల ఉత్పత్తి (8-10 నెలల తర్వాత)	ఉత్పత్తి చేసిన చేపల విలువ (రూ.కోట్లలో)
2017-18	11,067	44.6	51.08	2,62,252	1993.11
2018-19	10,776	2.95	49.15	2,84,211	2358.95
2019-20	15,715	46.63	64.08	2,99,869	2,698.82
2020-21	18,335	51.80	68.52	3,37,117	4844.67
2021-22	23,263	77.49	76.75	--	--

II రొయ్య :-

సంవత్సరం	జలవనరుల సంఖ్య	రొయ్య పిల్లలు వ్యయం (రూ.కోట్లలో)	నిల్వచేసిన రొయ్య పిల్లలు (రూ.కోట్లలో)	మెట్రిక్ టన్నులలో చేపల ఉత్పత్తి (6 నెలల తర్వాత)	ఉత్పత్తి చేసిన రొయ్య విలువ (రూ.కోట్లలో)
2017-18	11	1.38	1.08	7,783	171.23
2018-19	24	6.27	3.19	9,998	234.95
2019-20	70	6.39	3.42	10,453	261.33
2020-21	93	8.61	4.01	11,734	381.18
2021-22	275	20.85	8.019	--	--

ఇ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనసభ ప్రశ్న నెం.991 (సి) ఖండానికి వివరణ :

ఏకీకృత మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకం క్రింద రూ.152.50 కోట్ల వ్యయంతో 3 టోకు-కం-చిల్లర మార్కెట్లను మంజూరు చేయడమయింది. సిద్ధిపేట జిల్లా, జగిత్యాల జిల్లాలోని ధర్మపురిలో చేపల మార్కెట్లు పూర్తి అయ్యాయి, నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట (గ్రామం, మండలం),

కామారెడ్డి జిల్లా, బాన్సువాడ మండలం, బోర్లమ్ గ్రామం, మాచారెడ్డి (గ్రామం, మండలం)లో రిటైల్ మార్కెట్లు కొనసాగుతున్నాయి.

తదుపరి, చేపల విక్రయం కోసం సొసైటీలకు చెందిన సభ్యులకు వాహనాలను ఇవ్వడమయింది. ఆ వివరాలు దిగువ పేర్కొనడమయింది.

వరుస సంఖ్య	అంశం	మంజూరైన యూనిట్ల మొత్తం	ఖర్చు చేసిన (లక్షలలో)
1.	మోపెడ్‌తో విక్రయ యూనిట్	58,229	29715.00
2.	లగేజి ఆటోతో విక్రయ యూనిట్	2,973	14701.00
3.	సంచార చేపల ఔట్‌లెట్	844	7197.00
4.	పారిశుద్ధ్య రవాణా వాహనాలు	111	1107.00
5.	ఇన్సులేటెడ్ ట్రక్కులు	17	341.00
	మొత్తం :	62,177	53061.00

బేగంబజార్, కూకట్‌పల్లి, మల్లాపూర్, చిలకలగూడ వద్ద రూ.2.25 కోట్ల యూనిట్ వ్యయంతో జిహెచ్‌ఎంసి పరిధిలో 4 టోకు-కం-చిల్లర మార్కెట్లను న్యూఢిల్లీలోని జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి బోర్డు (ఎన్‌ఎఫ్‌డిబి) మంజూరు చేసింది. ఇందులో 3 మార్కెట్లు పూర్తి అయ్యాయి, భూ సమస్య కారణంగా చిలకలగూడ మార్కెట్ ప్రారంభం కాలేదు.

జిహెచ్‌ఎంసి పరిధిలోని నిరుద్యోగ మహిళలకు 64 సంచార చేపల చిల్లర ఔట్‌లెట్స్ (ఎంఎఫ్‌ఆర్‌ఓ)ను జిల్లాలలో 62 ఔట్‌లెట్స్‌ను రూ.10.00 లక్షల యూనిట్ వ్యయంతో సరఫరా చేయడమయింది. జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి బోర్డు, రాష్ట్రప్రభుత్వ ఆర్థిక సహాయంతో 60 శాతం సబ్సిడీని ఇవ్వడమయింది.

ఈ) లేదండీ.

ఉ) **మత్స్యకారులకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను అమలుపరచడం:-** శాఖతో నమోదు చేసుకున్న మత్స్యకారులందరు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ క్రింద వర్తింపు అవుతారు. రూ.97,60,435/- మొత్తంతో 3,36,799 మంది మత్స్యకారులకు 60:40 దామాషాపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రూ.72.44/-ల ప్రీమియం మొత్తాన్ని చెల్లించడమవుతున్నది. 2021-22 నుండి పిఎంఎంఎస్‌వై క్రింద "మత్స్యకారులకు బీమా పథకం అమలు కోసం జాతీయ మత్స్య పరిశ్రమ అభివృద్ధి బోర్డు (ఎన్‌ఎఫ్‌డిబి)" ను ఒక నోడల్ ఏజెన్సీగా కేంద్ర ప్రభుత్వం నియమించింది.

పొదుపు-కం-సహాయం :- ఈ పథకం క్రింద, జీవనోపాధి సహాయం, పొదుపు అలవాటును అలవర్చుకోవడానికి చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారుల లైసెన్సులకు ఆర్థిక సహాయం సమకూర్చడమయింది. 9 నెలల కాలపరిధిలో రూ.1500/-లను మత్స్యకారులు పొదుపు చేస్తే రాష్ట్రప్రభుత్వం రూ.3000/-లను సమకూర్చుతుంది. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు రూ.4500/-ల మొత్తాన్ని చెల్లించడమవుతుంది.

శ్రీ ఎ. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, గత చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నీలి విప్లవం చాలా జోరు మీద ఉన్నది. గతంలో విజయవాడ, వైజాగ్ లేదా ఇతర ప్రాంతాల నుండి చేపల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్య మంత్రి కేసీఆర్ గారు ప్రత్యేక దృష్టిపెట్టడం వల్ల, గౌరవ మంత్రి

శ్రీనివాస్ యాదవ్ గారు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ వేల కోట్ల చేప విత్తనాలను చెరువులకు అందజేయడం జరిగింది. తద్వారా ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రవ్యాప్తంగా మిషన్ కాకతీయ ద్వారా అభివృద్ధి చేసిన చెరువులలో ఈ చేప పిల్లలు పంపిణీ చేయడం వల్ల బ్రహ్మాండంగా వేల, లక్షల మందికి ఉపాధి జరుగుతోంది. ప్రతిపక్షాలు గతంలో అధికారంలో ఉన్నప్పుడు బెస్తోళ్లు, గోండ్లు, ముదిరాజ్‌ల గురించి మాట్లాడితే, వాళ్లెవరు అనేది. వాళ్లకు వాళ్ల పేర్లు కూడా తెలియని పరిస్థితుల్లో ఉండేది. అటువంటిది ఈనాడు బ్రహ్మాండంగా బ్లూ రెవల్యూషన్ వచ్చింది. దీనికోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించడం జరిగింది. మా నియోజకవర్గంలో దాదాపుగా 18 ముంపు గ్రామాలు ఎస్ఆర్ఎస్‌పిలో మునిగిపోయాయి. ఆ ప్రాంతాల్లో బెస్తోల్లు, గంగపుత్రులు, ముదిరాజ్‌లు ఉన్నారు. వారి చెరువులను మత్స్య సొసైటీల క్రింద ప్రభుత్వం గుర్తించడం లేదు. కాబట్టి ఆ చెరువులను కూడా మత్స్య సొసైటీల క్రింద గుర్తించి, ఆ చెరువులకు కూడా చేప పిల్లలు పంపిణీ చేయాలని కోరుతున్నాను. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బ్రహ్మాండంగా ఎక్కడికి వెళ్లినా వరి కనబడినట్లే, అదేవిధంగా ఏ ఊరికి వెళ్లినా గాని చేపలు కనబడుతున్నాయి. ఈనాడు ప్రతిపక్ష నాయకులు కూడా గ్రామాల్లోకి వెళ్లినప్పుడు చికెన్‌తో కాకుండా చేపలతో పార్టీ ఇస్తున్నారు. అంత గొప్పగా ఉంది.

(మైక్ కట్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీవన్ రెడ్డి గారూ, ఇంకా వేరే క్వశ్చన్స్ ఉన్నాయి కాబట్టి ప్రశ్న సూటిగా అడగండి.

శ్రీ ఎ. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, 56 సెకన్లలో పూర్తి చేస్తాను. చేప విత్తనాల పంపిణీ కోసం పభుత్వం రూ.1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఈ డబ్బులతో గతంలో కంటే ఎన్ని కోట్ల చేప విత్తనాలను పెంచుతున్నారు?

10.10 ఉ. **శ్రీ రసమయి బాలకిషన్** :- అధ్యక్షా, ముఖ్యంగా సమైక్యాంధ్రలో పూర్తిగా నిరాదరణకు గురైన చెరువుల పరిస్థితిని మనం చూశాము. మేమే చాలా సందర్భాలలో తెలంగాణ ధూం ధాంలు చేసేటప్పుడు చెరువు కుంటల్లోన చేపలేమైపాయె, జాలు చూద్దామంటే జాడలే కరువాయె, నాసుపట్టే బావిలో ఎవరన్నా నాపరాల్లు తేలరా అని కన్నీళ్ల మీద కయి కట్టుకొని చెరువుల దు:ఖాన్ని వెళ్లగక్కిన సందర్భాన్ని మీరు అనేక వేదికల మీద మా పాటల ద్వారా విన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు మిషన్ కాకతీయ ద్వారా వేలాది చెరువులలో పూడికలను తీయించడంతోబాటుగా సకాలంలోనే కాళేశ్వరం లాంటి ఒక చారిత్రాత్మకమైన ప్రాజెక్టును పూర్తిచేసి, నేడు తెలంగాణ రాష్ట్రంలో 365 రోజులు ఎల్లకాలం అలుగెల్లిపారే చెరువులను మన కండ్ల ముందు ఆవిష్కరింప చేసిన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ అంటేనే చేపలు ఉత్పత్తి చేసే ఒక గొప్ప రాష్ట్రంగా చెప్పవచ్చు. గౌరవ మంత్రిగారికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉచిత చేపల పెంపకం అనగానే ప్రభుత్వం కోట్లాది చేప పిల్లలను తీసుకొచ్చి చెరువుల్లో వేసినప్పుడు కొంతమంది అది చూసి ఓర్వలేనివాళ్లు చేపల మీద కూడా ఒక నాసిరకం చేపలను ఉత్పత్తి చేస్తున్నారన్న అపవాదు రావడం వలన మంత్రిగారే స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నాణ్యమైన చేపలను తీసుకొచ్చి కోట్లాది చెరువుల్లో స్వయంగా వారే వదిలినందుకు గౌరవ మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా మానకొండూరు పూర్తి స్థాయి నిండైన ప్రాజెక్టులు కలిగిన నియోజకవర్గమని తెలియజేస్తున్నాను. ఒకవైపు మిడ్‌మానేరు, మరొకవైపు లోయర్ మానేరు అలాగే తోటపల్లి రిజర్వాయర్, అన్నపూర్ణ రిజర్వాయర్ లాంటివి పూర్తి స్థాయిలో 365 రోజులు బాగా నీళ్లు ఉన్న ప్రాజెక్టులు కాబట్టి మా ప్రాజెక్టులలో చేపల విషయంలో స్వయంగా మంత్రిగారిని తోటపల్లికి తీసుకెళ్లాము. వారు అన్నపూర్ణ ప్రాజెక్టుకు వచ్చి స్వయంగా చేపలను వదిలినప్పుడు ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రసమయి గారూ, ప్రశ్నను అడగండి. పదిమంది సభ్యులకు అవకాశం ఇవ్వాలి. నేను ముందు నుంచి సూటిగా ప్రశ్నను అడగమని చెబుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్:- అధ్యక్షా, చెరువుకు, చేపకు మధ్య ఉన్న చుట్టరికం గురించి చెబుతున్నాను. మా

మంత్రిగారు చేసిన రెండు, మూడు పనుల గురించి చెబుతున్నాను. మంత్రిగారు ఎదురుగానే ఉన్నారు. మళ్లీ మళ్లీ మేము చేపల మీద మాట్లాడలేము కదా. మంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు కొత్తగా కొన్ని మార్కెట్లను ఏర్పాటు చేయాలని అడిగాము. అత్యధికంగా ముదిరాజ్‌లు, బెస్తలు, గంగపుత్రులు కలిగిన నియోజకవర్గం నాది. సుమారు ముప్పై వేల మంది ఓటర్లతోపాటుగా అత్యధిక కుటుంబాలు ఉన్నాయి. మా నియోజకవర్గానికి ఆరు మినీ చేపల మార్కెట్లను అడగ్గానే ఇచ్చినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. లోయర్ మానేరు రాజీవ్ రహదారికి ఒకవైపు అలాగే హన్మకొండ నుంచి వచ్చే జాతీయ రహదారికి హబ్‌గా లోయర్ మానేరు ఉంటుందనేది మీకు కూడా తెలుసు. అది కరీంనగర్‌కు చాలా దగ్గరగా ఉన్న ప్రదేశం. అక్కడ ఎక్కువగా చేపలను పట్టే మత్స్యకార్మికులు అంటే చుట్టుప్రక్కల ఉన్న అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చి మిడ్‌మానేరులో చేపలు పట్టి అమ్ముకుంటుంటారు. అలాంటి చేపలు అమ్ముకునే వారందరి గురించి .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- గొంగిడి సునీత గారూ......

శ్రీమతి గొంగిడి సునీత :- అధ్యక్షా, సూటిగా ప్రశ్నలు అడుగుతాను.

శ్రీ రసమయి బాలకిషన్ :- అధ్యక్షా,మీరు అసలు విషయాన్ని చెప్పే ముందు మైకును కట్ చేస్తే క్వశ్చన్‌ను మాకు ఇవ్వడం ఎందుకు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- గంటన్నరలో పదిమంది సభ్యులకు అవకాశం ఇవ్వాలి.

శ్రీ రసమయి బాలకిషన్:- రెండు విషయాలను మంత్రిగారిని అడగకపోతే మేము క్వశ్చన్ వేసి ఏం లాభం? మా నియోజకవర్గానికి వెళ్లినప్పుడు మంత్రిగారిని ఏమి అడిగావని మమ్మల్ని ప్రజలు అడుగుతారు. అలాంటప్పుడు మాకు క్వశ్చన్ ఇవ్వకండి. మీరు ఒక్కరికే అవకాశం ఇవ్వండి. వాళ్లకే సమాధానం చెప్పుకోండి. మమ్మల్ని అడగనివ్వకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- త్వరగా ముగించండి.

శ్రీ రసమయి బాలకిషన్ :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. మా మానకొండూరు నియోజకవర్గంలో ఎక్కువగా ముదిరాజ్‌లు, బెస్తలు, గంగపుత్రులు కలిగిన నియోజకవర్గం. మంత్రిగారికి నేను క్వశ్చనే వేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ రసమయి బాలకిషన్:- అధ్యక్షా, మాకు మామూలుగా మాట్లాడే అవకాశం రాదు. క్వశ్చన్ అవర్‌లో అయినా మాట్లాడే అవకాశం రానివ్వకుండా ఉంటే ఎట్లా? గౌరవ మంత్రిగారిని నేను రిక్వెస్ట్ చేసేదేమంటే లోయర్ మానేరు అనేది పూర్తిగా మత్స్య కార్మికులు కలిగిన ప్రాంతం. వారు కూడా ఆ ప్రాంతానికి వచ్చారు. క్యాంపు ఆఫీసుకు కూడా వచ్చారు, కట్టమీదకి వెళ్లి స్వయంగా చేపలను వదిలారు. గతంలో కూడా వారిని అడిగిందేమిటంటే ఒక ఆధునిక కోల్డ్ స్టోరేజ్‌ను కలిగిన మంచి మార్కెట్‌ను మాకు ఇచ్చినట్లయితే బాగా ఉత్పత్తి చేసుకోవచ్చు. మాకు కరీంనగర్ చాలా దగ్గరగా ఉంటుంది. మరొక విషయమేమంటే కరీంనగర్ నుంచి హైదరాబాదు చాలా దగ్గర ఉంటుంది. రెండు గంటల్లో చేపలను హైదరాబాద్‌కు తీసుకొని రావచ్చును. తప్పకుండా మాకు పూర్తి స్థాయి ఆధునీకరణమైన కోల్డ్ స్టోరేజ్ మార్కెట్‌ను ఇవ్వాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా చాలామంది యువకులు వాహనాలు కావాలని అడిగారు. ఎందుకంటే చాలామంది చేపల ద్వారా ఉపాధి పొందుతున్నారు కాబట్టి మత్స్య కార్మికులకు వాహన సౌకర్యం ఇంకా ఎక్కువగా పెంచమని అడగడం జరిగింది. మొబైల్ మార్కెట్‌ల ద్వారా చేపలు ప్రొద్దున సమయంలో అమ్ముకొని, సాయంత్రం ఫ్రై చేసి అమ్ముకునే విధంగా వాహనాల మంజూరు కోసం చాలా మంది దరఖాస్తులు ఇచ్చారు కాబట్టి వాటి సంఖ్యను కూడా పెంచమని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడు కేవలం మత్స్యకార్మికుల వరకు ప్రభుత్వం చేపలను ఉచితంగా అందిస్తున్నది. ఎందుకంటే అందరికీ నీటి సౌకర్యం ఉన్నది కాబట్టి ఇతర కులాల వాళ్లు కూడా ఎవరైనా ఫిష్ ప్లాంట్లు పెట్టుకొని చేపలను పెంచుకుంటామంటే వాళ్లకు కూడా

ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేసే అవకాశం ఉన్నదా అనేది మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత :- అధ్యక్షా, నేరుగా ప్రశ్నను మాత్రమే అడుగుతాను. గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో కొత్త పథకాన్ని అంటే నేత కళాకారులకు ఎలాగైతే థ్రిఫ్ట్ పథకమున్నదో మత్స్యకారులకు కూడా ఒక పథకం గురించి పరిచయం చేశారు. వారికి నా సూటి ప్రశ్న ఏమంటే ఈ పథకాన్ని పరిచయం చేయడంలో కానీ, ప్రచారం చేయడంలో కానీ, ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అడుగుతున్నాను. రెండవది గతంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు లేకుండెను. ఇప్పుడు బ్రహ్మాండంగా చెరువులు, కుంటలు బాగా అభివృద్ధి చెంది మత్స్య సంపద కూడా బాగా పెరుగుతున్నది. కానీ గతంలో పది చెరువులకో లేకుంటే ఒక మండల పరిధి అంతా కలిసి ఒకటే సొసైటీగా ఉండేది. ఇప్పుడు ఎక్కడికక్కడ మత్స్యకారులు వాళ్ల వాళ్ల గ్రామాల్లో రెండు చెరువులు ఉన్నా, ఒక్క చెరువు ఉన్నా మేమే సొసైటీగా ఫామ్ చేద్దామంటే మాకు అవకాశం ఇవ్వడం లేదనే మాటను చెబుతున్నారు. ఎక్కడివాళ్లకు అక్కడ ఎంప్లాయ్‌మెంట్ దొరికే విధంగా కొత్త సొసైటీలను ప్రోత్సహిస్తున్నారా, లేదా? లేదంటే తప్పకుండా కొత్త సొసైటీలకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. కొత్తగా సొసైటీలు ఏర్పడిన వారికి కూడా థ్రిఫ్ట్ పథకం లాంటిది ఏదైతే మంత్రిగారు కొత్త పథకం గురించి చెప్పారో ఆ పథకం వారికి కూడా వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ముఠా గోపాల్ :- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని ఒక ప్రశ్నను అడుగుతున్నాను. గత నాలుగు సంవత్సరాల నుంచి రిజర్వాయర్‌లో వేసిన రొయ్యపిల్లల క్వాంటిటీ తెలుపగలరా? తెలంగాణ జిల్లాల్లో ప్రతి సంవత్సరం ప్రభుత్వం, ప్రైవేటు వాళ్లు ఎన్ని టన్నుల చేపలు, రొయ్యలు ఉత్పత్తి చేస్తున్నారనే వివరాలు తెలపాలని కోరుతున్నారు. తెలంగాణలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగినందున చేపల రేటు తగ్గిపోయింది కాబట్టి వీటిని ఎగుమతి చేసుకోవడానికి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్ని హోల్‌సేల్ మార్కెట్లు ఉన్నాయి. చేపల ఉత్పత్తికి సరిపడా హోల్‌సేల్ మార్కెట్లకు వివరణ, గిట్టుబాటు ధర పెరగడానికి ఎన్ని మార్కెట్లను ఏర్పరిచారు. ఈనాడు తెలంగాణ రాష్ట్రంలోని ఎన్ని జిల్లాల్లో మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నారో ఆ వివరాలు కూడా తెలపాలని కోరుతున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య :- అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాల్లో బెస్త వాళ్లు ఉన్నారు. అలాగే ఎస్టీ వాళ్లు కూడా ఉన్నారు. సొసైటీ చేసిన వ్యక్తులు అక్కడ ఎస్టీ వాళ్లకు అవకాశం ఇవ్వడం లేదనే కారణంతో ఎస్టీ వాళ్లకు, బెస్త వాళ్లకు అంటే రెండు గ్రూపులకు కొట్లాటలు అవుతున్నాయి. మా దగ్గర కాస్‌పేట్ మండలం, ధర్మారావుపేట గ్రామంలో చాలా పెద్దఎత్తున గొడవలు జరుగుతున్నాయి. పోలీసు ప్రొటెక్షన్ కూడా పెట్టాల్సి వస్తుంది. గతంలో సోదరి సునీతగారు చెప్పినట్లు చాలా సంవత్సరాల క్రితం మండలానికి ఒకటే సొసైటీ ఉండేది. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచితంగా చేపలను చెరువుల్లో వేయడం, చెరువులను మరమత్తు చేసుకోవడం, ప్రాజెక్టులను కట్టుకోవడం వల్ల గ్రామాల్లో ఉన్న ముదిరాజ్‌లు, బెస్తలు, గంగపుత్రులు వీళ్లిద్దరు ఎక్కడికక్కడ సొసైటీలు కావాలి లేదంటే మెంబర్‌షిప్ కావాలని కోరుతున్నారు. గతంలో మండలంలో పెట్టిన సొసైటీ వాళ్లు మెంబర్‌షిప్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. దయచేసి మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఇప్పుడు కొత్తగా ఎక్కడి గ్రామాలకు, ఎక్కడి చెరువులకు సంబంధించి అక్కడే కొత్త సొసైటీలు ఇచ్చే అవకాశం ఏమైనా ఉన్నదా అంటే అలా ఇచ్చే అవకాశం లేదు కాబట్టి మేము ఇవ్వలేమని జిల్లా అధికారులు చెబుతున్నారు. దయచేసి దీనిపై వివరణ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

10.20 ఉ. **శ్రీ సండ్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, గౌరవ మంత్రి గారికి రెండు ప్రశ్నలు. ఒకటి గతంలో కుల వృత్తుల ఆధారంగా సొసైటీలకు కూడా కొన్ని చెరువులను కేటాయించే వారు. కానీ ఇప్పుడు ఆ జి.ఓను సవరించాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లుగా తెలిసింది. నా నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో కేవలం ఎస్.సిలు, ముదిరాజులే ఉన్నారు. అలాంటి చోట్ల ఏ రకమైన పాలసీని అవలంభిస్తున్నారనేది చెప్పాలని కోరుతున్నాను.

రెండవది .. కొన్ని చేపల చెరువులకు సంబంధించిన సొసైటీలకు ఎన్నికలు జరుపక సభ్యుల మధ్యన ఘర్షణ జరుగుతున్నది. మా దగ్గర బేతిపల్లి అనే గ్రామంలో సభ్యుల మధ్యన ఐక్యత లేక అక్కడి చెరువులోని చేపలు సుమారు 15 నుంచి 20 కేజీల బరువు పెరిగాయి. ఇటువంటి చోట తక్షణమే ఎన్నికలు జరిపించే విధానాన్ని పరిశీలించాలి. ఇప్పుడు మన రాష్ట్రంలో విపరీతంగా మత్స్య సంపద పెరిగింది. మా దగ్గర లంకాసాగర్, బేతిపల్లిలో మేజర్ చెరువులు ఉన్నాయి. కాబట్టి కల్లూరు, సత్తుపల్లిలో ఫిష్‌మార్కెట్ల ఏర్పాటు గురించి తమరు గతంలోనే హామీ ఇచ్చారు. కల్లూరు మండలంలోని అన్ని గ్రామాలలో పెద్దపెద్ద చెరువులున్నందున కల్లూరు, సత్తుపల్లిలో అధునాతన ఫిష్‌మార్కెట్లను మంజూరు చేయాలని కోరుతూ, ఆగిపోయిన సొసైటీలకు ఎన్నికలు జరిపి వివాదాలు లేకుండా చేయాలని తమరి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోడెం వీరయ్య:- అధ్యక్షా, నా నియోజకవర్గం మొత్తం గోదావరి పరీవాహక ప్రాంతం కాబట్టి మా ప్రాంతంలో చేపల సంపద ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం మాకు తాళిపేరు ప్రాజెక్టు ఒకటే, రెండవది పాలెం వాగు వెంకటాపురంలో ఉన్నది. ఇంకా చిన్న చిన్న చెరువులు కూడా చాలా ఉన్నాయి. కాబట్టి మా దగ్గర ఉండే గిరిజనులు, మత్స్యకారులందరికీ సొసైటీలు చేసి, అందరూ వారికి అందుబాటులో ఉండే చెరువులలో చేపలు వేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి గారు, రసమయి బాలకిషన్ గారు, సునీత గారు, దుర్గం చిన్నయ్య గారు, ముఠా గోపాల్ గారు, సండ్ర వెంకట వీరయ్య గారు, పోడెం వీరయ్య గార్లు ప్రశ్నకు సంబంధించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి, కుల వృత్తుల మీద ఆధారపడి జీవనం కొనసాగించే వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి సభ్యులందరికీ తెలుసు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యకారులు ఉన్నారని మర్చిపోయిన పరిస్థితులు గతంలో ఉండేవి. కానీ మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక ఉద్యమ నాయకుడు అయినందున గ్రామాల పరిస్థితులను మరియు గ్రామాలలో ఉండే వివిధ వర్గాలను ఏ విధంగా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారిని ఆదుకోవాలనే సంకల్పంతో బ్రహ్మాండంగా మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవడంతోబాటు ఇరిగేషన్ ప్రాజక్టులను కూడా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 365 రోజులు చెరువులు, కుంటల్లో నీళ్లు ఉంటున్నాయి. ముఖ్యమంత్రి గారు ఇదే సభలో చెప్పిందేమిటంటే అది రిజర్వాయర్ అయినా చెరువులైనా, కుంటలైనా ఎక్కడ చెరువులుంటే అక్కడ చేపలుండాలనేది వారి గొప్ప సంకల్పం. ఈ చేపల పెంపకానికి సంబంధించి మొదటి విడతగా 598 చెరువులను తీసుకొని పెట్టుబడి పెట్టింది 7 కోట్లా 78 లక్షల రూపాయలు. కానీ ఈరోజు ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు 23 వేలా 263 చెరువులకు సంవత్సరానికి 77.47 కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నాము. ఇవి కాకుండా IFDS ద్వారా మత్స్యకారులకు కేవలం సీడ్ ఇస్తే సరిపోదు ట్రాన్స్‌పోర్టేషన్ కూడా ఇవ్వాలనే ఉద్దేశంతో వెయ్యి కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. అయితే చేపల సంపద కూడా బ్రహ్మాండంగా పెరిగి ఈ దేశానికే ఆదర్శంగా ఉండే విధంగా తయారయిందని కేంద్ర ప్రభుత్వం కూడా ఈ మధ్య పార్లమెంటులో చెప్పడంతోబాటు మన రాష్ట్రానికి అనేక రకాల అవార్డులు కూడా వచ్చాయి.

37 లక్షల మంది ఈ చేపల మీద ఆధారపడి బ్రతుకున్నారు. ఇన్‌డైరెక్టుగా కొన్ని లక్షల కుటుంబాలు కూడా ఆధారపడి ఉన్నాయి. ఇన్ని కార్యక్రమాలు చేసినప్పుడు రొయ్యల పెంపకాన్ని కూడా అసలు చేసుకుంటే బాగుంటుందనే ఉద్దేశంతో ఆ కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టడం జరిగింది. రొయ్యల పెంపకం కూడా బ్రహ్మాండంగా ముందుకెళుతున్న తరుణంలో ఇంకా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఇప్పటివరకు 150 మొబైల్ వాహనాలను అందుబాటులో ఉచండం వలన లైవ్ ఫిష్‌గాని, ఫ్రైడ్ ఫిష్ గాని అందుబాటులో ఉంటున్న విషయాన్ని సభ్యులకు తెలియజేస్తున్నాను. డాక్టర్లు కూడా చేపలు తింటే

ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నందున ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా చేపలకు డిమాండ్ పెరుగుతున్న సందర్భంలో ఎన్‌రోల్‌మెంటు జరగాలి, సొసైటీల సంఖ్య కూడా పెరగాలనే ఆలోచన ప్రభుత్వానికి కూడా ఉన్నది. ఎందుకంటే రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాం కాబట్టి పాత పద్ధతిలో కాకుండా కొత్త పద్ధతిలో కూడా చేయాలనే ఉద్దేశంతో కొంత సమయం తీసుకుంటున్నాము. ఇప్పటికే అవసరమైనచోట ఇబ్బందులు లేని దగ్గర కొన్ని సొసైటీలను ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఇంకా పెంచుకోవాల్సిన అవసరమున్నది, వీటితోబాటు సొసైటీల ఎన్నికలు కూడా నిర్వహించుకోవాల్సిన అవసరమున్నది.

మంత్రులు రసమయి బాలకిషన్ గారు లోయర్ మానేరు దగ్గర అధునాతనమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కావాలని అడిగారు. తప్పకుండా దానిని మంజూరు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. వారు కూడా వారి నియోజకవర్గంలో కొన్ని మార్కెట్లు అడిగితే ఇచ్చాము.

జీవన్‌రెడ్డి గారు ముంపు గ్రామాలకు సంబంధించి వారికి కూడా అవకాశమివ్వాలని అడిగారు. తప్పకుండా వారికి కూడా అవకాశమిస్తామని తెలియజేస్తున్నాను.

మిత్రులు సండ్ర వెంకట వీరయ్య గారు కూడా గతంలో చెప్పారు, ఇప్పుడు కూడా వారు చెప్పారు కాబట్టి సదరు మార్కెట్లను మంజూరు చేస్తున్నాము. ఈ మధ్యనే ఇరిగేషన్ శాఖ సెక్రటరీతో ఒక సమావేశాన్ని పెట్టుకుని వారు మేము కలిసి చేద్దామనే ఉద్దేశంతో కొన్ని చోట్ల స్థలాలు ఇవ్వాలని కోరడం జరిగింది. అది తప్పకుండా చేస్తాము. వెంకట వీరయ్య గారు చెప్పిన ప్రకారం ఎక్కడ నీళ్లు ఉంటే అక్కడ సీడ్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తాము. సభ్యులు ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి వాహనాల సంఖ్యను పెంచాలని చెప్పారు. సునీత గారు చెప్పినట్లుగా గతంలో ఉన్న సొసైటీలే ఇప్పుడు కూడా ఉండటం వలన కొత్త స్కీముతో వారిని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశాన్ని చెప్పారు.

సభ్యులు ముఠా గోపాల్‌గారు హైదరాబాదులో అధునాతనమైన మార్కెట్ ఏర్పాటు గురించి అడిగారు. బేగంబజార్‌లో ఇప్పటికే ఒక అధునాతనమైన మార్కెట్ తయారైంది. అదే విధంగా గౌరవ మునిసిపల్ శాఖామాత్యులు కేటీఆర్ గారు మాట్లాడుతూ ధియోరా మార్కెట్ చుట్టు పక్కల నివాసం ఉంటున్న వారికి ఇబ్బంది అవుతున్నందున క్రాస్ రోడ్డు దగ్గర కొంత స్థలాన్ని తీసుకొని అక్కడ ధియోరా మార్కెట్‌ను కడితే బాగుంటుందని ఇప్పటికే ముఠా గోపాల్ గారికి చెప్పడం జరిగింది. ఇవే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన మేరకు సొసైటీలను ఏర్పాటు చేసుకోవడం, కొత్త సొసైటీలకు అవకాశమివ్వడం, కమ్యూనిటీల వారికి ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతుంది. మిత్రులు దుర్గం చిన్నయ్య గారు ఏజెన్సీ ప్రాంతాలలో మత్స్యకారుల మధ్యన ఇబ్బందులు జరుగుతున్నాయని చెప్పారు. గతంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఉన్న సొసైటీలను ఇతర కమ్యూనిటీలకు చెందిన వారిని కూడా యథావిధిగా పెట్టారు. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక జి.ఓ ద్వారా చేపలకు సంబంధించిన లబ్ధి కేవలం మత్యకారులకే చెందాలని చెప్పడం జరిగింది. ఆ ప్రాబ్లమ్ కొంత సీరియస్‌గా ఉన్నందున దానిని మా కమిషనర్ గారిని పర్యూ చేయాలని చెబుతున్నాను.

10.30 ఉ. ఎందుకంటే అధ్యక్షా, సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని, కొన్ని జిల్లాల్లో ఉన్నాయి. వీలైనంత వరకు మా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించుకొని ముందుకు వెళ్తున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో, కొన్ని అంశాల్లో, కొన్ని ఇబ్బందులు వస్తున్నప్పటికీ తప్పకుండా వీలైనంతవరకు పరిష్కారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఈరోజు కేజ్ కల్చర్ కానివ్వండి. పత్రికల్లో గానీ, టివీల్లో గానీ ఎక్కడ చూసినా చేపల సంపద, ఒక్కొక్క చేప బరువు గానీ, దాని విస్తీర్ణం గానీ చూస్తే ఇంత బ్రహ్మాండంగా ఉన్నాయా అని అనిపిస్తుంది. ఈ చేపల విషయంలో పరిమాణంలో గానీ, నాణ్యత విషయంలో గానీ, ఎక్కడా కూడా రాజీ పడకుండా ఈ సీడ్‌ని పెద్దఎత్తున ముందుకు తీసుకుపోవడం జరుగుతోంది.

మన ప్రభుత్వం ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఈ మత్స్య సంపదనంతా మత్స్య కారులకే ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా గంగపుత్రులు, ముదిరాజులు రెండు కులాల

మధ్యలో కొన్ని ఇబ్బందులు ఉండడం వల్ల వీరిద్దరి మధ్య ప్రభుత్వమే ఒక జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి వారితో ఇప్పటికే నాలుగుసార్లు చర్చించడం జరిగింది. ఎక్కడైనా సమస్యలు ఉంటే అధికారుల సహాయంతో వారిని పంపించి ఆ సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కాబట్టి, ప్రశ్నలు ప్రస్తావించిన గౌరవ సభ్యులకే కాకుండా, రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులందరికీ తెలియజేయునది ఏమనగా, ఇది బ్రహ్మాండమైనటువంటి సంపద. ఎక్కడ కూడా ఏ ఇబ్బందులు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి చెరువుల్లో చేపలు, రొయ్యలు పెంచేటువంటి కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది. కాబట్టి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల రాబోయే సంవత్సరాల్లో ఇంకా ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

హైదరాబాదు నగరంలో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం

ప్రశ్న నెం. 900 (14) సర్వశ్రీ కాలేరు వెంకటేష్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, దానం నాగేందర్, మాధవరం కృష్ణారావు, కె.పి. వివేకానంద్, ఎం.ఎల్.ఏ.లు.

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వరద నీటి డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచేందుకు హైదరాబాద్ నగరంలో వ్యూహాత్మక నాలా అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఎన్‌డిపి)ని ప్రభుత్వం చేపట్టిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, దాని వివరాలు తెలుపగలరు ;

ఇ) సదరు ప్రయోజనం కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత ;

ఈ) సదరు పనుల ప్రస్తుత స్థితి ఏమిటి?

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– అ) అవునండీ.

ఆ) మొదటి దశలో 985.45 కోట్ల రూపాయల వ్యయంతో మొత్తం 60 పనులు చేపట్టడమైనది.

ఇ) జిహెచ్ఎంసి మరియు దాని చుట్టుప్రక్కల యుఎల్‌బిలలో మొదటి దశ క్రింద ఎస్ఎన్‌డిపి పనులు చేపట్టేందుకు రూ.985.45 కోట్ల మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం పరిపాలక మంజూరునిచ్చింది.

ఈ) అన్ని పనులు నిర్వహణ వివిధ దశలలో ఉన్నాయి.

శ్రీ కాలేరు వెంకటేష్:- అధ్యక్షా, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే ఒక విశ్వ నగరంగా, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో, మిగతా అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండాలని చిత్తశుద్ధితో మన మంత్రివర్యులు చేస్తున్న కార్యక్రమాలకు సంపూర్ణంగా మద్దతు పలుకుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2000 మరియు 2002లో వర్షాల కారణంగా, వరదల కారణంగా low lying areas, ముంపు ప్రాంతాలన్ని కూడా మునిగిపోవడం జరిగింది. అప్పుడు అశోక్‌నగర్, చిక్కడ్‌పల్లి, అంబర్‌పేట్ ఇవన్నీ ప్రాంతాల్లో పడవలు వేసుకొని నాలుగైదు రోజులు తిరగడం జరిగింది. అప్పుడు అటువంటి పరిస్థితులు వచ్చినా కూడా గత ప్రభుత్వాలు ఈ నాలాల అభివృద్ధిలో గానీ, నాలాల రక్షణకు గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం. అది తదుపరి 2020లో అకస్మాత్తుగా తక్కువ సమయంలో విపరీతమైన వర్షాలు రావడం వల్ల హైదరాబాద్‌లో చాలా ప్రాంతాలు ముంపులో మునిగిపోవడం జరిగింది. అప్పుడు మా అంబర్‌పేట్ నియోజకవర్గంలోని మునిగిపోయిన ప్రాంతాలను స్వయంగా మంత్రివర్యులు సందర్శించడం జరిగింది. దీంతో ఈ 2020లో ఇటువంటి సంఘటనలు చూసిన తరువాత ఈ నాలాల అభివృద్ధిలో గానీ, వాటి రక్షణకు గానీ చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసిలో అంతర్ భాగంగా ఒక Strategic Nala Development Corportation ను ప్రత్యేక భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా మంచి కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది.

ఫేజ్‌వైజ్‌గా నాలాల అభివృద్ధిలో భాగంగా, మొదటి ఫేజ్‌లో – హుస్సేన్‌సాగర్ నుండి గోల్‌నాక వరకు 12 కిలోమీటర్ల రిటెయినింగ్ వాల్‌కి ఫౌండేషన్ వేయడం జరిగింది. దీనికోసం

కూడా మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే, మాదగ్గర మొయిన్ చెరువు నాలా ఉంది. ఈ నాలా నుండి వస్తున్న నీటివల్ల అంబర్‌పేట్ డివిజన్‌లోని చాలా ఇండ్లు 2020 మరియు పోయిన సంవత్సరం కూడా ముంపునకు గురికావడం జరిగాయి. మొయిన్ చెరువు అభివృద్ధి మరియు నాలా పనుల గురించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నేను మంత్రివర్యులను కోరుతున్నాను.

నేను గమనించింది ఏమిటంటే, ఎస్ఎన్‌డిపిలో ఉండేటువంటి అధికారులు అంతా కూడా ఇంజనీరింగ్ అధికారులే. కానీ, మన హైదరాబాద్‌లో ఉండేటువంటి సమస్య ఏమిటంటే, 20 నుండి 25 శాతం సివరేజ్ లైన్స్ నాలాలో కలవడం జరుగుతోంది. ఇంకా ఎక్కువ శాతం కూడా ఉండవచ్చని గౌరవ సభ్యులు శ్రీ సుధీర్ రెడ్డి గారు అంటున్నారు. అయితే, ఈ వాటర్ వర్క్స్‌లో ఉండేటటువంటి అధికారులను కూడా కొందరిని ఎస్ఎన్‌డిపిలో అంతర్భాగంగా పని చేసేందుకు డెప్యూట్ చేస్తే చాలా సమస్యలు పరిష్కరించబడతాయని నేను అనుకుంటున్నాను. అదేవిధంగా ఈ నాలా రిటెయినింగ్ వాల్ నిర్మించడానికి ఎన్నో స్ట్రక్చర్స్ మధ్యలో అడ్డమొస్తున్నాయి. ఈ స్ట్రక్చర్స్ తీసే సమయంలో ఇండ్లు కోల్పోతున్న వారికి రెండు పడకల గదులు కేటాయిస్తూ, అందులో వీరికి కొంత ప్రత్యేకమైన రిజర్వేషన్ కల్పిస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి చిన్న సూచన ఇస్తున్నాను.

అలాగే ఈ ఎస్ఎన్‌డిపి పనులు చేస్తున్నప్పుడు, మొదట De-linking of sewerage into Nalas చేస్తేనే ఇది మొత్తం బాగుపడుతోంది. లేదంటే మళ్లీ ఈ సివరేజ్ అంతా కూడా ఈ నాలాల్లో కలిసి దుర్గంధం తయారవుతుందని సూచిస్తున్నాను. అయితే, ఈ మధ్యలో కేంద్ర స్థాయి రాజకీయ నాయకులు కొందరు ఇక్కడ కేంద్రం నుండి నిధులు విడుదల చేయకపోతే తెలంగాణలోని ప్రజలు అన్నం కూడా తినలేరు, వాళ్లు నిధులు విడుదల చేస్తేనే మనం భోజనం చేయగలుగుతున్నామని ఇక్కడ మాట్లాడటం జరుగుతుంది.

ఎస్ఎన్‌డిపిలో భాగంగా రూ. 3,800 కోట్ల నిధుల ఖర్చుతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ నిధుల శాతం ఎంత ఉందో తెలపాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ డి. సుధీర్ రెడ్డి :- అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వాలన్నీ కూడా విఫలమయ్యాయి. ఎందుకంటే, రోజూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరమైన డ్రైనేజ్ సిస్టమ్ గానీ, సివరేజ్ లైన్స్ గానీ, వాటర్ లైన్స్ గానీ, రోడ్ నెట్‌వర్క్ గానీ జనాభాకు అనుగుణంగా ప్రణాళిక చేయకపోవడం వల్ల చిన్నపాటి వర్షాలకే ఈ పెద్ద దుస్థితి ఏర్పడ్డది. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక యువ నాయకుడు కేటిఆర్ గారు ఎన్నో ప్రణాళికలను రచించి, అందులో భాగంగా strategic road development programme అని చెప్పి, అలాగే Hyderabad Road Development Corporation Limited(HRDCL) అని చెప్పి, Moosi River Front మరియు అలాగే ఇతరత్రా కార్యక్రమాలను ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రాబోయే తరాలకు 30, 40 సంవత్సరాల వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈరోజు ఎస్ఎన్‌డిపి కార్యక్రమాన్ని చేపట్టి దానిపై దాదాపు రూ.985 కోట్లు హైదరాబాద్‌లో వెచ్చించడం జరుగుతోంది.

అందులో భాగంగా కొన్ని నాలాల పనులు ఇప్పటికే ప్రారంభించబడ్డాయి. కానీ, ఈ పనులు కిందినుండి పైకి చేస్తే అక్కడక్కడ కురుస్తున్నటువంటి వర్షపు నీరు కిందికి వెళ్లిపోతాయి. కాని, పైనుండి తీసుకువచ్చి కింద మధ్యంతరంగా వదిలిపెట్టేస్తే పైనుండి వస్తున్న నీటివల్ల మధ్యంతరంగా ఉన్నటువంటి కాలనీ వాసులకు సమస్య 400 రెట్లు పెరిగిపోతుంది.

10.40 ఉ. అధ్యక్షా, మీద్వారా మంత్రి గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను. మాకు ఓవైసీ హాస్పిటల్ నుంచి సింగరేణి కాలనీ మీదుగా ఒక నాలా వస్తుంది. ఆ నాలాని సరూర్‌నగర్ చెరువు వద్ద కలుపు తున్నారు. క్రింద ప్రాంతాలలో ఉన్న నాలా సిస్టంని ఇంప్రూవ్ చేయకుండా పైన నుంచి కలపడం వల్ల క్రింది కాలనీలు అన్నీ కూడా నష్ట పోయే అవకాశం ఉంటుంది. కాబట్టి పై ప్యాకేజీలలోనే ఈ క్రింది ప్యాకేజీలను కలిపేసి మూసీనదిలో కలిసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే కొన్ని ప్యాకేజీలలో సరూర్‌నగర్ చెరువు నీళ్ళు కోదండరామ్ నగర్ నుంచి వయా చైతన్యపురి వద్దకు, లేదా కోదండరామ్ నగర్ నుంచి జెడ్.పి. ఆఫీసు నుంచి చైతన్యపురి వరకు అనుకోండి ఈ నాలాలలో ఫీజిబులిటీ లేకపోవడం వల్ల క్రింద అనేక ఎగ్జిస్టింగ్ లైన్స్ ఉండటం వల్ల వాటిని ఎగ్జిక్యూషన్ చేయడం దాదాపు అసాధ్యం అవుతుంది. వాటర్‌వర్క్స్ లైన్స్ లేదా సీవరేజెస్ లైన్స్ పనుల కాంట్రాక్టరుకు నాలాల పనుల అప్పగించమని చీఫ్ సెక్రటరీ గారు, గౌరవ మంత్రి కేటీఆర్ గారు ఆదేశాలు ఇచ్చారు. సంబంధించిన నిధులను కూడా విడుదల చేశారు. కానీ నాలుగైదు ఎగ్జిస్టింగ్ లైన్స్ షిఫ్ట్ చేసి ఒక దగ్గర వేయాలంటే 30 ఫీట్ల రోడ్లలో సివరేజెస్ లైన్లు, ఎగ్జిస్టింగ్ వాటర్ లైన్లు ఇవన్నీ వేయాలంటే దాదాపు అసాధ్యం అవుతుంది. కాబట్టి మాకు కొన్ని ఎక్కువ నిధులను కేటాయించి ఈ ప్రక్రియ అంతా సజావుగా సాగేటట్టు చేస్తే ఈ పనులు పూర్తి చేయగలుగుతాము అని మా స్థానిక ఇంజనీరు కూడా చెప్తావున్నారు. కాబట్టి అదనంగా కొన్ని నిధులను కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా కాప్రా చెరువు నుంచి గాంధీనగర్ కింద వున్న కుమ్మరికుంట వరకు ఒక ప్రత్యేక ప్యాకేజీని మంజూరు చేస్తే రాబోయే వర్షాకాలంలో ఆ ప్రాంతం ముంపుకు గురికాకుండా ఉంటుంది. మంత్రివర్యులు రోజూ దీనిమీద సమీక్ష జరిపి, అధికారులను పురమాయించి, వారిని ఉరుకులు పెట్టించి వచ్చే మే నెల చివరినాటికి, ఎందుకంటే జూన్ 7వ తేదీకి మాన్‌సూన్ వస్తుంది కాబట్టి ఈ 7వ తారీఖు లోపల హైద్రాబాదులోని ఎస్.ఎన్.డి.పి పనులన్నీ కూడా పూర్తి కావాలనే ఒక లక్ష్యం పెట్టుకుని అధికారులను పురమాయించాలని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జంటనగరాలలో నాలా సమస్య ప్రధానమైన అంశం. కానీ క్వశ్చన్ అవర్‌లో చర్చించడానికి వీలుకాదు. కాబట్టి వేరే ఫార్మాట్‌లో రండి. చర్చను మంచిగా కొనసాగించండి. నేను కూడా హైద్రాబాద్ వాస్తవ్యుడనే. మాదగ్గర కూడా నాలా సమస్య ఉంది. దానం నాగేందర్ గారూ..

శ్రీ దానం నాగేందర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టుగా హైద్రాబాద్ నగరంలో పెరుగుతున్నటువంటి రద్దీ, అలాగే రాబోయే రోజుల్లో హైదరాబాదు ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో గౌరవ మంత్రిగారు చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. హైద్రాబాద్ నగరం ఒక గ్లోబల్ సిటీగా గుర్తించబడుతున్నటువంటి ఈ తరుణంలో ఎస్.ఎన్.డి.పి, ఎస్.ఆర్.డి.పిని ఒక యాక్షన్ ప్లాన్‌గా తీసుకుని ఒక బ్రైన్‌చైల్డ్ గా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం నిజంగా హైద్రాబాద్ ప్రజలందరూ కూడా హర్షించదగ్గ విషయం అధ్యక్షా. అయితే దీనిలో కొన్ని సూచనలు ఉన్నాయి.

ఈరోజు హైద్రాబాద్ సిటీ ఇంత పెద్దఎత్తున గుర్తింపు పొందుతుంది అంటే టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రత్యేకంగా గౌరవ యువనాయకుడు కేటీఆర్‌గారు చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, విశాలమైన రోడ్ల అనుసంధానం దీనికి నిదర్శనం. అయితే అకాలంగా కురిసిన వర్షాల వల్ల లోతట్టు/దిగువ ప్రాంతాలలో ఇబ్బంది కలిగినపుడు ఆ సంబంధిత పనులన్నీ కూడా మెయిన్‌టెనెన్స్ డిపార్టుమెంటు వారు చేస్తున్నారు. ఆ మెయింటెనెన్స్ డిపార్టుమెంటు చేయడం వల్ల ఆ సమస్య అప్పటివరకే పరిష్కారం అవుతుంది. కానీ మళ్ళీ వర్షాకాలం, లేదా అకాల వర్షాలు వచ్చినపుడు సమస్య మళ్ళీ మొదటికి వస్తుంది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిగారు ఇక్కడ సభలో లేకపోయినా కానీ చెప్పాల్సివస్తుంది. ఎందుకంటే వాళ్ళు చిన్నదాన్ని కొండంత చేసి, గోరంతని కొండంత చేసి దాన్ని ప్రచారం చేశారు.

రకరకాల ప్రచారాలు జరిగాయి అధ్యక్షా. గతంలో వచ్చినటువంటి మాన్సూన్‌లో ఎన్నోరకాల వాగ్దానాలు చేశారు. ఇళ్ళు పోయిన వారికి ఇళ్ళు, ప్రాణం పోయిన వాడికి ప్రాణం, కారుపోయిన వాడికి కారు ఇస్తామని ఎన్నో రకాల ప్రచారాలు చేశారు కానీ ఏదీ కూడా ఇవ్వలేదు. అలాంటి సందర్భాలలో మా గౌరవ మంత్రిగారు అన్ని ప్రాంతాలు తిరిగారు. మోకాళ్ళ వరకు, నడుము వరకు నీళ్ళలో తిరిగారు. రాబోయే రోజుల్లో ఈ సమస్య తిరిగి ఉత్పన్నం కావద్దని ఒక స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్, స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టారు.

దత్తానగర్ చిక్కడపల్లి నాలా పనులు ఇప్పటికే మంజూరు అయ్యాయి. ఇందులో రోడ్డుకు అవతల ప్రక్క ఉన్న నాలాను విస్తరించడానికి అవకాశం ఉంది. ఎందుకంటే దళితులు, బడుగు బలహీన వర్గాలు ఉంటున్న 20 నుంచి 30 నివాస స్థలాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం 22 మీటర్ల నాలాను 32 మీటర్లకు పెంచారు కాబట్టి అవతల పక్క నాలాను విస్తరించాలని వాళ్ళ అభ్యర్థన. మంత్రిగారు దీనిమీద స్పందించాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఖైరతాబాద్ – మొన్న వచ్చిన అకాల వర్షాలలో మంత్రిగారు బిఎస్ మక్తాలో సుబానీ మసీద్, దాని పక్కనే ఉన్న అయ్యప్ప గుడి, ఖైరతాబాద్‌లో మారుతీనగర్, ఎం.ఎస్ మక్తా, ఓల్డ్ సిఐడి క్వార్టర్లు తదితర ప్రాంతాలన్నీ తిరిగారు. నేను తమరిద్వారా మంత్రిగారిని కోరేది ఏంటంటే ఈ పనులన్నీ ఎస్.ఎన్.డి.పి, ఎస్.ఎస్.డి.పి వారికి అప్పగించండి. మెయింటెనెన్స్ డిపార్టుమెంటు వారు చేస్తే ఆ సమస్య అప్పటివరకే పరిష్కృతం అవుతుంది కానీ దీర్ఘకాలిక పరిష్కారం జరగడంలేదు.

ఇంకోవిషయం అధ్యక్షా. ఖైరతాబాద్‌లో ఓల్డ్ సిఐడి క్వార్టర్లు, చాలా పాపులర్ కాలనీ అది. అక్కడ పరిస్థితి ఎలా ఉందంటే వర్షాలు వస్తే ఖైరతాబాద్‌లోని చాలా ప్రాంతాలలో సివరేజ్ అండ్ స్టాక్‌వాటర్ రెండూ కలిసిపోతున్నాయి. మేము జి.హెచ్.ఎం.సి వారికి చెపితే ఇది మాకు సంబంధించింది కాదు అంటున్నారు. వాటర్‌వర్క్స్ డిపార్టుమెంటువారికి చెపితే వారు కూడా ఇది మా డిపార్టుమెంటుకు సంబంధించింది కాదు అంటున్నారు. ఇలాంటి సమస్య ఉంది. ఎక్కడెక్కడైతే స్టాక్‌వాటర్ అండ్ సివరేజ్ రెండూ కలిసాయో దాన్ని డీ–లింక్ చేసి దానికి ప్రత్యామ్నాయంగా వేరే ఏదైనా ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మీరు చూశారో లేదో అధ్యక్షా. కిమ్స్ దగ్గర ఒక ఆటోమేటిక్ పంప్ సిస్టం పెట్టారు. అక్కడ ఎప్పుడైనా ఇలాంటి సమస్య వస్తే, ఆ పంపింగ్ ఎలా ఉంటుందంటే ఎప్పుడైతే వాటర్ ఓవర్‌ఫ్లో అయిపోతుందో ఆటోమేటిక్‌గా పంప్ స్టార్ట్ అయ్యి ఆ వాటర్‌ని అంతా డైవర్టు చేసి వాటిని ఉప్పల్ వరకు మళ్ళిస్తుంది. ఖైరతాబాద్‌లో కూడా అలాంటి ప్రతిపాదనలు ఏవైనా చేస్తే బాగుంటుంది. ఇప్పటికే మంజూరు అయిన 30 నుంచి 35 ఎస్.టి.పిలలో ఒకటి ఖైరతాబాద్‌కి కూడా కేటాయిస్తే బాగుంటుంది. అక్కడ ప్రొవిజన్ కూడా ఉంది. అప్పుడు ఉన్న జి.హెచ్.ఎం.సి కమిషనరుగారు నరేందర్ లూథర్‌గారి ఇంటి ప్రక్కకు వాటర్ వర్క్స్ డిపార్టుమెంటుకు సంబంధించిన స్థలం ఉంది. అక్కడ ఒక ఎస్.టి.పిని ప్రతిపాదించినట్లయితే బాగుంటుంది అధ్యక్షా. నేను ఎందుకు చెప్తున్నానంటే ఖైరతాబాద్‌లో బి.ఎస్ మక్తా కుందన్‌బాగ్ నుంచి ఖైరతాబాద్ వరకు ట్యాంకుబండ్ లింక్ అయి ఉంటుంది. అవన్నీ కూడా అప్పట్లో ఎఫ్.టి.ఎల్ ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాలు. కాబట్టి ఒక ఎస్.టి.పి ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా మంత్రిగారు సమాధానంలో ఫేజ్ 1 క్రింద రూ.985.45 కోట్లు ఇచ్చాము అని చెప్పారు. దీనిలో ఫేజ్ 2 ప్రతిపాదన ఏదైనా ఉందా? ఆ ప్రతిపాదన ఉంటే దానికి ఎంత బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు, ఎప్పటివరకు కేటాయిస్తారు?

చివరగా అధ్యక్షా, నేను మంత్రిగారిని కోరేది ఏంటంటే మీరు చాలా బడ్జెట్‌ని ఇచ్చారు. ఇటీవలే చాలా అంశాలలో మాకు కూడా చాలా నిధులను కేటాయించారు. కాకపోతే టెండరు ప్రక్రియ అనేది షార్టు టెండరు పెట్టడం లేదు. దానివల్ల మాకు ఇబ్బంది అవుతుంది. ఎందుకంటే శాంక్షను

అయిపోయిందని ఆ లెటర్‌ను ప్రజలకు చూపిస్తున్నాము, కానీ టెండరు ప్రక్రియ ఆలస్యం అవుతుంది. కాబట్టి షార్టు టెండరు ప్రక్రియను పెట్టడానికి మంత్రిగారు ఏమైనా ఆదేశాలు ఇస్తారా? అలాగే నాలా పనులను మెయింటెనెన్స్ డిపార్టుమెంటు వారికి కాకుండా ఎస్.ఎన్.డి.పి వారికి ఇవ్వాలని తమరి ద్వారా మంత్రిగారిని మళ్ళీ ఒకసారి రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ మాధవరం కృష్ణారావు :- అధ్యక్షా, మా కూకట్‌పల్లి నియోజకవర్గంలో టేకుపల్లి డివిజన్ బొమ్మనవాడి, మయూరిమాల్ ప్రాంతంలో అభివృద్ధి పనుల కొరకు 45 కోట్ల రూపాయలను మంజూరు చేసిన కేటీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హైద్రాబాద్ నగరం అభివృద్ధిలో దూసుకుపోతున్నటువంటి తరుణంలో, అందుకు ప్రధాన కారణమైన కేసీఆర్, కేటీఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నా నియోజకవర్గంలో 8 గొలుసుకట్టు చెరువులు ఉన్నాయి. అందులో ప్రధానంగా ముళ్ళకంత చెరువు నుంచి కాముని చెరువు వరకు, కాముని చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు, సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు అనుసంధానంగా ఉన్నటువంటి నాలాలను అభివృద్ధి చేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుకుంటున్నాను. అదేవిధంగా ఐడియల్ చెరువు నుంచి కొత్వాపూర్, బాలా నగర్ మీదుగా కెమికల్ వాటర్ వస్తున్నాయి. ఆ సమస్యను పరిష్కరించాలని, నాలాలను కూడా విస్తరణ చేయాలని కోరుతున్నాను. అల్వాల్ నుంచి బోయినపల్లి చెరువులో పొంగుతున్నటువంటి నాలాలను కూడా అభివృద్ధి చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే నా నియోజకవర్గంలో ఎక్కువ చెరువులు ఉన్నాయి. కేటీఆర్‌గారి నాయకత్వంలో నానియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. ఇప్పుడు ఈ పనులను పూర్తి చేస్తే రాబోయే వర్షాకాలంలో సమస్య రాకుండా ఉంటుంది కాబట్టి ఈ ఎండాకాలంలోనే ఈ పనులన్నీ పూర్తి చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా, ధన్యవాదాలు.

10.50 ఉ.

శ్రీ కె.పి. వివేకానంద్ :- అధ్యక్షా, మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఫాక్స్‌సాగర్‌కి రూ.95కోట్లు, అదే విధంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌కి రూ.84కోట్లు, కొంపల్లి మున్సిపాలిటీకి రూ.13 కోట్లు నిధులు మంజూరు చేశారు. చాలామటుకు పనులు కూడా మొదలుపెట్టారు. ముఖ్యంగా గోల్‌నాలా ఇష్యూ పరిష్కారమయినందుకు నేను మంత్రిగారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. ముఖ్యమైన సమస్య ఒకటి వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. పట్టణీకరణ జరుగుతున్న ఈ సందర్భంలో రింగ్‌రోడ్డు అంతా రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో పెద్దపెద్ద హైరైజ్ బిల్డింగులు తయారవుతున్నాయి. అలాగే ఎన్నో గేటెడ్ కమ్యూనిటీలు కూడా వస్తున్నాయి. అయితే ప్రతి చెరువుకి అలుగు కాలువ, తూము కాలువ వంటివి పెద్ద చెరువుకి ఫీల్డ్ ఛానల్స్ క్రింద ఉంటాయి. అయితే అధ్యక్షా, ఈ నాలాల యొక్క సమాచారం మనకు ఇరిగేషన్ మ్యాప్స్‌లు కనిపించడం లేదు. రెవెన్యూ రికార్డుల్లో కూడా ఉండడం లేదు. శాటిలైట్ పిక్చర్స్‌లో కూడా ఉండడడం లేదు. ఇవన్నీ రికార్డుల్లో ఉండకపోవడం మూలాన, ఈ స్థలాలన్నీ కూడా పట్టా ల్యాండ్స్ క్రింద రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. పర్మిషన్స్‌కి అప్లై చేస్తున్నారు. ఈ నాలాలుగాని, తూము కాలువలు గాని, అలుగు కాలువలు గాని మూసివేస్తూ, పర్మిషన్స్ పొందుతున్నారు. రికార్డుల్లో ఈ సమాచారం లేకపోవడం వలన, వారికి పర్మిషన్లు కూడా తేలిగ్గానే లభిస్తున్నాయి.

వర్షం పడినప్పుడు ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. కాబట్టి ఇప్పుడు వస్తున్న సమస్యలకి అసలు కారణం కాలువలు మూసుకుపోవడం వల్ల వచ్చిన సమస్య కాబట్టి, భవిష్యత్తులో వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌తోపాటు, ఇతర పట్టణాలు, నగరాలలో ఈ కాలువలన్నిటిని గుర్తించి, కోఆర్డినేట్స్ ఫిక్స్ చేసి, రికార్డుల్లో పొందుపరిచవలసి ఉంది. చెరువుల విషయానికి వస్తే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారు NOC ఇస్తారు. కాని, ఈ నాలాలను కూడా గుర్తించవలసిన అవసరం ఉంది. వచ్చే సమస్యలన్నీ కూడా ఈ నాలాలు పూడుకుపోవడం వలన, నాలాల పైన ఇళ్లు

కట్టడం వలన వస్తున్నాయి. నాలాల రిజిస్ట్రేషన్ కూడా అవుతుంది అధ్యక్షా. కాబట్టి ఈ సమస్యల పట్ల మంత్రిగారు దృష్టి కేంద్రీకరించి, అధికారులను ఆదేశించాలని కోరుతున్నాను. ఎందుకంటే దుండిగల్, బోరంపేట, బాచుపల్లి వంటి చోట్ల నాలాలకు సంబంధించిన సమాచారం లేకపోవడం వలన పట్టా ల్యాండ్స్ ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్స్ అవుతున్నాయి. దయచేసి దీని పైన దృష్టికేంద్రీకరించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాను. మా దుండిగల్ మున్సిపాలిటీకి కొన్ని ప్రతిపాదనలు పంపించాము. దానితోపాటు గాజులరామారం ప్రాంతంలో కూడా రెండు,మూడు ప్రపోజల్స్ పంపించడం జరిగింది. ఇంతకుముందు కూకట్‌పల్లి ఎమ్మెల్యేగారు చెప్పినట్లు మా ఐడిపిఎల్ కాలనీ నుండి బాలానగర్ కెమికల్ నాలా ఒకటి ఉంది. దానికి సంబంధించిన పనులు కూడా మంజూరైనాయి. వీటిని ఫస్ట్ ప్రయారిటీ క్రింద చేపట్టాలని కోరుతున్నాను– ఎందుకంటే ఇది కెమికల్ నాలా కాబట్టి, పెద్ద ఎత్తున ప్రవహిస్తుంది కాబట్టి దానిని తొలుతగా పూర్తిచేయాలని నేను కోరుకుంటూ, పైన ప్రస్తావించిన అంశాల పట్ల దృష్టికేంద్రీకరించి, అడిషనల్ బడ్జెట్ కేటాయించి పనులు పూర్తి చేయాలని మంత్రిగారిని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر بلدیہ کو یہ بتانا چاہتا ہوں کہ 2020ء کے دوران شہر حیدرآباد میں اور خاص طور پر میرے حلقہ اسمبلی کاروان میں جو حالات پیش آئے تھے، اس وقت تین چار مرتبہ حیدرآباد ایم پی جناب اسدالدین اویسی صاحب ہمارے وزیر بلدیہ کے ساتھ حلقہ کاروان اور حیدرآباد کے مختلف محلوں کا دورہ کئے تھے۔ اس وقت ان حالات کے پیش نظر ایس این ڈی پی کے تحت کئی تجاویز دی گئی تھیں جن کو 2020ء کے دوران منظور کیا گیا تھا۔ جس وقت ٹنڈر پراسس آیا اور ایجنسی کام کرنے کے لئے آئی تھی۔ بکاپور نالہ بچی باؤلی سے شروع ہوتا ہے اور حکیم پیٹ سے گزرتا ہے۔ حکیم پیٹ میں جو آرمی والے ہیں، ان کی وجہ سے ہمیں نقصانات کا سامنا کرنا پڑ رہا ہے۔ میں نے وزیر بلدیہ کو بھی اس سے واقف کروایا تھا۔ انہوں نے اس کو دیکھ کر آرمی کے اعلیٰ عہدیداروں، جی ایچ ایم سی کے عہدیداروں اور کلکٹر حیدرآباد سے بھی بات کرنے کا وعدہ کیا تھا۔ اس کے بعد بکاپور نالہ کو رتی باؤلی کے پاس divert کرکے موسیٰ ندی میں ملانے کے لئے ہم نے ایک اور نئی تجویز دی تھی، مگر وہ تجویز آج تک زیر التوا ہے۔ اسی طریقہ سے کئی تجاویز ٹنڈر ہو چکی ہیں، مگر ایس این ڈی پی کے تحت جو کام منظور ہوئے، ان کو شروع نہیں کیا جارہا ہے۔ یہ میں خاص طور پر وزیر بلدیہ کو بتانا چاہتا ہوں۔ میں ساتھ ہی ساتھ یہ بھی بتانا چاہتا ہوں کہ حلقہ بہادر پورہ میں ایس این ڈی پی کے تحت الجمیل کالونی میں ایک نالہ ہے، اس کی بھی منظوری دی گئی ہے، لیکن اس کام کو بھی شروع نہیں کیا گیا۔ ایسے ہی حلقہ یاقوت پورہ میں بھی علی نگر میں جو نالہ ہے وہ دبیر پورہ سے ہوتے ہوئے گنگا نگر کو جاتا ہے، وہ نالہ بھی ایس این ڈی پی کے تحت ہے، وہ کام بھی بالکل سست رفتاری سے چل رہا ہے۔ جب ہم کنٹراکٹرس سے بات کرتے ہیں تو ان سے یہ جواب ملتا ہے کہ ہمارے payments رکے ہوئے ہیں، اس لئے ہم کام نہیں کر رہے ہیں۔ میں آپ کے ذریعہ وزیر بلدیہ کو یہ بتانا چاہتا ہوں کہ ہمارے پاس حیدرآباد میں ایس این ڈی پی کے تحت جتنے بھی حلقے ہیں ان میں آبپاشی کے جو کام ہیں، ان کاموں کو جلد سے جلد شروع کروانے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ وزیر بلدیہ کو بتانا چاہتا ہوں کہ کاروان اور ٹولی چوکی کی عوام کو آرمی والوں کی طرف سے تکلیف کا جو سامنا کرنا پڑ رہا ہے، اس کے لئے آپ کو ان سے بات کرنے کی ضرورت ہے۔ شکریہ۔

శ్రీ కె.తారక రామారావు :- అధ్యక్షా, ప్రశ్న యొక్క ప్రాముఖ్యత దృష్ట్యా మీరు కూడా మాట్లాడినారు. మీరు కూడా హైదరాబాద్ నగరానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యుడిగా మీరు కూడా వేరే రూపంలో చెబితే బాగుంటుందని ఒక మాటన్నారు. ప్రభుత్వం రెడీగా ఉంది. మీరు అనుమతిస్తే ఒక స్వల్ప కాలిక చర్చ కూడా పెట్టుకోవడానికి రెడీగా ఉన్నాము.

ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి సంబంధించిన వారుగాని, పట్టణ ప్రాంతాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యులుగాని కొంత ప్రత్యేకమైన అవగాహన కూడా మనం పెంచుకోవాలి. ఎందుకంటే ఉదాహరణకి మన హైదరాబాద్ నగరమే తీసుకుంటే ఈ నగరం యొక్క విస్తీర్ణం 675 చ.కి.మీటర్లు. అయితే ఈ నగరంలో పడే ప్రతి చుక్క నీరు ఎట్లా ఎక్కడికి పోతుందనేది మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి మూడు వ్యవస్థలున్నాయి. మొట్టమొదటిది ఈ నగరంలో ఎక్కడా ఒక వర్షపు నీటి చుక్క పడ్డా, లేదా చుక్క మురికి నీరు ఇళ్లలోంచి, ఫ్యాక్టరీల నుండి ఉత్పత్తి అయినా, లేదా కర్మాగారాల నుండి ఉత్పత్తి అయినా, అల్టిమేట్‌గా వాటికి మూడు మార్గాలుంటాయి. అవి ..1. నాలాలు. 2. చెరువులు. 3.మూసీ.

హైదరాబాద్‌లో 94 శాతం మురికి నీరు గ్రావిటీ ద్వారా అల్టిమేట్‌గా మూసీలోకి వస్తున్నది. అయితే ఈ నగరానికున్న ప్రాముఖ్యత, తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి ఉన్న విశిష్టత వల్ల, ఈ నగరాన్ని కాపాడుకుంటూ, మరింత దృఢం చేసుకోవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి, మేము రెండు,మూడు రకాల ఆలోచనలు చేశాం అధ్యక్షా.

అందులో మొట్టమొదటిది షా కన్సల్టెన్సీ అని, పూనెకి సంబంధించిన ప్రఖ్యాత కంపెని పిలిచి, మొత్తం హైదరాబాద్ నగరం, అంటే జీహెచ్ఎంసి మాత్రమే కాకుండా, ఓఆర్ఆర్ లోపల, ఒక కిలోమీటర్ అవతల, విద్యాశాఖ మంత్రివర్యులు మరియు కార్మిక శాఖ మంత్రివర్యులు, ఇతర గౌరవ శాసన సభ్యులు కూడా చేసిన వినతి ఏమిటంటే హైదరాబాద్ అంటే మీరు జీహెచ్ఎంసిగానే చూడొద్దండీ అని చెప్పడమే కాకుండా, ముఖ్యమంత్రిగారు కూడా హైదరాబాద్ అంటే విస్తృత పరిధిలోనే చూడాలి, జీహెచ్ఎంసికి పరిమితమై చూడొద్దని వారు కూడా చెప్పడం వలన, షా కన్సల్టెన్సీని నియమించి, వారితో మొత్తం అధ్యయనం చేయించాం. ఆ విధంగా సంపూర్ణ అధ్యయనం తరువాత తేలింది ఏమిటంటే అధ్యక్షా, మూడు దశల్లో పనులు తీసుకోమని వారు ప్రతిపాదించారు.

పాత ఎంసిహెచ్ ఏదైతే ఉందో అంటే మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ దానికి సంబంధించి మొత్తానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నెట్ వర్క్ ఉంది. అయితే దురదృష్టం ఏమిటంటే నేను ఈ మాటంటే విమర్శ చేశానని అంటారు. కాకపోతే వాస్తవాలు సభ ముందు, ప్రజల ముందు పెట్టవలసిన అవసరం ఉంది. ఎంసిహెచ్‌లో ఏ సివరేజ్ నెట్ వర్క్ ఎప్పుడు వేశారు, ఏ పైప్ లైన్ ఎప్పుడు వేసి ఉన్నారనే లెక్కలు లేవు. ఒకసారి సెక్రటేరియట్ ముందు సింక్ హోల్ ఏర్పడింది. భూమి లోపలికి కుంగిపోయి, మొత్తం పైపు పగిలిపోయింది. అలా ఎట్లా జరిగింది అంటే అక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఉంది సార్, మిథేన్ గ్యాస్ మొత్తం నిండిపోయి, ఆ పైపు శిథిలమై పోయి, మొత్తానికి నాశనమైపోయింది. కాబట్టి రోడ్డు కుంగిపోయిందని చెప్పారు. ఆ విధంగా ఎక్కడెక్కడ ఉందో లెక్క తీయండి అంటే, నిజంగా లెక్క లేదు అధ్యక్షా. బాధాకరమైనప్పటికీ, అంగీకరించక తప్పని వాస్తవం. ఎంసీహెచ్‌లో ఎప్పుడు ఏ పైపు వేసినారు, Inventory Management పేరున ఒక లెక్కా, పత్రం లేకుండా పోయింది. అయితే ఈ షా కన్సల్టెన్సీని అపాయింట్ చేసిన తరువాత మేము మొత్తం లెక్కా, పత్రం అంతా తీయించినాము.

11.00 ఉ. హైదరాబాదు ఎంసిహెచ్‌కి పాత పైపులైను ఎప్పుడు వేశారు దాని లైఫ్ టైమ్ ఎంత? ఎందుకంటే ఒక సివరేజ్ పైపులైను వేస్తే ఆ పైపులైను బట్టి అది ఐరన్,ఎమ్ఎస్, యాస్‌బెస్టాసా మరొకటా అని మెటీరల్‌ను బట్టి దాని లైఫ్ టైమ్ ఉంటుంది. దాన్ని బట్టి మొదట మొత్తం ఒక ఇన్వెంటరీ మ్యాప్ లైన్ చేశాము. ఎక్కడెక్కడ దేన్ని మళ్లీ బందోబస్తుగా రిపేరు చేయాలి, దేన్ని రీప్లేస్ చేయాలనే లెక్కను కూడా తీశాము. ఎమ్‌సిహెచ్ పరిధిలో పాత పైపులైన్లు ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడ కొన్ని పైపులైన్లు తక్షణమే రీప్లేస్ చేయాల్సినవి ఉన్నాయి, మరికొన్నింటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నదని షా కన్సల్టెన్సీవారు ప్రతిపాదించి అందుకు ఎన్ని నిధులు అవసరమవుతాయో కూడా ఎస్టిమేట్స్ వేశారు. ఎమ్‌సిహెచ్ బయట ఏవైతే చుట్టూ ఉండే మున్సిపాలిటీలు హైదరాబాద్‌లో కలిసి జిహెచ్ఎంసికి హైదరాబాద్ రూపాంతరం చెందడానికి దోహదపడ్డాయో అల్వాల్, మల్కాజిగిరి, కాప్రా, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి ఈ ఏరియాలన్నింటికి సంబంధించి గౌరవ శాసనసభ్యులందరూ ఎప్పుడు నన్ను కలిసినా అడుగుతుంటారు. గత టర్మ్‌లో మన ప్రభుత్వమే మొత్తం ఈ శివారు ప్రాంతాలన్నింటికి రూ.2వేల కోట్లతో మంచినీటిని అందించామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేకానీ ఇతర ఎమ్మెల్యేలందరూ అడుగుతుంటారు. అదేవిధంగా ఈసారి శివారు ప్రాంతాలకు మనం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని కూడా చేయాలని అడుగుతుంటారు. దానికి సంబంధించిన లెక్క తీయించడం వల్ల దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని షా కన్సల్టెన్సీ వారు అంచనావేశారు. వారు మొత్తం మాకు ఇచ్చిన అంచనా ఏమంటే, మొదటి దశలో ఒకవేళ ఎమ్‌సిహెచ్ తీసుకుంటే ఒకలా ఉంది. మొత్తం జిహెచ్ఎంసి తీసుకుంటే మరొక నాలుగు వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుంది. అదేవిధంగా హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు వరకు తీసుకుంటే మొత్తం కలిపి పదకొండు వేల కోట్ల రూపాయలతో హైదరాబాద్ సివరేజ్ మాస్టర్ ప్లాన్‌కు నిధులు అవసరమౌతాయని షా కన్సల్టెన్సీ చెప్పడం జరిగింది.

మరొక వాస్తవం కూడా నేను మీకు చెప్పాలి. హైదరాబాద్‌లో ప్రస్తుతం వరదనీటి కాలువలు, మురికి నీటి కాలువలు ఉంటాయి. దురదృష్టమేమంటే గత 65, 70

సంవత్సరాలుగా మురికినీరు, వరదనీరు అనే తేడా లేకుండా అన్నీ కలిపి ఒకే కాలువలో ప్రవహిస్తున్నాయి. నాలాల మీద దశాబ్దాల కొద్ది వచ్చిన వందల, వేల ఎంక్రోచ్‌మెంట్స్ కూడా ప్రతి జోన్‌లో, ప్రతి ప్రాంతంలో, ప్రతి మున్సిపాలిటీలో కూడా ఉన్నాయి. అందుకే ఈ సారి ఏమనుకున్నామంటే అక్టోబర్ 2020లో వచ్చిన వరదల తర్వాత హైదరాబాద్‌లో వచ్చిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఏవిధంగా అయితే ఎస్ఆర్‌డిపి కార్యక్రమాన్ని తీసుకున్నామో అదే పద్ధతుల్లో ఒక వ్యూహాత్మక నాలాల అభివృద్ధి అనే ప్రణాళిక తీసుకుని మిషన్ మోడ్‌లో నిధులు కూడా కేటాయించి ప్రత్యేకంగా ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి జిహెచ్ఎంసి లేదా బయట ఉన్న మున్సిపాలిటీ అనే తేడా లేకుండా మొత్తంగా తీసుకోవాలన్న ఉద్దేశంతో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో మొదట ఎస్ఎన్‌డిపి పనులు తీసుకున్నాము. అందులో తమరి జోన్ అయిన సికింద్రాబాద్ జోన్‌లో రెండు వందల యాభై ఏడు కోట్ల నలభై లక్షల రూపాయలు, కూకట్‌పల్లిలో నూట పన్నెండు కోట్ల ఎనభై లక్షల రూపాయలు, ఎల్‌బి నగర్ జోన్‌లో నూట పదమూడు కోట్ల యాభై లక్షల రూపాయలు, చార్మినార్ జోన్‌లో తొంభై మూడు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల రూపాయలు, ఖైరతాబాద్ జోన్‌లో నూటా ముప్పై ఏడు కోట్ల పన్నెండు లక్షల రూపాయలు, శేరిలింగంపల్లి జోన్‌లో ఇరవై కోట్ల ఎనభై ఎనిమిది లక్షల రూపాయలు మొత్తం జిహెచ్ఎంసి ఏరియాలో రూ.735 కోట్లు, జిహెచ్ఎంసి బయట జల్‌పల్లి, కొంపల్లి ఇతర చుట్టుప్రక్కల మున్సిపాలిటీలలో దాదాపు రూ. 250కోట్లు, మొత్తం రూ.985 కోట్లతో 60 వర్క్స్ తీసుకున్నాము. 60 వర్క్స్ వివరాలు మొత్తం చెప్పమంటే కూడా నేను చెబుతాను. ప్రతివారం నేనే స్వయంగా రెవ్యూ చేస్తున్నాను. ముగ్గురు చీఫ్ ఇంజనీర్లను పెట్టాము. ఈ పనులన్నింటిని పర్యవేక్షించి వర్షాకాలం వచ్చేలోపు ఈ పనులన్నింటిని పూర్తి చేయాలనే ఉద్దేశంతో మిషన్ మోడ్‌లో జరగాలన్న ఉద్దేశంతో మా కమీషనర్ జిహెచ్ఎంసి ప్రతివారం సమీక్షిస్తున్నారు. మా ఇంజనీరింగ్ చీఫ్, మా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మేయర్, గౌరవశాసనసభ్యులు ఎక్కడికక్కడ పర్యవేక్షిస్తున్నారు. మొత్తంగా ఈ రకంగా కార్యక్రమాన్ని తీసుకుని వేగంతో ముందుకుపోతున్నాము.

మిత్రులు కాలేరు వెంకటేష్ గారు కొన్ని ప్రశ్నలు అడిగారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో మేము పెట్టకపోతే మీకు బువ్వకూడా పెట్టేవాళ్లు లేరు, మేమే అన్ని ఇస్తున్నాము, మేమే అన్ని చేస్తున్నామని కొంత మంది కేంద్రప్రభుత్వానికి సంబంధించిన పెద్దపెద్ద నాయకులు బాగా బిల్డప్ ఇస్తున్నారు. నిజంగా వారి వాటా ఏమైనా ఉందా అని చెప్పి మా సోదరుడు అమాయకంగా అడిగాడా లేకపోతే ఎందుకడిగాడో తెలియదు. వారికి సమాధానం చెప్పాలి. ఎస్ఎన్‌డిపిలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో పనులు ఏవైతే తీసుకున్నామో అందులో కేంద్ర ప్రభుత్వ వాటా సున్నా, వాళ్లది ఒక్కపైసా కూడా లేదు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి ఏమంటే కొద్దిగా సిగ్గు చేటు ఈ మాట చెబుతున్నాను. మున్సిపల్ మంత్రిగా బాధతో, ఆవేదనతో చెబుతున్నాను. అక్టోబర్ 2020వ సంవత్సరంలో హైదరాబాద్‌లో వరదలు వచ్చాయి, మూసీ పొంగింది. అనేక కాలనీల జలమయమయ్యాయి. గౌరవ శాసనసభ్యులందరూ కూడా తిరిగారు. కేంద్రం నుంచి కూడా కొంతమంది పెద్దలు వచ్చారు. అప్పుడున్న కేంద్రమంత్రులు పెద్ద, పెద్దవాళ్లు వచ్చినప్పుడు కొన్ని నిధులు రాష్ట్రానికి తీసుకొచ్చి సహాయం చేస్తారేమో అని అనుకున్నాము. వాళ్లు వచ్చి ఫోటోలు దిగి, చాలా బాధను వ్యక్తం చేశారు, రాష్ట్రప్రభుత్వం ఇది చేయాలి, అది చేయాలని డిమాండ్ చేశారు కానీ ఆరోజు నుంచి ఈ రోజు వరకు సుమారు 18నెలలు దాటిపోయింది ఒక అర్ధపైసా సహాయం కూడా కేంద్రప్రభుత్వం నుంచి ఇంత వరకు వరద సహాయం రాలేదు. ఎస్‌డిఆర్ఎఫ్ అని, ఎన్‌డిఆర్ఎఫ్ అని ఉంటుంది. గుజరాత్‌లో వరదలు వస్తే ప్రధానమంత్రిగారు స్వయంగా వెళ్లి వెయ్యి కోట్ల రూపాయలు ఇచ్చి వచ్చారు. హైదరాబాద్‌కు మాత్రం ఇప్పటివరకు వరదనీటి కోసం అర్ధపైసా కూడా సహాయం చేయలేదు. ఇది నిజంగా సిగ్గుపడాల్సిన విషయం. ఇదే నగరం నుంచి కేంద్ర కేబినేట్ మంత్రి కూడా ఉన్నారు. దురదృష్టం ఆయనకు కూడా ఎందుకో ఈ విషయంలో మనసు రావడం లేదు, హైదరాబాద్ ప్రజలకు సహాయం చేయాలన్న విషయంలో ఇప్పటిదాక పట్టించుకోలేదు.

షా కన్సల్టెన్సీ ఇచ్చిన రిపోర్టు తర్వాత ఒకవైపు నాలాలను అభివృద్ధి చేయడం, వాటిని బందోబస్తుగా చేయడం ఏమైనా ఎంక్రోచ్‌మెంట్స్ ఉంటే తీసివేయడం ఇది ఒక ఆలోచన చేస్తున్నాము. మురికినీరు, వరదనీరు కలిసి కొన్ని చోట్ల త్రాగునీరు కూడా కలిసిపోవడం వల్ల ప్రమాదాలు ఏర్పడుతున్నాయని ఇప్పుడే మిత్రులు వెంకటేష్‌గారు చెప్పారు. మనందరికి గుర్తు ఉంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇదే హైదరాబాద్ మహానగరంలో ముషీరాబాద్ నియోజకవర్గంలో భోలక్‌పూర్‌లో త్రాగునీరు, మురికినీరు కలిసిపోవడం వల్ల దాదాపు పదకొండుమంది మరణించారు. ఆ విషయం తమరికి కూడా తెలుసు. ఈప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి ప్రమాదం ఎక్కడా జరగకూడదన్న ఉద్దేశంతో ఒకవైపు ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకుంటున్నది. ఎక్కడైతే అలాంటి పొటెన్షియల్ పాయింట్స్ ఉన్నాయో వాటిని గుర్తించాము. 276అలాంటి పాయింట్లు ఉన్నాయి మురికినీరు, మంచినీరు కలుస్తాయన్న భయంతో వాటన్నింటిని రెక్టిఫై చేస్తున్నాము. హైదరాబాద్‌లో ఇదివరకు 46 శాతం సివరేజ్ ట్రీట్‌మెంట్ అయ్యేది. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో హైదరాబాద్ ఒక విశ్వనగరంగా ఎదగాలంటే వంద శాతం సివరేజ్ ట్రీట్‌మెంట్ చేయాలన్న ఉద్దేశంతో మూడు వేల ఎనిమిది వందల ఆరవై ఆరు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం డిసెంబర్‌వరకు అవన్నీ పూర్తి చేస్తాము. వివిధ చోట్ల ఎస్‌టిపిలు కడుతున్నాము. రెండు వేల ఎమ్ఎల్‌డిల మురికినీటి శుద్ధీకరణ సామర్థ్యాన్ని సంతరించుకున్న మొట్టమొదటి నగరంగా హైదరాబాద్ ఆవిర్భవిస్తుందని మిత్రులుకు చెబుతున్నాను.

బాధాకరమైన విషయమేమంటే, కేంద్రప్రభుత్వం సహాయం చేయదు, రాష్ట్రప్రభుత్వం ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోదు. ఇటీవల నేను హైదరాబాద్‌కు సంబంధించి ఎస్ఎన్‌డిపి తీసుకుంటున్నాము మాకు సహాయం చేయండి, మీరు ఎలాగో వరదనీటి సహాయం చేయలేదని కేంద్రప్రభుత్వానికి Strategic Nala Development Programme కి సహాయం చేయండని రాశాను. వారు మాకు ఇచ్చిన సమాధానం అమృత్–2 అనే ఒక ప్రోగ్రామ్ తీసుకున్నాము, అందులో లక్షపై చిలుకు జనాభా కలిగిన ఏ నగరమైనా తీసుకోవచ్చు, మీ హైదరాబాద్ నగరాన్ని కూడా తీసుకోవచ్చు అన్నారు. లక్ష పైచిలుకు జనాభా కలిగిన నగరాలు ఎక్కడ ఉంటాయి. హైదరాబాద్ కోటి పైచిలుకు జనాభా కలిగిన నగరం. దీన్ని కూడా అమృత్‌లో తీసుకోండి, మేము ఇచ్చే అమృతం తాగండి దానితో మొత్తం కట్టేయండీ అంటే వాళ్లు ఇచ్చే వంద కోట్లు, రెండువందల కోట్ల రూపాయలు హైదరాబాద్ పరిస్థితి దృష్ట్యా నాలుక గీకేసి పారేయడానికి కూడా పనికి రాదు. ఈరకమైన వైఖరిని కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్నది ఇది నిజంగా సిగ్గు చేటు, బాధాకరం, శోచనీయమని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇందులో కేంద్రప్రభుత్వ వాటా సున్నా అని మరొక్కసారి తెలియజేస్తున్నాను. కాలేరు వెంకటేష్‌గారు సివరేజ్ అండ్ స్టార్మ్ వాటర్ విషయంలో మీరు డీలింక్ చేయండని అడిగారు. తప్పకుండా ఆ ప్రయత్నంలోనే ఉన్నాము. దశల వారీగా చేసుకుంటూ ముందుకుపోతాము. సోదరుడికి అనుమానం అవసరం లేదు. మొయిన్ చెరువు గురించి సభ్యులు అడిగారు. ఆ చెరువును కూడా ఇందులో టేకప్ చేశాము. అందుకు ఆల్‌రెడీ టెండర్‌ను కూడా పిలిచాము. పనులు కూడా మొదలుపెట్టడం జరిగింది. సుమారు రూ.22కోట్లతో ఫేజ్–1లో తీసుకున్నాము. దానిని ముందుకు తీసుకొని పోతాము.

11.10 ఉ. అదేవిధంగా సరూర్‌నగర్ చెరువుకి సంబంధించి అప్ స్ట్రీమ్ చేయకుండా డౌన్ స్ట్రీమ్ చేస్తే ఏమి లాభం ఉంటుందని సభ్యులు శ్రీ సుధీర్‌రెడ్డి గారు అడిగారు. తప్పకుండా వారు చెప్పిన మాటలను పరిగణనలోకి తీసుకుంటాం. అవసరమైతే అదనపు డబ్బులు కూడా శాంక్షన్ చేస్తాము. గత వర్షాకాలంలో ఎల్.బి.నగర్ ప్రాంతవాసులు కూడా బాగా ఇబ్బంది పడ్డారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గారు కూడా బాగా తిరిగారు. ప్రతీ కాలనీకి వెళ్లారు. వారి బాధను తప్పకుండా నేను అర్థం చేసుకోగలను. దానిని కూడా తప్పకుండా టేకప్ చేస్తాము.

సోదరుడు దానం నాగేందర్ గారు మూడు విషయాలు చెప్పారు. నరేంద్రలూథర్ గారి ఇంటి పక్కన STP ఒకటి కావాలన్నారు. తప్పకుండా ఎగ్జామిన్ చేయించి అవకాశం ఉంటే అక్కడ వెంటనే టేకప్ చేస్తామని సోదరులు దానం నాగేందర్ గారికి నేను చెబుతున్నాను. దానితో పాటు CIB క్వార్టర్ ఏదైతే ఉన్నదో అక్కడ హుసేన్‌సాగర్ storm water drain ని SNDP ఫేస్-2లో ఇప్పటికే తీసుకున్నాం. రూ.6.30కోట్లతో దానిని ప్రతిపాదిస్తున్నాం. తీసుకుంటాం. అదేవిధంగా హుసేన్‌సాగర్‌లో సర్‌ప్లస్ నాలా retaining wall ని కవాడిగూడ బ్రిడ్జి నుంచి మూసీ వరకు తీసుకుని రూ.68.40కోట్లతో ప్రతిపాదిస్తున్నాం. కాని ఒక దగ్గర కొంతమందికి నష్టం జరుగుతుందని చెప్పారు. తప్పకుండా పరిశీలిస్తాం.

మా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గారు, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గారు ఇద్దరూ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గారితో కలిసి నా దగ్గరికి వచ్చి చెప్పారు. హుసేన్‌సాగర్ సర్‌ప్లస్‌లో 400 కుటుంబాలకు ఎఫెక్ట్ అవుతుందని, ఇంతమంది బాధ పడితే మంచిది కాదని చెప్పారు. దాన్ని తగ్గించి, ఎత్తు పెంచి 400 కుటుంబాల్లో కేవలం 20 కుటుంబాలకు మాత్రమే నష్టం జరిగేవిధంగా తగ్గించి, ఆ 20 కుటుంబాలకు కూడా పునరావాసం కల్పించి ఆ పనిని తీసుకుంటున్నాం. దానం నాగేందర్ గారు ప్రతిపాదించిన దాన్ని తప్పకుండా పరిశీలిస్తాం. అలాగే రెండవ ఫేస్ గురించి సభ్యులు అడిగారు. రెండవ ఫేస్ ప్రతిపాదిస్తున్నాము. కాకపోతే దానిలో పూర్తి క్లారిటీ రాలేదు. ఖచ్చితంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. జూన్ నెల వరకు అన్ని పనులు పూర్తి చేసి మళ్లీ మాన్‌సూన్ వచ్చిన తర్వాత ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది.

కౌసర్ మొహియుద్దీన్ గారు అడిగారు. మా కార్వాన్‌లో కూడా వెంటనే తీసుకోవాలి, టెండర్‌ల విషయంలో ఆలస్యమవుతుందని అన్నారు. టెండర్ టైమ్ లేట్ కాకుండా షార్ట్ టెండర్స్ పెట్టాం. టెండర్స్ ఆలస్యమవుతున్నాయని నాగేందర్ గారు కూడా చెప్పారు. వన్ వీక్ షార్ట్ టెండర్స్ మాత్రమే పెట్టాం. మాన్‌సూన్ వస్తుంది ఏప్రిల్, మే, జూన్ వరకే సమయం ఉంది కాబట్టి వేగంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం.

اگر کسی کام کے سلسلہ میں کوئی خاص شکایت ہو تو اس کے بارے میں آپ مجھے بتایئے۔ میں ضرور وہ کام کرواؤں گا۔ کوثر صاحب نے بلکاپور نالہ کی بات کی۔ ہمارے شاہ حاتم تالاب کے پاس ندیم کالونی میں لوگوں کو تکلیف ہوئی تھی جب آپ۔ اس وقت آپ، ہم اور حیدرآباد کے ایم پی صاحب سب مل کر وہاں گئے تھے۔ اس کے بارے میں بھی مجھے بہت فکر ہے کیونکہ ہمارے جو military authorities ہیں، وہ حیدرآباد کی عوام کو بے وجہ تکلیف پہنچا رہے ہیں۔ ہم نے کئی بار ان سے شکایت کی۔ ایک طرف کنٹونمنٹ میں روڈ بند کر دیتے ہیں اور دوسری طرف بلکاپور نالہ پر ایک چیک ڈیم باندھ کر شاہ حاتم تالاب کی وہ حالت کر دئے ہیں۔

ఒక వైపు కంటోన్మెంట్‌లో చెక్ డ్యామ్ కట్టి అక్కడ నీళ్లు ఆపుతున్నారు. దానివల్ల నదీమ్ కాలనీ మునిగిపోతున్నది. పోని శాతం చెరువు నుంచి క్రిందికి గోల్కొండ నుంచి ASI వరకు అనుమతి తీసుకుని కిందికి నీళ్లు వదిలి పెడదామని అనుకుంటే అక్కడ ASI అడ్డం వస్తుంది. మీది నుంచి కంటోన్మెంట్ అడ్డంగా ఉంది. ఇది మంచి పద్ధతి కాదు. వాళ్లు మేము ఏదో స్వతంత్ర దేశమన్నట్లు, తెలంగాణ ఏదో వేరే దేశమన్నట్లు పూర్తి స్థాయిలో విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. అధ్యక్షా, ఒకవేళ కఠిన చర్యలు తీసుకోవలసి వస్తే,

ہم نے کئی بار ان سے بات کرنے کی کوشش کی لیکن وہ صحیح طرح سے ٹھیک نہیں سمجھتے۔ اس لئے ہمیں بھی کچھ کرنا پڑے گا۔ اگر ضرورت پڑے تو ہم وہاں پر کرنٹ کاٹ دیں گے اور پانی کی سپلائی بھی بند کر دیں گے، پھر دیکھیں گے کہ وہ کیا کرتے ہیں۔

ఎందుకంటే కంటోన్మెంట్ హైదరాబాద్‌లో ఉంటున్నప్పుడు కలిసి మెలసి ఉండాలి గాని మా ఇష్టం వచ్చినట్లు రోడ్లు బంద్ చేస్తాం, ఇష్టం వచ్చినట్లు నాలాల మీద చెక్ డ్యామ్‌లు కడతామంటే మేము కూడా ఊరుకోము. మేము కూడా ప్రజల కోసం ఎంతకైనా తెగిస్తాం. అవసరమైతే మంచి నీళ్లు, కరెంట్ బంద్ చేస్తాం. అప్పుడైనా ఎలా దిగిరారో చూస్తాం. మా స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇక్కడే ఉన్నారు. నేను వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే పిలిచి మాట్లాడండి. ఒకవేళ వారు వినకపోతే తీవ్రమైన కఠిన చర్యలకు వెనుకాడవొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరఫున శాసనసభలో చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ప్రజల హితాన్ని కోరే వ్యక్తులుగా ఒక పైసా సహాయం చేయరు, పని చేస్తున్న ప్రభుత్వానికి అవరోధాలు కల్పించడం మంచిది కాదు.

کوثر صاحب نے دو تین مسائل اٹھائے۔ اسی طرح آپ لوگوں نے بہادر پورہ اور ملک پیٹ کے بارے میں بھی کل بتایا تھا۔ میں جلد سے جلد ان کاموں کو بھی شروع کروا دوں گا۔ اسی طرح موسی ندی پر جو برجس بنانے جا رہے ہیں، اس کے بارے میں میں تفصیل سے ڈیمانڈس میں بولوں گا۔ بہت بہت شکریہ۔

నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం

ప్రశ్న నెం.917 (15) సర్వశ్రీ కోరుకంటి చందర్, ముఠా గోపాల్, నరేందర్ నన్నపనేని, దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్యేలు:-

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ;

ఆ) వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ సిహెచ్. మల్లారెడ్డి) అ) తెలంగాణ భవన, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా భవన, ఇతర నిర్మాణ పనుల కోసం 9 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది.

ఆ) i) ప్రాణాంతకమైన ప్రమాద సహాయం

ii) అంగవైకల్య సహాయం

iii) సహజ మరణ సహాయం

iv) అంత్యక్రియల ఖర్చు

v) వివాహ బహుమతి

vi) ప్రసూతి ప్రయోజనం

vii) ఆసుపత్రి సహాయం

viii) నైపుణ్యాభివృద్ధి

xi) రిజిస్టర్ కాని వర్కర్లకు సహాయం

శ్రీ కోరుకంటి చందర్ :- అధ్యక్షా, తెలంగాణ ఉద్యమ మహానేత, కార్మికుల బాధలు, కష్టాలు, ఇబ్బందులు తెలిసిన మహా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కార్మికులు నిలబడే చోటనే నీడ, త్రాగునీటి సౌకర్యాలతో పాటు వారికి వైద్యాన్ని అందించాలనే ఒక గొప్ప సంకల్పంతో పరిపాలన కొనసాగించడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మహిళా కార్మికులకు ఇద్దరు కూతుర్లు ఉంటే కానుకగా ఇప్పటి వరకు 691 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/-ల చొప్పున ఇవ్వడం, అలాగే ఇద్దరు కూతుర్ల ప్రసూతి ప్రయోజనం క్రింద ఒక్కొక్కరికి రూ.20,000/-ల చొప్పున 2,207 మందికి ఇవ్వడం, అదేవిధంగా ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని మీద ఆధారపడిన కుటుంబాల వారికి రూ.6.00 లక్షల చొప్పున 2014 నుండి 2018 వరకు 831 మందికి ఇవ్వడం, సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.60,000/-ల నుంచి లక్ష రూపాయలకు పెంచడం, సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు ఇప్పటి వరకు 8,353 మందికి అందించడం, అలాగే నమోదు కాని కార్మిక మరణానికి రూ.50,000/-లు ఇవ్వడం జరుగుతోంది.

అంగవైకల్యం పొందిన కార్మికుడికి రూ. 20,000/-లు, పాక్షికంగా అంగవైకల్యం పొందిన కార్మికులకు రూ.10,000/-ల చొప్పున 123 మందికి ఇవ్వడం జరిగింది. కార్మిక దహన సంస్కారానికి సంబంధించి రూ.20,000/-లు 4,983 మందికి ఇవ్వడం జరిగింది. ఇంత గొప్పగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈ యొక్క ప్రాంతంలో ఉన్న ప్రతి కార్మికుడిని కంటికి రెప్పలా కాపాడాలనే గొప్ప ఆలోచనతో ముందుకు పోవడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన Coal Indiaలో పనిచేసే కార్మికులకు High Power Committeeకి మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా పెరిగిన వేతనాలను సింగరేణి కార్మికులకు ఇప్పటికీ అమలు చేయడం లేదు. NTPC లో కాంట్రాక్టు కార్మికులకు మేము ప్రత్యేకంగా 2018లో అగ్రిమెంట్ చేస్తే, ఆ అగ్రిమెంట్‌ను కూడా అమలు చేయని పరిస్థితిలో ఉన్నది. ఇక్కడ కార్మిక చట్టాలు యాజమాన్యాలకు చుట్టాలైనట్లు మనకు స్పష్టంగా అర్థమవుతున్నది. కార్మిక చట్టాలు జి.ఓ.లు అమలు చేయడం

లేదు. పోయిన సంవత్సరం జూన్ 25వ తేదీన Security Service & Employment లో పనిచేసే కార్మికుల వేతనాలను సవరిస్తూ ఒక జి.ఓ. విడుదల చేయడం జరిగింది. అలాగే జూన్ 30వ తేదీన 4వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కూడా ఇవ్వడం జరిగింది. వీటికోసం ప్రత్యేకంగా G.O.Ms.No.21, Security Services G.O.No.22, Construction & Maintenance (Roads & Building Constructions), G.O.Ms.No.23, Stone Breaking and Stone Crushing Operations, G.O.Ms.No.24, Construction & Projects, including Dams and Multi-purpose Projects, G.O.Ms.No.25, Private Motor Transportation ఇవ్వడం జరిగింది. షెడ్యూల్స్ ఇచ్చినా కూడా దీన్ని గెజిట్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న 16,72,330 మంది కార్మికులకు యావరేజ్‌గా రూ.3,000/-లు ఆర్థికంగా నష్టం జరుగుతుంది.

11.20 ఉ. ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నది. అందుకోసమే 149 పరిశ్రమలలో 74 రకాలకు సంబంధించి మాత్రమే ఈ యొక్క ఐదు జీవోలు ఇవ్వడం జరిగింది. 76 పరిశ్రమలకు సంబంధించిన వాటికి ఇప్పటికీ నిర్ధారించలేదు. ఆ రంగాల వాటికి కూడా ఈ జీవోలు అమలయ్యే విధంగా షెడ్యూల్డ్ గెజిట్‌ను తొందరగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మంత్రిగారు దీనిపై కార్మిక సంఘాలతో, యాజమాన్యాలతో ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అప్పటి నుంచి ఇప్పటివరకు యాజమాన్యాలు ఎప్పుడూ నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కార్మికులకు జీతాలు పెంచినప్పటికీ సదరు జీవోను అమలు చేయడంలో జాప్యం జరుగుతున్నది.మన గౌరవ ముఖ్యమంత్రిగారి సంకల్పం, కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలాగా చూసుకునే ప్రభుత్వం మనది కాబట్టి మన ప్రభుత్వం తప్పకుండా మన కార్మికశాఖపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని జీవోలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నన్నపనేని నరేందర్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భవన నిర్మాణ కార్మికులకు అందే ఆర్థిక సహాయం పెంచిన విషయం మరియు ఎంత వరకు మేలు చేకూరిందనేది మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని కార్మికులందరికీ అండగా ఉండడమే కాకుండా రక్షణగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది. అదే విధంగా స్థిరమైన ఆదాయం లేనివారు, చిరువ్యాపారులు, దర్జీలు, ఎన్ఆర్ఇజీఎస్, చేనేత కార్మికుల వారందరికి కూడా భవన నిర్మాణ కార్మికులకు వర్తించే విధంగా ఆడపిల్ల వివాహానికి 30 వేల రూపాయలు, డెలివరీ అయితే 30వేల రూపాయలు, సహజమరణం చెందితే రెండు లక్షల రూపాయలు, యాక్సిడెంటల్‌గా మరణిస్తే ఆరు లక్షల ముప్పై వేల రూపాయలు ఇస్తున్నారు. కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. డెలివరీకి కేసీఆర్ కిట్ ద్వారా అందించడం జరుగుతోంది. భవన నిర్మాణ కార్మికులకు లభిస్తున్న విధంగా, అసంఘటిత రంగ కార్మికులకు సహాయం లభించడం లేదు. అది వర్తించే విధంగా పాలసీని రూపొందించాలని తమరి ద్వారా సంబంధిత మంత్రివర్యులకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక కార్మికుని కొడుకుగా అక్కడున్న కష్టాల విలువ తెలుసు కాబట్టి దీనిని పరిశీలించాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- అధికార పార్టీ సభ్యులకు ప్రశ్నలలో మాట్లాడే అవకాశం కలిగితే మాట్లాడండి. ఒకవేళ రెండవ క్వశ్చన్‌లో కూడా సదరు సభ్యుల పేర్లు వచ్చినట్లైతే దయచేసి ఇతర సభ్యులకు మాట్లాడటానికి అవకాశమివ్వాలి తప్ప ఎవరూ ఇబ్బంది పడొద్దని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరుకంటి చందర్‌గారు అడిగిన ప్రశ్నకు చాలా వరకు ఆయనే జవాబు చెప్పారు. భవన, ఇతర నిర్మాణ కార్మిక చట్టం, 1996 ద్వారా కార్మికుల భద్రత, ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం పథకాలను రూపొందించబడింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఈరోజు వరకు 12 లక్షల 66 మంది భవన కార్మికులుగా నమోదయ్యారు. తొమ్మిది సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటి వరకు 1,845 కోట్ల రూపాయలతో 9 లక్షలా

455 మందికి లబ్ధి చేకూరడమే కాకుండా ఇతర నిర్మాణ కార్మికులకు మరియు వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు కూడా ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత యాక్సిడెంట్లకు ఇచ్చే పరిహారాన్ని రెండు లక్షల నుంచి ఆరు లక్షలకు పెంచడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల క్షేమం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పెంచిన విషయం వాస్తవం. అదేవిధంగా గౌరవ సభ్యులు అడిగిన మినిమం వేజెస్ జీవోల విషయం గురించి నేను తప్పకుండా రివ్యూ చేస్తాను. అదేవిధంగా గౌరవ సభ్యులు నరేందర్‌గారు అడిగిన ప్రశ్నకు అసంఘటిత కార్మికులకు కూడా ఒక వెల్ఫేర్ బోర్డు ఉన్నది. Construction board schemes అక్కడ కూడా ఇవ్వడానికి పరిశీలిస్తున్నాము. భవన నిర్మాణ కార్మికులతోపాటు, వృత్తి కార్మికుల గురించి వారు అడిగారు, అసంఘటిత రంగ కార్మికుల గురించి నా బడ్జెట్ ప్రసంగంలో తెలియజేస్తాను.

MR. DEPUTY SPEAKER :- Now, Question No.953.

R.T.C. BUSES FACILITY IN G.H.M.C. AREA AND OTHER DISTRICTS

L.A.Q.No.953 (16) Sarvasri Akbaruddin Owaisi, Ahmed Bin Abdullah Balala, Kausar Mohiuddin, Mumtaz Ahmed Khan, Mohd Moazam Khan, Jaffar Hussain, and Syed Ahmed Pasha Quadri, M.L.As:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that the TSRTC is not meeting the present commuters demand in the GHMC area and other districts of the State;

(b) whether it is also a fact that the number of city buses and mini buses has come down, compared to previous years;

(c) if so, the reasons therefor;

(d) the number of buses available in 2014 and now in Greater Hyderabad Zone and in the State;

(e) the steps taken to augment the number of buses in GHMC area;

MINISTER FOR TRANSPORT, ROADS & BUILDINGS (SRI PUVVADA AJAY KUMAR):-

(a) No Sir.

(b) Yes Sir. City buses in Greater Hyderabad Zone have come down.

(c) In view of precarious financial condition due to impact of Covid-19 and continuous hike in Diesel prices, the performance of services was reviewed and the heavy loss making and un-remunerative operations were curtailed in Greater Hyderabad City.

(d) The details of bus fleet in the State and Greater Hyderabad Zone are furnished hereunder:

Sl. No	Year	Greater Hyderabad Zone	State
1	2014	3554	9800
2	2022	2865	9057

(e) At present the Corporation is passing through critical phase financially and hence plan for augmentation of buses is put on hold temporarily.

11.30 ఉ.

جناب محمد معظم خاں(JANAB MOHD. MOAZAM KHAN): ڈپٹی اسپیکر صاحب! میں آپ کے ذریعہ اور چند سوالات ہمارے ٹرانسپورٹ منسٹر صاحب سے پوچھنا چاہ رہا ہوں۔ جی ایچ ایم سی میں جملہ کتنے بس ڈپوز ہیں؟ کل کے ڈیمانڈس میں منسٹر صاحب نے کہا کہ 689 بسوں میں کمی کی گئی ہے۔ میں آپ سے یہ پوچھنا چاہ رہا ہوں کہ جی ایچ ایم سی میں پچھلے پندرہ سال سے زیادہ جو بسیں چل رہی ہیں، وہ کتنی ہیں؟ وہ بسیں آج تک کتنے کلومیٹرس چل چکی ہیں؟ جی ایچ ایم سی میں زون وائس جملہ کتنے بس اسٹاپس ہیں، یہ جواب بھی دیئے جانے کی ضرورت ہے۔ کل کے ڈیمانڈس میں منسٹر صاحب نے کہا تھا کہ پرانے شہر میں منی بسیں بند کی جا چکی ہیں کیونکہ آر ٹی سی نقصان میں چل رہا ہے۔ آر ٹی سی کو بڑی بس کے ذریعہ فی کلومیٹر 25 روپئے آمدنی آتی ہے اور چھوٹی بس کے ذریعہ فی کلومیٹر 15 روپئے آمدنی آتی ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ بس خدمات نہ ہونے کی وجہ سے عوام میں ایک بے چینی اور تکلیف ہے۔ آپ صبح اور شام کے اوقات میں بسیں چلائیے۔ ہمارے جی ایچ ایم سی میں کئی بس ڈپوز ہیں، آپ دوپہر کے وقت بسوں کو وہاں ٹھہرا سکتے ہیں اور heavy rush کے اوقات میں بسیں چلا سکتے ہیں۔ پرانے شہر میں بائی لینس اور چھوٹی گلیاں ہیں جہاں پر بڑی بسیں نہیں چلائی جا سکتیں۔ اس کو دیکھتے ہوئے ہماری پارٹی کی جانب سے نمائندگی کی گئی تھی اور پچھلی حکومت نے منی بسیں چلانے سے اتفاق کر لیا تھا۔ ان کو بھی شروع کرنا چاہئے۔ پچھلے دو سال میں عارضی طور پر کتنے ڈپوز بند کئے جا چکے ہیں، اس کا جواب بھی دیا جانا چاہئے۔ پچھلے پانچ سالوں میں آر ٹی سی نے کتنی نئی بسیں خریدیں، اس کا بھی جواب دیا جانا چاہئے۔ آج ہمارے کے ٹی آر صاحب اور حکومت کی محنت ہے کہ حیدرآباد کی ترقی سے اسے عالمی شہرت حاصل ہو رہی ہے۔ یہاں پر کئی آئی ٹی انڈسٹریز آ رہے ہیں، infrastructure آ

رہا ہے اور ترقی ہو رہی ہے۔ دوسرے میٹرو شہروں میں کتنی بسیں ہیں اور شہر حیدرآباد میں کتنی بسیں ہیں؟ اس کا جواب بھی دیا جانا چاہئے ۔آر ٹی سی فائدہ اسی وقت دے گی جب اس کے ملازمین کا خیال رکھا جائے گا۔ آپ بسیں برابر نہیں چلا رہے ہیں تو آر ٹی سی فائدہ میں کیسے آئے گی؟ جب آپ ملازمین کو بسیں فراہم کریں گے اور وہ بسیں چلائیں گے تو اس وقت آر ٹی سی فائدہ میں آئے گی۔ ایک اور اہم بات میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ حکومت نے آر ٹی سی ملازمین کے لئے ایک دواخانہ بنانے کا وعدہ کیا تھا۔ وہ دواخانہ بننے کے وقت بنے گا۔ آپ اور ہم آدھا، ایک گھنٹہ شہر کے ایک مقام سے دوسرے مقام تک گاڑی چلاتے ہیں تو تھک جاتے ہیں۔ آر ٹی سی ڈرائیورس صبح سے شام تک non-stop شہر میں بسیں چلاتے ہیں اور انہیں اتنی تکلیف ہوتی ہے، ان کی بیماریوں کے علاج کے لئے دواخانہ بننے کے وقت بنے گا۔ اس دواخانہ کے بننے سے پہلے دوسرے دواخانوں میں ان کے علاج کا انتظام کروائیے۔ آر ٹی سی میں جملہ 48,000 افراد کام کرنے والے ہیں۔ آپ نے 2017ء سے انہیں پے اسکیل نہیں دی ہے۔ آج 2022ء آ چکا ہے لیکن انہیں پے اسکیل نہیں دیا گیا۔ انہیں پہلے ہر چھ ماہ میں ڈی اے دیا جاتا تھا۔ اس کو بھی روک دیا گیا ہے۔ تین سال سے انہیں کوئی ڈی اے نہیں مل رہا ہے۔ آر ٹی سی ملازمین کو پانچ سال کے بانڈس دئے گئے تھے اور کہا گیا تھا کہ پانچ سال کے بعد آپ ان بانڈس سے استفادہ کر سکتے ہیں۔ آج سات سال ہو چکے ہیں، لیکن اس میں کوئی پیش رفت نہیں ہے۔ حکومت کہہ رہی ہے کہ آر ٹی سی نقصان میں چل رہا ہے۔ مثال کے طور پر محکمہ اکسائیز ہے جو فائدہ میں چلتا ہے۔ جو محکمہ فائدہ میں چلتا ہے، کیا اس کا کام ہوتا ہے؟ آج شہر بڑھ رہا ہے، ترقی ہو رہی ہے اور

تلنگانہ کا نام ہو رہا ہے۔ ہندوستان میں تلنگانہ کی ایک شناخت پیدا ہو رہی ہے۔ آپ کو چاہئے کہ آپ عوام کو ہر چیز کی سہولت دیں۔ نقصان ہونے کی بنا پر اس کو نظر انداز نہیں کرنا چاہئے۔ حکومت کا کام ہے کہ وہ آر ٹی سی کو سپورٹ کرے۔ شکریہ۔

جناب ممتاز احمد خاں (JANAB MUMTAZ AHMED KHAN): جناب اسپیکر صاحب! میں ہمارے ٹرانسپورٹ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ چارمینار بس اسٹانڈ کو وہاں سے منتقل کر دیا گیا ہے۔ اس کی وجہ سے اطراف کے محلوں کے لوگوں کو تکلیف ہو رہی ہے۔ آدھا آدھا گھنٹہ ٹرافک جام ہو جاتی ہے۔ شاہ علی بنڈہ اور دار الشفاء سے جو بسیں آتی ہیں، انہیں مین روڈ پر ٹرن ہونے کے لئے کافی دشواری ہو رہی ہے۔ حکومت سے اور خصوصاً ہمارے وزیر بلدیہ سے میں یہ کہنا چاہتا ہوں کہ چارمینار بس اسٹانڈ کو acquire کر کے وہاں پر پارکنگ لاٹ بنانے کی جو تجویز ہے، وہ ایک بہت اچھی تجویز ہے۔ جس طرح سے کوٹھی میں نیچے سے بسیں گزر رہی ہیں اور اوپر آفسس بنائے گئے ہیں، اسی طرح سے چارمینار میں بھی بنانے کی ضرورت ہے تاکہ نیچے سے بسیں گزر جائیں اور اوپر پارکنگ لاٹ ہو۔ چونکہ میرا گھر بھی وہیں پر ہے، کے ٹی آر صاحب سے میری گزارش ہے کہ چارمینار بس اسٹانڈ کو وہاں سے جو منتقل کیا گیا ہے، وہاں پر پارکنگ لاٹ بنانے کی تجویز ہے۔ وہاں پر بسیں ٹرن لینے سے لوگوں کو کافی تکلیف ہو رہی ہے، آدھا آدھا گھنٹہ ٹرافک جام ہو جاتی ہے۔ جس طریقہ سے کوٹھی میں نیچے سے بسیں گزر رہی ہیں اور اوپر آفسس بنائے گئے ہیں، اسی طریقہ سے چارمینار کے پاس ڈیزائن کر کے نیچے سے بسیں گزرنے کا موقع دیجئے اور اوپر پارکنگ لاٹ بنائیے۔ چونکہ اطراف کے لوگوں کو کافی دشواری ہو رہی ہے، میری آپ کے ذریعہ گزارش ہے کہ وزیر ٹرانسپورٹ اور وزیر بلدیہ مل کر اس کا ڈیزائن بنائیں تو مناسب ہوگا۔ شکریہ۔

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, రాష్ట్రంలో నూతనంగా ఏమైనా బస్ డిపోలు, బస్ స్టేషన్‌లు నిర్మించే ప్రతిపాదన గాని ఆలోచన గాని రవాణా శాఖామాత్యులు చేస్తున్నారా లేదా అనేది సభకు తెలియజేయాలని అడుగుతున్నాను. అదే విధంగా మా ములుగు గ్రామ పంచాయతీ, మండల కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, జిల్లా కేంద్రం అయినప్పటికీ ములుగు జిల్లాలో గాని ములుగు కేంద్రంలో గాని కనీసం బస్ డిపో లేదు. అదే విధంగా ఉన్న బస్ స్టేషన్ కూడా చాలా శిథిలావస్థలో ఉంది. మా ములుగు అంటే సమ్మక్క, సారలక్క జాతర ద్వారా ఆర్‌టిసికి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నష్టం వచ్చినా ఆ జాతర ద్వారా ఆర్‌టిసికి సుమారు పది, పన్నెరు కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ మా ములుగు ప్రాంతానికి ఒక్క బస్ డిపోను కూడా ఇవ్వలేకపోతున్నారు. బస్ స్టేషన్‌కు నిధులు ఇవ్వలేకపోతున్నారు. మా ములుగు జిల్లా గాని, నియోజకవర్గం గాని టూరిజంగా ప్రఖ్యాతి గాంచుతున్నది. ఈ మధ్య కాలంలోనే రామప్ప టెంపుల్‌కు కూడా యునెస్కో గుర్తింపు వచ్చింది. సమ్మక్క, సారలమ్మ జాతర ఉన్నది కాబట్టి రాష్ట్ర ప్రజలు టూరిజం కోసం ఎక్కడికో గోవాకు వెళ్లకుండా చాలా అద్భుతమైన అటవీ పర్యాటక కేంద్రంగా ఉన్న మా లక్నవరాన్ని సందర్శిస్తే బాగుంటుంది. ములుగు జిల్లాలోనే బొగతా వాటర్‌ఫాల్స్ ఉన్నాయి. గోదావరి పరీవాహక ప్రాంతం కూడా వంద కిలోమీటర్లు ములుగు ప్రాంతంలోనే ఉన్నది. మంచి అటవీ సంపద కూడా ములుగులోనే ఉన్నది. అలాంటి ప్రాంతంలో కనీసం ఆర్.టి.సి. బస్సులు కూడా రాక మారుమూల గూడాలు, తండాలు, పల్లెల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి రవాణా సౌకర్యాన్ని విస్తృత పర్చడంతోబాటు బస్ డిపోను ఇవ్వాలి, మండల కేంద్రాలైన మంగపేట, కన్నాయిపేట, గోవిందరావుపేట, వెంకటాపురం, పాకాల కొత్తగూడాలలో బస్ స్టేషన్‌లు లేక ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నందున దయచేసి వీటన్నింటికి ఈ శాసనసభ ద్వారా మంత్రిగారు మంజూరు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

جناب پواڑہ اجئے کمار (JANAB PUVVADA AJAY KUMAR): ہمارے معظم خاں صاحب اور ممتاز احمد خاں صاحب! السلام علیکم ورحمۃ اللہ وبرکاتہ۔ ہم نے کل بھی ڈیمانڈس میں معظم خاں صاحب کو بہت سارے جوابات دئے تھے۔ آپ نے چند اور سوالات کئے ہیں اور آنکڑے بھی بہت مانگے ہیں۔ اسی وقت آنکڑے ملنا مشکل ہے۔ میں آپ کے تقریباً سوالات کے جوابات دینے کی کوشش کروں گا۔ ہمارا علاقہ کھمم ہے جہاں مسلمان زیادہ ہیں۔ میں اردو میں بولنے کی کوشش کررہا ہوں۔ اگر کچھ غلطی ہوجائے تو مجھے معاف کردیجئے۔ آپ نے کل اور آج منی بسوں کے نہ چلائے جانے کے بارے میں بتایا ہے۔ صاحب! آج پرانا شہر پرانا نہیں رہا، آپ کے سب ایم ایل ایز اور کے ٹی آر صاحب نے مل کر سڑکوں کی توسیع کردی اور شاندار فلائی اوورس بنا دئے۔ اب وہاں پر چھوٹی بسیس چلانے کی ضرورت نہیں رہی۔ وہاں پر بڑے بڑے میٹرو آرہے ہیں۔ اس سے پہلے ہم منی بسیں چلارہے تھے، اس کی جگہ اب بڑی بڑی بسیں ہی چلائی جارہی ہیں۔ منی بسوں کی .earning per km بہت کم حاصل ہوتی۔ ہم بڑی بسیں چلائیں تو زیادہ مسافرین کو لے کر جاسکتے ہیں۔ چونکہ آج سڑکیں بڑی ہوگئی ہیں، اس لئے ہم بڑی بسیس ہی چلارہے ہیں۔ پرانے شہر میں 2014ء سے اب تک ہم نے صرف 98 بسوں کو کم کیا ہے۔ اس میں 25-20 ہی منی بسیں کم کی گئی ہیں۔ آپ مجھے ایک لیٹر دیجئے۔ اگر کسی جگہ منی بسوں کی ضرورت ہے تو ہم ضرور دوبارہ شروع کردیں گے۔ بلعلہ صاحب بھی اشارہ کررہے ہیں۔ ہم ضرور آپ کی بات بھی سنیں گے۔ دو سال پہلے ڈیزل کی قیمت 62 روپئے تھی اور آج 98 روپئے تک پہنچ گئی ہے۔ ڈیزل کی قیمت بڑھنے سے آر ٹی سی کو ہر روز 1,80,00,000 کا نقصان ہورہا ہے۔ معظم خاں صاحب نے کہا کہ ہر ادارہ منافع میں چلتا ہے تو کارپوریشن کو منافع میں چلنا ہی ضروری ہے۔ اس سال ہمارے سی ایم صاحب آر ٹی سی کے لئے 1,500 کروڑ روپئے دئے۔ پچھلے سال بھی 1,500 کروڑ روپئے دئے تھے اور اس کے علاوہ 1,500 کروڑ روپئے لون گیارنٹی دئے۔ اس سے پہلے سال بھی 1,000 کروڑ روپئے دئے تھے۔ میرے منسٹر بننے کے بعد آر ٹی سی کو سرکاری خزانہ سے 4,000 کروڑ روپئے دئے گئے۔ اس سے پہلے کسی حکومت نے آر ٹی سی کو اتنا پیسہ نہیں دیا۔ اس کو بچانے کے لئے ہمارے سی ایم صاحب جدوجہد کررہے ہیں۔ آپ کو آر ٹی سی کے بارے میں جتنی فکر ہے، اس سے زیادہ ہمیں اس کی فکر ہے۔ اگر کسی روٹ میں آپ کو منی بسیں چاہئیں تو آپ اس کی نشاندہی کیجئے، میں ضرور اس کو چلانے کے لئے کوشش کروں گا۔ آپ نے ڈپوز کو بند کئے جانے کے بارے میں جو آنکڑے مانگے ہیں، اس کے بارے میں میں کہنا چاہتا ہوں کہ آج تک کسی بھی ڈپو کو بند نہیں کیا گیا ہے۔ ریاست کے سارے 97 ڈپوز چل رہے ہیں۔

ممتاز احمد خاں صاحب نے چار مینار بس اسٹانڈ کا ذکر کیا۔ جس کو چار مینار پیدل راہرو پراجیکٹ میں منہدم کردیا گیا ہے۔ اس کی وجہ سے وہاں پر بس اسٹانڈ نہیں رہا۔ چار مینار کے قریب آلودگی بڑھنے کی وجہ سے وہاں پر بسوں کو نہ چلانے کا فیصلہ لیا گیا ہے۔ جو جگہ جی اچ ایم سی کو دی گئی ہے، اگر وہ جگہ ہمیں سونپ دی جائے تو ہم ضرور وہاں پر بس اسٹانڈ بنائیں گے اور وہاں سے بسیں چلائیں گے۔ جیسا آپ نے ذکر کیا، اس سے ہمارے وزیر بلدیہ بھی متفق ہیں۔ انہوں نے خود بنا کردینے کی بات کی ہے۔ میں ان کا اور پرانے شہر کے ایم ایل ایز کا بہت شکر گزار ہوں۔

11.40 ఉ.

پی آر سی کے بارے میں میں نے کل کے ڈیمانڈس میں بھی بتایا تھا۔ جس وقت سرکاری ملازمین کو 43% فٹمنٹ دیا گیا تھا تو آر ٹی سی ملازمین کو 44% فٹمنٹ دیا گیا تھا۔ ہمارے سی ایم صاحب بہت بڑے دل کے آدمی ہیں۔ متحدہ ریاست آندھراپردیش میں بھی آر ٹی سی بہت بڑے خسارے میں چل رہا تھا۔ ریاست کی تقسیم کے وقت ان خساروں کے ساتھ ہی وہ ہمیں حوالہ کیا گیا تھا۔ مرکزی حکومت نے پٹرول اور ڈیزل کی قیمتوں میں جو اضافہ کیا، اس کا آر ٹی سی پر بہت اثر ہوا اور اسے نقصان اٹھانا پڑا۔ اس کے علاوہ کووڈ کی وجہ سے پبلک کا ٹرانسپورٹ موڈ تبدیل ہوگیا۔ لوگ پبلک ٹرانسپورٹ کے ذریعہ سفر کرنے پر آمادہ نہیں ہورہے تھے۔ وہ خود اپنی ٹو وہیلر یا فور وہیلر میں سفر کو ترجیح دے رہے تھے جس کی وجہ سے بسوں کی occupancy میں کمی ہوئی تھی۔ اس سے پہلے شہر میں 33 لاکھ مسافر آر ٹی سی بسوں میں سفر کرتے تھے مگر اب مسافرین کی تعداد صرف 22 لاکھ رہ گئی۔ اس کے علاوہ جی اچ ایم سی علاقہ میں میٹرو ریل آگئی۔ Peak hours میں پانچ لاکھ مسافرین میٹرو ریل میں سفر کررہے تھے اور کووڈ کی وجہ سے ان کی تعداد تین لاکھ ہوگئی۔ آپ کے پرانے شہر میں میٹرو ریل کے لئے اسی بجٹ میں 500 کروڑ روپئے مختص کردئے گئے ہیں۔ Modes of transport زیادہ ہونے کی وجہ سے شہر میں آر ٹی سی بسوں میں سفر کرنے والے کم ہوگئے ہیں۔ اسی لئے ہم نے صرف 689 بسوں ہی کو کم کیا ہے۔ اگر آپ شہر میں کہیں بڑی یا چھوٹی بسیں دوبارہ شروع کرنا چاہیں تو ضرور ہم ان کو دوبارہ شروع کریں گے۔ آج آر ٹی سی کی مالی حالت ٹھیک نہیں ہے۔ میں اللہ تعالیٰ سے دعا کررہا ہوں، آپ بھی دعا کیجئے کہ ہماری حالت ٹھیک ہوجائے اور جلد سے جلد آر ٹی سی کی تکلیفیں دور ہوجائیں۔

గౌరవ సభ్యురాలు శ్రీమతి డి. అనసూయ గారు గతంలో అడిగారు, ఇప్పుడు కూడా అడిగారు. ములుగు కొత్త జిల్లా అయింది. బస్ డిపో, బస్ స్టాండ్ కావాలని అడిగారు. తప్పకుండా అక్క. మేము కూడ పరిశీలిస్తున్నాం. చాలామంది శాసనసభ్యులు ఈ బస్ డిపోల గురించి అడుగుతున్నారు. చెన్నూర్‌లో కావాలని అడిగారు. అందరు అడుగుతున్నారు. అందరికీ దండం పెడుతున్నాను. కొంచెం మమ్మల్ని గాలి పీల్చుకోనివ్వండి. ఇప్పుడిప్పుడే నెల మొదటి తారీఖున జీతాలు చెల్లించుకునే పరిస్థితికి వచ్చాం. మళ్లీ ఆర్టిసి బాగుపడిన వెంబడే capital investment మీద తప్పకుండా దృష్టిపెడతాం. కొత్త బస్సులను కూడా మాకు కొనాలని ఉంది. సిటీలో డబుల్ డెక్కర్ బస్సులు తీసుకురావాలని, పాత హెరిటేజ్ తీసుకురావాలని మా మంత్రి వర్యులు కెటిఆర్ గారు కూడా చెబుతున్నారు. కనీసం పది, పదిహేను డబుల్ డెక్కర్ కొనేటువంటి పరిస్థితి లేకపోతే వారే పెద్ద మనసు చేసుకొని హెచ్ఎండిఏ తరఫున పది డబుల్ డెక్కర్ బస్సుల కొనుగోలుకి నిధుల సహాయం చేస్తామని చెప్పారు. శ్రీమతి అనసూయ గారు చెప్పినట్లు మేడారం జాతరలో ఆర్టీసి బస్సులు నడపడం

వల్ల మాకు ఆదాయం రాలేదు గానీ, సర్వీస్ మాత్రం ఇవ్వగలిగాము. కేవలం రూ.11కోట్లు మాత్రమే ఆదాయం వచ్చింది. 2,743 బస్సులతో, దాదాపు 11 లక్షల మంది ప్యాసెంజర్లని ఆ అమ్మల(సమ్మక్క-సారలమ్మ) దర్శనం కోసం వచ్చే భక్తులకి మేము సౌకర్యం కల్పించాం గానీ అందులో మాత్రం మాకు లాభం ఏమి రాలేదు. మేము కష్టపడి ఇంకా ఎక్కువ సర్వీస్ చేశామని తెలియజేస్తూ, సభ్యులు అంకెల రూపంలో అడిగిన ప్రశ్నలకి తప్పకుండా సమాధానాలను కమ్యూనికేట్ చేస్తామని తెలియజేస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER :- Remaining questions are postponed. The Question Hour is over. All the papers included in the Agenda are laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE:

"A copy of the Annual Report of the Trnasmission Corporation of Telangana Limited for the year, 2019-20, as required under Section 394 of the Companies Act, 2013."

Now, Introduction of Government Bills.

GOVERNMENT BILLS

1. The Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022.

MR. DEPUTY SPEAKER :- I request the Minister for Finance, Medical, Health and Family Welfare to move the Motion for leave to introduce the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, MEDICAL, HEALTH AND FAMILY WELFARE):- Deputy Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022."

MR.DEPUTY SPEAKER :- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2022."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

2. The Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

MR.DEPUTY SPEAKER :- I request the Minister for Agriculture, Co-operation and Marketing to move the Motion for leave to introduce the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

SRI SINGIREDDY NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION AND MARKETING):- Deputy Speaker Sir, I beg to move :

"That leave be granted to introduce the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

MR.DEPUTY SPEAKER :- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR. DEPUTY SPEAKER :- Now, moving of Demands for Grants. I request the Minister for Education to move the Demand No.XII (12) - School Education, Demand No.XIII (13) - Higher Education and Demand No. XIV (14) – Technical Education.

SMT. PATLOLLA SABITHA INDRA REDDY (MINISTER FOR EDUCATION):- Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 13,686,26,02,000/- under Demand No. XII (12) – School Education."

Deputy Speaker Sir, I beg to move:

"That The Government be granted a sum not exceeding Rs. 1,962,78,59,000/- under Demand No. XIII (13) – Higher Education."

Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 394,93,38,000/- under Demand No.XIV (14) – Technical Education."

MR. DEPUTY SPEAKER:- I request the Minister for Prohibition & Excise, Sports & Youth Services, Tourism & Culture and Archaeology

to move the Demand No. XV (15) – Sports and Youth Services and the Demand No. XXXVII (37) – Tourism, Art and Culture.

SRI V. SRINIVAS GOUD (MINISTER FOR PROHIBITION & EXCISE, SPORTS & YOUTH SERVICES, TOURISM & CULTURE AND ARCHAEOLOGY): Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.176,64,57,000/- under Demand No.XV (15) – Sports and Youth Services."

Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.849,76,43,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

MR. DEPUTY SPEAKER: I request the Minister for Finance, Medical, Health and Family Welfare to move the Demand No.XVI (16) – Medical and Health.

SRI T. HARISH RAO (MINISTER FOR FINANCE, MEDICAL, HEALTH AND FAMILY WELFARE): Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.10,711,03,29,000/- under Demand No. XVI (16) – Medical and Health."

MR. DEPUTY SPEAKER: I request the Minister for Municipal Administration & Urban Development, Industries and Information Technology, Electronics & Communication to move the Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

SRI KALVAKUNTLA TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, INDUSTRIES AND INFORMATION TECHNOLOGY, ELECTRONICS AND COMMUNICATIONS) :- Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 10,590,91,81,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

MR. DEPUTY SPEAKER :- I request the Minister for Labour & Employment, Factories and Skill Development to move the Demand No. XX (20) – Labour and Employment."

SRI CHAMAKURA MALLA REDDY (MINISTER FOR LABOUR & EMPLOYMENT, FACTORIES AND SKILL DEVELOPMENT):- Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 511,37,62,000/- under Demand No.XX (20) – Labour and Employment."

MR. DEPUTY SPEAKER :- I request the Minister for Forest & Environment and S&T, Endowments and Law to move the Demand No XXVI (26) – Administration of Religious Endowments and the Demand No XXIX (29) – Forest, Science, Technology and Environment.

SRI ALLOLA INDRA KARAN REDDY(MINISTER FOR FOREST & ENVIRONMENT AND S&T, ENDOWMENTS AND LAW) :- Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.411,04,71,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

Deputy Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,419,35,43,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment."

MR. DEPUTY SPEAKER :- Demands are moved. Cut Motion Nos.82-129 are deemed to have been moved.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

82. Sri Bhatti Vikramarka Mallu:- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 13,686,26,02,000/- for School Education by Rs. 100/-.

Private Schools Managements are charging heavy fees, causing great hard ships to the middle class people.

83. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 13,686,26,02,000/- for School Education by Rs.100/-.

Mid day Meals supplied in the Schools are of most inferior quality.

84. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 13,686,26,02,000/- for School Education by Rs.100/-.

Proper Toilets are not being provided in schools there by specially Girl students are facing lot of problems.

85. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 13,686,26,02,000/- for School Education by Rs.100/-.

Government is not able to supply the Uniforms and Text Books in time.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

86. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

Lands of Osmania University is being allotted to private persons for construction of Buildings, Commercial Complexes.

87. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

Large scale scarcity of Lecturer posts is prevailing. Students are suffering.

88. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

Due to allocation of minimum budget to Universities, quality education is not able to be provided and also development of Universities has come to stand still.

89. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

వివిధ విశ్వ విద్యాలయాలల్లో అధ్యాపక, బోధనేతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందువల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.

90. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

Government Universities are being totally neglected and Private Universities are encouraged in the State.

DEMAND NO. XIV - TECHNICAL EDUCATION

91. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక ఐ.టి.ఐ. కేంద్రాలలో సరైన మౌలిక సదుపాయాలు లేనందుకు.

92. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

అనేక ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల సందర్భాల్లో మేరిట్‌కు తిలోదకాలు ఇస్తున్నందుకు.

93. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

అనేక ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రమాణాల మేరకు మౌలిక సదుపాయాలు లేనందుకు.

94. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

ఐ.టి.ఐ. మరియు పాలిటెక్నిక్ బోధకుల వేతనాలలో వ్యత్యాసం ఉంటున్నందుకు.

95. Sri Turupu Jaya Prakash Reddy:- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

అనేక పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉన్నందుకు.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

96. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి చర్యలు తీసుకోనందుకు.

97. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో ఫిజికల్ ఫిట్‌నెస్ మరియు ఫిజికల్ లిటరసి కేంద్రాల ఏర్పాటుకు చర్యలను తీసుకోనందుకు.

98. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

ప్రస్తుత రంజీ క్రికెట్ పోటీలకు వేదికగా హైదరాబాదు అర్హతను దక్కించుకొనేందుకు చర్యలను తీసుకోనందుకు.

99. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

హైదరాబాద్‌లోని ఉప్పల్ అంతర్జాతీయ స్టేడియం నిర్వహణ విషయమై నిర్లక్ష్యధోరణిని చూపుతున్నందుకు.

100. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పాలక మండలి సభ్యుల మధ్య సమన్వయాన్ని కల్పించే విషయంలో వైఫల్యం చెందుతున్నందుకు.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

101. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,711,03,29,000/- for Medical and Health by Rs. 100/-.

Financial benefit of Rs. 50,000/- to the family members of the patients who lost their lives due to Covid - 19.

102. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,711,03,29,000/- for Medical and Health by Rs. 100/-.

Several infrastructure like CT Scan, X-ray machine and others are not functioning properly and no technicians are available in Government hospitals.

103. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,711,03,29,000/- for Medical and Health by Rs. 100/-.

Due to negligent attitude of the staff of the Niloufer hospital several newly born children have lost lives.

104. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,711,03,29,000/- for Medical and Health by Rs. 100/-.

Employees health cards are not being accepted similarly Arogyasree patient are not been admitted in private hospitals.

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

105. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Beautification and purification of Musi river have not taken up. Large scale

encroachments on either side of musi river are taking place, no check.

106. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Permission given for the illegal constructions under GHMC and other parts of the State, no action has taken on them. But illegal structures are being demolished.

107. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Several people including political leaders have violated G.O.Ms. 111 and constructed huge Constructions and Farm Houses, Surroundings of Himayat Sagar and Osman Sagar.

108. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Government has failed in taking up the purification of Hussain Sagar Lake in Hyderabad.

109. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Government has failed in the extension of the Metro Rail from M.G.B.S. - Faluknuma to Rajiv Gandhi International Airport.

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

110. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Un-organised sector Labour is not being provided with minimum wages.

111. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Eradication of Child Labour in various Factories and Hotels is not being controlled.

112. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Regarding most inferior quality of Food is being supplied in various Hostels, no check.

113. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Building Construction Labour are not been given their rights. Government failed to protect their rights.

114. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Several factories and companies are generating huge pollution there by causing health hazards tothe common people, no check.

DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

115. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చిన్న దేవాలయాల జీర్ణోద్ధరణకు చర్యలు తీసుకోనందుకు.

116. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చిన్న దేవాలయాల మాన్యాలు అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ చర్యలు తీసుకోనందుకు.

117. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

శిథిలావస్థకు చేరుకుంటున్న అనేక ప్రముఖ దేవాలయాల మరమ్మత్తులకు చర్యలు తీసుకోనందుకు.

118. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక దేవాలయాల్లో పారిశుధ్య నిర్వహణ సరైన విధంగా లేనందుకు.

119. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక దేవాలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమానికి సరైన చర్యలు తీసుకోనందుకు.

DEMAND NO. XXIX - FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

120. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

రాష్ట్రంలో అనేక చోట్ల అడవులు అక్రమంగా నరికివేత ఘటనలను అరికట్టలేక పోతున్నందుకు.

121. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

Greater Hyderabad పరిధిలోని అనేక పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్య వ్యర్థాల ఘటనలను నియంత్రించ లేక పోతున్నందుకు.

122. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు, రవాణాకు సరైన సదుపాయాలను ఏర్పాటు చేయనందుకు.

123. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల పారిశ్రామిక వ్యర్థాల కారణంగా నీటి వనరులను కాలుష్యం బారిన పడకుండా పరిరక్షింప చేయలేక పోతున్నందుకు.

124. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

వన్య మృగాల రక్షణకు సరైన రక్షణ చర్యలు తీసుకోనందుకు.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

125. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism, Art and Culture by Rs. 100/-.

మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పరిసరాలను టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయుటకు తగినన్ని నిధులను కేటాయించనందుకు.

126. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism, Art and Culture by Rs. 100/-.

టూరిజం శాఖ పరిధిలోని హోటల్స్ నిర్వహణ బాధ్యత నుండి తప్పుకుంటున్నందుకు

127. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism, Art and Culture by Rs. 100/-.

రాష్ట్రేతర ప్రాంతాలలోని అనేక పర్యాటక ప్రాంతాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించనందుకు.

128. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism, Art and Culture by Rs. 100/-.

టూరిజం శాఖ వారి బస్సుల మరమ్మత్తులకు సరైన సౌకర్యాలను కల్పించనందుకు.

129. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism, Art and Culture by Rs. 100/-.

రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు లభించినప్పటికి దానిని తగినట్లుగా అభివృద్ధి చేయడానికి నిధులను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనందుకు.

వాయిదా ప్రతిపాదన

శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారు మరియు ఇతరులు... కృష్ణా యాజమాన్య బోర్డుకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

MR. DEPUTY SPEAKER:- Now tea break.

(The House then adjourned at the time of 11.53 a.m.)

12.40 మ. (టీ విరామానంతరం సభ మ.12.45 గం.కి ప్రారంభమైనది)

(గౌరవ డిప్యూటి స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు)

MR. DEPUTY SPEAKER:- Now discussion on Demands for Grants.

శ్రీ గాదరి కిషోర్‌కుమార్(తుంగతుర్తి) :- అధ్యక్షా, డిమాండ్స్‌లో భాగంగా ఎడ్యుకేషన్, ఎక్సైజ్, మున్సిపల్, ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంటుకి సంబంధించి ఈరోజు నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను. ప్రత్యేకంగా ఎడ్యుకేషన్‌కి సంబంధించి అధ్యక్షా Education is the only weapon to change the world అని నెల్సన్ మండేలాగారు చెప్పినటువంటి మాట. అదే విధంగా మన దగ్గర విద్యా ప్రమాణాలు పెంచాలని చెప్పి, మహిళలకు విద్యను అందించాలని భారతదేశంలో ఒక విప్లవంలాగా తీసుకువచ్చిన మహాత్మా జ్యోతిబాపూలేగారు..విద్య లేనిదే విత్తు లేదు, విత్తు లేనిదే వివేకం లేదు, వివేకం లేనిదే ఆలోచన లేదు, ఆలోచన లేకపోతే మీకు ఆత్మగౌరవమే లేదని చెప్పి నినదించి, విద్య యొక్క ప్రాశస్త్యాన్ని కొనసాగిస్తూ ఆరోజు వారు చేసినటువంటి కార్యక్రమాలను ప్రతీ సందర్భంలో మా కేసీఆర్‌గారు గుర్తు చేసుకుంటూ, చెవులల్లో ప్రతిధ్వనించే విధంగా మా అందరికీ పదేపదే చెబుతూ ముందుకు నడిపించే విషయం మాకు చాలా సందర్భాలలో గుర్తుకు వస్తూ ఉంటుంది.

ఎందుకు ఈ విషయం చెప్పాల్సి వస్తోందంటే.. బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు హరీష్‌రావు గారు చాలా స్పష్టంగా చెప్పారు. విద్య అనేటటువంటిది మార్కుల కోసమే కాదు, సమూలమైన మార్పు కోసం పని చేయాలని మా కేసీఆర్‌గారి విశ్వాసం అని చెప్పి హరీష్‌రావుగారు మరొక్కసారి గుర్తు చేశారు. అది వాస్తవం అధ్యక్షా. ఎందుకంటే తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌గారు కేజీ టు పీజీ విద్య తీసుకురావాలి, దాని ద్వారా మాత్రమే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుంది. తెలంగాణ అంటేనే మనకు చదువు రాదు అన్నట్లుగానో, లేకపోతే వీళ్లకి తెలివి లేదు అన్నట్లుగానో మాట్లాడేటటువంటి వారి యొక్క చెంప ఛెళ్లుమనిపించే విధంగా రేపు మన భవిష్యత్తు తరాలని తయారుచేసి, ధీటుగా ప్రపంచానికి అందించాలని కేసీఆర్‌గారు ఎప్పుడూ అంటుండేవారు. ఉద్యమ సందర్భంలో

కూడా సమీక్షలు నిర్వహిస్తున్న సమయంలో కూడా మాతో మాట్లాడుతూ, రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకున్నావు కదా కిషోర్, నువ్వు రా, రేపు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత విద్య ఏ రకంగా ఉండాలనే దాని మీద చర్చిద్దాం అంటుంటే మేము పోయి కూర్చుని మాట్లాడుతుంటే మూడు రోజులు, నాలుగు రోజులు చాలా రకాలుగా డిస్కషన్స్ జరిగేవి. గురుకుల పాఠశాలలు ఎన్ని ఉన్నాయి, ఈ గురుకుల పాఠశాలలను ఏం చెయ్యాలి, గురుకుల పాఠశాలలు పెడితే హాస్టల్స్ ఏమవుతాయి, హాస్టల్స్ ఎట్లా ఉన్నాయి, అక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయి, వాటిని మెరుగుపరచానికి ఏం చెయ్యాలి, మీరు చదువుకున్నప్పుడు మీకు ఇచ్చిన డైట్ చార్జెస్ ఏమిటి, అక్కడి పరిణామాలు ఎలా ఉండేవి అని ప్రతి సందర్భంలో మాట్లాడుతూ, మ్యానిఫెస్టోలో కేజి టు పీజి పెట్టాల్సిన సందర్భం వస్తే, దాదాపు మూడు రోజులు కేవలం విద్యకు సంబంధించిన అంశం గురించే మాతో డిస్కస్ చేసిన తరువాతనే మ్యానిఫెస్టో తయారుచేసిన సందర్భాన్ని నేను గుర్తుచేసుకుంటున్నాను. ఆరోజులన్నీ ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయి.

నిజమే కదా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, ఇంత గొప్పగా ముందుకు పోవడం గురించి మేము చర్చలు జరుపుతుంటే, బయట తెలంగాణ రాష్ట్రం వస్తుందా, రాదా అని భయాలు ప్రజ్వరిల్లుతుంటే, కేసీఆర్‌గారు మాత్రం కమిట్‌మెంటుతో తెలంగాణ వస్తుంది, వచ్చిన తెలంగాణలో విద్యను ఎలా అభివృద్ధి చేసుకోవాలి, ఇరిగేషన్ ఎలా డెవలప్‌చెయ్యాలి, ఇలా అన్ని శాఖల గురించి బ్లూ ప్రింట్ ముందే తయారుచేసుకుని, ముందుకు సాగుతున్నటువంటి నేపథ్యం. ఈ రోజు పద్దులలో భాగంగా విద్యా శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఎమౌంట్ ఏదైతే ఉందో, దాదాపు 17 వేల కోట్లు, కేవలం ఆ 17 వేల కోట్లనే విద్యకు సంబంధించిన పద్దుగా చూడవలసిన అవసరం లేదు అధ్యక్షా. మిగతా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా అన్ని వెల్ఫేర్ డిపార్టుమెంట్ల నిర్వహణ కూడా మనం విద్య క్రిందనే పరిగణించి, చూడాల్సిన పరిస్థితి. అంటే విద్యకు సంబంధించిన అంశం పట్ల, దాని గురించి ఉండే కమిట్‌మెంట్, దానికి ఇవ్వాల్సిన ఇంపార్టెన్స్ పట్ల. మొదటి విడతలో పూర్తి స్థాయిలో వ్యవసాయం మీద, ఇరిగేషన్ మీద కాన్సన్‌ట్రేట్ చేసి, డెవలప్ చేసినట్లుగానే ఈసారి విద్య మీద, హెల్త్ మీద కాన్సన్‌ట్రేట్ చేసి, ఉన్నటువంటి మొత్తం సమస్యలను పరిష్కరించి, తెలంగాణను భారతదేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో కేసీఆర్ గారు కనబడుతున్నారు.

ఈసారి తీసుకున్నటువంటి స్పష్టమైన కార్యక్రమం మన ఊరు – మన బడి. నిన్న ప్రశ్న కూడా వేశాము. చాలా సుదీర్ఘమైన చర్చ జరిగింది. గురుకుల పాఠశాలల విషయంలో కూడా నిర్ణయం తీసుకుని, దాదాపు 927 గురుకుల పాఠశాలలు ఈరోజు భారతదేశంలో ఏ ఇతర రాష్ట్రంలో కూడా లేనటువంటి గురుకుల పాఠశాలలను మన రాష్ట్రంలో ఏర్పాటు చేసి, ముందుకుపోయేటటువంటి ప్రయత్నం. ఇక్కడ మరొక సందర్భాన్ని కూడా గుర్తు చేసుకోవాలి అధ్యక్షా. పోయినసారి ఎస్సీ డెవలప్‌మెంట్ మినిస్టర్‌గా జగదీష్‌రెడ్డిగారు ఉన్నప్పుడు, కడియం శ్రీహరిగారు డెప్యూటి సి.ఎం.గా ఉన్నప్పుడు దళిత శాసన సభ్యులందరం అంబేద్కర్‌గారి 125వ జయంతిని పురస్కరించుకుని ఏదన్నా మంచి కార్యక్రమం చేయాలి, 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడదామని అందరం కలిసి, ఒక నిర్ణయం తీసుకుని, కేసీఆర్‌గారి దగ్గరకు వెళ్లాం. వారికి మా విన్నపాన్ని తెలిపాము. సార్ చాలా సింపుల్‌గా మాట్లాడుతూ, అంబేద్కర్‌గారి విగ్రహాలు కొత్తగా పెట్టేది ఏమీ లేదు, తెలంగాణలోగాని, భారతదేశంలోగాని, ప్రపంచవ్యాప్తంగా వారికి ఉండాల్సినటువంటి గౌరవం వారికి ఉన్నది. కాని వారి ఆశయాన్ని కొనసాగించాలంటే విగ్రహాన్ని పెట్టడం ద్వారా మాత్రమే సరిపోదు. విగ్రహం పెడదాం. అదొక అంశం. వారి ఆలోచనని కొనసాగించాలి, వారి ఆశయాన్ని సాధించాలంటే మనం తప్పకుండా ఒక నిర్ణయం తీసుకోవాలని చెప్పి, అప్పటికప్పుడు వారు చెప్పిన మాట ఏమిటంటే 125 గురుకుల పాఠశాలలను నేను వారి జయంతి సందర్భంగా ఇస్తున్నాను అని ప్రకటించారు. అంటే ఎంతటి గొప్ప అవగాహన, ఎంత కమిట్‌మెంటు ఉంటే, ఎంత సంకల్పం ఉంటే అది సాధ్యమవుతుందని దయచేసి మనందరం ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. మేము కేవలం విగ్రహం

ఏర్పాటుచేయాలని ఆలోచన చేశాము. ఆ రోజు జరిగినటువంటి ఆ నిర్ణయం తదనంతరం అన్ని గురుకుల పాఠశాలలు ఒక్క ఎస్సీలకే పరిమితమైతే బాగుండదని మిగతా శాసన సభ్యులు కూడా కోరితే, దశల వారీగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖల ద్వారా నిర్వహించే గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచుతూ దాదాపు 925 గురుకుల పాఠశాలలను రాష్ట్ర వ్యాప్తంగా అత్యద్భుతంగా నిర్వహిస్తున్నటువంటి సందర్భం.

12.50 మ. ఒక ఉదాహరణ చెబుతాను. కరోనా సందర్భంలో గురుకుల పాఠశాలలు బంద్ చేసి పిల్లలను ఇండ్లకు పంపించడం జరిగింది. నేను నిజాయతీగా చెబుతున్నాను. చాలా మంది తల్లిదండ్రులు దయచేసి గురుకుల పాఠశాలలు తెరవండి. మా పిల్లలకు మా ఇంటి దగ్గర కంటే మెరుగైన సదుపాయాలు, వసతులు, భోజనం గురుకులాల్లో దొరుకుతున్నది. దయచేసి గురుకులాలను తెరవండని విజ్ఞప్తి చేసినందుకు మన దగ్గర మంత్రిగారు సమీక్ష నిర్వహించుకొని ఆలోచన చేశారు. ఒకవేళ పాఠశాలలు నిర్వహించిన తర్వాత కరోనా పిల్లల్లో కొద్దిగా కనిపిస్తే మళ్లీ మనల్నీ బద్నామ్ చేస్తారు, మన వెంబడి పడుతారు, అభాసుపాలు చేస్తారు కాబట్టి దయచేసి ఈ విషయంలో ఆలోచన చేయాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వం వెనుకాముందు అయిన పరిస్థితిని మనం చూశాము. అత్యద్భుతంగా మైనారిటీ పాఠశాలలు ఉన్నాయి. గతంలో చాలా తక్కువగా ఉన్న వాటిని దాదాపు 204కి పెంచడం జరిగింది. ఆ తర్వాత ముస్లిం అమ్మాయిలను బయటకు పంపించాలన్నా, పిల్లలు బయటకు వెళ్లడానికి ఇబ్బందిపడుతున్నారని ఒక పెన్ స్ట్రోక్‌తో మొత్తాన్ని జూనియర్ కళాశాలలుగా చేయండని నిర్ణయం తీసుకుని వాటన్నింటిని జూనియర్ కళాశాలుగా చేయడం జరుగుతున్నది. ఆ విధంగా సోషల్ వెల్ఫేర్‌లో, బి.సి. వెల్ఫేర్‌లో, ఎస్.టి వెల్ఫేర్‌లో ఉన్న అన్నింటిని జూనియర్ కళాశాలలుగా చేయాలన్న నిర్ణయం తీసుకుని ఎంత వరకు అవకాశం ఉంటే అంతవరకు మెరుగైన సదుపాయాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిని బట్టి విద్యపట్ల ముఖ్యమంత్రికి కమిట్‌మెంట్ ఏవిధంగా ఉన్నదో అర్థమవుతున్నది. విద్యతోనే మార్పు సాధ్యమవుతుంది. పిల్లలందరూ చదువుకొని బయటకు వచ్చి ప్రపంచంతో పోటీ పడాలి. దాని కోసం కేసీఆర్‌గారు చాలా స్పష్టంగా అన్ని నిర్ణయాలు తీసుకొని ముందుకు పోతున్నారు.

గురుకుల పాఠశాలల నిర్వహణకు సంబంధించి కూడా దాదాపు ఒక్కొక్క విద్యార్థి మీద రూ.60,000లు ప్రభుత్వం ఖర్చుపెడుతున్నారు, మొత్తంగా చూస్తే సుమారు లక్షా ఇరవై అయిదు వేల రూపాయలు ఖర్చు వస్తున్నది. డైట్‌కు సంబంధించి రోజుకు రూ.36లు ఇస్తున్నారు. గత టర్మ్‌లో హాస్టళ్లల్లో డైట్ చార్జీలకు సంబంధించి ఇబ్బందవుతున్నదని శాసనసభలోనే ఒక సభ్యుడు ప్రశ్నను అడిగితే కేసీఆర్‌గారు వారిని పిలిచి మీరు విద్యార్థి నాయకులుగా పని చేశారు, మీకు అనుభవం ఉంది కాబట్టి మీరు సమావేశం ఏర్పాటు చేసుకుని నిర్ణయం తీసుకోమని పైన ఉన్న కమిటీ హాలుకి వెళ్లమని నన్ను ఆరోజు ఆర్.కృష్ణయ్యగారు కూడా సభలో ఉండేవారు, ఆయన బి.సిల సంక్షేమం కోసం పాటుపడుతారు కాబట్టి ఆయన్ని కూడా తీసుకెళ్లండని చెప్పారు. మేము సమావేశంలో కూర్చొని లిస్ట్ ఫైనల్ చేసి ఇంత పెంచితే బాగుంటుందని చెప్పగానే వెంటనే సభలోకి వచ్చి ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేసి పెంచడం జరిగింది. ఆ కమిట్‌మెంట్, కన్విక్షన్ ముఖ్యమంత్రిగారికి ఉన్నది కాబట్టే ఇది సాధ్యమైంది. గురుకుల పాఠశాలలో రూ.36లు ఇస్తున్న డైట్ ఛార్జీలను ఏ మాత్రం అవకాశం ఉన్నా దాన్ని కూడా పరిశీలించి రూ.50ల వరకు పెంచితే మెరుగైన అవకాశం విద్యార్థులకు కల్పించినవారమవుతామని కాబట్టి దాన్ని గమనించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

రెసిడెన్షియల్ స్కూళ్లకు ఆదర్శవంతమైన నాయకుడు ఎవరంటే పి.వి.నరసింహారావుగారు. ఈ రాష్ట్రంలో మొట్టమొదటగా గురుకులపాఠశాల కాన్సెప్ట్ తీసుకొచ్చింది, వారి బ్రెయిన్ చైల్డ్ లాగ సర్వేల్ గురుకుల పాఠశాల వచ్చింది. ఆ సర్వేల్ గురుకుల పాఠశాలలను వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 1971వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. అప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా వారికి మిత్రులుగా

ఉన్న మద్ది నారాయణరెడ్డిగారు అక్కడ భూమిని దానం చేస్తే సర్వేల్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. అది సంస్థాన్ నారాయణపురంలో ఉంటుంది. ప్రస్తుతం యాదాద్రి జిల్లాలో ఉన్నది, గతంలో నల్గొండ జిల్లాల్లో ఉండేది. దాన్ని ప్రారంభించుకోవడం జరిగింది. ఇది ఓపెన్ క్యాటగిరికి సంబంధించిన గురుకుల పాఠశాలగా ఉన్నది. నిమ్నస్థాయి వర్గాలను అభివృద్ధిలోకి తీసుకొని రావాలంటే సెపరేట్ గురుకుల పాఠశాలలను తేవాలని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను స్థాపించడం జరిగింది. పి.వి.నరసింహారావుగారు ప్రారంభించిన గురుకుల పాఠశాలలు టి.ఆర్.ఇ.ఐ.ఎస్.. అంటే తెంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ క్రింద నిర్వహించబడుతాయి. దానికి సంబంధించిన ఛైర్‌పర్సన్ కూడా విద్యాశాఖ మంత్రిగారే ఉంటారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా ప్రిన్సిపల్ సెక్రటరీగారు ఉన్నారు. దాన్ని క్రింద నిర్వహించబడుతున్న పాఠశాలలు కేవలం 35మాత్రమే ఉన్నాయి. 35పాఠశాలలను కూడా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఒక రెండు గురుకుల పాఠశాలలు జూనియర్ కళాశాలుగా ఉండేవి, మిగిలిన 33 పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకునే మంచి నిర్ణయం బాగా జరిగింది. ఒక అంశమేమంటే ఈ సొసైటీ ఏర్పాటైన తర్వాత సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మనం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌గా అనౌన్స్ చేసుకుని ముందుకు పోయాము. ఆ సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సంబంధించి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయి. మీ ద్వారా నేను మంత్రిగారిని కోరేదేమంటే, గోల్డెన్ జూబ్లీకి సంబంధించిన నిర్వహణ కూడా ఛైర్‌పర్సన్‌గా మంత్రిగారే ఉన్నారు కాబట్టి దాని అధికారికంగా నిర్వహించి ఆ స్కూల్ యొక్క ప్రాశస్త్యాన్ని పెంచాలి. పి.వి.నరసింహారావుగారిని మరొక్కసారి గుర్తు చేసుకుని ఆ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న 35పాఠశాలలు ఓపెన్ క్యాటగిరికి సంబంధించిన వాళ్లు మాత్రం చాలా మంది లబ్ధి పొందుతారు. ఈ అంశాన్ని ప్రత్యేకంగా ఎందుకు చెబుతున్నానంటే చాలా సార్లు కేసీఆర్‌గారు అసెంబ్లీ వేదికగా ఒక మాట ఏమన్నారంటే ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాల వారికి రెసిడెన్షియల్ పాఠశాలలు ఇచ్చారు, ఓపెన్ క్యాటగిరిలో కూడా పేదవిద్యార్థులు ఉన్నారు కాబట్టి దయచేసి వారికి కూడా అవకాశం కల్పించవని చాలామంది అడుగుతున్నారు. వారి గురించి కూడా ఆలోచన చేయాలన్నారు. వారి ఆలోచనలో భాగంగానే ఇందులో 35 పాఠశాలలు మాత్రమే ఉన్నాయి కాబట్టి ఇది ఓపెన్ క్యాటగిరికి సంబంధించిన సొసైటీ కాబట్టి దీనిని కూడా నియోజకవర్గానికి ఒక స్కూల్‌ను కేటాయిస్తూ ఒక నిర్ణయం తీసుకుంటే చాలా మంది అగ్రవర్ణాలకు సంబంధించి నిరుపేద విద్యార్థులకు లాభం చేకూరే అవకాశం ఉంది. ఈ గోల్డెన్ జూబ్లీ 50 సంవత్సరాల వేడుక సందర్భంగా ఆ స్కూల్‌ను విజిట్ చేసి అక్కడ జరగాల్సిన అభివృద్ధిని చూసి అందులో భాగంగా ఇలాంటిది అనౌన్స్ చేస్తే అనేకమంది విద్యార్థులకు లాభం జరిగే అవకాశం ఉంటుంది. అక్కడి పూర్వవిద్యార్థులు, alumni association వాళ్లు కూడా ఇప్పటికే చాలా కార్యక్రమాల కోసం, డెవలప్‌మెంట్‌కోసం ప్రయత్నం చేశారు. అలుమ్ని ప్రొడక్ట్‌గా డిజిపిగారు, ఎంతోమంది ఐఎఎస్‌లు, బుర్రా వెంకటేశంగారు, సురేందర్ మోహన్‌గారు ఉన్నారు. మల్లారెడ్డిగారు కూడా ఉన్నారు, ఆంధ్రలో ఏసిపి గా, ఇక్కడ నాగిరెడ్డిగారు ఉన్నారు, నేను కూడా ఆ స్కూల్ నుంచి ప్రొడక్ట్‌గా ఉన్నాను. చాలా మంది డాక్టర్లు, ఇంజనీర్లు, అమెరికాలో చాలా మంది బ్యూరోక్రాట్స్‌గా పని చేసిన సందర్భాలు ఉన్నాయి. అంత మంచి స్కూల్‌ను దాన్ని ప్రాశస్త్యాన్ని కాపాడుకోవాలి కాబట్టి దయచేసి గోల్డెన్ జూబ్లీ కి సంబంధించిన నిర్వహణలో ప్రత్యేక దృష్టిపెట్టి అధికారికంగా నిర్వహించాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మొదటి నుంచి ఉన్న మోడల్ కాబట్టి ఆ క్యాటగిరిలో ఉన్న స్కూళ్ల సంఖ్యను పెంచి, అందరికి లబ్ధి చేకూరే ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇందాకే డైట్ ఛార్జీలకు సంబంధించిన అంశం చెప్పాను. రెగ్యులర్ డిగ్రీ కోర్సు చదివినా, ప్రొఫెషనల్ కోర్సు చదివినా ట్యూషన్ ఫీజుకి సంబంధించి వేరియేషన్ ఉందంటే అర్థముంటుంది. ఎందుకంటే డిగ్రీ కాలేజీలో చదువుతున్న పిల్లల ట్యూషన్ ఫీజు, ప్రొఫెషనల్ డిగ్రీ కాలేజీలో చదువుతున్న పిల్లల ట్యూషన్ ఫీజులో తేడా ఉంటుంది. డిగ్రీ కాలేజీలో చదువుతున్న విద్యార్థికి 21 సంవత్సరాలు ఉండి, ప్రొఫెషనల్

డిగ్రీ కాలేజీలో చదువుతున్న విద్యార్థికి 21 సంవత్సరాలు ఉంటే ఇద్దరు తినే తిండి మాత్రం సమానంగా ఉండాలి కదా. కానీ ఆ విధంగా గత ప్రభుత్వాలు ఇవ్వలేదు. రెగ్యులర్ డిగ్రీ కోర్సు చదివే విద్యార్థులకు తక్కువ అమౌంట్ ఇచ్చి, ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు ఎక్కువ అమౌంట్ ఇచ్చి అక్కడ కూడా తేడా ఉండేది. వాటన్నింటిని మన రాష్ట్ర ప్రభుత్వం తిప్పి కొట్టి ఏ కోర్సులో చదివినా వాళ్లకు సమానంగా డైట్ ఛార్జీలన్నింటిని ఇచ్చే ప్రయత్నం చేయండని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు.

గురుకుల పాఠశాలతోపాటుగా మహిళల కోసం ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ తర్వాత కూడా చాలా మంది టౌన్‌లకు వెళ్లి కానీ మరెక్కడికైనా వెళ్లి రూమ్ తీసుకొని ఉండాలంటే చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి కనపడుతున్నది కాబట్టి వాటి నుంచి బయటపడే మార్గంలో భాగంగా రాష్ట్రంలో దాదాపు 46 మహిళా డిగ్రీ కళాశాలలు ఇప్పటికే కేటాయించి అందులో 5 కళాశాలలలో పి.జి. కోర్సులను కూడా పెట్టి అత్యద్భుతంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. ఉన్న వెసులుబాటును గమనంలోకి తీసుకుని ఎక్కడైతే జూనియర్ కళాశాలలో విద్యను పూర్తి చేసుకున్న మహిళలు ఎక్కువశాతం కనపడుతున్నారు కాబట్టి వాటిని గమనించి డిగ్రీకళాశాలల సంఖ్యను పెంచితే ఇంకా లాభం చేకూరుతుందనే అంశాన్ని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

హాస్టల్‌లో ఉండే డైట్ ఛార్జీలు కానీ, హాస్టల్‌లో పెట్టే భోజన సదుపాయాలకు సంబంధించి భారతదేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యంతో భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్న ఏకైక రాష్ట్రం, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు మాత్రమే అన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. గతంలో ఫారెస్ట్ కళాశాల లేకుండేది. ములుగులో ఏర్పాటు చేసుకున్నాము. అవసరమైతే ఈ సంవత్సరం వంద శాతం ఫారెస్ట్ యూనివర్శిటీ పెడతామని చెప్పారు. దానితోపాటుగా మహిళలకు సంబంధించి ప్రత్యేకమైన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. ఇది అత్యద్భుతమైన నిర్ణయం. సభ్యులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మేము కూడా మహిళలందరి తరఫున హృదయ పూర్వకమైన ధన్యవాదాలు ముఖ్యమంత్రిగారికి తెలియ జేస్తున్నాను. మన దగ్గర మహిళా యూనివర్సిటి అవసరం ఉన్నది. మనకు రావాలి. దానికి సంబంధించి ఒక మంచి నిర్ణయం జరిగింది. అందులో భాగంగానే ప్రభుత్వం చేస్తున్న కెజీ టు పిజీ కి సంబంధించినటు వంటివన్నీ కూడా ఒక్కొక్కటిగా నిర్వహించుకుంటూ దశల వారీగా పోతేనే సాధ్యమయ్యిందనేది కూడా మనందరి కండ్ల ముందు కనపడుతున్నది. ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు, అదే విధంగా మోడల్‌స్కూల్స్, కేజీబివి వంటి రకరకాల పేర్లతో మనకు పాఠశాలలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం చేసిన నిర్ణయాలు, కేసీఆర్‌గారు తీసుకునే ఆలోచన ఎంత అద్భుతంగా భారతదేశానికి దిక్సూచి లాగ పని చేస్తున్నదో అర్థమవుతున్నది కానీ భారతదేశంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మాత్రం ఏ ఒక్క రూపాయి రాష్ట్రానికి ఇచ్చి సపోర్ట్ చేయకపోగా గతంలో యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన మోడల్ స్కూల్స్ వ్యవస్థలో మొట్టమొదట వారు ఏమన్నారంటే పదిశాతం రాష్ట్ర ప్రభుత్వం భరించుకోండి, 90శాతం కేంద్రప్రభుత్వం ఇస్తుందని చెప్పారు.

1.00 మ. ఏడాది పూర్తి కాకముందే కేంద్రంలో ఉన్న యుపిఏ ప్రభుత్వం మేము 75 శాతం ఇస్తాం, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని చెప్పడం జరిగింది. ఇవ్వాళ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా 50 శాతం ఇస్తాం గాని రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించాలని చెప్పి, ఏడాది పూర్తికాక ముందే అలా కాదు గాని 25 శాతం ఇస్తాం, 75 శాతం మీరు పెట్టుకోమని చెప్పి, తరువాత చేతులెత్తేశారు అధ్యక్షా. మోడల్ స్కూల్స్ పథకాన్ని చాలా గొప్పగా ప్రవేశపెట్టిన తరువాత మొత్తానికి మొత్తంగా చేతులెత్తేసి మాకు సంబంధం లేదు ఉంచితే ఉంచుకోండి లేకపోతే తీసేసుకోండి అన్నారు. ఆ ఉద్యోగులను గాలికి వదిలివేశారు. మోడల్ స్కూల్స్ మన రాష్ట్రంలో కొనసాగించే విధంగా కేసిఆర్ గారు సహృదయంతో ఒక నిర్ణయం తీసుకుని ఆ స్టాఫ్ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ సర్వీసెస్ క్రిందికి తీసుకుని, వాళ్లకోసం సర్వీసు బుక్‌ని క్రియేట్ చేసి, జీతాలు ఇవ్వడం జరుగుతోంది. ఇంత అత్యద్భుతంగా

మోడల్‌స్కూల్స్ నిర్వహిస్తున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కేజీబివి స్కూల్స్ విషయంలో కూడా అంతే, మేము ఇంత శాతం ఇస్తాం, అంతా మీరు పెట్టుకోండి. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచి సంక్రమించిన పథకాలు. తర్వాత అంగన్‌వాడీ కేంద్రాలు కూడా అంతే, మొదట 10-90, 25-75, 50-50, 75-25 శాతం ఇచ్చి, ఖతం తీసిపడేశాం ఇష్టం ఉంటే ఉంచుకోండి లేకపోతే లేదు అన్నారు. మిగతా రాష్ట్రాల్లో అయితే అంగన్‌వాడీ కేంద్రాలు తీసివేశారు. మన దగ్గర కేసీఆర్ గారు రూ.1,500 కోట్ల భారమైనా, రెండు సార్లు జీతాలు పెంచి, వాళ్లు ఉండాలి, పిల్లలకు చదువు చెప్పాలి, వారికి కావలసిన పౌష్టికాహారాన్ని ఇవ్వాలి, అమృతహస్తం ఇవ్వాలి, ఆరోగ్యలక్ష్మి ఇవ్వాలి అని చెప్పి, ఈరోజు కొనసాగిస్తున్నారు. ఆశావర్కర్ల విషయంలో.. మీకు ప్రోత్సహకాలు ఇస్తాం గాని జీతాలు మాత్రం ఉండవు అని కొన్ని రాష్ట్రాల్లో ఎక్కడో ఒకచోట కొనసాగిస్తే, కొన్ని రాష్ట్రాలు కొనసాగించలేదు. కాని కేసీఆర్ గారు, వాళ్ల ప్రజల ఆరోగ్యభద్రత కోసం పని చేస్తున్నారు, వాళ్లకు ప్రోత్సహకాలే కాదు పర్‌ఫెక్ట్ శాలరీ ఇద్దాం అని గతంలో కొంత పెంచారు, మొన్న రూ.6,000/-లు ఇవ్వాలనే ఒక నిర్ణయం తీసుకుని, వాళ్ల కోసం కూడా ఈనాడు పని చేస్తున్నారు. అంటే ఎవరి ఆలోచన విధానం ఏ విధంగా కొనసాగుతున్నది? మీరు రూపాయి ఇవ్వకపోగా ఉన్నటువంటి పథకాలను ఎత్తేవేస్తారు, చేయాల్సిన సపోర్ట్ చేయరు, బయటికి వెళ్లి మాత్రం పొడుగు, పొడుగు మాటలు మాట్లాడి ఇష్టం వచ్చినట్లు అభాసుపాలు చేసే ప్రయత్నం చేస్తారు.

ఈరోజు ప్రభుత్వం విద్య మీద ఖర్చు పెడుతూ, విద్యా రంగాన్ని పటిష్టపరుస్తున్నది. అందులో భాగంగానే యూనివర్సిటీలను కూడా స్థాపించడం జరుగుతున్నది. ఉస్మానియా యూనివర్సిటీలో సెంటినరీ సెలబ్రేషన్స్ కొరకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్లు ఇచ్చి యూనివర్సిటీని ఆదుకునే ప్రయత్నం చేస్తూ, తద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కలుగుజేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా మనకు ఇచ్చిన పరిస్థితి కనపడలేదు. అదే అలీఘర్ ముస్లిం యూనివర్సిటికో, లేదా బెనారస్ హిందూ యూనివర్సిటీకో సెంటినరీ సెలబ్రేషన్స్ అవుతున్నాయంటే రూ.150కోట్లు ఇస్తాం, రూ.200కోట్లు ఇస్తాం అని అక్కడ ఇచ్చుకుంటున్నారు. కాని మన దగ్గర మాత్రం ఇవ్వరు. ఎందుకు ఇవ్వరంటే తెలంగాణ అంటే కక్ష. తెలంగాణ అంటే వివక్ష. ఎప్పుడు చూసినా తెలంగాణ మీద కోపం వెళ్లగక్కాలి, కుట్రలు పన్నాలి, దీన్ని ఆగం చేయాలి. భారతదేశంలోనే రోల్ మోడల్ లాగా కనపడి అందరినీ ఏకం చేసి ఇదిగో, ఈ రాష్ట్రంలో ఇట్లా జరుగుతుంది, మా రాష్ట్రాన్ని ఎందుకు చేయరు అని మిగతా రాష్ట్రాల్లో ఉద్యమాన్ని పుట్టించి రేపు ఎవరి మీదికి పంచాయతీకి పోవాలి అంటే కేంద్రం మీదికి అని చెప్పి, వచ్చి దానిని గద్దె దింపి, ఎక్కడ తరిమి కొడతారో అనే భయాందోళనతో ఉన్న కేంద్రప్రభుత్వ పెద్దలు అభివృద్ధి చేసే ఆలోచన చేయకపోగా ఎట్లా తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని విచ్చిన్నం చేయాలి, ఎట్లా ఏకమవుతున్న తెలంగాణను ఆగం చేయాలి అనే కుట్రలో భాగంగా ఇవన్నీ కనబడుతున్నాయి.

తెలంగాణ రాష్ట్రంలోని 11 యూనివర్సిటీలలో కాంట్రాక్టు అధ్యాపకులుగా 1,335 మంది పని చేస్తున్నారు. ప్రొఫెసర్స్ లాగా పనిచేస్తూ ఉంటారు. మనం ఇచ్చిన జి.ఓ. 104, 105, 106 ద్వారా జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో పని చేస్తున్న 5,000 మందికి పైగా ఉద్యోగస్తులకు 46 శాతం వరకు జీతాలు పెంచడం వల్ల లబ్ధి చేకూరింది. కేసీఆర్ గారు అత్యద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రతీసారి ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే జీతాలు పెంచేది, ఈసారి ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులతో సహా అందరికీ దీన్ని వర్తింపచేయండి అని నిర్ణయం తీసుకున్న ఏకైక నాయకుడు మన కేసీఆర్ గారు మాత్రమే. ఎవరికీ కూడా ధైర్యం సరిపోదు. మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి ఏమిటంటే, ఉస్మానియా యూనివర్శిటీ లాగా మిగతా పది యూనివర్శిటీలలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు దాదాపు 1,335 మందికి ఎందుకో మరి అది వర్తింపచేయబడలేదు. దయచేసి దాన్ని గమనంలోకి తీసుకుని, వారికి కూడా వర్తింపజేస్తే బాగుంటుందని మీద్వారా

మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే యూనివర్సిటీల్లో మెస్ చార్జీలు చాలా తక్కువ ఖర్చుతో కూడుకొని ఉంటుంది, ఒక 10, 15 కోట్ల రూపాయలు కూడా ఉండదు. చాలా మంది విద్యార్థులు ఉద్యమ సమయంలో పాల్గొన్నారు. ఈనాడు వాటన్నింటినీ గమనంలోకి తీసుకుని కేసీఆర్ గారు రూ.7.00కోట్లు మాఫీ చేశారు. అవి పోను ఇంకా కొన్ని బకాయిలు ఉన్నట్లుగా వారు చెబుతున్నారు. వాటిని కూడా పూర్తి స్థాయిలో చేసినట్లయితే ఇంకా లాభం జరుగుతుంది. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన భవనాలలో కొన్ని మరమ్మతులు చేయవలసిన అవసరముంది. ఆర్ట్స్ కళాశాలను కూడా కొద్దిగా మరమ్మతులు చేయించవలసి ఉంది. వాటి మీద గౌరవ మంత్రి గారు ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచన చేసి, వారికి ఇవ్వాల్సిన నిధుల విషయంలో సహకరిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రాశస్తి కలిగిన యూనివర్సిటీ, ఉద్యమాలకు పురుడు పోసిన యూనివర్సిటీ, ఆ ఉద్యమాల గడ్డ నుంచే, ఆ వేదిక నుంచే 14 సంవత్సరాలు కేసీఆర్ గారి వెనకాల నిలబడి, ఉద్యమంలో భాగస్వాములై, 172 కేసులు పెట్టుకుని, 6 నెలలు జైలుకు వెళ్లిన నాకు ఈరోజు కేసీఆర్ గారు అవకాశమిస్తే, తుంగతుర్తి ప్రజలు ఆశీర్వదిస్తే మీ ముందర రెండవసారి ఎమ్మెల్యేగా నిలబడే అవకాశం దొరికింది. ఆ ప్లాట్‌ఫార్మ్‌ని గుర్తు పెట్టుకొని, దానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించే బాధ్యత మా మీద ఉంటుంది. దయచేసి దానిని గమనించాల్సిన అవసరముంది. ఉస్మానియా యూనివర్సిటీ ఏర్పడి ఇప్పటికి 104 సంవత్సరాలు అయింది. ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీలో అడ్మిషన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటే అందులో దాదాపు 66 శాతం మహిళలే ఉన్నారు. అక్కడ రీసెర్చ్ కాలేజీలో తగిన వసతులు సమకూర్చి ప్రోత్సాహకరమైన పరిస్థితులు కల్పించాలని కోరుతున్నాను. గతంలో RGNF, Regional Fellowship వంటి వాటన్నింటిని కూడా కేంద్రప్రభుత్వం ఎత్తేసింది. రీసెర్చ్ చేస్తున్న ఎస్సీ విద్యార్థులకు ఇచ్చే రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్ స్కీమ్ పేరుతో దాదాపు రూ.30 వేలు, రూ.50 వేలు వస్తూ ఉండేది. దాన్ని ఎందుకో కేంద్రప్రభుత్వం ఎత్తేసింది. ఎందుకంటే కక్ష. దళితులు అంటే వాళ్లకు గిట్టదు. వాళ్లకు రిజర్వేషన్ అంటే గిట్టదు. దళితులు బయటికి వస్తే ఓర్వరు. మత ఘర్షణలను రెచ్చగొట్టాలి, దేవుని పేరు చెప్పుకోవాలి, ఎంతసేపు ఉన్న ఓట్లను దండుకోవాలి తప్ప వీళ్లకు సోయిలేదు. కాబట్టి దయచేసి దాన్ని మనం గమనంలోకి తీసుకుని కేసీఆర్ ఫెలోషిప్ పేరుతో రీసెర్చ్ చేస్తున్నటువంటి ఎస్సీ విద్యార్థులకు నెలకు ఎంతో కొంత మొత్తాన్ని ఇస్తూ, సహకరించగలిగితే ఒక మంచి కార్యక్రమం అవుతుంది కాబట్టి దాని గురించి ఆలోచన చేయమని మీద్వారా మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. విద్యార్థులు రీసెర్చ్ చేయడం ద్వారా లాభం చేకూరే అవకాశముంటుంది కాబట్టి తద్వారా అందరికీ మంచి అవకాశాలు వస్తాయి దాన్ని గమనించమని చెబుతూ, ఆ యూనివర్సిటీ ప్రాశస్త్యాన్ని కూడా కాపాడే విధంగా అందులో ఉన్న మరమ్మతులను కూడా గమనంలోకి తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

విద్యార్థులు మంచిగా చదువుకొని, గొప్పగా తయారు కావాలని, ప్రపంచంతో పోటీ పడాలని వాళ్లకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తూ, టికెట్ చార్జీలు ఇస్తూ, ముఖ్యమంత్రి గారు అంబేద్కర్ ఓవర్‌సీస్ ఫెలోషిప్ పేరుతో, మహాత్మా జ్యోతిభాపూలె ఓవర్‌సిస్ ఫెలోషిప్ పేరుతో రూ.20.00 లక్షలు ఇవ్వడం జరుగుతోంది. ఈ విధంగా మన దగ్గర మాత్రమే సాధ్యమవుతుంది. ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు చాలా మంది లబ్ధి పొందారు. ఇంకా ఎక్కడైనా కొద్దిమంది ఓపెన్ కేటగిరికి సంబంధించి పేదవాళ్లం మాకు ఇబ్బందిగా ఉంది కాబట్టి మాకు కూడా అవకాశం ఇవ్వండి అని బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా కొంతమంది అప్లై చేసుకున్న వారిని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన నిర్ణయం తీసుకొని వారిని కూడా బయటికి పంపే ప్రయత్నం చేస్తున్నారు. చదువుకునే విద్యార్థి ఎవరైనా, ఏ కులమైనా, ఏ మతమైనా వారికి ఇవ్వాల్సిన మౌలిక సదుపాయాలు, ఇవ్వాల్సిన అవకాశాల విషయాల్లో

కల్పించాల్సిన బాధ్యత మనదే. కాబట్టి మనం వంద శాతం వీటిని ముందుకు తీసుకుపోవాల్సిందే. ఆ సంకల్పంతో, ఆ నిర్ణయంతో కేసీఆర్ గారు ఈరోజు అత్యద్భుతమైన పథకాలను తీసుకువచ్చి అందరి విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారు. మా వాళ్లు అడిగారు, ఓవర్‌సీస్ ఫెలోషిప్‌లో కొన్ని దేశాలు లేవు సార్, అంటే ఏ దేశం వెళితే ఏమవుతుంది ఇచ్చేండయ్యా అని చెప్పారు. అలాగే కొన్ని యూనివర్శిటీలు కొన్ని కోర్సులు పెట్టడం లేదు సార్, అంటే అర్హత ఉంది కాబట్టి వారు రాసుకొని పోగలిగితే, వాళ్లకు రావలసిన క్రైటేరియా గనుక ఉంటే ఇచ్చేయండి అని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

అప్పుడెప్పుడో ఒక అమ్మాయిని చిన్నప్పుడు తీసుకువెళ్లి క్రిస్టియన్ స్కూల్‌లో వేస్తే, క్రిస్టియన్ పేరు పెట్టారని ఈమె ఎస్సీ కాదు క్రిస్టియన్ పేరు ఉందని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు, చదువుకునే అవకాశం కల్పించండి సార్ అని నేను మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ గారికి చెబితే, తర్వాత నేను చెప్పకముందే, గుర్తు ఉంది తమ్మీ, ఆ అమ్మాయి పేరు లక్ష్మీ ప్రసన్న కదా అని అన్నారు. అంటే మా మంత్రులకు ఉన్న కమిట్‌మెంట్. ఒక మాట చెబితే వెంటనే పేరు గుర్తు పెట్టుకొని, రెండు, మూడు రోజుల్లో చేయిస్తాను, అవసరమైతే ముఖ్యమంత్రిగారితో మాట్లాడి సమస్యను పరిష్కరిద్దామని చెప్పారు. ఒక దళిత మహిళ చదువుకోవడానికి యుఎస్ వరకు వెళ్లింది, అక్కడ కాలు మోపింది, చదువుకుంటోంది, ఇబ్బందిపడుతోంది కాబట్టి కాపాడుకోవలసిన బాధ్యత మనది. తెలంగాణ రాష్ట్ర బిడ్డ ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే కాపాడుకుందాం, వాళ్లను బయటికి తీసుకువద్దాం, వాళ్ల ఎదుగుదలకు సహకరిద్దామని చెప్పి ఈరోజు కేసీఆర్ గారు అందరినీ ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

1.10 మ. దానిని అర్థం చేసుకుని ఎలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా లాభం జరుగుతుంది, మహిళలకు విశ్వవిద్యాలయాలు, అటవీ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు తీసుకొని రావాలి. ఇంత గొప్పగా మహిళల కోసం ప్రత్యేకంగా డిగ్రీ కళాశాలలు, పీజీ కళాశాలలు పెట్టి ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరిగిందని, ఇదొక మంచి నిర్ణయమే కాకుండా ఇది అవసరమని 15వ ఆర్థిక సంఘం అభినందించి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించమని చెప్పడంతోబాటు మిగతా రాష్ట్రాలు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని చెప్పిన పరిస్థితిని గుర్తుచేస్తున్నాను. విద్యకు సంబంధించి గురుకుల పాఠశాలల్లో జరుగుతున్నవి జరుగుతుండగా, రెగ్యులర్‌గా జరగాల్సిన జెడ్‌పి పాఠశాలలు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు కొన్ని ఉంటాయి. వీటి విషయంలో ఏ రకంగా చేస్తే బాగుంటుందనే నిర్ణయం వచ్చినప్పుడు గతంలో మన ప్రభుత్వం పూర్తి స్థాయిలో వ్యవసాయం, ఇరిగేషన్ మీద దృష్టి కేంద్రీకరించినందున, ఈసారి విద్య, ఆరోగ్యంపైన దృష్టి కేంద్రీకరించి వందశాతం పాఠశాలలను బాగుచేద్దామని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈసారి అత్యద్భుతంగా మన ఊరు-మన బడి, మన బస్తీ- మన బడి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. చాలా స్పష్టంగా బడ్జెట్‌లో పొందుపరచి ఒక మాటను చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.7,289 కోట్లతో దశల వారీగా పాఠశాలల అభివృద్ధి పనులు ప్రభుత్వం చేబట్టబోతున్నది. ఇందులో భాగంగా ఇది మూడు సంవత్సరాల ప్రణాళికగా రూపొందించుకుని 35శాతం మొదటి విడత, 35 శాతం రెండవ విడత, 35శాతం మూడవ విడతగా తీసుకుని పాఠశాలలను అభివృద్ధి చేసుకుందాం. మొదటి విడత క్రింద 35శాతం ఏవైతే తీసుకుంటున్నామో అందులో మండలాలు యూనిట్‌గా, ఆ మండలాల్లో ఉన్న పాఠశాలల్లో అది ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, జెడ్‌పి పాఠశాలలైనా అన్నింటిని సమానంగా 35శాతం తీసుకోండి. మొదటి విడత క్రింద 9 వేల123 పాఠశాలలు రూ.3,497 కోట్లతో అభివృద్ధి చేద్దామనే ఒక మంచి నిర్ణయానికి నాంది పలకడం జరిగింది. మన ఊరు-మన బడి కార్యక్రమం అనౌన్స్ అయిన తర్వాత బయట మొత్తం అదే చర్చ జరుగుతున్నది. ఏ పాఠశాలలో ఏమి చేయాలి? ఏ పాఠశాలలను ఏ విధంగా పెంచుకోవాలి, కరోనా సందర్భంగా గానీ, ఇంకేదో కారణం చేత కానీ ప్రైవేటు పాఠశాలలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడింది. ప్రైవేటు పాఠశాలల అడ్మిషన్లు మొత్తం ప్రభుత్వ పాఠశాలలకు రావడం వల్ల విపరీతంగా అడ్మిషన్లు పెరిగాయి కాబట్టి దానికి తగ్గ

మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి, కావాల్సిన టీచర్లు, స్టాఫ్‌ను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మన ఊరు-మన బడి కార్యక్రమం అత్యద్భుతమైనది. అనేక కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి ఎలాగూ అవకాశం దొరికింది కదా అని ప్రజాప్రతినిధులు కానీ, లోకల్‌గా ఉన్న ఎస్‌ఎంసి ఛైర్మన్‌లు, ఏ.ఇలు, సర్పంచులు, పాఠశాలల హెడ్ మాస్టర్లు ఇష్టం వచ్చినట్లుగా సదరు నిధులను దుర్వినియోగం చేయకుండా, నిజంగా ఎక్కడైతే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నదో ఆ పాఠశాలల్లోనే ఈ అమౌంట్‌ను వినియోగించుకోవడం ద్వారా విద్యార్థులకు లాభం చేకూరే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో 12 రకాల పనులతో పూర్తి చేయాలనే మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. డిజిటల్ విద్య, విద్యుద్దీకరణ, త్రాగునీటి సరఫరా, సరిపడా ఫర్నిచర్, పాఠశాల మరమత్తులు, పాఠశాలలకు రంగులు వేయడం, గ్రీన్ చాక్‌బోర్డు, ప్రహరీగోడ, కిచెన్ షెడ్, అదనపు తరగతి గదులు, భోజనశాల, నీటి వసతితో మరుగుదొడ్లు వంటి 12 రకాల పనులను చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. సగం పని చేసి తర్వాత చూద్దామని వదిలేయకుండా ఒకసారి ఒక పాఠశాలను మొదలుపెడితే మొత్తం అన్ని పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దానితోపాటుగా ఏ పనులు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి, కమిటీ వేసుకోండి, ఆల్‌రెడి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ పేరుతో ఛైర్మన్, లోకల్‌గా ఉన్న ఏ.ఇ., లోకల్ సర్పంచ్, లోకల్ స్కూల్ హెడ్‌మాస్టర్ నలుగురితో కలిపి కమిటీ వేసుకొని అకౌంట్ ఓపెన్ చేసుకొని కలెక్టర్ అకౌంట్‌లో డబ్బులు పడతాయి, డబ్బులు తీసుకొచ్చి మీ అకౌంట్‌లో వేస్తే మీరే పని చేసుకోండి. ఏపని కావాలో మీరే నిర్ణయం తీసుకోండన్నారు. కేసీఆర్‌గారు ఏది చేసినా సమగ్రమైన అవగాహనతో ఒకసారి నెత్తికి ఎత్తుకున్నాడంటే కొసెల్లిందాక దాని వెంబడి పడి ఆ పని పూర్తి చేస్తారు. ఒక సినిమాలో హీరో రజనీకాంత్ లేటుగా వచ్చినా లేటెస్టుగా వస్తాననే ఒక డైలాగ్ చెప్పినట్లుగా మన కేసీఆర్‌గారు ఒకవేళ చేయడం ఆలస్యమవుతుందేమో కానీ చేయడం పక్కా, అది కూడా పరిపుష్టిగా, పూర్తిగా, సంపూర్తిగా చేస్తారనేది మాత్రం వాస్తవం. దానిని మనం అర్థం చేసుకోవాలి.

ఇంగ్లీషు మీడియం బోధన విషయంలో.. ఇంగ్లీషు మీడియం బోధన అంటే టీచర్లకు ట్రైనింగ్ ఏమైనా ఇస్తారా దయచేసి గమనించమని చెప్పాను. ఎందుకంటే గతంలో అందరూ తెలుగు మీడియం బ్యాగ్రౌండ్‌లో చదువుకొని ఉపాధ్యాయులుగా వచ్చిన వారు కాబట్టి వారితో ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన చేయించాలంటే దానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో ఆలోచన చేయాలని కోరగా వెంటనే వారు స్పందించి వందశాతం ట్రైనింగ్ ఇప్పించేందుకు ఆలోచన చేశాము, ట్రైనింగ్ ఏ విధంగా చేయబోతున్నామో కూడా చెబుతామని మంత్రిగారు అసెంబ్లీ వేదికగా ప్రకటించడం జరిగింది. ప్రతి ఒక్క స్కూల్‌కు ఒక డిజిటల్ క్లాస్ రూమ్ ఉండాల్సిందే అని చెప్పారు. మాన్యువల్‌గా మరియు దృశ్య, శ్రవణ రెండింటి ద్వారా బోధన జరిగితే పిల్లలకు ఎఫెక్టివ్‌గా ఉంటుంది. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా డిజిటల్ క్లాస్ రూమ్‌లకు మొట్టమొదట ప్రాధాన్యతనిచ్చి అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేయమని చెప్పారు. కరెంటు బిల్లులు కట్టడానికి డబ్బులు ఉండకపోవడం వల్ల చాలా పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ ఉండదు. ఈసారి ఆ ఇబ్బంది లేకుండా ఎలక్ట్రిసిటీని ఏర్పాటు చేయబోతున్నారు. గతంలో టాయిలెట్స్ ఉన్నా నీటిసౌకర్యం ఉండకపోవడంతోబాటు వాటిని శుభ్రపరిచే వ్యక్తి కూడా ఉండేవారుకాదు. నిన్న మంత్రిగారిని ప్రత్యేకంగా స్కావెంజర్ కావాలని అడిగితే గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీల పరిశుభ్రతకు సంబంధించి జి.ఓ. ఇస్తున్నాము, వాటి ద్వారా పాఠశాలలను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఆ విధంగా చేయాలంటే దాదాపు 22,000మంది అవసరం ఉంటుంది, ఒక పాఠశాలలో ఒక మనిషి అవసరం ఉంటుంది, రోజు ప్రొద్దున వచ్చి క్లాస్ రూమ్స్ క్లీనింగ్ చేయడం వంటి అనేక పనులు ఉంటాయి కాబట్టి చాలా మంది ఉపాధ్యాయ సంఘాలు నిన్న ఈ క్వశ్చన్ అవర్ అయిపోయిన తర్వాత

మాతో మాట్లాడారు. గ్రామపంచాయతీ నుంచి వచ్చిన వారు పరిశుభ్రతకు సంబంధించి మరుగుదొడ్లు శుభ్రపరిచి, క్లాస్‌రూమ్‌లు శుభ్రం చేసి వెళ్లిపోతారు తప్ప మిగతా సమయం కేటాయించరు, పూర్తిస్థాయిలో పాఠశాలల్లో వారు అందుబాటులో ఉండరు. అలాంటిది కాకుండా బాగా సంఖ్య ఉన్న స్కూల్స్‌కు, మొత్తం అన్ని పాఠశాలలకు 22,000మంది ఇవ్వమని చెప్పడం లేదు. దాదాపు 60శాతం మంది విద్యార్థులు 35శాతం తీసుకున్న స్కూళ్లల్లోనే కవర్ అవుతున్నారని మంత్రిగారు చెప్పారు. ఆ విధంగా మెరుగ్గా ఉన్న 35శాతం పాఠశాలలకైనా స్కావెంజర్‌లను కనీసం కేటాయించగలిగితే తక్కువ మోతాదులో లాభం చేకూరే అవకాశం ఉంటుంది కాబట్టి దాన్ని అయినా పరిశీలించమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మన ఊరు–మన బడి కార్యక్రమానికి సంబంధించి రెండు రకాల ఖాతాలు తీయాలని నిన్న మంత్రిగారు చెప్పారు. ఒకటేమో ఇందాక చెప్పిన ఎస్ఎమ్‌సి ఛైర్‌పర్సన్, ఏ.ఇ, హెడ్ మాస్టర్, సర్పంచ్ అదే విధంగా పూర్వవిద్యార్థులందరూ కలిసి వారు కూడా ఒక అకౌంట్ ఓపెన్ చేసుకుని లక్ష రూపాయలు ఇచ్చినవారు ఆ కమిటీలో మెంబర్‌గా ఉండి వారు సిఎస్ఆర్ ఫండ్స్ కానీ, స్వతంగా సేకరించిన వ్యక్తిగత ఫండ్స్‌కానీ పెట్టుకుని వాటిని కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడానికి సంబంధించిన జి.ఓ.ను ఇచ్చేశారు. వారే సొంతంగా చేసుకోకుండా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చేశారు. దానితోపాటు వాళ్లిచ్చే అమౌంట్ ఎనిమిది లక్షల రూపాయలు, పది లక్షల రూపాయలు అయితే ఆ డబ్బును బట్టి వారి పేర్లను పెట్టుకునే వెసులుబాటు ఉంటుందని చెప్పినట్లుగా ఆ విషయంలో నాకు అవగాహన ఉన్నది. ఎంతెంత డబ్బు ఇస్తే ఏ రకమైన పేర్లు పెట్టుకోవాలా అనే విషయాన్ని మంత్రిగారు స్పష్టంగా చెప్పగలిగితే ఎవరైనా ఆసక్తిగల వ్యక్తులు ఉంటే మేము కూడా వారితోమాట్లాడి ఆ డబ్బును సమీకరించే ప్రయత్నం చేస్తామని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రెండు రకాల బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి ఆ అకౌంట్‌కు సంబంధించిన అమౌంట్ తీసేటప్పుడు చెక్‌పవర్ ఒక్కరికే ఇస్తారా? ఆ నలుగురికి సమాన చెక్ పవర్ ఇస్తారా అనే విషయాన్ని దయచేసి గమనించమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందులో పొలిటికల్ ఇన్వాల్వ్‌మెంట్ వచ్చినప్పుడు రకరకాల ఇబ్బందులు వస్తాయి. పొలిటికల్ ఇన్వాల్వ్‌మెంట్ లేకుండా నిజాయితీగా స్కూల్ డెవలప్‌మెంట్ కోసమే పనిచేయాలన్న చిత్తశుద్ధితో ఈ కమిటీలు పనిచేసినప్పుడు గొడవ ఉండదు. దాన్ని అర్థం చేసుకుని ఏ విధంగా నిర్వహిస్తే బాగుంటుందో మంత్రిగారు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

పాఠశాలల్లో ప్రహరీగోడలు నిర్మించాలి. ఎందుకంటే స్కూల్‌కు సంబంధించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. పక్కనున్న వాళ్లు కబ్జా చేసే పరిస్థితి కనపడుతున్నది. గతంలో స్కూల్స్ కోసం భూమిని ఇచ్చిన వాళ్లే రెవెన్యూ రికార్డుల్లో వాళ్ల పేర్ల ప్లేస్‌లో స్కూల్ పేర్లు రాకపోవడం వల్ల అంటే విద్యాశాఖకు సంబంధించిన భూమిగా గుర్తింపు కలుగపోవడం వల్ల వారు ఇప్పుడు కోర్టుల్లో కేసులు వేసి మా భూములు మాకు కావాలని అంటున్నారు. మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి ఏమంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలకు సంబంధించి అది విశ్వవిద్యాలయాలు అయినా, పాఠశాలలు అయినా, ఇతర కాలేజీలు ఏవైనా రెవెన్యూ రికార్డుల్లో మొత్తం క్లియర్ చేసుకోవాలి. లేకపోతే ఒకరు ఉస్మానియా యూనివర్సిటి నాది అని కేసు వేస్తారు, మా నల్గొండ ఇంజనీరింగు కాలేజీ నాది అని మరొకరు కేసు వేశారు, ఇంకొకాయన సూర్యాపేటలో జూనియర్ కాలేజీ నాదే అని కేసు వేశారు. డాక్యుమెంట్లు పట్టుకొని వచ్చి అది నాదే నాకు ఇచ్చేయమని అంటారు. సమస్య ఏమంటే ఎప్పుడో వాళ్ల తాతలు, తండ్రులు ఇచ్చేసి ఉంటారు, ఈరోజు కొడుకు వచ్చి అందులో పేరు చూసుకొని మా వాళ్ల పేరు ఉంది కదా అని చెప్పి పంచాయతి పెడతారు. కాబట్టి విద్యాసంస్థలకు సంబంధించిన అన్ని భూములను కూడా విద్యాశాఖ క్రిందకు తీసుకొచ్చుకునే విధంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారితో సమీక్ష నిర్వహించుకొని వాటిని మార్చుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మధ్యాహ్న భోజన పథకం క్రింద వంటచేసే వారి జీతాల గురించి నిన్న కూడా సభ్యులు గుర్తు చేశారు. అది

జన్యూయిన్ ఇష్యూ. ఏ మాత్రం అవకాశం ఉన్నా దాన్ని కూడా గమనంలోకి తీసుకుని వారికి జీతాల పేరుతోకాకపోయినా ఏ విధమైన పేరుతో ఇస్తారో చూసి వారికి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా నిర్వహించబడే లిస్ట్‌కు సంబంధించి నేను నిన్న మంత్రిగారిని రిక్వెస్ట్ చేశాను. 2019-20సంవత్సరానికి సంబంధించిన ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న లిస్ట్‌ను, సంఖ్యను పరిగణనలోకి తీసుకుని ఇక్కడ డైరెక్టర్ ఆఫీసులోనే కూర్చొని లిస్ట్ ఫైనల్ చేసి పంపించారు. ఇప్పుడు వాళ్లతో ఇదివరకే అవగాహన సదస్సులు పెట్టుకుని మా స్కూల్స్ సెలక్ట్ అయ్యాయనే విషయాన్ని చెప్పేశాము. ఇప్పుడు మార్చమని అడిగినా ఆ స్కూల్ కావాలా, నా స్కూల్ వద్దా అని మళ్లీ పంచాయతీకి వస్తారు. ఆ విధంగా కాకుండా ఏమైనా అవకాశం ఉంటే ఉన్నవాటితోపాటు అదనంగా తీవ్రమైన అవసరం ఉందనే స్కూళ్లకు అవకాశం ఉంటే మంత్రిగారు జిల్లాల మంత్రుల ద్వారా లేకపోతే కలెక్టర్ల ద్వారా ఒకటి రెండు పాఠశాలలు అదనంగా యాడ్ చేసుకునే అవకాశం కల్పిస్తే అందరికి లాభం కలుగుతుంది. ఫీల్డ్‌లో మనం తిరుగుతుంటాము కాబట్టి నిజమైన సమస్య ఎక్కడ ఉన్నది. ఏ స్కూల్‌ను సదరు లిస్టులో చేర్చితే లాభం అవుతుందనే విషయం కూడా కొద్దిగా అవగాహన ఉంటుంది. వాటిని కూడా గమనించాలి. గురుకుల పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలల్లో పార్లమెంటు సభ్యులకు 5 శాతం/5 సీట్లు ఇస్తున్నారు, శాసన సభ్యులు ఇచ్చే రిక్వెస్ట్ లెటర్లపై కూడా ఐదు శాతం కానీ ఐదు సీట్లు కానీ ఇచ్చే అవకాశం కల్పించగలిగితే బాగుంటుంది.

1.20 మ. అంటే యాక్సిడెంటులో తల్లిదండ్రులు చనిపోతే వారి పిల్లలు వాళ్ల అమ్మమ్మ దగ్గరో, నాయనమ్మ దగ్గరో ఉంటారు గాని అలాంటి వారికి పూర్తి స్థాయిలో సహాయం చేయాలంటే ప్రభుత్వపరంగానే చేయగల్గుతాం, వ్యక్తులుగా చాలా చిన్నవాళ్లం, ఎప్పుడైనా వ్యవస్థనే పెద్దది. కాబట్టి అలాంటి వారికి అవసరమున్నచోట మేం లెటర్ ఇస్తే దానిని ఆనర్ చేసి సీటు ఇవ్వగల్గితే ఎమ్మెల్యేలందరికీ వారి వారి నియోజకవర్గాలలో మంచి పేరు వస్తుంది. కాబట్టి దీని గురించి పరిశీలించి ఒక నిర్ణయం తీసుకోవాలని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

"మన ఊరు-మన బడి" అనేది ఒక మంచి కార్యక్రమం. దీని ద్వారా వచ్చే ఫండ్స్ దుర్వినియోగం కాకుండా ప్రజాప్రతినిధులు కానివ్వండి, లోకల్‌గా ఉండే నాయకులు కానివ్వండి నిజంగా అవసరం ఉన్నటువంటి వాటినే పెట్టి వాటిని పరిష్కరించుకొని అందరికీ లాభం చేకూర్చే ప్రయత్నం చేసుకుందామని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు ఇప్పటివరకు చెప్పిన అంశాలను పరిశీలించి, గమనంలోకి తీసుకొని ఏ మేరకు మనం చేయగల్గితే వాటన్నింటిని చేసే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాము.

ఇక హెల్త్, మెడికల్ ఎడ్యుకేషన్ కూడా మన దాంట్లో భాగంగా ఉన్నది. మెడికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి సభ్యులందరికీ తెలుసు. ఇప్పటికే బడ్జెట్‌లో పొందుపర్చుకున్నట్లుగా జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నాము. ఇప్పటికే మా ఉమ్మడి నల్గొండ జిల్లాకు అంటే నల్గొండ హెడ్‌క్వార్టర్ కానివ్వండి లేదంటే మా సూర్యాపేట జిల్లా హెడ్‌క్వార్టర్ కానివ్వండి, యాదాద్రి జిల్లాకు సంబంధించి ఎయిమ్స్ కానివ్వండి మూడు మంజూరయ్యాయంటే ఇది కేవలం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి వల్లనే సాధ్యమైంది. మిగతా ఎవ్వరికీ ఆ సోయి గాని, అవగాహన గాని లేదు. ఈసారి కూడా బడ్జెట్‌లో సుమారు ఎనిమిది మెడికల్ కళాశాలలను ఏర్పాటు చెస్తామనే మంచి నిర్ణయాన్ని హరీష్‌రావు గారు ప్రకటించినందుకు మా విద్యార్థుల పక్షాన, తెలంగాణ ప్రజల పక్షాన ముఖ్యమంత్రి గారికి, హరీష్ రావు గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

వీటితోబాటుగా హెల్త్‌కు సంబంధించి రెండు, మూడు ఇష్యూస్‌ను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే ఆరోగ్యశాఖ మీద ప్రత్యేకమైన దృష్టిపెట్టి కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రీషియన్ లాంటి పథకాలు ప్రవేశపెట్టడంతోబాటు తల్లి మరణాలు, శిశు మరణాలను తగ్గించి, ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రులను పటిష్టపర్చుకొని ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కరోనా కట్టడి సమయంలో కూడా

అత్యద్భుతంగా ప్రతి ఒక్క వైద్య కార్యకర్తతో సహా డాక్టర్లు, సిబ్బందితో సహా ఎవ్వరు కూడా వెనుకడుగు వేయకుండా, భయపడకుండా అందరూ సేవలు అందించడం నిజంగా గొప్ప విషయమే. కరోనా సమయంలో ఒక్క గాంధీ ఆసుపత్రిలోనే లక్ష మంది కరోనా పేషెంట్లను నయం చేసుకోగలిగాం, టిమ్స్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. గతంలో తెలంగాణ రాష్ట్రం మొత్తంలో 800 వెంటిలేటర్లు ఉంటే ఇప్పుడు 5వేలకు పెంచుకొని ఎవరికి ఏ చిన్న సమస్య వచ్చినా వారిని కాపాడుకోవడానికి మనం అన్ని వసతులను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మా సూర్యాపేటలో ఉండే ఏరియా ఆసుపత్రి అత్యద్భుతంగా పనిచేసింది. హైదరాబాదు నగరంలోని ప్రైవేటు ఆసుపత్రులలో ఉండే కరోనా రోగులు సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో ట్రీట్‌మెంటు మంచిగా చేస్తున్నారని చెప్పి సదరు ఏరియా ఆసుపత్రికి వచ్చి జబ్బు నయం చేయించుకొని వెళ్లారంటే ఎంత గొప్ప మార్పు అనేది అర్థమవుతుంది. ఇంత గొప్పగా పనిచేస్తున్నటువంటి ఈ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి.

ఇక ఆశా వర్కర్లకు కూడా ఇప్పటివరకు రెండుమార్లు జీతాలు పెంచుకున్నాము. దాంట్లో భాగంగానే సెకండ్ ఏఎన్ఎమ్‌లు, యురోపియన్ ఏఎన్ఎమ్‌లు, ఆ ఏఎన్ఎమ్‌లు, ఈ ఏఎన్ఎమ్‌లు అనే రకరకాల పేర్లతో కింది స్థాయి సిబ్బంది బాగా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వారందరినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చేందుకు ఒకసారి సమీక్ష చేసి ముందుకు తీసుకుపోగలిగితే బాగుంటుంది కాబట్టి హరీషన్న ఆ విధంగా నిర్ణయం తీసుకొని ముందుకు పోతారని నేను ఆశిస్తున్నాను. సెకండ్ ఏఎన్ఎమ్‌లకు సంబంధించిన జీతాల గురించి ఈ మధ్య ఆరోగ్యశాఖ మంత్రిగారు మా సూర్యాపేటకు వచ్చినప్పుడు చెబితే వారు నాకు స్పష్టతనిచ్చారు. కాబట్టి వారికి పెంచబడే 30శాతమో, 50శాతమో ఎంత అవకాశముంటే అంత వారికి పెంచడం చాలా అవసరమని మీద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. దీంతోబాటుగా ఇప్పటికే ఉన్న వ్యవస్థను పటిష్టం చేయడం కోసం మంత్రిగారు ఒకసారి అన్ని జిల్లాలను తిరిగొచ్చినందున వారికి మంచి అవగాహన వచ్చింది.

కొత్త మండలాలు ఏర్పాటైన తరువాత పాత పిహెచ్‌సిలనే కొనసాగించడం వలన కొంత ఇబ్బంది తలెత్తుతున్నది. కాబట్టి అలా కాకుండా సమగ్రమైన పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రతి మండలానికి ఒక పిహెచ్‌సిని ఇవ్వగల్గితే కొత్త పిహెచ్‌సిలు రావడంతోబాటు, సిబ్బంది పెరిగి ప్రజలకు లాభం చేకూరుతుంది.

మా తుంగతుర్తి నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి ఇస్తానని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ మధ్యనే ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళితే హరీషన్న వెంటనే 35 కోట్ల రూపాయలతో ఒక భవనాన్ని నిర్మించుకోవడానికి ఎస్టిమేషన్‌ను తెప్పించుకున్నాం. అది వారి దగ్గర పరిశీలనలో ఉన్నది. కాబట్టి దయచేసి వంద పడకల ఆసుపత్రిని తుంగతుర్తి నియోజకవర్గానికి వెంటనే మంజూరు చేయాలని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మా నియోజకవర్గం 122 తండాలతో వ్యవస్థ మొత్తం హెల్త్‌కు బాగా దూరంగా ఉంటుంది. నా నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది మండలాలుంటే అందులో ఆరు మండలాలు సూర్యాపేటలో, రెండు మండలాలు యాదాద్రి జిల్లాలో, ఒక మండలం నల్గొండ జిల్లాలో ఉంటుంది. మోత్కూరు హెడ్‌క్వార్టర్‌లో కూడా 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని గతంలో ప్రామిస్ చేయడం జరిగింది. కాబట్టి దానిని కూడా గౌరవ మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి. నాకు సంబంధించినవే ఎందుకు మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నానంటే ఇలాంటి ఇష్యూలే సభ్యులందరికి సంబంధించి ఉన్నాయి కాబట్టి ఒకసారి వీటన్నింటి గురించి సమీక్ష గనుక నిర్వహించగలిగితే వంద శాతం లాభం చేకూరుతుంది.

మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించిన సిబ్బంది విషయంలో, డైట్ చార్జీలు పెంచే విషయంలో, ప్రభుత్వాసుపత్రులలో పేషంట్లకు అటెండెంట్లుగా వచ్చే వారికి భోజన సౌకర్యం కల్పించడం, డిస్కౌంటు ఇచ్చే సందర్భంలో మంచి నిర్ణయాలు జరుగుతున్నందుకు మనందరం అండగా నిలబడటమే కాకుండా పూర్తి స్థాయిలో సహకరించి ఇంకా ముందుకు తీసుకెళుతారని నేను ఆశిస్తున్నాను.

ఇక దేవాదాయ శాఖకు సంబంధించి CGF కింద యాభై లక్షల రూపాయలకు పరిమితి పెట్టుకొని ఇప్పటికే చాలా దేవాలయాలను అభివృద్ధి చేసుకుంటున్నాము. ఇక యాదాద్రి గురించి అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. నిన్న కూడా గౌరవ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గారు యాదాద్రికి వెళ్లి స్వామివారికి తలంబ్రాలు సమర్పించారు. బంగారు తాపురాలకు సంబంధించి ఎవరికి వారు నియోజకవర్గాల వారీగా అనౌన్స్ చేస్తున్నారు. మా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు కూడా మా అందరి ఆధ్వర్యంలో కిలో బంగారం ఇద్దామనుకున్నాం కానీ ఇప్పటికే కిలోన్నర దాటిపోయింది. కాబట్టి అవకాశముంటే రేపో, ఎల్లుండో మేం కూడా యాదాద్రి క్షేత్రానికి వెళ్లి ఇచ్చే ప్రయత్నం చేస్తాము. అలాగే తుంగతుర్తి నియోజకవర్గంలో యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయమున్నది. అది యాదాద్రి దేవాలయానికంటే ప్రాచీన మైనది. గతంలో విద్యాసాగర్ గారు మా నియోజకవర్గానికి సంబంధించి ఉన్నప్పుడు వారు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళితే వెంటనే కోటి రూపాయలను మంజూరు చేసినందున దానిని అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఇంకా కొంచెం దానిని అభివృద్ధి చేయడం కోసం నిధులు కేటాయిస్తే బాగుంటుందని గతంలో చెప్పాము. పది కోట్ల రూపాయలను యోగానంద లక్ష్మీ నరసింహ్మ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం మంజూరు ఇవ్వగలిగితే ఆ దేవాలయం కూడా అభివృద్ధి చెందుతుంది. మిగతా దేవాలయాలకు కూడా ఇప్పటికే CGF కింద నిధులు ఇస్తున్నారు.

అర్చకుల వేతనాల విషయంలో గాని ధూప, దీప, నైవేద్యాలకు సంబంధించి గాని మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ అన్ని గొప్పగా సాగుతున్న సందర్భంగా ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని పరిష్కరించగలిగితే మరింత లాభం జరుగుతుందని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. మెతుకు ఆనంద్(వికారాబాద్) :- అధ్యక్షా, మెడికల్, హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ మీద మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు తమరికి, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి అట్లాగే గౌరవ మంత్రి హరీష్‌రావు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఒక డాక్టరును అయి ఉండి అదే డిపార్ట్‌మెంటు మీద మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు సంతోషిస్తున్నాను. Health is not simply the absence of disease అని ఆస్ట్రేలియన్ గోల్ఫర్ అన్నాగ్రీన్ గారు చెప్పిన మాట. అంటే మనం పరీక్షలన్నింటిని చేయించుకొని ఆ పరీక్షలు నార్మల్ ఉన్నంత మాత్రాన మనం పరిపూర్ణమైన ఆరోగ్యవంతులుగా ఉన్నామని అనుకోగూడదనేది వారి ఉద్దేశం. There is something else other than these reports alone. Happiness is the highest form of health అని ప్రముఖ బౌద్ధ గురువు దలైలామా గారు చెప్పారు. మనందరికీ జిడిపి గురించి, జిఎస్‌డిపి గురించి తెలుసు. ఒక దేశ పురోగతి గురించి తెలుసుకోవడానికి వాడే పదం కాని ఇంకొకటి జిఎన్‌హెచ్ (Gross National Happiness) అనే పదాన్ని భూటాన్‌లో ఎక్కువగా వాడుతుంటారు. GNS is a measure of economic and moral progress that the country of Bhootan introduced in 1970's as an alternative to GDP.

1.30 మ. గౌరవ ముఖ్యమంత్రి గారికి జిడిపి మరియు జిఎస్‌డిపి గురించే కాకుండా జిఎన్‌హెచ్ గురించి కూడా తెలుసు. కాబట్టి, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచుతూ, బంగారు తెలంగాణ తయారు చేయాలని ఆశిస్తున్నారు. బంగారు తెలంగాణ అంటే ఏమిటి అధ్యక్షా? గోడలకూ, కిటికీలకు బంగారు పూత పూసినంత మాత్రాన బంగారు తెలంగాణ కాదు అధ్యక్షా. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరూ సుఖశాంతులతో, సంతోషాలతో ఎప్పుడైతే ఉంటారో అదే బంగారు తెలంగాణ. సుఖశాంతులతో సంతోషంగా ఉండాలంటే, ముందు వారు ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్య తెలంగాణ వస్తేనే బంగారు తెలంగాణ సాధ్యం అవుతుంది. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్య రంగానికి పెద్దపీట వేసి రూ.10,711,03,29,000/- కేటాయించడం జరిగింది. నిజంగా ఇది చాలా గర్వకారణం అని తెలియజేస్తున్నాను.

సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా పుట్టినప్పటి నుండి చనిపోయేవరకు పథకాలున్నాయని చెబుతుంటారు. అలా మన దగ్గర కూడా ఉన్నాయి. పుట్టినప్పుడు కెసిఆర్ కిట్ ఇస్తున్నాం. ఒకవేళ రైతు గనుక చనిపోతే రూ.5,00,000/- రైతు బీమా ఇస్తున్నాం. కానీ, ఇంకొక గొప్ప విషయం ఏమిటంటే, మన రాష్ట్రంలో పుట్టక ముందు నుండి చనిపోయిన తరువాత కూడా పథకాలున్నాయని తెలియ జేస్తున్నాను. పుట్టకముందు పథకాలు ఎలా వర్తిస్తాయి అనుకుంటారు కొందరు. అంటే, మనదగ్గర ఆరోగ్యలక్ష్మీ అనే పథకం ఉంది. తల్లి గర్భంలో బిడ్డ ఉన్నప్పుడు ఆ తల్లి పాలు, గ్రుడ్లతో కూడుకున్నటువంటి పౌష్టికాహారం ఎప్పుడైతే తీసుకుంటుందో ఆ బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందనే ఉద్దేశ్యంతో ఆరోగ్యలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అట్లాగే ఆ గర్భవతుల చెకప్ గురించి Antenatal Check-up (ANC) అని అంటారు. వాటిని చెకప్ చేయడానికి ఆ గర్భవతులను తీసుకుపోవడానికి అమ్మఒడి పథకం ద్వారా వాహనాలను ఏర్పాటు చేసి వాటిద్వారా వారిని ఆసుపత్రులకు తీసుకువెళ్లి ప్రసవానంతరం అదే వాహనాల్లో ఇంటికి తీసుకువచ్చి దింపుతున్నారు. ఈవిధంగా మన రాష్ట్రంలో పుట్టకుముందు నుండి కూడా పథకాలున్నాయి.

మనం కొన్ని చోట్ల చూశాం. మన దగ్గర కాదు కానీ, ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో భార్య చనిపోతే భర్త తన భార్య శవాన్ని భుజంపై వేసుకొని కిలోమీటర్లు, కిలోమీటర్లు నడిచిపోయిండు అనే విషయాన్ని మనం మీడియాలో గమనించడం జరిగింది, ఎంత దురదృష్టకరం. అంతెందుకు అధ్యక్షా గతంలో మన రాష్ట్రంలో గాంధీలోనో, ఉస్మానియా ఆసుపత్రిల్లోనో ఎవరైనా చనిపోతే లేదా పోస్మార్టమ్ అయిపోతే అక్కడినుండి పేషెంట్‌ని వారి గ్రామాల్లోకి తీసుకుపోవాలని అనుకుంటే వారి దగ్గర డబ్బులు లేక చనిపోయారనే పుట్టెడు దుఃఖంతో, ఇంటిదగ్గర కడసారి చూడాలనే పుట్టెడు దుఃఖంతో వేచి చూడడంతో, ఆర్థిక స్థోమత అంతంత ఉంటే కూడా ఈ విషయాన్ని అవకాశంగా చేసుకొని ఎంతోమంది దళారులు సొమ్ముచేసుకున్న అంశాన్ని మనం చూడడం జరిగింది. ఇవన్నీ నివారించాలనే మంచి ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు 36 శవ వాహనాలు (Mortuary Vans) కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గాంధీలో గానీ, ఉస్మానియా ఆసుపత్రిలో గానీ, ఇతరత్రా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడైనా పేషెంట్ చనిపోతే లేదంటే చనిపోయి మార్చురీలో ఉన్నా కూడా వారిని వారి, వారి గ్రామాల్లోకి ఉచితంగా తీసుకువెళ్లేందుకు ఈ 36 శవ వాహనాలను ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారిదని తెలియజేస్తున్నాను. అదే కాకుండా వైకుంఠ రథాలు కూడా ఏర్పాటు చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు ఉన్నాయి. అంతిమ యాత్రలు గౌరవప్రదంగా జరగాలనే గొప్ప ఉద్దేశ్యంతో వైకుంఠ రథాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా పుట్టకముందు నుండే కాకుండా చనిపోయిన తరువాత కూడా ఉపయోగించుకునేందుకు మన రాష్ట్రంలో కెసిఆర్ గారు పథకాలు ఏర్పాటు చేసినందుకు నేను గర్విస్తున్నాను.

అధ్యక్షా, నేను ఒక సర్జన్‌ని. మా సర్జికల్ భాషలో ట్రిపుల్ ఆర్ఆర్ఆర్ అని ఉంటాయి. 1. Remove, 2. Repair and 3. Replacement. అని ఉంటాయి. Remove అంటే ఏమిటంటే, మన శరీరంలో ఏదైనా అవయవం పాడైపోతే, అది లేకపోయినా గానీ ఏమీ ఫరవా లేదు అని అనుకుంటే ఆ అవయవాన్ని రిమూవ్ చేస్తారు. ఉదాహరణకు అపెండిసైటిస్ వస్తే, అపెండిసెక్టమీ చేసి దానిని తీసేస్తారు. అట్లాగే గాల్‌బ్లాడర్‌లో ఏమైనా స్టోన్స్ వస్తే, కోలెలిథియాసిస్ అంటారు. కోలెసిస్టెక్టమీ ద్వారా వాటిని కూడా తీసేస్తారు. ఈ అపెండిక్స్ పోయినా, గాల్‌బ్లాడర్ పోయినా మనిషికి ఎటువంటి ఇబ్బంది లేదు. దానిని రిమూవ్ అంటారు. అదేవిధంగా Repair అంటే, మనలో కొన్ని అవయవాలు ఉంటాయి. జీర్ణాశయం కావచ్చు, లేదంటే ఇంటెస్టైయిన్స్ కావచ్చు. వీటికి ఏదైనా జబ్బు చేస్తే వాటిని మొత్తం తీసివేయలేము, వాటిని రిపేర్ చేయాలి. అదేవిధంగా, Replacement అంటే... మన దేహంలో కొన్ని అవయవాలు ఉంటాయి, అవి చాలా అవసరం. కానీ, అవి రిపేర్ చేసేటటువంటి పరిస్థితులు లేనప్పుడు, నడవలేనటువంటి పరిస్థితుల్లో ఉంటే, వేరే అవయవాన్ని అక్కడ అమర్చాలి. కిడ్నీ

కావచ్చు, లివర్ కావచ్చు అలాగే హార్ట్ కూడా కావచ్చు. ఇటువంటి వాటిని రిప్లేస్ చేస్తారు. ఈ రిప్లేస్‌మెంట్‌ని ట్రాన్స్‌ప్లాంటేషన్ అని చెబుతుంటాం. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, కిడ్నీ గానీ, లివర్ గానీ, హార్ట్ గానీ ఇటువంటి వాటన్నింటినీ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకోవాలని అనుకుంటే పేదవారికి చాలా ఖర్చుతో కూడుకున్నటువంటి విషయం. కానీ, వీటన్నింటిని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చడం జరిగింది. ఒక్కసారి ఏదైనా పేషెంట్‌కి ట్రాన్స్‌ప్లాంటేషన్ అయిందని అంటే, జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుంది. జీవితాంతం పరీక్షలు చేసుకోవాల్సి ఉంటుంది. వీటన్నింటికీ కూడా జీవితాంతం పరీక్షలు ఉచితం. జీవితాంతం ట్రీట్‌మెంట్ కూడా ఉచితంగా ఇస్తున్నంటి వారు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారని తెలియజేస్తున్నాను. ఒకవేళ రెండు కిడ్నీలు పాడైపోయి ఉంటే ట్రాన్స్‌ప్లాంటేషన్ తప్ప, మరో మార్గం ఉండదు. డోనర్ దొరకపోతేనో, ఇతరత్రా ఏమైనా కారణాలతో, ఏదో కారణంతో ట్రాన్స్‌ప్లాంటేషన్ కుదరకపోతే, ఆ రక్తాన్ని వేరే మెషిన్‌లోకి పంపించి శుద్ధి చేసి మళ్లీ ఆ దేహంలోకి పంపిస్తుంటారు. దానినే Renal dialysis అంటారు. వారానికి రెండు, మూడు సార్లు ఈ డయాలసిస్ చేసుకోవాల్సి వస్తుంది. మనం అప్పుడప్పుడు చూస్తా ఉంటం. పేషెంట్‌కి serum creatinine level బాగా పెరిగిందంటా, blood urea బాగా పెరిగిందంటా అని చెబుతా ఉంటారు. ఎప్పుడైతే మన కిడ్నీలు సరిగ్గా పని చేయవో, ఇవి పెరిగేటువంటి అవకాశం ఉంటుంది. ఈ డయాలసిస్ పేషెంట్‌కి ఉచితంగా బస్‌పాస్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పేషెంట్‌తో పాటు వచ్చే సహాయకులకి ఉచితంగా భోజనం కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

మా వికారాబాద్‌లో నేను డయాలసిస్ కేంద్రానికి వెళ్లి చూడడం జరిగింది. మా దగ్గర 5 మెషీన్లు ఉన్నాయి. 5 shifts లో రోజుకు 25మంది పేషెంట్స్ ఈ డయాలసిస్ తీసుకుంటున్నారు. వారి దగ్గరకు పోయి అమ్మా ఇంతకుముందు ఎట్లా ఉండే, ఇప్పుడు ఎలా ఉంది అని అడిగితే. వాళ్లు చెబుతున్నటువంటి విషయం ఏమిటంటే, గతంలో మేము హైదరాబాద్‌కు వెళ్లేది. గంటల తరబడి, రోజుల తరబడి వేచి ఉండేడిది. మాకు రవాణా ఇబ్బంది అయ్యేది. ఖర్చుకూ చాలా ఇబ్బంది అయ్యేది. కేసిఆర్ గారు దైవ సమానంగా మాకు ఇక్కడ ఏర్పాటు చేశారని చెప్పడం చూస్తుంటే, వారి కళ్లల్లో ఆనందం కనబడుతోంది.

అధ్యక్షా, మా మెడికల్ భాషలో రోగాలను రెండు రకాలుగా విభజిస్తారు. 1.Communicable Diseases అంటారు. అంటే, అంటువ్యాధులు అవి ఒకరి దగ్గరినుండి మరొకరికి వ్యాప్తి చెందుతుంటాయి. అలాగే – 2. Non-Communicable Diseases అంటారు. అంటే, అవి ఒకరినుండి మరొకరికి రావు. Communicable Diseases లో కూడా, Direct Communicable Diseases, Indirect Communicable Diseases అని చెబుతుంటారు. అంటే, Direct communicable diseases అంటే, స్కేబిస్, కరోన ఉంది. ఇటువంటివి ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి వస్తాయి. Indirect Communicable Diseases అంటే, అవి గాలి ద్వారా గానీ, నీటిద్వారా గానీ, దోమల లాంటి ద్వారా కూడా వ్యాప్తి చెందవచ్చు. గాలి ద్వారా అయితే టి.బి. వ్యాప్తి చెందుతుంది. కలుషితమైనటువంటి నీరు లేదా ఆహారం ద్వారానైతే టైఫాయిడ్ వస్తుంది. దోమల ద్వారానైతే డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా లాంటి జబ్బులు వస్తుంటాయి. అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే, ఇప్పుడు non-communicable diseases ఉంటాయి. బిపి గానీ, షుగర్ గానీ, గర్భసంచి క్యాన్సర్ కావచ్చు. Oral Cancer, breast cancer, heart diseases కావచ్చు. ఇట్లాంటివి పక్కన కూర్చున్నంత మాత్రానా గానీ, షేక్‌హ్యాండ్ ఇచ్చినంత మాత్రాన గానీ, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ఒకరి తుంపిర్లు మరొకరిపై పడినప్పుడు వచ్చేటువంటి రోగాలు కాదు. కానీ, ఇవి చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. ఈ Non-communicable diseases ని కూడా స్క్రీనింగ్ చేయాలనే గొప్ప ఉద్దేశ్యంతో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు స్క్రీనింగ్ చేపిస్తున్నారు గౌరవ ముఖ్యమంత్రి గారు.

ఇంకొక విషయం ఏమిటంటే, క్యాన్సర్ అనంగానే చాలామందికి ఒక భయం. ఆ పదం వినంగానే చనిపోతారు ఇక, క్యాన్సర్ అనంగానే మరణం తప్పదు అనేటువంటిది సమాజంలో ఒక మూఢనమ్మకం, దుష్ప్రచారం ఉంది. ఈ సభ ద్వారా ప్రజలకు ఒక డాక్టర్‌గా నేను చెప్పేది ఏమిటంటే, అన్ని క్యాన్సర్స్ ప్రాణాంతకం కాదు. If you detect at an early age, patient can lead a normal life. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ స్క్రీనింగ్ గురించి అంత ప్రాధాన్యత నిస్తున్నారు. అదే కాక, క్యాన్సర్ ముదిరిపోయినటువంటి పేషెంట్స్ గనుక ఉంటే, palliative care అని చెప్పి, 33 అలనా వాహనాలను ఏర్పాటు చేసి వారి ఇంటిదగ్గరకు వెళ్లి ట్రీట్‌మెంట్ ఇచ్చేటువంటి సౌకర్యం గౌరవ ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేయడం జరిగింది.

1.40 మ. ఇట్లా 12 చోట్ల కాన్సర్‌కు సంబంధించినటువంటి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకువచ్చారు. వైద్య రంగంలో ఇంత సేవ చేస్తున్నారా అని చాలా మందికి తెలీదు కాబట్టి నేను చెప్పాల్సి వస్తుంది అధ్యక్షా. ఒక కేసీఆర్ కిట్, న్యూబోర్న్ బేబీస్‌కి కానీ లేదా డెలివరీ అయ్యాక కానీ, non-communicable diseases గానీ, వీటన్నిటికీ సర్వీసు ఇచ్చేటువంటి వాళ్ళు మా ఆశావర్కర్లు, ఎ.ఎన్.ఎంలు. Asha Workers - Accredited Social Health Activist, Auxiliary nurse midwife (ANM), వాస్తవానికి వీళ్ళు మొబిలైజర్లు, ఫెసిలిటేటర్లు. They are a link between community and health providers.

కరోనా పరిస్థితుల్లో నిజంగా వీళ్ళు చాలా అద్భుతమైన సేవలు అందించారు. కాబట్టి తమరి అనుమతితో ఈసభ నుంచి మా ఎ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు అందరికీ ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఇ-గవర్నెన్స్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి రికార్డును డిజిటలైజేషన్ చేస్తున్నారు. ఎందుకంటే టి.ఆర్.ఎస్ గవర్నమెంటు వచ్చిన తరువాత ఎ.ఎన్.ఎంలకు ట్యాబ్‌లెట్స్ ఇప్పించారు. ఆ ట్యాబ్‌లెట్స్‌లో ప్రతి పేషెంటు యొక్క వివరాలు నిక్షిప్తం చేయబడుతున్నాయి. ఈమధ్య మనం చూశాము ఆశావర్కర్లు చాలా మందికి స్మార్ట్ ఫోన్లు ఇచ్చి వారు కూడా అన్ని వివరాలు ఆ ఫోన్లలో నమోదు చేయడం చూశాము. ఇక్కడ మేము, మా గౌరవ మంత్రిగారు కూడా ఆశా వర్కర్లకు ఫోన్లు అందజేసే కార్యక్రమంలో వారితో ఫోటోలు దిగడం జరిగింది. నాకు తెలిసి ఇక్కడ ఉన్న చాలా మంది సభ్యులు కూడ ఆ కార్యక్రమంలో పాల్గొని ఉంటారు. ఇటువంటి వారిని గతంలో ఎవ్వరూ గుర్తించలేదు. మా గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత- అంతకు ముందు ఆశావర్కర్లకు ఉన్న రూ.5,600/నెలకు జీతాన్ని రూ.9,750కి పెంచడం జరిగింది. ఎ.ఎన్.ఎంలకు ఉన్న రూ.13,000/నెలకు జీతాన్ని రూ.27,500/-లకు పెంచిన ఘనత కేసీఆర్ గారిదే అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

Prevention is better than cure అంటారు. గతంలో ఎట్లా ఉండేది అధ్యక్షా. గత పాలకుల పాలనలో వర్షాకాలం వస్తే చాలు ఏ తండాలలో, గూడాలలో విషజ్వరాలు ఎంత ఘోరంగా ఉండేవి అంటే మంచాలు సరిపోయేవి కాదు. ఒక్కొక్క మంచంలో ఇద్దరు, ముగ్గురు పేషెంట్లు పడుకున్న సందర్భాలు కూడా మనం టివిలలో, వార్తాపత్రికలలో చూడటం జరిగింది. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుచూపుతో పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి కార్యక్రమాలను అమలు చేసి ఆ ప్రాంతాలలో శానిటేషన్ పెరిగి దోమలు నివారించబడి డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా అనే జ్వరాలు గణనీయంగా తగ్గినటువంటి విషయాన్ని నేను తమరి ద్వారా చెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, వర్షాకాలం వస్తే అట్లా ఉండేది. ఇక ఎండాకాలం వస్తే ఎవరైనా ప్రజాప్రతినిధి గ్రామాల్లో పర్యటనకు పోతే గ్రామస్థులు ఖాళీ బిందెలతో ప్రదర్శన/ధర్నాలు చేసేవారు. కలుషితమైన నీటిని త్రాగి ఎంతోమంది టైఫాయిడ్ బారిన పడిన సందర్భాలను కూడా గతంలో చూశాము. గౌరవ ముఖ్యమంత్రిగారు మిషన్ భగీరథ పథకం తీసుకువచ్చిన తరువాత ఈ టైఫాయిడ్ కేసులు చాలా వరకు తగ్గాయి. అదొక్కటే కాకుండా నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పూర్తిగా నియంత్రించబడిందని పార్లమెంటులో కూడా ప్రస్తావించడం జరిగింది.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఆరోగ్యం బాగుంటుంది అధ్యక్షా. అరే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకి, ఆరోగ్యానికీ ఏమి సంబంధం అని కొంతమంది అనుకుంటుడొచ్చు. ఆడపిల్లలకి 18 సం.లు నిండిన తరువాతనే ఈ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వర్తిస్తాయని మనలో కొంతమందికి తెలుసు. దీనిద్వారా బాల్యవివాహాలు తగ్గినాయి అనేమాట వాస్తవం అధ్యక్షా. మరి బాల్యవివాహాలు తగ్గితే ఆరోగ్యం ఎలా వస్తుంది అని కొంతమంది అనుకుంటుండొచ్చు. బాల్యవివాహాలు తగ్గితే చాలా రోగాలు తగ్గుతాయి. ఇక్కడ సభ్యులందరూ, ప్రజలూ కూడా గుర్తుపెట్టుకోవలసిన విషయం ..సర్వైకల్ కేన్సర్, బాల్యవివాహాలు ఎవరికైతే జరుగుతాయో గర్భసంచికి సంబంధించినటువంటి కేన్సర్లు కూడా రావడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి అనే విషయాన్ని తెలియజేస్తున్నాను. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు తల్లితండ్రులకు ఆర్థికంగా ఆసరా ఇస్తుంది, పిల్లలకేమో ఆరోగ్యాన్ని ఇస్తుంది.

ఇక్కడ నాకు ఒక విషయం గుర్తు వస్తుంది అధ్యక్షా. ఒక వ్యక్తి మంచి లగ్జరీ కారును తయారు చేసుకోవాలని చాలా మంది ఇంజనీర్లను పిలిపించాడు. ఆ ఇంజనీర్లు చాలా కష్టపడి ఒక మంచి కారును తయారు చేశారు. ఓనరు వచ్చాడు, కారును చూశాడు. చాలా బాగుందని సంతోషపడి దాన్ని గ్యారేజీలో నుంచి బయటకి తీయడానికి చూశారు. ఆ గ్యారేజీలో నుంచి బయటకి తీసుకురావాలంటే ఆ గ్యారేజీ ఎత్తు కారు ఎత్తుకన్నా ఒక అర ఇంచు తక్కువ ఉంది. కారుని ఎలా బయటకి తీసుకురావాలో ఎవరికీ అర్థం కావడం లేదు. అక్కడ వున్న పెయింటర్ ఏముంది సార్ అలానే బయటకి తీసుకురండి, గీతలు పడితే మళ్ళీ నేను పెయింటు వేస్తా అన్నాడు. అక్కడ ఉన్న ఇంకో ఇంజనీరు పైన కప్పు తీసేద్దాము కారు బయటకు వచ్చిన తరువాత నేను మళ్ళీ కప్పు పెడతాను అన్నాడు. ఇంకొకాయన గ్యారేజీ దరవాజ తీసేస్తే చాలు కారు బయటకు వస్తుంది మళ్ళీ దరవాజ పెట్టొచ్చు అన్నాడు. ఇదంతా ఆయనకు అపశకునంలాగా అనిపించాయి. ఏం చేయాలా అని ఆలోచిస్తున్న తరుణంలో అక్కడ ఉన్నటువంటి వాచ్‌మెన్ నేనొక సలహా చెప్పనా సార్ అన్నాడట. అప్పుడు అక్కడ ఉన్న వాళ్ళు, ఇక్కడ ఇంతమంది ఇంజనీర్లు ఉన్నారు వాళ్ళకు చేతకానిది నువ్వేమి సలహా చెప్తావు అన్నారు. ఈ దర్వాజ తీయకుండా, గ్యారేజీ పైకప్పు తీయకుండా, గీతలు పడకుండా నేను కారు బయటకు వచ్చే మార్గం చెపుతా అన్నాడట అధ్యక్షా. అక్కడ ఉన్న ఓనరు ఏంటి ఆ సలహా అంటే, ఏమిలేదు సార్ ఆ కారు టైర్లలో కొంచెం గాలి తీసేస్తే సరిపోతుంది, కారుని బయటకు తీసుకురావచ్చు అని చెప్పాడట. కొంచెం గాలి తీస్తే, కారు బయటకి తీసుకువచ్చిన తరువాత మళ్ళీ గాలి నింపొచ్చు అన్నాడట. దర్వాజ తీయలేదు, రేకులు తీయలేదు, గీతలు పడలేదు – ఎందుకు ఈ విషయం చెప్తున్నానంటే గౌరవ ముఖ్యమంత్రిగారు సలహాలు, సూచనలను ఎవరు ఇచ్చినా గానీ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారు. టి.ఆర్.ఎస్ పార్టీ కూడా సిద్ధంగా ఉంటుంది. ప్రతిపక్షాలు ఇటువంటి నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తే మేము తీసుకుంటాము అధ్యక్షా. వారు ఇటువంటి సలహాలు, సూచనలు ఇవ్వకుండా వేరేవి మాట్లాడితే మేము ఏమీ చెప్పలేము.

అంతేకాదు మా గౌరవ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌గారు గతంలో చెప్పారు. పది ఆదివారాలు ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు మన ఇల్లు శుభ్రం చేసుకోవాలి. దోమలు ఎక్కడెక్కడైతే నిలువ ఉంటాయో ఆ ప్రాంతాలన్నీ శుభ్రం చేసుకోవాలి అంటే మనందరం కూడా అలా చేశాము అధ్యక్షా. కాబట్టి టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అనేది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

బస్తీ దవాఖానాలు గురించి మనందరికీ తెలుసు అధ్యక్షా. హైదరాబాదు లాంటి పట్టణాలలో చాలా మురికి వాడలు ఉన్నాయి. వైద్యాన్ని ఆ మురికి వాడల్లో ఉన్న ప్రజల దగ్గరకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో 350 బస్తీ దవాఖానాలను మంజూరు చేస్తే, వాటిలో 259 బస్తీ దవాఖానాలు పనిచేస్తున్నాయి. ఆ దవాఖానాలు ఎంత మంచి సేవలను అందిస్తున్నాయో మనందరం చూడటం జరిగింది. దాదాపు 5000 నుంచి 10,000 మందికి వాటిలో సేవలు అందించడం జరుగుతుంది. అక్కడ ఉచితంగా పరీక్షలు

చేయడం, మందులు ఇవ్వడం, ఇవన్నీ చూసిన తరువాత 15th Finance Commission కూడా ఈ బస్తీ దవాఖానాలు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి, వేరే రాష్ట్రాలలో కూడా పెడితే బాగుంటుంది అనే అభిప్రాయానికి వచ్చారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ బస్తీ దవాఖానాలు చాలా బ్రహ్మాండంగా పనిచేస్తున్నందుకు health & wellness centres అని పల్లె దవాఖానాలను కూడా తీసుకువస్తున్నారు. ఇప్పటికే టి.ఆర్.ఎస్ ప్రభుత్వం 2,250 సబ్ సెంటర్లని అప్‌గ్రేడ్ చేసి పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసింది.

అధ్యక్షా Telangana Diagnostic Centres.. నేనొక డాక్టరుగా చూశాను, మనందరికీ కూడా తెలుసు. ఎప్పుడైనా ఆసుపత్రులకు పోతే డాక్టరు ఫీజు వందలల్లో అవుతుంది. పరీక్షల ఫీజేమో వేలల్లో అవుతుంది. ఇది గమనించిన మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు 57 పరీక్షలతో కూడుకున్నటువంటి 47 Telangana Diagnostic Centres ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. మా వికారాబాద్‌లో కూడా సెంటర్లు పెట్టారు. మేము ఆ సెంటర్ల వారితో మాట్లాడితే రోజుకు 300 నుంచి 350 శాంపిళ్ళు వస్తున్నాయి సార్. మేము పి.హెచ్.సి/సబ్ సెంటర్ల నుంచి అన్నీ శాంపిళ్లను తెప్పించి ఇక్కడ పరీక్ష చేస్తున్నాము. తెల్లవారి రిపోర్టులను వాళ్ళ సెల్‌ఫోనుకు పంపిస్తున్నాము అని చెప్పారు. ఇవేకాక చాలా చోట్ల సిటి స్కాన్‌లు, ఎం.ఆర్.ఐలు కూడా పెట్టడం జరిగింది. క్యాథ్ ల్యాబులు కూడా పెట్టారు. గుండెకు సంబంధించినటువంటి పరీక్షలు వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్‌లలో క్యాథ్‌ల్యాబులు పెట్టిన ఘనత కేసీఆర్‌గారిది, తెలంగాణ ప్రభుత్వానిది అని తెలియజేస్తున్నాను. మొన్ననే అసెంబ్లీ సాక్షిగా చూశాము. అన్ని శాఖలవారీగా ఎక్కడెక్కడ ఎన్ని ఉద్యోగ ఖాళీలు ఉన్నాయో వాటికి నోటిఫికేషన్ విడుదల చేస్తాము అని ముఖ్యమంత్రిగారు ప్రకటనచేశారు. ఈ వైద్య శాఖలో ఉన్న ఉద్యోగాలను కూడా త్వరలో భర్తీ చేస్తున్నటు వంటి ప్రభుత్వం టి.ఆర్.ఎస్ ప్రభుత్వం.

1.50 మ. మొన్ననే మంత్రిగారు చెప్పడం జరిగింది. డైట్ చార్జీలు, శానిటేషన్ చార్జీలు పెంచడం జరిగిందని. టీ.బి. క్యాన్సర్ పేషెంట్లకు రూ.56 ఉన్నటువంటి మొత్తాన్ని రూ.112కి పెంచారు. నార్మల్ పేషెంట్లకు రూ.40 నుండి రూ.80కి పెంచారు. అంటే రెట్టింపు చేసినటువంటి విషయాన్ని మరొక్కసారి తెలియజేస్తున్నాను. అదే విధంగా శానిటేషన్‌కి సంబంధించి ఐదువేల రూపాయల నుండి ఏడువేల ఐదు వందల రూపాయలు, పర్ బెడ్‌కి, పెంచడం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అలాగే కరోనాను ఏ విధంగా కట్టడి చేశారనేది తెలంగాణలో మనందరం చూశాము. మొన్న మొన్నటి దాకా పరిస్థితి ఎలా ఉండేది అధ్యక్షా? మనందరం కూడా మూతులకు బుట్టలు కట్టుకునేది. మనం పశువుల మూతికి బుట్టలు కట్టడం ఊళ్లలో చూస్తుంటాము. పంటలు మేయకుండా వాటికి అలా కడుతుంటారు. కాని ఇప్పుడిప్పుడు కొంతమంది బుట్టలు తీసివేస్తున్నారు, కొంతమంది ఇంకా పెట్టుకుంటున్నారు. అటువంటి పరిస్థితుల్లో తెలంగాణలో టిమ్స్ ఏర్పాటు చేయడం కావచ్చు, వ్యాక్సినేషన్ విషయంలో కావచ్చు వైద్యశాఖ ఎంత అద్భుతంగా పనిచేసిందో మనందరికీ తెలుసు.

కేసు ఫెటాలిటీ రేటు విషయంలోనే మనకు వైద్యారోగ్య శాఖ ఎంత బాగా పనిచేసిందనేది మనకు తెలిసిపోతుంది. ఇండియన్ యావరేజ్ 1.4 కేసు ఫెటాలిటీ రేటు ఉంటే, తెలంగాణ లోపల 0.52 పర్సెంట్ ఉన్నదనే విషయాన్ని కూడా గౌరవ మంత్రిగారు చెప్పడం జరిగింది. అదే కాకుండా తెలంగాణ గవర్నమెంట్ ఇండియా మొత్తంలో మొట్టమొదటి ఫీవర్ సర్వే ఏర్పాటు చేసింది. దాని వలన మంచి ఫలితాలు వచ్చిన విషయాన్ని నీతి ఆయోగ్ కూడా ఇదొక బెస్ట్ ప్రాక్టీస్ అని ప్రశంసించిన విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా ఎకనామిక్ సర్వే కూడా వైరస్ కట్టడి విషయంలో తెలంగాణ మూడవ స్థానంలో ఉంది, చాలా మంచిగా చేసిందనే విషయాన్ని కూడా చెప్పడం జరిగింది. అలాగే కేసీఆర్ కిట్ గురించి నేను ఎక్కువ చెప్పవలసిన అవసరం లేదు. గౌరవ మంత్రి హరీష్‌రావు గారు నిన్ననే చాలా విపులంగా చెప్పారు. రెండు,మూడు విషయాలు మాత్రం నేను చెబుతాను.

ప్రసవాల సంఖ్య పెరిగిందని చెప్పడం జరిగింది. ఓ.పి. ఇన్-పేషెంట్ల సంఖ్య పెరగడం జరిగిందన్నారు. అలాగే సిజేరియన్ రేటు కూడా తగ్గింది. ఐసియులు కావచ్చు, ప్రసవాల గదుల ఆధునీకరణ కావచ్చు, ఇవన్నీ కూడా చేసుకోవడం జరిగింది. అలాగే ఇమ్యునైజేషన్‌లో కూడా తెలంగాణ టాప్ అనే విషయాన్ని కూడా గౌరవ మంత్రిగారు చెప్పడం జరిగింది. బ్రెస్ట్ ఫీడింగ్, అంటే బిడ్డకు తల్లిపాలు మంచివి అనే విషయాన్ని గుర్తించి, సిజేరియన్ రేటు తగ్గినందుకు, తల్లిపాలు ఎక్కువగా ఇవ్వడం వలన అద్భుతంగా పనిచేస్తున్న విషయం గురించి మంత్రిగారు నిన్న చెప్పడం జరిగింది. దాన్ని కొలెస్ట్రమ్ అంటారు, అంటే ముర్రుపాలు అని అర్థం. ఈ ముర్రుపాలల్లో యాంటీ బాడీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, పిల్లలకు చాలా మంచిదనే విషయాన్ని కూడా తెలియజేయడం జరిగింది. తల్లి పక్కన ఆ బిడ్డను ఎంత తొందరగా పడుకోబెడితే అంత మంచిది. దీనినే మెడికల్ భాషలో "Rooming in" అని అంటారు.

ఈ కేసీఆర్ కిట్ వలన కలిగిన మరొక ప్రయోజనం ఏమిటంటే LMP, అంటే Last Menstrual Period నుండి 84 రోజుల లోపల ఎవరైతే రిజిస్ట్రేషన్ చేసుకుంటారో వాళ్లకు మాత్రమే ఈ కేసీఆర్ కిట్ వర్తిస్తుంది. ఈ 84 రోజులు అంటే ఏమిటి అంటే 12 వారాలు. ఈ 12 వారాలను first trimister అంటారు మెడికల్ భాషలో. మెడికల్ భాషలో 36 నుండి 40 వారాలు గర్భంలో అంటే first trimester, second trimester and third trimester అనేటటువంటి విధంగా మనం పరిగణిస్తుంటాము. ఈ 84 రోజుల లోపలే ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పెట్టారు అంటే మనం గర్భాన్ని తొందరగా గుర్తించినట్లయితే అక్కడ తల్లికి అవసరమైనటువంటి ఫోలిక్ యాసిడ్ లాంటి ట్యాబ్లెట్లు ఇస్తే న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్స్, అంటే బిడ్డకు అంగవైకల్యం రాకుండా, ప్రివెంట్ చేయడానికి కావలసిన ట్యాబ్లెట్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందనేది ఒక కారణం.

అట్లాగే రక్తహీనత గనుక ఉంటే ట్యాబ్లెట్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని ఈ 84 రోజుల వ్యవధిని పెట్టడం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. మంత్రిగారు చెప్పినట్లు నియోనాటల్ మోర్టాలిటీ రేటు కావచ్చు, ఇన్‌ఫాంట్ మోర్టాలిటీ రేటు కావచ్చు, అలాగే మ్యాటర్నల్ మోర్టాలిటీ రేటు కావచ్చు గణనీయంగా తగ్గిందనే విషయాన్ని చెప్పారు. ఆ వివరాల్లోకి పోకుండా నియోనాటల్ మోర్టాలిటీ అంటే 28 రోజులున్నటువంటి బిడ్డను నియోనెట్ అంటారు. ఆ 28 రోజుల లోపల ఎంతమంది చనిపోయారనేది చూస్తారు. ఇన్‌ఫాంట్ మోర్టాలిటీ రేటు అంటే సంవత్సరం లోపు పిల్లలను ఇన్‌ఫాంట్ అంటారు. ఆ సంవత్సరం లోపు ఎంతమంది పిల్లలు చనిపోయారు అనేటటువంటి విషయాన్ని చూస్తారు. మ్యాటర్నల్ మోర్టాలిటీ రేటు అంటే కొంతమందికి డౌటు ఉంటుంది. డెలివరీ కాగానే చనిపోతే దాన్ని మ్యాటర్నల్ మోర్టాలిటీ అంటారు కదా అనే డౌటు ఉంటుంది. ప్యూర్ పెరియమ్ అంటారు. అంటే బాలింత పీరియడ్ ఎప్పటివరకు ఉంటుందంటే ఆరు వారాల కాలం ఉంటుంది. డెలివరీ అయినప్పటి నుండి ఒకటిన్నర నెలల పాటు. ఆరు వారాల లోపల ఎంతమంది చనిపోతున్నారు అనేది లెక్క తీస్తారు. నియోనెట్ మోర్టాలిటీ రేటుగాని, ఇన్‌ఫాంట్ మోర్టాలిటీ రేటుగాని వెయ్యికి లెక్క పెడతారు. మ్యాటర్నల్ మోర్టాలిటీని మాత్రం ఒక లక్షకు లెక్కకడతారనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

మనకు కేసీఆర్ కిట్ అంటే డెలివరీ అయిన తరువాత ఇస్తారని అందరికీ తెలుసు. కాని కొత్తగా మరొక రెండు కిట్లు రావడం జరిగింది. ఒకటి– కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, మరొకటి హైజెనిక్ కిట్టు. న్యూట్రిషన్ కిట్టు అంటే ఎక్కడెక్కడైతే రక్తహీనత కావచ్చు, మాల్ న్యూట్రిషన్ కావచ్చు అక్కడ వాళ్లకు ఒక సెపరేట్ కిట్టు ఇవ్వాలని దీనిని రూపొందించారు. అందు కొరకు 9 జిల్లాలను గుర్తిస్తే అందులో మా వికారాబాద్ జిల్లా కూడా ఉందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను.

ఇక హైజెనిక్ కిట్టు అంటే 7వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థినులకు ఈ కిట్టు ఇవ్వడం జరుగుతుంది. గౌరవ మంత్రిగారికి తమరి ద్వారా నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే చిరకాల వాంఛ అయినటువంటి మా వికారాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజీని శాంక్షన్ చేసినందుకు ఈ సభా ముఖంగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ మంత్రిగారికి

ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నాను. అలాగే మా వికారాబాద్ జిల్లాలో వంద పడకల ఆసుపత్రి ఉంది. అది 90 శాతం పూర్తయిపోయింది. ఇంకొక పది శాతం మిగిలి ఉంది. ఈ విషయాన్ని నేను గౌరవ మంత్రిగారి దృష్టికి గతంలోనే తీసుకుపోవడం జరిగింది. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే వీలైనంత తొందరగా, ఒక అరవై, డెబ్బై లక్షల రూపాయల అవసరం ఉంది కాబట్టి, దానిని మంజూరు చేసి, దాన్ని పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. అలాగే మా దగ్గర డయాలసిస్‌కి సంబంధించిన యంత్ర పరికరాలను, బెడ్స్‌ని మరికొంచెం పెంచాలని కూడా కోరుకుంటున్నాను. అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారి పుణ్యమా అని చెప్పి మా వికారాబాద్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ అయింది కాబట్టి యాక్సిడెంట్లు, ట్రాఫిక్కు ఎక్కువైనాయి కాబట్టి ఒక ట్రామా కేర్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. అదే విధంగా ఒక అల్ట్రా సౌండ్, సీటి స్కాన్, రేడియాలజిస్టును కూడా ప్రొవైడ్ చేయాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇన్ని చేస్తున్నారు. ఇన్ని పనులు చేస్తున్నా కాని, ప్రతిపక్షాలు ఏం చేస్తున్నారనేది వాళ్లకు అర్థం కావడం లేదు. ఈ సందర్భంగా నాకు ఒక విషయం గుర్తుకువస్తున్నది. ఒక భర్తకు తన భార్య మీద ఈమెకు ఏమైనా చెవుడు ఉందా అనే అనుమానం కలిగింది. భార్యని ఆ విషయం అడగడానికేమో ధైర్యం సరిపోవడం లేదు. అందుకని ఆయన ఒక డాక్టర్ దగ్గరకు పోయి, నా భార్యకు చెవుడు ఉన్నట్లుంది డాక్టర్. ఏమన్నా చుక్కల మందు ఇస్తే, ఆమె నిద్రపోతున్నప్పుడు చెవిలో వేస్తాను అని చెప్పాడు.

అందుకు ఆ డాక్టరు అన్నాడు- అట్లా కాదు, ఎంత దూరం నుండి ఆమెకు వినపడడం లేదో నువ్వు కరెక్టుగా కనుక్కొచ్చి చెప్పు అంటే ఈయన ఇంటికి పోయి ఒక పది అడుగుల దూరం నుండి .. ఏమోయ్ ఏం చేస్తున్నావు అని అడిగాడు. ఏం సమాధానం రాలేదు.

అప్పుడాయన అబ్బో బాగానే ఉన్నట్లుంది అని ఇంకొక ఐదు అడుగులు ముందుకు వేశాడట. అప్పుడు మళ్లీ ప్రశ్న అడిగాడు- ఏమోయ్, ఏం చేస్తున్నావు అని. మళ్లా ఏం సమాధానం లేదు. ఇంకా బాగా ముదిరినట్లుందని, రెండు అడుగుల దగ్గరకు వెళ్లి, అదే ప్రశ్న అడిగాడు. అప్పుడు కూడా ఏం సమాధానం లేదు. చివరికి వెనకాలకు వెళ్లి, తట్టుకుంటూ ప్రశ్న అడిగాడు. అప్పుడు ఆమె చెప్పింది- ఎన్నిసార్లు చెప్పాలి, ఇప్పటికి నేను నాలుగు సార్లు మీకు సమాధానం చెప్పాను.వంకాయలు కోస్తున్నాను అన్నదట.

అంటే ఇప్పుడు చెవుడు భర్తకు ఉందో, భార్యకు ఉందో అన్న రీతిగా, ఇక్కడ ప్రతిపక్షాలు ఏం చేస్తున్నాయో, మా పాలక పక్షం ఏం చేస్తున్నదో వాళ్లు అర్థం చేసుకోవాలి. చెవుడు వాళ్లకు ఉందా, మాకు ఉందా వాళ్లు చూసుకుంటే సరిపోతుంది. కాబట్టి ఇంత మంచి పథకాలు చేస్తున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈ డిమాండ్ మీద పెట్టినటువంటి రూ.10వేల 711 కోట్ల, 3 లక్షల 29 వేల డిమాండును శాంక్షన్ చేయాలని కోరుతూ, నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, మిగతా వాళ్లందరూ కూడా దీనికి మద్దతు తెలియజేయాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ, జై కేసీఆర్.

2.00 మ. **SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANA GUTTA):-** Hon'ble Deputy Speaker Sir, I take this opportunity to speak on the second batch of 10 Demands covering Higher and Technical Education, Sports and Youth Services, Medical and Health, Municipal Administration and Urban Development, Labour and Employment, Religious Endowments, Forest and Environment, and Tourism and Culture.

Hon'ble Deputy Speaker Sir, I would like to bring to your kind notice a very important issue regarding tabling of Demands. I am sorry to say that all these 10 Demands were not tabled yesterday and last night at 12 O' Clock I received A set of all the Demands at my residence. Isn't it very sad that without Demands being tabled and without the Members going into the details and having a proper study, how can we come and participate

in these Demands? It is very sad. This is a very important thing and I hope next time it will be made sure that the Demands are tabled because to have a healthy discussion we need to have a proper study. All these times, I am trying to just study and I think for the first time I have come without really going into the details. Whatever superficial information I have, I am trying to just gather them, put it across and hoping that I would get some replies.

Starting with the School Education, Hon'ble Education Minister saheba has pointed out in the note of Demand and the Outcome Budget for the School Education for the financial year 2022-23 that a new scheme Mana Ooru-Mana Badi in rural areas and Mana Basti-Mana Badi in urban areas has been launched. She has also explained that to develop the Government schools across the State, the scheme has been formulated with an outlay of Rs.7,289 crores.

Hon'ble Deputy Speaker Sir, in the first phase, a Mandal is taken as a unit and 12 different types of works have been taken up in 9,123 schools with an outlay of Rs.3,497 crores. I may recall here that the Hon'ble Finance Minister in the State Budget for the year 2021-22 has announced the introduction of a new scheme for Education with an outlay of Rs.4,000 crores and a budgetary provision of Rs.2,000 crores were made in the year 2021-22 for providing basic facilities in all the Government schools on a large scale. Under this scheme, the Government would take up construction of new buildings for schools located in rental premises, repair of school buildings and provision of necessary furniture, toilets and other facilities, including use of digital technology in the classroom.

I do not know how the same scheme can be launched twice in the current year as well as in the next year. Sir I can say that the unnamed scheme of 2020-21 is now named as Mana Ooru-Mana Badi and it has been launched by the Hon'ble Chief Minister saheb in Wanaparthy earlier this week.

Hon'ble Deputy Speaker Sir, in the current year itself, the Government has decided to allocate Rs.2.00 crores each from CDP funds of Rs.5.00 crores for this scheme. The contribution of CDP funds by 160 Legislators thus comes to Rs.320 crores. I would request that in the 16 Mandals in Hyderabad District, all the Government schools should be taken up in the first phase itself as these schools are in very bad shape and lack basic amenities. And when I make this Demand I have also heard Hon'ble Education Minister saheba saying that the enrolment in Government schools has increased by almost 3 lakh students. So when the students have increased, it is obvious that the infrastructure and the teaching staff also require to be increased. The increase is the reason of Covid and post Covid I would say. Because of Covid, many people have lost their livelihoods and because of various other reasons, the economic condition have really come down and the poor parents were forced to take their students out from the private schools and get them enrolled or admitted in the Government schools.

Sir, there is one issue which needs to be addressed. I am giving an example. One child was studying in a private school and because of the economic distress, economic slowdown and loss of job, the parent of that student was forced to get that student admitted in Government school. And when that student is going for an admission in Government school or any residential school, there they are asking and demanding for a TC. The private schools are not giving the TC saying that first you clear the fees due then we will give you the TC. What is happening in this is, it is like we are forcing a child to drop out from studies.

This is a very important issue and I hope that the Ministry of Education will make a note and Hon'ble Minister will intervene and give clear instructions to all the private schools that if any student wants to discontinue from any private school and take an admission in Government school or residential school, no TC should be asked. They should directly be admitted in Government school without the TC. This is a very important issue which I am bringing to your notice.

Going further ahead, according to a Government survey, as many as 9,997 additional classrooms are required, 8,725 schools have to be provided with compound wall and 9,000 schools need latrine and so on.

Now, my question is that when we have prepared this requirement, have we taken into consideration the increase in number of enrolment which has come in the Government schools or these figures are the old strength of the students? This needs to be clarified when Hon'ble Minister is going to give me a reply.

At the same time, I welcome the announcement made by the Hon'ble Chief Minister, KCR saheb in the Assembly on recruitment to be taken up in the State Government Departments. A total of 91,143 posts are going to be filled up across all the Departments in the State including regularization of services of 11,103 contract and outsourcing employees and direct recruitment to fill up 80,039 vacancies. Sir, over 26,500 vacancies of 91,143 are in the Secondary and Higher Education Department and the figures include 5,500 contract and outsourcing posts and 20,964 direct vacancies. The direct vacancies again include 13,086 in Secondary Education and 7,878 in Higher Education Department.

2.10 మ. Hon'ble Speaker Sir, through you, I request the Government to ensure that all these vacancies in Education Department are filled up in a time bound manner during the course of the next academic year. Sir, the Government has also initiated measures to introduce English Medium in all Government Schools in the State so that the poor students in these schools get opportunities on par with their counterparts in the private and corporate schools. While welcoming this move, we demand that Urdu should be offered as a second language to all the students whose mother tongue is Urdu.

یہ بہت ضروری بات ہے۔ جس پر میں آپ کے ذریعہ حکومت کی توجہ حاصل کرنا چاہ رہا ہوں اور امید کرتا ہوں کہ میرے اٹھائے گئے اس مسئلہ پر حکومت نہ صرف سنجیدگی سے غور کرے گی بلکہ اپنی مادری زبان اردو میں تعلیم حاصل کرنے کی خواہش رکھنے والے طلبہ کو اردو میں تعلیم حاصل کرنے کا موقع دے گی۔

After the formation of Telangana State the number of residential schools for the weaker sections has gone up from 298 to 973 including the residential schools opened up for the Minorities and Backward Classes. For this, I need to congratulate the Government. It is a very big jump I would say and a very good work which is being done as far as residential schools are concerned.

I appreciate the efforts of the Government to upgrade some of the residential schools into residential junior colleges and residential degree colleges for women and even Post Graduate courses are being introduced in some of the residential women degree colleges.

From July, 2015 onwards promotions were not given in School Education Department. If promotions are given, 10,000 posts will become vacant in addition to 13,068 vacant posts of the teaching and non-teaching staff shown in the Chief Minister's statement on Recruitments in Government Departments. At the time of formation of Telangana in 2014 there were 25,000 vacant posts. Another 8,000 teachers retired in the last 7½ years. Teachers' vacancies were being filled up since 2014 through the DSC and Telangana State Public Service Commission. The School Education Department's statement on vacancies as of now after regularization of the services of contract teachers is shown as 13,086 posts including vacancies of non-teaching staff which is unfortunate.

Hon'ble Deputy Speaker Sir, about 31 lakh students are studying in Government schools. 1.32 lakh teaching and non-teaching posts are sanctioned in Government schools across the State. Official estimates say that there are about 25,000 vacancies including Urdu medium and 530 posts of all types of teaching and non-teaching posts in the School Education Department. I would request that the promotions should be completed at the district level as these are pending since the formation of the State.

(HON'BLE PANEL SPEAKER, SRI HANMANTH SHINDE IN THE CHAIR)

I once again request that the promotions should be completed at the district level. Thereafter the vacancies should be filled up through direct recruitment. According to the data gathered by me from official documents, out of 4,387 posts of Gazetted Headmasters, 1,946 posts are vacant.

In 594 Mandals, 528 Mandal Education Officers' posts are sanctioned out of which only 20 regular MEOs are working and in the remaining 508 posts that is 95 per cent, in-charges are working as MEOs.

There are 85 Mandal in-charge MEOs who are looking after one Mandal each. One MEO is in-charge of 7 Mandals. 8 MEOs are in-charge of 5 Mandals each. 24 MEOs are handling 4 Mandals each. 59 MEOs are overseeing 3 Mandals each and 87 MEOs are managing 2 Mandals each. These statistics are very shocking. I hope that the Education Department and the Hon'ble Education Minister would make a serious note of these numbers which I have just said. The State has 33 districts but the Government has sanctioned the DEO posts for only 12 districts. Out of 12 DEO sanctioned posts only 7 DEOs are working. There are 5 vacancies and we are told that in 26 districts only in-charge DEOs are running the show. In Telangana State 56 Deputy DEOs' posts are sanctioned but only 6 Deputy DEOs are working and remaining 50 posts are vacant.

In District Institutes of Education and Training, six Principals' posts are vacant out of 10 sanctioned posts. 7 Lecturer posts are vacant in DIETs. Similarly, out of 166 Telugu Lecturers' posts 152 are vacant and only 14 are working. Out of 40 Urdu Lecturers' posts 37 are vacant and only 3 are working in DIETs.

We have always been demanding and requesting the Government for a separate DSC for Urdu medium posts. In this regard when a demand was made by MIM Party it was decided that a meeting would be called. I thank the Hon'ble Education Minister, Smt. Sabitha Indra Reddy for calling the meeting not once but twice. We had requested for de-reservation and filling up of un-filled Urdu medium Teachers' posts of earlier DSCs which are reserved for SC,ST,BC, women category and open category to uplift Urdu medium schools and students in Telangana. But Hon'ble Panel Speaker Sir, up till now after meeting twice and having very fruitful good meetings with Sabitha Indra Reddy saheba nothing has happened. Sir, we need an action to be taken after the meetings which have been held. But it is so unfortunate that in spite of meetings being held twice, the matter is still pending. We have been demanding and requesting the Government for Urdu medium Self-Finance 69 Lecturers. I would like to say that the file number 120/1E/A1/2019-20 is pending in CM's Office since last two years. It needs to be cleared and we demand to regularize these Lecturers also.

Through G.O.Ms.No.162, the Government has sanctioned 69 Urdu Lecturers' posts and 15 Self-financed colleges throughout Telangana State. I thank the Government and the Hon'ble Chief Minister Sir for accepting our demand and appointing these 69 Lecturers. If not for these 69 Lecturers, these colleges would not have been functioning.

One more important thing which I want to bring to the notice of the Hon'ble Minister saheba is that, Urdu medium degree courses and Urdu medium degree posts are not just vacant.

وہ پوسٹس صرف خالی ہی نہیں ہیں، بلکہ ان کو برخواست کردیا جارہا ہے۔ فلک نما، چنچل گوڑہ اور حسینی علم میں ڈگری کالج ہے، لیکن ان ڈگری کالجس کے اردو میڈیم کے پوسٹس پر تقرر تو چھوڑیئے انہیں abolish اور ختم کردیا جارہا ہے۔ اب سوال یہ ہے کہ۔۔۔

What would be the fate of the students who have enrolled themselves in Urdu medium degree courses? This is happening not only in the city but in a few parts of the districts also.

اردو ڈگری کالجس کے پوسٹس نہ صرف خالی ہیں بلکہ ان کو ختم کردیا جارہا ہے۔ اگر آپ ان کو ختم کردیں گے تو پھر کیسے ہوگا؟ ایم آئی ایم کی نمائندگی پر اردو کو دوسری سرکاری زبان کا موقف دیتے ہوئے سی ایم صاحب نے اردو دوستی کا ثبوت دیا۔ ہندوستان میں کتنی ایسی ریاستیں ہیں جہاں اردو کو دوسری سرکاری زبان کا موقف دیا گیا، لیکن صرف دوسری سرکاری زبان کا موقف دینا ہی مسائل کا حل نہیں ہوتا بلکہ اردو کے ساتھ انصاف ہونا چاہئے۔ تعلیم سے جڑے ہوئے اردو کے اساتذہ ہونے چاہئیں چاہے وہ اسکول کے لیول پر ہوں، جونیر کالج کے لیول پر ہوں یا ڈگری کالج کے لیول پر ہوں۔ اردو کے ساتھ انصاف اس وقت ہوگا جب سارے کے سارے مسابقتی امتحانات اردو میں منعقد ہوں گے۔ اب سی ایم صاحب نے گروپ ون، گروپ ٹو، گروپ تھری، گروپ فور اور سارے تقررات کرنے کا اعلان کیا۔ میں امید کرتا ہوں کہ سارے تقررات کے امتحانات اردو میں بھی منعقد ہوں گے۔ اگر اردو میں نہیں ہوں گے تو اردو کو دوسری سرکاری زبان قرار دینے کا کیا فائدہ؟ ایمسیٹ امتحان اردو میں ہونا چاہئے اور دوسرے جتنے بھی مسابقتی امتحانات ہیں، وہ بھی اردو میں ہونے چاہئیں۔ تب ہی اردو کے ساتھ انصاف ہوگا۔ پینل اسپیکر صاحب! یہ اردو ڈگری کالجس کے تعلق سے ایک اہم مسئلہ ہے جسے میں آپ کے ذریعہ ابھار رہا ہوں۔

2.20 మ. I need an intervention by the Hon'ble Education Minister Sahiba and I would request through you to the Education Minister, to call for a meeting. We all can sit together. If not all of us, at least myself would like to come and bring to your kind notice the issues related to Urdu medium schools, Urdu medium school teachers, Urdu medium Junior Colleges, the teaching staff, Urdu Degree Colleges and the posts. I would like to bring across to you the DSC and the de-reservation which we were demanding and at the same time as TET is mandatory for Teachers' recruitment, the Government is arranging to conduct the qualifying examination but the State Government is not conducting TET examination since the last four years. We request the Government to conduct the TET examination at the earliest to fill up all vacant Teachers' posts in Telangana. 12,500 students are pursuing B.Ed. courses and 15,000 students are pursuing B.Ed. courses. There are about 1.7 lakh B.Ed. Diploma Holders and 1.7 lakh B.Ed. Graduates waiting for TET exams. Sir, there are 405 Government Junior Colleges with 1.96 lakh students under the Board of Intermediate Education. According to the note of the Demand for Higher Education for 2022-23, there are 6,008 sanctioned Junior Lecturer posts out of which only 746 are working and 5,262 are vacant which means 87.58% is vacant. This is a very serious matter which needs to be looked into. Hence, 3,584 contract faculty and 194 minimum time-scale Junior Lecturers are working against the sanctioned posts and for the remaining 1,484 vacant posts guest faculties are engaged.

So far as Higher Education is concerned, two issues are awaiting for an early decision by the Government. The first issue relates to the proposal for raising the retirement age of University Teachers and Government Degree College Teachers to 65 years and the second issue pertains to the agency for recruitment of the University and Degree College Teachers i.e. whether it could be done by the Telangana State Public Service Commission, the Telangana State Council for Higher Education or a new recruitment board to be constituted for the purpose? I have raised the same issue when I was speaking on the Budget but the Hon'ble Finance Minister had not replied and I hope the Education Minister would give me the reply for this. I request the Government to take a decision on these two issues immediately so that the vacancies in Higher Education Department are filled up in the next academic year.

In May 2021, the State Government has appointed Vice Chancellors for ten State Universities but once again I say that not a single Vice Chancellor from the minority community was appointed. Also since the inception of the State Council for Higher Education in undivided AP and after the formation of Telangana State, not a single member of the minority community was appointed as Vice Chairman or the Chairman of the Council for Higher Education. Why? Hon'ble Panel Speaker Sir, through you I would like to request the Government to nominate and appoint a member of the minority community as the Chairman or Vice Chairman of the Telangana State Council for Higher Education. This will give a good sign and a signal that this Government is a minority friendly Government and I know that...

کہ یہ اقلیت، غریب، کسان، نوجوان اور مسلم دوست حکومت ہے۔ یہ حکومت ہر ایک کی دوست ہے۔ اسی لئے تو ہم بھی آپ کے دوست ہیں۔ لیکن ہم چاہتے ہیں کہ ان اداروں میں ایک ایک اقلیتی رکن کو ڈال دیا جائے۔ یہ آپ کے لئے کوئی بڑی بات نہیں بلکہ بہت چھوٹی بات ہے۔ میں کروڑہا روپے دینے کی بات نہیں کر رہا ہوں بلکہ صرف ایک اقلیتی رکن دینے کی بات کر رہا ہوں۔ آپ دے دیجئے۔ اس سے ایک اچھا پیغام جائے گا۔

Sir, I also request the Government to nominate a Professor from the minority community to the post of either Chairman or Vice Chairman. The State Universities have also not got adequate funds from the Government. The eight existing general Universities are allocated Rs.678.88 crores in the next year's budget. Sir, through you I would also like to bring to the kind notice of Hon'ble Minister, KTR Sir that yesterday, the students from IIIT, Basara had come and met me. They spoke to me repeatedly on phone and requested me to raise the issue of IIIT, Basara.

They do not have a Vice Chancellor there and the food and the living conditions are very bad. All the students came to me and they were requesting to raise the issues in the Assembly. I will give a detailed letter to you. Through you, I request the Minister to kindly look into the representation that has been received. People come to us with lot of hope and they request us to raise the issue. That is the reason why IIIT, Basara issue is being raised here today.

وہاں پرکھانے میں کیڑے نکل رہے ہیں۔وہاں پر وی سی نہیں ہے۔ان کے ہاسٹل میں سہولیات نہیں ہیں اوران کا NAC accredation نیچے ہوگیا ہے۔وہ طلباءان مسائل کوحل کروانے کی گزارش کررہے تھے۔

I request you to kindly look into it.

At the same time, in Osmania University out of 1,268 sanctioned teaching posts there are now only 415 regular faculty. I hope that filling up of these vacancies will also be taken up. When I speak about the Osmania University, I would like to come on record and say that Osmania University is also on waqf land. I am saying with all responsibility and in the earlier Budget Session I had given the court judgments also. I have given the details. I have given the Judgment of the Revenue Department. Then when it was appealed further, I have also given the High Court judgment. But the state now is that Osmania University has locked all the roads which lead towards the Muslim graveyard and prayer mosque.

اس مسجداور قبرستان کوجوراستہ جاتا ہے،اس کو بند کردیا گیا ہے۔وی سی صاحب نے وہاں جانے کے سارے راستے بند کردئے ہیں۔میں آپ کے ذریعہ حکومت سے درخواست کرنا چاہتا ہوں کہ ان راستوں کو کھول دیا جائے۔

Sir, my colleague MLA, Mr.Ahmed Pasha Quadri had gone there. He had met the Registrar of Osmania University also.

پاشاہ قادری صاحب! کیاوہاں مسجداور قبرستان کوجانے کے راستے بند نہیں کردئے گئے ہیں؟

Kindly give instructions to open the closed ways.

Sir, going further ahead from Education Department to Medical and Health Department, according to the Health Index Report titled "Healthy States, Progressive India Report" on ranks of States and Union Territories, the State improved from its previous 4th rank to be placed at 3rd on the overall Health Index for the year, 2019. I congratulate the Telangana Government for that. Telangana's overall performance as well as incremental performance on various parameters puts it in third place among the larger States behind Kerala and Tamil Nadu. While for Medical and Health Rs.5,707.50 crore was allocated in the financial year 2020-21 and actual expenditure account was Rs.5,944.69 crore. The additional expenditure was Rs. 227 crores and Rs.5,816.52 crore was allocated in the revised budget in the financial year 2021-22. The allocation has been raised to Rs.10,711 crore in the Budget for the financial year 2022-23 marking a substantial increase of Rs.4,894 crore in the sheer numbers.

2.30 మ. The break-up of the proposed allocation is Rs. 5,743.00 crore under Scheme Expenditure and Rs. 4,968.00 crore under Establishment Expenditure. It is a welcome sign that the health sector has got a much needed boost with budget allocation for the financial year 2022-23 being 78.50% more than the current fiscal year even as Telangana Government seeks to build robust, health care network across the State.

Sir, for 2022-23, the allocation has been increased for various schemes. Under the Scheme Expenditure, Rs.1,000.00 crore were sanctioned for construction of Medical Colleges and Hospitals and Rs.1,000.00 crore for construction of Super Speciality Hospitals. The allocation for these two categories in current fiscal year was almost zero. The allocation has been increased for purchase of surgicals, consumables, diagnostics, reagents and disposables. The allocation for National Programme for Prevention and Control of Cancer, Diabetes, Cardio-vascular disease and Stroke has been raised from Rs. 5.00 crore in the current financial year to Rs. 308.00 crore for the next financial year. I congratulate the Government for increasing the same. The Scheme Expenditure for Primary Health Centres under the Director of Public Health did not see any increase and it was the same case for allocation of prevention and control of diseases.

میری پارٹی کی جانب سے میں کئی مرتبہ عثمانیہ دواخانہ کا مسئلہ اٹھا تا رہا ہوں۔ آپ شہر کے چاروں طرف دواخانے بنا رہے ہیں۔ میں آپ کے ذریعہ حکومت اور سی ایم صاحب سے پھر سے اپیل اور درخواست کرتا ہوں کہ آپ عثمانیہ دواخانہ کا بھی کام کروا دیجئے۔ وہاں پر کھلی زمین ہے، آپ وہاں ہاسپٹل کے ٹاورس بنا سکتے ہیں۔ ایسا کرنے سے نہ صرف پرانے شہر میں بلکہ حیدرآباد کے جنوب میں بھی ایک اچھے دواخانہ کی سہولت ہوگی۔ آپ وہاں پر کھلی جگہ میں بنا سکتے ہیں۔ میں بار بار کہہ رہا ہوں کہ آپ عثمانیہ دواخانہ کو نظر انداز مت کیجئے۔ آپ جو نئے دواخانے بنا رہے ہیں، ہم اس کا استقبال کرتے ہیں۔ ساتھ ہی ساتھ یہ بھی کہتے ہیں کہ فروٹ مارکٹ جہاں فروٹ کے تاجر اپنا کاروبار کرتے ہیں، وہاں پر ایک دواخانہ کا سنگ بنیاد رکھا جا رہا ہے۔ اس کے بعد کہا جا رہا ہے کہ ان کو دوسری جگہ منتقل کیا جائے گا۔ پینل اسپیکر صاحب! میں آپ کے ذریعہ ہمارے محمود علی صاحب، ہمارے کے ٹی آر صاحب سے اور ہمارے وزیر زراعت سے کہوں گا کہ ہم وہاں پر دواخانہ کی تعمیر کے خلاف نہیں ہیں۔ میں نے پچھلی سٹنگ میں سی ایم صاحب کے سامنے ایک تجویز رکھی تھی کہ آپ فروٹ مارکٹ کو وقف بورڈ کی زمین پر لا لیجئے۔ میں ابھی بھی کہہ رہا ہوں کہ آپ نئی مارکٹ بنائیے ضرور بنائیے، میں سارے فروٹ وینڈرس سے دستخط کروا کر دیتا ہوں کہ جب بھی سال دو سال میں فروٹ مارکٹ تعمیر ہو جائے گی، وہ وقف بورڈ کی زمین سے نئی فروٹ مارکٹ کو منتقل ہو جائیں گے۔ آج وہ لوگ روڈ پر ہیں، کئی خاندان متاثر ہیں، آپ ہمدردی کے ساتھ اس مسئلہ کو دیکھئے۔ میں کہوں گا کہ ضرور وہاں پر دواخانہ بنایا جانا چاہئے۔ ان کے حق میں ہائی کورٹ سے آرڈر بھی آیا لیکن اس کے باوجود وہاں پر انہدامی کارروائی کی گئی۔ میں یہ نہیں کہہ رہا ہوں کہ آپ وہاں پر دواخانہ مت بنائیے، آپ بالکل بنائیے۔ وہاں پر دواخانہ ضروری ہے، لیکن آپ ان غریبوں کے بارے میں بھی سوچئے۔ یہ فروٹ وینڈرس پریشان ہیں، آم کا موسم چل رہا ہے، بے چارے غریب لوگ سڑکوں پر آم بیچ رہے ہیں۔ جب وہ وہاں آم بیچ رہے ہیں تو پولیس والے آ کر ان کے آم ضبط کر رہے ہیں اور ان پر چالانات کر رہے ہیں۔ میں کہہ رہا ہوں کہ وقف بورڈ کی تیس ایکڑ زمین ہے۔ محمود علی صاحب اور ہم مل کر وقف بورڈ سے عارضی طور اسے پر فروٹ مارکٹ کے لئے الاٹ کریں گے۔ اگر حکومت پیسہ نہیں خرچ کرنا چاہتی ہے تو فروٹ وینڈرس اپنے پیسوں سے عارضی فروٹ مارکٹ بنانے تیار ہیں۔ آپ صرف اس کی اجازت دے دیجئے۔ زمین بھی موجود ہے، وہ عارضی طور پر فروٹ مارکٹ بنانے کے لئے بھی تیار ہیں اور نئی فروٹ مارکٹ بننے کے بعد وہاں پر منتقل ہونے کے لئے بھی تیار ہیں۔ اگر اور کچھ ہو جو آپ کہنا چاہتے ہیں تو آپ بتائیے، ہم اس کے بارے میں بھی ان سے بات کریں گے۔ لیکن آپ جہاں پر کاروبار کرنے کا حکم دے رہے ہیں، وہاں پر ان کا کاروبار نہیں ہو سکتا کیونکہ وہاں پر روڈ تنگ ہے۔ جس کی وجہ سے فروٹ مارکٹ پورا ختم ہو جائے گا۔ فروٹ مارکٹ کی وجہ سے حکومت کو بھی پیسہ آتا ہے۔ میری آپ سے گزارش ہے کہ آپ ہمدردی کے ساتھ فروٹ مارکٹ کے مسئلہ پر غور کیجئے اور عثمانیہ دواخانہ کے کام پر بھی غور کیجئے۔ یہاں ہریش راؤ صاحب موجود ہیں۔ میں درخواست کرتا ہوں کہ آپ عثمانیہ دواخانہ کا کام کیجئے۔ منسٹر صاحب نے نظامیہ طبی کالج کا دورہ کیا، میں ان کا شکریہ ادا کرتا ہوں۔ نظامیہ طبی کالج اور یونانی دواخانہ کے جو کام تھے، ہم نے آپ کے سامنے رکھے۔ ان میں کئی کام ہوئے ہیں۔ اس کی عمارت کو renovate کرنے کے لئے بھی میں آپ سے درخواست کروں گا۔

Hon'ble Panel Speaker Sir, through you I would like to make a submission and a request to the Hon'ble Health Minister Sir that we had appointed few employees on contract basis in Telangana Institute of Medical Sciences and their contract is coming to end on 31st of March. We need to renew their contracts. All the staff working there i.e. Clinical and Non-clinical have made a representation asking the Government to regularize their services.

جناب ٹی ہریش راؤ (JANAB T.HARISH RAO): اکبر بھائی! پہلے ہم جلدی میں کورونا کے وقت to take care of corona patients, ہم نے وہ دواخانہ شروع کیا تھا۔ اب کورونا ختم ہونے کے بعد حکومت اس کو super speciality hospital بنانا چاہتی ہے۔ جس کے لئے you need theatres. آپ تو سب جانتے ہیں۔ اس طریقہ سے I.C.U. wards supported by department wise بنانا چاہئے۔ اس وقت کورونا کے علاج کے لئے جلدی جلدی بستروں کا انتظام کیا گیا تھا اور آکسیجن لائنس ڈال کر ہم نے اس دواخانہ کو کھولا تھا۔

Now Hon'ble Chief Minister saheb wants to make TIMS as a Super Speciality Hospital. Recently we have called for tenders.

ہم جلد اس کو Super Speciality Hospital بنانا چاہتے ہیں۔ Meanwhile اس ہاسپٹل کو بند نہ کرتے ہوئے ہم دو تین منزلوں پر آؤٹ پیشنٹ چلا رہے ہیں۔ جیسے ہی وہاں پر Operation Theatres وغیرہ کی سہولت مہیا ہو جائے گی، ہم ٹمس کو پوری طرح سے نمس کی طرح ایک اچھا Super Speciality Hospital بنائیں گے۔ Meanwhile حکومت کا منشاء یہ ہے کہ اس میں مستقل ملازمین کو لیا جائے۔ اس وقت کورونا کے دور میں عارضی طور پر ان ملازمین کو لیا گیا تھا۔

The order itself is given stating that you are being taken on temporary basis for a period of one year.

لیکن جو خدمات وہ ملازمین انجام دے چکے ہیں، اس کو دیکھتے ہوئے حکومت نے یہ فیصلہ لیا کہ جن ملازمین کو ہم نے عارضی طور پر لیا تھا، ان کو permanent recruitment میں weightage دیا جائے۔

We want to make them as permanent employees. Government will give some weightage so that they can be selected as permanent employees. We are not closing TIMS. We are making it as a Super Speciality Hospital. We want to recruit specialized and qualified permanent employees in TIMS.

we will extend all kinds of cooperation and will extend weightage marks.

2.40
మ.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): شکریہ منسٹر صاحب۔ میں یہی کہنا چاہتا ہوں کہ کورونا کے ضرورت کے وقت لوگوں نے آگے بڑھ کر اپنی خدمات کو پیش کیا۔ اب کورونا ختم ہو گیا تو ہم ان کی خدمات کو ختم نہ کریں۔ ان کو کس طریقہ سے ہم accommodate کر سکتے ہیں، اس کو بھی ہمیں دیکھنا چاہئے، ورنہ ایک ایسا پیغام جائے گا کہ ضرورت کے وقت ہمارا استعمال کیا گیا اور جب ضرورت ختم ہو گئی تو ہم کو نکال کر پھینک دیا گیا۔ ایسا نہ ہو اس کے لئے میں آپ کی توجہ چاہتا ہوں۔

Panel Speaker Sir, in the Chief Minister saheb's statement on Recruitment in Government Departments, direct recruitment vacancies in Health, Medical and Family Welfare Department are shown as 12,755. However, the total vacancies are 20,048 including the posts against which outsourcing and contract staff are employed. Moreover, the sanctioned strength of Medical, Health and Family Welfare Department according to Appendix-A to the Budget Estimate 2022-2023, Volume VIII/1, on Employees strength of the Government department is 55,739 in the year 2022-2023, as against 48,981 in the current year of 2021-22 indicating an increase of 6,758 posts mainly in the Director of Medical Education in view of the opening of new Medical Colleges and new teaching hospitals. I understand this. Through you, I would like to know from the Finance Minister saheb, who is also the Health Minister, in computing the direct recruitment vacancies to be filled up as per the Chief Minster saheb's statement, whether these new posts have been taken into consideration or not? This is very important.

آپ پرانے vacancies کو لے رہے ہیں یا بعد میں جو نئی ضرورت ہوگی، ان کو لے رہے ہیں؟ جیسا کہ میں نے محکمہ تعلیم کے سلسلہ میں بھی کہا کہ۔۔۔

old requirements are different from the new recruitments.

اسی طرح بستی دواخانوں کے بارے میں میں نے پہلے بھی حکومت کو مبارکباد دی تھی۔ میں دوبارہ مبارکباد دیتا ہوں۔ ڈائلاسس سنٹرس کے لئے مبارکباد دیتا ہوں اور جو لیابس کھولے جا رہے ہیں، اس کے لئے بھی میں مبارکباد دیتا ہوں۔ میں نے نمائندگی کی تھی اور کہا تھا کہ پرانے شہر میں آپ ڈائلاسس کے اور سنٹرس کو کھولئے۔ میں امید کرتا ہوں کہ منسٹر صاحب ضرور اس پر بھی غور کریں گے اور پرانے شہر میں ڈائلاسس کے نئے سنٹرس اور اسی طرح نئے investigation labs بھی کھولیں گے۔ میں پھر سے آپ سے کہوں گا کہ آروگیہ سری کے کارڈس 2014ء میں دئے گئے تھے، اس کے بعد نئے کارڈس نہیں دئے گئے۔ آروگیہ سری کے جو رینیولس ہوئے تھے، وہ بھی بہت پرانے ہیں۔ آپ برائے مہربانی نئے کارڈس جاری کیجئے۔

Hon'ble Panel Speaker Sir, you might be aware that the Government had called for applications for issuance of new Ration Cards, but so many applications have been rejected. Now, the question arises, if I do not have a ration card whether it is pink or white, how would I avail the health services?

آپ سرکاری ملازمت کے لئے بڑی کوشش محنت اور جدوجہد کرتے ہیں۔ آپ امتحان لکھ کر اسے پاس کرتے ہیں اور سرکاری ملازمت حاصل کرتے ہیں۔ لیکن ملازمت حاصل کرنے کے بعد آپ اپنی ذمہ داری کے ساتھ مکمل انصاف نہیں کرتے۔

the ones who do not have Aarogyasri Cards can apply.

آپ یہ بھی اعلان کیجئے کہ۔۔۔

the ones who do not have Aarogyasri Cards will be treated under Ayushmaan Bharath.

آپ ان کو کوئی ایک چیز تو دیجئے کیونکہ بہت سارے غریب لوگ ہیں جن کے پاس آروگیہ سری کارڈ نہ ہونے کی وجہ سے۔۔۔

they are suffering. I would like to once again come on record and say that the CCU charges need to be re-looked into.

سی سی یو کے جو چارجس آروگیہ سری میں ہیں، وہ بہت کم ہیں۔ ایک دن میں ventilator charges, bypass charges, nursing charges, Doctors' charges, oxygen charges etc. اگر ہم ان سارے چارجس کو نکال لیں تو کئی دواخانے بیس ہزار، چالیس ہزار، پچاس ہزار اور ایک لاکھ روپے تک بھی لے رہے ہیں۔ لیکن آروگیہ سری میں صرف چار ہزار روپے ہی دئے جاتے ہیں۔ اتنے کم پیسوں میں لوگوں کا علاج نہیں ہوگا۔

What is happening is that many hospitals are refusing critically ill patients and they are being asked and forced to make payments. So, kindly look into this issue. It is a very important issue and I hope that the Government will look into the points which I have raised.

Going further ahead on Youth and Employment, Hon'ble Speaker Sir, Chief Minister saheb had announced that 80,039 vacancies will be filled up through direct

recruitment, and services of 11,103 outsourcing and contract employees will be regularised in all the departments in a time bound manner.

I do not know whether I am right or wrong.

سی ایم صاحب نے 11,103 آؤٹ سورسنگ اور کنٹراکٹ ملازمین کو باقاعدہ بنانے کا اعلان کیا۔لیکن جو ملازمین دیگر زمروں میں آتے ہیں اور جو مستقل ملازمین نہیں ہیں، ان کی تعداد۔۔۔ہوسکتا ہے کہ میں غلط ہوں۔۔۔ان کی تعداد دو لاکھ سے زائد ہے۔تو آپ اگر صرف ان ملازمین کو مستقل کریں گے تو۔۔۔

which are the departments where you are going to regularise the services of outsourcing and contract employees?

یہ آپ اپنے جواب میں واضح طور پر بتائیے۔

This is very important. We welcome the decision. But at the same time, we want to know as to how many employees do we have in the State who are working on outsourcing basis, who are working on contract basis and who are working as irregular or whatever it is.

آپ اس کی فہرست دیجئے۔

However, nothing is known about the fate of unemployment allowance for the jobless. The TRS Government in its Manifesto had announced that they would give Rs.3,016/- per month to the unemployed youth.

اس تعلق سے کچھ نہیں کہا گیا۔میں امید کرتا ہوں کہ منسٹر صاحب اس تعلق سے بھی کچھ کہیں گے۔

Sir, I may recall that in 2019-20 Vote on Account Budget, an allocation of Rs.1,810 crore was made for the unemployment doles, but no provision was made in the 2019-20 full budget and subsequent budgets of 2020-21 and 2021-22. As per my information, I might be wrong. There are about 10 lakh jobless youth registered with the Employment Exchanges in the State. Also another 25 lakh educated youth have registered themselves with the Telangana State Public Service Commission as a part of one time e-Registration facility. I know that the Government cannot provide employment to one and all. But the Government creates an infrastructure and brings in Multinational Companies, IT Companies and other Companies which also generate employment. But at the same time, Hon'ble Panel Speaker Sir, through you I would like to make an appeal to the people of the State of Telangana, kindly do not bring in hurdles in this recruitment. What happens always is that when Government comes forward for recruitment, someone goes to the Court and stops this recruitment process. There are many hurdles which come across. That is the reason why the recruitment is getting stalled. At the same time, I would like to make an appeal to all the Government employees.

آپ نئے راشن کارڈس جاری کریں گے تو غریبوں کا فائدہ ہوگا اور حکومت کی نیک نامی ہوگی۔آپ آیوشمان بھارت کو بھی آروگیہ سری کے ساتھ لے کر آئے ہیں۔میری آپ سے پھر سے اپیل ہے کہ آپ نئے آروگیہ سری کارڈس جاری کیجئے۔آپ یہ اعلان کیجئے کہ۔۔۔

All the Government employees should realise the responsibility and work to the hundred percent capability, commitment and betterment of the department.

اگر سرکاری ملازمین اچھا کام کریں گے تو خانگی سیکٹر میں کسی کو جانے کی ضرورت نہیں پڑے گی۔نوکری کے لئے جدوجہد ضرور کرتے ہیں، لیکن نوکری ملنے کے بعد ہر کوئی اپنی ذمہ داری سے منہ پھیر لیتا ہے۔تو میں سرکاری ملازمین سے یہ اپیل کروں گا۔میں یہ نہیں کہوں گا کہ سارے سرکاری ملازمین کام نہیں کرتے۔نہیں، بہت سارے اچھا کام کرتے ہیں۔تھوڑے بہت ملازمین جو اپنی ذمہ داری کو نہیں نبھا رہے ہیں، ان سے میری اپیل ہے کہ وہ اپنی ذمہ داری کو نبھائیں۔

Going further ahead, I would request the Labour and Employment Minister to tell us when this scheme would be launched.

بے روزگار نوجوانوں کو جو بھتہ دینے کی بات کی گئی تھی، اس تعلق سے بھی منسٹر صاحب بتائیں۔

Hon'ble Panel Speaker Sir, through you, I would like to ask about Sports and Employment. Sir, I had given several representations in 2018, 2019, 2020, 2021 and again in 2021 once again I had given a representation to give financial assistance and encouragement to Mr. M.Praveen Kumar, who got a Gold Medal in 9th World Cup Kick Boxing Competition. He hails from my constituency in Old City.

ہم ان کی مالی امداد کے لئے بار بار نمائندگی کر رہے ہیں، لیکن اب تک ان کے لئے کچھ بھی نہیں کیا گیا۔میں امید کرتا ہوں کہ حکومت اس پر بھی ضرور غور کرے گی۔

Sports Authority of Telangana conducts annual Summer Coaching Camps in rural and urban areas.

2.50
మ.

صاحب! میں آپ کے ذریعہ گزارش کروں گا کہ آپ پرانے شہر میں بھی ایسے سمر کوچنگ کیمپس منعقد کیجئے۔ ایسے ہی اسپورٹس انسٹی ٹیوشنس ہیں۔

One Sports Institution is at Hakimpet. There are Sports Schools at Adilabad, Karimnagar and Warangal. Similarly, there is an Academy of Cycling, Boys Athletic Academy in Khammam, Wanaparthy and Saroornagar.

میں یہ کہوں گا کہ حیدرآباد کے جنوب میں بھی ایسا ایک اسکول قائم کیجئے۔ اگر پرانے شہر میں جگہ نہیں ہے تو حیدرآباد کے جنوب میں، سبیتا اندرا ریڈی صاحبہ کے علاقہ مہیشورم میں فیب سٹی کے لئے اتنی بڑی زمین دی گئی ہے، اس میں سے چار پانچ ایکڑ نکال کر دے دیجئے تاکہ وہاں پر اسپورٹس ڈیولپمنٹ بھی ہو سکے۔ اگر ہم چاہیں تو دے سکتے ہیں۔

If there is a will, there is way and I know that....

اگر حکومت طے کرلے کہ ہاں، تلنگانہ اسٹیٹ اسپورٹس اسکول جیسا کہ حکیم پیٹ اور ونپرتی وغیرہ میں ہے، ہم پرانے شہر میں بھی لائیں گے تو میں سمجھتا ہوں کہ وہ ضرور ممکن ہوگا۔ یہ بھی وعدہ کیا گیا تھا کہ ہر حلقہ اسمبلی میں اسپورٹس اسٹیڈیم بنایا جائے گا۔ بنڈلہ گوڑہ میں اسپورٹس اسٹیڈیم زیر التواء ہے۔ میں امید کرتا ہوں کہ اس اسٹیڈیم کا کام جلد مکمل کیا جائے گا۔ اس کے ساتھ ہی ساتھ جب ہم یوتھ سروسیس میں آگے جاتے ہیں۔۔۔

Hon'ble Panel Speaker Sir, Telangana State Society for Training and Employment Promotion has established seven skill development centres in the following districts:- Mahabubnagar, Khammam, Yadagirigutta, Karimnagar, Warangal, Devar-Yamjal, Medchal-Malkajgiri District and Adilabad.

صاحب! اس میں حیدرآباد کو بھی شامل کر دیجئے۔ ہم اسکل ڈیولپمنٹ کے لئے بار بار کہہ رہے ہیں۔

Sir, we have a National Academy of Construction in my constituency. In the premises of that institution, there is an open land, Government can sanction funds for construction. Construction can be taken up for this Centre for Training and Employment Promotion. We can have one centre there.

National Academy of Construction (NAC)

پرانے شہر میں بھی بہت سارے بے روزگار بچے اور بچیاں ہیں۔

The programmes which are conducted in these Centres in Mahabubnagar, Khammam, Karimnagar and all, the first course is Fashion Designing.

پرانے شہر میں بھی لڑکیاں فیشن ڈیزائننگ سیکھنا چاہتی ہیں۔

Why can't we have one branch of National Institute of Fashion Technology in Old City also? We need to bring such an Institute. Hon'ble Minister saheb had a meeting. I thank Sri KTR saheb for bringing IT Tower at Malakpet in an extent of nearly one million square feet. I thank you very much for that. It was a long pending demand.

اس میں اگر آپ مناسب سمجھیں تو آپ وہاں پر National Institute of Fashion Technology کے لئے کچھ جگہ دے کر اس کا ایک برانچ وہاں پر بھی ہم شروع کر سکتے ہیں۔ اس میں آپ دیکھئے۔۔۔

Fashion Designing, Advanced Fashion Designing, Zardozi Work. Sir, Zardozi and Karchok work is the famous work of Old City.

لیکن زردوزی اور کارچوک کے کام کے لئے کوئی سنٹر نہیں ہے۔ Beautician کا سنٹر ہے اور ایسے ہی Advanced Beautician کا سنٹر ہے۔

Hon'ble Panel Speaker Sir, MS Office, DTP, Refrigerator and Air-Conditioning, Domestic Electrician, Mobile Servicing, CCTV Cameras. Sir, for this, I would like to come forward.

اگر آپ یہ سنٹر قائم کرنا چاہتے ہیں تو۔۔۔

I will give a space in my schools which I run free. I will give you the required space. There we can start these centres till the new building comes up or a new place has been given. Sir, NAC Centre also we started in the same way. During the regime of Congress, when I demanded to establish a NAC Centre in Old City, they said we don't have a building. I gave my school building and without taking

one paisa rent the NAC Centre used to run in my school which I run free for two years till the building was completed. So, in the same way we can do something for the Old City youth.

اس میں Electrician ہو یا Plumbing ہو۔ ہم NAC کو مستحکم کر سکتے ہیں۔ میں امید کرتا ہوں کہ حکومت میری ان باتوں پر سنجیدگی سے غور کرے گی۔

Going to the Tourism, Art and Culture, the Telangana State historically has a variety of attraction including mountains, hills, wildlife, forests, forts, temples and dargahs. Telangana Region has a rich culture and heritage and is known for its rich history, architecture and culture. This region has all required qualities for emerging as a tourist destination in India. Therefore, the Government has been trying to develop basic infrastructure. I would request you to please speed-up the works of Charminar Pedestrianization Project, speed-up the works which have been taken up at Qutub Shahi Tombs. With this, we can improve. Now, once again I would like to say that the Agha Khan Foundation is doing a wonderful work by restoring the Qutub Shahi Tombs. Now they have agreed to take-up the Paigah Tombs also in Old City. I thank them and I request the Hon'ble Tourism Minister to please try to complete the Charminar Pedestrianization Project, the Qutub Shahi Tombs, Paigah Tombs, the Falaknuma Palace and Chow-Mohalla Palace. Lad Bazar stretch work needs to be completed soon. We have Golkonda Fort, Khammam Fort, Warangal Fort, Bhongir Fort and religious tourist places like Ramappa Temple, Bhadadrachalam Temple, Alampur-Jogulamba Temple, Medak Church, Keesara Temple, Basara, Thousand Pillar Temple and Yadagirigutta Temple also. Sir, at the same time, we have Jahangir Peeran Dargah. Hon'ble Chief Minister had announced that he is going to develop the same. Hon'ble Chief Minister Saheb had also promised that Yousuf Baba and Shareef Baba Dargah will also be taken up. I would request the Government to please prepare a plan at least for its development.

درگاہ یوسف باباؒ اور شریف باباؒ کے اطراف کے علاقہ کو بھی ترقی دینے کے لئے کام کیا جائے۔ اسی طرح بڑے پہاڑ نظام آباد کی درگاہ اور مختلف مندروں کا بھی ہم ایک ٹورازم پیکیج بنا سکتے ہیں۔

We also have forest and recreation tourism like Nehru Zoological Park, Nagaram Wildlife Sanctuary, Nagarjuna and Srisailam Tiger Reserve and Pocharam Sanctuary. We have the National Tourism Centres like Kuntala Water Fall, Pochera Water Fall, Laknavaram-Bogatha Water Fall and Maleha Therem Water Fall, Anantagiri Hill. We have so much with which we can improve and I hope that in this Tourism the important places and points which I have mentioned, the Government would take these up.

Finally, going ahead with the demands of Municipal Administration & Urban Development, Sir, I would like to thank the Hon'ble Minister for Municipal Administration & Urban Development for taking up lot of works in Old City. In last sitting, he had given the details by mentioning that Rs.14,500 Crores worth work has been taken up in Old City. There are many other works which need to be taken up. We have submitted the list of all the works which need to be taken up and I am sure that the Government would sanction those works also. But, Sir, the most important request through you which I want to make to the Hon'ble Minister, KTR saheb is about the road widening works of Old City. Sir, we have taken up lot of Nala Development Projects, we have taken up sewerage, we have taken up water, we have taken up overhead reservoirs and we have taken up flyovers and I thank you very much for that. But, Sir, the road widening is very important like alternate road and parallel road. I would like to just bring to the kind notice of the Government is that for the road widening we have given proposals, like in my constituency, there are four roads which need to be widened and there is one road which is yet to be completed and that is the most important road, I would say, the Owaisi Hospital Junction till Chandrayangutta crossing. It is a very important road. Sir, road has been widened but few pockets have been left which need to be taken up and whenever we make a representation to the GHMC, they say Sir, we do not have funds. Sir, through you I request the Government and the Hon'ble Chief Minister saheb and also the Minister for Municipal Administration & Urban Development to kindly ...

اگر آپ پرانے شہر کے سڑکوں کی توسیع کے لئے سو یا دو سو کروڑ روپے دے دیتے ہیں تو سڑکوں کی توسیع کے پورے کام ہو جائیں گے۔

We have prepared a plan. I thank the Special Chief Secretary to Government, Municipal Administration & Urban Development Department, Arvind Kumar saheb also as he was kind enough come along with us – with myself and with my Party President and Hon'ble MP, Asaduddin Owaisi saheb. We always go, we knock his door and we give a representation. He is kind enough to come, inspect and give the required sanctions and send the files to the Hon'ble Minister saheb. I thank them.

3.00
మ.

پرانے شہر کے سڑکوں کی توسیع کے بہت ساری کام زیرالتواء ہیں۔ آپ ان کو کرنے کا حکم دیجئے۔ حافظ بابانگر میں دوسڑکیں ہیں، بنڈلہ گوڑہ کی سڑک ہے، پرانے سری سیلم کی سڑک ہے جو دس سال سے زیرالتواء ہے، اسی طرح ہمارے ایم پی صاحب نے ایک سڑک کی تجویز دی تھی جو چار مینار اور بہادر پورے حلقوں میں سے گزرتی ہے، ان سب سڑکوں کا کام کیا جاتا ہے۔ ایسے ہی نامپلی کے پاس ایک سڑک کی توسیع کا کام زیرالتواء ہے۔ اسی طرح کئی فلائی اوورس کے کام باقی ہیں۔ میں نے چندرائن گٹہ میں دو فلائی اوورس کے لئے تجویز دی ہے، ان میں سے ایک حافظ بابانگر جنکشن کے پاس ہے۔ منسٹر صاحب نے اس کو دوسرے مرحلہ میں لینے کا وعدہ کیا ہے۔ میں امید کرتا ہوں کہ آپ دوسرے مرحلہ میں اس کو بھی لیں گے۔ ایسے ہی موسیٰ ندی کی ترقی کے کام بھی کرنا ہے۔ اسی طرح تالابوں کی ترقی کے تحت میرے حلقہ میں سورم چیرو تالاب ہے، اس کی ترقی کے لئے 21 کروڑ کی لاگت سے ایک تجویز تیار کی گئی ہے۔ اگر 21 کروڑ روپے خرچ کرنا مشکل ہے تو ٹھیک ہے، پانچ یا دس کروڑ روپے ہی آپ دے دیجئے، ہم اس تالاب کے تحفظ اور اس کی خوبصورتی کے لئے کام کر سکتے ہیں۔ بالا پور کے تالاب کے لئے بھی ہم نے تجویز دی ہے۔ ہم امید کرتے ہیں کہ آپ وہ کام بھی کروائیں گے۔

Hon'ble Panel Speaker Sir, at the same time we have been demanding and requesting for the Metro Rail in Old City. I thank the Hon'ble Chief Minister saheb for fulfilling his promise and I thank the Hon'ble Minister for Municipal Administration and Urban Development, Mr. K.T. Rama Rao saheb and I thank the Government for allocating funds for Old City Metro Rail.

ہمیں امید ہے کہ بہت جلد میٹرو ریل ہمارے پرانے شہر میں بھی دوڑے گی اور فیر وائز سڑکوں کی جو توسیع کرنا ہے، وہ کام بھی کیا جائے گا۔ ہمیں امید ہے کہ موسیٰ ندی بھی صاف ہوگی اور پرانے شہر کے تالاب بھی بہتر ہوں گے، ان کا تحفظ کیا جائے گا اور ان کو خوبصورت بنایا جائے گا۔ اس کے ساتھ ہی میں کے ٹی آر صاحب کی نظر میں ایک بات لانا چاہتا ہوں۔ وہ یہ ہے کہ جی ایچ ایم سی کا بجٹ اب تک منظور نہیں کیا گیا۔

I don't know what it is. As per the rules, the GHMC Draft Budget should have been tabled before the Standing Committee on or before November 10, 2021 and placed before the General Body for discussion and approval in the second week of January 2022.

لیکن وہ کام ابھی نہیں ہوا ہے۔ اس کی کوئی وجہ ہوگی۔ میں آپ سے درخواست کروں گا کہ آپ جی ایچ ایم سی کے بجٹ کو بھی منظور کیجئے۔ وہاں سے منظور ہونے کے بعد وہ ریاستی حکومت کی کابینہ کی منظوری کے لئے جاتا ہے۔ اس کے بعد آپ جی ایچ ایم سی کا اجلاس بھی بلائیے۔ ہم دیکھ رہے ہیں کہ حیدرآباد ترقی کر رہا ہے، نہ صرف پرانا شہر بلکہ نیا شہر بھی ترقی کر رہا ہے۔ ہم دیکھ رہے ہیں کہ بلدیہ کے تحت کام ہو رہے ہیں، ایس ٹی پیز قائم کئے جا رہے ہیں، فلیٹ مالکین کو مفت پانی پہنچانے کا کام بھی کیا جا رہا ہے، ڈرینج لائنس کا بھی کام کیا جا رہا ہے اور بارش سے مقابلہ کے لئے بھی انتظامات کئے جا رہے ہیں۔ یہ ترقی صرف حیدرآباد میں ہی نہیں، بلکہ یہ ترقی پوری ریاست میں آ رہی ہے جس کے لئے میں ریاستی حکومت کو مبارکباد دیتا ہوں کہ ہمارے پاس ایک حرکیاتی وزیر ہیں اور ان کے ساتھ سارا عملہ ہے۔ کوشش ہو رہی ہے کہ جس طرح سے حیدرآباد کو ترقی دی جا رہی ہے، دیگر اضلاع جیسے کریم نگر، نظام آباد، کاماریڈی، نلگنڈہ، کھمم، عادل آباد، ورنگل وغیرہ کی بھی ترقی ہو۔ ہر جگہ ترقی ہو رہی ہے۔ آج ہم دیکھتے ہیں کہ آئی ٹی سیکٹر میں بھی ہم آگے بڑھ رہے ہیں، اس کے لئے بھی میں حکومت کو مبارکباد دیتا ہوں۔ جب ہم شہر کے مختلف علاقوں میں جاتے ہیں تو دیکھتے ہیں کہ ہمارے شہر کی توسیع ہو رہی ہے چاہے وہ ایل بی نگر کی طرف ہو، چاہے وہ مہیشورم کی طرف ہو، چاہے وہ ہائی ٹیک سٹی کی طرف ہو، چاہے وہ کوپلی کی طرف ہو، شہر پھیل رہا ہے۔ قلی قطب شاہ نے جب حیدرآباد کو بسایا تھا تو اللہ سے یہ دعا کی تھی کہ میرے شہر کو اتنا آباد کر اتنا آباد کر کہ جس طریقہ سے تالاب میں مچھلیاں ہوتی ہیں۔ آج یہ شہر اسی طریقہ سے پھیل رہا ہے۔ ہم ترقی اور کامیابی کے ساتھ آگے بڑھیں گے اور فرقہ پرست طاقتوں کو آگے بڑھنے نہیں دیں گے۔ وہ لوگ جو مذہب کی بنیاد پر ترقی میں رکاوٹ بننا چاہتے ہیں، ہم ان کو آگے بڑھنے نہیں دیں گے۔ ہم کامیاب تھے اور آگے بھی اپنی ترقیاتی سرگرمیوں کے ساتھ کامیاب ہوں گے۔ ہم ہندو مسلم سب کو ساتھ لے کر چلیں گے۔ میں آخر میں پھر سے سی ایم صاحب کا شکریہ ادا کروں گا کہ آپ نے مجلس کے مطالبہ پر لال دروازہ کی مندر کے لئے بیس کروڑ روپے کی منظوری دی ہے۔ میں امید کرتا ہوں کہ وہ کام جلدی شروع کیا جائے گا۔ اسی طرح ہماری نمائندگی پر حکومت نے اپوگوڑہ، کندیکل گیٹ میں بھی مندر کے کلیانہ منڈپم کے لئے منظوری دی ہے۔ میں اس کے لئے بھی شکریہ ادا کرتا ہوں۔ ایم آئی ایم سب کی آواز ہے۔ ایم آئی ایم اور اکبرالدین اویسی مسلمان کے لئے بھی لڑتا ہے، ہندو کے لئے بھی لڑتا ہے، سکھ کے لئے بھی لڑے گا، عیسائی کے لئے بھی لڑے گا اور ہر مظلوم کے لئے لڑے گا۔ میں جانتا ہوں کہ ہمارا چیف منسٹر بھی ہر غریب اور مظلوم کے لئے لڑتا ہے اور ہر کسی کو ایک نظر سے دیکھتا ہے۔ ہم سب مل کر اس ریاست کو بنگارو تلنگانہ بنائیں گے اور فرقہ پرستوں کو شکست دیں گے۔ آپ نے مجھے جو موقع دیا اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):- స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ తదితర డిమాండ్స్ పైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు నా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను.

ఏ సమాజం అయినా, ఏ రాష్ట్రం అయినా, విద్య, వైద్య రంగాల మీద ఎవరైతే ఎక్కువ దృష్టి సారించి, ముందుకు తీసుకున పోతుంటారో ఆ సమాజం బాగా అభివృద్ధి చెందుతుంది. అట్లాగే ఆ సమాజం మిగతా సమాజాలకి మార్గదర్శకంగా కూడా నిలుస్తుంది. ఆ రకంగా తెలంగాణ రాష్ట్రం కూడా పెద్ద ఎత్తున విద్య, వైద్యం మీద దృష్టిసారించి, నిధులు కేటాయించి, ముందుకు తీసుకుపోవాలని నేను ఆశిస్తున్నాను. కాని, ఎందుకో అనేక సంవత్సరాల నుండి చూస్తున్నాను. విద్యకు సంబంధించిన నిధులు అనుకున్న స్థాయిలో, బడ్జెట్ కేటాయింపులు ఎంత పెద్ద మొత్తంలో ఉన్నాయో ఆ రకంగా ఖర్చు కావడం లేదు. అలాగే వైద్యానికి కూడా కేటాయించట్లేదని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు అధ్యక్షా.

చాలా సందర్భాల్లో ప్రభుత్వానికి సంబంధించిన పెద్దలు మాట్లాడుతూ ఉన్నారు. మొట్టమొదటిసారి ఈ రాష్ట్రంలో చాల పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టుకుని, కొన్ని లక్షల మందికి క్వాలిటీ విద్యను అందిస్తున్నాం. It is a continuous process అధ్యక్షా. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ అనేది ఇవ్వాళేదో కొత్తగా మొదలుపెట్టినది కాదు. గతంలోనే ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో కూడా మొదలుపెట్టారు. కాకపోతే ఈరోజు వాటి సంఖ్య కొంత పెంచాము. అయితే ఈ సంఖ్య, ఈ రాష్ట్రసంపద పెరుగుతున్న దామాషాలో ఈ సంఖ్య లేదు. సంఖ్య పెంచాం, కాని ఆ నిష్పత్తిలో ఈ సంఖ్య పెరగడం లేదు. అది నా బాధ. నేను విమర్శించడం కోసం ఇదంతా చెప్పడం లేదు. నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తున్నాను. మనం చెబుతున్నటువంటి ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో నాలుగు నుండి ఐదు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్య చూస్తా ఉంటే దాదాపు అరవై లక్షల పైబడి విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్ చేసుకున్నారని చెబుతున్నారు. మరి మిగతా విద్యార్థులంతా ఎక్కడ చదువుతున్నారు అధ్యక్షా? దాదాపు 55 లక్షల మంది పిల్లల్లో, ప్రైవేట్ స్కూళ్లల్లో కొద్దిమంది, మన ప్రభుత్వ పాఠశాలల్లో కొద్దిమంది చదువుతున్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివేది ఏ కొద్దిమంది మాత్రమే. ఈ రోజు చాలా గ్రామాల్లో గవర్నమెంటు స్కూల్స్‌లో టీచర్స్ లేక, సిబ్బంది లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. చివరికి ఊడ్చే వాళ్లు కూడా. వారికి జీతం రెండువేల ఐదువందల రూపాయలు ఇస్తున్నారు. ఆ వ్యవస్థ ఎప్పటినుండో ఉందని మీరనొచ్చు. ఎప్పటి నుండో ఈ పాఠశాలల్లో వారు పనిచేస్తూ, ప్రభుత్వం ఏదో రకంగా తమని రెగ్యులర్ చేస్తుందని, జీతం పెంచుతారనే ఆశతో వాళ్లు పనిచేస్తూ, పాఠశాలని ఊడుస్తున్నారు.

3.10 మ. ప్రొద్దునే ఆరు గంటలకు వెళ్లి వాళ్లు చీపురు పట్టుకుని పాఠశాలని ఊడ్చేటప్పుడు ఆ గ్రామ సెక్రటరీ ఫోటో తీసి పెట్టాలని ఇప్పుడు కొత్త విధానం కూడా వచ్చింది. అంటే ఉదయం ఆరు గంటల నుంచి మొదలుపెడితే సాయంత్రం వరకు అదే పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ జీతం ఈనాటికి కూడా రూ.2,500మాత్రమే ఉన్నది. వారిని రెగ్యులరైజ్ చేయండి లేదా వారి జీతమైన కొంచెం పెంచండని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాలను శుభ్రం చేసే వాళ్లకు ఈ విధంగా చేస్తే మనం కొంత న్యాయం చేసిన వారమవౌతామని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఇటీవల మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నది. నేను కూడా జిల్లా సమావేశానికి అటెండ్ అయ్యాను. మనఊరు–మన బడి కార్యక్రమానికి సంబంధించిన ఆలోచన బాగుంది. కానీ దానికి సంబంధించిన బడ్జెట్ ఏది? బడ్జెట్ లేదు కదా. ప్రభుత్వం ఎసిడిపి ఫండ్స్, సర్వ శిక్షా అభియాన్ ఫండ్స్, ఈజిఎస్ ఫండ్స్ లేకపోతే జిల్లా,మండల పరిషత్ ఫండ్స్ అన్నింటిని పూల్ చేసుకుని ఖర్చుపెట్టుకోండని చెప్పింది. ఈ ఫండ్స్ అన్నీ పరిపరి కార్యక్రమాల కోసం మీరు కేటాయించినవి, వాటన్నింటిని మళ్లీ తీసుకొని వచ్చి ఇక్కడ వాడమంటున్నారు. మనఊరు–మన బడి అని ఒక ప్రత్యేక పథకం తీసుకొచ్చారు. దానికి సపరేట్‌గా రాష్ట్రప్రభుత్వ బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తే తప్పకుండా మీరనుకున్న రకంగా తప్పకుండా అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంటుంది. నేను మీ ద్వారా విద్యాశాఖ మంత్రిగారిని ప్రభుత్వాన్ని కోరేదేమంటే మన ఊరు–మన

బడి కార్యక్రమాన్ని నిజంగా విజయవంతం చేయాలంటే ప్రభుత్వం అందుకు సపరేట్ నిధులు కేటాయించమని కోరుతున్నాను. మాకు ఇచ్చిన ఏసిడిపి ఫండ్స్‌లో నుంచే కట్ చేసి దానికి ఇచ్చారు. మీ ఫండ్స్ కూడా కట్ చేసి దానికి ఇచ్చారు. లేబర్ శాఖ మంత్రిగారికి ఇచ్చిన డబ్బులు కూడా కట్ చేశారు. మీరు చూసుకోలేదనుకుంటాను. ఇది మంచి పథకమే అలాగే దీనితోపాటు మౌలిక సదుపాయాల కోసం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని పెట్టుకోవడం జరిగింది. రిక్రూట్‌మెంట్ కూడా అందులో చేపట్టకపోతే మౌలిక సదుపాయాల ఎంత సమకూర్చుకున్నా ఉపయోగం ఉండదు. నాకున్న అనుభవంతో నేను చెబుతున్నాను. నేను సింగిల్ టీచర్ ఉన్న స్కూల్‌లోనే చదువుకొని వచ్చాను. ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఒకటే గది ఒకరే టీచర్ ఉండేవారు. మేమే పాఠశాల ప్రారంభ సమయంలో, పాఠశాల ముగింపు సమయంలో గంట కొట్టుకొనేవాళ్లము. ఆరోజుల్లో సింగిల్ టీచర్ ఉన్నప్పటికీ ఇబ్బంది ఉన్నా ఆ గ్రామంలో ఉన్న నాయకత్వమంతా, గ్రామ సర్పంచులు కూడా స్కూల్ మీద దృష్టిపెట్టి పిల్లలను చదివించేవారు. ఈరోజు ఆ పరిస్థితి లేదు. నేడు ప్రభుత్వ పాఠశాలలు అంటే గ్రామమంతా దాని మీద దృష్టి పెట్టి చదివించే పరిస్థితి కనపడడం లేదు. ఎందుకంటే ఆ గ్రామంలో ఉన్న affluent sections అందరూ కూడా ప్రైవేటు స్కూళ్లకు పంపిస్తున్నారు. దీని మీద దృష్టిసారించడం లేదు. గతంలో ప్రైవేటు స్కూళ్లు లేవు కాబట్టి ఆ పిల్లలు కూడా అక్కడే చదివేవాళ్లు కాబట్టి అందరూ కూడా పాఠశాల మీద దృష్టిపెట్టి ఏదో రకంగా ఆ పాఠశాల అభివృద్ధి కోసం ప్రయత్నం చేసేవాళ్లు. ఆ స్కూల్ పంతుల్ని అవసరమైతే బయట నుంచి తీసుకొచ్చి చెప్పించే వాళ్లు. నేను ఏమంటున్నానంటే మౌలికవసతులు లేకపోయినప్పటికీ టీచింగ్ కమ్యూనిటీ పెద్ద మొత్తంలో ఉంటే కనీసం చెట్టు క్రింద కూర్చొని అయినా పాఠాలు చెప్పే అవకాశం ఉంటుంది. మౌలికవసతులు ఇచ్చి టీచర్లు లేకపోతే ఉపయోగం ఉండదని మీ ద్వారా మంత్రిగారికి చెబుతున్నాను.

శ్రీ కె.తారకరామారావు(సిరిసిల్ల):- అధ్యక్షా, గౌరవనీయులు భట్టివిక్రమార్క గారి ఉపన్యాస ధోరణి వింటుంటే.. నిజానికి ప్రతిపక్షంలో శాసనసభ్యుడిగా సిఎల్‌పి నాయకుడిగా వారంటే మాకందరికి గౌరవం, కానీ మాట్లాడుతున్న మాటల ధోరణి ఉపన్యాస ధోరణి వింటుంటే విడ్డూరంగా అనిపిస్తున్నది. 2014వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. టిఆర్ఎస్ ప్రభుత్వం 2014, జూన్ 2వ తేదీనాడు అధికారంలోకి వచ్చింది. అంతకు ముందు ఒక సంవత్సరం కాదు రెండు సంవత్సరాలు కాదు 65సంవత్సరాల్లో 50 సంవత్సరాలు దేశాన్ని రాష్ట్రాన్ని ఏలింది వాళ్లు, వాళ్ల పార్టీ. వారు మాట్లాడుతున్న ధోరణి చూస్తుంటే నిన్ననే ఆకాశం నుంచి ఊడి పడ్డట్టు గతంలో వారి ప్రభుత్వాలకు కానీ వారి పార్టీకి అవకాశమే దక్కనట్లు మాట్లాడుతున్నారు. కనీసం ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని ప్రస్తావించి మర్యాదపూర్వకంగా అభినందించాలని లేకుండా కేవలం విమర్శ కోసమే విమర్శ అన్నట్లు, ఎంత డొల్లగా వారి ఉపన్యాస ధోరణి ఉన్నది. మన్నించాలి ఈ మాట అంటున్నందుకు, ఎందుకంటే మన ఊరు-మన బడి అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలుసు. రూ.7300 కోట్లు ప్రవేశపెట్టిన విషయం కూడా మీకు తెలుసు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుంచి ఎందుకు ఇవ్వలేదని వారు అంటున్నారు. ఏసిడిపి నిధులైనా, జెడ్‌పి నిధులైనా, ఎమ్‌పిపి నిధులైనా, ఈజిఎస్ నిధులైనా ఏదైనా ప్రజాధనమే. ప్రజల సొమ్ముకు అల్టిమేట్‌గా అందరం ధర్మకర్తలము. ఆకాశం నుంచి డబ్బు ఎవరికి ఇవ్వలేదు ప్రత్యేకించి ఎవ్వరూ కూడా తమతమ ఆస్తులను ఏమి తేవడం లేదు. ప్రజల సొమ్ముకు ధర్మకర్తలుగా ప్రభుత్వాలు ఎక్కడ ఏ రూపంలో ప్రాధాన్య క్రమంలో ఖర్చు పెట్టాలని నిర్దేశిస్తాయి. దానికి అభినందిస్తారనుకుంటే అభినందించడం లేదు. రాష్ట్రం ఎంతైతే వేగంగా పెరుగుతున్నదో లేదా రాష్ట్రసంపద ఎంతైతే వేగంగా పెరుగుతున్నదో దానికి అనుకున్న స్థాయిలో ప్రపోర్షనేట్‌గా లేదని వారు అన్నారు.

65సంవత్సరాల్లో వారు పెట్టిన మొత్తం రెసిడెన్షియల్ స్కూళ్లు సుమారు 150 కూడా దాటలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత 975 రెసిడెన్షియల్ పాఠశాలలు పెడితే దాని గురించి ఒక్క మాట కూడా చెప్పరు. ఇంత అన్యాయమా? పది రెట్లు రెసిడెన్షియల్ పాఠశాలలు పెంచి వంద పైచిలుకు ఉన్న వాటిని వెయ్యిదాక తీసుకొని పోతే వాటి గురించి ఒక్కమాట కూడా చెప్పలేదు. రెసిడెన్షియల్ పాఠశాల గురించి వారు చాలా సులువుగా నాలుగైదు లక్షల మంది చదువుతున్నారని చెబుతున్నారు. ఒక్కొక్క విద్యార్థి మీద లక్షా ఇరవై వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతున్న మాట వాస్తవం కాదా. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, బలహీనవర్గాల పిల్లలు చక్కగా చదువుకుని నీట్‌లో, ఇంజనీరింగ్‌లో ర్యాంకులు తెచ్చుకుంటుంటే ఈ విషయం ప్రతిపక్షనాయకులకు కనపడడం లేదా? పైపెచ్చు వారు మరో తమాషైన మాట వారు చెబుతున్నారు. అందుకే ఉపన్యాస ధోరణి గురించి అని అంటున్నాను. వారికి విమర్శించడానికి స్కోప్ లేదు కాబట్టి విమర్శ కోసం విమర్శ, ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి చెప్పాలి అన్నట్లు మాట్లాడుతున్నారు. నోటిఫికేషన్లు, రిక్రూట్‌మెంట్ అన్నారు. నిన్న గాక మొన్ననే కదా గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా సభలో 80,000 ఉద్యోగాలు అందులో టీచర్ల పదోన్నతులు , టీచర్ల రిక్రూట్‌మెంట్ కూడా చేస్తామని రెండు రోజుల ముందు చెప్పిన తర్వాత మళ్లీ ఈ రోజు వారు రిక్రూట్‌మెంట్ లేదని చెబుతున్నారు. నిన్న గాక మొన్న ప్రకటన వస్తే ఈరోజుకి రిక్రూట్‌మెంట్ అయిపోతుందా. ఆ విషయం వారికి తెలియదా. వారి నాయకులేమో బయట మేము నమ్మమని అంటారు. వారైన ఇక్కడ శాసనసభలో ప్రకటన మొత్తం విన్నారు. దయచేసి భట్టిగారికి ఒక విజ్ఞప్తి ఏమంటే జరిగిన మంచిని మంచిగా స్వీకరించండి. ఒక మంచి మాట చెప్పండి దాని వల్ల మీకేమి తగ్గదు. మీ పొజిషన్, మీ గౌరవం తగ్గదు. బయట పైపెచ్చు మీ గౌరవం పెరుగుతుంది. జరగకపోతే ఏమైనా తప్పు చేస్తే తప్పకుండా ఎండగట్టండి, తూర్పారపట్టండి అభ్యంతరం లేదు. జరిగింది ఒప్పుకోండని నేను వారికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు నేను మన ఊరు-మన బడి కార్యక్రమం బాగా లేదని చెప్పలేదు. బాగుందనే అన్నాను. వారు చెప్పినట్లు సుమారు ఏడు వేల కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పింది కూడా subject to correction ఆ డబ్బు వేరే పనుల కోసం కేటాయించినది. ఈజిఎస్ క్రింద ఇచ్చిన నిధులు కానీ ఉదాహరణకు మాకు ఏసిడిపి కోసం ఇచ్చారు. Constituency Development Funds నుంచి ఇంకా రకరకాల పనులు చేయాల్సి ఉన్నది. వాటికి ఇవ్వడానికి ఆ నిధులు సరిపోవడం లేదు. దాంట్లో కోత పెట్టి దీనికి ఖర్చుపెట్టుకోమంటున్నారు. మేము పెట్టిన ప్రపోజల్స్ చాలా ఉన్నాయి. చాలా పనులున్నాయి. ఉదాహరణకు జిల్లాపరిషత్, మండల పరిషత్ వాళ్ల ప్రయారిటీస్, వాళ్ల పెట్టుకున్న పనులే చాలా ఉన్నాయి. వాటికే డబ్బు సరిపోవడం లేదు.

శ్రీ కె.తారకరామారావు :- అధ్యక్షా, అది కాంగ్రెస్ పార్టీ విధానమా అని వారిని చెప్పమనండి. ఒక వేల ఏసిడిపి నుండి మేము బడులకు నిధులు ఇవ్వము అని కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షాన చెప్పదలచుకుంటే స్పష్టంగా చెప్పమనండి. బడులకు నిధులు పెట్టవద్దు, బడుల మీద మాకు ప్రేమ లేదు, విద్యార్థుల మీద మాకు ప్రేమ లేదు, బడులు బాగుపడడం మాకు ఇష్టం లేదు, 65సంవత్సరాలు ఏవిధంగా అయితే రాష్ట్రంలో బడులను గబ్బు పట్టించామో అట్లే ఉంచాలి, అసలే ఏసిడిపి డబ్బులు ఇవ్వమని వారిని చెప్పమనండి. ఏసిడిపి డబ్బులు అంటే అదేదో శాసనసభ్యుడు వ్యక్తిగతంగా ఆయన బ్యాంకు అకౌంట్‌లో నుంచి ఇచ్చిన డబ్బులు కాదు కదా. గతంలో మీరున్నప్పుడు సుమారు కోటి రూపాయలు ఉండేది, ఈరోజు ఐదు కోట్ల రూపాయలు ఏసిడిపి నిధులు ముఖ్యమంత్రిగారు ఈ ప్రభుత్వం పెంచింది. ఏరకంగా ఖర్చు పెట్టాలని దానికి కొన్ని విధివిధానాలు ఉంటాయి. బడుల కోసం వేల మంది విద్యార్థుల కోసం లక్షల మంది విద్యార్థులు వేల సంఖ్యలో ఉండే బడుల కోసం వాటి బాగు కోసం ఖర్చు చేస్తావంటే అందులో అభ్యంతరం పెట్టాల్సిన అవసరమేముంది. ఒక వేళ కాంగ్రెస్ పార్టీ విధానం బడులు

మేమున్నప్పుడు ఏ విధంగా ఉన్నాయో అట్లే ఉండాలి గబ్బుపట్టిపోవాలి అదే మీ విధానమైతే ఓపెన్‌గా చెప్పండి. మీ వరకు మీ ఐదారుగురు నియోజకవర్గాల్లో మినహాయించి మేము వేరే పనుల కోసం ఖర్చు పెట్టుకుంటాము మాకు బడులు వద్దు అంటే తేల్చి చెప్పండి దానికి అభ్యంతరం లేదు.

3.20 మ. **శ్రీ మల్లు భట్టివిక్రమార్క** :- అధ్యక్షా, నేను చెప్పేది ఒకటైతే, మంత్రి గారు సభని డైవర్ట్ చేసి మాట్లాడుతున్నారు. నేను ఏమి చెప్పానంటే, ACDP ఫండ్స్ కోసం మీరు ఇచ్చింది సరే, మాకు రోజువారీ చూసే అనేక కార్యక్రమాలలో వచ్చిన వినతులను పరిష్కరించి, వాటికి నిధులు కేటాయించాలి. అందులో పాఠశాలలు, రోడ్లు, డ్రైనేజీ సబ్జెక్టు కూడా ఉంటుంది. ఆ విషయం మీ శాసన సభ్యులకు కూడా తెలుసు. వాళ్లకు కూడా కట్ చేస్తే వాళ్లు చెప్పలేక పోతున్నారు, నేను చెబుతున్నాను. నేను ఏమంటున్నానంటే, అది కాకుండా అదనంగా ACDPకి ఇచ్చినవి కూడా మేము ఇస్తాం. మీరు చెప్పిన ఈ స్కీమ్‌కి అదనంగా నిధులు కేటాయించి, ఈ డబ్బులు కూడా వాడండి అంటే వాడతారు. (మైక్ కట్)

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్):- అధ్యక్షా, 2009 సంవత్సరంలో నేను కూడా ఎమ్మెల్యేగా పని చేశాను. అప్పుడు CDP నిధులు ఉండేవి. గౌరవ సభ్యులు భట్టివిక్రమార్క గారు CDP నిధుల విషయంలో ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. ఆనాడు శ్రీధర్‌బాబు గారు మా జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్నప్పుడు CDP కింద ఎమ్మెల్యేలకు కేటాయించే ఒక కోటి 50 లక్షల్లో, రూ.75 లక్షలు మాత్రమే మాకు ఇచ్చి, మిగతా రూ.75 లక్షలు వాళ్ల కార్యకర్తలకు ఇష్టానుసారంగా ఇచ్చుకునేది. ఈరోజు మేము అలా చేయలేదు. ఆ డబ్బులు మొత్తం ఎమ్మెల్యే గారికి ఇచ్చి, వాటిలో కొంత భాగం విద్య కోసం ఖర్చు పెడుతున్నాం. ఎందుకంటే, నిన్ననే చెప్పడం జరిగింది, 74 సంవత్సరాలలో విద్యకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు, సరైన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయలేదు కాబట్టి విద్యను ప్రోత్సహించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కానీ ఆనాడు వాళ్ల పాలనలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, శ్రీధర్‌బాబు గారు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్నప్పుడు మా CDP నిధులు సగం మాకు ఇచ్చి, మిగతా సగం వాళ్ల కార్యకర్తలకు ఇచ్చేది.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని):- సార్, ఆనాడు అభివృద్ధి సంక్షేమానికి సంబంధించి ఒక DRC విధానం ఉండేది. ఆ క్రమంలో కూడా ఈరోజు ఎవరో కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చే విధానం అప్పుడు పాటించలేదు. ఈరోజు ఏం జరుగుతుంది అధ్యక్షా, నూటికి నూరు శాతం ఇన్‌ఛార్జ్ మంత్రిగారే ఇస్తున్నారు. ఈనాడు జిల్లాల్లో ఇన్‌ఛార్జ్ మంత్రి సంతకం లేకపోతే ఏ పని జరిగేటట్లు లేదు. మా శాసన సభ్యులు ACDP గురించి ఆలోచన చేసి, 50 శాతం నిధులు ఇచ్చారని సంతోషపడాలి. ఇన్‌ఛార్జ్ మంత్రి సంతకం లేకుంటే ఏ పనైనా అయితదా గౌరవ శాసన సభ్యులను అడగండి అధ్యక్షా. ప్రతిపక్షాలకు సంబంధించి శాసన సభ్యులను కనీసం మీటింగులకు కూడా పిలవడం లేదు. (మైక్ కట్)

శ్రీ తలసాని శ్రీనివాస్‌యాదవ్(సనత్‌నగర్) :- అధ్యక్షా, ఇన్‌ఛార్జ్ మంత్రి సంతకం లేకపోతే ఏ పని జరగదని గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు అంటున్నారు. అసలు ఈ విధానం ఎవరు తీసుకువచ్చారు? అధ్యక్షా, నేను కూడా 1994 సంవత్సరం నుంచి శాసన సభలో ఉన్నాను. ఒక శాసన సభ్యునికి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.5.00 కోట్లు ఇచ్చిన దాఖలాలు ఈ భారతదేశ చరిత్రలో ఎక్కడా లేదు. 7 అసెంబ్లీ సెగ్మెంట్‌లకు కలిపి పార్లమెంట్ సభ్యులకు కూడా రూ.5.00 కోట్లే ఇస్తున్నారు. కాని 3 సంవత్సరాల నుంచి వాళ్లు కూడా ఇవ్వడం లేదు. ఈ పద్ధతి పెట్టకండి, దయచేసి గౌరవ శాసన సభ్యులను గౌరవించండి, మేము అప్పుడు చేశాం, మీరు కూడా అదే పద్ధతి చేయకండి అని ఆరోజు ప్రతిపక్ష స్థానంలో గౌరవ జానారెడ్డి గారు సిఎల్‌పి లీడర్‌గా ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తే, ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో కాన్‌స్టిట్యూయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద రూ.5.00 కోట్లు ఇవ్వడం జరుగుతోంది. రూ.2.00 కోట్లు స్కూల్స్ కోసం ఇచ్చినా రూ.3.00 కోట్లు మిగులుతున్నాయి. ఆ రూ.3.00 కోట్లలో మీరు ఖర్చు పెట్టే స్థానిక అవసరాలకు, నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి మీరు ACDP నిధుల నుండి

కొంత ఇస్తున్నప్పటికీ, దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ గాని, మున్సిపాలిటీలో మున్సిపల్ నిధులు గాని, పంచాయతీరాజ్ శాఖ నుంచి వైకుంఠధామాలు గాని లేకపోతే హరితహారం గాని, గ్రామానికి ఒక ట్రాక్టర్ గాని ఇలా చాలా కార్యక్రమాలకు డబ్బులు ఖర్చు చేస్తున్నది. కాబట్టి మంత్రి గంగుల కమలాకర్ గారు చెప్పినట్లు గౌరవ సభ్యులు భట్టివిక్రమార్క గారు, శ్రీధర్‌బాబు గార్లు ఆరోజు మీ కార్యకర్తలకు ఇచ్చిన మాట వాస్తవం, దానిని ఒప్పుకోండి. నేను కూడా 1994 సంవత్సరం నుంచి ఉన్నాను. నేను కూడా మీ జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా పనిచేశాను. ఇందాక కేటీఆర్ గారు చెప్పినట్లు మంచి జరిగితే అప్రిషియేట్ చేయండి. జరగకపోతే విమర్శించండి. విచిత్రం ఏమిటంటే, నేను అసెంబ్లీలో చాలా చూస్తున్నాను. అసెంబ్లీ సమావేశాలు జరిగే రెండు రోజులకు ముందు ఒక హోటల్‌లో మీటింగ్ పెడతారు. మా మీడియా మిత్రులైతే ఇక ప్రపంచం బద్దలైపోతున్నట్లు వ్యూహాలు పన్నారు అది పన్నారు అని చెబుతారు. సభలో 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఆ ఆరు మంది శాసన సభ్యులను నేను ఏ రోజు కూడా సభలో సరిగా చూడలేదు. ఒకరో, ఇద్దరో వస్తారు, ఇద్దరు బయటికి పోతారు. వారి గురించి నిన్న అడిగినా, మొన్న అడిగినా, సీతక్కను రోజు అడుగుతున్నాను. మా చానల్ వాళ్లు అయితే ప్రపంచం ఏదో కిందా, మీద అయితున్నట్లు మాట్లాడుతున్నారు. దయచేసి మంచిని మంచి అనండి. చెడు జరిగితే చెప్పండి. మీరు చాలా సందర్భాలలో మాట్లాడినప్పుడు కొన్ని సవరణలు చేసుకోవాలి లేకపోతే కొన్ని మార్చుకోవాలని చెబితే గౌరవ ముఖ్యమంత్రి గారు తప్పకుండా చేస్తున్నారు. ప్రతీ దానికి ఇక్కడ ఒకటి మాట్లాడుతున్నారు, బయటకి వెళ్లినప్పుడు విమర్శలు చేస్తున్నారు. భారతదేశంలోని 28 రాష్ట్రాలలో కాన్స్టిట్యూయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద రూ.5.00కోట్లు ఇచ్చిన ఘనత ఏ శాసనసభకు లేదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇప్పటికైనా గాని సమర్థించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, గౌరవనీయులు మంత్రిగారు శ్రీనివాస్ యాదవ్ గారు కరెక్టుగా చెప్పారు. ఏమి చెప్పారంటే, మీ హయాంలోనే జరిగిందని చెప్పారు. 1999 సంవత్సరంలో నేను కూడా శాసనసభ్యుడిగా ఉన్నాను. వారు అధికార పక్షంలో ఉండేది. వారి హయాంలో 1994 సంవత్సరంలో ఈ సిస్టం తీసుకువచ్చారు. మేము కాదు తీసుకువచ్చింది. ఆ ట్రెజరీ బెంచెస్‌లో ఉన్న వారందరు కూడా కారకులే అధ్యక్షా. రెండవది, నేను మిమ్మల్ని కూడా కోరుతున్నాను. అసలు ఈ శాసన సభ చరిత్రలో 6, 7 రోజుల్లోనే బడ్జెట్ సమావేశాలు పూర్తి చేసుకున్న ఘనత మీదే. డిమాండ్స్ మీద చర్చ ఎన్ని రోజులు జరగాలి అధ్యక్షా? దాని తర్వాత అప్రాప్రియేషన్ బిల్లు కావాలి. ఈరోజు సభలో పెద్దలు శ్రీనివాస్ యాదవ్ గారు, సబితా ఇంద్రారెడ్డి గారు, ఇంద్రకరణ్‌రెడ్డి గారు, మీరు ఉన్నారు. ఇదివరకు శాసన సభ బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులు ఉంటుండేది? కూలంకుషంగా ప్రతిపక్షాల సూచనలు, సలహాలు తీసుకుని, డిమాండ్స్‌కు సంబంధించి ఆయా సభ్యులకు మాట్లాడే అవకాశమిచ్చేవారు. ప్రజాస్వామ్యంలో బడ్జెట్ సెషన్స్‌కు సంబంధించి ఇంత పెద్ద ఎత్తున బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంలో ఈరోజు ఎన్నో రోజు అధ్యక్షా? దానికి సంబంధించి మా లెజిస్లేటివ్ మంత్రి గారికి చెబుతున్నాం. జీరో అవర్ తీసేశారు. (మైక్ కట్)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, వారు ఇప్పుడు 5 నిమిషాలు మాట్లాడిన సారాంశం ఏమిటంటే, వాళ్లు నడిపించినంత మంచిగా శాసనసభ, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర శాసన సభ నడవడం లేదని వారి సారాంశం. వాళ్లంత సీనియర్‌ని కాదు గాని నేను కూడా చూశాను. వాళ్లు దాదాపు ఒక 15 రోజులు సమావేశాలు నిర్వహిస్తే, స్టాప్ వాచ్ పెట్టి చూస్తే, రోజుకు ఒక గంట, గంటన్నర కంటే ఎక్కువ నడవకపోయేది. తర్వాత నిజాం క్లబ్‌లో లంచ్ ఏర్పాటు చేసుకునేది. మా విషయానికి వస్తే, మా ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు కడుపు కట్టుకొని కాళ్లు కట్టుకొని, లంచ్ టైం, బ్రేక్ టైం ఇలా అన్ని తీసేయగా, ప్రతిరోజు మినిమమ్ ఆరు నుండి ఏడు గంటలు తెలంగాణ రాష్ట్ర శాసన సభ qualitativeగా నడుస్తున్నది. మేము అనవసరంగా ప్రజాధనం వృథా చేయదలచుకోలేదు. ఈ అసెంబ్లీ సమావేశాల పేరిట ఒక 15,

20 రోజులు హైదరాబాద్‌లో మకాం వేసి, నియోజకవర్గాలకు పోకుండా, ఇక్కడ మాత్రం రోజుకు ఒక గంట, గంటన్నరే పని చేస్తామంటే మా ముఖ్యమంత్రి గారు ఒప్పుకోరు. మా ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సమావేశాలు జరుపుకోవాలంటే కంప్లీట్‌గా, ఫుల్ డేగా కూర్చోండి, ఇంకా రాత్రి ఒంటి గంట అయినా చర్చించండని చెబుతారు. పద్దుల మీద ప్రతిపక్షాలు మాట్లాడటానికి మేము ఎక్కువ సమయం ఇచ్చాం. అప్పుడు మేము టీవీలలో చూసేవాళ్లం, మొత్తం గెలిటనే, వాళ్ల హయాంలో ఎప్పుడైనా పద్దుల మీద చర్చలు జరిగాయా సార్?

3.30 మ. ప్రతిపక్ష సభ్యులు ఉన్నది ఆరుగురే అయినప్పటికీ వారికి మాట్లాడడానికి 45 నిమిషాల నుంచి గంటన్నర సమయం ఇస్తున్నాం. గతంలో సభ ఇంతకంటే మంచిగా ఎప్పుడూ జరగలేదు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- ఇక్కడ కూర్చొని ఈ విషయం చెప్పాలో లేదో తెలియదు కానీ గత శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రతిపక్షనాయకులంతా గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి ఇక సమావేశాలను ముగించాలని కోరడం జరిగింది.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, దయచేసి మీరు ఆ మాట అనకండి. నేను ఇక్కడి నుండి చెబుతాను. గత సమావేశాలను ఎన్ని రోజులైనా జరుపుకోమని గౌరవ ముఖ్యమంత్రిగారు చెబితే చివరికి వారే వచ్చి ఇక చాలు ఇంతకంటే ఎక్కవ వద్దు అన్న సందర్భాలున్నాయంటే అంత మంచిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ జరుగుతున్నదని అర్థమవుతున్నది. నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు(కాంగ్రెస్) చేతులు జోడించి మొక్కుతున్నాను - దయచేసి సభ ఈ విధంగానే జరగనిద్దాం. వారు మాట్లాడవచ్చు, చర్చించవచ్చు , ఇంతకు ముందు వారు చేసినట్లుగా మేము గెలిటన్ చేయము, చర్చ చేసి సభ్యులను మెప్పించే పద్దులు పాస్ చేసుకుంటున్నాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, శాసనసభ వ్యవహారాల మంత్రిగారు చెప్పినది నేను పూర్తిగా విన్నాను. 2009-2014వ సంవత్సరం కాలంలో తమరు కూర్చున్న స్థానంలో నేను కూర్చొని సభ నడుపుతుండేవాడిని, సీరియస్‌గా రాష్ట్ర ప్రజల సమస్యలపైన, అనేక విషయాలపై అజెండా పెట్టుకుని కూర్చుంటే, ఎప్పుడు సభ మొదలైనా, సభ గంట మొదలవ్వగానే ప్రస్తుత మున్సిపల్ శాఖామాత్యులు, ప్రస్తుత ఆర్థికశాఖామాత్యులు గంట కొట్టగానే ఈ బల్ల నుంచి ఆ బల్ల, ఆ బల్ల నుంచి ఈ బల్ల మీద దూకి మైక్ పట్టుకునేవారు. సభ కొనసాగేది కాదు. అంత దూకి చివరికి మైక్ పట్టుకుని లాగినా కూడా మేము వారిని సస్పెండ్ చేయలేదు, సభ నుండి బయటికి పంపించలేదు. అంత దూకినా కూడా సభ నడపాలనే ఆలోచనతో ముందుకు పోయాము. సభలో అర్థవంతంగా చర్చ జరగాలన్నా, సభ జరగాలన్నా ప్రతిపక్షాలు సహకరిస్తేనే సభ నడుస్తోంది. ఇప్పుడు సభలో చర్చ జరుగుతుందంటే దానికి కారణం ప్రతిపక్షమే తప్ప అధికారపక్షం వల్ల కాదు. మేము కూడా గతంలో వారు చేసిన విధంగా దూకి పోడియం వరకు పోతే సభ నడవడానికి ఆస్కారం ఉండదు.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టిగారు చెప్పినది 2009-2014వ సంవత్సరం సమయంలోనిది. తెలంగాణ రాష్ట్రఏర్పాటు కోసం టీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులు ఈ బల్ల, ఆ బల్ల దూకడం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది లేదంటే రాష్ట్రమే ఏర్పడేది కాదు. బల్లలు దూకే కార్యక్రమం మా శాసన సభ్యులు చేయకపోతే కేంద్రం ఎప్పటికీ తెలంగాణ ఇవ్వకపోయేది. గుండె మీద చెయ్యి వేసుకుని ఆలోచించమని భట్టిగారిని కోరుతున్నాను. ఈ శాసనసభలో 2004-2009 కంటే కూడా ప్రస్తుతం ప్రతిపక్ష సభ్యులకు ఎక్కువ సమయం లభిస్తున్నదా, లేదా అనేది ఆలోచించాలి. అప్పుడు ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి ఎంత సమయం కేటాయించారు, ప్రస్తుతం ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి ఎంత సమయం ఇచ్చారనే దానిని పూర్తి వివరంగా నేను తమరి ద్వారా చూపిస్తాను. గౌరవ సభ్యులు భట్టిగారు మనసులో ఒకటి బయట ఒకటి మాట్లాడడం ఎందుకు సార్. ఇప్పుడే మా గౌరవ మంత్రి కేటీఆర్‌గారు చెప్పినట్లుగా ప్రతిపక్షాలంటే విమర్శించడం వద్దు సర్, చాలా బాధ

కలుగుతుంది. వారి సహకారంతోనే సభ సజావుగా జరుగుతుంది. We admit it. ప్రశాంతంగా చర్చ చేద్దాం. ప్రజల సమస్యలకోసం చర్చ చేద్దాం, గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా ముందుకు తీసుకువెళదాము. సభను మంచిగా నడిపించుకుందాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు కేటీఆర్‌గారు మాట్లాడుతూ, మేము గతంలో కంటే చాలా అభివృద్ధి చేశామన్నారు. వారు బల్లలు దూకినా కూడా సమైక్యాంధ్రలో పరిస్థితులు బాగాలేనందున కొత్త రాష్ట్రాన్ని తెచ్చుకుందామని వారిని సస్పెండ్ చేయకుండా, బయటికి పంపకుండా, ఈ సభలో బిల్లు పెట్టింది దేనికంటే మనం కొత్త రాష్ట్రాన్ని సాధించుకుని సంపద రాష్ట్ర ప్రజలకు పంచే విధంగా చేసుకుందామనుకున్నాము. పదే పదే గత సమావేశాల నిర్వహణతో పోల్చితే కొత్త రాష్ట్రం తెచ్చుకున్న దానికి అర్థమే ఉండదు. కాబట్టి భవిష్యత్తులో దానితో పోల్చవద్దని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను చెప్పేది కూడా ప్రభుత్వాన్ని విమర్శించడానికి చెప్పడం లేదు. మా సూచనలను అమలు చేసుకుంటూ పోతే రాష్ట్రం బాగుపడటమే కాకుండా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలబడాలని ఆలోచించి సూచిస్తున్నాము.

మన ఊరు - మన బడి కార్యక్రమం నిజంగా బాగుంది. భవిష్యత్తు అంతా విద్యార్థులకి మనం చేప్పే విద్యాబుద్ధులతోనే ముడిపడి ఉంది, కాబట్టి అక్కడి నుంచే పునాదులు పడుతాయి. మన ఊరు - మన బడి కార్యక్రమానికి కావాల్సిన నిధులు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

నగరంలో ఉన్న ప్రధానమైన సమస్య ఏమిటంటే కార్పోరేట్ విద్యా సంస్థలకు సంబంధించి ఫీజు నియంత్రణ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే మధ్యతరగతి కుటుంబాలు భరించలేని పరిస్థితులలో ఉన్నారు. కార్పోరేట్ విద్యా సంస్థలలో రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. కొన్ని విద్యా సంస్థలు అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్నాయని విన్నాను. ఫీజుల నియంత్రణపై అవసరమైతే ఒక కమిటీ వేసి ఫీజు నియంత్రణ చేయాలని తమరి ద్వారా గౌరవ విద్యాశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. రివ్యూ చేస్తూ, నియంత్రణ చేయకపోతే హైదరాబాదు నగరంలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఆ ఫీజులను భరించలేని పరిస్థితి ఉంది. మనం ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు, వారు చేసే ఆగడాలు సరిగాలేవని మనం అంతా మాట్లాడిన వాళ్లమే. నారాయణ, శ్రీచైతన్య స్కూల్స్ లాంటివి అడ్డగోలుగా - పిల్లలను మిషన్లుగా తయారు చేసే విధంగా రకరకాలైన ఒత్తిడి తీసుకువచ్చి, విద్యార్థుల మానసిక వికాసానికి అవకాశమే లేకుండా చేస్తున్నారు. చైన్ ఆఫ్ స్కూల్స్ వారికి ఇచ్చేటప్పుడు రెండు రకాలైన ఇబ్బందులొస్తున్నాయి. ఒకటేమో అన్ఎంప్లాయిడ్ యూత్ సొంతంగా స్కూల్స్ పెట్టుకొని విద్యాబుద్ధులు నేర్పడానికి అడ్డు రావడమే కాకుండా సంపదంతా ఒకరి దగ్గరికే చేరుతున్నది. రెండవది కావలసిన మినిమం ఫెసిలిటీస్ కూడా లేకుండా అపార్ట్‌మెంట్‌లలో, టవర్స్‌లలో పాఠశాలలు పెట్టి జైల్లో కుక్కినట్లుగా చేస్తున్నారు. దయచేసి దీనిపై దృష్టి సారించవల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారికి హైదరాబాదు నగరంపై దృష్టిఉంటుంది కాబట్టి దయచేసి నారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థలపై దృష్టి సారించవల్సిందిగా కోరుతున్నాను.

కరోనా సమయంలో భారత ప్రభుత్వం New Education Policy ని తీసుకుని వచ్చింది. భారతదేశంలో New Education Policy చాలా ఆందోళనకరంగా ఉంది. New Education Policy తీసుకువచ్చే క్రమంలో మన రాష్ట్రాన్ని పిలిచారా? లేదా? ఒకవేళ పిలిస్తే మన అభిప్రాయాలు ఏమి చెప్పాము. మనం చెప్పినప్పటికీ వారికి కావాల్సిందే చేస్తున్నారా? ఎందుకంటే చరిత్రను వక్రీకరించి పాఠ్యాంశాల్లో పొందుపరిచే విధంగా చాలా మార్పులు చేర్పులు చేస్తున్నారు. విద్యావ్యవస్థను ఈ దేశంలో కాషాయీకరణ చేసి చిన్నతనం నుంచే బిడ్డల మనసులో ఒక విషాన్ని చిమ్మేటటువంటి సంస్కృతిని ఈ New Education Policy ద్వారా భారత

ప్రభుత్వం తీసుకురాబోతుంది. అది అత్యంత ప్రమాదకరం. ఈ జాతి చరిత్రను వక్రీకరించి భవిష్యత్తు తరాలకు తప్పుడు సమాచారం అందించే కార్యక్రమానికి మన రాష్ట్రం కచ్చితంగా వ్యతిరేకంగా స్టాండ్ తీసుకోవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

3.40 మ. ఒకవేళ మిమ్మల్ని పిలిచి ఉంటే ఈ రాష్ట్రంలో ఉండే స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడారా లేదంటే వాళ్లు పిలవకపోయినా మీరు స్టేక్‌హోల్డర్స్‌తో మాట్లాడాల్సిన అవసరమున్నది. వివిధ రాజకీయ పార్టీలతో, మేధావులతో, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌తో, యూనివర్సిటీస్‌తో మాట్లాడి సాధ్యమైనంతవరకు ఆ కాషాయికరణ జరగకుండా ఉండటం కోసం ఈ తెలంగాణ రాష్ట్రపాత్ర ఈ దేశానికే దశ, దిశ నిర్దేశం చేసేటటువంటి పాత్రలో తప్పనిసరిగా మన పాత్ర పోషించాల్సిందేనని తెలియజేస్తున్నాను.

అట్లాగే యూనివర్సిటీలకు సంబంధించి మనం విద్యకు కేటాయించిన నిధులలో కేవలం జీతాలకు మాత్రమే సరిపోతాయని లెక్క చెబుతున్నారు. అదనంగా మనం రిక్రూట్‌మెంట్ చేసే ప్రొఫెసర్లు, అసిస్టెంటు ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ వంటివి దాదాపు 5వేలా 442 ఖాళీలు ఉన్నాయని చెబుతున్నారు. కాబట్టి ఆ రిక్రూట్‌మెంటు జరగాలి, అలాగే దానికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకోవడానికి కూడా యూనివర్సిటీకి నిధులను కేటాయించాలని కోరుతున్నాను. యూనివర్సిటీలు మనకు చాలా అవసరం. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అంటే కేవలం ఖమ్మం జిల్లా తప్ప అన్ని జిల్లాలలో యూనివర్సిటీలు ఉన్నాయి. నేను మీద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరేదేమిటంటే గతంలో ఖమ్మం జిల్లాకు ఒక ట్రైబల్ యూనివర్సిటీని ఇస్తామని చెప్పారు కానీ అది కూడా రాలేదు. కనీసం ఇప్పటికైనా ఆలోచన చేసి ఖమ్మం జిల్లాకు కూడా ఒక యూనివర్సిటీని మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

అట్లాగే సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి ఆలోచన చేసినప్పుడు మన రాష్ట్రంలోని మన హైదరాబాదు నగరం టెక్నాలజీలో వివిధ రంగాలలో చాలా ముందంజలో ఉన్నది. గతంలో నిర్మించిన వ్యవస్థీకృతమైన అనేక సంస్థల ద్వారా బలోపేతమవుతున్నది. మనం ఇంకా దృష్టి సారించి సైన్స్ అండ్ టెక్నాలజీకి ఇంకా కొన్ని నిధులు కేటాయించి దాని మీద ఒక టీంను ఎస్టాబ్లిష్ చేసి మనం ఇంకా ముందుకు తీసుకొని పోగలిగితే ఈ దేశాన్ని మనం లీడ్ చేసే పరిస్థితికి వస్తాము. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ట్రిపుల్ ఐ.టిని బాసరకు మంజూరు చేయడం జరిగింది. అంటే అంతకంటే ముందు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన కొంత భూమిని తీసుకొని ట్రిపుల్ ఐ.టిని ఏర్పాటు చేసిన మాట వాస్తవమే కానీ బాసరలో పెట్టిన ట్రిపుల్ ఐ.టి మాత్రం ప్రజల కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారి కోసం ఏర్పాటు చేసిన యూనివర్సిటీ అదొక్కటే. ఆ ట్రిపుల్ ఐ.టికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేదని విద్యార్థులు నాకు కూడా ఫోన్‌లు చేయడంతోబాటు మెసేజ్‌లు పెట్టి నన్ను మాట్లాడవలసిందిగా కోరారు. కాబట్టి అక్కడ కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద దృష్టి సారించడంతోబాటు వాళ్లకు కావలసిన భోజన సదుపాయాలలో వస్తున్న ఇబ్బందుల గురించి, భోజనంలో పురుగులు వస్తున్నాయని కూడా వారు నాకు చెప్పారు, కాబట్టి వాటి గురించి కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను. అట్లాగే ట్రిపుల్ ఐ.టి అనేది కేవలం ఒక్కటే కాకుండా ఇంకా పెంచాల్సిన అవసరం కూడా ఉన్నది. మారుతున్నటువంటి గ్లోబలైజేషన్‌లో ఇప్పుడున్నటువంటి ట్రెడిషనల్ కంజర్వేటివ్ కాలేజీలకంటే ట్రిపుల్ ఐ.టిలను పెంచడం వలన ఉద్యోగాలు దొరుకుతాయి, భవిష్యత్తుకు పనికొస్తుంది కాబట్టి వాటిని పెంచాలని కోరుతున్నాను.

అట్లాగే అడవులలో జీవనం కొనసాగించే గిరిజన విద్యార్థుల గురించి ప్రారంభించిన గిరిజన విద్యా వికాస్ కేంద్రాలలో సంఖ్య తక్కువగా ఉన్నదని కొన్ని చోట్ల వాటిని మూసేస్తున్నారు. గిరిజన గూడాలు అక్కడక్కడ విసిరేసినట్లుగా ఉంటాయి. కొన్ని చోట్లనైతే పది, పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. వాళ్ల సంఖ్య తక్కువగా ఉన్నదని కొన్ని గ్రామాలకు కలిపి ఒక క్లస్టర్‌గా పెడదామంటే అన్ని కిలోమీటర్ల దూరం పిల్లలు వెళ్లలేరు. అందువల్ల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ వాటిని స్పెషల్ కేసుగా తీసుకొని వాటిని కంటిన్యూ

చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే క్రీడలకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండోర్ స్టేడియాన్ని మంజూరు చేసి పునాదులైతే వేశారు గాని అవి ఇప్పటివరకు పూర్తి కాలేదు. పూర్తి చేయడానికి కావలసిన నిధులు ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సదరు నిధులను కేటాయించాలని కోరుతున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన స్టేడియాలు కూడా కొన్ని సగం పూర్తిచేసి ఇంకొన్ని అలాగే ఉన్నాయి. కాబట్టి వాటిని త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నాను.

అట్లాగే యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్స్ పెద్దఎత్తున చేపడితే మన విద్యార్థులకు వికాసంతోబాటు కల్చర్ కూడా పెరుగుతుంది. కాబట్టి దానిని పెద్ద మొత్తంలో చేపట్టాలని కోరుతున్నాను. యూత్ ఎక్చేంజ్‌తోబాటు టూరిజంకు కూడా గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి చాలా స్కీములు ఉండేవి. కానీ ఈ మధ్య కేంద్రం నుంచి ఫండ్స్ రావడం లేదని చెబుతున్నారు. మన తెలంగాణ ప్రాంతంలో ఉండే అటవీ ప్రాంతం గానీ లేదంటే ఇరిగేషన్ ప్రాంతాలలో గాని పెద్దఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశమున్నందున కావలసిన ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసుకొని టూరిజం అభివృద్ధి గురించి కేంద్రానికి పంపిద్దాం, అవసరమనుకుంటే ఈ సభ నుంచి తీర్మానం చేసి కేంద్రానికి పంపిద్దాం.

స్పోర్ట్స్‌కు సంబంధించి హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ ఈ దేశానికే తలమానికంగా ఉండేది. ఒకప్పుడు హైదరాబాదు బిడ్డ ప్రపంచ వరల్డ్ కప్‌కు కెప్టెన్‌గా ఉండి వరల్డ్ కప్ తీసుకొచ్చిన ఘన కీర్తి కలిగిన హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ ఇప్పుడు మసకబారిపోతున్నది. అనేక రకాలైన గొడవలతో, రాజకీయాలతో అక్కడ జరుగుతున్న అవినీతి ఆరోపణలతో అది పనిచేసే తీరు సక్రమంగా లేదు. మనం ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత అనేక కొత్త జిల్లాలను కూడా ఏర్పాటు చేసుకున్న తరుణంలో కొత్త జిల్లాలకు అసలు దాంట్లో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. గతంలో ఉన్న పాత జిల్లాలకు సంబంధించి ప్రతి జిల్లాకు ఒక టీం హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్‌లో ఉండేది. కానీ ఇప్పుడు కొత్త జిల్లాల వారికి ఆ టీంలను ఏర్పాటు చేసుకొని ప్రాతినిధ్యం వహించడానికి అవకాశం లేకుండా పోయింది. హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ ఇండిపెండెంట్ ఏజెన్సీగా ఉన్నప్పటికీ కొత్త జిల్లాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని క్రీడాశాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అసలు క్రికెట్ అసోసియేషన్ ద్వారా వచ్చే డబ్బు క్రికెట్ అభివృద్ధి కోసమే ఖర్చు పెట్టాలి. కానీ అలా ఖర్చు పెట్టకుండా సొంత అవసరాల కోసం వాడుకున్నారని బయట ప్రచారం జరుగుతున్నది. దానికి సంబంధించి సిఐడి కేసు కూడా ప్రభుత్వం దగ్గర పెండింగు ఉన్నది. కాబట్టి సిఐడి త్వరితగతిన ప్రాసెస్ చేసి ఎంక్వైరీ చేయించి జరిగిన అవినీతిని బయటకు తీసుకొచ్చి ఒక స్వచ్ఛమైన హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్‌ను మనం మళ్లీ తిరిగి పునర్నిర్మాణం చేసి ఈ దేశానికి అందిద్దామని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అట్లాగే దేవాదాయ శాఖకు సంబంధించి ధూప, దీప నైవేద్యాల కోసం కేవలం ఆరు వేల రూపాయలు ఇస్తున్నారు. ఈ ఆరు వేల రూపాయలలో రెండు వేల రూపాయలు దీపాల నూనెకు, ప్రసాదాలకు ఖర్చు చేయగా మిగిలిన నాలుగు వేల రూపాయలతో సదరు పూజారులు నెల, నెలా బ్రతకలేకపోతున్నారు, దయచేసి ఆరు వేల నుంచి పన్నెండు వేలకు పెంచేందుకు దృష్టిసారించాలని కోరుతున్నాను.

అట్లాగే మన రాష్ట్రంలో అత్యంత పురాతనమైన దేవాలయాలు చాలా ఉన్నాయి. గతంలో కామన్ గుడ్ ఫండ్ నుంచి రెనోవేషన్ చేయడానికి మంజూరు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు అలాంటి పురాతన దేవాలయ అభివృద్ధికి పెద్దగా నిధులు రావడం లేదని చెబుతున్నారు. దయచేసి పురాతన దేవాలయాలకు కూడా నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అంతిమంగా ఇవన్నీ చేయడానికి కావలసింది నిధులు. కాబట్టి ఆ నిధుల కేటాయింపులో జరుగుతున్నటు వంటి ఇబ్బందులే మనం అనుకున్న కలలను వాస్తవ రూపంలోకి తెచ్చుకోవడానికి అడ్డంకిగా మారుతున్నది.

3.50 మ. ఆ నిధుల కేటాయింపులో జరుగుతున్నటువంటి ఇబ్బందులే మనం కంటున్నటువంటి కలల్ని వాస్తవ రూపం తెచ్చుకొనేందుకు అడ్డంకిగా మారుతున్నాయి. అడ్డంకిగా మారుతున్న స్థానంలో మనం పరిపూర్ణంగా నిధులు కేటాయించుకొని ఆయా పనులు పూర్తి చేయాల్సిందిగా కోరుతున్నాను. పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు చాలా సందర్భాల్లో అడ్మినిస్ట్రేషన్ ట్రాన్సపరెంట్‌గా ఉండాలి. త్వరితగతిన అన్ని క్లియరెన్స్‌లు ఇవ్వాలని చెప్పి టిఎస్-ఐపాస్ లాంటి రకరకాల ఇన్నొవేటీవ్ థింగ్స్ తీసుకువచ్చారు. హైదరాబాద్ నగరంలోని మున్సిపాలిటీలో అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకుంటున్న వాటన్నింటికీ ఆటో డిసిఆర్ అనో, ఏదో పెట్టారు. దీనికి సంబంధించి అప్‌లోడ్ చేసుకోవడానికి కేవలం జిహెచ్ఎంసిలో, హెచ్ఎండిఏలో, టిఎస్-ఐఐసిలో ఈ మూడు సెంటర్స్‌లో మాత్రమే పెట్టారు. If I am wrong, you can correct me. నాకు తెలిసినంతవరకు మూడు సెంటర్స్ అనుకుంటా, ఇంకొకటి ఏదైనా ఉంటే నాలుగు ఉండవచ్చు. కానీ, ఇక్కడికి వచ్చే దరఖాస్తులు కొన్ని వేలల్లో ఉన్నాయి. మూడు సెంటర్స్ cater చేస్తాయని నేను అనుకోవడం లేదు. వాటిని అప్‌లోడ్ చేయడానికే నెలల తరబడి పడుతోంది.

SRI K. TARAKA RAMA RAO:- I would like to correct you Sir, మీద్వారా సరైన సమాచారం ప్రజలకు కూడా పోవాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. టిఎస్-బిపాస్ అనే చట్టాన్ని ఇదే శాసనసభలో పాస్ చేసుకున్నాం. Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS), ఈ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్ అంటే ఏమిటంటే, ఎందుకంటే చట్టం ఇక్కడే పాస్ చేశాం. దానిపైన గౌరవ సభ్యులు భట్టి గారు మాట్లాడారు. 75 గజాల కంటే తక్కువ స్థలం ఉన్నవారు ఎవరైనా సరే, వారు ఎవరికీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం కూడా లేదు. అది సెల్ఫ్ సర్టిఫికేషన్. దానిలో భాగంగా ఇప్పటివరకు మనం 11,731 instant registrations ఇప్పటికే ఇచ్చాం. 75 నుండి 600 చదరపు గజాల వరకు ఉంటే... వారు ఇప్పుడు మాట్లాడుతూ జిహెచ్ఎంసిలో, హెచ్ఎండిఏలో, టిఎస్-ఐఐసిలోనే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు, మరెక్కడా లేనట్లుంది, అక్కడికి వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల ఇబ్బంది అవుతుందని గౌరవ సభ్యులు భట్టి గారు అన్నారు. In fact, it is a straight forward website. ఆటోడిసిఆర్ లేదు, ఏదీ లేదు. టిఎస్-బిపాస్ అనేది ఒక వెబ్‌సైట్. ఈ tsbpass.telangana.gov.in ద్వారా ఎవరైనా, వారి ఇంట్లో ఉండే పిల్లలు కూడా మీ ఫోన్లో నుంచే నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకవేళ మీకు 600 గజాల లోపు స్థలం ఉంటే, instant approval, ఇందులో ఎవరికీ ఒక్కపైసా లంచం ఇచ్చే అవకాశం గానీ, ఎవరి కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం గానీ లేదు. 75 నుండి 600 చదరపు గజాల వరకు ఉన్నటువంటి దరఖాస్తుల్లో ఇప్పటికే 75,275 వాటికి అనుమతులు ఇవ్వడం జరిగింది. ఆపైన, 600 గజాల పైన ఉంటే, అది లేఅవుట్ కావచ్చు, పెద్ద బిల్డింగ్స్ కావచ్చు అటువంటివి మాకు 9175 దరఖాస్తులు వచ్చాయి. వాటిని కూడా ఇప్పటికే క్లియర్ చేశాం. ఇప్పటికే 406 లేఅవుట్స్ కూడా క్లియర్ చేయడం జరిగింది. అంటే, ఇది ఎక్కడివారక్కడ తమ, తమ సౌకర్యంతో ఒకవేళ సాయంత్రం వారి కార్యాలయం సమయం ముగిసిన తరువాత అర్ధరాత్రి 12గంటలకు దరఖాస్తు చేసుకున్నా instant approval వస్తుంది. ఈ విషయంలో భట్టి గారికి ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారు. I just wanted to correct.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు :- అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు చెప్పినట్లుగా, 600 గజాలకు పైబడి ఉన్నవారు గనుక ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పింది కరెక్ట్ అయితే, there is nothing wrong, I also appreciate it. ఒకవేళ అట్లా కాకుండా నేను చెప్పినట్లుగా ఆటోడిసిఆర్ ప్రకారం అప్‌లోడ్ చేసుకోవడం కోసం నేను చెప్పినటువంటి మూడు సెంటర్స్ అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు దారులు అక్కడికే వచ్చి, అక్కడే దరఖాస్తు చేసుకోవాలని ఉంటే మాత్రం ఒకసారి మంత్రివర్యులు కూడా వారి శాఖాధికారులతో మాట్లాడండి. లేదు వారు చెప్పినట్లుగా ఎక్కడివారు, అక్కడే దరఖాస్తు చేసుకునేలా అందుబాటులోకి తీసుకువచ్చేలా చేస్తే చాలా మంచిది.

అలాగే, గౌరవ వైద్య శాఖామాత్యులు ఈమధ్యనే నా నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి భూమి పూజ కొరకు వచ్చారు. అప్పుడు నేను వారికి చాలా ఘనంగా స్వాగతం పలికాను. అక్కడే ప్రెస్‌మీట్‌లో ఏదైనా మాట్లాడుతారేమోనని నేను ఆశించాను. కానీ, అక్కడ వారు ఏమీ మాట్లాడకుండా, మాకు కూడా అవకాశం ఏమీ ఇవ్వకుండా పక్కనే ఉన్నటువంటి సత్తుపల్లి నియోజకవర్గానికి వెళ్లి అక్కడ మాట్లాడి వెళ్లిపోయారు. మాదగ్గర మాట్లాడితే అక్కడ ఉన్నటువంటి సమస్యలను వారి దృష్టికి తీసుకురావాలని ఆశపడి చాలా ఘనంగా స్వాగతం పలికాను. వారు చాలా తెలివిగా అక్కడినుండి ఒదిలించుకొని సత్తుపల్లి వెళ్లి మాట్లాడారు.

వైద్యానికి సంబంధించి చాలా సీరియస్‌గా తీసుకోకపోతే చాలా ప్రమాదకరమని తెలియజేస్తున్నాను. చైనాలో మళ్లీ కరోనా మొదలైందని ఈరోజు వార్తాపత్రికల్లో ఎక్కడో చూశాను. ఇది ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. టిమ్స్‌కి సంబంధించిన డాక్టర్లను కూడా తాత్కాలికంగా రిక్రూట్‌మెంట్ చేసుకొని ఇప్పుడు అవసరం లేదని ప్రభుత్వం చెప్పినట్లుగా తెలిసింది. ఒకవేళ అటువంటిది ఏదైనా ఉంటే, అలా తాత్కాలికంగా తీసుకున్నవారిని కూడా వదిలిపెట్టకుండా ఉంచుకుంటే మంచిది. కొత్తగా నిర్మించేటువంటి ఆసుపత్రుల్లో కాకుండా, ఇప్పటికే ఉన్నటువంటి ఆసుపత్రుల్లో చాలా ఖాళీలు ఉన్నాయి. ఒక్కొక్క జిల్లాల్లో, ఉదాహరణకు భద్రాచలం జిల్లాలో అక్కడ డాక్టర్లు 65 మంది sanctioned strength అయితే 47 ఖాళీలుగా ఉన్నాయి.

With regard to the Paramedical staff, there are 140 sanctioned posts in which 105 posts are vacant. In total, out of 205 sanctioned posts 152 posts are vacant. I request the Government to fill up the said vacant posts at the earliest. Mulugu District also comes under the agency area. In Mugulu District, there are 82 sanctioned posts of Doctors, out of which 24 posts are vacant; with regard to paramedical staff, there are 385 sanctioned posts out of which 168 are vacant. Overall sanctioned posts in Mulugu District are 467 in which 192 are vacant. With reference to Karimnagar District, the sanctioned posts of Doctors are 93 in which 44 posts are vacant; the sanctioned posts of paramedical staff are 286 in which 101 posts are vacant. Overall sanctioned posts in Karimnagar District are 379 in which 145 posts are vacant. In Sircilla, the sanctioned posts of Doctors are 49 out of which 35 posts are vacant; the sanctioned posts of paramedical staff are 82 under which 62 posts are vacant. Overall sanctioned posts are 131 out of which 97 are vacant.

I am also providing the district wise details. With respect to Nirmal District, there are 47santioned posts of Doctors in which 26 posts are vacant; there are 78 sanctioned posts of paramedical staff in which 25 posts are vacant. In Nizamabad District, there are 284 sanctioned posts of Doctors in which 109 posts are vacant; there are 816 sanctioned posts of paramedical staff in which 221 posts are vacant. Overall sanctioned posts in Nizamabad District are 1100 out of which 330 posts stand vacant. With reference to Kamareddy District, the sanctioned posts of Doctors are 53 in which 31 posts are vacant; the sanctioned posts of paramedical staff are 78 in which 34 posts are vacant. In Medak District, there are 51 sanctioned posts of Doctors in which 35 posts are vacant; there are 38 sanctioned posts of paramedical staff in which 23 posts are vacant. In Sangareddy District, there are 94 sanctioned posts of Doctors in which 49 posts are vacant; there are 177 sanctioned posts of paramedical staff in which 93 posts are vacant.

Coming to Osmania Hospital, there are 65 sanctioned posts of Doctors out of which 30 posts are vacant; there are 1385 sanctioned posts of paramedical staff in which 614 posts are vacant. In Mahabubnagar District, there are 213 sanctioned posts of Doctors in which 146 posts are vacant; there are 750 sanctioned posts of paramedical staff in which 270 posts are vacant. In Gadwal District, there are 49 sanctioned posts of Doctors in which 34 posts are vacant; there are 79 sanctioned posts of paramedical staff in which 42 posts are vacant. With regard to Kamareddy District, the sanctioned posts of Doctors are 49 in which 32 posts are vacant; the sanctioned posts of paramedical staff are 75 in which 26 posts are vacant.

4.00 మ. **శ్రీ టి.హరీష్ రావు**:- భట్టిగారూ అవి టెక్నికల్‌గా ఉన్న ఖాళీలు. మేము జిల్లా కలెక్టర్లకు walk-in-interviews ద్వారా ఖాళీలను భర్తీచేసుకోమని ఆదేశాలు ఇచ్చాము. భట్టిగారూ వినండి.. భట్టిగారు వెనుకకు చూసుడు గాదు, మీకు తెలవకపోతే ... ఎవరో ఇచ్చిన కాగితాన్ని తీసుకుని అట్లా మాట్లాడొద్దు. అథారిటీగా తెలుసుకోని మాట్లాడాలి, ప్రక్కన వాళ్ళు చెప్పింది విని మాట్లాడొద్దు మీరు. నేను సమాధానం చెపుతుంటే మీరు ప్రక్కకు తిరిగి ఎందుకు మాట్లాడుతున్నారు. నేను చెప్పింది వినాలి కదనే అన్నా నువ్వు. నన్ను వినాలి కదనే నువ్వు. I am answering you. You should listen to me.

అధ్యక్షా, కరోనా సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పరిస్థితులను సమీక్షించి కొన్ని చోట్ల అర్హులైనటువంటి డాక్టర్లు లేనపుడు స్థానికంగా ఉన్న ఎం.బి.బి.ఎస్ డాక్టర్లు ఎవ్వరు వచ్చినా సరే వారిని తీసుకోండి, వారి సర్వీసెస్‌లో ఎక్కడా కూడా ఇబ్బంది రాకుండా చూడండి అని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. భట్టిగారు చెప్పినటువంటి నెంబరు టెక్నికల్‌గా ఖాళీగా కనిపించినా, ఫిజికల్‌గా అక్కడ డాక్టర్లు పనిచేస్తూ ఉన్నారు. అక్కడ ఎం.బి.బి.ఎస్ డాక్టర్లు ఉంటారు. వారిని కాంట్రాక్టు బేసిస్/అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తాత్కాలిక ప్రాతిపదికన తీసుకుంటారు కనుక, రెగ్యులర్ ఖాళీల సంఖ్య అలా కనిపిస్తుంది. కానీ ఎం.బి.బి.ఎస్ డాక్టర్లు, అందుబాటులో ఉండే డాక్టర్లను ఆయా జిల్లాలలో ఉన్న కలెక్టర్లకే అధికారం ఇచ్చి రిక్రూట్‌మెంట్ చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది అధ్యక్షా. ఇప్పుడు ఐ.కె.రెడ్డిగారు గౌరవనీయ మంత్రిగారు ఇక్కడ సభలో ఉన్నారు. నిర్మల్‌లో ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క ఖాళీకూడా లేదు అని మంత్రిగారు చెపుతున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నిర్మల్ ఆసుపత్రిని కూడా చూశాము అధ్యక్షా. నిన్న నిర్మల్‌లో ఆసుపత్రికి వచ్చి, ఆ ఆసుపత్రి నుంచి మీ సూపరింటెండెంట్ సంతకంతో తీసుకున్న కాగితం ఇది. కావాలంటే ఈ కాగితాన్ని సభకు సమర్పిస్తాను.

శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి :- భట్టిగారు, హరీష్‌రావు గారు చెప్పారు. కలెక్టర్లకు అధికారాలు ఇచ్చిన తరువాత, కలెక్టర్లు ఆ ఖాళీలను భర్తీ చేశారు. ఫిజికల్‌గా ఎక్కడా కూడా ఖాళీలు లేవు. ఒకవేళ కాగితం మీద ఖాళీలు ఉన్నాయేమో, ఉండనీయండి.

శ్రీ టి.హరీష్‌రావు :- భట్టిగారు, భట్టిగారు. . మీరు కొంచెం నన్ను క్షమించాలి. We respect you భట్టిగారు.. we respect your age, we respect your seniority. దురదృష్టం ఏందంటే, రికార్డులు ఒకసారి చూడండి. మీరు మాట్లాడుకుంటూ ఉస్మానియాలో 30 ఖాళీలు ఉన్నాయి, 60 మంది డాక్టర్లు ఉన్నరు అన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో 60 మందే ఉంటారా డాక్టర్లు. ఉస్మానియా ఆసుపత్రిలో 60 మంది డాక్టర్లే పనిచేస్తారా? మీకు ఆ లెక్కలు ఇచ్చిన వాళ్ళు తప్పులెక్కలు ఇచ్చారు భట్టిగారు. జర చూసుకోండి దయచేసి. Subject to correction, ఉస్మానియా ఆసుపత్రిలో 400 నుంచి 450 మంది డాక్టర్లు ఉంటారు. జిల్లా ఆసుపత్రులలోనే 80,90 మంది డాక్టర్లు ఉంటున్నారు. మీకు రాసిచ్చినోళ్ళెవరో తప్పు రాసి ఇచ్చారు. జర చూసుకో భట్టి అన్నా.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, నేను స్పెషాలిటీస్/ స్పెషలైజ్‌డ్ డాక్టర్ల గురించి చెప్పలేదు. ఉస్మానియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ గురించి నేను చెప్పలేదు. చెప్పినపుడు అవి కూడా చెపుతాను. నేను ఏమి చెపుతున్నానంటే, వైద్యం పేదలకు చాలా అవసరమైనది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కావలసినటువంటి రిక్రూట్‌మెంట్ జరగకపోతే ప్రభుత్వ ఆసుపత్రులకు పోయేవాళ్ళంతా పేద వాళ్ళే కాబట్టి పేద ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలి అంటున్నాను. ఆర్థికశాఖను, వైద్య శాఖను ఆ మంత్రిగారే (హరీష్‌రావు) చూస్తారు కాబట్టి ఈ రిక్రూట్‌మెంటుకు కావలసిన నిధులను కేటాయించి ఆ ఖాళీలను భర్తీ చేస్తారనే ఆశతో చెపుతున్నాను. వారు (మంత్రిగారు) ప్రభుత్వం తరపున డిఫెండ్ చేసుకోవాలి కాబట్టి నేను మాట్లాడిన దానికి ఏదో చెప్పేసి, మీరు అథెంటికేటిక్‌గా మాట్లాడట్లేదు, నేను

సమాధానం చెప్తా ఉంటే మీరు అటూ, ఇటూ చూస్తున్నారు అంటే, సరే అటూ, ఇటూ చూడటం పొరపాటే, మీ మాటే వింటున్నాను నేను, వింటాను కూడా. దయచేసి నేను అడిగిన వాటికి మాత్రం మీరు సంపూర్ణంగా రిక్రూట్‌మెంట్ చేయాలని కోరుతూ, 100 పడకల ఆసుపత్రులు కూడా ప్రతి నియోజకవర్గ కేంద్రాలలో ఒకటి ఇస్తామన్నారు. మీరు అన్నీ నియోజకవర్గ కేంద్రాలలో 100 పడకల ఆసుపత్రులు మంజూరు చేసి, భూమిపూజ చేయాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

లేబర్ డిపార్టుమెంట్‌లో కనీస వేతనాలకు సంబంధించి రివ్యూ మీటింగు జరగాల్సి ఉంది. కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో కనీస వేతనాల గురించి రివ్యూ మీటింగు జరగడం లేదు. మీరు రివ్యూ చేసి ఆ కనీస వేతనం ఫిక్స్ చేస్తే, రాష్ట్రంలో ఏ ప్రాంతంలో పనిచేసినా కానీ వారికి ఆ వేతనం దొరుకుతుంది. గతంలో కమిటీ రివ్యూ చేసి ఫిక్స్ చేసిన వేతనాలే ఇప్పటికీ ఇస్తున్నారు. దానివల్ల ఈ రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది కూలీలు నష్టపోతున్నారు. ఈ విషయాన్ని నేను గతంలో కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. కానీ ఇంతవరకు రివ్యూ మీటింగు పెట్టలేదు, తొందరగా పెట్టాలని చెపుతున్నాను.

హైద్రాబాద్ నగర జి.హెచ్.ఎం.సికి సంబంధించి బిల్డర్లు/అపార్టుమెంట్లు కట్టేవాళ్ళు/మాల్స్ కట్టేవాళ్ళు ఒక్క శాతం (1%) లేబర్ సెస్‌ను కూడా కడుతున్నారు. ఆ లేబర్ సెస్ ఒక్క శాతం నిధులు చాలా పెద్ద మొత్తంలో జి.హెచ్.ఎం.సిలో ఉంది. ఆ ఫండును కూలీల సంక్షేమం, వారి అవసరాల కోసం బయటకు తీసి ఖర్చు పెట్టవలసిందిగా కోరుతున్నాను. కరోనా సమయంలో కొంత ఖర్చు పెట్టారు, కానీ మిగతావి అలాగే ఉన్నాయి. నగరంలో చాలా మంది కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ లేబర్‌సెస్‌కు సంబంధించిన కోట్లాదిరూపాయల నిధులను మాత్రం లేబర్‌కు ఉపయోగపడేటట్లుగా చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణ్‌పేట):- అధ్యక్షా, ఆరోగ్యశాఖకు సంబంధించిన బడ్జెట్ పై మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈరోజు తెలంగాణ ఆరోగ్య శాఖ బడ్జెట్ చూసుకుంటే రూ.11,237 కోట్లు. గత ఏడాది రూ.6,295 కోట్లు ఉంటే, ఈ సారి రూ.11,237 కోట్లకు పెంచారు. గత బడ్జెట్‌కి ఈ బడ్జెట్‌కి చూసుకుంటే ఒకే ఏడాదిలో 78% ఆరోగ్యశాఖ మీద ఖర్చు పెడుతున్నామని తెలుస్తుంది. ఇటీవలే రాజ్యసభలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఆరోగ్యశాఖ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రం పెద్దపీట వేసింది. దేశంలో మూడవ స్థానంలో తెలంగాణ ఉంది. మనకన్నా ముందు కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయని రాజ్యసభలో మెచ్చుకున్నారు. కానీ మన ప్రతిపక్ష బెంచీల నుంచి మాత్రం, ఇంతకు ముందు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖను నిర్లక్ష్యం చేస్తున్నారు, ఆ శాఖకు కావలసిన నిధులను బడ్జెట్‌లో కేటాయించలేదు అని చెప్పారు. అది శుద్ధ తప్పు అని నేను చెపుతున్నాను. భారతదేశంలోనే అత్యధికంగా ఆరోగ్యం మీద ఖర్చు పెట్టే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం తొలి వరుసలో ఉందని మీకు నేను తెలియజేస్తున్నాను. దీనిలో డివిజన్ల వారీగా చూసుకుంటే ఆసుపత్రుల నిర్వహణకు రూ.1500 కోట్లు, డయాగ్నొస్టిక్స్ కేంద్రాలకు రూ.300 కోట్లు, వైద్య పరికరాలకు రూ.500 కోట్లు, సర్జికల్ పరికరాలకు రూ.200 కోట్లు, ఆసుపత్రులకు మెడిసిన్స్ సప్లైకు రూ.500 కోట్లు, అలాగే కొత్తగా ఏర్పాటు చేసే ఆసుపత్రుల నిర్మాణాలకు రూ.2000 కోట్లు, కొత్తగా మంజూరు చేసిన వైద్య కళాశాలలకు రూ.1000 కోట్లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రూ.1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినపుడు రాష్ట్రంలో ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్ళలోనే సిద్ధిపేట, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో కొత్తగా నాలుగు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. గత సంవత్సరం కూడా ఎనిమిది మెడికల్ కాలేజీలు ప్రారంభించారు. ఈ సంవత్సరం ఒక ఎనిమిది మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇస్తూ, రాబోయే 2023 సం.నికి మిగిలిన జిల్లాలతోపాటూ నారాయణపేట జిల్లాకి కూడా ఒక మెడికల్ కాలేజీని మంజూరు చేయడం జరిగింది.

4.10 సా. దీనికి నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని, అలాగే వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఈ బడ్జెట్‌లో చూస్తే మొత్తంగా జిహెచ్ఎంసీలో 350 బస్తీ దవాఖానాలు నడుస్తున్నాయి. వాటిలో ఇప్పటికే 256 స్టార్ట్ అయినాయి. మిగిలిన 94 కూడా మంజారుచేయడం జరిగింది. రాష్ట్రంలో మరొక 60 బస్తీ దవాఖానాలు ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రిగారు తెలియజేశారు. అలాగే 44 డయాలసిస్ సేవా కేంద్రాలను ప్రారంభిండం జరిగింది. మార్చురీల విషయానికి వస్తే, రాష్ట్రంలో వాటి తీరు చూస్తే ఎలా ఉందంటే, అది జిల్లా ఆసుపత్రి కావచ్చు, ఏరియా ఆసుపత్రి కావచ్చు, చాలా ఘోరమైన పరిస్థితిలో అవి ఉన్నాయి. అటాప్సి చేయాలంటే అక్కడ నిలబడే పరిస్థితి ఉండదు. మొత్తం 61 మార్చురీలను ఆధునీకరించాలని చెప్పి, అందుకు రూ.32 కోట్ల రూపాయలను కేటాయించడం ఒక శుభ పరిణామం అని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే రోగులకు డైట్ చార్జీలను రూ.40 నుండి 80 రూపాయలకు పెంచడంగాని, టీబి, క్యాన్సర్ రోగులకు రూ.56 నుండి రూ.112కి పెంచడం కొరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం కూడా స్వాగతించవలసిన విషయం.

అలాగే హైదరాబాద్ ఆసుపత్రులకు ఎవరైతే పేషెంట్లని తీసుకువస్తారో ఆ అటెండెంట్లకు భోజన సౌకర్యం ఏర్పాటుచేస్తూ, సబ్సిడీ భోజనం ఏర్పాటు కొరకు రూ.38 కోట్లు కేటాయించడం కూడా హర్షనీయమని తెలియజేస్తున్నాను. అలాగే ఇండియాలో ఎక్కడా లేని విధంగా పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచడం, ప్రతి బెడ్‌కి శానిటేషన్ కొరకు ఐదు వేల రూపాయల నుండి రూ.7,500కి పెంచడం కూడా చాలా సంతోషకరమైన విషయంగా తెలియజేసు కుంటున్నాను. దీని కొరకు మన బడ్జెట్‌లో రూ.338 కోట్లు ప్రతిపాదించారు. అలాగే వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రుల అభివృద్ధి కొరకు రూ.200 కోట్లు, వాటి బలోపేతం కొరకు రూ.50 కోట్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కొరకు రూ.50 కోట్లు ఇవ్వడం జరిగింది. ఆశావర్కర్లకు రూ.7500 నుండి 9750 రూపాయలకు జీతాన్ని పెంచడం కొరకు ఈ బడ్జెట్‌లో రూ.312 కోట్లు కేటాయించుకున్నాము. కేసీఆర్ కిట్ల కొరకు రూ.447 కోట్లు కేటాయించుకున్నాము. అయితే ఇంతకుముందు ఎవరో అన్నారు– ఈ బడ్జెట్‌లో వైద్యానికి, ఆరోగ్యానికి చాలా తక్కువ పెట్టారని. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి క్రమంగా మనం బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతున్నాము. పోయిన సంవత్సరం కంటే ఈ సారి ఏకంగా 78 శాతం బడ్జెట్ పెంచుకున్నాము. దాని వలన వైద్య రంగంలో ఏం పురోగతి వచ్చింది? మనం ఏం సాధించాము అనే విషయాలను తమరి ద్వారా ఈ సభకు తెలియజేయాలని అనుకుంటున్నాను.

నీతి ఆయోగ్ ప్రకారం దేశంలోనే అత్యుత్తమ వైద్య సేవలందిస్తున్న రాష్ట్రాలలో మన తెలంగాణ రాష్ట్రం ముందున్నదని వాళ్లు తేల్చి చెప్పారు. ఇంతకుముందు ప్రజా ఆరోగ్యం మూడు అంచెల విధానంలో ఉండేది. అది ప్రైమరీ, సెకండరీ అండ్ టెర్షరరీ అని మూడంచెల విధానం మనం ఫాలో అయ్యే వాళ్లం. అయితే ఈ విధానాన్ని మళ్లీ ఐదంచెల విధానానికి తీసుకుపోయిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిది. ఎందుకంటే ఇప్పటికే ఉన్న ప్రైమరీ, సెకండరీ, టెర్షరరీ సేవలకు అదనంగా ప్రమోటివ్ అండ్ ప్రివెంటివ్ అని చెప్పి, కొత్తగా బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇది నా కవిత్వం కాదు. నివేదికల ప్రకారం చెబుతున్నాను.

పల్లెటూళ్లలో ఏవైతే సబ్ సెంటర్స్ ఉన్నాయో వాటన్నిటిని పల్లె దవాఖానాలుగా తీర్చి దిద్దడం గురించి ప్రభుత్వం ఏదైతే ఆలోచన చేస్తున్నదో అది చాలా స్వాగతించదగిన విషయం అని నేను తెలియజేసుకుంటున్నాను. అలాగే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను తీసుకురావాలని ఏదైతే నిర్ణయం తీసుకున్నారో అది కూడా శుభ పరిణామం. గచ్చిబౌలీలో టిమ్స్ ఆసుపత్రి ఏర్పాటు చేసిన తరహాలోనే, హైదరాబాద్ చుట్టూ కూడా నాలుగు వైపులా నాలుగు ఆసుపత్రులను, వెయ్యి పడకలతో ఏర్పాటుచేయాలని తీసుకున్న నిర్ణయం కూడా స్వాగతించదగినదని మనవి చేస్తున్నాను. అలాగే ఆసుపత్రుల పడకలను 17 వేల నుండి 28 వేల వరకు పెంచాలని మరొక నిర్ణయం తీసుకున్నారు. మొన్న కొవిడ్‌లో

ఇబ్బంది పడ్డాము. ఆక్సిజన్ పడకలను 14 వేల నుండి 20 వేల పడకల వరకు పెంచారు. మన తెలంగాణ రాష్ట్రంలో రోజుకు 135 టన్నుల ఆక్సిజన్ తయారవుతుంటే ఈ కొవిడ్ సమయంలో దానిని రోజుకి 550 టన్నుల చొప్పున ఆక్సిజన్ ఉత్పత్తి చేయగలిగాము. కొవిడ్ క్లిష్టపరిస్థితుల్లో ప్రజలకు మనం మరింత మెరుగైన సేవలను అందించి, ప్రాణ నష్టాన్ని తగ్గించుకోగలిగామని మనవి చేసుకుంటున్నాను అధ్యక్షా.

అలాగే వైద్య విద్యకు వచ్చినట్లయితే తెలంగాణ వచ్చినప్పుడు ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండేవి. దాదాపు 850 ఎంబిబిఎస్ సీట్లుండేవి. తెలంగాణ వచ్చిన తరువాత మొదటి సంవత్సరంలోనే నాలుగు కొత్త మెడికల్ కాలేజీలు, గత సంవత్సరం, అంటే 2021లో 8 మెడికల్ కాలేజీలు, ఈ సంవత్సరం 8 మెడికల్ కాలేజీలు, వచ్చే సంవత్సరానికి మరొక 8 మెడికల్ కాలేజీలు మొత్తం 33 మెడికల్ కాలేజీలు, 2850 మెడికల్ సీట్లు ఉంటే, ప్రభుత్వ మరియు ప్రైవేటు మెడికల్ కాలేజీలలో 5,500 అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ సీట్లు లభ్యమవుతున్నాయని నేను సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

అలాగే పీజీ సీట్లు తెలంగాణ రాకముందు 531 ఉంటే, ఇవ్వాళ 938కి, అలాగే సూపర్ స్పెషాలిటీ సీట్లు 82 ఉంటే వాటిని 153కి పెంచుకోవడం జరిగింది. అలాగే కొత్తగా డిఎన్‌బి సీట్లు 48 యాడ్ చేయడం జరిగింది. నర్సింగ్ కాలేజీలు గతంలో ఆరు ఉంటే, ఈరోజు వాటిని 21కి పెంచుకోవడం జరిగింది. తమరి ద్వారా ప్రభుత్వాన్ని, ఆరోగ్య మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే ఎక్కడెక్కడైతే కొత్త జిల్లాల్లో మనం డిస్ట్రిక్ట్ ఆసుపత్రులను నిర్మిస్తున్నామో అక్కడ ప్రతి జిల్లా ఆసుపత్రికి ఒక అటాచ్డ్ నర్సింగ్ కాలేజీ ఉంటే చాలా బాగా ఉంటది. ఎందుకంటే నర్సింగ్ స్టాఫ్ కొరతని మనం ఈ విధంగా కవర్ చేయవచ్చు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని చెప్పి, తమరి ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

అలాగే పారా మెడికల్ కాలేజీ ఒకటి ఉంటే, నేడు వాటి సంఖ్య ఏడుకి పెరిగింది. వాటి సంఖ్యను కూడా కొంచెం పెంచితే మనకు పారా మెడికల్ సర్వీసెస్, అంటే ల్యాబ్ టెక్నిషియన్లగాని, ఎక్స్‌రే సిబ్బందిగాని, ఓ.టి. టెక్నిషియన్లుగాని వీళ్లందరి సీట్లు పెంచాలని చెప్పి తమరి ద్వారా నేను కోరుతున్నాను. అలాగే ఇవ్వాళ ప్రతి మెడికల్ కాలేజీలో కూడా Multi-Disciplinary Research Unit అని పెట్టారు. అంటే దీనిని Central Research Lab అని కూడా అంటాము. అయితే ఇవి ప్రస్తుతం నాలుగు చోట్లనే ఉన్నాయి.

4.20 సా. గాంధీ, ఉస్మానియా, కాకతీయ, మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీలలో మాత్రమే Central Research Laboratories ఉన్నాయి. అవి ప్రతి మెడికల్ కాలేజీలో ఉండాలి. ఎందుకంటే ఎన్ఎమ్‌సి (National Medical Commission) కూడా దాన్ని మ్యాండేటరీ చేసింది కాబట్టి ప్రతి మెడికల్ కాలేజీ కూడా Research Laboratories ని ఓపెన్ చేస్తే స్టూడెంట్లను ఒక research orientation కి అట్రాక్ట్ చేయగలుగుతామని తెలియజేస్తున్నాను. ఎన్ఎమ్‌సి ప్రకారం community health department will play a very importent role. ఎందుకంటే కొత్తనార్మ్స్ ప్రకారం కొత్త సిలబస్ ప్రకారం ప్రతి MBBS student మూడు సంవత్సరాల వరకు అంటే ఒక ఫ్యామిలీని అడాప్ట్ చేసుకుని మొత్తం ఫ్యామిలీ హెల్త్ ప్రొఫైల్ నిర్వహణ చేయాలి. అంటే 33 మెడికల్ కాలేజీలలో మూడు సంవత్సరాల విద్యార్థులు అందరూ కలిస్తే దాదాపు 15వేల నుంచి 20వేల మంది విద్యార్థులు 20వేల కుటుంబాలను ట్రాక్ చేయవచ్చును. కమ్యూనిటీ హెల్త్ డిపార్ట్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించాలని మీ ద్వారా ఆరోగ్యశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో హెల్త్ సిస్టమ్ అనేది మూడంచెలుగా..అది ప్రైమరీ హెల్త్, సెకండరీ, టెర్షరరీ కావచ్చు. ఈ physical health infrastructure గురించి ఒకసారి ఆలోచన చేయాలి. ప్రభుత్వంలో ఇప్పటివరకు infrastructure facilities ఏ విధంగా ఉన్నాయంటే నాలుగు civil dispensaries ద్వారా రెండు కంటి ఆసుపత్రులు, నాలుగు మెటర్నిటీ ఆసుపత్రులు, ఒక చిల్డ్రన్ ఆసుపత్రి, ఒక ఈఎన్‌టి

ఆసుపత్రి, ఒక ఫీవర్ ఆసుపత్రి, రెండు chest diseases hospitals, 21 జిల్లా ఆసుపత్రులు ఆ తర్వాత 44 సబ్ డిస్ట్రిక్ ఆసుపత్రులు, 82 community health centres, 604 primary health centres, 232 urban primary health centres, సబ్‌సెంటర్లు నాలుగువేల పైచిలుకు ఉన్నాయి. వీటన్నింటి ద్వారా రాష్ట్రప్రభుత్వం హెల్త్ సర్వీసులను ప్రజలకు అందిస్తున్నది. ప్రైమరీ హెల్త్ తర్వాత సెకండరీ హెల్త్ ముఖ్యంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కిందకు వస్తుంది. ప్రైమరీకి టెర్షరీకి మధ్యలో ఏవైతే ఉంటాయో అవన్నీ కూడా సెకండరీ హెల్త్ సర్వీసుల క్రిందకు వస్తాయి. దాదాపు 122 ఆసుపత్రులు 9,300పడకలతో తెలంగాణ వైద్య విధాన పరిషత్ కిందకు వస్తాయి. వాళ్లు అన్నీ స్పెషాలిటీ సర్వీసులు అంటే జనరల్ మెడిసిన్‌కానీ, సర్జరీ, ఆప్తామాలజీ, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్స్, డెర్మటాలజీ, ఈఎన్‌టి ఆ విధంగా అన్ని సర్వీసులు ఇస్తూ అలాగే ఇతర ట్రీట్‌మెంట్స్ ఏమైనా కావాలంటే ఫర్‌దర్‌గా టెర్షరీ ఆసుపత్రికి అంటే బేసికల్లీ ఒక టీచింగ్ ఆసుపత్రికి పంపించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఏ జిల్లా ఆసుపత్రిలో కూడా ఐ.సి.యు లేకుండెను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు 17 intensive care units ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గతంలో డయాలసిస్ సెంటర్లు కూడా లేవు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 36 డయాలసిస్ సెంటర్లను రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నారాయణ్‌పేట్ నుంచి గౌరవ ఆరోగ్యశాఖ మంత్రిగారిని మాకు కూడా డయాలసిస్ సెంటర్ కావాలి అని కోరినప్పుడు మంత్రిగారు త్వరలోనే ఒక డయాలసిస్ సెంటర్‌ను మీకు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినందున మరొక్కసారి సభా ముఖంగా మంత్రిగారికి ఈ విషయం గుర్తు చేస్తూ కోరుతున్నాను.

గతంలో బ్లడ్ బ్యాంక్స్ ఏ జిల్లా ఆసుపత్రిలో చూసినా ఒకటి రెండు చోట్ల మాత్రమే కనిపించేవి. రాష్ట్రం వచ్చిన తర్వాత కొత్తగా 34 బ్లడ్ బ్యాంకులను,17బ్లడ్ స్టోరేజ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. టెర్షరీ మెడికల్ ఎడ్యుకేషన్ ఏదైతే Director of Medical Education కి వస్తుందో అందులో కూడా తొమ్మిది టీచింగ్ ఆసుపత్రులు, 12 స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. ఒక విషయం నేను ఏమి చెప్పదలచుకున్నానంటే, హైదరాబాద్‌లో ఉన్న నాలుగు టిమ్స్‌ను, అలాగే హైదరాబాద్‌లో ఉన్న నిమ్స్, ముఖ్యమంత్రిగారు కొత్తగా శంకుస్థాపన చేసి వచ్చిన వరంగల్‌లో ఉన్న హెల్త్ సిటీ వీటన్నింటిని కూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులని అంటున్నారు. టిమ్స్ నాలుగు అంటే నాలుగువేల బెడ్లు, నిమ్స్‌లో ఇదివరకే 1500 బెడ్లు ఉన్నాయి దానికి అదనంగా 2వేల బెడ్లు అని చెప్పారు. ఇవి కాక వరంగల్‌లోని హెల్త్‌సిటీలో కూడా దాదాపు రెండు వేల బెడ్లు ఏర్పాటు చేస్తామంటున్నారు. Warangal Health City is attached to a medical college. మిగిలిన ఆసుపత్రులు మెడికల్ కాలేజీలకు అటాచ్ లేవు కాబట్టి వైద్య ఆరోగ్య శాఖామంత్రిగారిని నేను కోరేదేమంటే, అక్కడ ఎలాగో under graduate, post graduate కోర్సులు లేవు కాబట్టి అవి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు కాబట్టి మనం సూపర్ స్పెషాలిటీ ఎడ్యుకేషన్ గురించి ఆలోచించాలి. ఎందుకంటే ఎమ్‌బిబిఎస్ సీట్లు చాలా వచ్చినందున పి.జి.సీట్లు కూడా ఆ ప్రకారం పెరుగుతూ పోతాయి. పి.జి. అయిపోయిన తర్వాత సూపర్ స్పెషాలిటీ సీట్ల కోసం నాలుగు ఆసుపత్రులు మరియు నిమ్స్ ఆసుపత్రి ఆల్‌రెడీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఉన్నందున అందులో సీట్ల సంఖ్యను పెంచాలని మీ ద్వారా కోరుతున్నాను. వరంగల్‌లోని హెల్త్ సిటీలో కూడా సూపర్ స్పెషాలిటీ సీట్ల కోసం మనం ప్రయత్నం చేసి మొదటి నుంచే నిర్మాణం చేసే సమయంలోనే దానికి టీచింగ్ సౌకర్యాన్ని కూడా యాడ్ చేసే విధంగా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MNJ (Mehdi Nawab Jung) is one of the top Cancer Institutions in India అని చెప్పడానికి ఎటువంటి అనుమానం లేదు. అందులో పెద్దఎత్తున దాదాపు 400బెడ్లు ఉన్నాయి. రోజుకు దాదాపు 400నుంచి 500 రోగులు వైద్యం తీసుకుంటున్నారు. it's a referral Hospital. ప్రక్కరాష్ట్రాల నుంచి కూడా వైద్యం కోసం వస్తారు.

ఆ ఆసుపత్రిలో కూడా మనం సూపర్ స్పెషాలిటీ కోర్సును ఇంట్రడ్యూస్ చేసి సర్జికల్ ఆంకాలజీ డిపార్ట్‌మెంట్, రేడియో థెరపీ సీట్లను పెంచుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రతి జిల్లా ఆసుపత్రిలో ఎక్విప్‌మెంట్స్‌లు ఉన్నాయి. గతంలో ప్రసూతి కోసం మెటర్నరీ ఆపరేషన్ థియేటర్ కూడా లేకుండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దాదాపు 305 ప్రసవ గదులను ఆధునీకరించడం, కొత్తగా 22 మాతా శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం, నవజాత శిశువు ఐసియులను 18నుంచి 65కు పెంచడం, గతంలో చిన్న పిల్లల కోసం రెండు ఐసియులు ఉండేవి. దాన్ని 35కి పెంచడం జరిగింది. నేషనల్ హెల్త్ ఇండికేటర్స్‌లో దేశ సగటుకంటే కూడా చాలా ముందు ఉన్నాము. అందుకు మన రాష్ట్రానికి ఎన్నో ప్రశంసలు కూడా వచ్చాయని this is one of the best health departments budget అని చెప్పడానికి నాకు ఎటువంటి సంకోచం లేదు. నేను ప్రతి సంవత్సరం ట్రాక్ చేస్తున్నాను. 2014-15 నుంచి ఇంతవరకు లాస్ట్‌టైమ్ కొంత తగ్గించుకున్నప్పటికి ప్రతి సంవత్సరం మనం బడ్జెట్ పెంచుకుంటూనే పోయాము. ఈసారి మాత్రం 78శాతం హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు బడ్జెట్ పెంచి మెడికల్ ఎడ్యుకేషన్ కోసం అంటే అది మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీలు, ల్యాబ్ టెక్నిషియన్ కాలేజీలు వీటన్నింటికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తున్నాము. మరొక విషయం నేను చెప్పాలనుకుంటున్నాను. Total country లో alternative medicine departments ఆయుష్ క్రిందకు వచ్చే ఆయుర్వేద, యునాని అండ్ హోమియోపతి మూడింటికి సపరేట్‌గా ఫార్మసీలు ఉన్న ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే అది మన తెలంగాణ రాష్ట్రమని సభకు తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను. జైతెలంగాణ, జైకేసీఆర్.

శ్రీ కోరుకంటి చందర్ (రామగుండం) :- అధ్యక్షా, ఫారెస్ట్ మరియు ఎండోమెంట్స్ పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి మీకు ధన్యవాదాలు. ఎన్నో ఉద్యమాలు, ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో స్వీయ ఆధ్యాత్మికత, అస్తిత్వం అవసరమని భావించి గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు పుణ్యక్షేత్రాల పునరుద్ధరణకు పూనుకున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన యాదగిరి గుట్టను ప్రభుత్వం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దబోతున్నది.

4.30 సా. అలాగే వేములవాడ, భద్రాద్రి, కొమురవెల్లి మల్లన్న, కురవి వీరన్న తదితర పుణ్యక్షేత్రాలు నాగార్జున కొండ వంటి బౌద్ధారామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ కోసం ప్రభుత్వం కామన్ గుడ్ ఫండ్ కింద 2018-2019 బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించడం చాలా శుభ పరిణామంగా ప్రజలందరూ కూడా స్వాగతిస్తున్నారు. భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉంటేనే వాతావరణ సమతుల్యం సాధ్యమవుతుంది. పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో అడవులు తరిగిపోతున్నాయి. దీనివల్ల వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షపాతం తగ్గుతున్నది. వాతావరణ సమతుల్యం దెబ్బతింటున్నది. మానవ జీవితమే అల్లకల్లోలం అవుతున్నది. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక ప్రణాళికాబద్ధంగా తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. తెలంగాణలో సమృద్ధిగా వానలు కురిసేందుకు, అడవులను రక్షించి, చెట్లను పెంచి పచ్చదనాన్ని కాపాడటమే లక్ష్యంగా.. "వానలు వాపస్ రావాలి" అనే నినాదంతో తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ చూసినా కూడా పచ్చదనంతో విలసిల్లుతున్న సందర్భం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా కనిపిస్తోంది. ఏ ప్రాంతంలో అయిన మానవ సంస్కృతి అక్కడి అభివృద్ధికి అద్దం

పడుతుంది. మానవ సంస్కృతి ప్రకృతితో ముడిపడి ఉంటుంది. ఈ రెండింటి సమన్వయం అవసరమని చాటి చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి మన కేసీఆర్ గారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. తెలంగాణ సంస్కృతి చాలా సుసంపన్నమైనది. గతంలో ప్రకృతిని, సంస్కృతిని కలిపి ముందుకు ఎవరూ కూడా తీసుకుపోలేదు. ఆ దార్శనికత కూడా వాళ్లకు లేదు. అభివృద్ధి గురించి, గొప్పతనం గురించి, ప్రజా సంక్షేమం గురించి దేశంలో ఎవరూ ఎక్కడ మాట్లాడుకున్నా కూడా తెలంగాణ అని ఉచ్చరించకుండా మాట్లాడలేని పరిస్థితి ఉన్నది.

కేసీఆర్ గారు తలపెడుతున్నటువంటి అభివృద్ధిని ఉచ్చరించకుండా ఉండలేనటువంటి పరిస్థితి ఉన్నది. తెలంగాణ ఉద్యమం కొట్లాటనే నీళ్లు, నిధులు, నియామకాల మీద అధ్యక్షా. బీడు వారినా, పర్రె వాసిన తెలంగాణ యావత్తు నేల తడిసి ముద్దై తన్మయత్వంతో ఉన్నది. నిధుల విషయానికి వచ్చినట్లయితే, ఉమ్మడి రాష్ట్రంలో లక్ష కోట్లు దాటని బడ్జెట్‌ను మనం గతంలో చూశాం. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో 2 లక్షల కోట్లు ఇవ్వాళ బడ్జెట్ పెట్టుకున్న పరిస్థితి ఈరోజు ఉన్నది. వనరుల అభివృద్ధికి ఇవ్వాళ తెలంగాణ రోల్ మోడల్‌గా దేశంలోనే కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న పరిస్థితి ఈరోజు ప్రత్యక్షంగా మనం చూస్తున్నాం. నియామకాల విషయంలో 8 ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో నిన్ననే 90 వేల ఉద్యోగాల నోటిఫికేషన్లు కలుపుకొని 2.50 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. ఇది కేసీఆర్ గారికి తెలంగాణ యువత మీద ఉన్న తండ్రి లాంటి ప్రేమే అని మనకు కళ్లకు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. నిన్ననే సార్ చెప్పినట్లు, తెలంగాణ సాధించుకున్నది రాజకీయ కోసం కాదు, తెలంగాణ అభివృద్ధి కూడా రాజకీయం కోసం కాదు. నాలుగున్నర కోట్ల ప్రజలు కేసీఆర్ గారిని ఒక కుటుంబ సభ్యుడిగా, ఇదంతా ప్రభుత్వ నిర్వహణలో ఒక పార్శ్వమని నిధులు, నియామకాలు, నీళ్లు మాత్రమే సమగ్ర అభివృద్ధికి చిహ్నం కాదని ఇక్కడ భాషా, సంస్కృతికి సంపన్నం కావడంతో తెలంగాణ సంపూర్ణ అభివృద్ధికి సాకారమవుతుందని చాలా మంది ప్రజా నాయకులు, ముఖ్యమంత్రులు, చాలా పార్టీలు ఎన్నికల ముందు, ఎన్నికల కోసం ఎన్నో రకాలుగా మాట్లాడుతూ మ్యానిఫెస్టోలు తయారు చేసుకుంటారు. కాని గెలిచిన తర్వాత అధికారంలోకి వస్తే అది సాకారం కావడానికి ప్రయత్నం చేస్తారు. కాని గొప్ప దార్శనికత ఉన్న కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని కలగన్నాడు, సాధించాడు, తెలంగాణ రాక ముందే తెలంగాణ కదలికపై సగర్వంగా ఎలా నిలబడాలో స్వప్నించారు. ఆ కలలు పండే తెలంగాణలో ఇప్పుడు అంతా అభివృద్ధి కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రానికి శ్రీకృష్ణ దేవరాయలు ముఖ్యమంత్రిగా దిగివచ్చినా కూడా జరగనటువంటి సాంస్కృతిక అభివృద్ధి ఇవ్వాళ జరుగుతున్నది. సముద్రంలో కలిసే జలవనరులను భూ మార్గంలో పట్టించినందుకు ఈరోజు తెలంగాణ నేల తల్లి పచ్చని ప్రకృతి పట్టుచీర కట్టుకున్నది కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో అని సగర్వంగా ఈ సందర్భంగా ఈ యొక్క బడ్జెట్ ద్వారా మీకు అందరికీ తెలియజేస్తున్నాను. హరితహారం ద్వారా ఎడారి ప్రాంతంలో నెమళ్లు నాట్యం చేస్తున్నాయి. పైరు పంటలే కాకుండా పక్షులు, పశువులు జీవరాసులు, కుందేళ్లు కూడా సంచరించనటువంటి ప్రాంతంలో గణనీయంగా ఈరోజు పులులు తిరుగుతున్నాయంటే వనాలు పెరగడం వల్లనే అని దీని ప్రయోజనాలను ఇప్పుడు చెబితే అది ఒడవని కథ అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

సమైక్య రాష్ట్రంలో తెలంగాణ దేవుళ్ల మీద కూడా వివక్షనే జరిగింది. ఆంధ్ర ప్రాంత దేవుళ్ల మీద మడుల మడుల బంగారం ఉండేది. ఆనాడు వేములవాడ రాజన్నకు సున్నం వేయడానికి కూడా పైసలు ఉండేవి కావు. దీపం లేదు, ధూపం లేదు, నైవేద్యం లేదు. అయ్యగార్లకు ఆకలి తీరే పరిస్థితి లేదు. తెలంగాణ సంస్కృతి అభివృద్ధికి, ఐకమత్యకు ఇవ్వాళ కేసీఆర్ గారు ఒక గొప్ప వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. కూలిపోయిన గోల్కొండ శిఖరంపై జాతీయ జెండాను ఎగురవేసిన గొప్ప మనసున్న నాయకుడు మన కేసీఆర్ గారు. బోనాలు ఘనంగా జరుపుకునే పరిస్థితి ఈరోజు ఉన్నది. దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలతోపాటు పూజారులకు గౌరవ వేతనాన్ని ఇచ్చుకునే పరిస్థితి ఇవ్వాళ ఉన్నది. ముఖ్యమంత్రి గారికి ఈ ప్రాంతం యొక్క సంస్కృతి,

సాంప్రదాయాల మీద గొప్ప అభిప్రాయం ఉందని మనకు అర్థమవుతోంది. తెలంగాణ దేవుళ్ళు, దేవాలయాలు తేజోవంతమైనాయి. బుద్ధవనం ఏర్పాటు అథారిటీతో ఇవ్వాళ చాలా గొప్పగా చర్చీలను కూడా అభివృద్ధి చేసుకున్నాం. ఈరోజు వెయ్యి అడుగుల రామానుజుడు హైదరాబాద్‌లో దక్షిణాన అంతెత్తయి నిలబడ్డాడు. యాదాద్రి నర్సన్న ప్రపంచాన్నే అబ్బుర పరుస్తూ యాదగిరిగుట్టలో వెలసి ఉన్నాడు. వేములవాడ రాజన్న వెయ్యి దీపాల కాంతులతో వెలిగిపోతున్నాడు. గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ ఆలయాలు ఊరు ఊరున వెలసినాయి. ఈరోజు జాతరలు ఘనంగా సాగుతున్నాయి. సమ్మక్క జాతరకు వందల కోట్ల రూపాయలు వెచ్చించి జాతీయ హోదా కావాలని కొట్లాడే పరిస్థితిలో ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం ఉన్నదని సగర్వంగా చెబుతున్నాను. దేశ వ్యాప్తంగా మతం, కులాల పేరు మీద రాజకీయాలు మతం పేరు మీద అరాచకత్వం, దౌర్జన్యం చేస్తున్న పార్టీలు తెలంగాణలో మత సామరస్యం కొనసాగుతూ అన్నదమ్ములు బాగా ఉండటానికి వాతావరణం ఏర్పడటానికి కారణం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో ఈరోజు వనముల అభివృద్ధికన్నా, ఆర్థిక వృద్ధికన్నా సంస్కృత అభివృద్ధే గొప్పదని కనిపించిన అనేక ఫలాలను, ఫలితాలను ఇచ్చే సంస్కృతి ఇవ్వాళ అభివృద్ధి చెందుతుంది. కేసీఆర్ ఒక ముఖ్యమంత్రి కాకుండా దేవుడే ఒక ముఖ్యమంత్రి అయితే దేనికైనా కొదవ ఉండదన్నట్లు, తక్కువేమి కాదు మనకు కేసీఆర్ గారు ఒకరుండంగా అన్నట్లు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోతున్న సందర్భంలో మూడేండ్లలో 230 కోట్ల మొక్కలు నాటాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

4.40 సా. దానిలో వంద కోట్ల మొక్కలను అటవీ ప్రాంతంలో, 120 కోట్ల మొక్కలను అటవీ ప్రాంతం వెలుపల నాటుతున్నాము. HMDA పరిధిలో మరో పది కోట్ల మొక్కలు నాటుతున్నారు. ప్రతిగ్రామంలో 40వేలు, నియోజకవర్గంలో 40లక్షల మొక్కలు నాటడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. 2015-16వ సంవత్సరంలో 15.86కోట్ల మొక్కలను, 2016-17 వ సంవత్సరంలో 31.67 కోట్ల మొక్కలను, 2017-18 వ సంవత్సరంలో 34.79కోట్ల మొక్కలను నాటడం జరిగింది. 2018-19 వ సంవత్సరం నాటికి ఈ కార్యక్రమం ద్వారా నాలుగు విడతల్లో మొత్తం 139 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. ప్రతీ గ్రామంలో చెట్ల పెంపకాన్ని తప్పనిసరి చేస్తూ, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చట్టం చేయడం వల్ల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఒక ఉద్యమంలాగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు పిలుపు ఇచ్చినప్పుడు తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఏ విధంగానైతే భాగస్వాములైనారో ఆ విధంగా, ఈరోజు ప్రతి ఒక్క గడప, ప్రతి ఒక్క ఇల్లు కదిలి ప్రతి ఒక్కవాడలో, ప్రతి ఇంటిలో మొక్కలు నాటే మహాయజ్ఞాన్ని సంపూర్ణంగా నెరవేరుస్తున్నారు. ప్రతీ గ్రామంలో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు నాటాలని వాటిని రక్షించాలని గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పెంచాలని, ఇది గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి బాధ్యత అని చట్టంలో పెట్టడం వల్ల ప్రతి ఒక్కరు గొప్పగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. రాష్ట్ర భూభాగంలో 33శాతం అటవీ భూమి పక్కాగా ఉండేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో అటవీ భూములు వివాదాలు లేకుండా 41.75 లక్షల ఎకరాలు ఉండగా, 25లక్షల ఎకరాల భూమిని సర్వే చేసి రికార్డులను సరిచేయాల్సి ఉన్నదని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నాగర్‌కర్నూల్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, అదిలాబాద్ జిల్లాలో ఈ భూములు అధికంగా ఉన్నాయి. పక్కా రికార్డులు ఉన్న 41.75 లక్షల ఎకరాలు రెవెన్యూ రికార్డులలో ఫారెస్ట్ , పోరంబోకు, జంగ్లత్, మహాసుర తదితర పేర్లతో ఉన్నాయి. ఆయా పేర్లతో ఉన్న భూములన్నింటిని సరిచేసి అటవీ భూమిని పహాణి అడవి అనే ఒక పేరుతో నమోదు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ భూములన్నింటిని సెక్షన్ 22(ఎ) ప్రకారం నిషేధిత భూముల జాబితాలో చేర్చి నిర్దిష్టంగా మ్యాపింగ్ చేసి హద్దులు నిర్ణయించడం జరిగింది. అడవి ప్రాంతాల్లోని ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికింది. అటవీ, రెవెన్యూ అధికారులు చేపట్టే జాయింట్ సర్వే ద్వారా షెడ్యూల్డ్ తెగలు, అటవీ వాసుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

లభించనున్నది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఆరు లక్షల ఎకరాలలో పోడు భూముల వ్యవసాయం జరుగుతున్నదని అంచనా ఉంది. ఈ భూముల్లో తమకు పట్టాలు ఇవ్వాలని అటవీ వాసుల అటవీ హక్కులను గుర్తించి చట్టం 2006 కింద 2010 నుంచి 1,83,252 దరఖాస్తులు వచ్చాయి. దానిలో ఆదివాసీలతోపాటు, ఆదివాసేతరులు కూడా ఉన్నారు. నాటి ప్రభుత్వాలు గిరిజనేతరుల దరఖాస్తులను పరిశీలించలేదు. ఆదివాసీల దరఖాస్తుదారులకు సగం మందికే పట్టాలు ఇచ్చారు. ఇలా 93,639 మంది ఆదివాసీ రైతులకు చెందిన 3లక్షలా284ఎకరాల భూమికి అటవీ హక్కుల పత్రాలు ఇచ్చారు. దాదాపు 90వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచడం జరిగింది. అటవీ భూములకు హద్దులు నిర్ణయించేందుకు 550మంది సర్వేయర్లు శిక్షణ తీసుకున్నారు. వీరంతా జనవరి మొదటి వారం నుంచి అందుబాటులోకి వచ్చారు. ప్రతీ జిల్లాకు ప్రత్యేకమైన పరిస్థితులు ఉంటాయని అంచనావేసి ఉన్నతాధికారులు జిల్లాలోని పరిస్థితులను బట్టి సర్వే చేస్తున్నారు. పట్టణ సమీపంలో ఉన్న రిజర్వు ఫారెస్టులలో కూడా ఆక్సిజన్ పార్కులను అభివృద్ధి చేస్తున్నారు.

తెలంగాణకు హరితహారం నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా 25.08.2018వ తారీఖున రాష్ట్రంలోని విద్యాసంస్థలలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. రాష్ట్రంలోని 30వేల పాఠశాలలు, 404 జూనియర్ కళాశాలలు, 130 డిగ్రీ కళాశాలలు, 50 పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 30 లక్షల మందికి పైగా విద్యార్థులు భారతదేశంలో ఎక్కడా లేని విధంగా హరితహారం కార్యక్రమంలో భాగస్వాములవ్వడం జరిగింది. హరితహారం కార్యక్రమానికి హరితమిత్ర అవార్డు కూడా రావడం జరిగింది. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో హరితహారం కార్యక్రమంలో విద్యార్థులకు భాగస్వామ్యం చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి బ్రిగేడియర్ల ఏర్పాటు కోసం పిలుపు ఇచ్చారు. దీనిలో మొత్తం 30,809 బృందాలు ఏర్పాటు చేసి 4.1లక్షల సభ్యులను చేర్పించారు. గత ప్రభుత్వాలు అటవీ శాఖలపై నిర్లక్ష్యంగా వ్యవహరించేవి. దశాబ్దాలుగా నియామకాలు చేయలేదు. 2088పోస్టుల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో 67 రేంజ్ అధికారుల పోస్టులు, 1857 బీట్ ఆఫీసర్ల పోస్టులు మరియు కింది స్థాయి పోస్టులను మంజూరు చేయడం జరిగింది. గతంలో 28 ఫారెస్టు డివిజన్లు ఉంటే 37 వరకు పెంచడం జరిగింది. రేంజ్ సంఖ్యను 106 నుంచి 185 వరకు, 469 సెక్షన్ ఆఫీసర్లను 831వరకు, 1428 బీట్ అధికారుల సంఖ్యను 3132వరకు పెంచడం జరిగింది. అడవిలో చెట్ల నరికివేతను నిరోధించగలిగాము. గతంలో ఏడాదికి సగటున 15వేల వరకు ఇలాంటి సంఘటనలు జరిగితే ప్రస్తుతం వాటి సంఖ్య ఐదు వేలకు తగ్గింది. మూడు సంవత్సరాల కాలంలో హరితహారం కార్యక్రమం కోసం ప్రభుత్వం రెండు వేలా ఎనిమిది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త ఫారెస్టు కాలేజీలను నెలకొల్పింది. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా విద్యార్థులకు అటవీ సంపద, అటవీ ఉత్పత్తుల గురించి, అటవీ జాతుల గురించి అవగాహన కల్పించడానికి పర్యావరణ సమతుల్యం పెంచే మార్గాలను అన్వేషించడానికి అవకాశం కలుగుతుంది. దక్షిణ భారతదేశంలో కోయంబత్తూర్‌లో అటవీ కళాశాలలో చదివిన కొంత మంది ఐయఫ్ఎస్ అధికారులు దేశానికి సేవలందిస్తున్నారు. ములుగు జిల్లాలో 75కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఈ కళాశాల వల్ల ఇక్కడి విద్యార్థులు అటవీ అధికారులుగా అఖిల భారత సర్వీసులలో పని చేయడానికి వీలవుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమం విజయవంతమవడంతోపాటు తెలంగాణ ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి కూడా బ్రహ్మాండంగా ముందుకు పోతోంది.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టను ప్రభుత్వం ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుతున్నది. 2018వ సంవత్సరం వరకు ప్రవేశ పెట్టిన అన్ని బడ్జెట్‌లను కలిపి యాదాద్రి ఆలయానికి ఆరు వందల కోట్ల రూపాయలు కేటాయించి ఐదు వందల కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది.

ఐటీడీఏ ఆధ్వర్యంలో గుట్టపైన దిగువన పరిసర ప్రాంతాలలో మొత్తం 1900 ఎకరాల భూమిని సేకరించి ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోంది. తెలంగాణకు హరితహారం కార్యక్రమంతో, ఆలయాల అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాలు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నేతృత్వంలో ఫారెస్ట్ మరియు ఎండోమెంట్ బడ్జెట్‌ను గొప్పగా ప్రవేశ పెట్టి పద్దుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

4.50 సా. **శ్రీ కె.పి.వివేకానంద్ (కుత్బుల్లాపూర్)** :- అధ్యక్షా, సుమారు 675 స్క్వేర్ కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి గ్రేటర్ హైదరాబాదును గడచిన ఏడున్నర సంవత్సరాలుగా చక్కగా అభివృద్ధి పర్చుకుంటూ ముందుకెళుతున్నాం .. 2014కంటే ముందు తీవ్రమైన నీటి ఎద్దడితో సతమతమవుతూ ఎక్కడ చూసినా ఖాళీ బిందెల ప్రదర్శన ఉండేది. కానీ ఈరోజు సుమారు 2వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి శివారు ప్రాంతమంతా తాగునీటి సమస్యను పరిష్కరించుకొని ముందుకెళుతున్న తరుణంలో మనకు రింగురోడ్డులో ఉన్న గ్రామాలను కూడా మన పరిధిలోకి తీసుకొని 1200 కోట్ల రూపాయలను ఈ యొక్క బడ్జెట్‌లో మంజూరు చేసినందుకు మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక శాఖ మంత్రిగారికి, అదే విధంగా ఈ యొక్క ప్రతిపాదన పెట్టిన పురపాలక శాఖామాత్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తాగునీటి సమస్య పరిష్కారానికి గతంలో కేటాయించిన రెండు వేల కోట్ల రూపాయలతోబాటు ఇప్పుడు అదనంగా 12 వందల కోట్ల రూపాయలను కేటాయించుకుంటున్నాం. ఈ సందర్భంగా నేను ఒక చిన్న సమస్యను మీద్వారా పురపాలక శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. గతంలో హడ్కోతో చేసిన ప్రాజెక్టులో అల్వాల్ లయోలా కళాశాల దగ్గర సుమారు 12.7 మిలియన్ గ్యాలన్ కెపాసిటీ కలిగిన రిజర్వాయరును నిర్మించుకోవడం జరిగింది. అది హైదరాబాదులోనే అత్యంత ఎక్కువ స్టోరేజీ కలిగినటువంటిది అయినప్పటికీ దాని ఫుల్ కెపాసిటీ వాడుకోలేకపోతున్నాము. ఇన్‌లెట్ పైపులైన్‌ను గోదావరి పైపులైన్‌తో అనుసంధానం చేయనందున ఫుల్ కెపాసిటీని ఉపయోగించుకోలేకపోతున్నాము. కాబట్టి సుమారు ఏడు కిలోమీటర్ల పైప్‌లైన్‌ను మన ఇన్‌లెట్ పైపులైన్‌ను గోదావరి పైపులైన్‌కు అనుసంధానం చేస్తే మా కుతుబుల్లాపూర్ నియోజకవర్గంలోని సుచిత్ర ప్రాంతం మొదలైన సముదాయలు, కమ్యూనిటీలు వస్తున్నందున ఈ ఏడు కిలోమీటర్ల ఇన్‌లెట్ పైపులైన్‌ను గోదావరి పైపులైన్ అనుసంధానంను కౌకూరు దర్గా నుంచి బర్సంపేట వరకు ఇన్‌లెట్ పైపులైన్‌ను గోదావరి పైపులైన్‌కు అనుసంధానం చేయాల్సిన అవసరమున్నది. కాబట్టి జలమండలి అధికారులకు తక్షణం ఆదేశాలు జారీచేసి ఇది పూర్తి చేసినట్లైతే భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ఉంటుందని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా 12వందల కోట్ల రూపాయలతో అవుటర్ రింగురోడ్డులో పనులన్నీ ప్రారంభమయ్యాయి. ఈ 12వందల కోట్ల రూపాయలలో భాగంగా మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి కూడా 12వందల కోట్ల రూపాయలు అటు నిజాం మునిసిపల్ కార్పోరేషన్, దుండిగల్ మునిసిపల్ కార్పోరేషన్, కొంపల్లి మునిసిపాలిటీలకు రావడం జరిగింది. అయితే రిజర్వాయర్ కెపాసిటీకి సంబంధించి మనం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేయాల్సిన అవసరమున్నది. 1ఎంజిడి, 2ఎంజిడి కెపాసిటీతోనే చేస్తున్నారు కానీ మినిమం 5 ఎంజిడితో చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే ఇంకా ఆ ప్రాంతం పెరగడానికి స్కోపు ఉన్నటువంటి ఏరియా కాబట్టి ఒకసారి మంత్రిగారు దానిపైన రెవ్యూ నిర్వహించి కెపాసిటీ పెంచుకోవడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా మన జిహెచ్ఎంసి పరిధి లోపల 20వేల లీటర్ల వరకు ఉచిత కనెక్షన్‌ను ఇస్తున్నారు. కానీ JNNM కింద కట్టిన ఇండ్లకు రాజీవ్ గృహకల్ప కింద కట్టిన ఇండ్లకు బల్క్‌వాటర్ సప్లై చేస్తున్నాము కానీ అక్కడ కావలసిన పంపింగ్ ఖర్చు మొత్తం వాళ్లే చూసుకోవాల్సి ఉంటుంది. JNNM, రాజీవ్ గృహకల్ప ఇండ్లలో నివాసముండేది అందరూ పేద ప్రజలే కాబట్టి అక్కడ పంపింగ్ చేసుకునే విషయంలో ఇబ్బంది వస్తున్నది. కరెంటు బిల్లు ఎవరు కట్టాలనే ప్రశ్న

తలెత్తుతున్నది. అక్కడ వాళ్లు బిల్లు కట్టనప్పుడు జలమండలి అధికారులేమో కనెక్షన్ కట్ చేస్తున్నారు. కాబట్టి వెనువెంటనే జిహెచ్ఎంసి అధికారులను మరియు జలమండలి అధికారులను కూర్చోబెట్టి ఈయొక్క సమస్యకు శ్వాతంగా పరిష్కారం చూపెట్టాలి. ఎందుకంటే చాలా రోజుల నుంచి ఈ సమస్య వస్తున్నది. సదరు గృహాలలో నివసించే పేదలు సుమారు 2వేల కుటుంబాలుంటాయి. అందరి దగ్గర వాటర్ బిల్లులను కలెక్ట్ చేసి కట్టడమనేది కొంత ఇబ్బందికరమైనది కాబట్టి గౌరవ మంత్రిగారు జిహెచ్ఎంసి మరియు వాటర్ వర్క్స్ ఎండిలను ఇద్దరితో సమావేశమై, చర్చించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను.

జీడిమెట్ల, గాంధీనగర్ వంటి కొన్ని ప్రాంతాలలో కాలుష్యకారక పరిశ్రమలతో భూగర్భ జలాలన్ని కలుషిత మైనందున ప్రజలు కేవలం గోదావరి నీటిపైననే ఆధారపడాల్సి వస్తున్నది. కాబట్టి ఈ ప్రాంతాలలో ఉచితంగా తాగునీటిని సరఫరా చేయాలని కోరుతున్నాను. వాస్తవానికి సదరు వాటర్ బిల్లును పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు కట్టాలి. మంత్రిగారు దీనిని పరిగణనలోనికి తీసుకొని పరిష్కారం చూపెట్టాలని కోరుతున్నాను.

అంతే కాకుండా హైదరాబాదు నగరంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయంటే మౌలిక సదుపాయలతోబాటు చక్కటి శాంతిభద్రతలు ఉన్నాయనే ఈరోజు పెద్దఎత్తున మన రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. నిన్న కూడా ప్రశ్నోత్తరాల సమయంలోసభ్యులు స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం కింద ఏ రకంగా ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నామో ఏ రకంగా HRDCL ద్వారా రింగు రోడ్లను ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్‌ను నియంత్రించుకొని యావరేజ్ స్పీడ్‌ను ఏ విధంగా పెంచుకుంటున్నామనేది నిన్నటి చర్చలో భాగంగా అర్థమైంది. దాంతోబాటు సీవేజ్ సిస్టంను కూడా మెరుగుపర్చుకుంటూ ఈరోజు ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో జరిగిన చర్చలో బాగంగా స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంటు ప్రోగ్రాంకు (SNDP) సుమారు వెయ్యి కోట్ల రూపాయలను వెచ్చించుకొని నాలాలను అభివృద్ధి చేసుకోవడంతోబాటు ఎస్‌టిపిలను ఏర్పాటు చేసుకొని ఒక్క చుక్క పొల్యూటెడ్ వాటర్‌ను కూడా వదలొద్దనే సంకల్పంతో పనిచేస్తున్నందున తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అంతే కాకుండా గతంలో మన పురపాలక శాఖామాత్యులు "మన నగరం-మన హైదరాబాదు" అనే కార్యక్రమాన్ని చేపట్టి జిహెచ్ఎంసి ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలలో కార్యక్రమాలను ఏర్పాటుచేసి నేరుగా రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లతో సమావేశాలు ఏర్పాటుచేసి వారిని కూడా చైతన్యపరచి అభివృద్ధిలో భాగస్వామ్యం చేసి అనేక రకాల సామాజిక కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేసినందుకు మంచి ఫలితాలనిచ్చింది. భవిష్యత్తులో కూడా "మన నగరం-మన హైదరాబాదు" అనే కార్యక్రమాన్ని చేపట్టి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లతో మరియు స్లమ్ ఫెడరేషన్‌లతో నేరుగా సమావేశమై ప్రజలతో ఒక రిలేషన్‌షిప్‌ను ఏర్పాటు చేసుకోవడానికి టౌన్‌హాల్ మీటింగ్స్ అనే కాన్సెప్ట్ తీసుకున్నందుకు చాలా సక్సెస్ అయ్యాము కాబట్టి దానిని కొనసాగించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అంతే కాకుండా హైదరాబాదు నగరం చుట్టుపక్కల కూడా పెద్దఎత్తున అర్బన్ లంగ్ స్పేస్‌ను ఏర్పాటు చేసుకొని అటవీ శాఖ భూములను తీసుకొని చక్కని పార్కులుగా అభివృద్ధి చేసినందుకు చాలా ఉపయోగకరంగా ఉన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దాంతోబాటు చెరువుల సుందరీకరణ వల్ల కూడా మంచి ఫలితాలు వస్తున్నాయి. దాంట్లో భాగంగా కుత్బుల్లాపూర్, శేర్‌లింగంపల్లి నియోజకవర్గాలకు మధ్యన ఉండే అర్బన్ లేక్ పనులు ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయి. సదరు పనులు మిషన్ కాకతీయ పనులని చెప్పి కొంచెం నెమ్మదిగా చేస్తున్నారు. ఇంక 20 శాతం పనులు చేస్తే మొత్తం పూర్తవుతుంది. కాబట్టి మంత్రిగారు ఇంటర్‌వీన్ అయితే ఆ పనులు త్వరగా పూర్తి కావడానికి అవకాశముంటుందని మనవిచేస్తున్నాను.

గతంలో హైదరాబాదు కార్పోరేషన్ అంటే కేవలం డ్రైనేజీ, రోడ్డు పనులు చేయడం లేదంటే మౌలికపరమైన సదుపాయాలను కల్పించడమే అన్నట్లుగా ఉండేది కానీ

గడచిన కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అనేక రకాలైన కొత్త కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన సేవలు చేస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. దీంట్లో భాగంగా సీనియర్ సిటిజన్స్‌కు "డే-కేర్" సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సెంటర్లను డివిజన్‌కు ఒకటి ఇవ్వాలని కోరుతున్నాను. ఈ యొక్క సీనియర్ సిటిజన్స్ సెంటర్లను ఓపెన్ చేస్తే చాలా మంది వృద్ధులకు అవకాశముంటుంది. అదే మాదిరిగా పార్కులను పెద్దఎత్తున వాకింగ్ కోసం ఉపయోగించు కుంటున్నారు కాబట్టి జిహెచ్ఎమ్‌సి పరిధిలో ఎన్ని పార్కులుంటే అన్ని పార్కులను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

5.00 సా. అధ్యక్షా, వాటితోపాటు ఓపెన్ జిమ్స్ కానివ్వండీ, స్పోర్ట్స్ జిమ్స్ కానివ్వండీ, పిల్లల ఆటస్థలాలే కానివ్వండీ, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ కానివ్వండీ ఇవన్నీ ప్రజలకు ఏ రకంగా ఉపయోగపడుతున్నాయో అధ్యక్షా, మీకు తెలుసు. మీరు కూడా మీ నియోజకవర్గంలోని సీతాఫల్ మండీలో చక్కటి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కట్టించారు. స్వంత నిధులతో మాడ్రన్ ఫంక్షన్ హాల్‌గా ఏర్పాటు చేశారు. పేదలకు చాలా ఉపయోగపడుతోంది. మా నియోజకవర్గంలో కూడా రెండు ఫంక్షన్ హాల్స్ ఏర్పాటు చేసినందుకు మంచి ఫలితాలను ఇస్తుంది. దాంతోపాటు బస్తీ దవాఖానాలు కూడా చాలా చక్కటి ఫలితాలు ఇస్తున్నాయి. కమిటీ హాల్స్ ద్వారా కూడా అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. మోడల్ గ్రేవ్‌యార్డ్స్‌తోపాటు, బస్ షెల్టర్స్ కూడా ఏర్పాటు చేసుకోవడం చాలా శుభసూచకం. పురపాలక శాఖ అంటే, ఏదో చెత్త ఊకే పని, మోరీలు సాఫ్ చేసే పని, రోడ్లు వేసే పనులే కాకుండా ప్రజలకు వారియొక్క జీవన ప్రమాణాలు పెంచే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నందుకు మీద్వారా మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ట్యాంక్‌బండ్‌ను కూడా నూతనంగా ఆధునీకీకరించి ప్రతి ఆదివారం కూడా అక్కడ ఒక పండుగ వాతావరణం సృష్టించి హైదరాబాద్‌కు ఒకకొత్త శోభను తీసుకువచ్చే విధంగా చేస్తున్నటువంటి ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తుంది. కాబట్టి, ఇతర నియోజకవర్గాల్లో కూడా ఎక్కడెక్కడైతే ట్యాంక్‌బండ్స్ ఉంటాయో వాటిని కూడా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ లాగా చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రెండు పడక గదులు ఇప్పటికే చాలామట్టుకు పూర్తయ్యాయి. వాటిని లబ్ధిదారులకు కేటాయించాలని వారు ఎదురు చూస్తున్నారు. మా నియోజకవర్గంలో 1300 ఇండ్లకు, సుమారు 900 ఇండ్లు పూర్తయినట్లు తెలిసింది. దయచేసి వాటిని కూడా త్వరలో లబ్ధిదారులకు కేటాయించినట్లయితే ప్రజలు సంతోషిస్తారు. అదేవిధంగా ఒకవేళ ఎవరైనా స్థలం కలిగి ఉండి ఇండ్లు నిర్మించుకుంటామంటే వారికి మూడు లక్షల రూపాయలు అందజేస్తామని మొన్ననే ఆర్థిక శాఖామాత్యులు ప్రకటించడం జరిగింది. చాలా సంతోషం అధ్యక్షా. నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ ఆర్థిక శాఖా మాత్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే అధ్యక్షా, మీకు గానీ, ఇక్కడ ఉన్నటువంటి శాసనసభ్యులందరికీ, బయట ఉన్నటువంటి రాజకీయ నాయకులందరికీ తెలుసు. పేదవాళ్లు ఇండ్లు నిర్మించుకునేటప్పుడు మనలాంటి నాయకుల వద్దకు వచ్చి ఏదైనా ఆర్థిక సాయం చేయాలని కోరుతుంటారు. అప్పుడు మనం పదివేలు ఇస్తాం లేదంటే ఇరవై వేలు ఇస్తాం. అలా పదిమందికి ఇవ్వవచ్చు. కానీ, వందలమందికి మనం సహాయం చేయలేం. చాలామంది వచ్చి అడుగుతా ఉంటారు. నిజంగా ఆయొక్క మూడు లక్షల రూపాయలు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇవ్వడమంటే పేదవారికి చాలా సంతృప్తిని ఇస్తుంది. ఒక్కొక్క నియోజకవర్గంలో మూడువేల కుటుంబాలకు అందజేస్తున్నందుకు నిజంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాకపోతే చిన్న రిక్వెస్ట్ అధ్యక్షా, మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గానీ, హైదరాబాద్ శివారు నియోజకవర్గాలు గానీ ఒక్కొక్క నియోజకవర్గంలో సరాసరిగా రెండు లక్షల మంది ఉంటారు. కానీ, మా నియోజకవర్గంలో ఆరు లక్షల ముప్పైవేల మంది ఉన్నారు. శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గంలో కూడా ఐదు లక్షలు, కూకట్‌పల్లిలో ఐదు లక్షలు, శేరిలింగంపల్లిలో ఆరు లక్షలు. కాబట్టి, ఈ శివారు

నియోజకవర్గాలకు మూడువేలు కాకుండా ఆ సంఖ్యను కొంత పెంచినట్లయితే చాలామంది పేదవారికి లబ్ధి చేకూరే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రివర్యులకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా జి.ఓ. నెం. 58, 59 తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ, ఇందులో చిన్న సమస్య ఉంది. కొన్నింటిపైన కోర్టు కేసులున్నాయి. ఒకవేళ ప్రభుత్వమే ఆ కోర్టు కేసులను విత్‌డ్రా చేసుకుంటే ఇక కోర్టు కేసులుండవు. కాబట్టి, మిగిలిపోయినటువంటి స్థలాలన్ని క్రమబద్ధీకరించుకోవచ్చు. దాంతో ఈ 58, 59 జి.ఓ. కింద పేదవారికి పట్టాలు వచ్చే అవకాశం ఉంటుంది. మాదగ్గర ఉన్నటువంటి సూరారంలోని 107 సర్వే నెంబర్‌లో గానీ, రామారంలో గానీ, ఇతరత్రా చాలా కాలనీలున్నాయి. శ్రీకృష్ణ నగర్‌లో ఒక ఇష్యూ ఉంది. ప్రభుత్వంతోనే ఒక కేసు ఉంది.

అదేవిధంగా అసైన్‌మెంట్ ల్యాండ్స్‌ని గతంలో మనం రెగ్యులరైజ్ చేయలేదు. గతంలో 2007వరకి హుడా లేఅవుట్స్ ఇచ్చారు, పర్మిషన్స్ ఇచ్చారు. ఇప్పుడు ట్యాక్స్ కడుతున్నారు. అన్ని ఉన్నాయి. కానీ, ప్రభుత్వ భూమి అని మనం చేయలేదు. కాకపోతే వారు ఇప్పటికే రిజిస్ట్రేషన్స్ చేసుకొని అనుమతులు తీసుకున్నారు. కాబట్టి, వారు ఏరోజైతే తీసుకున్నారో, ఆరోజు తేదీ ప్రకారం రేటు కట్టించినట్లయితే వారికి కొంత వెసులుబాటు కల్పించినట్లు అవుతుంది. ఎందుకంటే, వారు కొత్తగా అన్యాక్రాంతం, కబ్జా చేసినవారు కాదు. అప్పుడు అసైనీస్ అమ్మితే రిజిస్ట్రేషన్ చేశారు. అసైన్‌మెంట్ భూముల్లో లేఅవుట్ కూడా చేశారు. మాదగ్గర కుత్బుల్లాపూర్‌లో 91/1 సర్వేనెంబర్ ఒకటుంది. అది హుడా లేఅవుట్. ఇప్పుడు దానిని కుంట అని చెప్పి రెగ్యులరైజ్ చేయడం లేదు. వారికి రిజిస్ట్రేషన్స్ అవడం లేదు. ఇలాంటి రెవెన్యూ అంశాలు, Non-financial issues. ఈ అంశాలను మంత్రులతో ఏర్పడినటువంటి సబ్‌కమిటీ దృష్టికి కూడా తీసుకువెళ్లాం. ఏవైతే హుడా లేఅవుట్స్ గానీ, అనుమతులు పొందినటువంటి ఇండ్లు గానీ, గతంలో అసైన్‌మెంట్ ల్యాండ్‌లో ఉన్నవారికి ఆరోజు ఉన్నటువంటి మార్కెట్ రేటునుబట్టి ఇస్తే, పేదవారికి చాలా వెసులుబాటు ఉంటుంది. ఈరోజు ఇచ్చినటువంటి జి.ఓ.58, 59 ప్రకారం తీసుకోవాలంటే, పేదవారు చాలా డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ఇటువంటివి మా నియోజకవర్గంలోనే గణేష్ నగర్ గానీ, పద్మానగర్, చెరుకుపల్లి, మహదేవ్‌పురం వంటి కాలనీలు చాలా ఉన్నాయి. దయచేసి దీనికి పరిష్కారం చూపించాలని మీద్వారా సబ్ కమిటీని కూడా కోరుతున్నాను. ఖచ్చితంగా ఈసారి పరిష్కారం లభిస్తుందని ప్రజలందరు కూడా వేయి కళ్లతో వేచి చూస్తున్నారు.

అధ్యక్షా, అలాగే మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 1968లో గాంధీనగర్ అనేటువంటి ఒక బస్తీ ఏర్పడింది. మా దగ్గర అది మొదటి బస్తీ, దానిని పునరావాసం కేంద్రం కింద ఆరోజు ఒక పరిశ్రమను ఏర్పాటు చేస్తామంటే, ఆ బస్తీని లేపి ప్రస్తుతం ఉంటున్న స్థలమైన గాంధీనగర్‌కి తీసుకురావడం జరిగింది. దానికి సంబంధించిన మెమో కూడా ఒకటుంది. అందులో 142 Sq. Yards and 120 Sq. Yards ఉంటాయి. ఆ మెమోను చూసి అక్కడ ఉంటున్నటువంటి వారికి ఉచితంగా పట్టాలివ్వాలి. ఎందుకంటే, పునరావాసం కిందనే ప్రభుత్వం మెమో ద్వారా వారిని తీసుకువచ్చి ఈ గాంధీనగర్‌లో పెట్టారు. కాబట్టి, ఆ పేదలకు ఉచితంగా పట్టాలిచ్చి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

అదేవిధంగా జిహెచ్‌ఎంసిలో శానిటేషన్ వర్క్ రోజు, రోజుకి పెరుగుతోంది. జనాభా పెరుగుతోంది, పరిధి పెరుగుతోంది. కాబట్టి, ఈ శానిటైజేషన్ వర్కర్స్‌ని పెంచాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, పురపాలక శాఖ మంత్రివర్యుల ఆధ్వర్యంలో మన నగరానికి మంచి అవార్డులు వచ్చాయి. చాలా సంతోషం. జీవించేందుకు అనుకూలమైనటువంటి ఉత్తమ నగరాల్లో నెంబర్‌వన్ నగరంగా మన హైదరాబాద్ నగరం ఉందంటే అది కెటిఆర్ గారి గొప్పతనమని చెప్పక తప్పదు. Quality of Living Index లో వరుసగా ఏడు సంవత్సరాల్లో నెంబర్‌వన్ సిటీ హైదరాబాద్ రావడం మనందరికీ గర్వకారణం. ప్రపంచంలోనే most dynamic city గా కూడా పేరు తెచ్చుకోవడం జరిగింది. అదేవిధంగా మన సిటీకి ODF ++ అవార్డ్స్ రావడం కూడా చాలా సంతోషం. అధ్యక్షా,

ఇదంతా కాదు అధ్యక్షా. Hyderabad is a most livable and lovable City. ఇది మనమే కాదు, దేశమంతా అనుకుంటున్నారు. కానీ, కొంతమంది నాయకులు, వారికి పరిజ్ఞానం లేక విషయం తెలియక వ్యార్థత్వంతో, హైదరాబాద్‌లో చక్కటి వాతావరణం ఉన్నది, టిఆర్ఎస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, ఈ పార్టీని ఏమి చేయాలని చెప్పి రెచ్చగొట్టే ధోరణిలోకి పోతున్నారు కొందరు. ఇంతమంచి ప్రేమ పూర్వకమైన వాతావరణం హైదరాబాద్‌లో ఉంది. కానీ, వాడు వచ్చి ఏమంటాడంటే, మీకు తెలుసు వాడు ఎవడో. వాడు వచ్చి surgical strike చేస్తాడంటా. ఏం మనిషి, ఏం మాటలు అధ్యక్షా అవి. ఇంతమంచి హైదరాబాద్ నగరానికి ఇన్ని పెట్టుబడులు వస్తుంటే, ఇంత శాంతియుతంగా, ప్రేమపూర్వకమైన వాతావరణంలో ముందుకు పోతుంటే, ఇన్ని అవార్డులు తీసుకువస్తుంటే, వాడు వచ్చి ఈడ surgical strike చేస్తాడంటా. ఖచ్చితంగా ఇటువంటి వారికి మనం సభ ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. వారి కళ్లు తెరిపించాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటివారిని ఉపేక్షించేది లేదు. మొన్న కూడా చెప్పాను. ఎవరైనా సరే, మన ప్రభుత్వం పట్ల, మన నాయకుల పట్ల మాట్లాడితే మాత్రం ఖచ్చితంగా మళ్లీ రెక్వెస్ట్ చేస్తున్నాను. మీరు ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. తప్పకుండా ఈ విషయాలన్ని రెఫరింగ్‌గా తీసుకోవాలని కోరుకుంటున్నాను.

జాతీయ స్థాయిలో కూడా స్వచ్ఛ సంరక్షణలో మన రాష్ట్రానికి ఎన్నో అవార్డులు వచ్చాయి. జిహెచ్ఎంసితోపాటు అనేక మున్సిపాలిటీలకు వచ్చాయి. అందులో భాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌కి కూడా అవార్డు రావడం మాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. జిహెచ్ఎంసి పరిధిలో మనకి కొత్త వార్డ్ ఏర్పడింది. అందులో Co-option members ని అపాయింట్ చేయాల్సి ఉంది. దానిని తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా జిహెచ్ఎంసిలో వార్డ్ కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఒకవేళ కమిటీలను గనుక ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకి నేరుగా మెరుగైన సేవలు అందించవచ్చని అప్పుడు కొత్త చట్టాన్ని తీసుకువచ్చి సీనియర్ సిటీజన్స్‌ని, మహిళలని, యువకులని eminent personalities ని తీసుకొని ఈ కమిటీలను కూడా పూర్తి చేసుకుందామని అన్నారు.

అలాగే, కార్మిక శాఖ మంత్రి వర్యులకు ఒక చిన్న విన్నపం ఉంది. మా జీడిమెట్ల ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఒక హమాలి అడ్డ ఉంది. కార్మికులు అక్కడ 40 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. అక్కడ ఒక స్థలం కూడా ఖాళీగా ఉంది. ఆ స్థలం వారికి కేటాయించి అందులో హమాలి కార్మిక భవన్ అని ఒక భవనాన్ని నిర్మించి ఇవ్వాలని మీద్వారా కార్మిక శాఖ మంత్రి వర్యులను కోరుతున్నాను.

5.10 సా. ఆరోగ్య శాఖా మంత్రిగారికి సంబంధించి, మనం ఇన్ని మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నాము. ఆ మెడికల్ కాలేజీల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమైనా సహకారం, ఏమైనా నిధులు వస్తున్నాయా? అదేవిధంగా ప్రపంచ ఆయుష్ సెంటర్‌ను హైద్రాబాదులో స్థాపించబోతున్నారనే వార్త పేపర్లో వచ్చింది, అది స్థాపిస్తున్నారా, ఎప్పటివరకు స్థాపిస్తారు? అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

బస్తీ దవాఖానాలు – ప్రతి మునిసిపాలిటీలో రెండు బస్తీ దవాఖానాలు మంజూరు చేస్తాము అని చెప్పారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎక్కువ జనాభా ఉంటుంది కాబట్టి, అక్కడ రెండు బస్తీ దవాఖానాలు కాకుండా అదనంగా ఇంకో రెండు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. జగద్గిరిగుట్ట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రెండు పెండింగులో ఉన్నాయి, అవి మంజూరు చేయాలని నేను రిక్వెస్టు చేస్తున్నాను.

స్పోర్ట్స్ మినిస్టరు గారికి సంబంధించి – గండిమైసమ్మ స్టేడియాన్ని పూర్తి చేయడానికి Sports Authority of Telangana State నుంచి రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి, విడుదల చేయాలని కోరుతున్నాను.

విద్యాశాఖ మంత్రిగారు మొన్న ఒక ప్రకటన చేశారు. ప్రభుత్వ పాఠశాలలను, జూనియర్ కాలేజీలను దత్తత

తీసుకుని ప్రోత్సహించాలి, అందులో భాగస్వాములము కావచ్చు అని చెప్పారు. చాలా సంతోషం అధ్యక్షా. మా సహచర శాసనసభ్యులు బీగాల గణేష్‌గారు, మర్రి జనార్ధన్ రెడ్డి గార్లు భవనాలను దత్తత తీసుకుని పాఠశాలలుగా మార్చిన అంశం చాలా స్ఫూర్తిని ఇచ్చాయి. తప్పకుండా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన పిలుపునందుకుని బీగాల గణేష్‌గారు, జనార్ధన్ రెడ్డి గారు దత్తత తీసుకున్నట్టుగా మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నేను పుట్టిపెరిగిన గ్రామంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌ని దత్తత తీసుకుంటాము. దానితోపాటూ మా కుటుంబ సభ్యులందరం కలిసి ఒక కోటి రూపాయలు విరాళం ఇచ్చి ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసుకుంటాము. మా తండ్రిగారి స్మారకార్థం ఆ కాలేజీని పెట్టుకుంటామని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యు.

MR. DEPUTY SPEAKER :- Discussion is over. The paper included in the agenda is laid on the Table of the House.

PAPER LAID ON THE TABLE

1. "A copy of the Annual Report of the Transmission Corporation of Telangana Limited for the Year, 2019-20, as required under Section 394 of the Companies Act, 2013".

2022-2023 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్)

MR. DEPUTY SPEAKER :- Now reply to the Discussions and Demands for Grants.

I request the Minister for Education to give reply to the Demands for Grants pertaining to School Education, Higher Education, and Technical Education.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు విద్యాశాఖ పద్దుపై మాట్లాడిన గౌరవ శాసనసభ్యులు గాదరి కిషోర్ గారికి . . . .

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, తమరేమో కాంగ్రెస్ శాసనసభ్యులకు, భట్టి విక్రమార్క గారికి సభలో మాట్లాడటానికి ఎంత సమయం కావాలంటే అంత సమయం ఇచ్చారు సార్. వాళ్ళు ఎన్ని ప్రశ్నలు వేయాలో అన్ని వేశారు. మమ్మల్ని ఎంత విమర్శించాలో అంత విమర్శించారు. కానీ ఇప్పుడు తీరా మా మంత్రిగారు సమాధానం చెప్పే సమయానికి కాంగ్రెసు శాసన సభ్యులు ఒక్కరు కూడా సభలో లేరు. మళ్ళీ వాళ్ళే సమయం సరిపోవట్లేదు, అసెంబ్లీ సమావేశాలను ఇంకా చాలా రోజులు పెట్టాలి అంటారు. ఒక్కళ్ళు లేరు సార్ సభలో. ఎట్లా సార్ ఇది, ప్రజలు చూస్తారు అని కూడా లేదు వాళ్ళకి. మళ్ళీ 45 రోజులు అసెంబ్లీ సమావేశాలు పెట్టండి అంటారు. ఇప్పుడు వస్తున్నారు సార్ మా సీతక్క, ఎట్లాసార్ ఇది.

శ్రీమతి డి.అనసూయ :- (మైకు లేకుండా) సార్ చర్చను చర్చలాగా కొనసాగిస్తే బాగుంటుంది, ఊరికే డబ్బా కొట్టుంకుంటే ఎట్లా.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి(మహేశ్వరం):- అధ్యక్షా, ఈ రోజు విద్యాశాఖ పద్దుపై మాట్లాడిన గౌరవ శాసనసభ్యులు శ్రీ గాదరి కిషోర్, అక్బరుద్దీన్ ఒవైసీ, భట్టి విక్రమార్క , వివేకానంద గౌడ్‌లకు ధన్యవాదాలు. వారు చాలా సలహాలు, సూచనలు కూడా ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో, తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో వినూత్నమైన మార్పులు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ, విద్య ఎన్నటికీ తరగని ఆస్తి. విద్య విలువకట్టలేనిది. జాతి భవిత తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని, విద్యతోనే సమాజ అభివృద్ధి జరుగుతుందని గట్టిగా నమ్మి ఆ దిశగా తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న గొప్ప నాయకులు మన ముఖ్యమంత్రిగారు.

కేసీఆర్‌గారి సంకల్ప బలంతో 1. విద్యాశాఖ, మౌలిక వసతులు, 2. ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన, 3. ఉపాధ్యాయుల నియామకం అనే త్రివేణి సంగమంలో పునీతం కాబోతుంది అధ్యక్షా. ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. మా శాఖలో మూడు అంశాలకు సంబంధించి 1. పిల్లలకు సంబంధించి మౌలిక వసతులు, 2. ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన ఏర్పాటు చేయడం. 3. కొత్త టీచర్లను రిక్రూట్ చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని. ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ మూడు నిర్ణయాలకి మా విద్యాశాఖలో పండుగవాతావరణం నెలకొంది.

కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని, పేద వర్గాల పిల్లల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని ముఖ్యమంత్రిగారి ఆకాంక్ష. ఆ ఆకాంక్ష నెరవేర్చే దిశగా ఉపాధ్యాయులందరూ కూడా పనిచేయాలని కోరుతున్నాను. పేద వర్గాలకు విద్య భారం కాకుడదని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. దానిలో భాగంగానే కెజి టు పిజి వరకు నాణ్యమైన ఉచిత విద్య ఇవ్వాలని ముఖ్యమంత్రిగారి ఆకాంక్ష. దానికి సంబంధించి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం మనం చూశాము. ఈరోజు ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న పిల్లలు చాలా మంది గురుకులాలలో అడ్మిషన్ కొరకు వస్తున్నారు.

ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, పేద, బడుగుబలహీన వర్గాలకి సంబంధించిన పిల్లలందరికీ కూడా నాణ్యమైన విద్యను అందించాలనే ఆలోచన, దానికి అనుగుణంగా తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఒక్కొక్క విద్యార్థిమీద ఒక లక్ష రూపాయలు ఖర్చు పెట్టుకుంటూ దాదాపు రూ.5000 కోట్లు గురుకుల పాఠశాలల మీదనే ఖర్చు పెడుతున్నాము.

దాదాపు 973 గురుకుల పాఠశాలలలో 560 గురుకులాలు కేవలం బాలికల కోసమే ఏర్పాటు చేశారు. అది నిజంగా చాలా గొప్ప ఆలోచన అధ్యక్షా. ఇందులో ఉన్న పిల్లలందరూ కూడా మంచి ఫలితాలను సాధిస్తున్నారు. గడిచిన ఆరేడు సంవత్సరాలలో ఐఐటిలో 489 మంది, నీట్‌లో 866, ఐఐఐటిలో 2200 మంది పిల్లలు అడ్మిషన్ తీసుకున్నారు.

గురుకులాలలో 1050 జూనియర్ కాలేజీలను అప్‌గ్రేడ్ చేసుకోవడంతోపాటూ 58 డిగ్రీ కాలేజీలను (రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు) కూడా ఏర్పాటు చేశారు. గురుకులాలలో పి.జి కాలేజీలు అలాగే రెండు లా కాలేజీలను కూడా ఎర్పాటు చేసుకోవడం అనేది పి.జి వరకు ఉచిత విద్య దిశగా అడుగులు వేస్తున్నాము అని ఒకసారి గుర్తు చేస్తున్నాను అధ్యక్షా.

మోడల్ స్కూల్స్ - వీటిని గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ 194 మోడల్ స్కూల్స్‌లలో 1,35,000 మంది విద్యార్థులు చదువుకుంటూ మంచి ఫలితాలను సాధిస్తున్నారు. మోడీగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మోడల్ స్కూల్స్‌ని నడిపించలేమని తప్పించుకుంటున్నారు. మన ముఖ్యమంత్రిగారి చొరవతో కేంద్ర ప్రభుత్వం తప్పించుకున్నా, రాష్ట్రప్రభుత్వం తరఫున వాటిని నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వం మీద భారం పడినా కానీ, దాదాపు రూ.400 కోట్లు అదనంగా వాటికి ఖర్చుపెడుతున్నారు. విద్యపట్ల, విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రిగారికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా.

బాలికలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశ్యంతో మోడల్ స్కూల్స్‌లలో బాలికలకు వసతి గృహాలను నిర్మించడం జరిగింది. సమాజంలో ఉన్న డిమాండ్స్‌ని బట్టి సబ్జెక్ట్స్‌ని కూడా ప్రవేశ పెడుతూ మంచి ఫలితాలను రాబట్టే ప్రయత్నం చేయడం జరుగుతోంది. మోడల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్‌లో కొత్త కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగింది. ITITS, Tourism & Hospitality, Beauty & Wellness, Banking & Finance Services, ఇలాంటి కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగింది. మంచి ఫలితాలను కూడా సాధిస్తున్నారు.

కస్తూర్బా గురుకుల పాఠశాలకు సంబంధించి మనందరికీ కూడా తెలుసు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో కన్నా ఎక్కువ ఫలితాలను ఈ పాఠశాలలలో సాధించాలనే ప్రయత్నం చేస్తున్నాము. వీటి నిర్వహణకు కేంద్రప్రభుత్వం 60%, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులను కేటాయిస్తుంది. దాదాపు 475 కస్తూర్బా గురుకుల పాఠశాలతోపాటూ అదనంగా 208 పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. రూ.334 కోట్ల రూపాయల ఖర్చుతో దాదాపు 1,10,000 మంది విద్యార్థులు ఈ కస్తూర్బా పాఠశాలల్లో చదువుతున్నారు. ముఖ్యంగా బాలికలను విద్యకు ప్రోత్సహించాలని, డ్రాప్‌అవుట్స్ తగ్గించే ప్రయత్నం చేయాలనే ఉద్దేశ్యంతో ఈపాఠశాలలను ఏర్పాటు చేస్తాము. ఈ

పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాలని కేంద్రప్రభుత్వానికి ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపించినా కానీ కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైకి మాత్రం బేటీ పఢావో ... బేటీ బచావో అని చెపుతున్నారు కానీ ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడంలేదు.

తెలంగాణ గురుకులాలకు, గురుకుల విద్యాలయాలకు సంబంధించి ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. అందులో చదువుకున్నవారు ఎంతోమంది ఈరోజు ఉన్నత పదవుల్లో ఉండి రాష్ట్రానికి సేవలు అందిస్తున్న సందర్భాన్ని నేను గుర్తుచేస్తున్నాను. అక్కడనుంచే వచ్చిన ఒక ఆణిముత్యం మా ఎం.ఎల్.ఎ గౌరవ శాసన సభ్యులు కిషోర్‌గారు. 10వ తరగతి పూర్తి అయిన తరువాత పిల్లలకు కెరియర్ గైడెన్స్ అనే ఒక సూచిక ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గారి ఆధ్వర్యంలో Career Guidance Portal ఒకటి రూపొందించడం జరిగింది. ఈ పోర్టల్‌లో 10వ తరగతి పూర్తి అయిన తరువాత, కళాశాలలు ఎక్కడ ఉన్నాయి, ఆ కళాశాలల్లో ఏ, ఏ కోర్సులు ఉన్నాయి, ఎక్కడ పోటీ పరీక్షలు నిర్వహిస్తారు, స్కాలర్‌షిప్స్ ఎక్కడ వస్తాయి తదితర వివరాలన్నీ ఆ పోర్టల్‌లో పొందుపరిచే ప్రయత్నం చేశాము. దాదాపు 21,000 కళాశాలలకు సంబంధించిన, 2 లక్షల 9వేల కోర్సుల వివరాలతోపాటూ, 1,150 పోటీ పరీక్షలకు సంబంధించిన వివరాలను కూడా ఆ పోర్టల్‌లో పొందుపరిచాము

5.20 సా. ఇందులో 1200 రకాల స్కాలర్‌షిప్స్‌కి సంబంధించిన వివరాలు కూడా అందులో పెట్టి, భవిష్యత్తులో వీళ్లకి మంచి అవకాశం వచ్చేటట్లు ఎంపిక చేసుకునే వీలు కల్పించడం జరిగింది. కరోనా వచ్చిన సందర్భంలో అన్ని రంగాల మాదిరిగానే విద్యారంగం కూడా అతలాకుతలమయిందనే విషయం మనందరికీ తెలుసు. ఆ సందర్భంలో పాఠశాల విద్యార్థులుగాని, కాలేజీలో చదువుతున్న పిల్లలుగాని వాళ్ల కెరీర్‌కి ఇబ్బంది కాకుండా, విద్యాపరంగా వాళ్లు నష్టపోకుండా ఉండాలంటే ఏం చేయాలని ఆలోచిస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు మాకు ఇచ్చిన ఆలోచన, వారు మాకు ఇచ్చిన డైరెక్షన్ దూరదర్శన్ ద్వారా పిల్లలకు పాఠాలు అందించాలనే ఆలోచన వారు మాకు కల్పించి, దేశంలో ఏ రాష్ట్రం కూడా మొదలుపెట్టని తరుణంలో మనము దూరదర్శన్ టి-శాట్ ద్వారా విద్యను అందించి, పిల్లలందరినీ ఎంగేజ్ చేస్తూ, టీచర్స్ అందరినీ కూడా ఇన్‌వాల్వ్ చేస్తూ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూసుకోవడం జరిగింది. దూరదర్శన్ టి-శాట్ ద్వారాగాని, వర్క్‌షీట్స్ రూపంలో కానివ్వండి, వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేయడం ద్వారాగాని, టీచర్స్, పిల్లలు కలిసి 67 వేల వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసుకున్నారు. 15 జిల్లాల్లో డిఈవోలు స్థానికంగా ఉన్న కేబుల్ ద్వారా పాఠాలు చెప్పే ప్రయత్నం చేశారు. అలాగే స్థానికంగా ఉన్న ఒక 40 యు-ట్యూబ్ ఛానల్స్‌ని ఉపయోగించుకోవడం ద్వారా కూడా పిల్లలకు విద్యను అందించడం జరిగింది. ఇలా రకరకాల ప్రయత్నాలు చేసి, వాళ్లు నష్టపోకుండా, విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడడం జరిగింది. దాని వల్ల చాలామందికి ప్రభుత్వ పాఠశాలల వైపు తిరిగి చూసే అవకాశం ఈ సందర్భంగా కలిగింది. ఎందుకంటే ఆరోజు ఉన్న పరిస్థితుల్లో 26 వేల పాఠశాలల్లో 22 లక్షల మంది చదువుకొనడం ప్రజల్లో, తల్లిదండ్రుల్లో ఒక నమ్మకాన్ని కలిగించింది. పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుంది. అది కూడా సన్న బియ్యంతో. గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు- సన్నబియ్యం కొరకు ఎంత ఖర్చయినా పరవాలేదు, పిల్లలందరికీ సన్నబియ్యంతోనే మధ్యాహ్న భోజనం పెట్టాలని ఆదేశించిన ప్రకారం మొదటి నుండి ఎనిమిదవ తరగతి వరకు దీని కొరకు ఇంచుమించు రూ.480 కోట్లు ఖర్చుచేస్తున్నాము.

కాని తొమ్మిది, పదవ తరగతుల పిల్లలకు గతంలో లేదు అధ్యక్షా. కాని ముఖ్యమంత్రిగారు 9, 10వ తరగతి పిల్లలకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలుచేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్దమనసుతో నిర్ణయం తీసుకున్నారు. దీని కొరకు రూ.158 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చవుతున్నా, 9, 10వ తరగతి పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుంది. ఈ స్కూల్స్‌లో చదువుతున్న పిల్లలకు పాఠ్యపుస్తకాలు కూడా ఉచితంగా అందిస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. దాదాపు రూ.60 కోట్ల విలువగల

పాఠ్య పుస్తకాలను వారికి ఫ్రీగా ఇవ్వడం జరుగుతున్నది. ఏకరూప దుస్తులు కూడా రెండు జతలు ఇస్తున్నాము. ఇందుకు రూ.110కోట్లు ఖర్చుచేస్తున్నాము. వీటన్నింటిని ఏర్పాటుచేయడం వలన ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం పెరిగి, మూడు లక్షల మంది పిల్లలు ఈ సంవత్సరం చేరడం జరిగింది. వాళ్లలో ఎక్కువ మంది ప్రైవేట్ పాఠశాలల నుండి వచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నవారే. ఎక్కువ మంది ఇంగ్లీషు మీడియం నుండి కూడా వచ్చారు. ఎవరైతే ప్రభుత్వ పాఠశాలల్లో జాయినవుతున్నారో వాళ్లని కచ్చితంగా కాపాడుకోవలసిన అవసరం ఉంది. వాళ్ల ఆకాంక్షలు నెరవేర్చవలసిన బాధ్యత మన మీద ఉంది కాబట్టి, ప్రభుత్వ పాఠశాలల మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. వారికి మనందరి తరపున ధన్యవాదాలు తెలుపుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మౌలిక వసతులుగాని, ఇంగ్లీషు మీడియం గాని కార్పొరేట్ స్కూల్స్‌కి ఎందుకు పోతున్నారని ఆలోచిస్తున్న సందర్భంలో స్కూల్‌కి వెళ్లగానే అక్కడ కలర్‌ఫుల్‌గా కనబడుతుంది. ఇంగ్లీషులో పాఠాలు చెబుతుంటారు. కాని పేదవాళ్లు ఎంత ఇబ్బందిగా ఉన్నా, కష్టాలు పడుతున్నా, కడుపు కట్టుకొని అయినా తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారు. అలాంటివారికి ప్రభుత్వం తరుపున మనమే ఇంగ్లీషు మీడియం పెడితే ఎలా ఉంటుందని ఆలోచించి, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సబ్ కమిటీ వేశారు. అందుకు అవసరమైన విధివిధానాలు కూడా రూపొందించడం జరిగింది.

పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం కొరకు మన ఊరు-మన బడి అని నామకరణం చేసి, ఒకసారి ఆ స్కూల్లో పని మొదలుపెట్టిన తరువాత మళ్లీ ఆ స్కూల్ వైపు తిరిగి చూడకుండా, ఎంత ఖర్చయినా పరవాలేదు కాని, ఆ స్కూల్‌లో కంప్లీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండేటట్లు చూడాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. సబ్ కమిటీ కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఇందులో 12 అంశాలు మిళితమై ఉంటాయి. వాటికి మామూలుగా ఎస్టిమేషన్ వేస్తేనే రూ.7,289 కోట్లు అయినాయి. ఈ పనులను మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందు కొరకు బడ్జెట్ పెరుగుతుందేగాని, తగ్గదు. ఎక్కువ మంది పిల్లలు ఎక్కడ ఉంటే ఆ పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఇందు కొరకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, highest strength ఉన్న స్కూల్స్ మొదటి విడతలో, అది ప్రైమరీ స్కూల్ కావచ్చు, అప్పర్ ప్రైమరీ స్కూల్ కావచ్చు, హై స్కూల్ కావచ్చు. ఆ విధంగా అందులో 35 శాతం మొదటి విడతలో టేకప్ చేయడం జరుగుతుంది. ఇందులో 9,123 పాఠశాలలు కవర్ అవుతాయి. రూ.3,490 కోట్ల అంచనా వ్యయంగా లెక్కవేయడం జరిగింది. ఈ 9,123 పాఠశాలల్లో 60శాతం strength cover అవుతుంది అధ్యక్షా.

ఈ 12 అంశాలలో టాయ్‌లెట్స్ విత్ రన్నింగ్ వాటర్, కరెంటుకి సంబంధించిన సమస్యలు, తాగునీరు. ఇప్పటివరకు మిషన్ భగీరథ క్రింద ఏవైతే కనెక్షన్స్ ఇవ్వడం జరిగిందో అక్కడ నీటిని స్టోర్ చేసుకోవడానికి కొన్ని చోట్ల ఇబ్బందిగా ఉన్నట్లు తెలిసింది కాబట్టి అక్కడ ట్యాంక్స్ ఏర్పాటు చేయాలని, వాష్ బేసిన్స్ దగ్గర సింక్స్ ఉండాలని, టాయ్‌లెట్స్ దగ్గర కూడా వాష్‌బేసిన్స్ ఉండాలని, స్టూడెంట్స్‌కి మరియు స్టాఫ్‌కి ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని, రూమ్స్‌కి, బిల్డింగ్స్‌కి, విండోస్‌కి, తలుపులకి పెయింటింగ్స్ వేయాలని, పై కప్పులు కావచ్చు, టాయ్‌లెట్స్ కావచ్చు, క్లాస్ రూమ్స్ కావచ్చు, రిపేర్స్ ఉంటే వాటిని చేపట్టి, వినియోగంలోకి తీసుకురావాలని, గ్రీన్ చాక్‌బోర్డు ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ ఏర్పాటు చేయాలని , అవసరమున్న చోట అడిషనల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, డైనింగ్ హాల్స్, డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేయాలని ఈ విధంగా మొత్తం 12 అంశాలను తీసుకోవడం జరిగింది.

ఇందులో 8 అంశాలు స్థానికంగా కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో జిల్లా లెవల్‌లోనే పనులు చేసుకునే విధంగా వీలు కల్పించాము. దీనికి సంబంధించిన మాడ్యూల్స్ కూడా జిల్లాలకు పంపించడం జరిగింది. జిల్లా కలెక్టర్‌తోపాటు, జిల్లా మంత్రిగారి ఆమోదంతో ఈ పనులు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే అన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా పరిషత్తు ఛైర్మన్లు అందరూ ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు.

విద్యా కమిటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో సర్పంచ్, హెచ్.ఎం. మరియు అసిస్టెంటు ఇంజనీర్ల భాగస్వామ్యంతో స్కూల్స్‌కి సంబంధించిన ఎస్టిమేషన్స్ తయారుచేసుకుంటారు. మొన్ననే వనపర్తిలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మన ఊరు-మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందుకొరకు ప్రత్యేకంగా ఒక సాఫ్ట్‌వేర్ కూడా క్రియేట్ చేయడం జరుగుతుంది. దాని ద్వారానే శాంక్షన్స్‌గాని, పేమెంట్స్‌గాని ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్లందరికీ కూడా జిల్లాకు కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగింది. నిధులు వారి దగ్గర అందుబాటులో ఉన్నాయి. గౌరవ శాసన సభ్యులు త్వరలోనే ఈ పనులను ప్రారంభించాలని కోరుతున్నాను.

దానితో పాటు ఇంగ్లీషు మీడియంకి సంబంధించి కమిటీ కొన్ని రికమండేషన్స్ ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని స్కూల్స్‌లో ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని, 2023-24లో 9వ తరగతికి, 2024-25వ సంవత్సరంలో 10వ తరగతిలో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని కమిటీ సూచించడం జరిగింది. అదే విధంగా ఇంగ్లీషు మీడియం చదువుతున్న విద్యార్థులందరికీ అవసరమైన పాఠ్య పుస్తకాలు, ద్విభాషతో, ఇంగ్లీషు మరియు తెలుగులో ముద్రించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పటికే SERT ఈ పనులు ప్రారంభించడం జరిగింది.

అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అన్ని విద్యార్హతలున్నప్పటికీ, ప్రతిభతో పాటు అనుభవం ఉన్నప్పటికీ, తప్పకుండా వాళ్లకు శిక్షణ ఇవ్వాలని మాకు సలహాలు అందినాయి. టీచర్స్ అందరికీ కూడా ఇంగ్లీషు మీడియంలో బోధించడానికి శిక్షణ అనేది తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుంది. మార్చి 14వ తేదీ నుండి ఈ శిక్షణా కార్యక్రమాలు మొదలుపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వీలైనంత తొందరలో ఉపాధ్యాయులందరికీ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దయచేసి టీచర్స్ అందరూ కూడా వారికి అనుభవం, అర్హత ఉన్నా కూడా తప్పకుండా ఈ శిక్షణా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మరొక్కసారి వారందరినీ కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయం ఏదైతే ఉందో దాన్ని మనందరం ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉంది. మొదట్లో కొన్ని ఇబ్బందులు రావచ్చు. కాని వాళ్లని ఎంకరేజ్ చేస్తూ, ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా, అందరం కూడా కృషి చేయాలని కోరుతున్నాను. ఈ వ్యవస్థలో చిన్నచిన్న లోపాలు, లోటుపాట్లు ఉన్నా, మనందరం సహృదయంతో అర్థం చేసుకుని, ఎంకరేజ్ చేస్తూ, ప్రభుత్వానికి సహకారం అందిస్తూ, స్థానికంగా ఉన్న వారికి మనం కూడా సపోర్టుగా ఉంటే, తప్పకుండా మంచి మార్పు వస్తుందని ఈ సభ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

5.20 సా. మిగతావన్ని హయ్యర్ ఎడ్యుకేషన్‌లోని ఇంటర్మీడియట్‌కు సంబంధించినవి. ఇంటర్మీడియట్‌కు సంబంధించి కరోనా సమయంలో నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. దేశంలో మొదటిసారిగా మన దగ్గర ఉన్న జూనియర్ కాలేజీలలోనే ఉచితంగా విద్యను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికే దక్కుతుంది. సంబంధిత పాఠ్యపుస్తకాలు కూడా వాళ్లకు ఫ్రీగా ఇవ్వడం జరుగుతుంది. ఇంచుమించు సుమారు పదకొండు కోట్ల రూపాయలకు సంబంధించిన పుస్తకాల కోసం ఖర్చు చేయడం జరిగింది. ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు టెన్షన్ పడుతుంటారు. ఆ విద్యార్థులకు టెన్షన్ నుంచి రిలీఫ్ ఇవ్వడానికి కొంతమంది స్టూడెంట్ కౌన్సిలర్స్‌లను ఏర్పాటు చేయబోతున్నాము. వాళ్లందరికి ట్రైనింగ్ ఇప్పించి ఉన్నాము. బోర్డులో ఐదు మంది మానసిక నిపుణులను పెట్టి ఆన్‌లైన్‌లో వాళ్లను అందుబాటులో ఉంచడం జరిగింది. 22వృత్తి విద్యా కోర్సులలో సుమారు యాభై వేల మంది విద్యార్థులు జాయిన్ అయ్యారు. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి కొత్త సిలబస్ రూపొందించమని ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ మాకు చెబుతూ ఉంటారు. పాత సిలబస్ పెట్టుకొని రొటీన్‌గా

చెప్పడం కాకుండా డిమాండ్‌కు తగ్గట్టు, పరిస్థితులకు తగ్గట్టు మార్చుకుంటూ పోవాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు. దానికి సంబంధించి సెంచూరియన్ యూనివర్శిటీతో ఒక అవగాహన కూడా చేసుకున్నాము. కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. జూనియర్ కాలేజీలలో చదువుతున్న పిల్లలకు ఎమ్‌సెట్, నీట్, జెఇఇ పరీక్షల కోసం విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. దాదాపు 720మంది మంచి ర్యాంకులు సాధించారు. ఇది చాలా సంతోషాన్ని ఇస్తున్న అంశమని తెలియజేస్తున్నాను. అలాగే డిగ్రీ కాలేజీలలో కూడా దోస్త్ ద్వారా అడ్మిషన్లు తీసుకోవడం అదే విధంగా ఇందులో కూడా కొత్త కోర్సులు పెట్టబోతున్న విషయాన్ని మరొక్కసారి సభ దృష్టికి తీసుకొస్తున్నాము.

ఇంజనీరింగు కాలేజీల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మన రాష్ట్రంలో ఇంజనీరింగు విద్య పట్ల కఠినంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా మంచి క్వాలిటీ విద్యను విద్యార్థులకు అందిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలోని ఇంజనీరింగు కాలేజీలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిన విషయం అందరికి తెలుసు. మంచి న్యాక్ గుర్తింపు పొందిన కాలేజీల సంఖ్య కూడా పెరిగింది. అన్ని ఇంజనీరింగు కాలేజీలలో కూడా ఈ అకాడమిక్ ఇయర్‌లో చాలావరకు కొత్త కోర్సులను తీసుకోవడం జరుగుతున్నది. డిమాండ్ ఉన్న కోర్సులన్నీ కూడా అన్ని కాలేజీలు తీసుకున్నారు. విద్యార్థులందరూ ఆ కోర్సుల మీద ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు. విదేశాలలో చదువు కోవాలనుకుంటున్న విద్యార్థులకు ముఖ్యంగా పేద, బడుగు, బలహీనవర్గాలైన ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు సంబంధించిన వారికి విదేశాలలో చదువుకోవాలనే కల ఉంటుంది. చదువుకోవాలనుకున్నా వాళ్లకున్న ఆర్థిక ఇబ్బంది వల్ల చదువుకోలేని పరిస్థితి ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ ద్వారా ఒక విద్యార్థికి రూ.20లక్షలు ఇస్తున్నందున దాదాపు 5064మంది విద్యార్థులు ఇప్పటివరకు విదేశాలకు వెళ్లారు. వాళ్లందరికి మంచి భవిష్యత్తు ఉండేట్లు బాగా చదువుకొని రావాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారు. విశ్వవిద్యాలయాలకు సంబంధించి విశ్వవిద్యాలయాలలో ఏ విశ్వవిద్యాలయానికి, ఆ విశ్వవిద్యాలయం వాళ్ల లెవల్‌లో పని చేస్తూ కొత్త కోర్సులు కావాలని వాళ్లు ఎంకరేజ్ చేస్తున్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతరం సిబ్బందిని నాలుగువేల పైచిలుకు పోస్టులకు ముఖ్యమంత్రిగారు మంజూరు ఇచ్చారు. త్వరలోనే వాటన్నింటిని కూడా భర్తీ చేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఉన్నత విద్యకు సంబంధించి దేశవ్యాప్తంగా ఒక సర్వే చేశారు. అంటే ఎక్కడ ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని సర్వే చేస్తున్నప్పుడు గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ అని దానిని అంటారు. ఆ సర్వేలో దేశంలో జాతీయ సగటు కన్నా కూడా తెలంగాణ రాష్ట్ర సగటు రేటు ఎక్కువగా ఉన్నది. జాతీయ సగటు 27శాతం ఉంటే, రాష్ట్ర సగటు 36శాతంగా ఉన్నది. ఇది చాలా సంతోషమైన విషయం. 2012-13లో 29శాతం బాలికలు ఉంటే ఇప్పుడు దాదాపు 36శాతానికి పెరగడం జరిగింది. ఈ విషయం చాలా సంతోషానిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నారు. ముఖ్యమంత్రిగారు ముఖ్యంగా ఒక మాటను చెప్పారు. విద్యార్థులు పోటీ పరీక్షల కోసం ఎక్కడికెక్కడికో వెళుతుంటారు. వారు ఎక్కడున్నారో అక్కడే చదువుకునే అవకాశాలు ఉండే విధంగా వాళ్లకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయమని చెప్పారు. ప్రతి యూనివర్శిటీ ఆధ్వర్యంలో ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని యూనివర్శిటీ వి.సి.లకు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రాబోతున్న ఉద్యోగాలలో విద్యార్థులు ఈ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుని ఉద్యోగాలు సంపాదించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

రాజీవ్‌గాంధీ బాసర ట్రిబుల్ ఐటికి సంబంధించి రెండు మూడు విషయాలు చెప్పారు. దానికి సంబంధించి ఇప్పటికే రిపోర్టు తెప్పించుకున్నాము. అక్కడ చిన్న ఇబ్బంది కూడా లేదు. ఎందుకంటే కలెక్టర్‌గారు వెళ్లి ఎంక్వైరీ చేస్తున్నారు. ఏది ఉన్నా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటాము. ఎందుకంటే ఇది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సంబంధించి ఏర్పాటు చేసిన యూనివర్శిటీ కాబట్టి తప్పకుండా శ్రద్ధ తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ

60శాతం ప్లేస్‌మెంట్స్ పొందుతున్నారు. కాబట్టి ఇంకా వాళ్లను ప్రోత్సహించే దిశలోనే ఉంటామని మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు మరొక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. దీని వెనకాల మరో రెండు మూడు విషయాలు చెబుతాను. గురుకులాల్లో కూడా 506 గురుకులాలు అమ్మాయిల కోసం ఏర్పాటు చేశారు. 53 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు ఎస్.సి, ఎస్.టి అమ్మాయిల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఐదు పి.జి.గురుకులాలు అమ్మాయిల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. యూనివర్శిటీ స్థాయిలో 60శాతం మంది అమ్మాయిలే చదువుతున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మహిళలకు అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారనే నమ్మకం గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉన్నది. అది దృష్టిలో పెట్టుకుని మహిళా యూనివర్శిటిని ప్రకటించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. కోఠి ఉమెన్స్ కాలేజీని యూనివర్శిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. దానికి వంద కోట్ల రూపాయలు మంజూరు చేశారు. వారికి తెలంగాణ రాష్ట్ర మహిళలందరి తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో గత ఏడు సంవత్సరాల నుంచి ఇవన్నీ కార్యక్రమాలు తీసుకున్న సందర్భంగా రెండు మూడు విషయాల గురించి మాట్లాడతాను. రాష్ట్రంలో 913 గురుకులాలను కొత్తగా ఏర్పాటు చేసుకున్నాము. మోడల్ స్కూల్స్ కేంద్రం నడిపించనంటే రాష్ట్రప్రభుత్వమే భరిస్తూ 194 మోడల్ స్కూల్స్‌ను రన్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 126 కస్తూర్బా గురుకుల పాఠశాలను అదనంగా యాడ్ చేసుకుని మొత్తం 475 ఉన్నాయి. 405 జూనియర్ కాలేజీలు గతంలో ఉంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 1042 అదనంగా జూనియర్ కాలేజీలను అప్‌గ్రేడ్ చేసుకున్నాము. తెలంగాణ రాష్ట్రం రాకముందు 405 జూనియర్ కాలేజీలు ఉంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఏడు సంవత్సరాలలో 1042 జూనియర్ కాలేజీలను అది కూడా గురుకులాలలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇది చాలా పెద్ద అచీవ్‌మెంట్. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు సంబంధించిన విద్యార్థులే ఇందులో చదువుతున్నారు. ఇంతకు ముందు చెప్పినట్లు 53 మహిళా డిగ్రి కాలేజీలు ఏర్పాటు చేసుకున్నాము. ఈ ఏడు సంవత్సాలలో 12 పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నాము. రెండు ఇంజనీరింగ్ కాలేజీలను, ఐదు పి.జీ కాలేజీలు గురుకులాలలో రెసిడెన్షియల్ పి.జీ కాలేజీలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రెండు లా కాలేజీలను ఏర్పాటు చేసుకున్నాము. త్వరలోనే మహిళా విశ్వవిద్యాలయాన్ని, ఫారెస్ట్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నాము. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకోబోతున్నాము. ఎందుకంటే సమూల మార్పులతోనే సమున్నత న్యాయం, ఫలితాలు వస్తాయని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. కేసీఆర్‌గారి ప్రభుత్వంలో లక్షలాది మంది విద్యార్థులకు బంగారు బాట వేసే ప్రయత్నం చేస్తున్న సందర్భాన్ని తెలంగాణ రాష్ట్రప్రజలు గమనిస్తున్నారు. కేంద్రం నుండి ఏదైనా చిన్న సహాయం వస్తుందేమో అని అనుకొని చాలా సార్లు అడిగినా ఇటుప్రక్కకు కేంద్రం తిరిగిచూడడం లేదు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం లేదన్న లెవల్‌లో ఏది అడిగినా పెడచెవిన పెడుతున్నారు కానీ ఒక చిన్న సహాయం కూడా అందించడం లేదు. దేశమంతా ఇస్తారు కానీ తెలంగాణను మాత్రం విస్మరిస్తారు. ఏడేళ్లల్లో ఒక విద్యాలయాన్ని కూడా రాష్ట్రానికి ఇవ్వలేదు. ఐఐఎమ్‌లు దేశంలో ఏడు ఇస్తే అందులో ఒకటి కూడా తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వలేదు. ఐఐటీలు దేశమంతా ఏడు ఇస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒకటి కూడా ఇవ్వలేదు. ఐఐఎసీఆర్‌లు రెండు మంజూరు ఇస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒకటి కూడా ఇవ్వలేదు. ట్రిబుల్ ఐటిలు 16 ఇస్తే మన రాష్ట్రానికి రిక్తహస్తమే చూపించారు, ఒకటి కూడా ఇవ్వలేదు. దేశంలో ఎన్ఐటిలు నాలుగు ఇస్తే మన రాష్ట్రానికి ఏమి ఇవ్వలేదు. 157 మెడికల్ కాలేజీలు ఇస్తే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు. 84 నవోదయ పాఠశాలు ఇస్తే తెలంగాణకు ఒక్కటి కూడా మంజూరు కాలేదు. వివక్ష ఏ విధంగా ఉన్నదో ఒకసారి ఆలోచించండి. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా ఖచ్చితంగా

ఆలోచిస్తున్నారు. దేశంలోనే అధిక ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఒకటి. కానీ అతి తక్కువగా లబ్ధి పొందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ మొదటి స్థానంలో ఉన్నది. ఇది ప్రజలందరూ గమనిస్తున్నారని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

5.40 సా. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు 91వేల ఉద్యోగాలను మొన్న ప్రకటించడం జరిగింది. వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీలను భర్తీ చేయమన్నారు. చాలా గొప్ప విషయం. చరిత్రలో నిలిచిపోతుంది. దీంట్లో అగ్రభాగం విద్యాశాఖకే దక్కడం సంతోషం. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పాఠశాల విద్యాశాఖలో 13,086 పోస్టులు, ఉన్నత విద్యలో 7,878 పోస్టులను కేటాయించడం జరిగింది. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో ప్రకటించారు. దాంట్లో కూడా సింహభాగం విద్యాశాఖకే దక్కుతుందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇస్తామని ప్రకటించడం జరిగింది. రెండు సంవత్సరాల క్రిందట ఒక 8 వేల టీచర్ పోస్టులు రిక్రూట్ చేసుకోవడం జరిగింది. మధ్యలో లీగల్‌గా కొంత సమస్య వచ్చినా దానిని అధిగమించి, సంవత్సరంన్నర క్రింద ఆ 8 వేల పోస్టులను కూడా ఫిలప్ చేసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు చేపట్టిన ఈ విద్యా యజ్ఞంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర. తెలంగాణ రాష్ట్ర బిడ్డలను ముందు వరసలో ఉంచాలంటే ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో జరుగుతున్న యజ్ఞంలో అందరం కూడా భాగస్వామ్యం కావాలని మరొక్కసారి మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

గౌరవ శాసన సభ్యులు రెండు, మూడు ప్రశ్నలు అడిగారు. గౌరవ శాసన సభ్యులు శ్రీ గాదరి కిషోర్ గారు కేజి టు పీజి విద్య గురించి గొప్పగా చెప్పడం జరిగింది. ఒక రెసిడెన్షియల్ స్కూల్‌కి గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించాలన్నారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఎందుకంటే, ఆ విద్యాసంస్థ నుండి ఆణిముత్యాలాంటి ఎంతో మంది అధికారులు, ప్రజాప్రతినిధులు, అందులో మా ఎమ్మెల్యే గారు కూడా ఉన్నారు. ఆ విద్యాసంస్థను తప్పకుండా గుర్తించుకోవాలి. యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్టు ప్రొఫెసర్స్ గురించి ఆలోచించమన్నారు. తప్పకుండా ఆలోచిస్తాం. రీసెర్చ్ చేస్తున్న విద్యార్థులకు కేసీఆర్ ఫెలోషిప్ ఇస్తే బాగుంటుందన్నారు. మంచి ఆలోచన. తప్పకుండా ఆలోచిస్తామని గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను.

మన ఊరు - మన బడికి సంబంధించి స్కూల్ మెయిన్‌టెనెన్స్, టీచర్స్‌కు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ టీచర్స్‌కు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఎంత డొనేట్ చేస్తే వాళ్ల పేరు పెడతారని అడిగారు. రూ.2.00 లక్షలు ఇస్తే, మన ఊరు - మన బడిలో విద్యా కమిటీలో మెంబర్‌గా ఉంటాడు, రూ.25.00 లక్షలు ఇస్తే ప్రైమరీ స్కూల్‌కి వారి పేరు పెట్టుకోవచ్చు. అప్పర్ ప్రైమరీ స్కూల్‌కి అయితే రూ.50.00లక్షలు, హై స్కూల్‌కి అయితే కోటి రూపాయలు ఇస్తే వారి పేరు పెట్టేటట్లు ఒక జి.ఓ. ఇవ్వడం జరుగుతుంది. విద్యాశాఖ క్రింద ఉండేటట్లు స్కూల్స్, కాలేజీలకు సంబంధించిన భూముల వివరాలను రికార్డు చేయమన్నారు. ఇప్పటికే లిస్ట్ అవుట్ చేశాం. తప్పకుండా తీసుకురావడం జరుగుతుంది. ఒకటి, రెండు మార్చుకోవడానికి ఏమైన అవకాశముందా అని అడిగారు. అలా మార్చుకోవాలంటే జిల్లా మినిస్టర్ ఆధ్వర్యంలో కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లాలి. చెక్ పవర్ ఎవరికి ఇస్తారని అడిగారు. చెక్ పవర్ విద్యాకమిటీ ఛైర్మన్ మరియు హెచ్‌ఎంకి జాయింట్ చెక్ పవర్ ఉంటుందని గౌరవ శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను.

అక్బరుద్దీన్ ఓవైసీ గారు చాలా విషయాల గురించి మాట్లాడారు. వారు మన ఊరు - మన బడి స్కూల్‌కి సంబంధించి అడిగారు. పోయినసారి రూ.4,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని అడిగారు. రూ.4,000 కోట్లు అనుకున్నా కాని దాని అంచనాలు పెరిగి ఉన్నాయి. పెరిగిన

అంచనాలకు అనుగుణంగా ఈరోజు తీసుకోవడం జరుగుతోంది. స్టూడెంట్స్ పెరిగినప్పుడు దానికనుగుణంగా టీచర్స్‌ను కూడా పెంచాలి, క్లాస్‌రూమ్స్ కూడా పెంచాలన్నారు. ప్రస్తుతం తక్కువ ఉన్న దగ్గర నుండి డెప్యుటేషన్ ఇచ్చి, ఎక్కువ మంది పిల్లలు ఉన్న దగ్గర క్లాసెస్ రన్ చేయడం జరుగుతున్నది. తర్వాత ప్రిపరేషన్ చేస్తున్నప్పుడు ఎస్టిమేషన్స్ ఎవరు చేస్తారని అడిగారు. విద్యాకమిటీకి సంబంధించి స్కూల్‌లోనే వాళ్ల విద్యాకమిటీ మేనేజ్‌మెంట్, కమిటీ సర్పంచ్, అక్కడ ఉన్న కార్పోరేటర్ వాళ్లందరూ అందులో ఉంటారు. వాళ్లు నిర్ణయించిన దాని ప్రకారమే ఎస్టిమేషన్స్ వేయడం జరుగుతుంది. నెక్స్ట్ అకాడమిక్ ఇయర్‌కి టీచర్స్ రిక్రూట్‌మెంట్ చేయాలని అడిగారు. ముఖ్యమంత్రి గారు కూడా చాలా తొందరగా చేయమని అన్నారు. తర్వాత టీచర్స్‌కి ప్రమోషన్ ఇవ్వాలన్నారు. తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది.

ఉర్దూ సెకండ్ మీడియంగా ఉండాలని, ఉర్దూ మీడియం డిగ్రీ కాలేజీల్లో కోర్సులను, పోస్టులను తీసేశారని అన్నారు. అది వాస్తవం కాదు. అయినా కూడా రివ్యూ చేసుకుంటాం. జూనియర్ కాలేజీల్లో జూనియర్ లెక్చరర్స్ విషయం గురించి ప్రస్తావించారు. ఉర్దూకు సంబంధించి సమస్య ఏది ఉన్నా, టీచర్స్ రిక్రూట్‌మెంట్ గాని వాటన్నింటికి ఒక మీటింగ్ పెట్టి తప్పకుండా వారిని కూడా పిలిచి అధికారులతో చర్చించడం జరుగుతుంది.

టెట్ ఎగ్జామినేషన్ గురించి అడిగారు. టెట్ ఎగ్జామినేషన్ పెట్టమని ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. యూనివర్సిటీలో రిక్రూట్‌మెంట్ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. తొందరలోనే దాని గురించి ఒక నిర్ణయం తీసుకోబోతున్నామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో ఎవరైనా చేరాలనుకుంటే, టి.సి. అవసరం లేదని ఇప్పటికే ఆదేశాలివ్వడం జరిగింది. ఎవరు వచ్చినా పాఠశాలల్లో చేర్చుకోవాలని చెప్పడం జరుగుతుంది. మరొక్కసారి కూడా ఆదేశాలివ్వడం జరుగుతుంది.

అలాగే గౌరవ శాసన సభ్యులు శ్రీ భట్టివిక్రమార్క గారు చాలా విషయాలు మాట్లాడారు. విద్యా రంగానికి అనుకున్నంత స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. టీచర్ల విషయంలో కూడా మాట్లాడారు. ఒక విద్యాశాఖకు సంబంధించిన బడ్జెట్‌నే చూడకూడదు, వెల్ఫేర్ దాంట్లో నడుస్తున్న స్కూల్స్ మరియు కాలేజీలకు సంబంధించి బడ్జెట్ అంతా కూడా విద్యాశాఖ క్రిందకే వస్తుంది. అవన్నీ కూడా దాదాపు రూ.24,000కోట్లు, రూ.25,000కోట్ల వరకు ఉంటుంది. దానితోపాటు జిల్లా పరిషత్తుకు సంబంధించిన బడ్జెట్ తీసుకున్నారని వారు మాట్లాడుతున్నారు. ఆనాడు ACDP నిధుల క్రింద ఇస్తున్నప్పుడే స్కూల్స్‌కి సంబంధించి అనేది అందులో స్పష్టంగా మెన్షన్ చేయడం జరిగింది. ఏదైనా అన్ని కూడా నోడల్‌గా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

ప్రైవేటు స్కూల్స్ గురించి మాట్లాడుతూ, ఒక కమిటీ వేయాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మొదట్లోనే తిరుపతిరావు కమిటీ వేశారు. దానికి సంబంధించి చాలా వరకు కమిటీ రిపోర్టు ఇచ్చింది. కాని కమిటీ వేసిన తర్వాత దాన్ని ఇంప్లిమెంట్ చేయాలంటే జి.ఓ. పని చేయదని కోర్టు కొట్టివేయడం జరిగింది. ఈ మధ్య ముఖ్యమంత్రి గారు ఒక సబ్‌కమిటీ వేసి, థరోగా ఎగ్జామిన్ చేసి, చర్చించి ఎక్కడెక్కడ ఏ రాష్ట్రంలో ఏ విధంగా జరుగుతుంది, ఏ విధంగా చేయగలుగుతామనేది కమిటీ ఇచ్చిన రిపోర్టుతోపాటు వేరే రాష్ట్రాలలో ఉన్న రిపోర్టును కూడా ఎగ్జామిన్ చేయమని చెప్పారు. తొందరలోనే ఆ రిపోర్టు ముఖ్యమంత్రి గారికి ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి సంబంధించి చర్చించారా అని అడిగారు. ఒకవేళ ఇంప్లిమెంట్ చేయాలనుకుంటే తప్పకుండా ఇక్కడున్న వారందరితో చర్చిస్తామని తెలియజేస్తున్నాను. బాసరకు సంబంధించి రిపోర్టు తెప్పించుకున్నాం. ఆ బాసరకు సంబంధించి ఇబ్బందేమి లేదని తెలియజేస్తున్నాను. ఈ పద్దు మీద చర్చలో పాల్గొని సలహాలు, సూచనలు ఇచ్చిన గౌరవ శాసన సభ్యులందరికీ మరొక్కసారి ధన్యవాదాలు చెబుతూ, ఈ పద్దును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జాజుల సురేందర్ :- అధ్యక్షా, మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. SMC కమిటీలు పాతవి

కొనసాగిస్తున్నారు. ఆ కమిటీ సభ్యులలో కొంతమంది పిల్లల ఎడ్యుకేషన్ పూర్తయినా, వాళ్లే కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. కొంతమంది సభ్యులు ఆయా స్కూళ్ల పరిధిలో కూడా లేరు. ఆ విషయంలో కొద్దిగా చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు(మంథని) :- అధ్యక్షా, మన ఊరు – మన బడి అనే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం. సంక్షేమం, విద్యా రంగాలకు సంబంధించి గౌరవ మంత్రి గారు, మొన్న ఆర్థికశాఖ మంత్రి గారు కూడా చెప్పారు, కొఠారీ కమిషన్ నివేదిక ఆధారంగా రూ.21,000 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. కానీ కొఠారి కమిషన్ నివేదిక ఆధారంగా మీరు ఒక ఉన్నతమైన కార్యక్రమానికి నాంది పలుకుతున్న సందర్భంలో, ఆ నివేదికలో బడ్జెటులో 30 శాతం నిధులను విద్యారంగానికి ఖర్చు పెట్టాలనే రికమెండేషన్ ఉంది. దాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ప్రధానంగా న్యూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి ఏ విధంగా దీన్ని ఇంప్లిమెంట్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు? ఎందుకంటే, ప్యాట్రన్ చేంజ్ అయింది, కరిక్యులమ్ చేంజ్ కావలసిన అంశం ఉంటుంది కనుక నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో తెలంగాణ రాష్ట్రం నుంచి మనం కూడా వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి పాత్రదారులవుతున్నామా లేదా?

మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు 90 వేల పైచిలుకు కొత్త ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించడం జరిగింది. వాటితోపాటు ప్రైమరీ స్కూల్స్‌లో 10 వేల హెడ్‌మాస్టర్ పోస్టుల గురించి ఉత్తర్వులను ఇస్తామన్నారు. కాబట్టి దాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అదే విధంగా చాలా రోజుల నుంచి ఉపాధ్యాయులు CPS విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ విషయంలో సానుకూలంగా ఆలోచన చేసి, ఒక నిర్ణయం తీసుకుంటారని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మన గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులున్నారో, దాని ప్రకారం ఒక టీచర్‌ని కేటాయింపు చేయాలని చూస్తున్నారు. అది హైస్కూల్ వరకు పరిమితం చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ప్రైమరీ, సెకండరీ పాఠశాలల్లో ఆ విధంగా కండిషన్ పెట్టకుండా క్లాస్‌లో ఒక్కరున్నా, ఇద్దరున్నా గాని ఒక క్లాస్‌రూమ్‌కి ఒక టీచర్‌ను ఇచ్చే కార్యక్రమం చేస్తే బాగుంటుంది. మీరు రేషనలైజేషన్ క్రింద చాలా మందిని తీసేశారు. ఒక క్లాసులో ఒక పిల్లవాడు ఉన్నాకూడా టీచర్లను కొనసాగించాలి, because we have to promote education Madam. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు రావడం లేదు. మీరు ఆ విధంగా ప్రమోట్ చేస్తే తప్ప విద్యావ్యాప్తి జరుగదు. మీరు కూడా చూసి ఉంటారు, మనం కూడా పేపర్లో చదివాం. జపాన్‌లో ఒక స్టూడెంట్ గురించి ట్రైన్ నడుస్తుండేది. నేను ఆ విధంగా మాట్లాడటం లేదు. ఇది జపాన్ కాదు ఇండియాలోని తెలంగాణ అని మీరు కంపేర్ చేస్తుంటారు కదా Gross Enrolment Ratio విషయం వచ్చేసరికి మేడం కంపేర్‌చేశారు కాబట్టి నేను కూడా చెబుతున్నాను.

5.50 సా. హైస్కూల్స్ వరకు మాత్రమే డైనింగ్ హాల్స్ ఇస్తామని మంత్రివర్యులు చెప్పడం జరిగింది. ప్రైమరీ, సెకండరీ పాఠశాలలు, రెండు మూడు వందల మంది విద్యార్థులున్న చోట కూడా డైనింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. Higher Education విషయానికి వస్తే, తెలంగాణ రాష్ట్రం ప్రైవేటు యూనివర్సిటీలకు పర్మిషన్ ఇచ్చింది. కాబట్టి మనము ప్రభుత్వ యూనివర్సిటీస్‌కి level playing field create చేయకుండా ఉంటే వాటిలో చదివే బడుగు, బలహీన విద్యార్థులకి ఆ విధమైన వసతులు, పూర్తిస్థాయిలో infrastructure కల్పించకుంటే వారు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో చదువుకోలేక, ప్రైవేటు విశ్వవిదాలయాలలో వెళ్లలేక ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్లు ఉండడం వల్ల చాలా మందికి చదువుకునే అవకాశం వస్తుంది. మేము గతసారి ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లు గురించి చర్చ వచ్చినప్పుడు అడిగాము, ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో కూడా రిజర్వేషన్లు కల్పించే కార్యక్రమం చేయాలని మేము కోరుతున్నాము.

సాంకేతిక విద్యా విషయానికి వస్తే ఐటీఐ కాలేజీలలో ఉన్న ట్రేడ్స్‌లను దాదాపు నలభై యా, భై సంవత్సరాల నుంచి ఉన్న ట్రేడ్స్‌లనే కొనసాగిస్తున్నారు. Curriculum decide చేసేది విశ్వవిద్యాలయాల పరంగా ఇక్కడున్న Technical Educationకి సంబంధించిన వారు Curriculum ను మనం market driven industry orient చేయకుండ ఉంటే చాలా మంది ITI చదువుకున్న వారికి ఉద్యోగావకాశాలు రాకుండ పోతున్నాయి. Redundant అయిపోతున్నారు. So, we have to reframe. దాని విషయంలో ఆలోచన చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు సురేందర్‌గారు విద్యాకమిటీ ఛైర్మన్ల గురించి అడిగారు. దాదాపు ఉన్నారని భావిస్తున్నాము. కొత్తగా ఎన్నికలు జరపకుండా పాతవారిని కొనసాగించడం జరిగింది. అస్సలు లేని దగ్గర ఏం చేయాలనే విషయం గురించి సభ్యులకు ఫీడ్‌బ్యాక్ ఇస్తాను, డిసైడ్ చేసుకోవచ్చు.

గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబుగారు చాలా విషయాలు అడిగారు, డైనింగ్‌హాల్ ప్రైమరీ పాఠశాలలో కూడా ఇస్తే బాగుంటుందని చెప్పారు. తప్పకుండా పరిశీలిస్తాము. హెచ్‌యంల గురించి గత సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని తప్పకుండా ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది. తరువాత యూనివర్సిటీలలో infrastructure గురించి చెప్పారు. దానిని కూడా తీసుకోవడం జరుగుతుంది. National Education Policy గురించి మాట్లాడారు, తప్పకుండా పరిశీలించడం జరుగుతోంది. ఇప్పటికే యూనివర్సిటీలకు బడ్జెట్ కేటాయించి ఉన్నాము. ITIలో curriculum గురించి చెప్పినారు, తప్పకుండా మీరు ఇచ్చిన సలహాను తీసుకోవడం జరుగుతుంది. మా ఛైర్మన్‌గారు కూడా ఇక్కడే ఉన్నారు, తప్పకుండా డిస్కషన్ చేసి అవసరమున్న curriculumను తప్పకుండా introduce చేయడం జరుగుతుంది.

MR. DEPUTY SPEAKER :- I request the Minister for Sports & Youth Services to give reply to the Demands for Grants of Sports & Youth Services and also the Demands for Grants of Tourism, Arts and Culture.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్(మహబూబ్‌నగర్) :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత క్రీడలకు, క్రీడాకారులకు కోచ్‌లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని గౌరవ ముఖమంత్రిగారు అనేక రకాలుగా ప్రోత్సాహం అందించడానికి గత ఏడు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. గతంలో గ్రామీణ ప్రాంతాలలో క్రీడా వసతులు, మౌలిక సదుపాయాలు, స్టేడియాలు ఉండేవి కావు. ఈ బడ్జెట్‌లో గతంలో మిగిలిపోయిన స్టేడియంలు కావచ్చు, కొత్త స్టేడియాలు కావచ్చు, క్రీడా ప్రోత్సాహకాలు తగిన రీతిలో ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక రకాల సంస్కరణలు చేపట్టడం జరిగింది. ఒక క్రీడా పాలసీని తీసుకురావాలని ఆ క్రీడాపాలసీ ద్వారా ఈదేశంలోనే అత్యున్నతమైన పాలసీని రూపొందించాలని గౌరవ ఐటీ శాఖామాత్యులను, గౌరవ విద్యాశాఖామంత్రిగారిని, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారితో కూడిన కమిటీ వేసి, కమిటీ అధ్యయనం చేసి ఒక పాలసీని రూపొందించడానికి అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నాము. అదేవిధంగా ప్రతీ నియోజకవర్గంలో స్టేడియాన్ని నిర్మించి దానికి తగిన వసతిని ఏర్పాటు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో స్టేడియాన్ని నిర్మించడానికి కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. చాలా నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాలను మొదలు పెట్టడం జరిగింది. ఇప్పటికే దాదాపు 45 స్టేడియాలు వివిధ దశలలో ఉన్నాయి, మిగతావాటికి కూడా మేము భూములు అలాట్ చేస్తున్నాము. తెలంగాణలో అనేక మంది ఒలింపియన్లు ఉన్నారు. యూసుఫ్‌ఖాన్, జుల్‌ఫేకర్ అలివుద్దీన్ల్, హకీమ్‌గారు, ట్రిపుల్ ఒలింపియన్ ముఖేష్‌గారు, క్రికెటర్లు శివలాల్ యాదవ్, అజారుద్దీన్, లక్ష్మణ్, వెంకటపతిరాజు ఇలా ఎంతోమంది క్రీడాకారులున్నారు, వారందరూ ప్రభుత్వం నుంచి సహకారం లేకపోయినా స్వతంత్రంగా ఎదిగిన వారు. షూటింగ్‌లో గగన్ నారాయణన్, ఇషాసింగ్, పి.వి.సింధు, సానియామిర్జా, మిథాలి రాజ్, బుద్ధ అరుణారెడ్డి ఎంతో మంది క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు కనుక, వారికి తగిన

ప్రోత్సాహం ఇవ్వాలని నేషనల్, ఇంటర్నేషనల్ గేమ్‌లు ఆడేటటువంటి వారికి కూడా అన్ని రకాల సహాయ సహకారాలు ఇవ్వాలని గతంలోనే వారికి నగదు ప్రోత్సాహకాలు కూడా పెంచడం జరిగింది. గతంలో నామమాత్రంగా ఒలింపిక్‌లో బంగారు పతకం వస్తే ఇరవై లక్షలు, రజత పతకం వస్తే 16 లక్షలు, కాంస్యం వస్తే 10 లక్షల రూపాయల చొప్పున ఉంటే, ఇరవై లక్షలు ఉన్నదానిని 2కోట్లకు, 16 లక్షలను కోటి రూపాయలకు, 10 లక్షల రూపాయలను యాభై లక్షలకు పెంచడం జరిగింది. ఏసియన్, నేషనల్, కామన్‌వెల్త్ గేమ్స్‌లకు నగదు ప్రోత్సాహకాలు ఇస్తున్నాము. అంతేకాకుండా గొప్పగా రాణించిన క్రీడాకారులకు కూడా అకాడమీ ఏర్పాటు చేసి దానిని వారు నిర్వహించుకునేటట్లుగా వారికి ల్యాండ్ ఎలాట్మెంట్, అకాడమీకి డబ్బు, అనేక రకాల సదుపాయలను మనం కల్పించడం జరిగింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పేద ప్రజల సంక్షేమం గురించి, వ్యవసాయం గురించి, కరెంటు గురించి, ఆసరా పథకం గురించి, స్కూల్ ఎడ్యుకేషన్ గురించి, మధ్యాహ్న భోజన పథకం, కళ్యాణలక్ష్మి లాంటి గొప్ప గొప్ప పథకాలపై గత అయిదు సంవత్సరాలుగా దృష్టి పెట్టడం జరిగింది. కరోనా పోయి తెలంగాణ ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది కనుక, భవిష్యత్తులో మంచి క్రీడాకారులను తయారు చేయాలి, 130 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఎక్కడ ఒలింపిక్స్ ఆడినా కూడా ఒకటి రెండు పతకాలతో సరిపెట్టుకుంటున్నారు, క్రీడాకారులను తయారు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఆలోచనతో వచ్చే బడ్జెట్‌లో ఒక క్రీడాపాలసీని చేయాలని ఖచ్చితంగా క్రీడలకు, టూరిజానికి అభివృద్ధి చేద్దామని ముఖ్యమంత్రిగారు దానిపై దృష్టిపెట్టి క్రీడా పాలసీని కూడా రూపొందిస్తున్నాము.

6.00 సా. క్రీడా పాలసీలో అర్జున్ అవార్డు గ్రహీతలను, ఒలింపియన్‌ల వంటి రకరకాల క్రీడలలో ప్రావీణ్యం ఉన్న వాళ్లతో మీటింగు ఏర్పాటు చేసుకొని వారిని బాగు చేయాలనే ఆలోచన చేయడం జరుగుతున్నది. గతంలో కూడా క్రీడల పట్ల భారత ప్రభుత్వం నుంచి గొప్ప సహకారం లేదు. క్రీడల పట్ల ఒక పెద్ద పాలసీ లేదు. ఏ రాష్ట్రంలోనైతే క్రీడలు అభివృద్ధి జరుగుతున్నాయో ఆ రాష్ట్ర క్రీడాకారులకు కూడా ప్రోత్సాహకాలు ఇచ్చే ఆనవాయితీ చాలా సంవత్సరాలుగా జరుగుతున్నది. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వాన్ని మన రాష్ట్రం నుంచి ఎన్నో అడిగినప్పటికీ వారి నుంచి పెద్దగా సమాధానం రాకపోయినా రాష్ట్రంలో అనేక రకాల స్టేడియాలను, హాస్టళ్లను నిర్వహణ చేస్తూ ముందుకు తీసుకెళ్లడం జరుగుతున్నది.

క్రీడలకు సంబంధించి మన రాష్ట్రానికి రావలసిన వాటాలో కూడా చిన్న చూపు చూడటం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం క్రీడల నిర్వహణ గురించి రాష్ట్రాలకు కొన్ని నిధులు ఇవ్వాలి. కానీ మనం అడిగిన దాంట్లో కూడా నామ మాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకోవడం జరుగుతున్నది. దీనిపైన మన గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అతి కొద్ది రోజుల్లోనే మనకున్న పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుతోబాటు ఇంకొక రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటే ఆ తరువాత క్రమంలో రాష్ట్రానికి వచ్చే సంపదను క్రీడలు ఇతరత్రా వాటికి ఉపయోగించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పడం జరిగినందున వారి కోరిక మేరకు వాటన్నింటిని తయారు చేస్తున్నాం. నూతన పాలసీ ద్వారా భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రం నుంచే దేశానికి నాయకత్వం వహించేటట్లు క్రీడాకారులను తయారుచేసే బాధ్యత ఇవ్వాలని గౌరవ ఐ.టి శాఖ మంత్రిగారు కూడా ఐ.టి కంపెనీలు కావచ్చు, ఇండస్ట్రియల్ పాలసీలో ఇండస్ట్రీలు కావచ్చు, సిఎస్ఆర్ ఫండ్స్ కింద కొత్త అకాడమీలను ఏర్పాటుచేసి కొత్త, కొత్త క్రీడల నిర్వహణకు కూడా మనం ప్రయత్నం చేద్దామని ఆ క్రీడల నిర్వహణ బాధ్యతను కూడా ఆ కంపెనీలకు మనం చెబుదామని వారు చెప్పడం జరిగింది. కాబట్టి ఖచ్చితంగా అలాంటి కార్యక్రమాలపై దృష్టి పెట్టడం జరుగుతున్నది.

క్రీడాకారులకు సంబంధించి ఎంతో మంది కోచ్‌లు ఉన్నారు. ఈ కోచ్‌ల విషయంలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్న సభలో ప్రకటించిన ఉద్యోగ నియామకాలలో కూడా కొత్తగా కోచ్‌లను నియమించడానికి కూడా క్రీడాశాఖకు సంబంధించి కొన్ని పోస్టులను ఇవ్వడం జరిగింది, భవిష్యత్తులో కూడా ఇస్తాము. హకీంపేటలో ఉన్న

స్పోర్ట్స్ స్కూల్‌ను కూడా పునరుద్ధరణ చేసున్నాము. అక్కడ 13 కోట్ల రూపాయలతో వెయిట్ లిఫ్టింగ్, ఫెన్సింగ్, రోయింగ్ అనే క్రీడలను అన్ని జిల్లాలలో క్రీడా పాలసీ ద్వారా అన్ని కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా స్పోర్ట్స్ స్కూళ్లను కూడా పెంచాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది. గతంలో అకాడమీలు కేవలం హైదరాబాదుకే పరిమితమయ్యేవి. ఒక్కొక్క స్పోర్ట్స్ అకాడమీని ఒక్కొక్క జిల్లాకు అప్పజెప్పి ఆయా జిల్లాలలో ఆ స్పోర్ట్స్‌ను అభివృద్ధి చేస్తున్నాము. ఇప్పటికే గజ్వేల్, మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, మెదక్ జిల్లాలలో స్టేడియాలతోబాటు మంచి క్రీడా పాలసీకి సంబంధించినవన్నీ తయారు చేస్తున్నాము. క్రీడా మైదానాలను కూడా అభివృద్ధి చేస్తున్నాము. క్రీడా పాలసీ ద్వారా జాతీయ స్థాయిలో క్రీడాకారులను ఇక్కడికి రప్పించి నేషనల్ గేమ్స్, ఇంటర్నేషనల్ గేమ్స్ ఇక్కడ ఆడించాలనే ఉద్దేశంతో తెలంగాణలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఒలింపియన్‌లతో సమావేశాన్ని ఏర్పాటుచేసి ఒలింపిక్ అసోసియేషన్ వాళ్లతో కూడా మాట్లాడి భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ఒక సి.ఎం కప్‌ను కూడా ఏర్పాటుచేసి గ్రామీణ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు, జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడాకారులను, క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయాలనే నెపంతో వాటికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము.

హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉండే ఉప్పల్ స్టేడియం ప్రభుత్వ భూమిలో ఉన్నది. ఈ ప్రభుత్వ భూమిలో ఆ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసుకొని వారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఇందాక గౌరవసభ్యులు సభ దృష్టికి తేవడం జరిగింది. ఖచ్చితంగా దానికి మేం వివరణనిస్తాము. మనం ఇచ్చిన క్రీడా ప్రాంగణంలో మనం ఎలా వాడుకోవాలి, వాళ్లు నుపుకుంటుంటే ఎలాంటి నిబంధనలు పెట్టాలనే దాని మీద దృష్టిపెట్టి దానికొక కమిటీ వేసి వాటన్నింటిని సెట్ చేస్తాము. నిజమైనటువంటి క్రీడాకారులను గ్రామీణ స్థాయి నుంచే తయారు చేయాలనే ఉద్దేశంతో పాఠశాల విద్య నుంచే పాఠశాలలో ఉండే పిఇటిల ద్వారా క్రీడా శాఖను, విద్యా శాఖను టయప్ చేసుకొని క్రీడాకారులను తయారు చేసుకునే విధంగా ముందుకు పోవాలని విద్యాశాఖ మంత్రిగారితో కూడా మేం సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దానికి కూడా మేం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము.

ప్రతి గ్రామంలో ఉండే పాఠశాలకు ప్రభుత్వ భూములు ఉన్నట్లైతే అలాంటి పాఠశాలలకు క్రీడా ప్రాంగణమిచ్చి దానిని కూడా అభివృద్ధి చేయాలని దానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. ప్రతి గ్రామంలో ఏదో కొంత ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, గ్రామానికి దూరమైనా పరవాలేదు కానీ అక్కడ క్రీడా మైదానాన్ని తయారుచేసి గ్రామీణ స్థాయి నుంచే అక్కడ ఉండే పిఇటిలతో మండల స్థాయిలో క్రీడాకారులకు వివిధ రకాల క్రీడలను ఏర్పాటుచేసి వాళ్లను నేషనల్ గేమ్స్, ఒలింపిక్ గేమ్స్‌కి వెళ్లేటట్లుగా ప్రోత్సాహం ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఈటెలు విసిరేవాళ్లు, హైదరాబాదులో రెజ్లింగ్ చేసేవాళ్లు ఉన్నారు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో రకమైన క్రీడాకారులు ఉన్నారు. హైదరాబాదు నగరం రెజ్లింగ్‌కు బాగా ప్రసిద్ధి గాంచింది. గతంలో పాత బస్తీలోని ప్రతి ఏరియాలో కుస్తీ పోటీలు జరిగేవి. కుస్తీ పహిల్వాన్‌లు ఉండేవారు. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత అలాంటి వ్యవస్థను ప్రోత్సహించకుండా ఆ క్రీడనే భూతద్దంలో పెట్టి చూసి ఆ క్రీడాకారులను కూడా ఒక రకమైన వేధింపులకు గురిచేసి ఒక గొప్ప క్రీడను అణచివేసిన పరిస్థితి మనందరం చూశాం. హైదరాబాదులోని పాతబస్తీకి చెందిన రెజ్లింగ్ క్రీడాకారుల గురించి కూడా మేం మాట్లాడటం జరిగింది. ఖచ్చితంగా పాతబస్తీ లాంటి ప్రాంతంలో పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి అక్కడ కూడా స్టేడియాలను ఏర్పాటుచేసి అన్ని రకాల క్రీడాకారులను ప్రోత్సహించి వాళ్లను ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో చేస్తున్నాము. కాబట్టి భవిష్యత్తులో క్రీడలకు సరైన ప్రాధాన్యత ఉంటుంది. ప్రతి నియోజకవర్గంలో ఖచ్చితంగా స్టేడియాలను ఏర్పాటు చేస్తాము. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించుకోవడం జరిగింది. ఖచ్చితంగా ఆ నిధుల ద్వారా ఆ స్టేడియాలన్నింటిని పూర్తి చేసుకొని ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయనేది కలెక్టర్ల ద్వారా తెలుసుకొని ఎక్కడైతే వివాదాస్పద స్థలాలు ఉన్నాయో అలాంటి వాటిని మార్చి కొత్త

స్థలాలను కేటాయించి ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియాన్ని ఏర్పాటు చేస్తాము.

అదే విధంగా యూత్ సర్వీసెస్‌కు సంబంధించి సెట్విన్ అనగానే మనకు బస్సులే గుర్తుకొస్తాయి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత సెట్విన్ అనే సంస్థను బలోపేతం చేసి ఒక్క హైదరాబాదుకే పరిమితం కాకుండా జిల్లాలకు కూడా పోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అనేక రకాలుగా ట్రేడ్స్ ఉన్నటువంటి, 60 రకాల కోర్సులున్నటువంటి ఈ సెట్విన్‌ను గ్రామీణ ప్రాంతాలకు, జిల్లా కేంద్రాలకు కూడా పోవాలనే ఉద్దేశంతో కామారెడ్డి, డిచ్‌పల్లి, సిద్దిపేట, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, నారాయణ్‌పేట్‌తోపాటు మిగతా జిల్లాల్లో కూడా ఈ సెట్విన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా నిరుద్యోగ యువకులకు శిక్షణను ఇచ్చి దానిద్వారా ప్రైవేట్‌లో కూడా ఉద్యోగ అవకాశాలు కలిగేట్లు చేయాలని చూస్తున్నాం.

6.10 సా. అధ్యక్షా, అయితే చాలామంది దుబాయ్‌కి వెళ్లి ఉద్యోగాలు చేస్తుంటారు. అప్పుడు వారు మామూలుగా నెలకు రూ.20,000/-ల చొప్పున పని చేస్తుంటారు. కానీ, ఈ సెట్విన్ సర్టిఫికెట్ ఉండడం వల్ల వారికి యాభై నుండి అరవై, డెబ్బై వేల వరకు కూడా వేతనాలు వస్తుంటాయి. ఒక డిప్లొమా కోర్సు లాగా దీనికి గుర్తింపు ఉంది. కనుక, ఈ సెట్విన్‌ను హైదరాబాద్-సికింద్రాబాద్ ట్విన్ సిటీస్‌లోనే కాకుండా రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో ఈ సెట్విన్ సంస్థలను ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. వారికి ఆన్‌లైన్ ద్వారా కూడా శిక్షణను ఇవ్వాలని 2డి, 3డి యానిమేషన్స్‌తో వాటిని తయారు చేయడం జరిగింది. ఇప్పటికే మా అధికారులు 40 కోర్సులకు గాను పోర్టల్ ద్వారా శిక్షణను ఇచ్చేందుకు సమాయత్తమవుతున్నారు.

జంట నగరాల్లో నడుస్తున్నటువంటి పాత సెట్విన్ బస్సులు మూలకు పడ్డాయి. కనుక, వాటి స్థానంలో ఇంకా కొన్ని బస్సులను కొనుగోలు చేసి వాటిని, ఎలక్ట్రిక్ బస్సులను కూడా తీసుకురావాలనే ఆలోచన ఉంది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు రవాణా శాఖామాత్యుల గారికి కూడా తెలియజేయడం జరిగింది. ఒకవేళ సెట్విన్ బస్సులు గనుక విజయవంతమైతే, మిగతా ప్రాంతాల్లో కూడా విస్తరించడానికి ప్రయత్నం చేయాలని ఆలోచిస్తున్నాం. న్యాక్((NAC) ఎలాగైతే శిక్షణ మాదిరిగానే, ఈ సెట్విన్ ద్వారా కూడా ప్రతి నియోజకవర్గానికి ఈ శిక్షణను విస్తరించాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది. అదేవిధంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఇతర దేశాల్లో ఏ రకంగానైతే శిక్షణా కార్యక్రమాలు ఇస్తున్నారో, వాటిపై కూడా అధ్యయనం చేసి అన్నింటికంటే భిన్నంగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని చూస్తున్నాం.

అధ్యక్షా, పర్యాటక సంస్థ, పురావస్తు శాఖ అనేడిది ఒక అద్భుతమైన శాఖ. అలాగే తెలంగాణ రాష్ట్రం ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతం. తెలంగాణ ప్రాంతంలో నదులు, అడవులు, పురాతన దేవాలయాలు వందల, వేల సంవత్సరాల చరిత్ర గలవి ఉన్నాయి. మన తెలంగాణ ప్రాంతం ఒకప్పుడు దేశంగా ఉన్నటువంటి ప్రాంతం ఇది. ఒకప్పుడు ప్రపంచంలోనే సంపన్నులు ఉన్నటువంటి దేశం ఇది. చార్మినార్ దగ్గర వజ్ర, వైడూర్యాలు రోడ్లమీద పెట్టి అమ్ముకొనేవారు. ప్రపంచంలోనే అత్యంత ధనిక రాజు ఎవరని అంటే, హైదరాబాద్ నిజాం రాజు అనేటువంటి పేరు ఉంది. ఇక్కడి బిర్యాని గానీ, మాటలు గానీ, కల్చర్ గానీ అన్నీ కూడా ఒక ప్రత్యేకత. కానీ, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చారిత్రాత్మకమైన కట్టడాలు గానీ, మన సంస్కృతి - సంప్రదాయాలు గానీ వీటన్నింటినీ కూడా ప్రపంచంలో ఎక్కడా కూడా తెలిసే విధంగా చేయలేదు. వాటన్నింటినీ కప్పిపుచ్చడం జరిగింది. మన చరిత్రను తెలియజేయనందుకు మనం ఎంత నష్టపోయామంటే, ఆగ్రాలో మనం తాజ్‌మహల్‌ను చూస్తాం. ఆగ్రా మొత్తం ఒక తాజ్‌మహల్ మీదనే బ్రతుకుతుంది. అక్కడి ఉద్యోగాలు, అక్కడి హోటళ్లు, ఆ సిటీ మొత్తం కూడా పర్యాటక ప్రాంతంగానే బ్రతికిపోతుంది. అది ఎప్పుడో కట్టబడిన నిర్మాణం. అలాంటి చరిత్ర గల కట్టడాలు మనదగ్గర ఎన్నో ఉన్నాయి. చార్మినార్ కావచ్చు, గోల్కొండ ఫోర్ట్ కావచ్చు, రామప్ప దేవాలయం కావచ్చు ఇలా అనేకం ఉన్నాయి.

అధ్యక్షా, ఎవరైనా విదేశస్తులు ఏ ప్రాంతంలో పర్యటించాలనుకున్నా, ఆయా ప్రాంతాల విశిష్టతలు ఏమేమున్నాయని World Heritage Mapలో చూసుకొని వస్తారు. ఈదేశానికి రాకముందు కూడా భారతదేశానికి వెళ్తున్నాం, అక్కడ పర్యాటక ప్రాంతాలు ఏమున్నాయని చూస్తారు. కానీ, మన తెలంగాణలో పర్యాటక ప్రాంతాలు ఏమున్నాయని తెలుసుకొనేందుకు గతంలో ఏ ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదు. ఒకవేళ ప్రయత్నం చేసినా, నామ మాత్రంగానే ప్రయత్నం చేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొట్టమొదటగా ఇంతవంచి రామప్ప దేవాలయానికి ఒక గుర్తింపు తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించడం జరిగింది. వారి సలహా మేరకు అక్కడున్నటువంటి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వారి సహకారంతో మా డిపార్ట్‌మెంట్ అధికారులంతా కలిసి ఆరోజు బిడ్డింగ్‌లో పాల్గొనడం జరిగింది. అంతకృషిచేస్తే మన రామప్ప దేవాలయం ఈరోజు world heritage map లో రావడం జరిగింది. ఇది ఒక 30, 40 సంవత్సరాల క్రితం గనుక వచ్చి ఉంటే, తెలంగాణలో ఇటువంటివి ఒక 10 world heritage map లో ఉండేటివి. దాని మూలానా విదేశస్తులు మొత్తం కూడా తెలంగాణకు వచ్చేవారు. దాంతో తెలంగాణ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేది. రామప్ప దేవాలయం మాదిరిగా చార్మినార్, కుతుబ్‌షా టూంబ్స్ world heritage map లో వచ్చేవి. అయినప్పటికీ, వీటన్నింటినీ ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో తీసుకువచ్చేందుకు మేము ప్రయత్నం చేస్తాం. రామప్ప దేవాలయానికి ప్రపంచ గుర్తింపు రాగానే ఇంత అద్భుతమైన కళాఖండాలు, శిల్పాలు, ఇంత చరిత్రగల దేవాలయం ఉందా అని ఆశ్చర్యపోయారు. Best tourism villageకి 75 గ్రామాలు పోటీపడగా మన పోచంపల్లి గ్రామానికి బెస్ట్ పర్యాటక గ్రామంగా పేరు వచ్చింది. ఈ రెండు ప్రాంతాలను ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, ఆయా జిల్లా మంత్రులు మా అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశమవుతూ చర్చిస్తూనే ఉన్నారు.

మన దగ్గర ఉన్నటువంటి ముత్యాల ధార అనే జలపాతం భారతదేశంలోనే రెండవ స్థానంలో ఉంది. ఈ విషయం మనలో చాలా మందికి తెలియదు. దట్టమైన అటవీ ప్రాంతాల్లో అనేకమైన అద్భుతమైన కళాఖండాలు ఉన్నాయన్న విషయం ఎవ్వరికీ సరిగ్గా తెలియదు. మహబూబ్‌నగర్, నల్గొండ, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ఇలా అనేక ప్రాంతాల్లో ప్రతి జిల్లాలో అనేకమైన అద్భుతమైన పర్యాటక ప్రాంతాలున్నాయి. కానీ, గతంలోని పాలకులు ఈ ప్రాంతాలకు కనీసం దేశ వ్యాప్తంగా కూడా ప్రచారం కల్పించలేదు. పుష్కరాలు వచ్చినప్పుడు కూడా ఏర్పాట్లన్ని ఇక్కడ మన ప్రాంతంలో ఉండేటివి కావు, అన్నీ ఆంధ్రా ప్రాంతంలోనె ఉండేటివి. ఇక్కడ ఉన్నటువంటి దేవాలయాలకు గానీ, పర్యాటక ప్రాంతాలకు గానీ గుర్తింపు వచ్చే విధంగా ప్రయత్నం చేయకపోవడం మూలానా మన ప్రాంతంలో ఉన్నటువంటి గొప్ప చరిత్ర గల ప్రాంతాలను మనం చెప్పుకోలేకపోయాం.

కానీ, ఇప్పుడిప్పుడే తెలంగాణ వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అనేక స్థాయిల్లో మన పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ముందుకు తీసుకుపోతున్నాం. Tourism Policy ని తయారు చేయండని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలివ్వడం జరిగింది. వారి కోరిక మేరకు దానిని కూడా తయారు చేస్తున్నాం. తెలంగాణ ఏర్పడిన తరువాత రూ.268.37 కోట్లతో తెలంగాణలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడం జరిగింది. సోమశిల, సింగూర్, ఉమా మహేశ్వరం, మన్ననూర్, ఈగలపెంట, అక్కమహాదేవ గుహలు (ఎంతో ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలు గల వివిధ ప్రాంతాల ఫోటోలను ప్రదర్శించడం జరిగింది). వీటిలో ఎక్కడ పర్యటించాలనుకున్నా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే కనీసం ఒక మాసం వెయిటింగ్ లిస్ట్ వస్తుంది. ఇంకా బొగత జలపాతం గానీ, తాడ్వాయి కావచ్చు, గట్టమ్మ కావచ్చు ఇలా అనేక రకాలైనవి వందల ఏండ్ల చరిత్ర కలిగినటువంటివి అనేకం ఉన్నాయి. సమ్మక్క-సారలమ్మ జాతరకి ప్రతి సంవత్సరం

దాదాపు రూ.75కోట్ల నుండి రూ.100కోట్ల వరకు ఖర్చు చేసి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది.

6.20 సా. రెండువేల సంవత్సరాల చరిత్ర ఉన్న ఆ గుడి దగ్గర ఒక పర్మినెంటు హోటల్ కూడా లేదు. జాతర అయిపోయిన తరువాత మళ్ళీ ఎవరైనా పోవాలంటే ఆ అడవిలో పోయే పరిస్థితి కూడా లేదు. కానీ ఈ రోజు అట్లా లేదు. ఒక మంచి పర్యాటక ప్రాంతంగా, ఆధ్యాత్మికక్షేత్రంగా, ఒక్క గిరిజనులకే కాదు దైవం అందరికీ దైవమే కాబట్టి పర్యాటకులందరూ సందర్శించే విధంగా గొప్ప ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే గట్టమ్మ, లక్నవరం, మేడారం, తాడ్వాయి ఈ ప్రాంతాలన్నిటినీ రూ.79 కోట్లతో అభివృద్ధి చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.

హైద్రాబాదు జిల్లాలో రూ.96.90 కోట్లతో కుతుబ్‌షాహీ టూంబ్స్, రేమండ్ సమాధి, హయత్‌భక్షీ, పైగా సమాధులను మరమ్మత్తులు చేస్తున్నారు. 50 శాతం పనులు పూర్తి అయ్యాయి. మిగతా పనులు కూడా జరుగుతున్నాయి. Eco Circuit, Tribal Circuit, Hyderabad heritage Circuit, ఇలా రకరకాలుగా చేస్తున్నాము. జోగులాంబ ఆలయం దగ్గర రూ.36.73 కోట్లతో పనులు జరుగుతున్నాయి. మన్యంకొండ, భద్రాచలం, రామప్పలాంటి దేవాలయాల అభివృద్ధికి కూడా ప్రత్యేకంగా నిధులను కేటాయించాలనే ప్రతిపాదనలు తయారుచేస్తున్నారు.

ప్రతీ నియోజకవర్గంలో, ప్రతి ఊరిలో మినీ ట్యాంక్‌బండ్ ఏర్పాటు చేసి దానిని మంచి టూరిజం స్పాట్‌గా చేయాలనే ఆలోచనలో ఉన్నాము. శిల్పారామాలు హైద్రాబాదుకే పరిమితం కాకుండా అక్కడక్కడా ఏర్పాటు చేయడం జరిగింది. ఉప్పల్‌లో కూడా ఏర్పాటు చేశారు. సిద్దిపేట, మహబూబ్‌నగర్‌లలో శిల్పారామాల పనులు జరుగుతున్నాయి. డిమాండును బట్టి ఇతర ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేస్తాము. కోయిల్‌సాగర్, జూరాల ప్రాంతాలలో కూడా ఇలాంటి కార్యక్రమాలను చేయాలనే ప్రతిపాదనలు తయారుచేశాము. జూరాలలో 15 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి 15కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. వగంగల్ కాళోజీ కళాక్షేత్రం దగ్గర రూ.50 కోట్లతో పనులు జరుగుతున్నాయి. కొత్తగూడెం, భద్రాచలం, కిన్నెరసాని, హన్మకొండ, వంగరలో కూడా పి.వి.జ్ఞానవేదికద్వారా 11 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. ఆసీఫాబాద్ హరిత హోటల్, కోటిలింగాలలో ఉన్న ఎమినిటీస్‌ని కూడా అభివృద్ధి చేస్తున్నాము.

ఎక్కడెక్కడైతే టూరిజం ప్రాంతాలు ఉంటాయో అక్కడ ఒక హరిత హోటల్‌ని కూడా ఏర్పాటు చేసి వాటి నిర్వహణను ప్రైవేటు వారికి అప్పగించావు. పర్యాటకులకు అందుబాటులో ఉండే రేట్లతో వసతులను అభివృద్ధి చేయాలనే దిశగా ప్రణాళిక చేస్తున్నాము. దానికి సంబంధించిన భూకేటాయింపుల గురించి జిల్లాల కలెక్టర్లకు లెటరు రాయడం కూడా జరిగింది.

గోల్కొండకోట, కుతుబ్‌షాహీ సమాధుల మధ్య golf court ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతావుంది. గోల్కొండ కోటలో మ్యూజికల్ ఫౌంటైన్, సౌండ్ అండ్ లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేయడానికి కావలసిన అనుమతి కొరకు మేము ఏ.ఎస్.ఐ సంస్థను కోరడం జరిగింది. మేమే స్వయంగా ఢిల్లీ వెళ్ళి అధికారులతో చర్చించావు. తొందరలోనే వాటికి సంబంధించిన పనులను పూర్తి చేస్తాము.

నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ దగ్గర బుద్ధవనం, బుద్ధుడుకి మరొక పేరు అయిన నాగార్జునుడు నివసించిన కొండ అది. కొన్ని వందల సంవత్సరాల క్రితమే అక్కడ బుద్ధుని యూనివర్సిటీ ఉండేది. ఏసియాలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అక్కడ ఉండేదని చరిత్ర ఉంది. కాలక్రమేణ అది భూస్థాపితం అయిపోయింది. చరిత్ర మిగిలిపోయింది. దాన్ని మళ్ళీ వెనక్కి తీయాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు బుద్ధవనాన్ని అక్కడ ఏర్పాటు చేస్తున్నాము. బుద్ధునికి సంబంధించిన అన్ని వివరాలు, ఆయన చరిత్ర

అంతా కళ్ళకు కనిపించేటట్టు ఈ బుద్ధవనంలో ఏర్పాటు చేయడం జరిగింది. మల్లేపల్లి లక్ష్మయ్య గారి ఆధ్వర్యంలో, అక్కడ ఉన్నటువంటి టూరిజం అధికారుల సహకారంతో తొందరలోనే ఒక మంచి పర్యాటక ప్రాంతం తయారవుతుంది. దానిపక్కనే దాదాపు 40, 50 ఎకరాలలో చాకలిగుట్ట అని ఒక ఐల్యాండ్ ఉంది. దాన్ని కూడా బ్రహ్మాండంగా తీర్చిదిద్దాలని అక్కడ వున్న మా ఎం.ఎల్.ఎగారు కోరడం జరిగింది. ఈ విషయమై మంత్రిగారితో మాట్లాడి మా అధికారులను అక్కడకు పంపించాము. అద్భుతంగా అక్కడ ఐల్యాండును తయారుచేయడానికి ప్రణాళికలు చేస్తున్నాము. నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు, సోమశిల నుంచి శ్రీశైలం వరకు బోటింగ్ ఏర్పాటు చేశాము. కరోనా పరిస్థితుల వల్ల కొన్ని అవాంతర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఖచ్చితంగా దానిని ముందుకు తీసుకుపోతాము.

మలేషియా, సింగపూర్ లాంటి చిన్న దేశాలు పర్యాటక రంగంలో చాలా అభివృద్ధి చెందాయి. ఆ దేశాలు టూరిజం మీదనే బ్రతుకుతున్నాయి. మన తెలంగాణాకు ఇంత అద్భుతమైన చరిత్ర ఉన్నా కూడా పర్యాటక రంగం అభివృద్ధి చెందలేదు. ఇప్పుడిప్పుడే తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టి వీటన్నిటినీ ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నావము. మల్లన్న సాగర్‌తోపాటూ కాళేశ్వరం రిజర్వాయర్ దగ్గర ఉన్నటువంటి అనేక ప్రాంతాలను కూడా గొప్ప పర్యాటక ప్రాంతాలుగా చేయడానికి 1500 కోట్ల రూపాయలను విడుదల చేస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు.

కోయిల్‌సాగర్, కరివెన రిజర్వాయర్, ఉద్దండపూర్ రిజర్వాయర్ హైదరాబాదు నగరానికి దగ్గరలో ఉన్నాయి కాబట్టి వాటిని అభివృద్ధి చేయడానికి ఒక కన్సల్టెన్సీకి ఇచ్చాము. తెలంగాణలో ఉన్న ప్రతి జిల్లాలో రిజర్వాయర్లు వస్తాయి. ఇతర రాష్ట్రాలనుంచి కూడా సందర్శకులు, పర్యాటకులు వచ్చే విధంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు రూ.1500 కోట్లను విడుదల చేయడం జరిగింది.

హైదరాబాదులో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. 400 సంవత్సరాల తరువాత ఈ దేశంలోనే మొట్టమొదటి సారిగా 1400 కోట్ల రూపాయలతో యాదాద్రి ఆలయాన్ని పునఃనిర్మించిన ఘనత మన ప్రభుత్వానిది, గౌరవ ముఖ్యమంత్రిగారిది అధ్యక్షా. 400 సంవత్సరాల తరువాత అలాంటి కట్టడం ఈరోజు జరుగుతావుంది. అక్కడ ఒక రిజర్వాయర్‌కోసం 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించడం జరిగింది. మా అధికారులందరూ దానికి సంబంధించిన ప్రణాళికలను తయారుచేస్తున్నారు. అవన్నీ International standards లో చేయాలనే దిశగా ప్రణాళికలను చేస్తున్నాము.

ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క పర్యాటక కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నాము. బుద్ధవనం, సర్దార్ సర్వాయి పాపన్న కోట.. ఇవి ఒక గొప్ప చరిత్ర గల కోటలు. బహుజన నాయకుడైన ఆయన పరిపాలించిన కోటలను, ఆయన పరిపాలించిన ప్రాంతాలు చరిత్రగలవి. ఆయన పరిపాలించిన ప్రాంతంలో దాదాపు 300 ఎకరాలు గతంలో గ్రానైట్ కంపెనీ లీజులో ఉండేవి. ఇటువంటి చరిత్ర గల పాపన్న గారి కోటలను భద్రపరచాలనే ప్రయత్నం గత 30 సంవత్సరాలుగా ఎవరూ చేయలేదు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్తే చరిత్ర గల ప్రాంతాలను కాపాడాలి అని 24 గంటల్లో ఆ లీజులన్నీ రద్దు చేయించారు. ఆ కోట మరమ్మత్తు పనులను చేయాలని ముఖ్యమంత్రిగారు అదేశాలను కూడా ఇవ్వడం జరిగింది. ఇవే కాకుండా ఖమ్మంలో ఉన్నటువంటి అనేక రకాల కట్టడాలు, ఫణిగిరి బుద్ధ క్షేత్రం, మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి, దాదాపు ఐదు ఎకరాలలో ఒకటే చెట్టు ఉంటుంది. ఈ ప్రాంతాలన్నిటినీ కూడా అభివృద్ధి చేస్తున్నావము. భారతదేశంలోనే అతిపెద్ద అర్బన్ ఎకోపార్కు, 2097 ఎకరాలలో అభివృద్ధి చేస్తున్నాము. అటవీశాఖ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో ఈ పనులు జరుగుతున్నాయి.

6.30 సా. పరిసర ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నాము. వరంగల్ జిల్లాలో ఉండే పర్యాటక ప్రాంతాలు కూడా తయారుచేస్తున్నాము. త్వరలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఒక పెద్ద పర్యాటక ప్రాంతంగా చేయడానికి ప్రతి జిల్లాలో ఆయా శాసన సభ్యులు, ఆయా జిల్లాల మంత్రులు ఇచ్చిన సూచనల మేరకు

మా అధికారులు నాలుగైదు సర్క్యూట్లను ఏర్పాటుచేసి, పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకుపోతున్న విషయాన్ని సభ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈరోజు భాష, సాంస్కృతిక శాఖ ద్వారా అనేక మంది చరిత్రగల నాయకులను, మేధావులను, కళాకారులను గౌరవిస్తున్నాము. ఈ దేశంలో కళాకారులను గుర్తించి, వారికి ఉద్యోగాలిచ్చిన పరిస్థితి ఎక్కడా లేదు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించి, తెలంగాణ చరిత్రను, తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని కళాకారులు వారి యొక్క పాటల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన 500 మంది కళాకారులను గుర్తించి, వారికి ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా, మొన్న 30 శాతం వారికి జీతాలు పెంచి, వారికి ఆత్మ స్థైర్యాన్ని కలిగించాము. మన కళాకారులను ప్రభుత్వం గుర్తించింది అనే భావనను వారిలో కలిగించి, తెలంగాణ చరిత్రలో వారిని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నాము.

తెలంగాణలో ఉన్నటువంటి కోయబొమ్మ, గుస్సాడి, కోలాటం, యక్షగానం, బుర్ర కథలు వంటి మరుగున పడిన జానపద, సాంప్రదాయ కళారూపాలన్నిటిని కూడా అధ్యయనం చేస్తూ, వాటికి పునరుజ్జీవం కల్పిస్తూ, వాటిని కాపాడుతూ, ముందుకు తీసుకుపోతున్నాము. గతంలో సినిమాల్లో తెలంగాణ భాష, యాసతో మాట్లాడుతూ వెక్కిరించేది. కాని ఈరోజు అదే భాషని ఎంతో గొప్పగా చూపుతున్నారు. తెలంగాణ భాష ఉంటేనే సినిమా హిట్టవుతుందనే తరహాలో, సాంప్రదాయంగా, గౌరవప్రదంగా తెలంగాణ సంస్కృతి ముందుకు పోతున్నది. వాటిని కాపాడేందుకు అనేకమంది కవులు, కళాకారులు, వైతాళికులను రాష్ట్రం ఏర్పడిన తరువాత కాళోజి, దాశరథివంటి కవులను, అదే విధంగా బసవేశ్వరుని జయంతి కావచ్చు, ఈశ్వరీబాయి జయంతి కావచ్చు, కొమరం భీం, సురవరం ప్రతాపరెడ్డి జయంతి కావచ్చు, ఆచార్య జయశంకర్ సార్ కావచ్చు, సర్దార్ సర్వాయి పాపన్నగారు కావచ్చు తెలంగాణలో ఉన్న వైతాళికులను గొప్పగా గుర్తుచేసుకుంటూ, వారి పేర్లమీద అవార్డులను అందిస్తూ, ముందుకు తీసుకుపోతున్నాము.

ఎన్నో జాతరలు, గిరిజన జాతరలు సమ్మక్క సారలమ్మ జాతర, నాగోబా జాతర, ఐనవోలు జాతర, వీరభద్రస్వామి జాతర, కందూరు జాతర, కొమరవెల్లి జాతర, మన్నెం కొండ జాతర ఇలాంటి జాతరలని కూడా గొప్పగొప్పగా, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేటట్లు అనేక కార్యక్రమాలు కూడా చేస్తున్నాము. వృద్ధ కళాకారులకు ఐదు వందల రూపాయల పింఛను ఉంటే దానిని రూ.3,116కి పెంచడం జరిగింది. ఆర్థిక మంత్రి హరీష్‌రావు గారు ఒక సభలో మాట్లాడుతూ కళాకారులకు ఇస్తున్న పింఛను చాలా తక్కువగా ఉంది, దాన్ని పెంచవలసిన అవసరం ఉంది అని వారు చెప్పిన మేరకు, కేటీఆర్‌గారు కూడా ఒక సమావేశంలో ఇదే విషయాన్ని చెబితే, వెంటనే దీనిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు ఖచ్చితంగా మనం పెంచవలసిందే అని చెప్పడంతో, ఈ మొత్తాన్ని రూ.3,116 చేయడం జరిగింది. ఇదే విధంగా తెలంగాణ ఉద్యమంలో ఎంతో గొప్పగా పాత్ర పోషించినటు వంటి కళాకారులకు తగిన గుర్తింపునిచ్చి, అనేక రకాలుగా వారిని ఆదుకున్న చరిత్ర మనకు కనబడుతున్నది. తెలంగాణ సంస్కృతిని ఇనుమడింపజేసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మనం కళాకారులను ముందుకు తీసుకు వెళుతున్నాము.

ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు కావచ్చు, వైతాళికులకు కావచ్చు, అనేక రకాలుగా గుర్తింపునిస్తూ, డా.సి.నారాయణ రెడ్డిగారి పేరు మీద, వారి స్మృతి చిహ్నంగా ఒక భవనం కట్టాలని కొంత భూమిని కూడా కేటాయించడం జరిగింది. వాటికి సంబంధించిన పనులు ఒక దశలో ఉన్నాయి. బమ్మెర పోతనగారి ఊరిలో ఒక మెడిటేషన్ హాల్ లాంటిది ఏర్పాటు చేస్తున్నాము. బాసరలో విద్యాభ్యాస కార్యక్రమాల కొరకు ఒక పెద్ద హాల్ లాంటిది నిర్మాణం చేపట్టాము. నేను, గౌరవ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు ఒకసారి అక్కడికి వెళ్లి, జరుగుతున్న పనులను చూసి రావడం జరిగింది. వారు కొన్ని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. వాటిని కూడా అందులో పొందుపరచి, పనులు జరిపిస్తాము.

ఈ రకంగా తెలంగాణ వచ్చిన గత ఏడెనిమిది సంవత్సరాలుగా దేశ,విదేశాల పర్యాటకులు ఎంతోమంది తెలంగాణాను సందర్శిస్తున్నారు. విదేశీ పర్యాటకుల సంఖ్య కూడా చాలా పెరుగుతున్నది. అప్పటికీ, ఇప్పటికీ వారి సంఖ్య రెండు వందల శాతం పెరిగిందని సభకు తెలియజేసు కుంటున్నాను. ఇంటర్నేషనల్ లెవెల్ టూరిస్టులు, దేశీయ పర్యాటకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగి, పర్యాటక రంగం పుంజుకుంటున్న తరుణంలో కరోనా రావడం జరిగింది. ఇటీవల కరోనా నెమ్మదించడం వలన, పర్యాటకుల సంఖ్య మరల పుంజుకుంటున్నది. భవిష్యత్తులో పర్యాటక రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తాం.

క్రీడలను అభివృద్ధి చేస్తాము. ప్రతి నియోజకవర్గంలో స్టేడియంల నిర్మాణం చేసి, క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి ఉన్నది. యువతకి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాము. అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. ప్రతి జిల్లాలో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాము. గౌరవ సభ్యులు లేవనెత్తిన అన్ని అంశాలకు కూడా సమాధానం చెప్పడం జరిగింది. అక్బరుద్దీన్ ఓవైసీగారు కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. వారు చెప్పిన పైగా సమాధులు కావచ్చు, అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ నిధులతో ఖైరతాబాద్ మజీద్ దగ్గర కూడా పనులు జరుగుతా ఉన్నాయి. కుతుబ్ షాహి సమాధుల దగ్గర రూ.27 కోట్లతో పనులు జరుగుతున్నాయి. పైగా సమాధుల దగ్గర రూ.1.7 కోట్లతో పనులు జరుగుతున్నాయి. అంబర్‌పేట మజీద్ కొరకు పనుల నిమిత్తం రూ.20 లక్షలు కేటాయించడం జరిగింది. ఇంకా ఏవైనా పనులు మిగిలిపోయి ఉంటే, వారు వివరాలు ఇస్తే, వాటిని కూడా చేపడతాం. అదే విధంగా దేవాలయాలు కావచ్చు, మజీదులు కావచ్చు, చర్చిలు కావచ్చు, చారిత్రాత్మకమైన ప్రాంతాలు కావచ్చు, అన్నిటిని మేము తయారుచేస్తున్నాము అధ్యక్షా. వారు స్టేడియం గురించి కూడా అడిగారు. దానికి సంబంధించి భూమి వివాదంలో ఉంది. త్వరలోనే ఆ వివాదాన్ని పరిష్కరించి, ఆ స్టేడియాన్ని తొందరలోనే కంప్లీట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

పెద్దలు భట్టివిక్రమార్కగారు కొన్ని అంశాలను చెప్పడం జరిగింది. కొన్ని స్టేడియం పనులు ఇన్‌కంప్లీట్‌గా ఉన్నాయి. అలాంటి వాటిని ఈ సంవత్సరం పూర్తి చేస్తాము. ల్యాండ్ అలాట్‌మెంట్ కాని వాటికి కూడా, కలెక్టర్లకు లెటర్ రాసి, ల్యాండ్ ఉన్నట్లయితే వాటికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తాము. అలాగే చారిత్రక కోటలు, ఫోర్ట్స్, ఇరిగేషన్ ప్రాజెక్టుల దగ్గర కూడా పర్యాటకంగా అభివృద్ధి చేయాలని వారు కోరడం జరిగింది. ఖచ్చితంగా ముఖ్యమంత్రిగారికి ఈ విషయంలో మంచి ఆలోచన ఉంది. ప్రతి రిజర్వాయర్‌ను గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని వారి సంకల్పం.మామూలుగా కాదు, ఇతర దేశాలతో పోటీపడే విధంగా చేయాలని వారు చెప్పడం జరిగింది. దాని కొరకు మేము తగు ప్రణాళికలు రూపొందిస్తాము.

అలాగే వారు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గురించి కూడా అడిగారు. వారు చెప్పినదానిలో కూడా వాస్తవం ఉంది. ఆ భూమి మొత్తం కూడా ప్రభుత్వ భూమే. క్రికెట్ అసోసియేషన్ వాళ్లు తమకు కేటాయించబడిన భూమిని కొంత మిస్‌యూజ్ చేశారు. దాని మీద ఎంక్వైరీ కూడా జరుగుతున్నది. ఈ విషయంలో ఏమి చేయాలో ఒక సమావేశం పెట్టుకుని, వారికి ఆ భూమి కేటాయించే సమయంలో ఏం కండిషన్స్ పెట్టామో ఒకసారి చూసుకుని, వాటిని పరిష్కారం అయ్యేటట్లు చేస్తాం. నిజమైన క్రీడాకారులకు ప్రాధాన్యం ఉండేటట్లు చూస్తాం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో కూడా వారి బ్రాంచీలు ఉండెటట్లు, ఔత్సాహికులు ముందుకు వచ్చి అకాడమీలు ఏర్పాటు చేస్తే, వారికి కూడా ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలియజేసుకుంటున్నాను.

అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులకు వారికి ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రోత్సాహం అందించే విధంగా మా వంతు ప్రయత్నం ఖచ్చితంగా చేస్తాం. ఇంకా గౌరవ సభ్యుల దగ్గర ప్రతిపాదనలు ఉండి, మా దృష్టికి తీసుకువస్తే, వాటిని కూడా ఖచ్చితంగా అమలుచేయడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను. అలాగే భువనగిరి కోట

దగ్గర కూడా యాభై లక్షల రూపాయల ఖర్చుతో కొన్ని కార్యక్రమాలు చేసినాం. రోప్‌వే లాంటివి కూడా చేయాలనే ఆలోచన ఉంది. దానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. కాకతీయుల కాలం నాటి ఖమ్మం ఖిల్లాను కూడా డెవలప్ చేయాలని సభ్యులు శ్రీ భట్టిగారు చెప్పడం జరిగింది. అక్కడ ఇప్పటికే ఇరవై లక్షల రూపాయల వ్యయంతో కొన్ని పనులు జరుగుతున్నాయి. ఇలాంటి చారిత్రాత్మక కట్టడాలు గోల్కొండ ఫోర్ట్ కావచ్చు, కోయిల్‌కొండ ఫోర్టు కావచ్చు, సభ్యులు రాజేందర్ రెడ్డిగారు అడిగారు. అక్కడ చిన్న రెస్టారెంట్ కూడా ఏర్పాటు చేయించాము. వారు అడిగిన మేరకు త్వరలోనే మరికొన్ని నిధులు కేటాయించి కోయిల్‌కొండ ఫోర్టు, ఖమ్మం ఫోర్టు, భువనగిరి ఫోర్టు ఇలాంటి ఫోర్ట్‌లు ఎక్కడెక్కడ ఉన్నాయో అవన్నీ కూడా డెవలప్ చేయాలని ఉంది అధ్యక్షా.

6.40 సా. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి అయిన వెంటనే అత్యధిక నిధులు ఇలాంటి వాటికే ఖర్చు పెట్టాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి ఉంది కాబట్టి భవిష్యత్తులో ఈ చారిత్రాత్మకమైన కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి మా వంతు కృషి ఖచ్చితంగా చేస్తామని మీ ద్వారా తెలియజేస్తూ సభ్యులు అడిగిన అన్ని అంశాలపైన సమాధానం చెప్పడం జరిగింది కనుక ఈ పద్దును ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہوں گا کہ آپ نے ابھی موسی رام باغ کا بھی ذکر کیا۔ میں چاہتا ہوں کہ ایک بار آپ وہاں کا دورہ کیجئے کیونکہ وہاں کی حالت ٹھیک نہیں ہے۔ وہاں پر ناجائز قبضے ہو رہے ہیں۔ ہم وہاں پر ترقیاتی کام کر سکتے ہیں۔ میں یہ بھی کہنا چاہوں گا ملک پیٹ اور دیگر حلقوں میں notified playgrounds ہیں جن کو جی ایچ ایم سی اسپورٹس کے لئے encourage کرتی تھی، لیکن پچھلے کچھ سالوں سے کووڈ سے پہلے سے ہی جی ایچ ایم سی sports activities میں کچھ دلچسپی نہیں لے رہی ہے۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہوں گا کہ جو notified playgrounds ہیں جہاں سے اچھے کھلاڑی نکلے ہیں، ان میں آپ sports activities منعقد کروائیے۔ نہ صرف بڑے بڑے sports complexes بلکہ چھوٹے چھوٹے notified playgrounds ہیں، وہاں بھی آپ sports activites کو شروع کیجئے۔ شکریہ۔

శ్రీమతి డి. అనసూయ (ములుగు) :- అధ్యక్షా, సమక్క జాతరకు నిధులిచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మేము చాలా రోజుల నుంచి డిమాండ్ చేస్తున్నట్లుగా సమక్క సారక్క పండుగను జాతీయ పండుగగా గుర్తించలేదు. అప్పటికప్పుడు కాకుండా శాసనసభలో ఖచ్చితంగా జాతీయపండుగగా గుర్తించే విధంగా తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అదే విధంగా మంత్రిగారిని కోరుతున్నాను. ములుగు సంబంధించి మినీ స్టేడియం మంజూరైనప్పటికీ ఇంతవరకు వర్క్ మొదలుకాలేదు. దాని మీద పర్యవేక్షణ కూడా అంటే కాంట్రాక్టర్ ఎవరు, ఏమనేది అర్థం కానటువంటి పరిస్థితి ఉన్నది. వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టి మినీ స్టేడియం గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

హరిత హోటల్స్ చాలా వరకు ప్రైవేటు వాళ్లకు, గుజరాత్ వాళ్లు తీసుకున్నట్లు సమాచారం తెలిసింది. వాళ్లు ఇష్టం వచ్చినట్లు రేట్లు వేస్తున్నారు. అక్కడకు టూరిస్టులు సంతోషం కోసం వస్తే వాళ్ల మీద భారం కూడా పడుతుంది. వాటి మీద ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ కూడా ఉండాలని కోరుతున్నాను. లక్నవరం దగ్గర బుస్సాపురం అనే గ్రామం ఉన్నది. అది చాలా పాత గ్రామం. అక్కడ మనం చూస్తే కాకతీయుల కాలంలో ట్రిపుల్ టీస్ అంటే టెంపుల్, ట్యాంక్స్, టౌన్స్ పెట్టుకున్నారు. ఖచ్చితంగా ట్యాంక్స్ ఉన్నాయంటే టెంపుల్ ఉంటుంది, టెంపుల్ ఉన్నదంటే టౌన్ అంటే విలేజ్ ఉంటుంది. ఆ విధంగా బుస్సాపురం గ్రామంలో పురాతనమైన టెంపుల్ కూడా ఉన్నది. అక్కడ కనీసం సి.సిరోడ్లు లేవు. లక్నవరాన్ని ఆనుకొని అంటే ఆ ఊరు దాటిన తర్వాతనే లక్నవరం వెళుతాము. లక్నవరం సుందరంగా ఉంది కానీ ఆ ఊర్లో సరైన వసతులు లేవు కాబట్టి టూరిజం శాఖ మంత్రిగారు స్పెషల్‌గా వాటి మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను. మల్లూరులో కూడా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం గుట్టల మీద ఉంటుంది. అది చాలా పురాతనమైన దేవాలయం. అక్కడ కూడా హరిత హోటల్ నిర్మాణమై ఉన్నది. ఆ హోటల్ ఇంకా ప్రారంభం కాలేదు.

ఆ దేవాలయానికి కూడా నిధులు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. మాణిక్ రావు :- అధ్యక్షా, నా నియోజకవర్గం జరాసంఘం అనే గ్రామంలో కొన్ని టూరిస్ట్ క్వార్టర్స్ ఉన్నాయి. అవి శిథిల స్థితిలో ఉన్నాయి. అవి శ్రీకేతకి ఆలయం వారి ఆధీనంలో ఉన్నాయి. అవి పాడైపోయినందున వాటి స్థానంలో కొత్తవి కడుతారా లేకపోతే వాటికి స్థలం ఉన్నది కాబట్టి ఏ విధంగా చేస్తారో చెప్పాలి. చీఫ్ జడ్జిలు, జడ్జిలు, ఐపిఎస్, ఐఎఎస్ ఆఫీసర్లు అక్కడి దేవాలయానికి వస్తారు వాళ్లు నివాసం ఉండటానికి, రెస్ట్ తీసుకోవడానికి స్థలం లేదు కాబట్టి వాటిని కూలగొట్టి కొత్తవి కట్టిస్తే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.పి.వివేకానంద్ :- అధ్యక్షా, గండిమైసమ్మ దగ్గర స్పోర్ట్స్ స్టేడియం కోసం గతంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ నుండి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దానికి టెండర్‌కూడా పెట్టడం జరిగింది. ఆ తర్వాత వర్క్ ముందుకు వెళ్లలేదు. ఈ స్టేడియం ఆల్‌రెడీ సగం పూర్తి అయింది ఇంకా సగం పూర్తికావల్సి ఉన్నది. రెండు కోట్ల రూపాయలు ఆల్‌రెడీ మంజూరైంది కాబట్టి గండిమైసమ్మ దగ్గర స్పోర్ట్స్ స్టేడియంను పూర్తి చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ప్యానెల్ ఛైర్మన్ (శ్రీ హనుమంత్ షిండే) :- కవలాస్‌కోట, నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యాటక రంగంగా అభివృద్ధి చేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, సభ్యులు బలాలాగారు అడిగిన నోటిఫైడ్ ప్లే గ్రౌండ్స్‌ను మేము పరిశీలిస్తాము. త్వరలోనే వారి నియోజకవర్గానికి నేను స్వయంగా వెళుతాను. వారికి, మహబూబ్‌నగర్‌కి దగ్గరి సంబంధం ఉన్నది. మా మహబూబ్‌నగర్ అమ్మాయిని ఆయన వివాహం చేసుకున్నారు. ఆయన చాలా రోజుల నుంచి నన్ను రమ్మని అడుగుతున్నారు. ఖచ్చితంగా వెళ్తాను. వారు అడిగినట్లు వీలైనంత త్వరలో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. రేమండ్‌కు సంబంధించి వారు అడిగారు. అక్కడ కూడా నిధులు కేటాయించాము. పనులు జరుగుతున్నాయి అవసరమైతే వాటిని ఏ విధంగా అభివృద్ధి చేయాలని మేము వచ్చి చూసి దానికి ప్రతిపాదనలు చేస్తాము. సీతక్క గారు కొన్ని చెప్పారు. కేంద్రం నుంచి ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు. తెలంగాణ వచ్చిన తర్వాతనే అక్కడ పర్మినెంట్ స్ట్రక్చర్స్ అదే విధంగా దారిపొడువునా అద్భుతంగా బ్రహ్మాండంగా చేసుకున్నాము. సమ్మక్క సారక్క పండుగను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రానికి గతంలోనే ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. అనేక వేదికల ద్వారా మనం కూడా కోరడం జరిగింది. మా పార్లమెంట్ సభ్యులు కూడా ఢిల్లీకి వెళ్లి కోరడం జరిగింది. కానీ వాళ్లు రాజకీయ అవసరాల గురించి ఈ ప్రాంతాన్ని వాడుకున్నారు తప్ప, ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలన్న ఆలోచన వాళ్లకు లేదు. వాళ్లు గుర్తించకపోయినా వాళ్లు ఇచ్చే పైసలు మేము ఇస్తామని వంద కోట్ల రూపాయలు నిధులు కేటాయించి ఇటీవల కార్యక్రమాలు బ్రహ్మాండంగా చేయడం జరిగింది. అయినా కూడా ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి, మరొక్కసారి జాతీయ పండుగగా చేయడానికి ప్రయత్నం చేస్తాము. పెద్దలు ఇంద్రకరణ్‌రెడ్డిగారు కూడా గతంలో ఆ శాఖ నుంచి కోరడం జరిగింది. ములుగు స్టేడియాన్ని పరిశీలిస్తాము. ఖచ్చితంగా అధికారులకు చెబుతాము. ఎందుకు ఆగింది, ఎక్కడ ఆగింది చూసుకొని అవసరమైతే నిధులను ఖర్చుపెట్టి పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. లక్నవరం వద్ద బుస్సాపురంకు మా అధికారులను పంపిస్తాము. మా ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గారిని అక్కడకు పంపించి ఆ చరిత్ర ఏమిటి ఇంకా ఏ విధంగా చేయాలని చెప్పి వారి నియోజకవర్గానికి వచ్చేప్పుడు మీకు తెలియజేసి మీ దగ్గరకు వస్తారు. ఖచ్చితంగా ఆ విషయంలో ఒక ప్రణాళికను ఏర్పాటు చేస్తాము. ఆల్‌రెడీ లక్నవరం వద్ద రెండు నెలల ముందే కాటేజెస్ వంటివన్నీ దయాకర్‌గారు, మేము అందరం కలిసి వెళ్లి ప్రారంభం చేయడం జరిగింది. వారుచెప్పినట్లు ఆ చుట్టుప్రక్కల అనేక ప్రాంతాలు గోవా కన్నా అద్భుతంగా ఉన్నాయి. వేరే దేశాలతో కూడా పోటీ పడవచ్చు అంత

అద్భుతమైన నేచురల్‌గా ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే అక్కడ అభివృద్ధి చేయడం జరిగింది. మల్లూరులో హరితహోటల్ కట్టడం జరిగింది. త్వరలోనే ప్రారంభం చేసుకుంటాము.

మాణిక్‌రావుగారు ఆలయాల దగ్గర క్వార్టర్స్ గురించి చెప్పారు. మా అధికారులను అక్కడకు పంపించి వెరిఫై చేయిస్తాము. ఒకవేళ అక్కడ ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచించి ఆ దేవాలయం టూరిజం డిపార్ట్‌మెంట్ ఆర్కియాలజీలో ఉందా లేదా ఎండోమెంట్‌లో ఉందా చూసి ఎండోమెంట్‌లో ఉంటే ఆ శాఖకు పంపిస్తాము. మాశాఖ ఆధీనంలో ఉంటే మేము చేయడానికి ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యులు వివేక్‌గారు గండిమైసమ్మ దగ్గర స్టేడియం గురించి అడిగారు. శాసనసభ సమావేశాలు ముగిసిన వెంటనే మా అధికారులను అక్కడకు పంపిస్తాము. వారు చూసి వెంటనే పూర్తి చేయడానికి మా వంతు ప్రయత్నం చేస్తాము. తమరు అడిగిన నిజాంసాగర్ మిగతావన్నీ ఉదయమే మన శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిగారు నిజామాబాద్ జిల్లా ఆయా ప్రాంతాలకు సంబంధించినవన్నీ కూడా వెళుదామని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రతి రిజర్వాయర్ దగ్గర ఒక మంచి పర్యాటక కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. ఖచ్చితంగా వాటన్నింటికి ప్రణాళికసిద్ధం చేసి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి అంచెల వారీగా మా వంతు ప్రయత్నం చేస్తాము. అక్కడకి వెళ్లేటప్పుడు తమరిని కూడా కలవమని చెబుతాము. మేము వచ్చినప్పుడు మీ సమయం కూడా తీసుకొని మీరు అడిగినవన్నీ చేయడానికి మా వంతు ప్రయత్నం చేస్తాము. సభ్యులు కట్‌మోషన్లు విత్‌డ్రా చేసుకుని పద్దును ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

MR.PANEL CHAIRMAN (SRI HANMANTH SHINDE) :- I request the Minister for Finance, Medical & Health to give reply to the Demands for Grants of Medical & Health.

శ్రీ టి.హరీష్‌రావు(సిద్దిపేట్):- అధ్యక్షా, ఎక్కువ డీటైల్స్‌లోకి పోకుండా క్లుప్తంగా గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతాను. దాని ముందు చిన్న వివరణ ఇచ్చి సబ్జెక్ట్‌లోకి వెళుతాను. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించడం అనేది ప్రభుత్వాల బాధ్యత. దురదృష్టవశాత్తు సమైక్య రాష్ట్రంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కానీ, తెలుగుదేశం పార్టీ కానీ ప్రజారోగ్యాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రైవేటు రంగం మొత్తం బలోపేతమైంది. దానితో ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ మొత్తం చిన్నాభిన్నమైపోయి కోకొల్లలుగా మండల స్థాయిలో, తాలూకా స్థాయి నుంచి మొదలుకుంటే రాష్ట్ర సాయి దాక ప్రైవేటు ఆసుపత్రులు, కార్పోరేట్ ఆసుపత్రులు వచ్చిన పరిస్థితి మీఅందరికి తెలిసిందే.

6.50 సా. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు వైద్య, ఆరోగ్య రంగాల్లో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, తీసుకున్న నిర్ణయాల వలన ఈరోజు ఎంతో గుణాత్మకమైన మార్పులు సాధించాము. దానికి సాక్ష్యం మనం చెప్పుకోవడం కాదు అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం లేదా నీతి ఆయోగ్, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఇస్తున్నటువంటి అనేక రిపోర్టులు, అనేక సూచికల్లో కూడా మన రాష్ట్రం దేశంలోనే మొదటి మూడు స్థానాల్లో ఉన్నది. కొన్ని సందర్భాల్లో మొదటి స్థానంలోను, కొన్ని సందర్భాల్లో రెండవ స్థానంలో ఉన్నాము. నిన్ననే ఒక రిపోర్టు వచ్చింది. తమిళనాడును కూడా క్రాస్ చేసి ఇవ్వాళ మనం ముందుకు పోయే పరిస్థితి ఉన్నది.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు, మూడు విధానాలు అవలంభించారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రి అంటే, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు తప్ప జిల్లా స్థాయిలో ఐసియు ఉండేది కాదు, ఒక డయాలసిస్ సెంటర్ ఉండేది కాదు జిల్లా స్థాయిల్లో అసలు టెర్షరీ సేవలు అందుబాటులో ఉండేటివి కావు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక మార్పులు తీసుకువచ్చారు. ఒక్కటి కాదు అధ్యక్షా, చదివితే ఒక చాంతాడంత లిస్టు ఉంటుంది. ఏడేళ్లలో తెలంగాణ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు వైద్య, ఆరోగ్య రంగాలను బలోపేతం చేయడానికి తీసుకున్న నిర్ణయాలు అన్ని, ఇన్ని కావు. అందులో కొన్ని మాత్రమే నేను చదివి

వినిపిస్తాను. ఇవ్వాళ జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్, ఇది ఒక పెద్ద విప్లవాత్మకమైన చర్య. ఇవ్వాళ మనం కలలో కూడా కని ఉండము. 60 ఏండ్ల సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో ఏర్పడ్డ మెడికల్ కాలేజీలు కేవలం మూడంటే మూడే. అవి వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్. ప్రభుత్వం వచ్చిన ఏడేళ్లలోనే ఆ సంఖ్యను 17కి తీసుకుపోయిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. అంతటితో ఆగలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనల మేరకు ఈ బడ్జెట్‌లో మరో 8 కొత్త మెడికల్ కాలేజీలు పెట్టాం. వచ్చే సంవత్సరం కూడా ఇంకో 8 మెడికల్ కాలేజీలు పెట్టి భారతదేశంలోనే ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీగా పెట్టిన మొట్టమొదటి రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం కాబోతోంది.

నేను డిటేయిల్స్‌లోకి పోకుండా, అసలు ఏమి చేశాం, ఎన్ని మార్పులు వచ్చాయో క్లుప్తంగా చదువుతాను. మెడికల్ కాలేజీల పెంపు, పీజి సూపర్ స్పెషాలిటీ సీట్ల పెంపు, నర్సింగ్ కాలేజీల సీట్ల పెంపు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు, బస్తీ మరియు పల్లె దవాఖానాలు, కేసీఆర్ కిట్, తెలంగాణ డయాగ్నస్టిక్స్, కంటి వెలుగులు, తెలంగాణ హెల్త్ ప్రొఫైల్, అమ్మ ఒడి వాహనాలు, ఆలనా వాహనాలు, పరమపద వాహనాలు, మార్చ్యురీల ఆధునికీకరణ, నూతనంగా జిల్లా కేంద్రాల్లో క్యాత్‌లాబ్ ఏర్పాటు, అవయవ మార్పిడి కేంద్రాలు, genomic sequence, ఉద్యోగులు, జర్నలిస్టుల స్కీమ్స్, Palliative care programme, NCD screen programme, midwifery programme, equipment main ఎక్విప్‌మెంట్ మెయిన్‌టెనెన్స్ పాలసీ, పారిశుద్ధ్య నిర్వహణ పాలసీ, ఆసుపత్రులలో రోగులకు డైట్ చార్జీలు పెంపు, ఆసుపత్రులకు వచ్చే సహాయకులకు సబ్సిడీపై భోజనం, ఆరోగ్యశ్రీ సేవల పెంపు, మానవ వనరుల పెంపు, సిబ్బంది యొక్క వేతనాలు ప్రోత్సాహల పెంపు, దేశంలోనే మొదటిసారిగా ఫీవర్ సర్వే తీసుకురావడం, రాష్ట్రంలో ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని దాదాపు 100 మెట్రిక్ టన్నుల నుంచి 500 మెట్రిక్ టన్నులకు తీసుకుపోవడం, ప్రతి జిల్లాకు ఒక నర్సింగ్ కాలేజ్, జిల్లాల్లో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ కేంద్రాలు, జిల్లాకు ఒక ఆర్‌టిపిసిఆర్ ల్యాబ్, జిల్లాల్లో డయాలసిస్, ఎన్‌సియు, డిపిసియు, మరియు ఐసియు కేంద్రాలు, ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలు అంటే మనం పెట్టే generation plants, టి డయాగ్నస్టిక్ కేంద్రాలు, ఆక్సిజన్ నిల్వ కేంద్రాలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఒకటి కాదు, ఇన్ని గొప్ప కార్యక్రమాలు తీసుకోవడం వల్లనే ఇవ్వాళ, వైద్య, ఆరోగ్య రంగాలు బలపడ్డాయి. మా భట్టి గారు మాట్లాడుతున్నారు గాని ఆనాడు కాంగ్రెస్ హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అనే పరిస్థితి వారి పుణ్యము, కాని ఇవ్వాళ టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి, ఏడేళ్లు గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క దశ, దిశ, వారి మార్గ నిర్దేశంలో నడవడం ద్వారా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వైద్య, ఆరోగ్య రంగాల్లో మిగతా రాష్ట్రాలకు దిక్సూచిగా నిలబడింది.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

We have become a model. ఇది నేను చెప్పలేదు, 15వ ఆర్థిక సంఘం చెప్పింది. మనం బస్తీ దవాఖానాలు చేపడితే, తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో స్టార్ట్ చేసిన బస్తీ దవాఖానాలు అద్భుతంగా పని చేస్తున్నాయి, మిగతా రాష్ట్రాల్లో కూడా బస్తీ దవాఖానాలు ప్రారంభించండి అని తన నివేదికలో చెప్పింది. రోగులు కరోన సమయంలో ఆసుపత్రుల చుట్టూ తిరగొద్దు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందే కరోన పేషెంట్ల దగ్గరికి వెళ్లి, ఇంటి దగ్గరే వైద్యం అందించి, కరోనాను ప్రాథమిక దశలో కట్టడి చేయాలని చెప్పిన గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనను ఇవ్వాళ నీతి ఆయోగ్ ప్రశంసించింది. కేంద్ర ప్రభుత్వం గుర్తించి, మిగతా రాష్ట్రాలు కూడా ఈ పద్ధతి పాటించాలని చెప్పిందంటే, అది మన పనితీరుకు నిదర్శనం కాదా అని నేను అడుగుతున్నాను. అలాగే ఆరోగ్య సేవలను కూడా మనం వికేంద్రీకరించాం. ఇంతకుముందు ఎవరికైనా బొక్కలు విరిగాయంటే నిజాం ఆసుపత్రికి రావాలి, పిల్లలకు ఇబ్బంది అయిందంటే నీలోఫర్ ఆసుపత్రికి పోవాలి, క్యాన్సర్ వచ్చిందంటే ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రికి పోవాలి. వేరే సేవలు లేకుండేది. ఎక్కడా కూడా కొత్త సేవలు తీసుకురాలేదు. అవి కూడా వీళ్ల గొప్పతనం వల్ల ఏమి కాదు. నిమ్స్ ఆసుపత్రి నిజాం కాలంలో ఏర్పాటు చేసిందే. ఇవన్నీ కూడా పాతకాలంలోనే ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సమైక్యాంధ్ర పాలకులు,

కాం(గెస్ పార్టీ పాలకులు కనీసం హైదరాబాద్‌లో నిమ్స్ తర్వాత ఒక్క సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కూడా ఏర్పాటు చేయలేదు. ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి గారు 4 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను తీసుకురాబోతున్నారు. మీ పుణ్యమా అని, మీరు ఆలోచించకపోవడం వల్ల గౌరవ ఎమ్మెల్యేలు నిమ్స్‌కి వెళితే బెడ్‌లు దొరకడం లేదనే పరిస్థితి వస్తోంది. బెడ్‌లు దొరకక పాపం పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారు. నిమ్స్ మీద వారికి ఒక నమ్మకం ఉన్నది. ఈరోజు దాన్ని గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రి గారు నిమ్స్‌లో మరో 2000 పడకలను పెంచబోతున్నారు. ఇప్పుడు ఉన్నది 1450 అయితే ఇంకో 2000 పడకలు పెంచి 3450 పడకలకు నిమ్స్‌ను విస్తరించబోతున్నాం. హైదరాబాద్ నలుదిక్కుల 4000 పడకలతో 4 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఇవ్వాళ ప్రభుత్వం తీసుకురాబోతున్నది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని మా ఎమ్మెల్యేలు గాని, ప్రజలు గాని ఎవరూ అడగలేదు. కాని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, జిల్లాలతో పాటు ఉత్తర తెలంగాణకు ఆయువుపట్టుగా ఉన్న వరంగల్ జిల్లాలో 2000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేశారు. టెండర్లు పూర్తయిపోయాయి. రూ.1100 కోట్లతో 25 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల సేవలను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. 50, 60 ఏళ్ల సమైక్య రాష్ట్రంలో మీరు ఆలోచన చేయలేదు గాని ఇవ్వాళ ముఖ్యమంత్రి గారు చేశారు. మీరు మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, మేము 33 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయబోతున్నాం. మీరు ఒక్క సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయలేదు. ఉన్న నిమ్స్ ఆసుపత్రిని పట్టించుకోకపోతే, ఇవ్వాళ రాష్ట్రంలో 4 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం పోతోంది. ఇదీ సమైక్య రాష్ట్ర పాలకులకు, టిఆర్ఎస్ పాలకులకు మధ్య ఉన్న తేడా అధ్యక్షా.

ఇంకో విషయం చెప్పాలంటే, ఇవ్వాళ బిజెపి నాయకులు బాగా మాట్లాడుతున్నారు. ఈ మధ్య నీతి ఆయోగ్ చెప్పింది. ఇది మేము చెప్పలేదు. ఒక్కో మనిషికి రూ.1690/–లు ఖర్చు పెడుతూ ఇవ్వాళ తెలంగాణ దేశంలోనే మూడవ స్థానంలో ఉందని రాజ్యసభలో కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు చెప్పడం జరిగింది. కాని ఇవ్వాళ మనం ఎక్కడికి పోయామో తెలుసా అధ్యక్షా? ఆనాడు రూ.1690/–లతో మనం మూడవ స్థానంలో ఉంటే, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు నేను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తలసరి ఆదాయం క్రింద ఒక్కో మనిషికి రూ.3,092/–లు ప్రతిపాదించడం జరిగింది. రూ.1690/–లు ఉన్నప్పుడే దేశంలో మూడవ స్థానంలో ఉన్నాం. ముఖ్యమంత్రి గారు కరోన నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని వైద్య రంగాన్ని పటిష్టం చేయాలని రూ.11,440 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. పోయిన సంవత్సరం వైద్య రంగానికి రూ.6,295 కోట్లు ప్రవేశపెడితే, ఈ సంవత్సరం రూ.11,440 కోట్లు ప్రవేశ పెట్టడం జరిగింది. గతంలో తలసరి ఖర్చు రూ.1690/–లు ఉంటే, ఇప్పుడు రూ.3,095/–లకు పెంచామంటే వైద్య రంగం మీద గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంత పట్టుదలతో ఉన్నారు, దీన్ని మెరుగుపరచాలని ఈ ప్రభుత్వం ఎంత క్రియాశీలకంగా వైద్య రంగం మీద ఖర్చు పెడుతుందనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని మీద్వారా కోరుతున్నాను. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్స్ ఇంతకుముందు ఉండేవా అధ్యక్షా? ఇవ్వాళ ప్రతి జిల్లాలో డయాగ్నస్టిక్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక రేడియాలజి ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాం. ఆ రోజుల్లో పేదలు డయాలసిస్ చేసుకోవాలంటే ఏ హైదరాబాద్‌కో, వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికో వెళ్లవలసి వచ్చేది తప్ప ఎక్కడా సేవలు లేకుండేది.

7.00 రా. ఈరోజు మారుమూల, తాలూక ప్రాంతాల్లో డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రాబోయే రోజుల్లో ఈ డయాలసిస్ సేవలను మరింతగా విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. పదివేల మంది కిడ్నీ రోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం వంద కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా డయాలసిస్ సేవలు అందిస్తున్నాము. డయాలసిస్ పేషేంట్లకు రానుపోను ఉచితంగా ఆర్టీసీ బస్‌పాస్ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ మధ్య చాలా మంది గౌరవ సభ్యులు మా

జిల్లాలలో కూడా డయాలసిస్ కేంద్రాలను పెట్టాలని కోరుతున్నారు. మొన్న గౌరవ సభ్యురాలు సీతక్కగారు కూడా అడిగారు. మా నారాయణపేట్, భూపాలపల్లి, భువనగిరి శాసన సభ్యులు కూడా డయాలిసిస్ సేవలు కావాలని అడిగారు. దుబ్బాకలో పార్లమెంటు సభ్యులు ప్రభాకర్‌రెడ్డిగారు, సతీష్‌గారు అడిగారు. నిజంగా మానవీయ కోణంతో మన ముఖ్యమంత్రిగారు ఆలోచించి డయాలసిస్ పేషేంటు మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యులు కూడా ప్రతివారానికి రెండు పర్యాయాలు వెంట వెళ్లి దగ్గరుండి తిరిగి తీసుకురావాలంటే అనేక వ్యయ ప్రయాసాలతో కూడుకున్నది. ఖర్చు, సమయంతో కూడుకున్నది. వారు సుదూర ప్రాంతాలకు రాకూడదని, ఆ సేవలను ఇంకా విస్తరించాలని నిర్ణయించడం జరిగింది.

భట్టి విక్రమార్కగారూ, మంచిగా వినాలన్నా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు కాంగ్రెసు, తెలుగుదేశం పార్టీల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలో కేవలం మూడు డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. వాటిని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 45 కేంద్రాలకు పెంచాము. ఆ 45 కేంద్రాలను 100 కేంద్రాలకు పెంచి ప్రతి నియోజకవర్గంలో నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రతి నియోజకవర్గంలో డయాలసిస్ పేషేంట్లకు అందుబాటులో ఉండాలి, వారి కుటుంబ సభ్యులకు ఆలన ఉండాలని, సుదూర ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసాలకు లోను కాకూడదని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే మాకు ఆదేశాలిచ్చారు. వారి ఆదేశాల మేరకు వంద డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల డయాలసిస్ పేషేంట్లకు 45 లక్షల సెషన్లు అరువందల కోట్ల రూపాయలతో ఉచితంగా డయాలసిస్ సేవలు అందించడం జరిగింది. ఇక్కడ ఇంకో విప్లవాత్మకమైన చర్య, బహుశా భారతదేశంలో ఎవరూ చేయలేదు, single use filter system. ఫిల్టర్‌ను ఒకేసారి వాడి పడేయాలని ప్రభుత్వ రంగంలో సింగిల్ యూజ్ డయాలసిస్ సిస్టమ్‌ను మన గౌరవ ముఖ్యమంత్రిగారి వల్ల మన తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైంది.

ఈమధ్య తమిళనాడులో కొత్తగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గౌరవ స్టాలిన్‌గారు వారి రాష్ట్రంలో తెలంగాణ పద్ధతిలో.. మేము కూడా సింగిల్ యూజ్ ఫిల్టర్ సిస్టమ్‌ను మా రాష్ట్రంలో తెస్తున్నాము, తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకున్నామని స్టాలిన్‌గారు ఆసుపత్రిలో ప్రారంభిస్తూ చెప్పడం మనందరికీ ఎంతో గర్వకారణమని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆరోగ్యసేవలు ఇప్పటివరకు మూడంచెల వ్యవస్థనే మన రాష్ట్రంలో ఉంది. కేవలం PHCలు, ఏరియా ఆసుపత్రులు, బోధనాసుపత్రులు గాంధీ, ఉస్మానియా వరకే పరిమితమైంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మూడంచెల వ్యవస్థను ఐదంచెల వ్యవస్థగా మార్చడం జరిగింది. ఎందుకంటే ప్రాథమిక దశలోనే వైద్యసేవలు అందించగలిగితే వారికి ఉండే బీపీ, షుగర్ మరియు క్రానిక్ రోగాలను ప్రాథమిక దశలో గుర్తించగలిగితే వారిని సూపర్‌స్పెషాలిటీ వరకు పోకుండా ఉండాలనే ఉద్దేశంతో బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు తెలంగాణ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది.

ఇంతకు ముందు PHCలో డాక్టర్ ఉండేవారు, ఇప్పుడు పల్లెల్లో ANM సబ్ సెంటర్లలో డాక్టర్లను అందుబాటులోకి తీసుకువచ్చి పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలను ప్రాథమిక దశలలో ఇంకొక సిస్టమ్‌ను తీసుకురావడం జరిగింది. ద్వితీయ దశలో PHCలు, CHCలు మనం తీసుకువచ్చాము. తృతీయ దశలో ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు తీసుకువచ్చావము, నాలుగవది బోధనాసుపత్రులు తీసుకువచ్చాము, ఐదవది సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను తీసుకువచ్చాము. నిమ్స్‌లో రెండువేల పడకలు, వరంగల్‌లో రెండువేల పడకల సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులను చివరి దశగా టాప్ ఫెసిలిటీ కింద ఈ ఐదవ అంచెను మన రాష్ట్రంలో తెచ్చాము. ఐదంచెల వ్యవస్థను తీసుకువచ్చి ప్రజారోగ్యంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టిన ప్రభుత్వం దేశంలో టీఆర్‌యస్ ప్రభుత్వమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 27,996 పడకలు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉంటే ప్రతీ

పడకకు ఆక్సిజన్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం టీఆర్‌యస్ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. 76 ఆసుపత్రులలో ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు కూడా పెట్టాము. ఒకప్పుడు వైద్యసేవలే లేనటువంటి ములుగు ప్రాంతంలో కూడా ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్‌ని ప్రారంభించడం జరిగింది.

ICU కేంద్రాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు చాలా తక్కువగా ఉండేవి, వాటి సంఖ్యను పెంచి ప్రతీ ఏరియా ఆసుపత్రిలో కూడా పదిపడకల ఐసీయూ కేంద్రాలను తీసుకువచ్చాము. రాష్ట్రం ఏర్పడిన నాడు 18 SNCU కేంద్రాలు ఉంటే సంఖ్యను 65కి పెంచడం జరిగింది. అదేవిధంగా పీడియాట్రిక్ వార్డులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాడు రెండు ఉంటే, 35 పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయడం జరిగింది.

ICU కేంద్రాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు ఐదు మాత్రమే ఉంటే – ప్రైవేటు ఆసుపత్రులు రోజుకి పదివేల రూపాయలు ICU లో ఉండేవారికి చార్జ్ చేయడం జరుగుతుంది, కార్పొరేట్ ఆసుపత్రులైతే దాదాపు 40వేల వరకు పర్ బెడ్ చార్జ్ చేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు ICU లు ఐదు ఉంటే ఆ సంఖ్యను 80కి పెంచాము, చిన్న చిన్న ఏరియా ఆసుపత్రులలో కూడా ఐసియూలు పెట్టి ప్రత్యేకంగా డాక్టర్లను, శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులను ప్రత్యేకంగా ఒక టీమ్‌ను పెట్టి ఉచితంగా ఒక్కపైసా ఖర్చు లేకుండా పేదలకు ICU సేవలు అందిస్తున్నాము.

అదేవిధంగా గుండెకు సంబంధించిన సేవలు కావాలంటే ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆసుపత్రులలో తప్ప హైదరాబాదు బయట అసలు సేవలే లేవు. గౌరవనీయులు భట్టి విక్రమార్కగారి ఖమ్మం జిల్లాలో నెలరోజుల క్రితం నేను వెళ్లి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో కార్డియాక్ సేవలు ప్రారంభించాం. ఖమ్మం జిల్లాలో ఎవరికైనా గుండెకు సంబంధించిన ఇబ్బంది వస్తే హైదరాబాదుకి రావాల్సిన అవసరం లేదు. ఇంతకు ముందు ఖమ్మం నుంచి హైదరాబాదు వచ్చేవరకు మార్గమధ్యంలోనే సగం మంది చనిపోయేవారు. ఈవాళ దాదాపు 10కోట్ల రూపాయలు ఖర్చు చేసి కార్డియాక్ సేవలను ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ జిల్లాలో అందుబాటులోకి తీసుకువచ్చాం. విజయవంతంగా కార్డియాక్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆరు MCH హాస్పిటల్స్ మాత్రమే ఉండేవి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు నాలుగువందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి కొత్తగా 22 యంసిహెచ్ హాస్పిటల్స్‌ను మంజూరు చేశాము. మొత్తం 28 యంసిహెచ్ హాస్పిటల్స్‌లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నాము.

పాలియేటీవ్ సేవా కేంద్రాలు - ఆలనా స్వావలంబన ... మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా క్యాన్సర్‌లాంటి అతి ప్రమాదకరమైన వ్యాధులు బాగా విస్తరిస్తున్నాయి. క్యాన్సర్ నాలుగవ దశలో ఉన్న వారు ఇంటికి వెళ్లలేక, ఆసుపత్రులలో ఉండలేక వారు పడే బాధ అంతా ఇంత కాదు. నరకయాతన. అటు రోగి, ఇటు కుటుంబ సభ్యులు. క్యాన్సర్ నాలుగవ దశలో ఉన్న వారు నొప్పిని భరించలేక ఏడుస్తుంటారు, అరుస్తుంటారు. అటువంటి వారికి ఏదోఒక ట్రీట్‌మెంట్ కావాలి. అందుకోసం గౌరవ ముఖ్యమంత్రిగారు మానవీయకోణంలో 33 జిల్లాల్లో పాలియేటీవ్ కేంద్రాలను అందుబాటులో తీసుకువస్తున్నాము. ఇప్పటికే 16 జిల్లాలలో ప్రారంభించాము. రాబోయే రెండుమూడు నెలల్లో మిగతా అన్ని జిల్లాలలో విస్తరిస్తాం. పాలియేటీవ్ కేంద్రాలలో రెండు మూడు రకాల సేవలు అందిస్తున్నాము. ఒక డాక్టరును, ఒక వెహికిల్ ఇచ్చి ఇంటి వద్దనే వారికి కావాల్సిన మందులు ఇవ్వడం, ఆ నొప్పి భరించే విధంగా, వారికి నిద్ర పట్టే విధంగా అవసరమైన చికిత్స చేయడం, లేదు ఇంటి దగ్గర ఉండకుండ హాస్పిటల్‌కు వస్తామంటే, హాస్పిటల్‌లో వారితో వచ్చే అటెండెంట్‌కు ఉచితంగా భోజనం పెడుతున్నాం, పేషెంట్‌కు ఉచితంగా భోజనం పెడతాము, చివరి దశవరకు వారికి పైసా ఖర్చు లేకుండా ట్రీట్‌మెంట్ ఇచ్చే పాలియేటీవ్ కేంద్రాలను కూడా దేశంలోనే మొట్టమొదటిసారి 33 జిల్లాల్లో ప్రారంభించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. 18 నుంచి 30కి బ్లడ్ బ్యాంకులను పెంచడం జరిగింది. ధనికులకు మాత్రమే అందుబాటులో

ఉండే కిడ్నీ, గుండె, లివర్, లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ గురించి మాట్లాడితే 30, 40, 50 లక్షల రూపాయలు ఉండేవి, ఇది పేదలకు కలలో కూడా ఊహించనటువంటి ఇలాంటి ఆపరేషన్స్ ఉస్మానియా, నిమ్స్, ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ కింద ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కిడ్నీ, గుండె, లివర్, లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తున్నాము. ఈ మధ్య ఊపిరితిత్తులను విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

7.10 రా. బోన్ మ్యారో, స్టెమ్ సెల్‌లాంటి సేవలు కూడా అందుబాటులోకి తెచ్చాము. మనిషి చనిపోయిన తరువాత శవాన్ని భద్రపరిచే మార్చురీలో దుర్గంధం లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు 32 కోట్ల రూపాయలతో 61 మార్చురీలను ఆధునీకరించే కార్యక్రమాన్ని చేయించడం జరుగుతున్నది. అదే విధంగా MRI, CT SCAN మిషన్‌లను కూడా ఏర్పాటు చేయించాము. గతంలో కొద్ది సంఖ్యలోనే ఉండేవి. ఇవ్వాళ రెండు MRIలు పెట్టాం, 14 సి.టి స్కాన్‌లు పెట్టాం, రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రంలో కూడా సి.టి స్కాన్ సేవలు పేదలకు ఉచితంగా జిల్లా ఆసుపత్రులలో అందుబాటులోకి తీసుకొస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కేసీఆర్ కిట్ అనేది మరో గొప్ప విప్లవాత్మకమైన మార్పు. ఇది దేశంలో ఎక్కడా అమలు చేయలేదు. కేసీఆర్ కిట్ అంటే ప్రభుత్వాసుపత్రులలో ఇచ్చే కిట్ ఒకటే అని అందరూ అనుకుంటున్నారు. కానీ కేసీఆర్ కిట్ వెనుక చాలా ప్రయత్నమున్నది, చాలా ఆలోచన ఉన్నది, అందులో మానవీయ కోణమున్నదనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. కేసీఆర్ కిట్ అనగానే కాన్పు అయిన తరువాత 16 రకాల వస్తువులతో కూడిన సూట్‌కేసును తల్లికి ఇస్తున్నారు, అది మాత్రమే కేసీఆర్ కిట్ అని కొందరు అనుకుంటున్నారు. కానీ దాని వెనక ముఖ్యమంత్రి గారి ఆలోచన పేద కుటుంబాలలోని ఎనిమిది నెలల గర్భంతో ఉన్న మహిళ కూడా కూలీ పనికి వెళుతున్నది, రెక్కాడితే గాని డొక్కాడని తల్లులు ప్రసవం సమయంలో తల్లి చనిపోవడమో, బిడ్డ చనిపోవడమో వంటి అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారని గౌరవ ముఖ్యమంత్రి గారు గుర్తించి ఎలాగైతే ఆడపిల్లల పెళ్లి గురించి "కళ్యాణలక్ష్మి పథకాన్ని" అమలులోకి తెచ్చారో ఆ పేదింటి ఆడపిల్లలు ప్రసవ సమయంలో కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని ఈ కేసీఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మిలతోబాటు ఈ కొత్త బడ్జెట్‌లో కేసీఆర్ న్యూట్రీషియన్‌ను కూడా తేవడం జరిగిందంటే ఇది పేదల పట్ల మా ప్రభుత్వానికున్న కన్‌సర్న్ అని సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ కేసీఆర్ కిట్ గొప్పతనమేమంటే గర్భం దాల్చిన తల్లి 12 వారాలలోపలే మా ఆశాలు, ఏఎన్ఎంలు వారిని గుర్తించి ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి వారికి అవసరమైన పరీక్షలు, అవసరమైన ట్రీట్‌మెంటు ఇవ్వడంతోబాటు నాలుగు వేల రూపాయలను అందించే ప్రయత్నం చేస్తున్నాము. ఈ రకంగా నాలుగు వేల రూపాయలు ఇస్తే ఆ తల్లి వ్యవసాయ పనులకో, కూలీ పనులకో, ఇతరత్రా పనులకో వెళ్లకుండా తన ఖర్చులకు డబ్బులుండాలని గర్భం దాల్చిన నాలుగవ నెలలోనే అంటే 12 వారాలలోపలే నాలుగు వేల రూపాయలను వారికి అందిస్తున్నాము.

అంతే కాకుండా ఫ్రీక్వెంటుగా నాలుగు యాంటీనేటల్ చెకప్స్ వారికి చేయించి అవసరమైన స్కానింగులు, పరీక్షలు ఉచితంగా చేయించడంతోబాటు మన ముఖ్యమంత్రి గారు 3వందల "అమ్మ ఒడి" వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. ఆశా వర్కరు ఆ గర్భిణీ స్త్రీని "అమ్మ ఒడి" వాహనంలో ఎక్కించుకొని పిహెచ్‌సికి తీసుకొచ్చి పరీక్షలు చేయించి తిరిగి "అమ్మ ఒడి" వాహనంలో వాళ్ల ఇంటి దగ్గర దించే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. అంటే "అమ్మ ఒడి" వాహనాలను తీసుకొచ్చాం, మొదటి కాన్పు చెకప్‌లో నాలుగు వేల రూపాయలను ఇస్తున్నాం, ప్రభుత్వాసుపత్రులలో కాన్పు అయిన వెంటనే ఆడపిల్ల పుడితే నాలుగు వేల రూపాయలు, మగ పిల్లాడు పుడితే మూడు వేల రూపాయలు ఇచ్చి అంతటితో ఊరుకోకుండా ఆ పుట్టిన పిల్లలకు పోలియో రాకుండా వారు బాగా ఎదగాలి, మంచి పిల్లలను భవిష్యత్తు సమాజానికి అందించాలనే ఉద్దేశంతో మూడు నెలల సమయంలో పోలియో సందర్భంగా పోలియో చుక్కలు

వేయగానే మరలా ఆ తల్లికి మూడు వేల రూపాయలను అందిస్తున్నాము. ఆ పిల్లలకు తొమ్మిది నెలలు ఉన్నప్పుడు మళ్లీ పోలియో చుక్కలు వేయించుకునేటప్పుడు మళ్లీ మూడు వేల రూపాయలను ఇస్తున్నామంటే తల్లి ఆరోగ్యాన్ని, పిల్ల ఆరోగ్యాన్ని గురించి ఆలోచించే అద్భుత కార్యక్రమం కేసీఆర్ కిట్ అని తెలియజేస్తున్నాను. ఆ తల్లికి, పుట్టిన పిల్లలకు అవసరమైన వస్తువులే కాకుండా ఆ తల్లి ఆరోగ్యంగా ఉండాలి, పుట్టిన బిడ్డ పోలియో చుక్కలు వేసుకొని ఆరోగ్యంగా ఉండాలనే ఒక అద్భుతమైన ఆలోచనను అమలు చేసినందుకు దీని ఫలితం ప్రభుత్వాసుపత్రులలో 30శాతం కాన్పుల నుంచి ఇవ్వాళ 54శాతానికి పెరిగాయి. రాష్ట్రం ఏర్పాటైననాడు మన దగ్గర వ్యాక్సినేషన్ 74శాతముంటే ఇప్పుడు వంద శాతం వ్యాక్సినేషన్‌కు చేరుకున్నాం. గతంలో లక్షకు 92 తల్లి మరణాలు ఉంటే ఇప్పుడు దానిని 56కు తగ్గించి మనం దేశంలోనే మూడవ స్థానానికి వచ్చాము. గత సంవత్సరం వరకు తమిళనాడు రాష్ట్రం మూడవ స్థానంలో ఉండి మనం నాలుగవ స్థానంలో ఉండగా నిన్ననే వచ్చిన ఫలితాల ప్రకారం తమిళనాడు రాష్ట్రాన్ని దాటిపోయి కేసీఆర్ కిట్ ఫలితంగా 56 మరణాలకు తగ్గించి తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానానికి చేరుకున్నది.

"ఆరోగ్యశ్రీ" అనేది మరో అద్భుతమైన కార్యక్రమం. దీనిని వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ప్రారంభించినా దానిని మరింత బలోపేతం చేసి మంచిని మంచి అనే గొప్ప సంస్కారమున్నటు వంటి ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం. మేం మంచి పథకాలను కొనసాగించాం, బలోపేతం చేశాం. ఆనాడు "ఆరోగ్యలక్ష్మి" ఒక కుటుంబానికి రెండు లక్షల రూపాయలకే పరిమితమైతే ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి గారు "ఆరోగ్యలక్ష్మి" యొక్క పరిమితిని అయిదు లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. ఆ అయిదు లక్షల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోకుండా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఇరవై లక్షల రూపాయలు అవుతున్నాయని ఆలోచించి అటువంటి ప్రత్యేకమైన పరిస్థితులలో "ఆరోగ్యశ్రీ" కింద పది లక్షల రూపాయల వరకు ఉచితంగా చేసే విధంగా మా ప్రభుత్వం అనుమతించిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కొంత మంది తెలియక "ఆయుష్మాన్ భారత్" అని నిన్న, మొన్నటి వరకు మాట్లాడారు, వారేమో సభలో లేరు. "ఆరోగ్యశ్రీ"కి, "ఆయుష్మాన్ భారత్" కు చాలా తేడా ఉన్నది. "ఆయుష్మాన్ భారత్‌కు" కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిబంధనల ప్రకారం ఈ రాష్ట్రంలో "ఆయుష్మాన్ భారత్" సేవలు కేవలం 26శాతం కుటుంబాలకు మాత్రమే అందుతాయి. కానీ "ఆరోగ్యశ్రీ" సేవలు 90లక్షల కుటుంబాలకు అందుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో "ఆయుష్మాన్ భారత్" కావాలంటే ఏమవుతుందంటే 90 లక్షల నుంచి 26 లక్షలు తీసేస్తే 64శాతం మంది ప్రజలు వైద్యానికి దూరమైపోతారు. అయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం రెండింటినీ అంటే "ఆరోగ్యశ్రీ"ని "ఆయుష్మాన్ భారత్‌ను" కలిపి అందరికీ సేవలందించే కార్యక్రమం చేస్తూ రెండు లక్షల రూపాయలు ఉన్న దానిని అయిదు లక్షల రూపాయలకు పెంచిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం.

"కంటి వెలుగు" కార్యక్రమం వంటిది ప్రపంచంలోనే ఒక పెద్ద కార్యక్రమం, ఇది పేదలకోసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా కేవలం అయిదు నెలల కాలంలోనే ఒక కోటి యాభై లక్షల మందిని స్క్రీన్ చేసి 41 లక్షల మందికి ఉచితంగా కంటి అద్దాలను ప్రసాదించిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం. ఇటువంటి ఆలోచన ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదు. మొత్తం మాస్ ఐస్ స్క్రీనింగ్ జరిగి ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి అద్దాలను ఇచ్చి వారికి అవసరమైన ఆపరేషన్‌లను చేసే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది.

350 బస్తీ దవాఖానాలను హైదరాబాదు నగరంలో ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తే ఇప్పటికే 254 బస్తీ దవాఖానాలు అద్భుతంగా పనిచేస్తూ బస్తీలలో ఉండే సుస్తీని దూరం చేశాయి. పేదలకు సుస్తీ లేకుండా బస్తీ దవాఖానాలు అత్యద్భుతమైన సేవలను అందిస్తున్నాయి. అంతటితో ఆగకుండా బస్తీ దవాఖానాల సేవలను గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లా కేంద్రాలలో ఉండే అన్ని పట్టణాలలో కూడా బస్తీ దవాఖానాల

సేవలను విస్తృతంగా ఇవ్వాలని ఆలోచన చేసి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. బస్తీ దవాఖానాల స్ఫూర్తితో పల్లెల్లో పల్లె దవాఖానాలను కూడా ప్రారంభించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో "టి-డయాగ్నోస్టిక్స్" సేవలను ప్రారంభించి 19 లక్షలా 61వేల మందికి ఇప్పటివరకు "టి-డయాగ్నోస్టిక్స్" ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరిగింది.

మరో గొప్ప కార్యక్రమం తెలంగాణ హెల్త్ ప్రొఫైల్. ఈ మధ్యనే అటు ములుగు, సిరిసిల్ల జిల్లాలలో మొట్టమొదటిసారిగా దేశంలోనే పౌరుల యొక్క హెల్త్ ప్రొఫైల్‌ను నిర్ణయించి అత్యవసర పరిస్థితులలో వారికి మంచి సేవలు అందే విధంగా వాళ్ల హెల్త్ రికార్డును మెయింటెయిన్ చేయడంతోబాటు డిజిటల్ హెల్త్ కార్డును ఇచ్చే విధంగా ఒక మంచి కార్యక్రమాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా మన తెలంగాణ రాష్ట్రంలో ములుగు, సిరిసిల్ల జిల్లాలలో ప్రారంభించాము. రాబోయే రెండు నెలల్లోగా దీనిని పూర్తి చేసుకొని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం మొత్తం రాష్ట్రంలోని ప్రతి పౌరుని యొక్క హెల్త్ ప్రొఫైల్‌ను తయారుచేసి వారికి అత్యున్నతమైన సేవలు అందించే విధంగా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలియజేస్తున్నాను.

కరోనా విషయానికి సంబంధించి నేను ఎక్కువ వివరాల్లోకి వెళ్లను గాని కరోనా విషయంలో మంచి సేవలు అందించామని నీతి ఆయోగ్ గాని, 15వ ఫైనాన్స్ కమిషన్ గాని, ఎకనమిక్ సర్వే గాని రాష్ట్ర ప్రభుత్వం చేసినటువంటి సేవలను, చివరికి మా మిత్రులు వివేక్ గారు గుర్తు చేసినట్లుగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు కూడా తెలంగాణ ప్రభుత్వ పనితీరును ప్రశంసించడం జరిగింది. వ్యాక్సినేషన్‌కు సంబంధించి కూడా మేము ఫస్ట్ డోస్‌లో వంద శాతం పూర్తి చేసుకున్నాము.

7.20 రా. అధ్యక్షా, మొదటి డోస్‌లో భాగంగా 100శాతం పూర్తి చేసుకొని, రెండవ డోస్‌లో 93శాతం పూర్తి చేసుకొని కరోన వ్యాక్సినేషన్‌లో జాతీయ సగటుకంటే కూడా తెలంగాణ రాష్ట్రం ముందే ఉంది. కరీంనగర్ జిల్లానైతే మొదటి, రెండవ డోసులను 100శాతం పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనే కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని తెలియజేస్తున్నాను. కరోనాలో భాగంగా వచ్చిన బ్లాక్ ఫంగస్‌కు కార్పొరేట్ ఆసుపత్రులు సేవలు అందించలేకపోయాయి. కానీ, మన కోఠిలో ఉన్నటువంటి ఈఎన్‌టి ఆసుపత్రి సిబ్బంది బ్లాక్ ఫంగస్, వైట్ ఫంగస్‌కి కూడా అద్భుతమైన సేవలందించారు. హైదరాబాద్‌లో ఉన్నటువంటి కార్పొరేట్ ఆసుపత్రుల నుండి కొంతమంది కోఠిలో ఉన్నటువంటి ఈఎన్‌టి ఆసుపత్రికి వచ్చి బ్లాక్ ఫంగస్, వైట్ ఫంగస్‌లో వంద శాతం సేవలు పొంది చక్కగా ఇంటికి వెళ్లారు.

108 వాహనాలను 330 నుండి 426కు పెంచుకోవడం జరిగింది. 300 అమ్మఒడి వాహనాలను ఏర్పాటు చేశాం. 50 పరమపద వాహనాలను ఏర్పాటు చేశాం. ఇటువంటి వాహనాలను తీసుకురావాలని ఎప్పుడైనా, ఎవరైనా ఆలోచించారా? ఎవరైనా ఉస్మానియాలోనో, గాంధీలోనో, జిల్లా ఆసుపత్రుల్లోనో, ఏరియా ఆసుపత్రుల్లోనో చనిపోతే, చనిపోయి దుఃఖంలో ఉన్న వాళ్లు, వారి కుటుంబ సభ్యుల శవాలను బయట ఉన్నటువంటి అంబులెన్స్‌లో తీసుకుపోవాలంటే వేల రూపాయలు డిమాండ్ చేసేటువంటి పరిస్థితి ఉండేది. ఆ ఆపదలో ఉన్న కుటుంబాల కొరకు చనిపోయిన కుటుంబ సభ్యున్ని, దుఃఖంలో ఉన్నటువంటి కుటుంబ సభ్యులు పైసా ఖర్చు లేకుండా ఇంటి దగ్గర దించే విధంగా ఈ పరమపద వాహనాలను అందుబాటులోకి తెచ్చాం. అదేవిధంగా 33 ఆలనా వాహనాలను తెచ్చాం. సూపర్ స్పెషాలిటీ సేవలు అటు నిమ్స్ గానీ, ఉస్మానియా గానీ, గాంధీ నుంచి గానీ ప్రతి పిహెచ్‌సి ద్వారా అక్కడి డాక్టర్లతో టెలీమెడిసన్ సేవలు, వీడియోకాల్ సేవలను అందుబాటులోకి తెచ్చాం.

ముఖ్యంగా గుండెపోటుకు సంబంధించి స్టెమీ ప్రోగ్రాం ద్వారా జిల్లా ఆసుపత్రుల్లో తక్షణమే వారికి రిలీఫ్ ఇచ్చి ఈసిజీ తీసి వారికి వైద్యం అందించడం జరుగుతోంది. వైద్య, ఆరోగ్య సిబ్బంది వేతనాలు కూడా పెంచాం. మెడికల్ కళాశాలల్లో పని చేసే వారికి యుజిసి వేతనాలు అందించాలని

గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. అలాగే వైద్య ఆరోగ్య సిబ్బందికి 30శాతం వేతన పెంపును అమలు చేశాం. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా ఇచ్చాం. నర్సింగ్ విద్యార్థులకు గానీ, హౌజ్ సర్జన్స్‌కి గానీ, పిజి విద్యార్థుల స్టైఫండ్‌ను చాలా పెద్దఎత్తున పెంచడం జరిగింది. ఆశా వర్కర్లకు దేశంలోనే అతి ఎక్కువ వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం. మన రాష్ట్రం ఏర్పడిన నాడు ఆశా వర్కర్ల వేతనాలు రూ.1500/- ఉంటే, వాటిని ఇప్పుడు రూ.9750/-ల పెంచుకొని వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. ఆసుపత్రుల్లో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు కూడా పెంచుకున్నాం. పారిశుధ్య సిబ్బంది వేతనాలు కూడా పెంచాలని అప్పుడప్పుడు మా గౌరవ శాసనసభ్యులు నా దృష్టికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక మంచానికి రూ.5,000/- ఖర్చు చేసేది. దానిని ఇప్పుడు కొత్త బడ్జెట్‌లో రూ.7,500/-లకు పెంచుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాదాపు 50శాతం వేతనాలు పెంచడం జరిగింది. దీంతో ఆసుపత్రుల్లో పనిచేసేటువంటి పారిశుద్ధ్య సిబ్బంది వేతనాలు పెరుగుతాయి అలాగే పారిశుద్ధ్య సేవలు మెరుగు పడతాయని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉక్రెయిన్ సంఘటనను టివిల్లో చూస్తుంటే మనందరి మనస్సు కలిచివేస్తుంది. అదేవిధంగా అక్కడ చదువుతున్న వైద్య విద్యార్థుల పరిస్థితిని, వారి తల్లిదండ్రుల పరిస్థితిని, వాళ్ల బాధ, టెన్షన్‌ని, కష్టాన్ని ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు నా దృష్టికి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వాళ్లకష్టాన్ని చూస్తే నాకు చాలా బాధ అనిపించింది. అధ్యక్షా, మన పిల్లలు ఉక్రెయిన్‌కు ఎందుకు పోతున్నారు? భాష రాని చైనాకు పోయి, చైనా భాష నేర్చుకొని చైనాలో ఎంబిబిఎస్ చదివే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఫిలిప్పైన్‌కి పోయి పిల్లలు ఎంబిబిఎస్ ఎందుకు చదువుతున్నారు? అంటే, గత ప్రభుత్వాల పుణ్యాం. ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన పాలకులు వైద్య రంగంలో డాక్టర్ల కొరతను నివారించాలని, డాక్టర్ల అవసరాలను గుర్తించలేకపోయాయి. ఎంబిబిఎస్ పిల్లల యొక్క ఆకాంక్షలను గుర్తించలేకపోయారు. అందుకే ఈరోజు పిల్లలు ఒక ఉక్రెయిన్‌కో, ఒక చైనాకో, ఒక ఫిలిప్పైన్‌కో వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.

గౌరవ ముఖ్యమంత్రి గారు దానిని గుర్తించి 33 జిల్లాల్లో 33 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. రేపు పిల్లలు ఏ ఉక్రెయిన్‌కో, ఏ చైనాకో, ఏ ఫిలిప్పైన్‌కో వెళ్లి చదువుకోవాల్సిన అవసరం ఉండదు. చక్కగా మన దగ్గరనే, మన కళాశాలల్లోనే చదువుకొనే అవకాశం వస్తుంది. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఈ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఉన్నటువంటి ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య కేవలం 700 మాత్రమే. వాటిని ఈరోజుకు 2,840కి పెంచుకోవడం జరిగింది. నాలుగు రెట్లు పెంచుకోవడం జరిగింది. 60 ఏండ్లల్లో వారు 700 సీట్లు తెస్తే, ఆరేండ్లలోనే 2,840కి పెంచిన ఘనత కెసిఆర్ గారిది, టిఆర్ఎస్ ప్రభుత్వానిదని మీకు మనవి చేస్తున్నాను. 2,840 పెంచామని ఆగిపోయామా, ఆగలేదు. మరో 16 కొత్త మెడికల్ కళాశాలలు పెడతాం. అవి కూడా ఈ సంవత్సరం 8, వచ్చే సంవత్సరం 8 అని మొన్న ముఖ్యమంత్రి గారి సూచన మేరకు బడ్జెట్ ప్రసంగంలో కూడా పేర్కొనడం జరిగింది. ఇంకా ఆ 16 వస్తే మెడికల్ సీట్లు ఇంకా పెరుగుతాయి. ఇంకా అప్పుడు ఏమౌతుంది? పిల్లలకు విస్తృతంగా మన రాష్ట్రంలోనే, మనదగ్గరనే చదువుకునే అవకాశం దొరుకుతుంది. అంత దూరం పోయి, అనేక వ్యయ ప్రయాసాలకు లోనయ్యే బాధ తప్పుతుంది. అక్కడకు పోయి డబ్బులు పెట్టాల్సిన అవసరం లేదు. ఆ భాషనేర్చుకోవాల్సిన అవసరం లేదు. చక్కగా మన కాలేజీల్లోనే పిల్లలు ఉచితంగా విద్యను అభ్యసించే అవకాశాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని నేను మీద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

అదేవిధగా 531 నుండి 967కు పిజి సీట్లను పెంచుకోవడం జరిగింది. అంటే, దాదాపు డబుల్. 82 నుండి 150కి సూపర్ స్పెషాలిటీ సీట్లు పెంచుకోవడం జరిగింది. 7 నుండి 33కి నర్సింగ్ కళాశాలలు పెంచుకోవడం

జరిగింది. ఇట్లా, ఇవన్నీ చేస్తున్నాం గనుకనే అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి.

మొన్న నీతి ఆయోగ్ ర్యాంకింగ్ ఇచ్చింది. దేశంలో వైద్య, ఆరోగ్య రంగంలో చక్కని సేవలు అందించే రాష్ట్రాల్లో మొదటి మూడు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఒకటని చెప్పి నీతిఆయోగ్ పేర్కొన్నది. ఎస్‌టిజి గోల్స్ అంటే, కేంద్ర ప్రభుత్వం ఈ వైద్య రంగంలో కొన్ని ప్యారామీటర్స్ పెట్టారు. ఆ ఎస్‌టిజి గోల్స్ రీచ్ కావాలని రాష్ట్రాల యొక్క లక్ష్యంగా నిర్ణయిస్తే, ఆ లక్ష్యాలను నూటికి, నూరు శాతం చేరిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఎమ్ఎమ్ఆర్‌ను 56కు తగ్గించి, ఇప్పుడు తమిళనాడును కూడా దాటాం. ఈమధ్యలో నీతి ఆయోగ్ కొన్ని ర్యాంకులు ఇచ్చింది. పేదల యొక్క వ్యాధిని గుర్తించడంలో, ఆ పేదలకు ఉచిత డయాగ్నొస్టిక్స్ సేవలు అందించడంలో తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా నీతిఆయోగ్ గుర్తించింది. అదేవిధంగా పేదలకు ఆసుపత్రుల్లో సహాయ సేవలు అందించడంలో రెండవ స్థానంలో ఉందని చెప్పింది. అప్పుడే పుట్టిన పిల్లలకు అందించే సేవలు, ఎస్ఎన్‌సియు క్వాలిటీ సేవల్లో దేశంలో తెలంగాణ రెండవ స్థానంలో ఉందని చెప్పడం జరిగింది. మొన్నీమధ్యలో కేంద్ర ప్రభుత్వం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ అనే కార్యక్రమాన్ని చేపట్టి వివిధ డిపార్ట్‌మెంట్స్‌కి అవార్డ్స్ ఇచ్చారు. ఆ అవార్డ్స్‌లో కూడా Health and Wellness Centres లో తెలంగాణకు మొట్టమొదటి స్థానం ఇచ్చింది. NCD Screenings లో తెలంగాణకు రెండవ స్థానం ఇచ్చింది. అదేవిధంగా జాతీయ ఎకానామిక్ సర్వే కొవిడ్‌లో అత్యధిక ప్రాణాలను కాపాడిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని జాతీయ ఎకానమిక్ సర్వే మనల్ని ప్రశంసించింది. N-Quash లో 119 ఆసుపత్రులను క్వాలిటీ సేవలు అందిస్తున్న ఆసుపత్రులుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అవార్డులైతే ఇచ్చింది కానీ, కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదు.

అనేకసార్లు అప్పటి ఆరోగ్య మంత్రులు, రాష్ట్రప్రభుత్వం, స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కలిసి కేంద్ర ప్రభుత్వానికి అనేకమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. రాష్ట్రానికి మెడికల్ కళాశాలలు మంజూరు చేయాలని అడిగితే దేశంలో 171 మెడికల్ కళాశాలలు మంజూరు చేస్తే, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఒక్కటంటే, ఒక్కటి కూడా మెడికల్ కళాశాల ఇవ్వకుండా పక్షపాత ధోరణి చూపించింది. తెలంగాణకు అన్యాయం చేసింది కేంద్రంలో ఉండేటువంటి బిజెపి ప్రభుత్వం. 171 కాలేజీలు ఇస్తే, ఒక్కటంటే ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వరా అధ్యక్షా. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఎక్కడా నిరుత్సాహపడలేదు. వాళ్లు ఇస్తే ఇచ్చారు, ఇవ్వకపోతే ఇవ్వలేదు అనుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండే 33 జిల్లాలకు 33 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్న నాయకుడు కెసిఆర్ గారని మనవి చేస్తున్నాను.

అంతే కాదు అధ్యక్షా, నిన్న మొన్నా. ఎంత దుర్మార్గమంటే అధ్యక్షా. Global Centre for Traditional Medicine అనే ఒక ఆసుపత్రిని World Health Organisation(WHO) వారు భారతదేశానికి ఇచ్చారు. ఇస్తే, దానిని మన రాష్ట్రంలో పెడతామని ఫిబ్రవరి 18వ తేదీన నాకు కేంద్ర మంత్రివర్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు ఉత్తరం వ్రాశారు. గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో రెండువారాల్లోపే అవును, ఇది హైదరాబాద్‌లో పెట్టండి, ఉచితంగా భూమి, అనుమతులిస్తామని, అవసరమైన సంపూర్ణమైన సహకారం ఇస్తాం హైదరాబాద్‌లో పెట్టండి అని నేను తిరిగి వారికి లేఖ వ్రాయడం జరిగింది. మా కార్యదర్శి రిజ్వీ గారు కూడా కేంద్ర కార్యదర్శికి లేఖ వ్రాశారు. కానీ, ఎంత దుర్మార్గం అధ్యక్షా. వాళ్లకు ఎంతసేపు బుల్లెట్ రైలు వచ్చినా గుజరాతే కనిపిస్తుంది. ఏది వచ్చినా గుజరాతే కనిపిస్తుంది. WHO ద్వారా వచ్చినటువంటి Global Centre for Traditional Medicine ను తీసుకుపోయి గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో పెడుతున్నారు. తెలంగాణకు ఇస్తామని స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో పెడుతున్నామని క్యాబినెట్‌లో అప్రూవల్ తీసుకోవడం జరిగింది. ఉచితంగా భూమి, అనుమతులు, సహాయ సహకారాలు అందిస్తామని, మీరు కోరుకున్న దగ్గర అనువైనటువంటి ఎంత భూమి కావాలంటే అంత భూమి

ఇస్తామని చెబితే కూడా దానిని తీసుకుపోయి గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో పెడతావని మరోసారి వారి బుద్ధిని చాటుకున్నారు.

7.10 రా. Infant mortality rate జాతీయ సగటు 32% ఉంటే, తెలంగాణలో 23% ఉంది. గర్భిణీ స్త్రీల డెలివరీ మరణాలు జాతీయ సగటు 103% ఉంటే, తెలంగాణలో 56% ఉంది. వాక్సినేషన్‌లో జాతీయ సగటు 79% ఉంటే, తెలంగాణలో వందకు వంద శాతం వాక్సినేషన్ అయింది. ఆసుపత్రుల్లో ప్రసవాలు institutional deliveries, may be government or private, తెలంగాణలో 97% ఉంటే జాతీయ సగటు 79% ఉంది. ఈ రకంగా అద్భుతమైన ఫలితాలను మన రాష్ట్రం సాధిస్తూవుంది. కరోనా నేపథ్యంలో ఈ సారి బడ్జెట్‌ను దాదాపు రెట్టింపు చేశారు మన ముఖ్యమంత్రిగారు. రూ. 11,440 కోట్లు ప్రజా ఆరోగ్య పరిరక్షణకై, వైద్య రంగంలో మెడికల్ కాలేజీల స్థాపనకై కేటాయించారు. ఇంత మంచి బడ్జెట్‌ను ప్రతిపాదించాము కాబట్టి గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్లను విత్ డ్రా చేసుకుని ఏకగ్రీవంగా ఈ బడ్జెట్‌ను ఆమోదించాలని కోరుతున్నాను.

ఎందుకంటే ఈ రంగం, ఆ రంగం అని కాకుండా, Diet charges పేదలకు అన్నం పెట్టే కార్యక్రమం. దానికి గతంలో రూ.40/- పర్ హెడ్ ఫిక్స్ చేశారు. వారికి మంచి నాణ్యమైన భోజనం దొరకడం లేదని దానిని రెట్టింపు చేసి 80 రూపాయలు ఇస్తున్నాము. టిబి, కాన్సర్ రోగులకు గతంలో 56 రూపాయలు ఉంటే,రెట్టింపు చేసి 112 రూపాయలు చేశాము. మందులు లేనే పరిస్థితే రావద్దని మెడికల్ బడ్జెట్‌ను రూ.500 కోట్లకు పెంచాము. హైద్రాబాదులోని ప్రభుత్వ ఆసుపత్రులకు జిల్లాల నుంచి పేషెంట్లను తీసుకుని వారికి సంబంధించిన వారు కూడా వస్తారు కాబట్టి వారికి భోజనం ఇబ్బంది కాకూడదు కాబట్టి వారికి సబ్సిడీతో ఐదు రూపాయలకే భోజనం సదుపాయంతోపాటూ వారు ఉండటానికి షెల్టర్లు కడుతున్నాము. పేషెంట్లు ఆసుపత్రి బెడ్ల మీద ఉంటే వారి సంబంధీకులు మాత్రం ఫుట్‌పాత్‌లమీద పడుకుంటున్నారు. వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికోసం night shelters/shelter homes ఆసుపత్రి ప్రాంగణంలోనే ఏర్పాటు చేసే కార్యక్రమం తీసుకురావడం జరిగింది.

కొత్త మెడికల్ కాలేజీలకు రూ.1000 కోట్లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రూ.1000 కోట్లు, వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి కోసం రూ.250 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. మనిషి పుట్టుక నుంచి చివరి మజిలీ దాకా అన్ని కోణాల్లో ఆలోచించినటువంటి మానవీయ ప్రభుత్వం టి.ఆర్.ఎస్ ప్రభుత్వం. పుట్టుక నుంచి అంటే కేసీఆర్ కిట్టు, గర్భంలో పిండం పడినప్పటినుంచి ఆలోచన చేశాము. పుట్టుక నుంచి చివరికి చనిపోతే ఆ శవాన్ని ఆసుపత్రి నుంచి పైసా ఖర్చు లేకుండా ఇంటికి తీసుకుపోయే వరకూ కూడా ఆలోచించినటువంటి ప్రభుత్వం టి.ఆర్.ఎస్ ప్రభుత్వం. పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి క్రింద సకల వసతులతో వైకుంఠదామాలు కట్టాము.

గౌరవ సభ్యులు రాజేందర్‌రెడ్డి గారు డయాలిసిస్ సెంటరు గురించి అడిగారు. ప్రతి నియోజకవర్గంలో డయాలసిస్ సెంటరును పెడతాము. మీ నియోజకవర్గంలో తప్పకుండా డయాలసిస్ సెంటరుతోపాటూ, మీరు అడిగిన నర్సింగ్ కాలేజీ కూడా- జిల్లాకి ఒక నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. తప్పకుండా నారాయణ్‌పేట్‌లో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవనీయులు భట్టిగారు అసలు డాక్టర్ల నియామకమే జరగలేదు అన్నట్టుగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2437 మంది డాక్టర్లను, 2463 స్టాఫ్ నర్సులను నియమించాము. అదే పద్ధతిలో భట్టిగారు, రాష్ట్రంలో ఉన్న అన్ని ఖాళీలను కూడా నింపుతాము. పాపం భట్టిగారికి రాసిచ్చినోళ్ళు కాగితం తప్పు ఇచ్చారు. ఉస్మానియా దవాఖానలో 60 డాక్టర్లకు 30 ఖాళీ ఉన్నాయి అని భట్టిగారు పొరపాటున చదివారు. పాపం వారిని నేను తప్పుబట్టను. అది మీ తప్పు కాదు, రాసిచ్చినోళ్ళ తప్పు. ఉస్మానియా ఆసుపత్రిలో మంజూరు అయిన డాక్టరు పోస్టులు 189 అయితే ప్రస్తుతం అక్కడ 159 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు.

భట్టి గారూ, మీరేమీ రంధి పడకండి. 189 పోస్టులకు 159 doctors are working. మిగతావి కూడా నిన్ననే ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసిన భర్తీలలో డాక్టర్లు, స్టాఫ్‌నర్సులు అందరూ ఉన్నారు. అన్నీ పోస్టులు కూడా నింపుతాము.

అసలు ఇదంతా మీ (భట్టి/కాంగ్రెస్) పుణ్యమే. గతంలో మీరు మెడికల్ కాలేజీలు పెట్టి ఉంటే ఈ కొరత ఉండేది కాదు. ఈ కొరత ఎందుకొచ్చింది అంటే అది మీ పుణ్యమే భట్టి అన్నా. ఇప్పుడు భవిష్యత్తులో అలాంటి పరిస్థితి రాకుండా ఉండే విధంగా ఈ జాగ్రత్తలన్నీ తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. అక్బరుద్దీన్‌గారు, ఓల్డ్ సిటీలో డయాలసిస్ సెంటర్లు పెట్టాలని, టి-డయాగ్నొస్టిక్ సేవలు విస్తృతపరచాలని అడిగారు. తప్పకుండా ఓల్డ్ సిటీలో డయాలసిస్ సెంటర్లు, టి- డయాగ్నొస్టిక్ సేవలు మరింత విస్తృతపరిచి అందిస్తామని, నిజామియా టిబ్బి కాలేజీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు కేటాయిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ మరొక్క సారి అన్నీ కట్ మోషన్లు విత్‌డ్రా చేసుకుని ఏకగ్రీవంగా ఈ పద్దును ఆమోదించి ఆదర్శంగా నిలపాలని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER:- Any clarifications?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్ శోష వచ్చింది. వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగారి సమాధానం విని శోషవచ్చింది సార్ మాకు. ఇదెక్కడ అన్యాయం సార్. మేము అడిగినవి ఒక్కటి కూడా చెప్పలేదు. డయాగ్నొస్టిక్ సెంటర్ల గురించి మీ ప్రభుత్వంలో ఏమీ లేవు, ఇప్పుడే మేము మొదలు పెట్టాము అన్నారు. సరే మా టైంలో ఏమీలేవన్నారు. మా టైంలో ఏం జరిగిందో నేనూ చెప్పాను. ఐనా కూడా దాన్ని మాత్రం వదిలిపెట్టట్లేదు. ఇందాక నేను చెప్పినపుడు వారు సభలో లేరు. ఆరోజుల్లో కూడా డయాగ్నొస్టిక్‌సెంటర్లు 104 అంబులెన్సు ద్వారా ప్రతి నెలా ఊరూరూ తిప్పేవారు. 104 అంబులెన్సులో ఊరూరూ వెళ్ళి సాధ్యమైనన్ని పరీక్షలు చేసే వారు. అన్ని టెస్టులు చేసేవారు. ఇంకా ఏమైనా అవసరం అయితే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి పంపించేవారు. ఈరోజు అసలు ఆ104 అంబులెన్సుని కనపడనీయకుండా చేశారు. హరీష్‌రావు గారూ, 104 అంబులెన్సులను పెంచాలి గానీ అసలు లేకుండా చేస్తే ఎట్లా సార్. అట్లాగే, నేను మెడికల్ కాలేజీల గురించి అడిగాను. ఖమ్మంలో ఒక మెడికల్ కాలేజీ కావాలని అడిగాను, నేను అడిగింది చెప్పలేదు కానీ మిగతావన్నీ చెప్పారు. ఖమ్మంకి ఒక మెడికల్ కాలేజీ, మధిరకు ఒక నర్సింగ్ కాలేజీని ఇవ్వండి. . .

శ్రీ టి.హరీష్‌రావు:- అన్నా, గతంలో నువ్వు డెప్యూటీ స్పీకరుగా పద్మారావుగారు కూర్చున్న జాగలో కూర్చున్నావు. నాలుగు సార్లు ఎం.ఎల్.ఏగా గెలిచావు. అయినాగానీ మీ కాంగ్రెసు ప్రభుత్వం నీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఇవ్వలేదు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు మీకు 100 పడకల ఆసుపత్రి ఇచ్చారు, సీతక్కకు మెడికల్ కాలేజీ ఇచ్చారు. మీరేమన్నా ప్రతిపక్షం అని చూశామా? ప్రతిపక్షం అయినా, రోజూ నువ్వు మమ్మల్ని తిట్టినా మధిరలో ఉన్నది కూడా తెలంగాణ ప్రజలే అని 100 పడకల ఆసుపత్రి ఇచ్చాము. సీతక్క మమ్మల్ని రోజూ తిట్టినా ములుగులో ఉన్నదికూడా తెలంగాణా బిడ్డలే, గిరిజన బిడ్డలు, ఆదివాసీ బిడ్డలు అని మెడికల్ కాలేజీ ఇచ్చాము. ఇంత మంచిగ చేస్తే నువ్వు అభినందిచాలిగదనే.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఒకసారి చెప్పాను సార్, మళ్ళీ లేచి మళ్ళీ మొదలు పెడితే ఎట్లా సార్ తట్టుకునేది. ఖమ్మంకి ఒక మెడికల్ కాలేజీని, మధిరకు ఒక నర్సింగ్ కాలేజీని ఇస్తున్నారా? లేదా చెప్పండి. ఊరూరూ తిరిగే 104 అంబులెన్సును గురించి ఆలోచనచేయండి.

7.40 రా. చాలా ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పేషెంట్లని తమకు బిల్లులు రావడం లేదని యాజమాన్యం వాళ్లు వైద్యం అందించడం లేదు. కేసుల్ని రిజెక్ట్ చేస్తున్నారు. దీని గురించి మీరు రెవ్యూ చేసి, బిల్స్ ఏవన్నా పెండింగ్ ఉంటే వాటన్నిటినీ క్లియర్ చేసి, ఆరోగ్య శ్రీ క్రింద ఎన్‌రోల్ అయినటువంటి ఆసుపత్రులు పేషెంట్లని రిజెక్ట్ చేయకుండా చూడాల్సిన బాధ్యత కూడా మీదేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. థాంక్యూ.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! منسٹر صاحب نے یونانی دواخانہ کا تو ذکر کیا، اس کے لئے میں ان کا شکریہ ادا کرتا ہوں، لیکن اگر عثمانیہ دواخانہ بنانے کے بارے میں بھی بول دیں تو بڑی مہربانی ہوگی۔

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, భట్టిగారూ, 104లో ఆ టెస్టు, ఈ టెస్టు కాదు, ఏదీ చేయలేదు మీరు. అందులో బీపి చూసుడు, గంతే ఉండేది. ఎందుకంటే టెస్టులు చేసే పరిస్థితి లేదు. ఉత్త బీపి, షుగర్ టెస్టు ఉండేది తప్ప, అందులో బ్లడ్ టెస్ట్‌గాని, లైవ్ టెస్టుగానీ లేదు. అంతకంటే మంచిగా, మేము పేదల పట్ల కన్‌సర్న్ ఉన్నవాళ్లం కాబట్టి, మీకు ఉండి ఉంటే పరిస్థితి ఇలా ఉండకపోవును. మీకు నిజంగా కన్‌సర్న్ ఉంటే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని సినిమా పాటలు రాకపోవును. మీకు కన్‌సర్న్ ఉంటే మన పిల్లలు ఫిలిప్పెయిన్‌కో, ఉక్రెయిన్‌కో, చైనాకో పోయే పరిస్థితి ఉండకపోవును. మీకు కన్‌సర్న్ ఉంటే అరవై ఏళ్లలో తెలంగాణలో జిల్లాకొక మెడికల్ కాలేజీ వస్తుండె. మీకు కన్‌సర్న్ లేదు కనుకనే అధికారం పోయింది.

ఇక బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు పెట్టిన తరువాత 104ల అవసరం లేదు. మేము అక్కడ డాక్టర్లను పెట్టి, టి-డయాగ్నస్టిక్ సెంటర్ల ద్వారా వాళ్ల రక్త పరీక్ష, మూత్ర పరీక్ష, ఇలా 57 రకాల పరీక్షలు ఉచితంగా చేసి, వారి సెల్‌ఫోన్‌కి డైరెక్ట్‌గా మెస్సేజ్ పంపిస్తున్నాము. అటు డాక్టరుకు, రక్త పరీక్ష చేయించుకున్న పేషెంటు సెల్‌ఫోన్‌కు 24 గంటల్లో, 57 రకాల పరీక్షా ఫలితాలను ఉచితంగా పంపిస్తున్నాము. నేను ఇంకొక మాట చెబుతాను, అతిశయోక్తి కాదుగాని, మా సిద్దిపేట పోలీసు కమిషనర్ శ్వేత ఈరోజు ఉదయం నాకు ఫోన్ చేసింది. ఆమె నాతో ఏం చెప్పిందంటే- సార్ నిజంగా ఈ టి-డయాగ్నస్టిక్ గురించి మీరు అక్కడా, ఇక్కడ మాట్లాడుతుంటే నేను ఏమిటో అనుకున్నా. నాకు హెల్త్ బాగోలేకపోతే, హస్పిటల్‌కి వెళ్లి 9 గంటలకు బ్లడ్ శాంపిల్ ఇచ్చాను. 11 గంటలకు నేను ఏదో మీటింగ్‌లో ఉంటే నా సెల్‌ఫోన్ మోగింది. చూస్తే మొత్తం బ్లడ్ రిపోర్ట్స్ అన్నీ కూడా వచ్చేసినాయి. ఇంత అద్భుతంగా ఉన్నది మంత్రిగారూ, చాలా సంతోషం, I felt so happy అని మా సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఈరోజు ఉదయమే నాకు రిక్రూట్ అయిన కానిస్టేబుళ్లకి ట్రెయినింగ్ ఇచ్చే విషయంలో, ఒక ట్రెయినింగ్ క్యాంప్ గురించి నేను ఫోన్ చేస్తే ఆమె చెప్పింది.

మనకు అందుతున్న ఫలితం ఇది. అందువల్ల పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు వచ్చిన తరువాత 57 రకాల పరీక్షలు ఉచితంగా చేసి, వారి సెల్‌ఫోన్‌కి మెస్సేజ్ ఇచ్చే కార్యక్రమం నడుస్తున్నది.

ఇకపోతే రెండవది. ఖమ్మంకు మెడికల్ కాలేజీ ఇస్తున్నాం, ఖమ్మం జిల్లాకు నర్సింగ్ కాలేజీని ఇస్తున్నాం. ఈరోజు ఉదయమే ఖమ్మం జిల్లా కలెక్టర్‌గారికి నేను లేఖ రాసినా. ఖమ్మం మెడికల్ కాలేజీకి, నర్సింగ్ కాలేజీకి మంచి అనువైన స్థలం చూసి, వెంటనే ప్రతిపాదనలు పంపండి అని జిల్లా కలెక్టర్‌గారికి నేను ఈ రోజే ఉత్తరం కూడా రాయడం జరిగిందని భట్టిగారికి తమరి ద్వారా తెలియజేసు కుంటున్నాను. మాకు మీలాగా తారతమ్యం లేదన్నా. ములుగులో సీతక్కకి ఇవ్వలేదా మెడికల్ కాలేజీ, అడుగు అన్నా, మీ సోదరీమణి, మా సోదరీమణి, మా సీతక్కకి కూడా మెడికల్ కాలేజీ ఇచ్చినం కదే అన్నా? అరె, ఇవ్వలేదని చెప్పు నువ్వు. అందువల్ల ఖమ్మం జిల్లాకు కూడా మెడికల్ కాలేజీతోపాటు, నర్సింగ్ కాలేజీని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇస్తారు. మా పాలసీ ఒక్కటే. భట్టన్నా, మీ ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదా? వస్తున్నాయా, లేదా? అధ్యక్షా నేను వీడియో కూడా తెప్పించుకున్నా- భట్టిగారి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు పోతున్నాయా, లేదా అని, వీడియో కూడా తెప్పించా. నువ్వు నాగార్జునసాగర్ క్యాంప్‌లో క్వార్టర్ తీసుకున్నావు, ఆ క్వార్టర్‌లో ఉంటున్నావు. రోజుకు 45 నిమిషాలు నల్లా వస్తున్నది. అవి తక్కువ వస్తున్నాయంటే, కొత్త ట్యాంకు కట్టి, కొత్త పైప్ లైన్ వేసి, మీ ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు గంటన్నర సేపు ఇస్తున్నాం. మీ ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయి. అంతేకాదు, మధిరలో కూడా మీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కూడా మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయి.

بلعلہ بھائی! عثمانیہ دواخانہ کے بارے میں ہائی کورٹ میں کیس چل رہا ہے۔ کورٹ کا کیس ختم ہوتے ہی حکومت عثمانیہ دواخانہ کی نئی عمارت بنانے کے لئے تیار ہے۔

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, వారిని నేను కోరేది ఒక్కటే. మా మధిర నియోజక వర్గానికి ఒక నర్సింగ్ కాలేజీ కావాలని అడిగాను. ఇస్తారా, లేదా అని నేను అడుగుతా ఉన్నాను. ఇవ్వకపోతే ఇవ్వమని చెప్పండి. వారు అది చెప్పకుండా ఖమ్మంకి ఇస్తున్నాము, మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నాం మీ క్వార్టర్‌కి అంటున్నారు. సార్, మిషన్ భగీరథ రాకముందే పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు నుండి అక్కడ ఒక పెద్ద ప్రాజెక్టు ద్వారా ఖమ్మంలో డ్రింకింగ్ వాటర్ స్కీం నడిచింది. ఆ తరువాత మీరు మిషన్ భగీరథ పెట్టి, ఉన్న స్కీంను కూడా డమ్మీ చేశారు, అది వేరే విషయం. వారిని నేను మళ్లీ ఫైనల్‌గా కోరేది ఏమిటంటే నిమ్స్‌కి కావలసినంత ఫండ్స్ రావడం లేదు. దయచేసి ఆ నిమ్స్‌కి కావలసిన బడ్జెట్‌ని కొంత పెంచవలసిందిగా కోరుతున్నాను. అదనంగా ఉస్మానియాకు ఒక బిల్డింగ్ కట్టించండి. మధిరకు మాత్రం అదనంగా నర్సింగ్ కాలేజీని శాంక్షన్ చేయండి. ఖమ్మంకి ఇచ్చేదానితో పాటు, అదనంగా మా మధిరకు కూడా నర్సింగ్ కాలేజీ ఇవ్వాలని కోరుతున్నాను. నేను ఇంతసేపు మిమ్మల్ని రిక్వెస్ట్ చేసినందుకైనా ఒక కాలేజీని శాంక్షన్ చేయండి సార్ మధిరకి.

శ్రీ టి. హరీష్‌రావు :- గౌరవనీయులు భట్టిగారూ, గమనించాల్సింది ఏమిటంటే రాష్ట్రం ఏర్పడిన నాడు ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో పడకల సంఖ్య 17 వేలు. ఇవ్వాళ వాటి సంఖ్య 27 వేలకు పెరిగింది. 17 వేలని 27 వేలకు పెంచడంతో పాటు, 27 వేల పడకలకు కూడా ఆక్సిజన్ సౌకర్యం కల్పించిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, మొత్తం భారతదేశంలో. ఆ 27 వేల బెడ్లతో మేము ఆగలేదు. ఇప్పుడు WHO norms ప్రకారంగా ప్రతి లక్ష జనాభాకు వంద నుండి రెండు వందల పడకల ఆసుపత్రులు ఉండాలంటే, WHO normsని అందిపుచ్చుకుని, ఇప్పుడున్న 27 వేల పడకలకు అదనంగా ఈ రాష్ట్రంలో మరో 25 వేల పడకలు పేదలకు ప్రభుత్వ రంగంలో తేబోతున్నాము. 27 వేలు ప్లస్ 25 వేలు కలిపి మొత్తం 52 వేల పడకలు ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు అందుబాటులోకి రాబోతున్నాయి. రాష్ట్రం ఏర్పడ్డనాడు 17 వేలు, ఇప్పుడు వాటి సంఖ్య 52 వేల దిశగా రాష్ట్ర ప్రభుత్వం పోతున్నది. అంటే నాలుగింతలు పెరిగాం భట్టన్నా. దాన్ని గమనించండి. అలాగే మేము ఏ ప్రోగ్రాం చేసినా చాలా పారదర్శకంగా ఉంటాం. మీరు నిమ్స్ గురించి మాట్లాడారు. మీరు ఎన్నడూ నిమ్స్ గురించి పట్టించుకోలేదు.

(అంతరాయం)

అరె, నువ్వు ప్రశ్న వేస్తావు, దానికి నేను ఆన్సర్ చెయ్యొద్దా అన్నా? నిమ్స్‌కు పైసలిస్తలేవు అని అభాండం వేస్తివి. నేను చెప్పొద్దా? విన్నంక, తక్కువైతే, మళ్లా అడుగు. ఇప్పుడు నేను ఏమిచ్చానో చెప్పినంక, తక్కువైతే, మళ్లడుగు. నేను ఆరోగ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత నిమ్స్‌కి వెళ్లాను. ఫస్ట్ టైం, అక్కడ హెచ్‌ఓడీలతో మీటింగ్ పెట్టాను. నిమ్స్ చరిత్రలో ఆసుపత్రికి మంత్రి పోయి, వస్తాడు కాని ప్రతి హెచ్‌ఓడితో గంటసేపు మాట్లాడినా. మీకు ఏం కావాలి, మీ డిపార్టుమెంట్‌లో ఉన్నది ఏమిటి, లేనిది ఏమిటి? ఏం తక్కువుంది? ఎట్ల మీరు సేవలు ఇంప్రూవ్ చేస్తారు? ప్రతి హెచ్‌ఓడీని కూర్చోబెట్టి, ప్రజంటేషన్ తీసుకుని, వివరాలు నేను నోట్ చేసుకుని, 24 గంటల్లో, ముఖ్యమంత్రిగారి అనుమతితో నిమ్స్‌లో ఆధునిక పరికరాలు కొనడానికి రూ.157 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, జీ.ఓ. ఇచ్చినాము అధ్యక్షా. ఆల్‌రెడి సగం ప్రొక్యూర్ చేశారు. ఇంకొక నెలలోపల రూ.157 కోట్ల కొత్త ఎక్విప్‌మెంట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. సమీక్ష చేసేటప్పుడు అధికారులు మాతో ఇంకొక మాట చెప్పారు. ఐసియు బెడ్లు సరిపోవడం లేదు, దాని వల్ల పేషెంట్లని కొంతమందిని తీసుకోలేకపోతున్నామని చెబితే, on the spot, రెండు వందల పడకల ఐసియు బెడ్లు, విత్ వెంటీలేటర్స్ శాంక్షన్ చేయడం జరిగింది.

7.50 రా. నిమ్స్ కోసం ఈ బడ్జెట్‌లో రెండు వందల కోట్ల రూపాయలు untied grant కూడా ప్రతిపాదించడం జరిగింది. ఇవన్నీ చూడకపోగా నిమ్స్‌కు నిధులు ఇవ్వడం లేదని మాట్లాడితే ఎలా? కొత్త బడ్జెట్‌లో రెండు వందల కోట్లు కేటాయించడం జరిగింది. ఇందాక

నేను చెప్పిన రెండు వందల పడకల ఐసియు రూ.157కోట్లతో latest equipment ఈ మూడు నెలల్లో కేటాయించినదే భట్టి గారూ..... ఇది అసలు విషయం. నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీకి సంబంధించి చెబుతాను. ఈ ప్రభుత్వం ఎంత మంచి ప్రభుత్వమో మీరు ఆలోచించండి. మేము మిషన్ కాకతీయ పెడితే కాంగ్రెస్ పార్టీ ఉన్నా, టిడిపి పార్టీ ఉన్నా, బిజెపి ఉన్నా అన్ని చెరువులను రాష్ట్రంలో చేశాము. మిషన్ భగీరథ ద్వారా అందరి ఇండ్లకు నీళ్లు ఇచ్చాము. రాష్ట్రంలో ఉచిత కరెంటు ఇస్తే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ అని తేడా లేకుండా ప్రతి రైతుకు ఉచిత కరెంటు ఇచ్చాము. రైతు బంధు ఇస్తే ఈ రాష్ట్రంలో 63లక్షల మంది రైతులకు ఏ పార్టీ అని చూడకుండా మా శ్రీధర్‌బాబు అన్నగారితో సహా ప్రతిఒక్కరికి రైతుబంధు ఇచ్చాము. దళితబంధును కూడా ఇచ్చాము. భట్టి అన్న తీసుకుంటా అంటే ఆయనకు కూడా దళితబంధు వస్తుంది. చింతకాని మండలంలో కూడా దళితబంధు ఇచ్చే కార్యక్రమాన్ని తెచ్చాము. కళ్యాణలక్ష్మి ద్వారా పది లక్షల పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు చేశాము. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి కళ్యాణలక్ష్మి ఇస్తున్నాము. కేసీఆర్ కిట్‌లను పది లక్షల ముప్పై వేల మందికి ఇచ్చి దేశంలోనే నెంబర్-1 స్థానంలో ఉన్నాము. 75వేల మందికి రైతు బీమా ఇచ్చాము. కొత్తగా చేనేత బీమాను తీసుకొస్తున్నాము. భట్టిగారూ.. నర్సింగ్ కాలేజీ గురించి వినాలంటే ఇదంతా వినాలి. నర్సింగ్ కాలేజీ గురించి చెప్పాలంటే దానికంటే ముందు మా ప్రభుత్వ పనితీరు, విధానం, పారదర్శకత, ప్రతిపక్షమున్నా, అధికార పక్షం ఉన్నా అందరిని సమానంగా చూసే మా మంచితనాన్ని వారు ఒకసారి అర్థం చేసుకోవాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ ప్రతిపక్ష సభ్యులు జగ్గారెడ్డిగారు ఇదే శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రిగారిని నా నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ కావాలని అడిగారు. గతంలో ముఖ్యమంత్రిగారు సంగారెడ్డికి వెళ్లినప్పుడు మెడికల్ కాలేజీ ఇస్తానని మాట ఇచ్చారు. మాట తప్పారా? జగ్గారెడ్డిగారు ప్రతిపక్ష సభ్యుడు రోజూ మమ్మల్ని తిడుతాడు అని అనుకున్నామా? మెడికల్ కాలేజీని మంజూరు చేశాము. మా సీతక్కకు కూడా మెడికల్ కాలేజీ మంజూరు చేశాము. జిల్లా కేంద్రాల్లో పెట్టడం మూలంగా అక్కడ కలెక్టర్ మానిటరింగ్ ఉంటుంది. అడ్మినిస్ట్రేషన్ ఉంటుందని అక్కడ పెట్టడం జరుగుతున్నది. కాంగ్రెస్ పార్టీలో ఆరుగురు సభ్యులు ఉంటే వారికే మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చాము. మీకు ఎంత అదృష్టమున్నదో ఆలోచించుకోండి. ఉన్నది ఆరుగురు అయితే మీకే మూడు కాలేజీలు వచ్చాయి. అంత పారదర్శకంగా మేము ఉంటాము. ప్రజల కోణంగా పని చేస్తాము. మానవీయ కోణంగా పని చేస్తాము తప్ప అధికారపక్షమా, ప్రతిపక్షమా అని చూడము. మా కోణం ఎంతసేపు ప్రజలు, అభివృద్ధి సంక్షేమం, మానవీయయ కోణమే ఉంటుంది తప్ప మరొకటి ఉండదు. నర్సింగ్ కాలేజీని కూడా ఖమ్మం జిల్లాకు ఇస్తాము. ఎక్కడ పెట్టాలన్నది ఆ జిల్లా కలెక్టర్‌గారు, జిల్లామంత్రి, గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయిస్తారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, అంతిమంగా నర్సింగ్ కాలేజీల గురించి మంత్రిగారు మాట్లాడుతూ, జిల్లాకు ఇస్తాము మీరు డిసైడ్ చేసుకోండి అని అన్నారు. నర్సింగ్ కాలేజీ ఇస్తామన్నందుకు చాలా సంతోషం. అధ్యక్షా, నేను మిమ్మల్ని కోరేదేమంటే మైకు మాకు రానప్పుడు మా రెస్క్యూలోకి రావడమే కాదు, ఇలా దాడి జరుగుతున్నప్పుడు కూడా మా రెస్క్యూలోకి రావాలి, లేకపోతే తట్టుకోలేము.

శ్రీ జి.విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, నిర్మల్‌లో కూడా మెడికల్ కాలేజీ ఇస్తామని చెప్పారు. కానీ బడ్జెట్ బుక్‌లో చేర్చలేదు.మాకు తప్పకుండా మెడికల్ కాలేజీ కావాలి. దయచేసి ఈ విషయంలో క్లారిఫికేషన్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. బైంసాలో ఎమ్‌సిహెచ్ (మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రి) కొరకు మూడు సంవత్సరాల క్రితం ఎనిమిది ఎకరాల స్థలం చూపించాము. ఇంతవరకు నిధులు మంజూరు కాలేదు. ఈ విషయాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 33 జిల్లా కేంద్రాల్లో మెడికల్ కాలేజీ పెట్టాలని నిర్ణయించారు. అందులో నిర్మల్ కూడా ఉన్నది. నిర్మల్‌లో కూడా రాష్ట్ర

ప్రభుత్వం తప్పకుండా మెడికల్ కాలేజీని ఇస్తుంది. గౌరవ మంత్రి పెద్దలు ఇంద్రకరణ్‌రెడ్డిగారు ఇప్పటికే ముఖ్యమంత్రిగారిని కలిశారు. ముఖ్యమంత్రిగారు అందుకు అంగీకరించడం కూడా జరిగింది. అన్ని జిల్లాలతోపాటు నిర్మల్‌లో కూడా రాష్ట్రప్రభుత్వం మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తుంది.

శ్రీ తూరుపు జయప్రకాష్‌రెడ్డి :- అధ్యక్షా, మా దగ్గర మెడికల్ కాలేజీ కావాలని నేను అడిగాను. అంతకుముందు ముఖ్యమంత్రిగారు ఎన్నికల సమయంలో కూడా హామీ ఇచ్చారు. ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావుగారు చెప్పినట్లుగా పనులు మొదలయ్యాయి. వీలైనంతవరకు త్వరగా ఫౌండేషన్ స్టోన్ వేయాలని కోరుకుంటున్నాను. మా జిల్లా మంత్రి ఆర్థికశాఖ మంత్రిగారిని కోరేదేమంటే 2013వ సంవత్సరంలో సదాశివపేట్ సిద్ధాపూర్ దగ్గర ఒక ఐదువేల మందికి, అలియాబాద్ దగ్గర తోవరపల్లి కొండాపూర్ మండలం నాలుగువేల మందికి ఇండ్ల పట్టా సర్టిఫికేట్లు ఇచ్చాను. కొద్దిగా ఆ విషయంలో పొజిషన్ ఇప్పించగలరని నేను మీ ద్వారా మా జిల్లా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు :- అధ్యక్షా, సంగారెడ్డి మెడికల్ కాలేజీ పనులు చాలా చురుగ్గా జరుగుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలోనే సంగారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మిషన్లు పూర్తయ్యి విద్యార్థులు కూడా వస్తారు. అక్కడ ఆల్‌రెడీ ప్రొఫెసర్స్ పోస్టింగు, అసోషియేట్ ప్రొఫెసర్ పోస్టింగు కూడా అయిపోయింది. కాలేజీ భవన నిర్మాణం కూడా దాదాపు 90శాతం పూర్తి అయిపోయింది. 15నుంచి 20రోజుల్లో ఆ కాలేజీ భవన పనులన్నీ పూర్తి అయిపోయిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారి సమయం తీసుకొని దాన్ని ప్రారంభోత్సవం పెట్టుకుంటాము. గౌరవ సభ్యులు చెప్పిన రెండవ విషయం అది రెవెన్యూ మంత్రిగారికి సంబంధించింది. ముఖ్యమంత్రిగారే ఆ శాఖను చూస్తున్నారు కాబట్టి వారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళుతాము.

MR. DEPUTY SPEAKER :- I request the Minister for Municipal Administration and Urban Development to give reply to the Demands for Grants – Municipal Administration and Urban Development.

శ్రీ కె.తారకరామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు ఆరోగ్యశాఖ మంత్రిగారు పుట్టుక గురించి చావు గురించి చెప్పారు. ఈ రెండింటి మధ్యలో ఉన్న కొన్ని విషయాలు నేను చెప్పే ప్రయత్నం చేస్తాను. ఎందుకంటే వారు కేసీఆర్ కిట్టు గురించి , వైకుంఠధామాల గురించి చెప్పారు. భట్టిగారికి కొంత శోష అనిపించినా దయచేసి ......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వాళ్లు చేతులెత్తి దండం పెట్టినా కూడా మీరు వాళ్లను విడువకుంటే ఎట్లా?

శ్రీ కె.తారకరామారావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, వారే అసెంబ్లీ బాగా నడవాలి, బాగా చర్చలు జరగాలని అంటారు. వారు లెవనెత్తిన సందేహాలు మంత్రిగారు నివృత్తి చేస్తుంటే, అన్ని విషయాలు చెబుతుంటే .... there is a popular saying. శ్రీధర్‌బాబుగారికి కూడా తెలుసు. In Assembly or any Parliamentary democracy, the Opposition has its say and the Government has its way. కాబట్టి తప్పకుండా వారు లేవనెత్తిన అన్ని ప్రశ్నలను, అన్ని సందేహాలను నివృత్తి చేస్తూనే మేము చేసిన విషయాలను కూడా చెప్పుకోవల్సిన బాధ్యత మా మీద ఉంటుంది. చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులందరికి ధన్యవాదాలు. చర్చలో చాలా మంది పాల్గొన్నారు. అక్బరుద్దీన్‌గారు, భట్టి విక్రమార్కగారు, వివేక్‌గారు, రాజేందర్‌రెడ్డిగారు, ఇతర మిత్రులు చాలా మంది పాల్గొన్నారు. వారందరికి ధన్యవాదాలు. ముందుగా ఒక మాట పురపాలక శాఖ, పట్టణాభివృద్ధి పద్దు గురించి మాట్లాడే క్రమంలో ఈరోజు ఉదయమే విద్యాశాఖ మంత్రిగారు మాట్లాడింది విన్నాను. ఇప్పుడే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగారు మాట్లాడింది విన్నాను. సవిరంగా మౌలికమైన రంగాలు విద్యా,వైద్యం ఒక సామాన్యుడి జీవితాన్ని ప్రతిరోజు స్పృశించే రంగాలు. ప్రతిరోజూ ప్రభావితం చేసే రంగాలు. ఈ రెండింటిలో తెలంగాణ ప్రస్థానం చూస్తే నిజంగా ఒక మాట అనిపిస్తున్నది. 75ఏండ్ల భారతదేశ చరిత్ర ఒక వైపు ఉంటే, ఏడున్నర ఏళ్ల తెలంగాణ ప్రస్థానం మరొకవైపు కేసీఆర్‌గారి నాయకత్వంలో అని ఘంటాపథంగా చెప్పుకునే ఒక పరిస్థితి

మా విద్యాశాఖ, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగారు మాట్లాడిన తర్వాత నాకు తోచిన భావన అని విజ్ఞప్తి చేస్తున్నాను.

పట్టణాలు, పురపాలక శాఖ గురించి మాట్లాడే ముందు అసలు పట్టణీకరణ ఎందుకు జరుగుతున్నదో ఆ నేపథ్యాన్ని అర్థం చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉన్నది. తెలంగాణలో మనందరికి కూడా తెలుసు. తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్రం ఏర్పడకముందు 68మున్సిపాలిటీలు ఉండేవి. ఈరోజు ఆ సంఖ్య పెరిగి 142కి చేరుకున్నది. తెలంగాణలో పట్టణ జనాభా కూడా ప్రతిరోజూ పెరుగుతున్నది. పట్టణీకరణ శరవేగంగా జరుగుతున్నది. పట్టణీకరణ ఎందుకు జరుగుతుందంటే రెండు, మూడు ముఖ్యమైన కారణాలు ఉంటాయి. ఒకటి మెరుగైన విద్యావకాశాలు, రెండవది మెరుగైన వైద్య వసతులు, మూడవది ఉపాధి అవకాశాలు ఈ మూడింటి కోసమే జనరల్‌గా ప్రజలు మైగ్రేట్ అయి పట్టణాలవైపు వెళుతారు. సహజంగా తెలంగాణ భూభాగం చూసినట్లయితే లక్షా పన్నెండు వేల చదరపు కిలోమీటర్లు. అందులో మనం పట్టణాలు ఎంత మాత్రం ఉన్నాయని ఆలోచిస్తే ఒక చిన్న ఉదాహరణ చెబితే మీకు అర్థమవుతుంది. హైదరాబాద్ పట్టణాన్ని తీసుకుంటే it is only 675 sq.kms. తెలంగాణ మొత్తం లక్షా పన్నెండు వేల చదరపు కిలోమీటర్లు అయితే, అందులో 675 చదరపు కిలోమీటర్లు మాత్రమే హైదరాబాద్ పట్టణం ఉన్నది. తెలంగాణ జనాభా నాలుగు కోట్లు అయితే, హైదరాబాద్ జనాభా దాదాపు కోటి ఇరవైలక్షల దాక ఉంటుంది. దాన్ని బట్టి జనసాంద్రత ఏవిధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చును. Density of population పరంగా చూస్తే మన పట్టణాలు ఎంత డెన్స్‌గా ఉన్నాయో అక్కడ ఏ రకమైన వసతులు ఉండాలో దాన్ని బట్టే మనకు ఒక అంచనా దొరుకుతుంది.

8.00 రా. అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో గౌరవనీయులు మన జాతిపిత మహాత్మాగాంధీ గారు India lives in its villages అని ఒక మాట అన్నారు. భారతదేశం గ్రామాల్లో నివసిస్తుందని అన్నారు. అధ్యక్షా, భారతదేశం ఇంకా గ్రామాల్లో నివసించే మాట వాస్తవం. 70 శాతం భారతదేశం గ్రామాల్లోనే ఉంది. కాదనలేని సత్యం. India is driven; India is run by its towns and cities. ఈరోజు మన పట్టణాలు, నగరాలు భారతదేశానికి ఆర్థిక చోదక శక్తులుగా, పట్టుకొమ్మలుగా మారినాయంటే అందులో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. మన రాష్ట్రాన్ని తీసుకుంటే, హైదరాబాద్ మహా నగరం భారతదేశంలోనే వేళ్లమీద లెక్కపెట్టే మహా నగరాల్లో హైదరాబాద్ కూడా అగ్రభాగాన ఉంది. మన రాష్ట్రానికి సంబంధించి, దాదాపు 45 శాతం నుంచి 50 శాతం జిఎస్‌డిపి హైదరాబాద్ నుంచే వస్తోంది. అదేవిధంగా పట్టణ ప్రాంతాలన్నీ జిఎస్‌డిపి పరంగా చూసినట్లయితే దాదాపు 70, 75 శాతం జిఎస్‌డిపి మన పట్టణ మున్సిపాలిటీల నుంచే వస్తాయి. కాబట్టి ఈ పట్టణాలను సంరక్షించుకోవలసిన బాధ్యత, వృద్ధిలోకి తీసుకురావలసిన బాధ్యత మనందరి మీద సమిష్టిగా ఉన్నదనే మాటను ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి ఈరోజు వరకు ఈ బాధ్యతను, ఈ సత్యాన్ని పూర్తి స్థాయిలో గుర్తెరిగింది కాబట్టే మన పట్టణాలే మన పట్టుకొమ్మలు అనే ఒక ఆలోచన మాకు ఉంది కాబట్టే ఒక ప్రణాళికాబద్ధమైన ఆలోచనతో, ఒక పటిష్టమైన వ్యూహంతో కావలసిన మౌలిక వసతుల మీద ముందుగా దృష్టి పెట్టడం జరిగింది.

కొంతమంది కేవలం అందమైన నినాదాలు ఇస్తారు. దాని వెనుకాల విధానాలు ఉండవు. Make in India, Smart Cities అని నినాదాలు ఇస్తారు, కాని క్రింద మాత్రం ఏమి ఉండదు ఉత్త డొల్ల. స్మార్ట్ సిటీ అనగానే ఏక్ దమ్ స్మార్ట్ అయిపోవాలి. డైలాగ్ కొట్టగానే అయిపోతుందనే బిల్డప్ ఇచ్చేసి ప్రచార పటాటోపం మాత్రం ఘనంగా ఉంటుంది. కాని క్రింద కార్యాచరణ గాని, దానికి తగ్గ విధానం గాని, నిధుల కూర్పు గాని ఇదేది కూడా ఉండదు. కాని మా ముఖ్యమంత్రి గారు అట్లా కాదు. పూర్తి స్థాయి ఆలోచనతో ఏ పని చేసినా 360 డిగ్రీ కోణంలో పూర్తి స్థాయి ఆలోచనతో దానికి తగ్గ చట్టాలు, వాటిని పాటించడానికి, అమలు చేయడానికి కావలసిన యంత్రాంగం, దానికి కావలసిన వ్యూహం మొత్తం ఏర్పాటు

చేసే దిశగా గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకున్నారు.

మన రాష్ట్రంలో ఇస్తున్న 24 గంటల కరెంటు కావచ్చు, నాణ్యమైన విద్యుత్తు సరఫరా కావచ్చు, పటిష్టమైన శాంతిభద్రతలు కావచ్చు, పరిపాలనా సంస్కరణలు కావచ్చు, కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా అధికార వికేంద్రీకరణ కావచ్చు, విప్లవాత్మకమైన సంస్కరణలు టిఎస్-ఐపాస్ కావచ్చు, టిఎస్ బిపాస్ కావచ్చు వీటన్నింటి వల్ల పట్టణీకరణ మరింత వేగంగా జరుగుతోంది. ఇంకా పరిశ్రమలు రావడం, పట్టణాలలో మెరుగైన వసతుల కల్పన జరగడం వల్ల ఇంకా వేగంగా పట్టణీకరణ జరుగుతోంది. ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం మన transient population అంటే, సిటీకి రోజూ వచ్చి పోయే, లేదా టౌన్‌కి వచ్చి పోయే జనాభాను కూడా దృష్టిలో పెట్టుకుంటే మన పట్టణ జనాభా దాదాపు 46 శాతం వరకు ఉంటుంది. రాబోయే ఏడు నుంచి పదేళ్లలో Telangana will be one of those few States where urban population will be more than the rural population. అంటే, 51 శాతానికి పైగా పట్టణ ప్రాంతాలలో నివాసం ఉండబోయే అతి కొద్ది రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఒకటి కాబోతుందని ఈ సందర్భంగా మిత్రులందరికీ తెలియజేస్తున్నాను. ఈ పట్టణీకరణను, పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకునే మన రాష్ట్రంలోని మున్సిపాలిటీలను 68 నుంచి 142 చేసుకున్నాం, పట్టణాభివృద్ధి సంస్థలను కూడా 6కి పెంచుకున్నాం. రెండు దేవాలయ అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసుకుని, వాటిని కూడా ముందుకు తీసుకుపోతున్నాం. ఈ రకంగా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఒక పటిష్టమైన ఆలోచనతో ముందుకు వెళుతున్నాం.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పురపాలక శాఖకు సంబంధించి 2, 3 ముఖ్యమైన చట్టాలు ఇదే శాసన సభలో పాస్ చేసుకున్నాం. అందులో మొదటిది, ముఖ్యమైనది తెలంగాణ మున్సిపల్ చట్టం. పౌరుడు కేంద్రంగా, పౌరుడి యొక్క ప్రధానమైన సమస్యలే ఒక ఇతివృత్తంగా తీసుకుని, వాటి పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ఇదే శాసన సభలో తెలంగాణ పురపాలక చట్టాన్ని పాస్ చేసుకున్నాం. అందులో ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నది ఏమిటంటే, ఏ విధంగానైతే టిఎస్-ఐపాస్‌లో పారిశ్రామికవేత్తలకే సెల్ఫ్ సర్టిఫికేషన్ అనే ఒక బాధ్యత అప్పజెప్పామో, అదేవిధంగా మన పౌరుడికే Self-certification, Self-assessment, Self-evaluation ఉండే విధంగా విధానాలు తీసుకువచ్చాం.

టిఎస్-బిపాస్ గురించి పొద్దున భట్టి గారు అడిగారు. I will clarify to you. Telangana TS-bPASS (Telangana State Building Approval Self-Certification System) అంటే పేరులోనే స్వీయ ధృవీకరణ. మీకోసం, గౌరవ సభ్యులు, ప్రజల అండర్‌స్టాండింగ్ కోసం చెబుతాను. భారతదేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, Telangana is the only State. We are the only State that has passed legislation as beautiful as this in terms of building approvals. తెలంగాణలో 75 గజాల ఇంటి స్థలం ఉన్న ఏ ఒక్కరైనా ఎలాంటి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. Instant approval ద్వారా మీరు ఇంటి నిర్మాణాలు స్టార్ట్ చేసుకోవచ్చు. మేము ఏమి ఆశిస్తాం అధ్యక్షా, ప్రభుత్వం మీ మీద ఇంత భరోసా పెట్టి, మీ పాటికి మీరే ఇంటి నిర్మాణం చేసుకోమని చెప్పినప్పుడు మేము ఆశించేదేమంటే, బిల్డింగ్ రూల్స్, గైడ్‌లైన్స్ ప్రకారం కడతారు అనేది మన యొక్క విశ్వాసం. ప్రజల మీద ఆ విశ్వాసాన్ని ప్రభుత్వం పెట్టింది. 75 గజాల నుంచి 600 చదరపు గజాల వరకు ఎవరికి స్థలం ఉన్నా instant approval ఉంటుంది. అంటే, టిఎస్-బిపాస్ అనే వెబ్‌సైట్ ఉంది. ఆ వెబ్‌సైట్‌లోకి వెళ్లి నా పేరు శ్రీధర్‌బాబు నాకు ఫలాన ఇంత జాగ ఉంది, ఇది నా ధృవీకరణ పత్రం, నా ప్లాట్ యొక్క పత్రాలని ఒక నాలుగైదు ఫార్మాట్‌లు ఉంటుంది. ఆ ఫార్మాట్‌ల ప్రకారం మీరు ఎంటర్ చేస్తే instant approval అని వెంటనే వచ్చేస్తుంది. చట్టం ప్రకారం ఇంకొకటి కూడా పెట్టాం, భారతదేశంలో ఆ విధంగా ఎవరూ పెట్టలేదు. Instant approval ఇచ్చినప్పటికీ ఒకసారి మా వాళ్లు కూడా ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలి. ఎందుకంటే, అక్కడ నిజంగా ప్లాట్ ఓనర్ ఆయనా, కాదా తెలుసుకోవాలి కాబట్టి మేము 21 రోజుల

సమయం తీసుకుంటాం. Once you submit an application, we take 21 days. ఈ 21 రోజుల్లో మీ అప్లికేషన్‌లో ఏమైనా షార్ట్‌ఫాల్ ఉంటే, మీ డాక్యుమెంట్‌లో షార్ట్‌ఫాల్ ఉంది, మీరు ఫలాన సబ్‌మిట్ చేయలేదు అని మొదటి ఏడు రోజుల్లోనే మీకు ఒక సమాచారం వస్తుంది. రాని పక్షంలో 21 రోజుల్లో మేము అనుమతులు ఇవ్వాలి. ఇవ్వకపోతే 22వ రోజు it is an automatic approval, deemed approval as per the Statute, as per legislation passed by the Telangana Legislature. ఇది భారతదేశంలో ఎక్కడా లేదు.

నేను పేర్లు చెప్పను గాని, ఈ దేశంలో కొన్ని మహా నగరాలు ఉన్నాయి. అక్కడ చదరపు గజానికి ఇంత ధర అని రాజకీయ నాయకులకు లంచాలు ఇవ్వాలి. వారి పేర్లు చెప్పను, బాగుండదు గాని నేను ఒకవేళ లక్ష చదరపు గజాల్లో బిల్డింగ్ కడితే ఇంత మూట ఇవ్వాలి, అధికార పక్షానికి ఇంత, ప్రతి పక్షానికి అంత అని మంచి బ్రహ్మాండమైన పంపకాలున్నాయి అధ్యక్షా. అట్లాంటి ఏ అవినీతి కంపు లేకుండా 21 రోజుల్లో అనుమతిస్తాం, ఇవ్వకపోతే 22వ రోజు డీమ్డ్ అప్రూవల్ అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ గారు మాత్రమే అనే మాటను నేను ఈ సందర్భంగా మిత్రులకు తెలియజేస్తున్నాను. ఈ సిస్టం పని చేస్తుందా అని ఎవరికైనా అనుమానం ఉంటే, ఇప్పటి వరకు instant approvals లో భాగంగా 75,272 అనుమతులు 75 నుంచి 600 చదరపు గజాల మధ్యలో ఉన్న వారికి ఇచ్చాం. జిహెచ్ఎంసి పరిధిలో 19,449, హెచ్ఎండిఏ పరిధిలో 30,098, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రి ప్లానింగ్ పరిధిలో 47,037 మొత్తం కలిపి 96,584 బిల్డింగుల అనుమతులు ఇప్పటికే టిఎస్–బిపాస్ ద్వారా సవ్యంగా ఇవ్వడం జరిగింది. లే అవుట్స్‌కైనా, 600 చదరపు గజాల పైన ఉన్న వారికైనా ఇదే చట్టం వర్తిస్తుంది. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే ప్రతిపక్ష సభ్యులు మా ముందు పెట్టొచ్చు. పారదర్శకంగా దానిమీద కూడా విచారణ జరిపిస్తాం. మరి 21 రోజుల తర్వాత ఆటోమేటిక్ అప్రూవలేనా, ఒకవేళ ఎవరైనా డిలే చేస్తే, ఆ అధికారుల మీద చర్య ఉంటుందా అని అనుమానం రావచ్చు. నిన్న గాక మొన్న మీరు పేపర్లో చూసి ఉండొచ్చు. ఒక పది మంది మా మున్సిపల్ ఉద్యోగుల మీద టిఎస్–బిపాస్ విషయంలో రెండు, మూడు రోజులు అనుమతులు జాప్యం చేస్తే వాళ్ల మీద శాఖ పరమైన చర్యలు తీసుకున్నాం. వారికి పెనాల్టీ వేసి, పబ్లిక్‌గా వారు ఎవరనేది కూడా చెప్పాం. తద్వారా we are trying to bring about accountability. జవాబుదారితనాన్ని పెంచే దిశగా గట్టి ప్రయత్నం చేస్తున్నాం.

8.10 రా. అధ్యక్ష, టీయస్‌బిపాస్ మాత్రమే కాకుండా వినూత్నమైన ఆలోచనలు చేస్తున్నాము. బిల్డింగ్ ప్లాన్స్ అదేవిధంగా అర్బన్ డెవలప్‌మెంట్‌లో Transferable Development Rights (TDR), ఉదాహరణకు తమరికి ఒక వెయ్యి గజాల ప్లాట్ రోడ్డువైపు ఉంటే, మున్సిపల్, జీహెచ్‌యంసీ తరపున రోడ్డు విస్తరిస్తున్నప్పుడు విస్తరణలో భాగంగా దానిలో తమరిది ఒక మూడు నాలుగువందల రోడ్డులోపల పోతే మేము తీసుకువచ్చిన టీడీఆర్ విధానం వల్ల ఎంతైతే స్థలం మీరు కోల్పోతున్నారో దానికి రెట్టింపు లేదా నాలుగు రెట్లు ఇస్తూ దానికి మీరు ఎవరికైనా అమ్ముకునే విధంగా టీడీఆర్ విధానాన్ని తీసుకువచ్చాము. దీనిని నీతి ఆయోగ్ ప్రశంసించింది. GHMC, TSIIC, HMDA పరిధిలో మొత్తం కలిపి టీడీఆర్ బ్యాంక్ ఏర్పాటు చేశాము. దానివల్ల ఏం సాధించావంటే GHMCకి ఇప్పటికీ రూ.3,400కోట్లు ఆదా చేయగలిగామనే మాట గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటికీ 379 ఎకరాలు టీడీఆర్ విధానం ద్వారా తీసుకోవడం వల్ల మనం GHMCకి దాదాపు రూ.3,400 కోట్లు ఆదా చేశాము. ప్రాజెక్టులు కూడా వేగంగా చేయగలుగుతున్నాము. TDR విధానం లేకపోతే రూ. 3,400 కోట్లు ప్రాపర్టీ ఓనర్స్‌కి కట్టాల్సి వచ్చేది. అలా కాకుండా వారికి ఆ రైట్స్ ఇచ్చి, దాని ద్వారా వారు అమ్ముకునే వెసులుబాటును కల్పించి వినూత్నమైన పరిపాలన సంస్కరణలు తేవడం వల్ల చాలా చక్కటి కార్యక్రమం అని నీతి ఆయోగ్ ప్రశంసించింది. మిగతా రాష్ట్రాలకు కూడా ఈ విధానం తీసుకురావాలని సూచించడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో సమ్మిళితమైన(inclusive growth) అభివృద్ధిని ఒక

నమూనాగా తీసుకున్నాము. ఒకవైపు పారిశ్రామికరంగం, ఐటీ రంగం మరొక వైపు వ్యవసాయ రంగం పరుగులు పెడుతున్నది. ఒకవైపు పల్లెప్రగతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుంది. మరొకవైపు పట్టణ ప్రగతిలో కూడా పరుగులు పెడుతోంది. ఈ రాష్ట్రప్రభుత్వం ఏ వర్గాన్ని, ఏ సంస్థను కూడా విస్మరించకుండా అందరినీ జోడెద్దుల మాదిరిగా కలగలిపి తీసుకుపోతోంది. ఒక వైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమం. పట్టణ ప్రగతి కార్యక్రమంలో కూడా చాలా స్పష్టమైన అభివృద్ధి నమునాను తీసుకున్నాము. ఒక ఆదర్శ పట్టణం అంటే ఎలా ఉండాలి అనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ఫిబ్రవరి, 2020లో ప్రారంభించాము. ఈ కార్యక్రమంలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం, పట్టణాల్లో పచ్చదనాన్ని పెంచడం, పారిశుద్ధ్యాన్ని ద్విగుణీకృతం చేయడం, రెట్టింపు ఉత్సాహంతో పట్టణాలను పరిశుభ్రంగా ఏర్పాటు చేసే దిశగా తీసుకుపోవడం. వాటికి సరిపడా నిధులు సమకూర్చడం. కేవలం పట్టణ ప్రగతి కార్యక్రమమని ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చి లేదా ఒక నినాదం ఇచ్చి నిధులు ఇవ్వకుండా పని చేయమంటే మున్సిపాలిటీలు పనిచేయవు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా 142 మున్సిపాలిటీల్లో ఫిబ్రవరి, 2020 నుంచి నేటి వరకు రాష్ట్రప్రభుత్వం 142 మున్సిపాలిటీలకు మూడు వేల రెండువందల ఆరు కోట్ల 36 లక్షల రూపాయలు ఈ రెండు సంవత్సరాల కాలంలో విడుదల చేసిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దానిలో జీహెచ్‌యంసీకి 1,646 కోట్ల 64 లక్షల రూపాయలు రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకి 1,559కోట్ల 72 లక్షల రూపాయలను విడుదల చేశాము. దీనివల్ల మార్పు కొట్టవచ్చినట్టుగా కనబడుతోంది. చూడదలచుకున్న వారికి మార్పు కొట్టవచ్చినట్లుగా కనబడుతోంది.

గౌరవ సభ్యులు భట్టి విక్రమార్కగారు ఇక్కడే ఉన్నారు. వారికి కూడా తెలుసు. టీఆర్‌యస్ ప్రభుత్వం రాకముందు ఖమ్మం పట్టణం ఎలా ఉండేది, నేడు ఏలా ఉందంటే భట్టివిక్రమార్కన్న గారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా వారి ఆత్మసాక్షికి కూడా తెలుసు. ఖచ్చితంగా కొట్టవచ్చినట్టు కనబడే మార్పు కనబడుతోంది. ప్రతీ పట్టణంలో కూడా కనబడుతోంది. ఈ బడ్జెట్‌లో పట్టణ ప్రగతి కార్యక్రమానికి గౌరవ ఆర్థిక మంత్రివర్యులు 697కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగింది. దానివల్ల అన్ని పట్టణాల్లో మంచి మార్పు కనబడుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కేవలం పట్టణ ప్రగతి నిధులు మాత్రమే కాకుండా, బడ్జెటేతర రూపంలో కూడా పట్టణాల రూపురేఖలు మార్చాలంటే పట్టణ ప్రగతి నిధులు మాత్రమే సరిపోవు. కేవలం రూ.3,206 కోట్లు పోయిన రెండు సంవత్సరాల కాలంలో విడుదల చేసినవి మాత్రమే కాకుండా, ఒక కొత్త సంస్థను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు పెంచాలనే ఉద్దేశంతో TUFIDC (Telangana Urban Finance Infrastructure & Development Corporation) ని ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకు వివక్ష లేకుండా మంథని అయినా, సంగారెడ్డి అయినా, మధిర అయినా లేకపోతే సదాశివపేట అయినా, ఏ మున్సిపాలిటీ అయినా అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులతో నిమిత్తం లేకుండా ప్రతి నియోజకవర్గానికి, ప్రతి మున్సిపాలిటీకి కూడా ఇప్పటివరకు 3,809 కోట్ల 7 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దానిలో ఇప్పటికే 930 కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయి, 741 కోట్ల రూపాయల పనులు కొనసాగుతున్నాయి, మరొక 1257 కోట్ల రూపాయల పనులు టెండరు దశలో ఉన్నాయి. వాటిని కూడా టేకప్ చేస్తాము. Visible impact/visible facelift ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. TUFIDC, పట్టణ ప్రగతి నిధుల వల్ల ఏం జరుగుతుందంటే రాబోయే 2022-2023 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాదు నగరం వదిలేసి, రాష్ట్రంలోని 141 మున్సిపాలిటీలల్లో పది పది లక్ష్యాలను పెట్టుకున్నాము. వాటిని తు.చ. తప్పకుండా పూర్తి చేస్తాము. అవి ఏమంటే ప్రతి మున్సిపాల్ పట్టణంలో సైజ్‌తో సంబంధం లేకుండా, integrated Veg and Non-veg market ఏర్పాటు చేస్తాము. ప్రతి మున్సిపాలిటీలో,

ప్రతి పట్టణంలో ఖచ్చితంగా కనీసం ఒకటైనా వైకుంఠధామాన్ని ఆధునికంగా అభివృద్ధి చేస్తాము. అదేవిధంగా ప్రతి ఇంటికి వంద శాతం నీటి సరఫరా చేస్తాము. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి మున్సిపాలిటీకి మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేయబోతున్నాము. అదేవిధంగా ప్రతి ఇంటికి డిజిటల్ డోర్ నెంబరు కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇవ్వబోతున్నాము. దానితోపాటు ప్రతి మున్సిపాలిటీలో Mechanised Modern Dhobi Ghat ని కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఏర్పాటు చేయబోతున్నాము. దానితోపాటు ప్రతి మున్సిపాలిటీలో Faecal Sludge Treatment Plant (మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్) లను ఏర్పాటు చేయబోతున్నాము. ఈ ఆర్థిక సంవత్సరంలోనే గ్రీన్ బడ్జెట్ ద్వారా, TS-bPass చట్టం ద్వారా పదిశాతం బడ్జెట్‌ను గ్రీన్ బడ్జెట్‌కే కేటాయించుకున్నాము. దానిలో భాగంగా ప్రతి పట్టణంలో కూడా పచ్చదనాన్ని పెంచే దిశగా బలమైన ప్రయత్నాలు చేయబోతున్నాము. Integrated Veg and Non-veg market ఏర్పాటు కోసం ఈ బడ్జెట్‌లో 400 కోట్ల రూపాయలు కేటాయించుకున్నాము, మొత్తం 142 మున్సిపాలిటీలు ఉంటే 148 సైట్లను గుర్తించాము. హైదరాబాదులో ప్రఖ్యాతిగాంచిన మోండా మార్కెట్‌గానీ, మీరాలం మండిలను కూడా ఆధునీకరించబోతున్నాము. రాష్ట్రవ్యాప్తంగా 148 integrated Veg and Non-veg marketలను ఏర్పాటు చేయబోతున్నాము. పట్టణాల్లో అంతిమ సంస్కారాలు సంస్కారవంతంగా జరగాలనే సదుద్దేశంతో వంద కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో వైకుంఠధామాల కోసం కేటాయించుకోవడం జరిగింది. మొత్తం 141 మున్సిపాలిటీల్లో 183 సైట్లను గుర్తించాము. వాటన్నింటిని ఈ సంవత్సరం పూర్తి చేస్తాము. తెలంగాణ ప్రభుత్వం రాకముందు, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు పదవీ బాధ్యతలు చేపట్టకముందు తెలంగాణ రాష్ట్రంలో, పట్టణాలలో నర్సరీలు భూతద్ధంలో వెతికినా దొరికేవి కావు. పట్టణాల్లో నర్సరీలు లేవు, హైదరాబాదులో కొన్ని తప్ప, పట్టణాల్లో నర్సరీలు అన్న కాన్సెప్టే లేదు. అలాంటి పరిస్థితుల నుంచి ఈరోజు 141 మున్సిపాలిటీలు ఉంటే 1602 నర్సరీలు పెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికే దక్కుతుందనే మాట ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ స్థాయిలో పట్టణ ప్రాంతాల్లో నర్సరీలు భారతదేశంలో ఎక్కడా కూడా లేవనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పదిశాతం డబ్బులు గ్రీన్ బడ్జెట్ అని నేను చెప్పాను, అది ఎంత అవుతుందంటే 2021-2022 సంవత్సరానికి గానూ రూ.357 కోట్లు జీహెచ్‌యంసీలో గ్రీన్ బడ్జెట్‌కి పెట్టుకోగా, ఇతర మున్సిపాలిటీలు రూ.283 కోట్లు గ్రీన్ బడ్జెట్‌కి ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం దాదాపు 640 కోట్ల రూపాయలు గ్రీన్ బడ్జెట్ కింద ఖర్చు చేసుకోబోతున్నాము. దానిలో భాగంగా పట్టణ ప్రకృతి వనాలు, బృహత్ పట్టణ ప్రకృతి వనాలు, నర్సరీలు, హైదరాబాదు చుట్టూ HMDA పరిధిలో 109 అర్బన్ లంగ్ స్పేస్‌లను తీసుకుంటున్నాము.

United Nations ఆధ్వర్యంలో Arbor Day Foundation అనే ఒక సంస్థ ఉంటుంది, వారు ప్రతి సంవత్సరం అధ్యయనం చేస్తుంటారు. భారతదేశంలోని అన్ని పట్టణాలలో పచ్చదనాన్ని చూసిన తరువాత Hyderabad is a Tree City of India అని Arbor Day Foundation సంస్థ ఆరు నెలల క్రితమే మనకు ఒక అరుదైన కితాబివ్వడం జరిగింది, ఇది సామాన్యమైన విషయం కాదు. అది మాత్రమే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా వారు 2011 నుంచి 2021వరకు గత పది సంవత్సరాలుగా ఏ పట్టణంలో పచ్చదనం బాగా పెరిగిందని సర్వే చేశారు. మన హైదరాబాదులో గ్రీన్ కవర్ 2011వ సంవత్సరంలో 33.15 Sq. km లలో ఉంటే, 2021 నాటికి 81.81 Sq. km కి పెరిగింది. 147 శాతం పెరిగిందని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా వారు చెబుతున్నారు. నేను పట్టణాల్లో మార్పు వచ్చిందని ఊరికే ఆషామాషీగా గాలి కబుర్లు చెప్పడం లేదు.

కేంద్ర ప్రభుత్వంతో రాజకీయంగా మాకు పడదు, వారు మాకు పెద్దగా సహకరించరు. కానీ వారు కూడా గుర్తించక తప్పని ఒక అనివార్యమైన పరిస్థితి. స్వచ్ఛ సర్వేక్షణ్ అనే ఒక కార్యక్రమం తీసుకుంటే అందులో తెలంగాణ రాష్ట్రంలోని

పన్నెండు మున్సిపాలిటీలకు అవార్డులు వచ్చాయంటే పట్టణ ప్రగతి కార్యక్రమం ఏ విధంగా ముందుకు పోతుందో దానిని బట్టే అర్థం చేసుకోవచ్చు.

8.20 రా. ఇదంతా ఏ రకంగా జరుగుతున్నదంటే ఇంప్రూవ్డ్ శానిటేషన్ మెజర్స్, ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పుడు రాష్ట్రంలోని అన్ని పురపాలికలు, మునిసిపాలిటీలు కలిపి మొత్తం చెత్త సేకరించే వాహనాలు 2వేల628 ఉంటే మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పుడు దాదాపు రెట్టింపు చేసి 4 వేల 882కు పెంచుకోవడం జరిగింది.

అదే విధంగా హైదరాబాదుకు సంబంధించి, హైదరాబాదులో ఆనాడు 2వేల 500 మెట్రిక్ టన్నుల చెత్త రోజువారీగా 2014లో ఉత్పత్తి అయ్యేది, సేకరణ జరిగేది. కానీ ఈరోజు 2వేలా 500 మెట్రిక్ టన్నుల నుండి 6వేల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రతిరోజు హైదరాబాదులో సేకరిస్తున్నాము. ఇది ఏ రకంగా జరిగిందంటే స్వచ్ఛ హైదరాబాదు కార్యక్రమంలో భాగంగా మన ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో వారు స్వయంగా పార్సీగుట్ట ప్రాంతానికి వచ్చి ఒక్కొక్క డివిజన్‌ను బాధ్యతగా తీసుకొని 4 వేలా 500 స్వచ్ఛ ఆటో టిప్పర్లను పెట్టి మోడ్రన్ సెకండరీ కలెక్షన్ పాయింట్స్ పెట్టి జవహర్‌నగర్‌లో ఉండే లెగసీ డంప్‌ను కూడా గ్రీన్ క్యాపింగ్ ద్వారా ట్రీట్‌మెంటు చేసి అక్కడ కూడా 147 కోట్ల రూపాయలను ఖర్చుచేసి చెత్త కలెక్షన్ గాని, ట్రాన్స్‌పోర్టేషన్ గాని, ట్రీట్‌మెంట్ వంటి వాటన్నింటిని శాస్త్రీయమైన పద్ధతిలో ప్రపంచం మెచ్చే విధంగా చేయడం వలన సాధ్యమైంది. ఒకమాటలో చెప్పాలంటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెత్త తీసుకెళ్లే వాహనాలు డొక్కు వావానాలు కావడం వలన చెత్త మొత్తం ఊరంతా పారపోసుకుంటూ వెళ్లేవి. కానీ ఈరోజు హైదరాబాదు నగరంలో మనం పెట్టిన రెఫ్యూజ్ కాంపాక్టర్స్ గాని, హుక్‌మౌంటెడ్ వెహికిల్స్ గాని, సిలెండ్రికల్ కంటైనర్స్ గాని, బెంజ్ బండ్లను పెట్టడం జరిగింది. బెంజ్ బండ్లలో పెద్ద పెద్ద వాళ్లు తిరుగుతారు కానీ భారత్ బెంజ్ ఆధ్వర్యంలో బెంజ్ బండ్లను ఈరోజు మనం వేస్ట్ ట్రాన్స్‌పోర్టేషన్‌లో కూడా వాడుతున్నాము. ఇవన్నీ హైదరాబాదు నగరంలో తిరుగుతుంటే కనబడతాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది మాత్రమే కాదు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చెత్త నుంచి కూడా విద్యుత్తును ఉత్పత్తి చేయొచ్చు, చెత్త నుంచి కూడా we can create wealth out of waste. ఆ ఉద్దేశంతోనే జవహర్‌నగర్‌లో 19.8 మెగావాట్లను చెత్త నుంచి ఉత్పత్తి చేసే విధంగా దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద విద్యుత్తు ప్లాంటుని 480 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశాం, అది ఇప్పటికే విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించింది. ఇప్పుడు మరొక 22 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మరొక వేస్ట్ ఎనర్జీ ప్లాంటు 550 కోట్ల రూపాయలతో నిర్మాణంలో ఉన్నది. మరి కొన్ని నెలల్లో అది పూర్తి కాబోతున్నది. ఇది మాత్రమే కాకుండా మరొక 14.8 మెగావాట్ల సామర్థ్యంతో మరొక ప్లాంటును పెట్టబోతున్నాము. మొత్తంగా జిహెచ్ఎంసి పరిధిలో 56.5 మెగావాట్ల సామర్థ్యంతో వేస్ట్ ఎనర్జీ ప్లాంటును పెడుతున్నాము. దీనివల్ల ఏం జరుగుతుందంటే మనం తరలిస్తున్న ఆరు వేల మెట్రిక్ టన్నుల చెత్తలో డ్రై వేస్టు, వెట్ వేస్టు ఉంటుంది. డ్రై వేస్టు నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తాం, వెట్ వేస్టు నుంచి ఎరువులను ఉత్పత్తి చేసి ఆ ఎరువులను తిరిగి రైతులకు అందజేస్తున్నాము. అల్టిమేట్‌గా మా గోల్ ఏమిటంటే జీరో వేస్ట్ నగరంగా మన హైదరాబాదు ఉద్భవించాలి, మనం కలెక్షన్ చేసే చెత్తను ఎఫిషియంట్‌గా మళ్లీ డిస్‌పోజ్ చేయడం వల్ల ఏ మాత్రం లెగసీ డంప్ గాని ఇంకొకటి గాని ఉండకూడదనే ఒక టార్గెట్ పెట్టుకొని అత్యంత ఆధునికమైన పద్ధతులు, విధానాలను అనుసరించి ముందుకు పోతున్నాం. This Government's commitment ఒక సాలిడ్ వేస్ట్ మాత్రమే కాదు, లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఈరోజు హైదరాబాదులో ప్రతిరోజు 2వేల మిలియన్ లీటర్స్ పర్ డే మురికినీరు ఉత్పత్తి అవుతున్నది. ఈ 2వేల మిలియన్ లీటర్స్ పర్ డేకు గాను గత సంవత్సరం వరకు మేం 46శాతం సీవరేజ్ ట్రీట్‌మెంట్ చేసేది కాని ఈరోజు I am proud to say this 3వేలా 866 కోట్ల రూపాయలతో వంద శాతం సీవరేజ్ ట్రీట్‌మెంట్ చేయబోతున్న ఏకైక నగరంగా భారతదేశంలో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మన హైదరాబాదు ఉద్భవించబోతున్నది. ఇది మనందరికీ గొప్ప గౌరవం. సాలిడ్

వేస్ట్ గాని, లిక్విడ్ వేస్ట్ గాని, బయోలాజికల్ వేస్ట్ గాని, బయో మెడికల్ వేస్ట్ గాని, కన్‌స్ట్రక్షన్ లేదా డెమోలీషన్ వేస్ట్ గాని అంటే నిర్మాణ వ్యర్థాలను కూడా పునర్వినియోగించుకోవడానికి re-use, reduce, re-cycle అంటారు (ఇది ట్రిపుల్ ఆర్ మంత్రం) ఇక్కడ వేరే ట్రిపుల్ ఆర్ మంత్రం ఉందంటున్నారు గానీ మాకు తెలిసిన ట్రిపుల్ ఆర్ అయితే re-use, reduce, re-cycle . ఆ re-use, reduce, re-cycle ద్వారా కన్‌స్ట్రక్షన్ అండ్ డెమాలీషన్ వేస్ట్‌ను కూడా పునర్వినియోగించుకొని టైల్స్‌ను ఉత్పత్తి చేస్తున్నాము. ఫతుల్‌గూడలో ఒకటి, జీడిమెట్లలో ఇంకొకటి రెండింటిని 500 మెట్రిక్ టన్నుల కెపాసిటీతో కన్‌స్ట్రక్షన్ అండ్ డెమాలీషన్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేశాము. ఇవే కాకుండా మరొక రెండు ప్లాంట్లను కూడా అందుబాటులోకి తెస్తున్నాము. దీంతోబాటు ఈ సంవత్సరం ఒక టార్గెట్ పెట్టుకున్నాము. ఎక్కడ కూడా సెప్టిక్ ట్యాంకుల నుంచి మానవ వ్యర్థాలను తీసుకొచ్చి చెరువులు, నాలాలో పోసి వాటిని కలుషితం చేయనీయకుండా చర్యలు చేపట్టాలనే అజెండా పెట్టుకున్నాం, హైదరాబాదుతోబాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఇప్పటికే 71 పట్టణాలలో ప్రారంభించాం, మరొక 15 చోట్ల పూర్తయ్యాయి, మిగతా చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి. మిగతా 72 చోట్ల కూడా పూర్తిచేసి ఈ ఆర్థిక సంవత్సరంలో తెలంగాణను భారతదేశంలోనే వందశాతం ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దబోతున్నాము.

భారీ ఆలోచనతో, ఒక విజన్‌తో భవిష్యత్తు అవసరాల మీద ఒక దృష్టి ఉన్నందున గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలోని 141 మునిసిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ (అర్బన్) పేరిట ఒక పెద్ద పథకాన్ని ప్రవేశపెట్టారు. అందులో భాగంగా 6వేలా 578 కోట్ల రూపాయలతో ఇప్పటికి 11 లక్షలా 80వేల నూతన గృహాలకు కూడా కనెక్షన్‌లు ఇచ్చాము. ఇందాక ఆరోగ్య శాఖ మంత్రిగారు చెబుతుంటే భట్టిగారు వినలేదు గాని ప్రతి మునిసిపాలిటీలో, ప్రతి పట్టణంలో ఈరోజు కొత్త కనెక్షన్‌లతో కలుపుకుంటే మొత్తంగా 23 లక్షలా 21 వేలకు అందరికీ కేవలం ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. 11లక్షలా 80వేల కొత్త గృహాలకు ఇచ్చాం, మిగతా వాటిని కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నాం, గతంలో స్కీమే లేదు, గతంలో నీళ్లే లేవని నేను చెప్పను కానీ గతంలో గత పాలకులు ఇచ్చినప్పుడు 60 ఎల్‌పిసిడి, 70 ఎల్‌పిసిడి ఉండేది. కానీ ఈరోజు ఒక సైంటిఫిక్ పద్ధతిలో sustainable development goals (SDG) ప్రకారం గ్రామాలలోనైతే 100 ఎల్‌పిసిడి, మునిసిపాలిటీలో 135 లీటర్స్ పర్ డే, కార్పొరేషన్‌లో 150 లీటర్స్ పర్ డే చొప్పున ఒక సైంటిఫిక్ అజెండాతో sustainable development goals లో అగ్ర భాగాన ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాం. ఈ పథకానికి ఈ బడ్జెట్‌లో కూడా 800 కోట్ల రూపాయలను కేటాయించుకున్నాం, ఈ సంవత్సరాంతానికి పూర్తి స్థాయిలో శాచ్యురేషన్ మోడ్‌లో ప్రతి పట్టణంలో ఇస్తాం, ఎక్కడైనా సరే నల్లా కనెక్షన్‌ను రూపాయికే ఇస్తామని ఈ వేదిక ద్వారా అందరికీ తెలియజేస్తున్నాను.

హైదరాబాదు మహా నగరం మన రాష్ట్రానికి ప్రధానమైన ఎకనామిక్ ఇంజన్. ఇటువంటి ఎకనామిక్ ఇంజన్‌ను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరమున్నది. భారతదేశంలోనే ఒక సుసంపన్నమైన నగరంగా తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ఒక నగరంగా తీర్చిదిద్దాల్సిన అవసరమున్నది. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మనం ఒక ఆలోచనతో ముందుకు పోతున్నాం. ఇతర రాష్ట్రాలలో, ఇతర నగరాలలో ఇప్పటికి కూడా నీటి యుద్ధాలు జరుగుతున్నాయి. సంబంధిత ఫోటోలు కూడా నా దగ్గర ఉన్నాయి. చెన్నైలో రైల్వే ట్యాంకర్ల ద్వారా వాళ్లు నీళ్లు తెప్పించుకున్న దుస్థితి. (ఈ సందర్భంగా సభలో ఫోటోను చూపించారు) నాగ్‌పూర్‌లో కూడా రైల్వే ట్యాంకర్ల ద్వారా నీళ్లు తెప్పించుకున్న దుస్థితి. కానీ హైదరాబాదులో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ....నేను కూడా నా చిన్నప్పుడు హైదరాబాదులోని అబిడ్స్ గ్రామర్ స్కూల్‌లో చదువుకున్నాను. అప్పుడు మేం ఎర్రమంజిల్ కాలనీలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉండేవాళ్లం. అప్పుడు నేను ఎర్రమంజిల్ కాలనీ నుంచి 135

నంబరు బస్సు ఎక్కి గ్రామర్ స్కూలుకు వెళ్లేది. సదరు బస్సు వెంకటరమణ కాలనీ, ఆనంద్‌నగర్ కాలనీ నుంచి ఖైరతాబాదు జలమండలి ఆఫీసు నుంచి వెళ్లేది. ఎండా కాలం వచ్చిందంటే మా బస్సు ఖైరతాబాదు జలమండలి ఆఫీసు దగ్గర జామ్ అయిపోయి, ఖచ్చితంగా స్కూలుకు ఆలస్యం అయ్యేది. ఆరోజు నేను స్కూలుకు ఆలస్యంగా వెళ్లడానికి కారణం ఈ భట్టి గారి పార్టీ. ఎందుకంటే ప్రతి సంవత్సరం ఎండాకాలం వచ్చిందంటే ఖాళీ కుండలు, బిందెలతో ఖైరతాబాదు జలమండలి ముందు యుద్ధాలు జరిగేవి. విషయమేమిటంటే తాగడానికి నీళ్లు లేవు. నేను స్వయంగా నా కళ్లతోనే ఒక స్కూలుకు వెళ్లే పిల్లాడిగా ఉన్నప్పుడు వందలసార్లు చూశాను.

(ఈ దశలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు అది నా తప్పు కాదని అన్నారు)

భట్టిగారూ మీరు అప్పుడు లేరు, అనంతరాములు గారు ఉన్నారు. ఏం పరవాలేదు. ఆరోజు నుంచి ఈరోజు వరకు పోల్చుకుంటే మన అవసరాలు పెరిగాయి, హైదరాబాదు పెరుగుతోంది, అవసరాలు పెరుగుతున్నాయి కానీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకుంటున్న కార్యక్రమాలు ఎలా ఉన్నాయంటే ...2014లో ఈ ప్రభుత్వం వచ్చినప్పుడు మన హైదరాబాదు మహా నగరానికి మంచినీటి సరఫరా కేవలం 340 మిలియన్ గ్యాలన్స్ పర్ డే ఉండేది. చాలా అక్యూట్ షార్టేజ్ ఉండేది. మా మిత్రులు వివేక్ గారిని అడిగితే చెబుతారు.

8.30 రా. అధ్యక్షా, 14 రోజులకు ఒకసారి వస్తుండేవి నీళ్లు. పాలమూరులో కూడా 14 రోజులకు ఒకసారి వస్తుండేవి. మా మిత్రులు శ్రీనివాస్ గౌడ్ గారిని అడిగితే చెబుతారు. చాలా దురదృష్టకరమైన పరిస్థితి. అట్లాంటి పరిస్థితుల్లో హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణాలని ఒదిలిపెట్టిపోయారు. కానీ, ఇప్పుడు మహబూబ్‌నగర్‌లో రోజు నీళ్లు వస్తున్నాయని శ్రీనివాస్ గౌడ్‌గారు చెబుతున్నారు. మా వివేక్ గారిని అడిగితే చెబుతారు బాచుపల్లిలో, నిజాంపేటలో రోజు విడిచి రోజు నీళ్లు వస్తున్నాయని. ఎందుకు వస్తున్నాయంటే ఒక ధృడమైన సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడూ అజమాయిషీ చేస్తూ పరుగులు పెట్టించడం వల్ల ఈరోజు కృష్ణా, గోదావరి నుండి నీళ్లు తీసుకువచ్చి బ్రహ్మాండంగా హైదరాబాద్‌కు మంచినీటి బాధ లేకుండా చేసి కొత్తగా 61 స్టోరేజీ రిజర్వాయర్లు, 2100 పైప్‌లైన్స్ ఇవన్నీ వేయడం వల్ల హైదరాబాద్ యొక్క సర్వింగ్ కెపాసిటీ 340 మిలియన్ గ్యాలన్స్ నుండి దాదాపు 535 Million Gallons per day సామర్థ్యానికి చేరుకోవడం జరిగింది.

అయినా, గౌరవ ముఖ్యమంత్రి గారు భవిష్యత్తు మీద ఆలోచన ఉన్న నాయకుడు కాబట్టి, 2041-51 సంవత్సరం వరకు కూడా హైదరాబాద్‌కి మంచినీటి బాధ ఉండకూడదు. ఈ నగరం ఎంత పెరిగినా, ఎందుకంటే మాకు బలమైన విశ్వాసం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో హైదరాబాద్ మహానగరం రాబోయే 10, 15 సంవత్సరాల్లో భారతదేశంలో ఢిల్లీ తరువాత we will be the second largest city in the Country. We will surpass Bombay, Bangalore, Chennai and Calcutta. We will be the second largest in terms of population in the entire Country. You will watch it. రాబోయే పది, పదిహేను సంవత్సరాల్లో ఢిల్లీ తరువాత రెండవ అతిపెద్ద నగరం కాబోతుంది. కాబట్టి, పెరుగుతున్న నగరానికి తగ్గట్లుగా అవసరాలుంటాయి. కాబట్టి, నీళ్లు కావాలి, మౌలిక వసతులు కావాలని ఈ బడ్జెట్‌లో చాలా పెద్ద మొత్తంలో నిధులు కేటాయించుకోవడం జరిగింది. Hyderabad Metro Water Supply and Sewerage Board(HMWSSB) ఆధ్వర్యంలో శివారు ప్రాంతాల్లో 1200 కోట్లతో ప్రాజెక్టులు చేస్తున్నాం. రూ.1400 కోట్లతో సుంకిశాల నుండి హైదరాబాద్‌కి మంచినీళ్లు తీసుకువచ్చేందుకు ప్రాజెక్టు చేపట్టాం. దాంతోపాటు కేవలం జిహెచ్‌ఎంసిలోనే కాదు, కంటోన్మెంట్‌లో కూడా 20,000 లీటర్ల వరకు పేదవారా, పెద్దవారా అన్న వ్యత్యాసం లేకుండా అందరికీ దాదాపు 10 లక్షల కుటుంబాలకి ఉచితంగా మంచినీరు అందిస్తున్న ఏకైక

నగరం గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో హైదరాబాద్ నగరం అనే మాట మీ అందరికీ నేను తెలియజేస్తున్నాను. హైదరాబాద్ మహానగరానికి సంబంధించినంత వరకు చాలా కార్యక్రమాలు తీసుకున్నాం. ఎందుకంటే, ఇందాకే తమరికి, తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేసినట్లు. ఈ మహానగరాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. కాబట్టే, పెద్దఎత్తున కార్యక్రమాలు తీసుకున్నాం. అందులో భాగంగానే రహదారుల వృద్ధికోసం Strategic Road Development Programme(SRDP) అనే కార్యక్రమం కింద చాలా పెద్దఎత్తున కార్యక్రమాలు తీసుకున్నాం. మొత్తం కార్యక్రమం యొక్క అంచనా రూ.37,000 కోట్లు. అందులో ఇప్పటికే రూ.5,514.03 కోట్లు ఖర్చు పెట్టాం. ఇప్పటికే 27 పనులు పూర్తి చేశాం, ఇంకా చాలా పనులు పురోగతిలో ఉన్నాయి. కొత్తగా రెండవ ఫేజ్‌లో రూ.3,115 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టబోతున్నాము. దీనివల్ల ఏం ఫలితం వచ్చిందని కొంతమంది మిత్రులకు అనుమానం రావచ్చు. OLA అని ట్యాక్సీ షేరింగ్ కంపెనీ ఉంటుంది. వారు నడిపే ప్రతి వాహనానికి GPS(Geo Position Satellite) system ఏదైతే ఉంటుందో దానిని వాళ్లు వారు నడిపే వాహనాలకు అమర్చుతారు. India's Fastest and Slowest cities ఎక్కడున్నాయని వారు స్టడీ చేశారు. ఏ నగరంలో ట్రాఫిక్ వేగం ఎట్లా ఉంది అని అధ్యయనం చేసి వారు ఈ రిపోర్టును పబ్లిష్‌చేశారు. కావాలంటే ఈ రిపోర్ట్‌ని తమరి ద్వారా ప్రతిపక్ష సభ్యులకి మరియు మిగతా సభ్యులకు కూడా పంపిస్తాను. వారు చెప్పింది ఏమంటే, 2015 ఆ ప్రాంతంలో, అంటే ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు పీక్ అవర్ ఏదైతే ఉంటుందో అప్పుడు Hyderabad average traffic speed was 19 Kilometers per Hour. కానీ, Today, after SRDP and so many flyovers and underpasses, Hyderabad is the fastest city in India with the speed of 27.1 km. అయినా వారికి సంతృప్తి ఉండకపోవచ్చు. ఇంకా చేయాలని ఉండవచ్చు. మా ఇంటికి పోవడానికి ఇబ్బంది అవుతుంది, ఇంకా ఫాస్ట్‌గా ఏమన్నా చేయాలని మా శ్రీధర్‌బాబు గారు చెబుతున్నారు. కొవిడ్ వచ్చినా కూడా, ఇతర రాష్ట్రాల్లో కొవిడ్ వచ్చి పారిపోతే ఈ రాష్ట్రంలో మాత్రమే కార్మికులను కడుపులో పెట్టుకొని చూసుకున్నాం. కాబట్టే, కొవిడ్ సమయంలో కూడా బ్రహ్మాండంగా రోడ్లు పనులు చేపించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది. కొవిడ్ సమయంలో రెండు, మూడు నెలలు ఇంట్లో అందరూ ఉండి తరువాత అందరూ బయటకు వచ్చేసరికి కొత్త రోడ్లు, కొత్త లింక్ రోడ్లు వేగంగా ఫ్లైఓవర్స్ పూర్తయిన మాట వాస్తవమా కాదా అని ఎవరిని అడిగినా చెబుతారు. మా హైదరాబాద్ శాసనసభ్యులను గానీ, హైదరాబాద్ ప్రజలను గానీ ఎవరినీ అడిగినా చెబుతారు. మా శ్రీధరన్నకి విషయం తెలుసు గానీ, వాస్తవాలు ఒప్పుకోవడానికి మనసు ఒప్పుకోవడం లేదు.

Today the report has clearly said that SRDP has worked and will continue to grow. తప్పకుండా మరింత బలోపేతం చేస్తాం. అదేవిధంగా Hyderabad Road Development Corporation అని ఒక సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. వాళ్ల ఆధ్వర్యంలో మిస్సింగ్ లింక్ రోడ్స్ వేయడం జరిగింది. చాలా చోట్ల ఏమౌతుంది అంటే, మాదాపూర్ ప్రాంతమే తీసుకుంటే ఒక పాయింట్‌కి రోడ్డు వస్తుంది. దాని తరువాత ఒక వంద మీటర్లకు ఏదో కోర్టు కేసు అని, ఇంకోటి, ఇంకోటని వంద మీటర్ల వరకు రోడ్డు ఉండదు. దాని తరువాత అవతలివైపు రోడ్డు ఉంటుంది. అలా మిస్సింగ్ అయినటువంటి రోడ్లమరమ్మత్తు కొరకు శాటిలైట్ ముందు పెట్టుకొని Crowd sourcing పద్ధతిలో, ప్రజల ఆలోచనలను భాగస్వామ్య పద్ధతిలో స్వీకరించి అట్లాంటివి 137 రోడ్లను గుర్తించడం జరిగింది. జిహెచ్ఎంసి ఒక్కటే కాకుండా మొత్తం ఓఆర్ఆర్ లోపల ఉండే మున్సిపాలిటీలు... జల్‌పల్లి కావచ్చు, మీర్‌పేట కావచ్చు పక్కనే ఉండే ఫీర్జాదిగూడ కావచ్చు, బోడుప్పల్ కావచ్చు. ఇలాంటి ప్రాంతాల్లో మొత్తంగా మిస్సింగ్ లింక్‌రోడ్లను తీసుకొని మొదటి దశలో 37లో 21 పూర్తి చేశాం. రెండవ దశలో దాదాపు రూ.2,410 కోట్ల అంచనా వ్యయంతో మరొక 72

లింక్ రోడ్లు వేపడుతున్నాం. ఇందులో 72 హైదరాబాద్‌లో, పక్కన మున్సిపాలిటీలో మరో 32 లింక్‌రోడ్లను చేపట్టబోతున్నామని మిత్రులందరికీ తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం వచ్చిన కొత్తలో గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు పదే, పదే చెప్పేవారు. రాజ్‌భవన్ ముంగిట, ప్రగతిభవన్ ముంగిట నీళ్లు, అసెంబ్లీ ముంగిట నీళ్లు, ఏందయ్యా రోడ్లు అంత అధ్వానంగా ఉంటాయని అనేవారు. మనకు తెలియంది కాదు, ఇక్కడ ఇంజనీరింగ్ చదువుకున్న ఎవరికైనా తెలుసు. నీరు, తారు శత్రువులు. డాంబర్ ఏదైతే ఉంటుందో దానిమీద నీళ్లు నిలిస్తే రోడ్డు పొట్టు, పొట్టు అయి కొట్టుకుపోతుంది. నీళ్లు నిలవ ఉండడమే ప్రధానమైన సమస్య. అందుకే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక ఆలోచనతో ఒకవైపు నాలాల అభివృద్ధి, మరోవైపు storm water management చేసుకొంటూ, మరొకవైపు రోడ్లను కూడా బందోబస్తుగా ఎలా మెయింటెయిన్ చేయాలి. ప్రతి సంవత్సరం మళ్లీ, మళ్లీ మరమ్మత్తులు చేయకూడదనే ఉద్దేశ్యంతో Comprehensive Road Maintenance Programme (CRMP) కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. సిఆర్ఎంపి యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, కాంట్రాక్టరును పిలిచి ప్రతి సంవత్సరం మనం రోడ్డు వేయిస్తే, వారు కూడా మళ్లీ సంవత్సరం పిలుస్తారు కదా అని ఈ సంవత్సరం రోడ్డు సరిగ్గా వేయరు, అంతంత మాత్రంగా వేస్తారు. అట్లా కాకుండా ఏమనుకున్నామంటే ఐదు సంవత్సరాల మెయింటనెన్స్ ప్రైవేట్ పార్టీకే అప్పగించి, వేసే రోడ్డు ఏదో సరిగ్గా వేయండి, సవ్యంగా వేయండి. కింది నుండి మిల్లింగ్ చేసి ప్రాపర్‌గా వేస్తే బాగుంటుందని చెప్పాం. ముఖ్యంగా మెయిన్ రోడ్సు అనేటివి మన నగరానికి సంబంధించినంతవరకు ఖచ్చితంగా బయట నుండి వచ్చేవారికి that is the face of Hyderabad. వచ్చినప్పుడు రోడ్లు బాగా లేకపోతే, వెళ్లేటప్పుడు అదే అభిప్రాయంతో వెళ్తారు. అందుకే మొదటి దశలో 709 కిలోమీటర్లు తీసుకున్నాం. కానీ, ఈ సిఆర్ఎంపి కార్యక్రమం బాగా జరుగుతోంది కాబట్టి, దానిని ఈరోజు 811 కిలోమీటర్లకు విస్తరించాం. హైదరాబాద్‌లోని 525 ప్రాంతాల్లో మెయిన్ రోడ్స్ అన్నీ కూడా ఈ సిఆర్ఎంపిలో భాగంగా 6 ప్యాకేజీల కింద విభజించి 5 సంవత్సరాల పాటు మెయింటెయిన్ చేసే దానికి ప్రైవేట్ ఏజెన్సీలకే అప్పగించి సవ్యంగా మెయింటెన్ చేయగలుగుతున్నాం. కాబట్టే, ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం వర్షాలు ఎక్కువ పడ్డా మెయిన్ రోడ్స్ మాత్రం దెబ్బ తినలేదు. లోపలి రోడ్స్‌లో ఇంకా చేయాల్సిన పని ఉంది. మెయిన్ రోడ్స్ మాత్రం Definitely they have improved quite a bit. రోడ్లు దెబ్బతిన్నా వాటికి మరమ్మత్తులు చేయాల్సిన బాధ్యత వారికే ఉంటుంది కాబట్టి, they are doing a better job than what used to happen in the past.

అధ్యక్షా, హైదరాబాద్ మెట్రో రైలు మీకు తెలిసిందే. రూ.22,000 కోట్ల పెట్టుబడితో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్ షిప్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలు ప్రాజెక్ట్ 69కిలోమీటర్లు పూర్తి చేసుకున్నాం. బ్రహ్మాండంగా ముందుకు దూసుకుపోతున్న తరుణంలో 5లక్షల రైడర్‌షిప్‌కు చేరుకొని ఇంకా బాగా ముందుకుపోవచ్చు అని అనుకున్న సమయంలో కొవిడ్ వచ్చి దెబ్బకొట్టింది. దానివల్ల కొంత ఇబ్బంది అయినప్పటికీ, ఆ ప్రాజెక్టుకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఈ బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయించుకోవడం జరిగింది. అందులో ముఖ్యంగా మన ఓల్డ్‌సిటీకి సంబంధించి రూ.500 కోట్లు కేటాయించుకున్నాం. అదేవిధంగా నానక్‌రాంగూడ నుండి అంతర్జాతీయ విమానాశ్రయం వరకు రవాణా ఏర్పాటు చేసుకోవాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ద్వారా ఒక డిపిఆర్‌ను ఇప్పటికే తయారు చేయించాం. రూ.501 కోట్లు ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌కి అవసరం పడతాయని అంచనా వేశాం. దానికోసం కూడా రూ.377 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించుకున్నాం. దాంతోపాటు హైదరాబాద్‌లోని కొన్ని ముఖ్యమైన రద్దీ ప్రాంతాల్లో కూకట్‌పల్లి నుండి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌వరకు కూడా Elevated Bus Rapid transit system ద్వారా రూ.2,500కోట్లతో కొత్త కార్యక్రమాన్ని తీసుకోబోతున్నాం. Public-Private Partnership Hybrid Annuity Model లో చేయబోతున్నాం. దానిని కూడా ఏప్రిల్, మే

ప్రాసంలో ప్రారంభిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. Hyderabad Metro Development Authority(HMDA) ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు చేపట్టాం. మా మిత్రులు వివేక్ గారు, కృష్ణారావు గారు చెబుతుంటారు. ఆ బాలానగర్ ప్రాంతంలో రూ.387కోట్లతో బ్రహ్మాండమైన ఫ్లైఓవర్ నిర్మించాం.

8.40 రా. దానితోపాటూ కోకాపేట లో ఒక 530 ఎకరాలలో Neo Police అనే ఒక కొత్త Financial District/ Business District create చేయబోతున్నాము. ట్యాంక్‌బండ్‌ని రీ-డెవలప్ చేశాము. అవుటర్ రింగ్ రోడ్డు మీద మొత్తం ఎల్.ఇ.డి లైట్లు పెట్టి ప్రకాశవంతం చేశాము. వీటితోపాటూ చాలా కొత్త కార్యక్రమాలను HMDA ఆధ్వర్యంలో తీసుకోబోతున్నాము. We have a very aggressive agenda for HMDA Sir.

మూసీ సుందరీకరణలో భాగంగా రూ.3866 కోట్లతో Sewage Treatment Programme (STP) ఇప్పటికే మొదలుపెట్టాము. మూసీనదిలో సుందరీకరణలో భాగంగా, one important part is sewage treatment. వందకు వందశాతం చేస్తాము. ఎందుకంటే సివరేజెస్‌లో ఉత్పత్తి అయ్యేది 94% మూసీలోకి గ్రావిటీ ద్వారా వస్తున్నది. కాబట్టి sewage treatment is essential. రెండవది సుందరీకరణతోపాటూ దానిపక్కన expressway, మరియు రెండువైపులా నాలుగు లైన్ల రోడ్డు కూడా చేయాల్సి ఉంది. దానికి సంబంధించిన కార్యకలాపాలు ప్రారంభిస్తాము. SRDP success తరువాత అక్టోబరు 2020 సం.లో పెద్దఎత్తున కుంభవృష్టితో వర్షాలుపడినపుడు చాలా నష్టం జరిగింది. హైదరాబాదులో మళ్ళీ అలాంటి పరిస్థితులు రాకూడదు అనే ఉద్దేశ్యంతో ఒక కొత్త కార్యక్రమం తీసుకున్నాము. Strategic Nala Development Programme అనే కార్యక్రమాన్ని తీసుకున్నాము. హైదరాబాదు మాత్రమే కాకుండా హైదరాబాదు చుట్టుపక్కన ఉండే కొన్ని మునిసిపాలిటీలను Hyderabad Urban Agglomeration ను కూడా తీసుకుని ముగ్గురు చీఫ్ ఇంజనీర్లతో రూ.985.45 కోట్లు కేటాయించి మొదటి దశ SNDP ని తీసుకున్నాము. దీనికి సంబంధించిన పనులు ప్రారంభం అయ్యాయి. ఈ వర్షాకాలంలోపే ఈ పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. భవిష్యత్తులో ఫేజ్-2(ఉదయం సభ్యులు అడిగినట్టు) పనులను కూడా తీసుకుంటాము.

ఇన్ని పనులను చేసేటప్పుడు మా కార్మికుల సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత మామీద ఉంటుంది. అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు భారతదేశంలో ఏ నగరంలో చేయని విధంగా జి.హెచ్.ఎం.సిలో మూడుసార్లు కార్మికుల వేతనాలను రూ.17,500లకు పెంచిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. కేవలం జి.హెచ్.ఎం.సి కాదు. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలోని కార్మికులకు వాటి ఏరియా/సైజుతో సంబంధం లేకుండా కార్మికుల శ్రమదోపిడీ ఉండకుండా ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్‌తో సహా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాము. పట్టణ ప్రగతి నిధుల్లో కూడా ఇదొక కీలక అంశంగా పెట్టుకున్నాము. ఖచ్చితంగా కార్మికులను చూసుకోండి, వారికి బూట్లు, గ్లౌజ్‌లు ఇవ్వండి వారిని బాగా చూసుకోండి అని చెప్పాము. ఎందుకంటే కరోనా సమయంలో ముగ్గురు శాఖల వాళ్ళు బాగా పనిచేశారు. హెల్త్ డిపార్ట్‌మెంట్ - డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ & శానిటేషన్ సిబ్బంది. పంచాయితీరాజ్ & మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది, రాష్ట్రవ్యాప్తంగా 40,000 మందికి పైగా సఫాయి కార్మికులు, పారిశుధ్య సిబ్బంది ఎవరైతే పనిచేశారో శాసనసభ వేదికగా మా అందరి తరఫున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిజంగా చాలా గొప్పగా పనిచేశారు. వారందరినీ గొప్పగా చూసుకోవలసిన బాధ్యత మాకు ఉంది. కాబట్టి కార్మికుల సంక్షేమంలో వెనుకకుపోయేది లేదు. అందులో భాగంగానే 259 బస్తీదవాఖానాలను హైదరాబాదులో పెట్టాము. మరొక 45 దవాఖానాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వాటిని కూడా తొందరలోనే అందుబాటులోనికి తీసుకువస్తాము. ఇతర మునిసిపాలిటీలలో కూడా మరొక 40 కొత్త బస్తీదవాఖానాలను ఏర్పాటు చేయబోతున్నాము.

హైదరాబాదులో double bedroom ఇళ్ళు. ఒక 111 ప్రాంతాలలో ఇప్పటికే 64,566 ఇళ్ళు పూర్తి చేశాము.

We have completed construction. We have to hand over these houses now. నేను ఉదయమే హౌసింగ్ మినిస్టరుగారితో మాట్లాడాను. We will start giving out these houses immediately. రాబోయే రోజుల్లో వచ్చే నెలలో లేదా ఆపై వచ్చే నెలనుంచీ ఇవ్వడం ప్రారంభిస్తాము. మిగతా వాటిని ఈ సంవత్సరంలో పూర్తి చేస్తాము.

MEPMA (Mission for Elimination of Poverty in Municipal Areas) పట్టణ ప్రాంత పేదరికాన్ని రూపుమాపాలి అనే ఉద్దేశ్యంతో, మహిళాసాధికారితను పెంచి, జీవనోపాధి అవకాశాలు పెంచడానికి రూ.283 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించుకున్నాము. ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం ఏంటంటే UN Arbor Day Foundation Tree City of World award వచ్చింది. Swachh Sarvekshan లో 12 అవార్డులు వచ్చాయి. కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉండే మరొక సంస్థ India Trade Promotion Organisation (ITPO), STPs కోసం GHMC కి Smart Waste Disposal Project Award ఇచ్చారు. PM Swanidhi కార్యక్రమం ద్వారా తెలంగాణా భారతదేశంలో మొదటి స్థానంలో ఉంది. Top 10 towns కూడా తెలంగాణావే ఉన్నాయి. అదిమాత్రమే కాకుండా మర్సర్ అనే ఒక అంతర్జాతీయ సంస్థ. ఈ సంస్థవారు కూడా ప్రతి సంవత్సరం livability index మీద ఏ పట్టణం ఎలా పనిచేస్తుందో అనే దానిమీద ర్యాంకింగ్స్ ఇస్తారు. 2015 నుంచి 2020 సం. వరకు every single year ఐదు సంవత్సరాలపాటూ వరసగా Hyderabad has been rated the best city among all Indian cities in terms of livability index. ఇది నేను చెపుతున్నది కాదు. మర్సర్ అనే ఒక అంతర్జాతీయ సంస్థ ఇచ్చిన కితాబు.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీగారు Charminar Pedestrianisation Project ని తొందరగా పూర్తి చేయమని అడిగారు. ఇప్పటికే దీనికి సంబంధించి రూ.30కోట్ల 69 లక్షలు ఖర్చు పెట్టాము. వాటిలో కొన్ని pavements , granites, street scaping ఇవన్నీ చేశాము. మరొక 33 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సి ఉంది. ఒక జాతీయ స్థాయి ప్రఖ్యాత ఆర్కిటెక్ Abha Narayan Lambha ని అపాయింట్ చేసి, చాలా పెద్దఎత్తున అక్కడ కార్యక్రమాలను చేయబోతున్నాము. లాడ్‌బజార్, సర్దార్ మహల్ renovation చేయబోతున్నాము.

అదేవిధంగా అక్బరుద్దీన్‌గారు జి.హెచ్.ఎం.సి బడ్జెట్ ఇంకా పెట్టలేదు అన్నారు. GHMC was waiting for State Budget. స్టేట్ బడ్జెట్ పెట్టిన తరువాత దానిని క్షుణ్ణంగా పరిశీలించి, మన బడ్జెట్‌కూడా సభలో పాస్ అవుతే స్టేట్ బడ్జెట్‌ను పెట్టేస్తాము.

దానితోపాటూ హైద్రాబాదులో మొజాంజాహీ మార్కెట్ లాంటి హెరిటేజ్ ప్రాపర్టీని రీ-డెవలప్ చేశాము. టూంబ్స్‌ని బ్రహ్మాండంగా రీ-డెవలప్ చేస్తున్నాము. పాతబస్తీలోని ముర్గిచౌక్ ప్రాంతం అభివృద్ధి కొరకు రూ.36 కోట్లను మంజూరు చేశాము. అది హెరిటేజ్ స్ట్రక్చర్ అధ్యక్షా. క్షేత్ర కన్సల్టెంట్స్ వారు ప్లానును ఇచ్చారు. దీనిని కూడా చాలా గొప్పగా చేయబోతున్నాము. మీరాలంమండి చాలా ప్రఖ్యాతిగాంచినది. రూ.21 కోట్లతో దాన్ని కూడా అభివృద్ధి చేయబోతున్నాము. మీరాలం ట్యాంకులో ఇప్పటికే ఒక మ్యూజికల్ ఫౌంటైన్ పెట్టాము. అక్కడ కూడా ఇంకా కొన్ని కార్యక్రమాలను తీసుకోబోతున్నాము. ఎట్లాగైతే ట్యాంక్‌బండ్ మీద Sunday-Funday అని చేస్తున్నామో, అక్కడ కూడా చేయబోతున్నాము. అక్బరుద్దీన్‌గారు రోడ్ల విస్తరణ గురించి కూడా ప్రస్తావించారు. చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు పెడుతున్నాము. ఖర్చు పెట్టడం లేదని కాదు. పాతబస్తీలో ఇప్పటివరకు రోడ్ల విస్తరణ కోసం పెట్టిన ఖర్చు రూ.577 కోట్లు.

ہم نے تقریباً600 کروڑ روپے خرچ کئے۔ اگر اور بھی ضرورت پڑے تو حکومت خرچ کرے گی۔ اس کے لئے آپ بے فکر رہئے۔ ایس آر ڈی پی کے تحت پہلے مرحلہ میں جتنے بھی کام مکمل ہوئے، ان میں 106 کروڑ کی لاگت سے اپریل میں بہادر پورہ جنکشن بھی آجائے گا۔ اگر باقی اور کو دیکھا جائے تو کل ملا کر 1,451 کروڑ روپے کی لاگت سے کام شروع ہو چکے ہیں۔ ایس آر ڈی پی کے دوسرے مرحلہ میں ہم 555 کروڑ روپے کی لاگت سے پانچ کاموں کو لے رہے ہیں۔ ان میں بنڈلہ گوڑہ جنکشن کے پاس ایک فلائی اوور، عمر ہوٹل کے پاس ایک فلائی اوور، حافل نگر اور ریتی باؤلی کے پاس ایک فلائی اوور، آرام گھر میں دو آر یو بیز اور فلک نماء بدویل لائین پر ایک اور آر او بی ہے۔ اس طرح سے ایس آر ڈی پی کے تحت پرانے شہر میں کل ملا کر 555 کروڑ روپے خرچ کئے جائیں گے۔

అధ్యక్షా దీనితోపాటూ ఓల్డ్ సిటీ, న్యూ సిటీ అనే వ్యత్యాసం లేకుండా అన్ని ప్రాంతాలలో కూడా అభివృద్ధి సమంగా జరగాలనే ఉద్దేశ్యంతో SNDPని, మిషన్ భగీరథని తీసుకుని అన్నిటిలోకూడా ఏ వ్యత్యాసం లేకుండా ముందుకు పోతున్నాము. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి చాలా చక్కటి అజెండాతో ముందుకు పోతున్నాము. అందులో ప్రధానంగా ఈ ఆర్థిక సంవత్సరం ప్రతి పట్టణాన్ని ఆదర్శపట్టణంగా తీర్చిదిద్దడానికి integrated veg. and non-veg. markets, వైకుంఠధామాలు, బయో మైనింగ్ ప్రాసెస్ ద్వారా ఖచ్చితంగా డంప్ యార్డులలో ట్రీట్‌మెంట్, 100% water supply, ప్రతిపట్టణానికి మాస్టర్‌ప్లాన్, Digital Door Numbers, Modern Mechanised Dhobhi Ghats, Faecal Sludge Treatment Plants etc., are proposed to be established. వీటన్నిటినీ ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేసి, రాష్ట్రంలోని అందరు శాసనసభ్యులను సంతృప్తి పరుస్తాము. రాష్ట్ర ప్రజలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో ఉండే ప్రజలని సంతృప్తి పరుస్తాము. భట్టి గారు కూడా ఎక్కువ క్లారిఫికేషన్లు అడగలేదు. మా ప్రభుత్వ నిబద్ధత, పట్టణ ప్రాంతాలపై మేము చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకుని, ఏమైనా కట్ మోషన్లు ఉంటే వాటిని విత్‌డ్రా చేసుకుని మునిసిపల్ పురపాలక పట్టణాభివృద్ధికై బడ్జెట్‌లో కేటాయించిన రూ.10,590, కోట్ల 91 లక్షలను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER :- Any clarifications?

8.50 రా. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క** :- సార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు జరుగుతున్న కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా వివరించారు. హైదరాబాద్ నగరంలో చేస్తున్న రోడ్ల వెడల్పు గురించి, ఇతర వంతెనలు, పాత బస్తీ గురించి అన్నీ బాగా చెప్పారు. అయితే మీ ద్వారా నేను వారిని కోరేది ఏమిటంటే అదనంగా రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు, మిగతా మున్సిపాలిటీలకు కూడా అదే స్థాయిలో కొంత ఫండ్స్ ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. అన్నిటికి. అందులో భాగంగా మధిర మున్సిపాలిటీకి కూడా కొంత ఫండ్స్ ఏర్పాటు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. అన్ని మున్సిపాలిటీలతోపాటు, మధిర మున్సిపాలిటీకి కూడా ఫండ్స్ మంజూరు చేయాలని నేను మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. అడుగుతున్నానండీ. ఎంతిస్తారో వారు చెబితే, సంతోషిస్తాను. నేను గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి గురించి అడిగాను. వాటితో పాటు కొన్ని రోడ్ల గురించి కూడా అడిగాను. కొత్తగా డెవలప్ అవుతున్న మున్సిపాలిటీ కాబట్టి మాకు రోడ్లు ఎక్కువ కావాలి. దయచేసి వాటిని కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

గతంలో మేము ఈ నగరానికి ఏమీ చేయలేదంటే మాత్రం నేను ఒప్పుకోనండీ. గతంలో సమ్మర్‌లో మీరు బస్సెక్కి, గ్రామర్ స్కూల్‌కి పోతూ, చివరికి స్కూల్‌కి వెళ్లేసరికి లేటయిపోయిందన్నారు. అసలు చదువు ఆలస్యం కావడం కూడా మా వల్లనే అనేటట్లుగా ఉంది చూడబోతే. నేను ఏమంటున్నానంటే హైదరాబాద్ నగరానికి ఆ రోజుల్లో మంచినీటి సమస్య ఉన్న మాట వాస్తవమే. కుండలు పట్టుకుని, పెద్ద ఎత్తున నీళ్ల కోసం పోరాటం చేసేవాళ్లు. దానిని దృష్టిలో పెట్టుకుని, గతంలో ఉన్న ఆనాటి ప్రభుత్వాలు నిజాం సర్కారు వారు కొన్ని ప్రయత్నాలు చేసి ఉండొచ్చు. ఆ తరువాత వచ్చినటువంటి కృష్ణా ఫేజ్-1, ఫేజ్-2 ద్వారా నగరానికి వచ్చే మంచినీళ్లుగాని, లేకపోతే శ్రీపాద ఎల్లంపల్లి నుండి వచ్చే గోదావరి నదీ జలాలు హైదరాబాద్‌కి తీసుకురావడంగాని, లేకపోతే మంజీరా నది నుండి నగరానికి తీసుకువచ్చిన నీళ్లుగాని ఇవన్నీ ఆనాటి ప్రభుత్వాలు నగరానికి నీటి ఎద్దడి లేకుండా ఉండాలని ఆలోచన చేసి, తీసుకువచ్చిన వాటిని కూడా మనం గమనంలోకి తీసుకోవాలి.

సరే, డెవలప్‌మెంట్ మరియు ప్రజా అవసరాలు అనేవి continuous process. ఇవన్నీ పెరుగుతా ఉంటాయి. వస్తున్న రాబడితో మనం చేసుకుంటూ, ముందుకు పోతా ఉంటాం. ప్రపంచంలో వచ్చే మార్పులన్నిటిని మనం కూడా

దగ్గరుండి చేసుకోవాలని ప్రయత్నం చేస్తాం. అందులో భాగంగా మీరు అన్నట్లు హైదరాబాద్ నగరం రెండవ అతి పెద్ద నగరంగా ఎదుగుతున్నదంటే చాలా సంతోషం. ఎదగాలని అందరం కోరుకుంటాం. ఆ కోరుకునే క్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ కోసం మనతో పాటు, కేంద్రం నుండి రావలసిన నిధులు ఏవన్నా ఉంటే దాని కోసం కూడా మీరు ప్రణాళికాబద్ధంగా కేంద్రానికి పంపించి, ఆ ఫండ్స్‌ని కూడా తెప్పించడం కోసం ప్రయత్నం చేయండి. మెప్మాకి సంబంధించి కూడా , కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో ఈ కార్యక్రమం ఆగిపోయింది. తమరి ద్వారా మున్సిపల్ మినిస్టర్‌గారిని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను– ఈ మెప్మా అమలుచేసినట్లయితే మహిళల్లో ఆర్థిక సాధికారకతకి ఉపయోగపడుతుంది కాబట్టి, దాన్ని కంటిన్యూ చెయ్యండి, ఫండ్స్ పెంచే కార్యక్రమం కూడా చేయించవలసిందిగా కోరుతూ, including even మధిర మున్సిపాలిటీకి కూడా. అక్కడ కూడా మెప్మా ఆగిపోయింది. అలాగే మిగతా మున్సిపాలిటీల్లో కూడా ఆగిపోయిందని తెలుస్తున్నది. అంటే రావలసిన ఫండ్స్ నిలిచిపోయాయి. వాటికి సంబంధించిన ఆఫీసులు కూడా లేకుండా చేశారు. దయచేసి వాటిని కన్సిడర్ చేయవలసిందిగా కోరుతూ, ముగిస్తున్నాను. థాంక్యూ.

శ్రీ బాల్క సుమన్ (చెన్నూరు):- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా విషయాలు చెప్పినారు. తెలంగాణలో అర్బన్ పాపులేషన్ విపరీతంగా పెరుగుతున్నది.గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నాయకత్వంలో, మా డైనమిక్ మంత్రి కేటీఆర్‌గారి నాయకత్వంలో చాలా మున్సిపాలిటీలు మంచి పేరు తెచ్చుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మారుమూల నియోజకవర్గాల్లో ఉన్నటువంటి మున్సిపాలిటీలు గాని, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కర్నాటక లాంటి రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్నటువంటి చాలా పట్టణాల్లో రోడ్ వైడెనింగ్‌గాని, సెంట్రల్ లైటింగ్‌గాని, ఎల్ఇడి లైట్లుగాని, లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌గాని చాలా పనులు అయినాయి. నాకు తెల్సినంతవరకు ఒక్కొక్క మున్సిపాలిటీకి ఇప్పటివరకు 25 కోట్ల వరకు ఇచ్చినాము. చాలా అభివృద్ధి జరిగింది. మినిమం 25 కోట్ల రూపాయలు ఇచ్చినారు, అంతకంటే కూడా ఎక్కువగా కొన్ని మున్సిపాలిటీలకు ఇచ్చినారు. నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారి నుండి ఒక నాలుగైదు అంశాలకు సంబంధించి సమాధానాన్ని ఆశిస్తున్నాను.

ఇప్పుడు చాలా మున్సిపాలిటీల్లో కామన్‌గా ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా వైకుంఠధామాలు ఏర్పాటు చేస్తున్నారు. మేము హైదరాబాద్‌లో ఉన్నప్పుడు జిల్లా పేపర్లలో చూస్తుంటాము. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలని, స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలని, లేక్స్ డెవలప్‌మెంట్ అని, పార్కుల అభివృద్ధి అని. సో మేము ఆశిస్తున్నది ఏమిటంటే మా మున్సిపాలిటీలో కూడా ఇటువంటి కార్యక్రమాలు తీసుకుంటే బాగుంటుంది. ఇంటర్నల్ సిమెంటు రోడ్లుగాని, ఇంటర్నల్ డ్రైనేజీలు గాని, కామన్‌గా, అన్ని మున్సిపాలిటీల్లో రాబోయే రోజుల్లో డెవలప్ చేయడం ఒకటి, రెండవది each Municipalityలో ఒక లేక్, మినీ ట్యాంక్‌బండ్‌లాగా డెవలప్ చేయాలి. గతంలో కొన్ని ఇచ్చినారు. ప్రతి మున్సిపాలిటీలో ఒక లేక్ డెవలప్‌మెంట్, ప్రతి మున్సిపాలిటీలో ఒక పార్క్ డెవలప్‌మెంట్ అలాగే ప్రతి మున్సిపాలిటీలో ఒక కళాభారతి పేరుతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా కూకట్‌పల్లి, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో అనుకుంటా– ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టార్ట్ చేసినారు. ఆ తరహాలో ప్రతి మున్సిపాలిటీకి ఒకటి, అలాగే మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ తమరి సికింద్రాబాద్ నియోజకవర్గంలో చూశాను. బ్రహ్మాండంగా కట్టారు. అటువంటిది ప్రతి మున్సిపాలిటీకి ఒకటి ఇచ్చి, తరువాత ప్రతి మున్సిపాలిటీకి ఒక కోటి రూపాయల వ్యయంతో మంచి లైబ్రరీ ఏర్పాటు చేయాలి. ఎందుకంటే పిల్లలు ఇప్పుడు కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కి సంబంధించి నోటిఫికేషన్లు వస్తున్నాయి కాబట్టి చాలామంది పిల్లలకు ఉపయోగపడుతుంది. కాబట్టి ఇట్లా కామన్‌గా అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకి సంబంధించి ఎట్లాగైతే వైకుంఠధామాలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ఏర్పాటుచేస్తున్నారో, అలాగే ఈ ఐదు కార్యక్రమాలు

తీసుకుంటే బాగుంటుందని నాదొక ఆలోచన. మంత్రిగారి నుండి దీనికి సంబంధించిన సమాధానాన్ని ఆశిస్తున్నాను.

అదే విధంగా ఇందాక నేను చెప్పినట్లుగా రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించి మా ఎమ్మెల్యేలు చాలామంది కూడ పనులు కావాలని కోరుకుంటున్నారు. మిషన్ భగీరథ పనుల వల్ల కొన్ని చోట్ల ఇంటర్నల్ సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నాయి. వాటిని రిస్టోర్ చేసినప్పటికి కూడా, ఇంకా కొంత మంచిగా చేసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇంటర్నల్ సిమెంటు రోడ్లు, డ్రైనేజీలకు కొన్ని నిధులు కేటాయించవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారి నుండి సమాధానాన్ని ఆశిస్తున్నాను.

గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రగతి భవన్‌లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ సందర్భంగా వారు ఒక విషయం స్పష్టంగా చెప్పారు. మున్సిపాలిటీల్లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి, వేరే శాఖలకి సంబంధించిన స్థలాలు తీసుకున్నట్లయితే, వెంటనే వాటిని ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కాని వివిధ మున్సిపాలిటీల్లో ఆ పనులు ఆలస్యమవుతున్నాయి. ఉదాహరణకు మా చెన్నూరు తీసుకున్నట్లయితే, కొన్ని శాఖలు సహకరించడం లేదు. తమరి ద్వారా ఈ విషయాన్ని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మా చెన్నూరు మున్సిపాలిటీని తీసుకున్నట్లయితే, ఒక పాత జైలు ఉంది. ఇప్పుడు అది లేదు. అలాగే పాత కోర్టు బిల్డింగ్ ఉంది. అది కూడా ఖాళీగా ఉంది. ఒక ఎకరం వరకు స్థలం ఉంటుంది. అదే విధంగా పాత మార్కెట్ యార్డ్ ఉంది. కొత్త మార్కెట్ యార్డ్, నేషనల్ హైవే దగ్గర కట్టడం వలన, పాతది ఖాళీగా ఉంది. పాత మార్కెట్ యార్డ్ స్థలం కూడా ఒక ఎకరం వరకు ఉంటుంది. ఇట్లా వేరువేరు శాఖల ఆధీనంలో స్థలాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే మున్సిపల్ డిపార్టుమెంట్‌కి బదిలీ చేసుకున్నట్లయితే మనం పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి, ఇతరత్రా ఏర్పాటుచేసుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, దానిని కూడా పరిశీలించమని కోరుతున్నాను.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ మంత్రిగారి నేతృత్వంలో మున్సిపాలిటీల్లో చేపట్టిన మరొక మంచి కార్యక్రమం ఏమిటంటే బృహత్ పట్టణ ప్రకృతి వనం అని తీసుకున్నారు. కాని కొన్ని మున్సిపాలిటీల్లో స్థలాలు ఎక్కువ లేకపోవడం వలన, పక్కన కొంతదూరంలో ఉండే గ్రామ పంచాయతీల్లో వాటిని ఏర్పాటు చేసినారు. అందువల్ల అక్కడికి ఎవరూ పెద్దగా వెళ్లే పరిస్థితి లేదు కాబట్టి, నేను తమరి ద్వారా మంత్రిగారి నుండి సమాధానాన్ని ఆశిస్తా ఉన్నా. చిన్నచిన్న స్థలాలు తీసుకుని, పార్కులని డెవలప్ చేసే ఆలోచన ఏమన్నా ఉందా? అటువంటి ఆలోచన ఉన్నట్లయితే, మహిళల కోసం, ఈచ్ మున్సిపాలిటీలో, మహిళలు, చిన్న పిల్లల కొరకు ప్రత్యేకమైన పార్కులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

చివరిగా చాలా మున్సిపాలిటీల్లో డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించారు. మా చెన్నూరు నియోజకవర్గంలో 400 ఇళ్లు ఒక దగ్గర కడుతున్నాము. జాతీయ రహదారి పక్కన. అదే విధంగా కేతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 280 ఇళ్లు ఒక దగ్గర కడుతున్నాము. మందమర్రి మున్సిపాలటీలో 560 ఇళ్లు కడుతున్నాము. దాదాపు 1246 ఇళ్ల నిర్మాణం జరుగుతున్నది. దానికి సంబంధించిన ఇన్‌ఫ్రా పనులు కొంత ఆలస్యమవుతున్నాయి. దానికి సంబంధించి నిధులు మంజూరు చేస్తే, డ్రైనేజీలుగాని, రోడ్లుగాని , తాగునీరు, విద్యుత్తుకి సంబంధించిన పనులు పూర్తవుతాయి. తాగునీటి కొరకు మిషన్ భగీరథని ఎక్స్‌టెండ్ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తూ, పైన చెప్పిన అంశాలన్నిటికి మంత్రిగారు పాజిటివ్‌గా స్పందిస్తారని ఆశిస్తూ, నాకు ఈ అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

9.00 రా.

శ్రీ తూరుపు జయప్రకాష్‌రెడ్డి(సంగారెడ్డి) :- అధ్యక్షా, రెండు విషయాలు మంత్రి కేటీఆర్‌గారి నోటీసుకు తీసుకొస్తున్నాను. ముఖ్యంగా హెచ్‌ఎండిఏ పరిధికి సంబంధించిన విషయం. సంగారెడ్డి నుంచి హైదరాబాద్‌కు వస్తుంటే ఐఐటిని వారు విజిట్ కూడా చేశారు కాబట్టి ఐడియా

ఉండి ఉంటుంది. ప్రధానంగా దాదాపు సంగారెడ్డి టౌన్‌కు సంబంధించి, లేకపోతే సంగారెడ్డి ఐఐటి నుంచి పటాన్‌చెరువు అవతలకి వచ్చే వరకు దాదాపు 15చెరువులు ఆ ప్రాంతంలో ఉన్నాయి. హెచ్ఎమ్‌డిఏ పరిధిలో బ్యూటిఫికేషన్ ఆఫ్ బండ్స్ క్రింద అవన్నీ కూడా డెవలప్‌మెంట్‌లోకి తీసుకోవాలి. నేను ఒక లెటర్ రూపంలో మంత్రిగారి దృష్టికి తీసుకెళుతాను. మా జిల్లా మంత్రి హరీష్‌రావుగారి నోటీసుకు కూడా తీసుకెళుతాను. ఇది కేటీఆర్‌గారి పరిధిలో ఉన్నది కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవ విషయమేమంటే .. మున్సిపాలిటీలలో ఇల్లీగల్ లేఅవుట్స్ కానీ, బిల్డింగ్స్‌ను కూడా ఇప్పటివరకు రెగ్యులరైజ్ చేశారు. ఇంకా చేస్తున్నారు. హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలు కానీ జిల్లాల్లో ఉన్న గ్రామ పంచాయతీలలో గత ఇరవై, ముప్పై సంవత్సరాల నుంచి కూడా ఇల్లీగల్ లేఅవుట్లు అయినవి ఉన్నాయి. ఈ మధ్యన అయ్యాయని నేను అనడం లేదు. అయినవి ఉన్నాయి బిల్డింగ్‌లు కూడా కట్టుకొని ఉన్నారు. ఉదాహరణకు పటాన్‌చెరు నుంచి తీసుకుంటే, లేకపోతే సంగారెడ్డిగానీ ఇదంతా అర్బనైజేషన్ డెవలప్ అయింది కాబట్టి అంటే గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇల్లీగల్ లే అవుట్లలో ఆల్‌రెడి ప్లాట్లు కొని ప్రజలందరూ ఇబ్బందిపడుతున్నారు. దానితోబాటు బిల్డింగులు కట్టుకొని ఉన్నారు. ఆ బిల్డింగులను డిస్మ్యాంటిల్ చేస్తున్నారు. ఇవన్నీ పట్టా ప్లాట్లు కాబట్టి దాన్ని కూడా రెగ్యులరైజ్ స్కీమ్ క్రింద తీసుకుంటే ప్రజలకు బెనిఫిట్ చేసిన వారవుతారనే విషయాన్ని చెబుతున్నాను. అర్బన్‌లో చేస్తున్నారు కాబట్టి ఈ గ్రామపంచాయతీ పరిధిలో కూడా చేయాలని నేను మీ ద్వారా మంత్రి కేటీఆర్‌గారి దృష్టికి తీసుకెళుతున్నాను.

శ్రీ నన్నపనేని నరేందర్ :- అధ్యక్షా, మీ ద్వారా గౌరవ పురపాలక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా పురపాలకశాఖామాత్యులు రాష్ట్రంలోనే కాదు దేశం మొత్తంలో కూడా ఎవరూ చేయని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నారు. దానిలో భాగంగానే పట్టణాలలో లంగ్ స్పేస్ ఏదైతే ఉన్నదో దానిని గొప్పగా అభివృద్ధి చేస్తున్నారు. మేము కూడా ఖిలా వరంగల్‌లో వారి జన్మదినం సందర్భంగా పట్టణంలో చిట్టడవిని తయారు చేయడం జరిగింది. ఆ విధంగా ఎక్కువ ప్రాంతాల్లో విస్తరింపచేస్తే పట్టణాలల్లో ఉన్న ప్రజలకు అర్బన్ లంగ్స్‌కు చాలా ఉపయోగపడుతుంది కాబట్టి పట్టణ ప్రగతిలో దాన్ని ప్రాధాన్యతను పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను. పట్టణాల్లో ఉన్న చెరువులను తెలంగాణ సాంప్రదాయం ప్రకారం ఆడబిడ్డలందరూ బతుకమ్మ ఆడడం అనేది గొప్ప సాంప్రదాయం. బతుకమ్మ ఆటస్థలాలను ప్రత్యేకంగా చేయడం కంటే ఈ చెరువులను బండ్స్‌గా డెవలప్ చేసి బతుకమ్మ ఆటస్థలాలను ఏర్పాటు చేసి తెలంగాణ తల్లి విగ్రహం, బతుకమ్మ తల్లి విగ్రహాన్ని పెట్టి ఒక మోడ్రనైజ్డ్‌గా ప్రామాణికంగా తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరడం జరుగుతుంది.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! میں منسٹر صاحب سے یہی کہنا چاہتا ہوں کہ گزشتہ بارش میں جب ہم نے حلقہ اسمبلی ملک پیٹ کا دورہ کیا تھا تو میں نے آپ سے پہلے بھی ملاقات کرکے کہا تھا کہ اس نالہ کے پاس ایک باکس ڈرین کی ضرورت ہے جس کو دوسرے مرحلہ میں رکھا گیا تھا۔ اب پھر بارش کا موسم قریب ہے۔ اگر آپ اس کو پہلے مرحلہ میں یا آپریشنس وغیرہ کے تحت کروادیں تو آنے والے بارش کے موسم سے پہلے اس سے سہولت ہو جائے گی۔ اسی طرح دبیر پورہ دروازہ کے پاس نالہ کی توسیع کا کام ہو چکا ہے، وہ نالہ فرحت نگر سے گزر رہا ہے، وہاں پر چھوٹا ہے، جب تک اس کی توسیع نہ کی جائے گی، دبیر پورہ دروازہ کے پاس نالہ کی جو توسیع کی گئی ہے، اس کا کوئی اثر نہیں ہوگا۔ تو یہ کام بھی اگر کرلیا جائے تو بہتر ہوگا۔ ایسے ہی گزشتہ بارش میں آپ نے سوشیل میڈیا پر فوٹوز میں بھی دیکھا ہوگا کہ بجاج شوروم، ملک پیٹ میں پانی بھر گیا تھا۔ اس کی وجہ یہ ہے کہ میٹرو ریل کے پلرز اور اس کے جو dividers بنائے گئے ہیں، اس کی وجہ سے اکبر باغ، آسمان گڑھ، ترملا ہلز وغیرہ جو highly elevated علاقے ہیں، وہاں سے بارش کا پانی بہہ کر موسی ندی کی طرف جاتا ہے۔ میٹرو ریل کے کاموں کی وجہ سے نیچے جتنے ڈرینس تھے، وہ سب ٹوٹ گئے اور بیچ میں dividers سے جب راستہ کو بند کردیا گیا ہے تو پانی کو اوپر سے نیچے بہنے کے لئے جگہ نہیں ہے جس کی وجہ سے پانی وہاں کی دکانوں میں بھی داخل ہو رہا ہے۔ تو میں آپ سے یہی گزارش کروں گا کہ اس کا ایک comprehensive plan بنا کر یہ دیکھا جائے کہ اوپر سے اترنے والے پانی کو کس طرح سے ڈرین کیا جائے۔ اگر یہ کام کیا جائے تو اس کا ایک مستقل حل نکل سکتا ہے۔ ٹنلنگ کرکے بھی ایک دو پائپس ڈالے گئے، لیکن اس سے مسئلہ کا حل نہیں نکل رہا ہے۔ تو میں آپ سے یہی کہوں گا کہ اس کا ایک comprehensive design بنایا جائے تاکہ جو پانی وہاں جمع ہو کر لوگوں کے گھروں اور دکانوں میں داخل ہو رہا ہے، وہ اس کے مستقل حل کے لئے بہتر ہوگا۔ شکریہ۔

శ్రీ ఆత్రం సక్కు :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, మున్సిపాలిటీలు ఏ రకంగా పట్టణీకరణ జరుగుతున్నాయి, ఏ రకంగా అభివృద్ధి చెందుతున్నాయో వారు చెప్పినప్పుడు చాలా ఆనందం అనిపించింది. మాది ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం. గతంలో గ్రామపంచాయతీగా ఉండి మున్సిపాలిటీగా ప్రపోజ్ చేశారు కానీ అది మున్సిపాలిటీగా కాకపోవడం వల్ల మంత్రిగారు మాట్లాడినట్లు పట్టణీకరణ జరిగి జిల్లా అధికారులందరూ జిల్లా ఆఫీసులల్లో చాలా మంది జనం ఉండడంతో ప్రస్తుతం ఉన్న నిధులు సరిపోవడం లేదు. తక్షణమే దాన్ని మున్సిపాలిటీగా చేసి మా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం అభివృద్ధి కూడా చూడాలి. అనేక సందర్భాల్లో మంత్రిగారికి ప్రపోజల్స్ ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా మిగతా ఖమ్మం వంటి ప్రాంతాల్లో గ్రామపంచాయతీలుగా ఉన్న తాలూకా కేంద్రాలు కావచ్చు, జిల్లా కేంద్రాలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న వాటిని ప్రత్యేక దృష్టితో చూసి జిల్లా కేంద్రం అభివృద్ధికి గౌరవ మంత్రిగారు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరుతున్నాను. పట్టణాలలో ఉన్న వారికి అన్ని వసతులు కల్పిస్తూ, ఇటీవలే నూతనంగా మెడికల్ కాలేజీ ఇచ్చినందుకు ఆరోగ్యశాఖమంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. జిల్లా కేంద్రమైన తర్వాత చాలా మందికి ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ఆరోగ్య వసతులు ఉన్నాయి కాబట్టి జిల్లా కేంద్రం అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.భాస్కర్‌రావు :- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వారికి డెవలప్‌మెంట్ అంటే ఏమిటో తెలియాలంటే ప్రతిపక్షసభ్యులను, అధికారపక్షసభ్యులను కలిపి సిరిసిల్లకు తీసుకెళితే బాగుంటుంది. ఎందుకంటే కరెక్టుగా గ్రామీణ నియోజకవర్గం ఎట్లా ఉన్నదనేది చూడాలంటే ఒకసారి అందరం కలిసి అక్కడకు వెళ్లి చూసి వద్దాము. వండర్ అంతా అక్కడే ఉన్నది. ఏ స్కీమ్‌ను అమలు చేసినా అక్కడి ఉద్యోగులు ఏ విధంగా చేస్తున్నారనేది అర్థమవుతుంది. ఒక చెత్త ముక్క కూడా డంప్‌యార్డ్‌లోకి వెళ్లకుండా మొత్తం దేనికి దానికే వేరు చేసి కంపెనీలకు పంపించే కార్యక్రమం ఒక్కొ దాంట్లో రూ.5లక్షలు మళ్లీ వాళ్లే ప్రాఫిట్ సంపాదించే కార్యక్రమం జరుగుతున్నది. మంత్రిగారిని కోరేదేమంటే ఆ విధంగా రాష్ట్రమొత్తం చేస్తే వాళ్ల పార్టీ అనేది కనపడకుండా పోతుంది. ఇంకా వాళ్లు దిగులుపడిపోతారు. ఒకసారి సభ్యులందరిని అక్కడకు తీసుకెళ్లాలని మనవి చేస్తున్నాను. మా దగ్గర డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. దానికి తప్పనిసరిగా నిధులు మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, గత సంవత్సరం గౌరవ మంత్రిగారు ......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్లారిఫికేషన్ మాత్రమే అడగండి. సమయం ఎక్కువ తీసుకోకండి.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, మేము సజెషన్స్ కూడా ఇవ్వద్దు అంటే చెప్పండి కూర్చుంటాము. జిల్లా పరిషత్‌కు వెళ్లమంటారా, మండల పరిషత్‌కు వెళ్లమంటారా? రాష్ట్ర వ్యాప్తంగా ప్రాపర్టీ ట్యాక్స్‌కు సంబంధించి గత సంవత్సరం ఓటిఎస్ స్కీమ్ తీసుకొచ్చారు. దాదాపు నాలుగు లక్షల మంది ఇంకా ఓటిఎస్‌ను అవైల్ చేసుకోలేదు. అనేక కారణాలు ఉన్నాయి. కొవిడ్, వారి ఆర్థిక పరిస్థితులు, వారి ఇన్‌కమ్ లెవెల్స్ కూడా తగ్గిపోవడంతో ఈ సంవత్సరంలో కూడా ప్రాపర్టీ ట్యాక్స్‌కు సంబంధించి ఓటిఎస్ తీసుకొస్తే బాగుంటుంది. చాలా మందికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. మార్చి చివరకు వస్తున్న తరుణంలో మీరు త్వరగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. మీరు చెప్పిన దాని ప్రకారం రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీలకు ఈ సంవత్సరం మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తామని చెప్పారు. అది చాలా మంచి పరిణామం.

9.10 రా. హెచ్‌ఎండిఏ మాస్టర్‌ప్లాన్‌కి సంబంధించి ఒకసారి మీరు పునః పరిశీలన చేయాల్సిన అవసరముంటుంది. దాని గురించి ఆలోచన చేయమంటున్నాను. ఎందుకంటే, గత మాస్టర్‌ప్లాన్‌లో అనేక జోన్స్‌లో కొన్ని మార్పులు ఏర్పడ్డాయి. అక్కడ ఉన్న మాస్టర్‌ప్లాన్‌కి సంబంధించి రోడ్లు వచ్చినవి, ఆ రోడ్లకు

సంబంధించి మనం ఏవైతే ప్లాన్ చేశామో దానిపైన భవన నిర్మాణాలు జరిగాయి. అందుకోసమే మేము పునఃసమీక్ష చేసుకోవడం జరిగింది. ఇంకో అంశం ఏమిటంటే, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి రెవెన్యూ మ్యాప్స్ ఏవైతే ఉన్నాయో దాంట్లో డీవియేషన్స్ ఉన్నాయి. అందువల్ల రెండింటికి పొంతన కుదరడం లేదు. కాబట్టి అన్ని మ్యాప్‌లను పరిగణనలోకి తీసుకుని ఒకటే మ్యాప్ వచ్చే విధంగా ఫైనల్ చేస్తే బాగుంటుందని నా ఆలోచన. అదేవిధంగా వారు చెప్పిన Transfer Development Right (TDR) ఏదైతే ఉందో, అది కేవలం జిహెచ్ఎంసి పరిధిలోనే ఉన్నదా లేక మున్సిపల్ పరిధిలో ఉందా? అదొకటి క్లారిటీ ఇస్తే బాగుంటుంది. మా గౌరవ శాసన సభ్యులు సుమన్‌గారు ఒక మంచి సూచన చెప్పారు. వారు చెప్పిన దాంట్లో మాకు ఎటువంటి అభిప్రాయ భేదాలు లేవు. Civic amenities తోపాటు అక్కడ కావలసిన అంశాల గురించి మీరు చెప్పినట్లు గ్రేటర్ హైదరాబాద్ వరకే పరిమితం చేయకుండా మిగతా మున్సిపాలిటీలను కూడా టేకప్ చేయాలి. మేము కూడా అడుగుతున్నాం, పైలట్ ప్రాజెక్టుగా ఒక 10,15 మున్సిపాలిటీలు టేకప్ చేసినప్పుడు, మా మంథని మున్సిపాలిటీని కూడా టేకప్ చేసి, ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. మాణిక్ రావు :- ధన్యవాదాలు అధ్యక్షా. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసే అవకాశం ఏమైనా ఉందా? ఒకవేళ ఉన్నట్లయితే నా నియోజకవర్గంలో 20 వేల జనాభా కలిగిన ఒక పెద్ద గ్రామం ఉంది కాబట్టి దాన్ని మున్సిపాలిటీగా చేయవలసిందిగా మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ శానంపూడి సైదిరెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. టిఎస్-బిపాస్ ద్వారా 75 గజాలు ఉన్న వారికి self declaration ద్వారా అనుమతులు ఇస్తున్నారు. అయితే అనుమతి ఇచ్చిన తర్వాత కన్‌స్ట్రక్షన్ చేసేటప్పుడు చెక్ చేసే ప్రక్రియ లేదు. దానివల్ల ఒక దగ్గర చూపించి ఇంకో దగ్గర కట్టడం చేస్తున్నారు. కూల్చివేతకి వెళ్లినప్పుడు ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి నిర్మాణానికి అనుమతించే ముందరే వెరిఫై చేసే విధంగా చూడాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారకరామారావు :- థాంక్యూ సార్. శ్రీ భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ, మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీరు కొన్ని కార్యక్రమాలు చేశారు, ఇది వరకు మేము కూడా చేశాం, ఏమి చేయలేదన్నట్లు మాట్లాడొద్దని వారు అన్నారు. వాస్తవానికి నేను ఏమి చేయలేదనే మాట అనలేదు. కాకపోతే 50 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు సంపూర్ణ స్థాయిలో మీరు పని చేయలేదని అన్నాను. కొత్త రాష్ట్రమైనప్పటికీ అన్ని విషయాలు పూర్తి స్థాయి అవగాహనతో, లోతైన విశ్లేషణతో ఒక పకడ్బందీ వ్యూహం ప్రకారం మీరు 50 ఏండ్లలో చేసిన దానికంటే ఎక్కువ మేము ఏడున్నర ఏండ్లలో అనేక కార్యక్రమాలు చేశామని మాత్రం కచ్చితంగా చెబుతాను. ఎట్లా అంటారా, మీరు 50 ఏండ్లలో కష్టపడి హైదరాబాద్‌కి తీసుకువచ్చిన నీళ్లు 335 ఎంజిడిలు. మీరు చెప్పిన శ్రీపాద ఎల్లంపల్లి నుంచి కావచ్చు, కృష్ణా నుంచి కావచ్చు ఇంకోటి కావచ్చు. నేను చెప్పిన దాంట్లో ఏమైనా అనుమానం ఉంటే భట్టిగారు, జగ్గారెడ్డి గారు, శ్రీధర్‌బాబుగారు, సీతక్క గారు బయటికి పోగానే ఫోన్ తీసుకుని గూగుల్‌లో World's Largest Lift Irrigation Project అని కొట్టండి Kaleshwaram built by KCR and Telangana Government అని వస్తుంది. ఆ మాట ఎందుకు చెబుతున్నానంటే, కాళేశ్వరం ద్వారా ఈరోజు కేవలం సాగునీరు మాత్రమే కాదు హైదరాబాద్ మహానగరం యొక్క త్రాగునీటి అవసరాలను కూడా శాశ్వతంగా పరిష్కరించిన నాయకుడు కేసీఆర్ గారని నేను ఘంటాపథంగా చెప్పగలను. ఎందుకంటే, 82 మీటర్ల ఎత్తులో ఉన్న మేడిగడ్డ నుంచి 612 మీటర్ల ఎత్తులో ఉండే కొండపోచమ్మ సాగర్‌కి తీసుకువచ్చిన తర్వాత, మన హైదరాబాద్ మహానగరం సముద్రమట్టానికి 535 మీటర్ల ఎత్తులో ఉంటుంది. అంటే అక్షరాలా 612 నుంచి 535కు గ్రావిటి ద్వారానే నీళ్లు గండిపేట వరకు తీసుకోవచ్చు. ఆ రకంగా హైదరాబాద్ నెత్తిమీద ఒక కుండ పెట్టినట్లు 15 టిఎంసిల కొండపోచమ్మ సాగర్, 50 టిఎంసిల

మల్లన్నసాగర్ కట్టి ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కట్టిన కేసీఆర్ గారి ముందు మీ 50 ఏండ్ల పాలన దిగదుడుపు అనే మాటను మాత్రం కచ్చితంగా కుండ బద్దలు కొట్టినట్లు చెప్పకతప్పదు. 50 ఏండ్లలో కొంత, కొంత, కొంత చేసుకుంటూ పోయారు. కాని ఇక్కడ కేసీఆర్ గారు మాత్రం 4 ఏండ్లలోనే ప్రపంచం మెచ్చే విధంగా అద్భుతమైన, అత్యంత ఎత్తయిన, అత్యంత పెద్దదైన ఇరిగేషన్ ప్రాజెక్టును కట్టారని చెబుతున్నాను.

రెండవది, నేను ఇందాకే చెప్పాను, మమ్మలి ఎవరూ అడగలేదు, మా అంతట మేమే టార్గెట్ పెట్టుకున్నాం. ప్రతీ మున్సిపాలిటీలో అది ఏ మున్సిపాలిటీ అనే వ్యత్యాసం లేదు సంగారెడ్డి, సదాశివపేట్, మదిర, మంథని లేకపోతే ఇంకోటి, ఇంకోటి అని కాదు ప్రతి మున్సిపాలిటీలో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌లు కడతాం, ప్రతి మున్సిపాలిటీలో Faecal Sludge Treatment Plant పెడతాం, ప్రతి మున్సిపాలిటీలో వైకుంఠధామాలు పూర్తి చేస్తాం, ప్రతి మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్‌లో బయోమైనింగ్ చేస్తాం, ప్రతి మున్సిపాలిటీలో వంద శాతం త్రాగునీరు ఇస్తాం, ప్రతి మున్సిపాలిటీకి మాస్టర్‌ప్లాన్ క్రియేట్ చేస్తాము, ప్రతి మున్సిపాలిటీలో డిజిటల్ డోర్ నెంబరింగ్ పూర్తి చేస్తాము, ప్రతి మున్సిపాలిటీలో మోడర్న్ మెకనైజ్డ్ దోబీఘాట్ పెడతాము, ప్రతి మున్సిపాలిటీలో గ్రీన్ బడ్జెట్ ద్వారా ఇప్పటికే పెట్టిన 1602 నర్సరీలకు అదనంగా Urban Lung Spaces పేరుతో బృహత్ పట్టణ వనాలను కూడా ఏర్పాటు చేస్తామని పది పాయింట్ ఏజెంట గురించి మీరు ఎవరూ నన్ను అడగలేదు నా అంతట నేనే చెప్పాను. మా సుమన్ గారు కొత్తవాడు, యువకుడు, ఉత్సాహవంతుడు. ఎందుకంటే, ఆయనకు ఇంకా, ఇంకా చేయలేనే ఆరాటం ఉంటుంది. ఆ వయసు అట్లాంటిది కాబట్టి తప్పేమి కాదు. కాని 65 ఏండ్లలో జరగని పనులు గత 6 ఏండ్లలో జరిగాయి. వారు కూడా అర్థం చేసుకోవాలి. ఎందుకంటే, పిండి కొద్దీ రొట్టె. ఒకటేసారి మొత్తం అన్నీ చేసేస్తాం అంటే మరి వచ్చే టర్మ్‌లో ఏమి చేద్దాం? ఎట్లాగో వాళ్లు అక్కడే ఉంటారు, మనం ఇక్కడే ఉంటాం. వచ్చే టర్మ్‌లో చేయాల్సిన పనులు ఇంక ఉండాలి. కాబట్టి వచ్చే టర్మ్‌లో చేయడానికి చాలా పనులున్నాయి. అవన్నీ కూడా ప్రశాంతంగా చేసుకుందాం. ఇప్పుడు పట్టణాలను పరిశుభ్రం చేసుకునే దానికి, పచ్చదనాన్ని పెంచుకోవడానికి బ్రహ్మాండంగా ముందుకు పోదాం. ఇప్పుడు మనం అనుకున్న ఎజెండా పూర్తి చేసుకుంటే దీనికే ప్రజలు అబ్బురపడే పరిస్థితి. 65 ఏండ్లలో వారు పట్టణాలను గబ్బు పట్టిస్తే, ఇప్పుడిప్పుడే ఆ గబ్బుని సబ్బుతో కడిగి నీటుగా చేసే ప్రయత్నం మేము చేస్తున్నాం. దానికి వారు కూడా సహకరించాలని కోరుతున్నాను.

గౌరవనీయులు శ్రీధర్‌బాబు గారు Transferable Development Rights (TDR) గురించి అడిగారు. TDR is applicable throughout the State. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే గారు, మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. ఉదాహరణకు మహబూబ్‌నగర్‌లో రోడ్ వైడెనింగ్ TDRలోనే తీసుకున్నాం. గౌరవ శాసన సభ్యులు ముందుకు రావాలి. ఎందుకంటే అక్కడ we have to create a demand for TDR, we have to create awareness for TDR. మీరు మంథనిలో తీసుకోవచ్చు, మధిరలో తీసుకోవచ్చు తద్వారా మీ మున్సిపాలిటీకి కొంత ఖర్చును సేవ్ చేయవచ్చు. తప్పకుండా తీసుకోవచ్చు, inter-changeability కూడా ఉంది. అక్కడ టిడిఆర్ ఇక్కడ వాడుకోవచ్చు, ఇక్కడ టిడిఆర్‌ని అక్కడ వాడుకోవచ్చని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

గౌరవనీయులు భట్టివిక్రమార్క గారు మధిర మున్సిపాలిటీ గురించి అడిగారు. మధిర మున్సిపాలిటీకి 2018, అక్టోబరు నెలలో రూ.15.00కోట్లు మంజూరు చేశాం. మార్చి నెలలో మరొక రూ.10.00కోట్లు మొత్తంగా రూ.25.00కోట్లు మంజూరు చేసి, ఇప్పటికే రూ.22.70కోట్లు ఖర్చు కూడా చేశాం. నేను వారికి ఒక విషయం గుర్తు చేస్తున్నాను. మేమందరం గతంలో ఎమ్మెల్యేలుగా పని చేశాం, వారి ప్రభుత్వంలో కూడా ఎమ్మెల్యేగా ఉన్నాం. 2009 నుంచి 2014 వరకు శ్రీధర్‌బాబు గారు మంత్రిగా ఉన్నప్పుడు కరీంనగర్‌కి నేను ఎమ్మెల్యేగా ఉన్నాను. ఆనాడు మున్సిపాలిటీకి మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా, విధిగా ఒక దృశ్యం కనబడేది. మూడు నెలలకు ఒకసారి మున్సిపల్ ఆఫీసు ముందు మున్సిపల్ కార్మికులు ధర్నా చేస్తుండేది. ఏందయ్యా,

అంటే జీతాలు లేవు, జీతాలు రాలేదు. 3, 4 నెలలకు ఒకసారి వారు జీతాలు ఇచ్చేది. ఇప్పుడు టంచెన్‌గా నెల నెల జీతాలొస్తున్నాయి, పట్టణ ప్రగతి నిధులొస్తున్నాయి. ఒక్క మున్సిపాలిటీకి కోటి రూపాయలు వస్తే వేమము మురిసిపోయేది. సిసి రోడ్లు, మోరీలు వంటి అభివృద్ధి పనులకు మున్సిపాలిటీకి కోటి రూపాయలు వస్తే మురిసిపోయేది, దానికే పటాకులు కాల్చుకునేది. కావాలంటే వారిని అడగండి అధ్యక్షా. గతంలో మంత్రులుగా పని చేసిన పెద్దలు ఇక్కడ ఉన్నారు. జగ్గారెడ్డి గారైతే మున్సిపల్ ఛైర్మన్‌గా చేశారు. వారి టైంలో సంగారెడ్డి బడ్జెట్ ఎంతనో, సదాశివపేట్ బడ్జెట్ ఎంతనో నాకంటే వారికి బాగా తెలుసు. మధిర అంటేనే ఒక చిన్న ఊరు. అటువంటి చిన్న మున్సిపాలిటీకి కూడా రూ.25.00కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. అక్కడ భట్టివిక్రమార్క గారు ఎమ్మెల్యేనా, లేకపోతే టిఆర్ఎస్ ఎమ్మెల్యేనా అని చూడలేదు.

అదేవిధంగా జగ్గారెడ్డి గారి సంగారెడ్డిలో 2018 సంవత్సరంలో రూ.10.00కోట్లు, మళ్లీ 2018 అక్టోబరు నెలలో రూ.25.00కోట్లు మొత్తం రూ.35.00కోట్లు మంజూరు చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం. అక్కడ జగ్గారెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్నా, ఇంకొకరు ఉన్నా వ్యత్యాసం లేకుండా డబ్బులు కేటాయించింది తెలంగాణ ప్రభుత్వం. ఇందాక నేను చెప్పినట్లు, TUFIDC ద్వారా 141 మున్సిపాలిటీలకు రూ.3,809కోట్లు మంజూరు చేయడం జరిగింది. సగటున ఒక్కొక్క మున్సిపాలిటీకి ఎంత వచ్చిందో విభజించుకుంటే మీకు అర్థమవుతుంది. కొన్ని కొన్ని చోట్ల ఎక్కువ రావచ్చు, కొన్ని కొన్ని చోట్ల తక్కువ రావచ్చు గాని దాదాపు సమంగా పంచే ప్రయత్నం, మొత్తం visible impact ఉండేటట్లు చూసుకున్నాం. గౌరవనీయులు జగ్గారెడ్డి గారు కొన్ని లేఅవుట్ రెగ్యులరైజేషన్, ఇంకా కొన్ని బిల్డింగ్ రెగ్యులరైజేషన్ గురించి మాట్లాడారు. వారికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే, ఎల్ఆర్ఎస్‌లో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర 13,321 layout applications, which concern more than 5,63,134 plots. అంటే 5,63,134 ప్లాట్‌లకు సంబంధించిన 13,321లేఅవుట్‌ల యొక్క ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ ప్రాసెస్ నడుస్తోంది.

9.20 రా. సుప్రీంకోర్టు ఉత్తర్వులు వల్ల కొంత ఇబ్బందిగా ఉంది. దానిని ముందుకు తీసుకుని పోతున్నాం. దానితోపాటు Coercive action తీసుకోవద్దన్నారు కాబట్టి ఆ ప్రకారం చేస్తున్నాం. BRS ప్రక్రియ మాత్రం హైకోర్టులో నిలిచి ఉంది. The process of Building Regularization has been stayed by Hon'ble High Court, we are fighting for stay vacation, but ఎందుకో అది కావడం లేదు తప్పకుండా ప్రయత్నం చేస్తాము. దానితోపాటు గౌరవనీయులు బలాలగారు మాట్లాడుతూ, మెట్రో మీడియన్ కట్టడం వల్ల అక్బర్‌బాగ్ ప్రాంతంలో నీళ్లు వెనక్కి తన్నుకుని వస్తున్నాయి, వర్షం బాగా వస్తే ఇబ్బంది అవుతుందని అన్నారు, మా మెట్రో యం.డి గారు ఇక్కడే ఉన్నారు, వారిని రేపు, ఎల్లుండి inspectionకి పంపిస్తాము,

وہاں پر ملک پیٹ میں حالات برے ہیں۔ Technical inspection کے بعد اگر کسی چیز کو بنا کر سہولت فراہم کرنا ہو تو ہم ضرور کریں گے۔ اس میں کوئی دو رائے نہیں ہیں۔ بلالہ صاحب کہہ رہے ہیں کہ میٹرو ریل کے پلرز اور dividers کے نیچے ڈرینیں ٹوٹ گئے ہیں۔

క్రింద డ్రైయిన్స్ పగిలిపోవడం వల్ల నీళ్లు వెనక్కి తన్నుకుని వస్తున్నాయని అంటున్నారు, మీరు, మా Engineer-in-Chief, M.D., HMRL గారు విజిట్ చేసి whatever rectification has to be done, we will do it. దానితోపాటు గౌరవ సభ్యులు దబీర్‌పూర నాలా గురించి, బ్లాక్ డ్రెయిన్ గురించి చెప్పారు. ఇవి రెండూ 28 కోట్ల రూపాయలతో ఫేజ్-2 దశలో ఉన్నాయి.

لیکن ہم اس کو پہلے مرحلہ میں لینے کی کوشش کریں گے۔ ہمارے انجینئر ان چیف ضیاءالدین صاحب یہیں پر موجود ہیں۔ میں ان سے بھی گزارش کرتا ہوں کہ اگر اس کو پہلے مرحلہ میں لے سکتے ہیں تو فوری لے لیں گے ورنہ دوسرے مرحلہ میں تو ضرور لے لیں گے۔ شکریہ۔

MR. DEPUTY SPEAKER :- I request the Minister for Labour & Employment to give reply to the Demands for Grants of Labour & Employment.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి(మేడ్చల్) :- అధ్యక్షా, కార్మిక పక్షపాతి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రుడికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను. కార్మికుల ప్రతినిధిగా కొన్ని విషయాలు సభా దృష్టికి తీసుకువస్తున్నాను. మంత్రిగా నా శాఖ తరపున ఇది నాల్గవ బడ్జెట్ ప్రసంగం ఇది. పెద్దాయన ఆశయం, మన తారకరాముని శ్రమ ఫలితంగా అందరి కార్మికుల చూపు మన తెలంగాణ వైపే ఉన్నది. ఉపాధి కల్పన పెరుగుతున్న తరుణంలో ఎన్నో పెట్టుబడులు, కొత్త కొత్త పరిశ్రమలు, ఐటీ సెక్టారు అభివృద్ధితోపాటు పట్టణాభివృద్ధి కూడా జరుగుతోంది. దేశంలో కూలీ బిడ్డలకు ఏదైనా అడ్డా ఉందంటే అది మన తెలంగాణ అడ్డానే. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ఇంజనీర్ అవతారమెత్తి కాళేశ్వరం, మల్లన్నసాగర్, రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మసాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. ఏ ప్రాజెక్టైనా మన కూలీల పాత్ర అసమాన్యం, రైతు కులీల నుంచి నిర్మాణ రంగ కార్మికుల వరకు వారి సేవలను గుర్తించిన మానవతావాది ఎవరైనా ఉన్నారంటే అది మన అభినవ గౌరవ ముఖ్యమంత్రిగారే.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు కార్మిక శాఖలో కర్మాగారాలు, పరిశ్రమలు అనేకమైన వ్యవస్థలలో పనిచేసే కార్మికుల మరియు శ్రమజీవుల తిప్పలు అన్ని ఇన్ని కావు. నీళ్లు లేవు, కరెంటు లేదు. చిన్న పరిశ్రమలన్నీ మూతపడ్డాయి, వారానికి రెండు రోజులు కూడా కరెంటు ఉండకపోయేది. లాకౌట్‌లు, ధర్నాలు, ఇలా రకరకాల పంచాయతీలు 2014వ సంవత్సరం కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండేవి. ఇప్పుడు ధర్నాలు లేవు. లాకౌట్‌లు లేవు ఎక్కడా కూడా పంచాయతీలు లేవు, లక్షల మంది కూలీలు, లక్షల మంది కార్మికులు దేశంలో ఏ రాష్ట్రంలో లేని కార్మికులంతా కూడా మన హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నారు. లక్షల మంది ఉన్నారు. దాదాపు 30 లక్షల మంది కార్మికులు 15,18 రాష్ట్రాలలో నుంచి తెలంగాణ రాష్ట్రంలో వరంగల్, ఖమ్మం, సిద్ధిపేట్ లాంటి పట్టణాలలో కూడా దేశ నలుమూలల నుంచి కార్మికులు వచ్చి పనిచేస్తున్నారు. డెయిరీ ఫామ్ నడిపించాలంటే, పాలు పిండాలంటే బిహార్ రాష్ట్రం వారే వస్తున్నారు. బెంగాల్ నుంచి వచ్చి వరి కోత కోస్తున్నారు. వీరంతా మన దగ్గరికి ఎందుకు వస్తున్నారు, వేరే రాష్ట్రాలు లేవా, వేరే ప్రభుత్వాలు లేవా, వేరే ముఖ్యమంత్రులు లేరా, మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతనే ఇన్ని లక్షల మంది మన దగ్గరికి వస్తున్నారంటే, ఎందుకు వస్తున్నారంటే, వారిని మన గౌరవ ముఖ్యమంత్రిగారు కడుపులో పెట్టుకుని చూస్తున్నారు. కన్న బిడ్డలాగా వారికి అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించడం వల్ల వారందరూ వస్తున్నారు. ప్రస్తుతం మంచి జీతాలతోపాటు, సౌకర్యాలు, సమస్యలు లేని ప్రశాంతమైన జీవితం మన తెలంగాణలో అందరూ, ఎప్పుడో సారే జహాఁసె అచ్ఛా హిందుస్తాన్ హమారా హమారా, ఇప్పుడు అది కాదు సారే జహాసె అచ్ఛా తెలంగాణ హమారా, ప్రతి రాష్ట్రంలో ప్రతి కార్మికుడు అంటున్నాడు, అప్ కిదర్ జాతే అంటే హమ్ తెలంగాణ జాయేంగే అంటున్నారు. జయహో కేసీఆర్ అని, హమారేకో అచ్ఛా దేక్‌లేతా అని బిహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌గానీ ఏ రాష్ట్రంలో వెళ్లినా హమ్‌కో కేసీఆర్ హై, హమారా ముఖ్యమంత్రి కేసీఆర్ హై, హమారా దేశ్‌కా నేత కేసీఆర్ హై అంటున్నారు. ఇక్కడి వాతావరణం అన్నింటికి అనుకూలం. మనం ఎదుగుతుంటే చూడలేని వారు ఎన్నో ఆటంకాలు సృష్టిస్తున్నారు. వారు ఎప్పుడో బ్రిటిష్‌కాలంనాటి పథకాలని చెప్పి పెద్ద ఎత్తున గొప్పలు చెప్పుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా రైల్వే, విమాన, పోర్ట్స్, ఎల్ఐసీ మొదలైనవాటిని అమ్మడానికే చూస్తున్నారు. కార్మికులను రోడ్డుపై పడేసేందుకే చూస్తున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల రవాణా వ్యవస్థ కుంటుపడుతోంది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మనం ఎదుగుతుంటే ఓర్వలేని పెద్దలకు ఇదే నా సవాలు, భారతదేశంలో వనరులు పుష్కలంగా ఉన్నాయి. ఒక్క అవకాశాన్ని ఇచ్చి చూస్తే, ఒక్కసారి

దేశాధినేతగా మన ప్రియతమ కేసీఆర్‌గారిని చేస్తే, వాటన్నింటిని ఎలా అభివృద్ధి చేయాలో, వనరులను ఏ విధంగా వాడుకోవాలో గౌరవ ముఖ్యమంత్రిగారు చేసి చూపిస్తారు.

(గౌరవ అధికార పార్టీ సభ్యులు దేశ్‌కా నేతా కేసీఆర్ అని నినాదాలు చేయసాగారు)

తెలంగాణ జాతిపిత ధైర్యం చూసిన తరువాత కూడా ఒకే ఒక్కడని, బక్కపలుచటోడని, ప్రాంతీయ పార్టీలతో కలుస్తున్నాడని, వారితో ఏమౌతుందని ప్రతిపక్షాలు, బీజేపీ వారు అనుకుంటున్నారు. కానీ ఒక చిన్న సుమతి శతకం చెబుతాను. ఒక బలవంతమైన సర్పం, చలి చీమల చేతికి చిక్కి చావదే సుమతి. ఇది కరెక్టుగా బీజేపీ వారికి సూట్ అవుతుంది. మేము ట్రెండ్ ఫాలో అవ్వము, ట్రెండ్ సెట్ చేస్తాము. తెలంగాణ రాష్ట్రాన్ని చూసి భారతదేశంలో ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు దేశానికే ఆదర్శం. పచ్చని చెట్టులాంటి మా చల్లని చంద్రుడి నీడలో సేద తీరాలి కానీ, బీజేపీ వారు చెట్టుకే నిప్పు పెట్టాలని చూస్తున్నారు.

9.30 రా. ఆల్‌రెడీ అడుగు పడింది. వెనక్కి తిరిగి చూసేదే లేదు. అందుకు తగ్గేదే లేదు. ఈస్టు లేదు, వెస్టు లేదు, నార్త్ లేదు, సౌతు లేదు అన్నింటిని సమదృష్టితో చూసి రామరాజ్యాన్ని మళ్లీ తెస్తాడు. ముఖ్యమంత్రి గారు చల్లని చంద్రుడి లాంటి వాడైతే, మునిసిపల్ శాఖమంత్రిగారు తారక రాముడు ఉండగా మనకింకేం కావాలి. బంగారు భారత్ అనేది చరిత్రలోనే మరపురాని, మర్చిపోలేని పూటలుండిపోతాయి. ఢిల్లీ పెద్దలు ఇక నుంచి రామ, చంద్ర అనాలి. తోపుడు బండి నడిపించుకునే వ్యక్తి నుంచి కూలీ పని చేసుకునే వ్యక్తి వరకు అంటే కార్మికులు, శ్రమ జీవులకు సంక్షేమ ఫలాలు అందించాలన్నదే మా ముఖ్యమంత్రి గారి లక్ష్యం.

నేను ఉదాహరణగా ఒక విషయాన్ని చెబుతాను. ఇరవై సంవత్సరాల క్రితం ఒకతను అమెరికాకు వెళ్లి అయిదు సంవత్సరాల క్రితం అతను అమెరికా నుంచి తిరిగి ఇండియాకు వచ్చాడు, ఆ తరువాత మళ్లీ ఈ మధ్యనే అతను ఇండియాకు వచ్చిన సందర్భంలో మన తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధిని చూసి అతను పరేషాన్ అయిండు. నేను ఇరవై సంవత్సరాల నుంచి అమెరికాలో ఉంటూ అమెరికా మొత్తం ఎన్నిసార్లు తిరిగినా అవే రోడ్లు, అవే బిల్డింగులు తప్ప మార్పులేమీ అక్కడ లేవు. అదే తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదుకు వస్తే ఎన్నో మార్పులొచ్చాయి. ఎకరం భూమి గతంలో కోటి రూపాయలుంటే ఇప్పుడది అయిదు కోట్ల రూపాయలకు చేరింది. మన హైటెక్ సిటీ, కొండాపూర్, కొల్లూరుతోబాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా జరిగిన మార్పును చూసి పరేషాన్ అయ్యాడంటే మన తెలంగాణ రాష్ట్రం అంత అభివృద్ధి చెందిందని అర్థమవుతున్నది.

నేను, మా తమ్ముడు పక్క పక్కనే నివాసముంటాము. మా తమ్ముడి ఇంట్లో పని చేయడానికి పని మనిషి కెనెటిక్ హోండా బండి మీద వచ్చి వాకిలి ఊడ్చి నీళ్లు చల్లి ముగ్గేసి పది నిమిషాలలో వెళ్లిపోయి ఇంకొక అయిదారు ఇళ్లల్లో పనిచేసి తన ఇంటికి వెళ్లి వంటచేసుకొని తన పిల్లలను స్కూలుకు పంపుతుంది, భర్తను డ్యూటీకి పంపుతుంది. అంటే మన తెలంగాణ రాష్ట్రంలో ఎంత మార్పు వచ్చిందనేది మనం అర్థం చేసుకోవాలి. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందనేది మనం అర్థం చేసుకోవాలి.

కరోనా సమయంలో లక్షల మంది కార్మికులకు ఎంతో ఇబ్బంది కలిగింది. గౌరవ మంత్రి కేటీఆర్ గారు బిల్డర్లను పిలిచి మీటింగు పెట్టి, మన ముఖ్యమంత్రి గారు రాత్రింబవళ్లు ఆ కార్మికులను మానిటరింగ్ చేసి వాళ్లందరికి భోజన సౌకర్యం కల్పించే విధంగా వాళ్లందరికి ఉచితంగా బియ్యాన్ని సరఫరా చేయడంతోబాటు డబ్బులివ్వడమే కాకుండా సొంత ప్రాంతాలకు వెళతామన్న వారి గురించి వందల సంఖ్యలో రైళ్లను అందుబాటులో పెట్టి వారందరినీ దేశంలో ఎక్కడా లేని విధంగా మన కార్మికులను పంపిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కింది. అందువల్లనే వారు కొవిడ్ సమస్య పూర్తయిన వెంటనే ఎంత మంది సొంత ప్రాంతాలకు వెళ్లారో

అంతకంటే ఎక్కువ మంది అంటే వాళ్ల బంధువులను కూడా తీసుకొని మన రాష్ట్రానికి వలస వచ్చారు. మన దగ్గర ఇప్పుడు మామూలు పనులు జరుగతలేవు. అవి రోడ్లు గాని ఫ్లైఓవర్లు వంటి పెద్ద పెద్ద పనులు జరుగుతున్నాయి. ఇందాక మన మునిసిపల్ శాఖామాత్యులు చెప్పినట్లుగా మనం మామూలు బడ్జెట్ కేటాయించుకున్నామా, గత పాలకులు మొత్తం యాభై సంవత్సరాలలో పెట్టిన బడ్జెట్ మన ప్రభుత్వం ఏడు సంవత్సరాలలోనే సిటీ అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింది. గతంలో ఇలాంటి అభివృద్ధి ఎప్పుడూ జరగలేదు. దేశంలో ఉండే 29రాష్ట్రాలలో మన రాష్ట్రంలోని కార్మిక విభాగం అత్యంత పారదర్శకంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించి దేశంలోనే మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉన్నది. ఇప్పుడు మనం మొదటి, రెండవ స్థానాలకు పోటీ పడుతున్నాం.

ఇక ఆన్‌లైన్ సేవలకు సంబంధించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే కాకుండా CSI, స్కోచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డులను కూడా పొందాము. కార్మిక శాఖలోని కార్మిక విభాగం మొత్తం ఆన్‌లైన్ విధానం ద్వారానే నడుస్తున్నది. కొత్త లైసెన్సులు, రిజిస్ట్రేషన్‌లు, రెన్యూవల్స్ వంటివన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయి. ఐ.టి విభాగం మన కేటీఆర్ గారి కృషి వలన ఈరోజు ప్రపంచంలో ఉన్న టాప్‌మోస్ట్ అయిదారు కంపెనీలు అంటే అమెజాన్, యాపిల్, గూగుల్, ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలెన్నో ఆయా హెడ్ ఆఫీసులను మన హైదరాబాదు నగరంలో ఏర్పాటు చేయడం జరిగిందంటే ఇదంతా మన తారకరాముని చలవ వల్లనే జరిగింది. మన ఐ.టి శాఖ మంత్రి గారు సగం రోజు మల్టీనేషనల్ కంపెనీల పెద్దలతోనే మాట్లాడుతుంటారు. మన రాష్ట్రంలో జరిగినంత ఐ.టి అభివృద్ధి ఏ ఒక్క రాష్ట్రంలోనూ ఇంత తక్కువ సమయంలో జరగలేదు. కేంద్రంలో ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి చెప్పిన హామీలు కూడా ఇవ్వడం లేదు. కానీ మన ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు మన కేటీఆర్ గారు వారి స్వయం కృషి, వారి తెలివితేటలతో పెద్ద పెద్ద కంపనీలతో మాట్లాడి, మన రాష్ట్ర శాంతి భద్రతల గురించి వారికి వివరించి, వారిని ఒప్పించి మన హైదరాబాదులో ఏర్పాటు చేసుకోగలిగాము. కమాండ్ కంట్రోల్ రూం భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఉన్నదా అంటే అది కేవలం మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నది. ఇది కేవలం సింగపూర్, అమెరికా వంటి ఇతర దేశాలలో చూసి మన హైదరాబాదు నగరంలో కూడా కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేసుకున్నాము.

దేశం మొత్తంగా ఉన్న సి.సి కెమెరాలతో పోలిస్తే ఒక్క మన హైదరాబాదు నగరంలోనే 60శాతం సి.సి కెమెరాలు పకడ్బంధీగా ఉండటం వల్లనే ఇంత పెద్ద ఎత్తున మన రాష్ట్రానికి కంపెనీలు రావడం వల్లనే మా కార్మికులందరికీ ఉపాధి దొరికి చాలా గొప్ప స్థాయికి చేరుకోగల్గుతున్నారు. మన రాష్ట్రంలో పని చేయడానికి నేపాల్ మరియు ఇతర దేశాల నుంచి కూడా వస్తున్నారు. ఒకప్పుడు మన రాష్ట్రం నుంచి పని కోసం దుబాయ్‌కు వలస వెళ్లేవారు. కానీ ఇప్పుడు అది రివర్స్ అయింది. ఈ రకంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది మరియు ఐ.టి శాఖ మంత్రి కేటీఆర్ గారిది కాదా అని అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మన హైదరాబాదు నగరంలో ఏం అభివృద్ధి ఉండేది. కేవలం పాత మోరీలు, పాత రోడ్లు, పాత ఫ్లైఓవర్లు.

9.40 రా. ఇప్పటివరకు ఉన్న 27 Labour lawsను నాలుగు కోడ్స్‌లో పొందుపరచడం జరిగింది. మన రాష్ట్రంలో కూడా draft rules తో రూపొందించాం. త్వరలోనే మరింత సులభతరమైన సేవలందిస్తాం. Transport, Non-Transport and Auto Drivers కు, హోంగార్డ్స్‌కి మరియు జర్నలిస్ట్ మిత్రులకు మరో సంవత్సరం అయిదు లక్షల accident death insurance పథకాన్ని పొడిగిస్తున్నాం. ప్రస్తుతం 11,65,459 మంది Transport, Non-Transport and Auto Drivers కు 18,380 మంది హోంగార్డ్స్‌కి మరియు 20,000 జర్నలిస్ట్ మిత్రులకు లబ్ధి చేకూరుతుంది. భవన నిర్మాణ కార్మిక మండలికి రిజిస్ట్రేషన్ అయినా, యాక్టివ్‌గా ఉన్న భవన నిర్మాణ కార్మికులైన 12,65,000 మందిని ప్రస్తుతం 9 సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటి వరకు 9,96,000 భవన మరియు ఇతర నిర్మాణ

కార్మికులకు అంతే కాకుండా వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులను కూడా ఆదుకోవడం జరుగుతోంది.

అధ్యక్షా, ఈ సభా వేదికలోని ప్రజాప్రతినిధులు వారి, వారి నియోజకవర్గాల నుండి ఎవరైనా ఎలిజిబిలిటీ ఉన్న భవన నిర్మాణ కార్మికులు, ఎవరైనా ఇతర నిర్మాణ కార్మికులు గానీ ఉంటే వారి రిజిస్ట్రేషన్‌పై దృష్టిసారించాలని మరొక్కసారి కోరుతున్నాను. మన ప్రియతమ నేత కార్మిక పక్షపాతి మన కెసిఆర్ ప్రేమకు మరొక తార్కాణం. ఆయన ఆదేశానుసారం భవన నిర్మాణ కార్మికులకు సబ్సిడీపై లక్ష మోటార్ సైకిళ్లను ఇప్పిస్తాం. మా భవన నిర్మాణ కార్మికుడు బుల్లెట్ మోటార్ సైకిల్ మీద డుర్రు, డుర్రు డుర్రు అని తిరగాలి. ప్రతి కార్మికుడు మోటార్ సైకిల్‌మీద తిరగాలి. వీటికొరకు విధివిధానాలు తయారు చేస్తున్నాం. అయినంతమట్టుకు మే 1న కార్మిక దినోత్సవం నాడు ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నాం. అంతే కాకుండా child welfare చట్టాన్ని కూడా రాష్ట్రం ఖచ్చితంగా అమలు చేస్తుంది.

పిల్లలు బడికి పోవాలి, మంచిగా చదువుకోవాలని మన ముఖ్యమంత్రి గారు మన ఊరు-మన బడి కార్యక్రమంలో అన్ని వసతులు కల్పిస్తున్నారు. Un-organized workers ని గుర్తించడానికి అన్ని జిల్లా కలెక్టర్లను కోరడం అయింది. అంతేకాకుండా పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ మరియు వైద్య, ఆరోగ్య శాఖ హోల్డర్స్‌ని కూడా కోరడమైంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు 31,12,083 మంది రిజిస్టరయ్యారు. ఇంతే కాకుండా శాఖలోని అన్ని కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు అయ్యేవిధంగా చూస్తున్నాం. కార్మికుల వేతనాల అమలు, భద్రతా, సంక్షేమం, పనిగంటలు, సెలవులు, వారి గుర్తింపు కార్డుల వంటివన్నీ పక్కగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

యువత నైపుణ్యం సంపాదించి, వారి కాళ్లపై వారు నిలబడేలా స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలో ఇప్పటివరకు 64 ప్రభుత్వం మరియు 225 ప్రైవేట్ ఐటిఐలల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. బాలికల కోసం నూతనంగా ఒక ప్రభుత్వ ఐటిఐని నా నియోజకవర్గంలో మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి చాలా చాలా ధన్యవాదాలు. అలాగే మైనారిటీల కోసం ఒక ప్రభుత్వ ఐటిఐని కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం అయింది. గిరిజన మరియు వెనుకబడిన ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు భద్రాచలం మరియు వాజేడులలో బేసిక్ కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ మరియు టైలరింగ్ రంగాలలో శిక్షణను ఇస్తున్నాం. కేంద్రం మరియు రాష్ట్రప్రభుత్వ నిధులను ఈ శిక్షణకు ఖర్చు చేయడం జరుగుతుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటిఐలలో ఇచ్చే శిక్షణకు అదనంగా షార్ట్‌టర్మ్ కోర్స్ ద్వారా కాలానికి అనుగుణంగా కొత్త fashion design, beautification, house wiring, mobile repairing, cctv installation, automobile body repair, painting and IOT smart city, lift mechanic లాంటి వాటిల్లో శిక్షణను ఇచ్చి యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తున్నాం.

తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు employment training శాఖలో లాంగ్‌టర్మ్, షార్ట్‌టర్మ్ శిక్షణను ఇచ్చి యువతకు జాబ్‌మేళాల ద్వారా 74,961 మందికి ప్లేస్‌మెంట్స్ కూడా ఇవ్వడం జరిగింది. మొదటి దశలో హైదరాబాద్, వరంగల్, ఉస్మానియా యునివర్సిటీ మరియు రెండవ దశలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మంచిర్యాల్, ఖమ్మం Employment Exchanges ని కూడా Model Career Centers గా గుర్తించబడ్డాయి. 2022-23 వార్షిక సంవత్సరంలో ఆరు Employment Exchanges లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. అవి సంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, కొత్తగూడెం. ఈ Employment Exchanges లను Model Career Centers గా National Career Service లతో లింక్ చేయడం ద్వారా యువతకు ఉచిత కౌన్సలింగ్ ఇవ్వడమే కాకుండా వారికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుంది.

యువతకు అప్రెంటీస్‌షిప్ శిక్షణ కొరకు పరిశ్రమలను అనుసంధానం చేసి వారికి మరింత మెరుగైన ఇండస్ట్రియల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తున్నాం.

అధ్యక్షా, ఇంకో విషయం - మా దగ్గర జవహర్‌నగర్ అని ఉంది. జవహర్‌నగర్‌లో మొత్తం కార్మికులు ఉంటున్నారు. అక్కడ దాదాపు రెండు లక్షల జనాభా ఉంటారు. దానిని మునిసిపల్ శాఖామాత్యులు కార్పొరేషన్‌ను చేశారు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో జిహెచ్ఎంసి చెత్తంతా తీసుకువెళ్లి అక్కడ డంపింగ్ చేసేవారు. అక్కడ వందల ఎకరాల్లో మొత్తం పెద్ద చెత్త కుండీ. రాంకీ వాళ్లకు ఏమి అగ్రిమెంట్ చేశారో, ఎట్లా అగ్రిమెంట్ చేశారో తెలియదు. ఈ చెత్తంతా అక్కడ వేయడం వల్ల, అక్కడ ఉన్నటువంటి కార్మికులు ఆ నీళ్లతో స్నానం చేస్తుంటే అన్నీ పొక్కులు వస్తున్నాయి. వాళ్ల రాజ్యంలో ఆ పరిస్థితి ఉండేది. ఇప్పుడు మా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు వచ్చాక మిషన్ భగీరథ కింద అక్కడ రిజర్వాయర్లు కట్టి ప్రతి ఇంటికి మంచినీరు ఇచ్చి, పొల్యూషన్ రాకుండా ఆ కుప్పమీద పేపర్ పెట్టి, దానిమీద మట్టికప్పి రూ.144కోట్లు ఖర్చు చేసి దానిని క్యాపింగ్ చేయడం జరిగింది. మళ్లీ ఇప్పుడు రూ.500కోట్లతో చెత్తతో కరెంట్ ఉత్పత్తి అయ్యే మెషీన్స్‌ని ప్రారంభించిన ఘనత ఈరోజు మా తారక రాముడిది. కార్మికుల, పేదల పట్ల దేవుడు అధ్యక్షా ఆయన. దాంతో ఇప్పుడు పొల్యూషన్ తక్కువ అయింది. అక్కడ ఉన్నటువంటి అయ్యప్ప అనే సెంట్రింగ్ మేస్త్రీ బిడ్డను మేయర్‌గా కూడా చేసిన ఘనత మా టిఆర్ఎస్ ప్రభుత్వానిది. Youngest Mayor, just at the age of 25 years. అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు కూడా ఒకసారి జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను సందర్శించాలని కోరుతున్నాను.

Dual System Training (DST) ద్వారా 54 పరిశ్రమలతో MOU కుదుర్చుకొని 4,600 మందికి శిక్షణను ఇవ్వడం జరిగింది. యువతకు స్వయం ఉపాధి కల్పనా నిమిత్తం ఈ సంవత్సరం LBI పథకం ద్వారా 6 ప్రభుత్వ ఐటిఐ కళాశాలల్లో శిక్షణను ఇవ్వడం జరుగుతోంది.

ఫ్యాక్టరీస్ విభాగంలో రాష్ట్రంలోని 21,796 కర్మాగారాల్లో మొత్తం 12,32,000 కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వారి సంక్షేమం, ఆరోగ్యం, భద్రతా కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ విభాగం కూడా ease of doing business లో భాగంగా అంతా ఆన్‌లైన్ పద్ధతిలోనే అత్యంత వేగంగా మరియు సరళీకృతంగా రిజిస్ట్రేషన్స్ గానీ, రెన్యువల్స్ గానీ చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆన్‌లైన్ లేకుండేది, అంతా ఆఫ్‌లైనే ఉండేది. ఒకటే పని ఉండేది. "దాల్ అబ్దుల్లా గూడ్ తైలేమే" అన్నట్లు ఉండేది. ఇప్పుడు ప్రతీది కూడా ఆన్‌లైనే. అంతా పారదర్శకత. ఎవరూ కార్యాలయానికి వెళ్లేది లేదు. ఏ ఫ్యాక్టరీ అయినా, దుకాణం అయినా, బట్టల వ్యాపారం అయినా, చిరు దుకాణాలదైనా ప్రతి లైసెన్స్ ఆన్‌లైన్. రెన్యువల్స్‌ని కూడా ఇంట్లో కూర్చోనే చేసుకోవాలి. ఎప్పుడు కూడా ఏ కార్యాలయానికి గానీ, అధికారి వద్దకు గానీ పోయేది లేదు. ఏ నాయకుడి వద్దకు, ఏ పైరవీకారు వద్దకు పోయేది లేదు అంతా ఆన్‌లైన్. బయటి దేశాల్లో ఎలా ఉందో, అంత కంటే ఎక్కువ ఉంది.

9.50 రా. 2020 సం. నుంచి ఇప్పటిదాకా, కరోనా, డెల్టా, ఒమిక్రాన్ వల్ల సకలం నిర్వీర్యమైన సందర్భంలో కూడా మా శాఖ ద్వారా 3101 ప్లాన్‌లకు సంబంధించిన అప్రూవల్స్ ఇచ్చాము. కొత్తగా 1569 కర్మాగారాల ప్రారంభానికి రిజిస్ట్రేషన్, లైసెన్సులతోపాటూ వాటికి మంజూరులు కూడా ఇవ్వడం జరిగింది. ఇంత కరోనా టైంలో కూడా ఇన్ని కర్మాగారాలకు, ఫ్యాక్టరీలకు లైసెన్సులు ఇచ్చాము, ఇంకా కొత్త రెన్యువల్స్ ఇస్తూనే ఉన్నాము. ఈ కర్మాగారాల ద్వారా 51,644 మంది ఉపాది పొందుతున్నారు. తెలంగాణ ఏర్పడిన నాటినుంచి 8685 ప్లాన్లకు అప్రూవల్ ఇవ్వడమే కాదు - ఇవన్నీ మా కేటీఆర్‌సార్ అలగ్, టిఎస్‌పాస్ అలగ్, ఆయన పాస్ అలగ్, నా పాస్ అలగ్. మళ్ళీ ఆయనదీ నాదీ కలిపేరు. ఆయనది సపరేట్ ఇండస్ట్రీస్ పైన, మేమంతా ఫ్యాక్టరీస్ పైన. (సభలో నవ్వులు).

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- (మైకు లేకుండా) ఇది కూడా ఆన్‌లైనేనా. .

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి :- అంతా ఆన్‌లైనే అన్నా. ఎవ్వరొచ్చేదే లేదు. మీదంతా ఆఫ్‌లైన్. (సభలో నవ్వులు). కొత్తగా ఏర్పడిన కర్మాగారాల ద్వారా 1,59,544 మందికి ఉపాధి కలిగిందంటే అది మన యువ నేత తారకరాముడి కృషి ఫలితమే అధ్యక్షా. 2021 సం.లో ఈ శాఖ ద్వారా 23 కోట్ల 48 లక్షల ఆదాయం వచ్చింది. మా శాఖనే డబ్బులు వచ్చే శాఖ. అధ్యక్షా, లేబర్ మినిస్టరు అంటే వీళ్ళంతా ఏదో తక్కువ అంచనా వేస్తారు. నా డిపార్టుమెంటుకి సంబంధించి(లేబర్ డిపార్టుమెంట్) రూ.1500 కోట్లు బ్యాంకులో ఎఫ్.డిలు ఉన్నాయి.

కర్మాగారాలలోని బాయిలర్స్ విభాగంలో రాష్ట్రంలో ఉన్న 3575 బాయిలర్స్ పరికరాల నాణ్యత, వాటి ఫిట్‌నెస్‌ను ఒక్క ఇంచును కూడా వదలకుండా తనిఖీ చేసి, అక్కడ పని చేస్తున్న కార్మికుల నైపుణ్యం, భద్రత కొరకు అన్ని చర్యలు తీసుకుంటాము. బాయిలర్లు ఫెయిల్ కాకుండా, మా అధికారులందరూ ఫ్యాక్టరీల దగ్గరకు వెళ్ళి బాయిలర్లను టెస్టు చేసి, వాటిని ఎప్పటికప్పుడు రెన్యువల్ చేస్తూ ఉన్నారు. ఈ విభాగం కూడా ease of doing business లో భాగంగా 2016 సం.నుంచి అంతా ఆన్‌లైన్ పద్ధతిలోనే కొనసాగుతోంది. 2021-22 సం.లో 161 కొత్త బాయిలర్లకు పర్మిషను ఇవ్వడం జరిగింది. మా విభాగం ద్వారా తెలంగాణ ఏర్పడిన నాటినుంచి వరుసగా 2015-2017-2019 సం.లలో బాయిలర్ అటెండెంట్స్ సర్టిఫికెట్ల కోసం పరీక్షలు నిర్వహించి 4382 మందికి బాయిలర్ అటెండెంట్స్ సర్టిఫికెట్లు, 266 మంది యువతకు బాయిలర్ ఆపరేషన్ ఇంజనీర్లుగా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ విభాగం కూడా రాష్ట్రానికి ఆదాయాన్ని తీసుకువచ్చే విభాగమే, కోట్ల ఆదాయం సమకూరుతుంది అధ్యక్షా.

ఇన్సూరెన్సు - ఈ విభాగంలోని నాలుగు ఆసుపత్రులు, 70 డిస్పెన్సరీలు, ఒక ఆయుర్వేదం, ఒక హోమియో, ఒక డయాగ్నిస్టిక్ సెంటరు, 57 పానల్ క్లినిక్‌ల ద్వారా రాష్ట్రంలోని సుమారు 17,81,390 బీమా కలిగిన వ్యక్తులకు, వారి కుటుంబ సభ్యులకు మొత్తం కలిపి 71,25,560 మందికి వైద్య సంరక్షణ అందిస్తున్నాము.

హుజూర్‌నగర్‌లో కొత్త డిస్పెన్సరీ మంజూరు చేసినందుకు మన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నువ్వు కూడా ఇప్పుడు అడుగన్నా నెక్స్ (విక్రమార్కగారిని ఉద్దేశిస్తూ - సభలో నవ్వులు). బీమా చేసిన ప్రతి వ్యక్తికీ ఈ.ఎస్.ఐ కార్పోరేషన్ ద్వారా 2600 చొప్పున మన రాష్ట్రానికి వస్తుంది, సీలింగ్ ఖర్చులు రాష్ట్రప్రభుత్వమే భరిస్తుంది. ధన్వంతరి పథకం ద్వారా వందశాతం పేషెంట్లకు చికిత్సను అందిస్తున్నాము. నాచారం, రామచంద్రాపురం మరియు వరంగల్ ఆసుపత్రులలో 24/7 క్యాజువాలిటీ ఏర్పాటు చేశాము. బయోమెట్రిక్ అటెండెన్సును కూడా అమలుచేస్తున్నాము. ఈ మూడు చోట్ల నోడల్ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఏడు రోజుల పాటూ మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాము అధ్యక్షా. ఇప్పటికే 200 పడకలతో నాచారంలో, 50 పడకలతో రామచంద్రాపురంలో సేవలు మొదలుపెట్టాము. ఇంకో నెలరోజులలో 250 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తాము. నాచారం మరియు రామచంద్రాపురం ఆసుపత్రులలో సేవలు కార్పోరేటు స్థాయిలో ఉంటాయి. క్యాన్సరు, కిడ్నీ, డయాబెటిక్ లాంటి క్రానిక్ రోగాలకు సంబంధించిన పేషెంట్లందరికీ కూడా నాచారం, వరంగల్‌లలో డ్రగ్ డిస్పెన్సరీ యూనిట్ల ద్వారా మందులు ఇచ్చే ఏర్పాట్లు చేశాము. క్రానిక్ డిసీజెస్ ఉన్నవారు రెగ్యులర్‌గా మందులను వేసుకోవాల్సి ఉంటుంది కాబట్టి నాచారంలో ఒక కాల్ సెంటరును ఏర్పాటు చేశాము. పేషెంట్ల ఈ.ఎస్.ఐ కార్డు ఆధారంగా మా కాల్ సెంటరు వాళ్ళే పేషంట్లకు ఫోను చేసి ప్రతి నెలా రేషన్ ఇచ్చినట్టుగా మందులను సరఫరా చేస్తున్నారు. వీరికి సకాలంలో మందులను అందించడమే కాకుండా డాక్టర్ల ఆధ్వర్యంలో ఒక కమిటీ రెగ్యులర్‌గా దీనిని మానిటర్ చేయడం ఇందులోని ఒక ప్రత్యేకత. ఏ ఒక్కరికి మందులు, చికిత్స అందకపోయినా నా దృష్టికి తేవాల్సిందే. కాంగ్రెసు ప్రభుత్వంలో మందులను కూడా సరిగా ఇచ్చేవారు కాదు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణా రాష్ట్రంలో ఈ.ఎస్.ఐ దవాఖానలు సేవలు అందిస్తున్నాయి.

ఈ.ఎస్.ఐ డిస్పెన్సరీ మరియు ఆసుపత్రుల్లో సిబ్బంది కొరకు కొత్తగా 487 మందిని కాంట్రాక్టు మరియు

అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో తీసుకోవడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. అందువల్ల ఈ.ఎస్.ఐ డిస్పెన్సరీ/ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం మరియు సేవలు అందుబాటులోకి వస్తాయని తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్క మండలాన్ని ఒక indent గా ధన్వంతరి పథకం ద్వారా ప్రాసెస్ చేస్తున్నాము. దీనివల్ల వందశాతం పారదర్శకత, జవాబుదారీతనం వస్తుంది. పేషెంట్ల చికిత్సకు అయిన ఖర్చు మొత్తం reimbursement అవుతుంది అధ్యక్షా. జై తెలంగాణా, జై జై బంగారు తెలంగాణ.

ఇంతమంచిగా అందరికీ క్లుప్తంగా చెప్పినందుకు ఏమైనా కట్ మోషన్లు ఉంటే వాటిని విత్‌డ్రా చేసుకుని ఈ పద్దును ఆమోదించి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

10.00 రా. **MR.DEPUTY SPEAKER** :- Any clarifications?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, మంత్రిగారు బాగా చెప్పారు. అడిగిన వాళ్లందరికీ, అడిగినవన్నీ ఇస్తామన్నారు. మోటర్ సైకిళ్లు ఇస్తామన్నారు, హాస్పిటల్స్ ఇస్తామన్నారు. అట్లాగే అన్ని మున్సిపాలటీల్లో, అన్ని గ్రామపంచాయతీల్లో అడిగినవన్నీ ఇవ్వాలి, ఇస్తారని కూడా నేను ఆశిస్తున్నాను. అట్లాగే కార్మికులకు సంబంధించి మినిమం వేజెస్ కమిటీ రెవ్యూ సమావేశం గత కొన్ని సంవత్సరాలుగా జరగడం లేదు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కూడా జరగడం లేదు. ఎప్పటినుండో మేము అడుగుతున్నాము. ఈ రెవ్యూ కమిటీ మీటింగులు జరిగి, మినిమం వేజెస్ రేటు మీరు ఫిక్స్ చేస్తే, తద్వారా రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది లేబర్‌కి వాళ్ల రోజువారి కూలి రేటు పెరిగేటటువంటి అవకాశం ఉంటుంది. సార్ ఇది చాలా ఇంపార్టెంటు. తప్పనిసరిగా ఈ రెవ్యూ కమిటి సమావేశం ఏర్పాటుచేయండి. చాలామంది కార్మికులు నష్టపోతున్నారు. మినిమం వేజెస్ ఫిక్స్ చేయకపోవడం వలన ప్రైవేటు సంస్థలుగాని, వ్యవస్థలుగాని వారికి న్యాయంగా రావలసిన కూలి చెల్లించడం లేదు. కాబట్టి ఈ రెవ్యూ సమావేశం జరిపి, మినిమం వేజెస్ ఎంతో అనౌన్స్ చేయవలసిందిగా తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి :- అధ్యక్షా, భట్టిగారు నాకు మిత్రులు, క్లోజ్ ఫ్రండు. అదే మాదిరిగా శ్రీధర్‌బాబుగారు కూడా మంత్రిగా ఉన్నప్పటినుండి నాకు చాలా క్లోజ్ ఫ్రండు. నాకు చాలా హెల్ప్ కూడా చేశారు. భట్టిగారు అడిగిన అంశాల గురించి తప్పకుండా పరిశీలించి, తప్పకుండా చేస్తామని కూడా మనవి చేసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER :- I request the Minister for Forest and Environment and Endowments to give reply to Demands for Grants on Forest,Environment,Science and Technology and Endowments.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్) :- అధ్యక్షా, ఈ రోజు డిమాండ్స్ పై జరిగిన చర్చలో మాట్లాడిన గౌరవ శాసన సభ్యులు శ్రీ గాదరి కిషోర్‌కుమార్‌గారు, శ్రీ మెతుకు ఆనంద్‌గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీగారు, శ్రీ మల్లు భట్టివిక్రమార్కగారు, శ్రీ రాజేందర్‌రెడ్డిగారు, శ్రీ కోరుకంటి చందర్‌గారు మరియు శ్రీ కే.పి. వివేకానంద్‌గారు తగు సూచనలు, సలహాలు ఈ పద్దులపైన ఇవ్వడం జరిగింది. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

దేవాదాయ, ధర్మాదాయ శాఖకు గత పాలనలో ఒక అర్థం అనేది లేకుండా ఉండేది. ఏ దేవాలయం పేరు విన్నా ఆంధ్ర ప్రాంతం దేవాలయం పేరు తప్ప, తెలంగాణ దేవాలయాల గురించి చెప్పేవారు కాదు. తిరుపతి చాలా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రము. దాని తరువాత కాళహస్తి, సింహాచలం, అన్నవరం, విజయవాడ కనకదుర్గ ఇలా ఏ మందిరాన్ని తీసుకున్నా గాని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాల పేర్లు తప్ప, తెలంగాణలో ఒక్క దేవాలయం పేరు కూడా చెప్పేవారు లేరు. మరి నేడు మన గౌరవ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు గారు స్వయంగా భక్తిపరుడు. వారు ఎన్నో దేవాలయాల గురించి అధ్యయనం చేసి, మొట్టమొదటిసారిగా 2014లో గోదావరి పుష్కరాలు వచ్చినప్పుడు, గోదావరి పుష్కరాలు అంటే రాజమండ్రి పేరు చెప్పేవారు. కాని అటువంటి పుష్కరాలను తెలంగాణ రాష్ట్రంలో ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించి, కొన్ని లక్షలు, కోట్లమంది భక్తులను పుణ్యస్నానాలు ఆచరించే

విధంగా సౌకర్యాలు సమకూర్చుకున్నాము. ఎటువంటి ఇబ్బదులు లేకుండా వారందరూ మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. దానివల్ల ప్రజల్లో మంచి పేరు కూడా వచ్చింది. అలాగే కృష్ణా పుష్కరాల సమయంలో కూడా గతంలో విజయవాడలో జరుగుతాయి అనే పేరు వినబడేది. అటువంటిది మన దగ్గర కృష్ణా పుష్కరాలను కూడా ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించుకున్నాము. తుంగభద్ర పుష్కరాలను కూడా గొప్పగా నిర్వహించుకున్నాము. ఇప్పుడు రాబోయే ఏప్రిల్ 13 నుండి ప్రాణహిత పుష్కరాలను కూడా నిర్వహించుకోబోతున్నాము.

సమ్మక్క-సారలమ్మ జాతర ప్రపంచంలో 4వ అతి పెద్ద జాతరగా గుర్తించబడింది. దానిని ఇటీవలే ఎంత బ్రహ్మాండంగా నిర్వహించుకున్నామంటే ముఖ్యమంత్రిగారు అందుకొరకు రూ.360 కోట్లు మంజూరు చేయడంతో పాట, గిరిజన శాఖ నుండి మరొక రూ.75 కోట్లు, దేవాదాయ శాఖ నుండి మరొక రూ.15 కోట్లు కలిపి దాదాపు రూ.90 కోట్ల రూపాయలతో బ్రహ్మాండంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, కరోనా సమయంలో కూడా అందరికీ దైవదర్శనం కల్పించాము. ప్రతి ఒక్కరూ కూడా మొక్కులు చెల్లించుకున్నారు. గౌరవ సభ్యురాలు సీతక్కగారు, గిరిజన శాఖామాత్యులు సత్యవతి రాథోడ్‌గారు, పంచాయతీ రాజ్ శాఖామాత్యులు దయాకర్ రావు గారితో పాటు నేను కూడా అక్కడే ఉండి, బ్రహ్మాండంగా నిర్వహించి, మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను.

గతంలో బోనాల పండుగలంటే ఎవరికి వారు చందాలు వేసుకుని నిర్వహించుకునే వారు. గుళ్లకు పెయింటింగులు, పూల హారాల అలంకరణ ఖర్చుల కొరకు వసూలు చేసుకునేవారు. కాని ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు ఎవరి దగ్గరా ఒక్క రూపాయి కూడా వసూలు చేయవద్దని చెప్పి, ప్రభుత్వమే స్వయంగా ఆ బోనాల పండుగను నిర్వహిస్తుందని చెప్పి, రూ.15 కోట్లు మంజూరు చేసిన తరువాత గొప్పగా అలంకరణలు చేసి, కార్యక్రమాలను ఉత్సాహంగా జరుపుకోవడానికి సహకరించడం వల్ల, రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం కనబడుతున్న విషయం కూడా మనకు తెలుసు.

అలాగే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం స్వయంభూ ఆలయం. ఈ 2022వ సంవత్సరం ప్రతి ఒక్కరికి గుర్తుండిపోయే విధంగా ఆ యాదాద్రీశుడి దేవాలయం పునర్నిర్మిస్తున్న విషయం మీ అందరికీ తెలిసిన విషయమే. ఈ మార్చి 28వ తేదీన మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం భక్తులందరికీ స్వయంభూ దర్శన భాగ్యం కలుగనున్నదని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను. ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపు దిద్దుకుంటున్న పంచ నారసింహుల దివ్య క్షేత్రం మన యాదాద్రి. ఆధ్యాత్మికంగా, సాంప్రదాయక హంగులతో మరి కొద్ది రోజులలోనే భక్తులందరికీ దర్శన భాగ్యం కలుగబోతున్నది. అక్కడ అన్ని సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలియజేసుకుంటున్నాను. యాదాద్రి వైభవం నలుదిక్కులా చాటేలా పునర్నిర్మాణం చేశామని సగర్వంగా ప్రకటిస్తున్నాను. ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు యాదాద్రి పునర్నిర్మాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ఇప్పటికే 10,12 సార్లు ఆ ఆలయాన్ని సందర్శించి, ఇంజనీర్లతోగాని, ఇతర అధికారులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇచ్చి, బ్రహ్మాండంగా తీర్చిదిద్దిన ఈ ఆలయం తెలంగాణ తిరుపతిగా చెప్పుకునే విధంగా నిర్మాణం జరిగింది. రాతి కృష్ణశిలలతో ఏర్పాటు చేసిన దేవాలయాన్ని నిన్ననే బ్రహ్మోత్సవాల సందర్భంగా నేను వెళ్లి, చూసి రావడం జరిగింది. చాలా అద్భుతంగా రూపు దిద్దుకున్న ఆ దేవాలయం యొక్క పునః ప్రారంభం ఎప్పుడెప్పుడా అని భక్తులంతా ఆతృతగా ఎదురుచూస్తున్న సమయం త్వరలోనే రాబోతున్నదని తెలియజేస్తున్నాను. ప్రతి పనిని స్వయంగా ముఖ్యమంత్రిగారు పర్యవేక్షించారు. ప్రతి విషయాన్ని అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు. సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. స్వరాష్ట్రంలో మన ఆలయాలకు మహర్దశ వచ్చిందని చెప్పవచ్చు. ఆలయాల పునర్నిర్మాణం కొరకు తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నది. దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ రాజరాజేశ్వర దేవాలయం, కాళేశ్వరం శ్రీ ముక్తేశ్వర దేవాలయం, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయం, బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం, కొమురవెల్లి

శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం, కొరివి శ్రీ వీరభద్రస్వామి దేవాలయం, కొండపోచమ్మ దేవాలయం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగింది అధ్యక్షా.

ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా కామన్ గుడ్ ఫండ్ క్రింద నిధులను వెచ్చించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నచిన్న దేవాలయాల పునర్నిర్మాణంతో పాటు అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నాము. ఇక్కడ మరో విషయాన్ని మీ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు మన ప్రాంత ఆలయాలకు కేవలం రూ.79.12 కోట్లతో మొత్తం 690 దేవాలయాల పనులు చేపట్టగా, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత కామన్ గుడ్ ఫండ్ క్రింద రూ.342.85 కోట్లతో 1612 దేవాలయాలకు సంబంధించిన అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది. ఈ నిధులు ఆలయాల పునరుద్ధరణ కొరకు మరియు బలహీన వర్గాల కాలనీల్లో ఆలయాల నిర్మాణం చేపట్టడానికి పది లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతుంది. అదే విధంగా ఇతర దేవాలయాలకు 20 శాతం కాంట్రిబ్యూషన్‌తో రూ.50 లక్షల పరిమితితో దేవాలయాల నిర్మాణం కొరకు నిధులు సమకూర్చడం జరుగుతుంది. శిథిలావస్థలో ఉన్న పురాతన ఆలయాల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని తెలియ జేస్తున్నాను. నూతనంగా నిర్మాణమైన దేవాలయాల పునః ప్రతిష్ట విషయంలో ఎటువంటి రాజకీయ జోక్యం చేసుకోకుండా, గొప్పగా దేవాలయ కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియ జేసుకుంటున్నాను.

10.10 రా. దేవాలయాల అభివృద్ధి కొరకు అర్చకులు ఆలయ ఉద్యోగుల సంక్షేమంతోపాటు ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు వసతులు కల్పించడమైనది. దేవాలయాల అభివృద్ధితోపాటు ఆలయ నిర్వహణ కూడా ముఖ్యమని భావించి నిర్వహణ సజావుగా జరగాలంటే అందులో పని చేస్తున్న అర్చకులకు, ఉద్యోగులు, సిబ్బంది, సంక్షేమం కూడా చూసుకోవాలి. వారందరికి కూడా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ ఉద్యోగులతోపాటు సమానంగా వేతనాలు ఇవ్వడం జరిగింది. గతంలో 15రోజులకు,20రోజులకు, నెలరోజులకు జీతాలు అందేవి. అటువంటిది వారందరికి ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగా వేతనాలు వస్తున్నాయో ఆ విధంగానే వీరికి కూడా ఇవ్వడం వల్ల వాళ్లంతా సంతోషంగా ఉన్నారని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రిగారు 90 వేల ఉద్యోగాలను ప్రకటించిన దాంట్లో దేవాదాయ శాఖకు సంబంధించి 84పోస్టులు డైరెక్ట్ రెక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయబోతున్నామని తెలియజేయడం జరుగుతుంది. ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో ఇప్పటివరకు 2641మంది అర్చకులకు ఆలయ ఉద్యోగ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతనాలు చెల్లిస్తారు. దీంట్లో ఆలయ బడ్జెట్ సిబ్బంది వేతనాలకు రూ.138కోట్లు కేటాయిస్తున్నాము. అంతేకాకుండా ధూప దీప నైవేద్యం క్రింద కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలుపెట్టి రూ.2500లు వాళ్లకు ఇచ్చేవారు. అప్పుడు 1805 దేవాలయాలకు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు 1840 దేవాలయాలకు ఈ దూపదీపనైవేధ్యం రూ.2500నుంచి రూ.6000లు పెంచడం జరిగింది. దానివల్ల రెండు వేల రూపాయలు ధూప దీప నైవేద్యం కొరకు నాలుగు వేల రూపాయలు వారి భృతి కొరకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఇప్పుడు జిహెచ్ఎంసిలో కొత్తగా ఈ సంవత్సరం కేటీఆర్‌గారు సమావేశాన్ని ఏర్పాటు చేసిన తర్వాత హైదరాబాద్‌లో ఉన్న జిహెచ్ఎంసి పరిధిలో 1736 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం ఇవ్వాలని చెప్పడం జరిగింది. అవి కూడా మంజూరై అవన్నీ కూడా రాబోయే రోజుల్లో కార్యరూపం దాల్చే కార్యక్రమం ఉండబోతున్నది. దీనికి పన్నెండున్నర కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని తెలియజేస్తున్నాను. ధూప దీప నైవేద్యం కొరకు గౌరవ వేతనం చెల్లించడానికి సంవత్సరానికి రూ.26.25కోట్లు వెచ్చిస్తున్నాము. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాలకు కూడా ఇప్పుడు ఇచ్చినది కాకుండా ఇంకా 1160 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవలే మంజూరు ఇవ్వడం జరిగింది. అతిత్వరలోనే

అసిస్టెంట్ కమీషనర్ల ద్వారా సర్వే చేయించి ఏ దేవాలయానికి ధూప దీప నైవేద్యం ఇవ్వవలసి ఉన్నదో గౌరవ శాసనసభ్యులతో సంప్రదించి ఈ కార్యక్రమాన్ని కూడా అతి త్వరలో ప్రయత్నం చేస్తాము. ఇప్పటివరకు 1736 దేవాలయాలకు, పాతవి 1840 దేవాలయాలకు, ఇప్పుడు చెప్పిన 1160 దేవాలయాలకు మొత్తం కలిపి రాష్ట్రంలో 6541 దేవాలయాలకు గానూ సంవత్సరానికి నలభై ఏడు కోట్ల తొమ్మిది వేల రూపాయలు ఖర్చు అవుతుంది. వీరికి ధూప దీప నైవేద్యం ఇవ్వడం మూలంగా కనీసం దేవాలయానికి ప్రతి రోజు వెళ్లి భక్తులకు అందుబాటులో ఉండి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరుగుతుంది. కచ్చితంగా ఇవ్వకుంటే అక్కడి గ్రామ సర్పంచులు కానీ లేదా దేవాలయ కమిటీ వారు పూజారిగారు ఎందుకు రాలేదని అడగడం కూడా జరుగుతున్నది. ఆ విధంగా గ్రామంలో ఒక పూజారి గారు ఉన్నారని అందరూ సంతోషపడుతున్నారు. ఈ ధూప దీప నైవేద్యం పెంచడం మూలంగా ప్రతి గ్రామంలో ఉన్న అర్చకులు కూడా సంతోషంగా ఉన్నారు.

భద్రాచలం సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం మరియు బ్రహ్మోత్సవాలు, జాతరలు ప్రతిఒక్కటి బ్రహ్మాండంగా నిర్వహించుకుని భద్రాది రాములవారి తలంబ్రాలను కొవిడ్ సమయంలో అక్కడకు రానటువంటి భక్తులకు కొరియర్ సేవల ద్వారా భక్తుల ఇంటికే పంపడం జరిగింది. అదేవిధంగా 36 ప్రధాన ఆలయాల్లో ఆన్‌లైన్ ద్వారా అర్చకులతో పూజలు చేయించుకునేందుకు భక్తులకు సౌకర్యం కల్పించడం జరిగింది. విదేశాల నుంచి కూడా భక్తులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుంటే ఇక్కడ వారి గోత్రం పేరిట చదివించి ప్రసాదాలు కూడా వాళ్లకు పంపడం జరుగుతున్నది. దానివల్ల మంచి ప్రయోజనం జరుగుతుందని ఎందరో మంది దాన్ని మెచ్చుకోవడం జరుగుతున్నది.

దేవాలయ భూముల పరిరక్షణ కొరకు ఇప్పటివరకు మేము కఠిన చర్యలు తీసుకొని మొత్తం ఎనభై వేల ఎకరాల భూములు ఉంటే దాదాపు ఇరవై వేల ఎకరాలకు పైననే అన్యాక్రాంతమయ్యాయి. ఇప్పటివరకు దాంట్లో 4,170ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇంకా అదే ప్రయత్నంలో ఉన్నాము. అటువంటి భూములు ఏదైనా ఉన్నట్లయితే రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత భూముల క్రింద నమోదు చేయడం జరిగింది కాబట్టి అవి అమ్మకాలు ఎక్కడ విక్రయాలు జరగకుండా ఆపడం జరిగింది. దీని వల్ల దేవాలయ భూములకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఎండోమెంట్ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు ఆ భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. మా అధికారులందరూ సహకరిస్తున్నారు.

అడవి విషయంలో గతంలో మనం చూసినట్లయితే తెలంగాణ రాష్ట్రం రాకముందు అడవులు పూర్తిగా ధ్వంసమైపోయాయి. ఎక్కడ కూడా అడవులు లేని పరిస్థితిని మనందరి కళ్లతో చూడడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ అటవీశాఖను ఎంతో ప్రోత్సహిస్తున్నారు. నాకు తెలిసి భారతదేశంలో ఉన్న పిసిసిఎఫ్‌లు కానీ ఇతర ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో తెలంగాణలో ముఖ్యమంత్రిగారు ఎంతైతే మాకు సహకరిస్తున్నారో, ఏ రాష్ట్రంలో కూడా ఇంతగా సహకరించడం జరగలేదని చెప్పారు. ఇన్నిసార్లు చర్చలు జరిపి ఎన్నో సందర్భాలలో ఈ అడవులను వృద్ధి చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది.

హరితహారంలో భాగంగా ముఖ్యమంత్రిగారు 33శాతానికి అడవులు పెంచే దిశగా ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు 24శాతం ఉన్న అడవులను 33శాతానికి గ్రీన్‌కవరేజ్‌గా తీసుకెళ్లాలని ప్రయత్నం జరుగుతున్నది. జంగల్ బచావో, జంగల్ బడావో నినాదంతో ఉన్నటువంటి అడవులను కాపాడుకుందామని కొత్తగా పచ్చదనాన్ని పెంచుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాము. మునుపెన్నడూ లేని విధంగా అటవీ ప్రాంతంలో రక్షణ, క్షీణించే అడవుల పునరుద్ధరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇప్పటివరకు హరితహారంలో 230కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యం పెట్టుకున్నాము. ఇప్పటివరకు 242కోట్ల మొక్కలను నాటాము. అందులో 85శాతం సర్వైవల్ ఉన్నట్లు రికార్డుల్లో ఉంది. గ్రామపంచాయతీల్లో, మున్సిపల్ వార్డుల్లో 85శాతం

సర్వైవల్ లేకుంటే ఆ సర్పంచ్‌పై కానీ, కౌన్సిలర్‌పైన కానీ, అక్కడున్న సెక్రటరీ పైగానీ చర్యలు ఉంటాయని చెప్పిన తర్వాత హరితహారంలో బ్రహ్మాండమైన కవరేజ్ రావడం జరిగింది. 2015నుంచి 2021వరకు పచ్చదనం 7.70 పెరిగినట్లు ISFRప్రకటించడం జరిగింది. ఇది హరితహారం కార్యక్రమం ద్వారా సాధించిన విజయమని సభకు తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్‌కు సంబంధించి అర్బన్ డే ఫౌండేషన్ హైదరాబాద్‌ను ట్రీ సిటీ ఆఫ్ ద వరల్డ్‌గా గుర్తించడం మన హైదరాబాద్ నగరానికి దక్కిన గౌరవమని భావిస్తున్నాము. కాంపా నిధులతో ప్రస్తుతం ఉన్న అడవులు వన్యప్రాణుల సంరక్షించి మొక్కల పెంపకం, సహజ పునర్జీవన, భూసార తేమ పరీక్షకు అడవుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఏర్పాటు చేస్తున్నాము. నేషనల్ పార్కు, టైగర్ రిజర్వ్‌లు, వన్యప్రాణుల అభయారణ్యాలు, అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహాయం అందిస్తుంది. మానవ జంతు సంఘర్షణలు తగ్గించడం, పరిహార ప్యాకేజీలను పెంచడానికి రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామపంచాయతీ మున్సిపాలిటీలలో మొక్కలను నాటి సంరక్షించేందుకు వాటికి వార్షిక బడ్జెట్‌లో పదిశాతం హరిత బడ్జెట్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. 12750 నర్సరీలు ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీ ఉన్నది. మున్సిపల్ ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా నర్సరీలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున నర్సరీలను ఏర్పాటు చేసుకుని నర్సరీలను అభివృద్ధి చేసుకోవడం జరుగుతున్నది. దాదాపు 12750 గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు , ట్రెయిలర్స్, టాంకర్స్ కూడా కొనుగోలుచేసి మొక్కలను రక్షించుకోవడం జరుగుతున్నది. ఇప్పటివరకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 1418మంది ఉద్యోగులు సిబ్బంది విధుల్లో చేరారు. 1598పోస్టులు ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని ఈ శుభసందర్భంగా తెలియజేస్తున్నాను.

10.20 రా. ప్రజల భాగస్వామ్యంతో అమూల్యమైన అటవీ సంపదను కాపాడుకునేందుకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అటవీ సంపదను కాపాడాలనే లక్ష్యంతో, అటవీ నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్ట సవరణలు చేసి పోలీసు శాఖ సహకారంతో నేరగాళ్ళపై పి.డి యాక్టు క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతుంది. దట్టమైన అడవి ప్రాంతంలో అక్రమ చెట్లు నరికివేతను, స్మగ్లింగ్ ఆక్రమణను అరికట్టేందుకు బేస్ క్యాంపులలో స్థానిక ట్రైబల్, నాన్-ట్రైబల్ వాచర్లతో నిఘా పెట్టడం జరిగింది. కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. అడవుల రక్షణతోపాటూ త్రాగునీటి కోసం వన్యప్రాణులు జనారణ్యంలోకి రాకుండా అటవీ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుంది. అడవులలో నీటి సమస్యను నివారించే చర్యలలో భాగంగా, అడవులలో జంతువులకు త్రాగునీటి సౌకర్యం కలిగించడానికి అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

ప్రతి వేసవి కాలంలో వాగులూ, వంకలూ ఎండిపోయి త్రాగునీటికి ఇబ్బంది కలిగిన పరిస్థితుల్లో అడవుల్లో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసి, సాసర్‌ప్లేట్లు కూడా ఏర్పాటు చేసిన తరువాత వన్యప్రాణుల నీటి సమస్యను తీర్చడం జరుగుతుంది. సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం వల్ల జంతువులు ఆ సాసర్‌ప్లేట్లల్లో నీరు త్రాగడాన్ని చూడడం కూడా జరుగుతుంది. శాఖాహార జంతువుల కోసం గడ్డి క్షేత్రాలను బాగా పెంచడం జరిగింది. అడవిలో జంతువుల వేటను అటవీశాఖ అధికారులు పూర్తిగా నిరోధించారు. జంతువుల వేట తగ్గిపోయింది. నగర పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఉండే అటవీ ప్రాంతంలో రక్షిత చర్యలు చేపట్టడంతోపాటూ నగర పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు అర్బన్ ఫారెస్టు పార్కులను ఏర్పాటు చేస్తున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 109 అర్బన్ పార్కులు నిర్మాణ లక్ష్యం కాగా, ఇప్పటివరకు 56 అర్బన్‌పార్కుల అభివృద్ధి పనులు పూర్తి కాగా, 37 పార్కులు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మరో 16 పార్కులను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి.

మిగిలిన 56 పార్కుల అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవికాక అదనంగా మరొక 70 అర్బన్ ఫారెస్టు పార్కులు ప్రగతిలో ఉన్నాయి. దీనిద్వారా 1.77 లక్షల ఎకరాలలో రెండుకోట్లపైబడి మొక్కలను నాటుతాము. అటవీ విస్తీర్ణ మార్పులను పర్యవేక్షించడానికి ప్రణాళికలో remote sensing GIS, GPS లాంటి సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని అటవీ శాఖ వినియోగించుకుంటుంది.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తున్నది. అటవీ యాజమాన్యం విద్యార్థులను తీర్చిదిద్దుతారనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు FCRI ను 2016 వ సంవత్సరంలో B.Sc Forestry ని ప్రారంభించారు. 2020–21 సంవత్సరం నుంచి ములుగులో M.Sc అటవీ కోర్సును ప్రవేశపెట్టడం జరిగింది. అటవీ కళాశాలను ప్రారంభించిన అనతికాలంలోనే ఇక్కడ చదువుతున్న విద్యార్థులు దేశవిదేశాల్లోని ప్రఖ్యాత యూనివర్సిటీలలో సీట్లు సంపాదించుకున్నారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. సిద్దిపేట జిల్లాలోని ములుగులో ప్రస్తుతం ఉన్న ఫారెస్టు కళాశాల ప్రాంగణంలో కొత్తగా అటవీ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. అటవీశాఖతోపాటూ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వివిధ శాఖలు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నాయి.

జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణలో మరింత అవగాహన పెంచేందుకు తెలంగాణ జీవ వైవిధ్య మండలి కృషి చేస్తున్నది. దీనితోపాటూ శాస్త్ర, సాంకేతిక కార్యకలాపాలను రూపొందించడం, ప్రణాళిక సమన్వయాన్ని అభివృద్ధి పరచడం కోసం కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర సాంకేతిక మండలి పనిచేస్తుంది. పాఠశాల, కళాశాల మరియు విశ్వవిద్యాలయ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థుల నైపుణ్యాలు వెలికి తీయడం, ప్రాజెక్టులను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు TSCOST చేస్తుంది. విద్యార్థులలో పర్యావరణ క్రమశిక్షణను వ్యాప్తి చేయడం, విద్యా సంస్థలను పర్యావరణ సంబంధిత కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో జాతీయ హరితదళాల డైరెక్టరేట్ పనిచేస్తుంది. పచ్చని రాష్ట్రంగా చేసి, ఆరోగ్యకరమైన వాతావరణంలో మనం జీవించేటట్లు, రానున్న తరాలకు మంచి పర్యావరణం అందించడం ప్రభుత్వ సంకల్పం. ఈ మంచి కార్యక్రమాలలో అందరూ భాగస్వామ్యమై ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను.

గౌరవ తుంగతుర్తి శాసనసభ్యులు యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి కోటి రూపాయలు అందించారు. ఈ దేవాలయం సూర్యాపేట జిల్లాలో ఉన్నది. సుమారు 750 సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయము. ఈ దేవాలయ అభివృద్ధిలో భాగంగా రాతిమండపానికి రూ.51.45 లక్షలు, విమాన గోపురానికి రూ.14 లక్షల రూపాయలు, మండపం స్లాబ్‌కు రూ.20.51 లక్షలు, ఇతరత్రా అభివృద్ధి పనుల కొరకు రూ.14 లక్షలు కేటాయించాము. దీని మొత్తం ఎస్టిమేట్లు రూ.7.30 కోట్లు. కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులలో వీటిని తప్పకుండా పరిశీలిస్తాము.

గౌరవ శాసనసభ్యులు భట్టి విక్రమార్క గారు CGF(Common Good Fund) నిధుల కొరత ఉందని చెప్పారు. CGF నిధులకు ఎక్కడా కొరతలేదు. నిర్మాణం చేసే పనులకు ఇంతవరకు ఎక్కడా కూడా బిల్లులను ఆపలేదు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా నిధులను కేటాయించడం జరిగింది. ఎందుకంటే దేవాలయాన్ని నిర్మించాలంటే ఒకటి నుంచి రెండు సంవత్సరాల టైం పడుతుంది. దేవాలయాల నిర్మాణానికి సంబంధించిన విషయంలో ఎక్కడా కూడా బిల్లులు ఆగలేదు. అలాంటి సంఘటనలు ఏవైనా ఉంటే, మా దృష్టికి తీసుకువస్తే, వెంటనే బిల్లులు చెల్లిస్తామని తెలియజేస్తున్నాను.

మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్– ఉమ్మడి రాష్ట్రంలో 33 శాతం ఉండేది, ఇప్పుడు దానిని 20 శాతానికి తగ్గించి, 50 లక్షల రూపాయలు లిమిట్‌ని పెట్టాము. 20% కాంట్రిబ్యూషన్‌లో 10 లక్షలను చెల్లిస్తే, ప్రభుత్వం Common Good Fund క్రింద 40 లక్షల రూపాయలను ఏర్పాటు చేస్తుంది. ఈ విధంగా ఇప్పటివరకు దేవాలయాల నిర్మాణాలు

జరుగుతున్నాయి. ప్రజలందరూ సంతోషంగానే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 1612 దేవాలయాలకు రూ.342 కోట్లు మంజూరు చేశాము. ప్రస్తుతం రూ. 79.32 లక్షలతో 324 దేవాలయాల నిర్మాణం/అభివృద్ధి పూర్తి అయింది. దాదాపు 121.15 కోట్ల రూపాయలతో 550 దేవాలయాలకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయి. గతంలో వీకర్ సెక్షన్ కాలనీలలో దేవాలయాలకు కేవలం 3 లక్షల రూపాయలనే ఒక దేవాలయానికి ఇచ్చేవారు. ఆ మూడులక్షలతో పనులు ఏమీ జరగవు అని ముఖ్యమంత్రిగారు దానిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. దేవాలయానికి స్థానికులు ఇచ్చే విరాళాలలోని రెండు లక్షల రూపాయలతో దేవాలయ ప్రహరీగోడని నిర్మించుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వీకర్ సెక్షన్ కాలనీలలో దేవాలయాన్ని ఏర్పాటు/అభివృద్ధి చేయాలని చాలా మంది గౌరవ సభ్యులు కోరారు, తప్పకుండా దానికి సంబంధించిన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటికే చాలా సమయం అయింది కాబట్టి కట్‌మోషన్లు ఏమైనా ఉంటే వాటిని విత్‌డ్రా చేసుకుని దేవాదాయ, ధర్మాదాయ, అటవీ పరిరక్షణకు సంబంధించిన ఈ బిల్లును ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Any clarifications?

శ్రీ బాల్కసుమన్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానంలో చాలా విషయాలు చెప్పారు. ధన్యవాదాలు. ముఖ్యంగా మా దగ్గర ఉమ్మడి ఆదిలాబాద్, తెలంగాణకు సంబంధించి ప్రాణహిత పుష్కరాలు చాలా ముఖ్యమైనటువంటి పుష్కరాలు. వచ్చే ఏప్రిల్ 13వ తారీఖు నుంచి 24వ తారీఖు వరకు ప్రాణహిత పుష్కరాలు జరుగుతాయి. ఇప్పటి వరకు కొన్ని ఘాట్లు, కొన్ని అప్రోచ్ రోడ్ల నిర్మాణం, లైటింగ్ సదుపాయాలు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి కొన్ని వసతులు, చిన్నపిల్లలకు ఇబ్బంది కలుగకుండా కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని గతంలో నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేశాను. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి, మంత్రిగారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక సమీక్షను పెట్టుకున్నాము. ఈ ప్రాణహిత పుష్కరాలకు కొన్ని నిధులను వీలైనంత తొందరలో మంజూరు చేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది - చాలా దేవాలయాలకు సంబంధించి కొన్ని నిధులను కేటాయిస్తామని మంత్రిగారు చెప్పారు. మా చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొన్న శివరాత్రిరోజున జైపూర్ మండలంలోని వేయిలింగాల శివాలయం దగ్గరకు గౌరవ మంత్రిగారు వచ్చారు. అది చాలా ప్రసిద్ధమైనటువంటి శైవక్షేత్రం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే పెద్ద శైవక్షేత్రం. ఆ దేవాలయం అభివృద్ధికి, కోటపల్లి మండలంలోని కాలభైరవ దేవాలయం అభివృద్ధికి, మందమర్రి మండలంలోని గాంధారి ఖిల్లా వద్ద ఉన్న గాంధారి మైసమ్మని అక్కడ వున్న నాయక్‌లు, గోండ్లు ఆరాధ్య దైవంగా కొలుస్తారు. అక్కడ గాంధారి మైసమ్మ జాతర చాలా గొప్పగా జరుగుతుంది. అదేవిధంగా రామకృష్ణాపూర్ దగ్గర R.K.1A Mine పక్కన ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గరికి లక్షల మంది భక్తులు వస్తారు. కాబట్టి దాని అభివృద్ధి కోసం కొన్ని నిధులు మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అటవీశాఖకు సంబంధించి సభ్యులు మాట్లాడారు. మా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసన సభ్యులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, పంచాయతీరాజ్‌శాఖ, ఆర్‌అండ్‌బి శాఖ, నేషనల్ హైవేస్‌కు సంబంధించిన అధికారులతో గతంలో అరణ్యభవనంలో ఒక జాయింట్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

10.30 రా. వాటన్నింటిని కూడా త్వరితగతిన క్లియర్ చేయాలని కోరితే కొంత వరకు కదలిక వచ్చినందున దానిని వేగవంతం చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. కొన్ని గ్రామాలలో FRC కమిటీలు ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల రిక్వెస్టులు వచ్చినా వాటిని పక్కన పడేశారు. అటువంటి FRC కమిటీలు ఏర్పాటు కాని కొన్ని గ్రామాలకు సంబంధించి కలెక్టర్ల ద్వారా నివేదికలు తెప్పించి అక్కడ కూడా FRC కమిటీలు ఏర్పాటుచేయడంతోబాటు పోడు భూముల సమస్యను కూడా పరిష్కరించాలి. చాలా మంది రైతులు

మమ్ములను క్షేత్రస్థాయిలో అడుగుతున్నారు కాబట్టి, FRC కమిటీలు ఏర్పాటు చేయని గ్రామాల్లో అంటే డిమాండ్ ఉన్నచోట కలెక్టర్ల ద్వారా నివేదికలు తెప్పించి FRC కమిటీలు ఏర్పాటు చేసి పోడు భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతూ ఈ అంశాలకు సంబంధించి గౌరవ మంత్రిగారు పాజిటివ్‌గా సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీమతి డి.అనసూయ :- అధ్యక్షా, దేవదాయ శాఖ మంత్రిగారు మేడారం ప్రాంతానికి వచ్చి జాతర పూర్తి బాధ్యతను తీసుకోవడమే కాకుండా వారి శాఖ నుంచి నిధులు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పోడు భూముల సమస్యకు సంబంధించి శాసనసభ వేదికగా గౌరవ ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన విధంగా నవంబరు,8 నుంచి డిసెంబరు 8వ తారీఖు వరకు పిటిషన్లను తీసుకోవడం జరిగింది. ట్రైబల్ కమిటీ, గౌరవ మంత్రి సత్యవతి రాథోడ్ అధ్యక్షతన తీసుకోవడం జరిగింది. తీసుకున్న పోడు భూముల పట్టాలకు సంబంధించిన దరఖాస్తులు తిరస్కరించారా, యాక్సెప్ట్ చేయడం జరిగిందా అనే విషయాలు ఇప్పటివరకు తెలియదు. కానీ అటవీ అధికారుల దాడులు మాత్రం ఆగడం లేదు. అటవీ అధికారులు వచ్చి భూములలో పెద్ద పెద్ద ట్రెంచులు కొట్టడం, త్రవ్వడం జరుగుతోంది. మొన్నటికి మొన్న నేను కూడా వెళ్లి సదరు బండ్ల తాళాలు తీసుకుని రావడం జరిగింది. పాకాల కొత్తగూడెం మండలంలో రాత్రి కూడా ట్రైబల్ వ్యక్తిని తీసుకెళ్లి రాత్రంతా కొట్టినట్లుగా మా దృష్టికి రాగా - నేను రాత్రి డియఫ్ఓ గారితో మాట్లాడితే తెల్లారి వదిలిపెట్టడం జరిగింది. చాలా ఇబ్బందులు పెడుతున్నారు. ఫారెస్టును కాపాడుకోవాలని మాకు కూడా ఉంది. అడవుల నుంచి కాయ, గడ్డ, పండు మొదలైనవి దొరుకుతాయి. జీవనాధారంగా బ్రతికే వారికి తిండి కూడా దొరుకుతుంది. సాగులో ఉన్న భూములకు సంబంధించి ప్రభుత్వం పట్టాలిస్తామని ఒక నిర్ణయం తీసుకున్నది. ఇచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి, ఇంతలోనే అటవీ అధికారులు భూములపై వచ్చి ట్రెంచులు కొడుతున్నారు. ప్రభుత్వం క్లియర్‌గా నిర్ణయం తీసుకునే వరకు నిలుపుదల చేసే విధంగా మంత్రిగారు ఇక్కడి నుంచే సరైన మార్గదర్శకాలను ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యులు బాల్క సుమన్‌గారు చెప్పినట్లుగా ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేయడం కోసం నిధులు వస్తే కూడా అటవీ అధికారులు చేసుకోనివ్వడం లేదు. మారుమూల ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు కనీసం అంబులెన్స్ రావాలన్నా, హాస్పిటల్‌కి రావాలన్నా ఇబ్బందిగా ఉంది. ఈ విషయం గురించి గౌరవ మంత్రిగారు అధికారులకు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను. నేను మొదటి నుంచి చెబుతున్నదేమంటే ఫారెస్టు అధికారులకు డెవలప్‌మెంట్ అధికారులకు మధ్య గొడవ అవుతుంటే నేను ఎన్నిసార్లని వెళతాను. ఎవరైనా ఇండివిజువల్‌గా వెళ్లకుండా ఒక ఐఏయస్ అధికారిని లేదా ఎవరైనా బాధ్యుల్ని ట్రైబల్స్ తరపున, ఐటీడీఏ తరపున లేదా ఒక శాఖ నుంచి అధికారిని నియమించాలని కోరుతున్నాను. మేము అక్కడికెళ్లి పిటీషన్లు ఇచ్చుకుంటాము. ఒక్కొక్క రోడ్డు గురించి ఒక్కొక్క అధికారి దగ్గరికి తిరగాలంటే కష్టమవుతోంది.

మాకు ఐటీ రంగం లేదు, పరిశ్రమలు లేవు, వేరే ఉద్యోగాలు వచ్చే అవకాశం అంతకంటే లేదు, కాబట్టి కనీసం ఈ అడవి ఉద్యోగాలైనా స్థానికులకు ఇవ్వాలని కోరుతున్నాను. టెంపుల్‌కి సంబంధించి మా దగ్గర గోదావరి పరీవాహక ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న మంగపేట మండలం మల్లూరు గుట్టల మధ్య పురాతనమైన లక్ష్మీనరసింహస్వామి గుడి ఉంది. చిన్న చిన్న దేవాలయాలను డెవలప్ చెద్దామని అనుకుంటే ఫారెస్టువారు వచ్చి కూలగొడుతున్నారు, అవి చాలా పురాతనమైనది. గౌరవ దేవదాయ శాఖ మంత్రిగారిని కూడా ఆహ్వానిస్తున్నాము, ఏప్రిల్, మే మాసంలో కళ్యాణం కూడా జరుగుతుంది. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున వస్తారు కాబట్టి గుడి అభివృద్ధికి నిధులు ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పాకాల చెరువును ఆనుకుని కాకతీయుల కాలం నాటి గుడి ఉంది, దానిని కూడా అభివృద్ధి చేయాలి. నర్సంపేట శాసనసభ్యులు శివరాత్రికి ఎప్పుడూ అక్కడికి వచ్చి పూజలు

చేస్తారు. పాకాల పక్కన ఉన్న రామప్ప టెంపుల్‌కి నర్సంపేట ప్రాంతం వారు కూడా వస్తారు. అదేవిధంగా కొన్ని కొన్ని గ్రామాలలో దేవాలయాలకు ప్రహరీ గోడలు అడుగుతున్నారు. సీడీయఫ్‌లో వాటికి అవకాశమేమైనా ఉంటే బాగుంటుందని నేను కోరుతున్నాను. బహుజనులు, దళితులు, గిరిజన పూజారులకు కూడా ధూప, దీప నైవేద్యాల కోసం నిధుల కేటాయింపు గురించి ఆలోచించాలని కోరుతున్నాను. కేవలం వెంకటేశ్వరస్వామి టెంపుల్, సాయిబాబ టెంపుల్, ఆంజనేయస్వామి టెంపుల్, శ్రీరాములవారి టెంపుల్‌కే కాకుండా తెలంగాణ గ్రామదేవతలకు పెట్టింది పేరు కాబట్టి బహుజనుల యొక్క అస్థిత్వాన్ని, ఆచారాలను, సాంప్రదాయాలను పూజించే పూజారులకు కూడా కచ్చితంగా.....

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాల్క సుమన్‌గారు, ప్రాణహిత పుష్కరాలు 13 ఏప్రిల్ నుంచి 24 ఏప్రిల్ వరకు ఉంటాయన్నారు, ఇప్పటివరకు జరిగిన పుష్కరాలు కూడా బ్రహ్మాండంగా నిర్వహించుకున్నాము. తుంగభద్ర పుష్కరాలు కూడా బ్రహ్మాండంగా నిర్వహించుకున్నాము. ప్రాణహిత పుష్కరాలు కూడా గౌరవ సభ్యులు చెప్పిన విధంగా ప్రపోజల్స్ వచ్చాయి, వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. శివాలయం, జైపూర్ మండలంలో కాలభైరవ స్వామి, గాంధారి మైసమ్మ, సమక్క, సారలమ్మ గద్దెలు వీటన్నింటికి నిధులు ఇవ్వడానికి ప్రపోజల్స్ తెప్పించుకుని తగిన ఏర్పాట్లు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఫారెస్టులో ఉన్న రోడ్ల సమస్యలను పూర్వ ఆదిలాబాద్ జిల్లాలో అందరి శాసన సభ్యులతో కలిసి సమావేశం పెట్టి రెవ్యూ చేసుకున్న తరువాత ఇప్పటికే 80 రోడ్లకు మనము క్లియరెన్స్ ఇచ్చాము. మొదటి ఫేజులో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారు ఫారెస్టుకి నిధులు ఇచ్చే ఏర్పాటు చేసినట్లైతే, సెకండ్ ఫేజు కూడా తొందరగా ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతుంది. సభలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మంత్రులు ఉన్నారు, వారిద్దరు కలిసి తొందరగా నిధులు ఇచ్చినట్లైతే సెకండ్ ఫేజు కూడా పూర్తవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. FRC ట్రైబల్స్‌కు సంబంధించి ట్రైబల్ అధికారులు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి దానిని పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

గౌరవ సభ్యురాలు అనసూయ ధూప, దీప నైవేద్యం, పోడు భూములతోబాటు మరికొన్ని విషయాలను ప్రస్తావించారు. ముఖ్యంగా పోడు భూముల విషయంలో వచ్చిన క్లైయిమ్స్‌ను గిరిజన శాఖవారు పరిశీలిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో హామీ ఇచ్చిన విధంగా తప్పకుండా పూర్తిగా నెరవేర్చడానికి కొద్దిగా సమయం పడుతుంది. ఎందుకంటే క్లైయిమ్స్ అనుకున్న దానికంటే చాలా ఎక్కువ వచ్చాయి అంటే ఒక్కొక్క కుటుంబంలో ముగ్గురు, నలుగురు దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది. వాటిని గిరిజన సంక్షేమ శాఖ నుంచి వెరిఫై చేసి ఫారెస్టు, రెవెన్యూ అధికారులతో కరెక్టుగా సవరించి తప్పకుండా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాటను నెరవేరుస్తామని తెలియజేస్తున్నాను. పోడు భూములకు సంబంధించి ఎక్కడా ట్రెంచ్ కొట్టవద్దని ఫారెస్టు అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులలో బి.టి రోడ్లను రెన్యూవల్ చేయాలన్నా మనం ఫారెస్టు పర్మిషన్ తీసుకోవాలి.

10.40 రా. బి.టి రెన్యువల్ చేయాలన్నా ఫారెస్ట్ పర్మిషన్ తీసుకోవాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి నిబంధనలు కఠినంగా ఉన్నందున కొంత సమయం పడుతున్నది. పర్మీషన్ తీసుకొని బి.టి రెన్యువల్ గాని ఇంకొకటి గాని చేసుకోవచ్చు. PCCF గారు కొత్తగా వచ్చారు, వారు నోట్ చేసుకున్నారు. ఫారెస్టు అధికారులు కూడా ఇల్లీగల్‌గా అడవిని నరకుండా చూడాల్సి ఉంటుంది.

(సభ్యులు బాల్క సుమన్ నుంచి అంతరాయం)

అటువంటిది ఏదైనా ఉంటే సామరస్యంగా ప్రయత్నం చేయాలి తప్ప దౌర్జన్యం చేయడం, వాళ్లను రాత్రంతా ఉంచడం వంటి పనులు చేయొద్దని మీద్వారా తెలియజేస్తున్నాను.

సోదరి సునీత గారు ధూప, దీప నైవేద్యాల గురించి చెప్పారు. దీంట్లో కేవలం వేంకటేశ్వరస్వామి వారి దేవాలయాలకే కాకుండా విశ్వకర్మ దేవాలయాలకు, సేవాలాల్‌కు చెందిన దేవాలయాలకు కూడా ధూప,దీప నైవేద్యాలకు డబ్బులు ఇస్తున్నాము. సభ్యురాలు మొదటిసారి అడుగుతున్నారు. వారు కూడా అడిగినట్లైతే తప్పకుండా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, ఇవ్వాళ 12 గంటలు తమరి ఆధ్వర్యంలో సభ నడిపించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభ ఎన్ని రోజులు నడిచింది అనేది ముఖ్యం కాదు ఎన్ని గంటలు క్వాలిటేటివ్‌గా నడిచిందనేది ముఖ్యం అని చెప్పడానికి ఇదొక మచ్చు తునక మాత్రమే కాదు ఇదొక లివింగ్ ఎగ్జాంపుల్. కాబట్టి ఇప్పటికైనా మా భట్టి గారు, మా శ్రీధర్‌బాబు గార్లు మనందరం ఎంత కష్టపడుతున్నామనేది అర్థం చేసుకోవాలి గాని వట్టిగనే సభ 45 రోజులు నడపాలనేది ముఖ్యం కాదు. మరీ ముఖ్యంగా సభలోని అన్ని పార్టీల సభ్యులు సహకరించినందుకే ఇంత సజావుగా ఇన్ని గంటలు సభను నడుపుకోగలిగామని తెలియజేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

MR. DEPUTY SPEAKER:- Discussions and reply on Demands for Grants for 2022-2023 are concluded. Now, voting on Demand for Grants.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

82. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 13,686,26,02,000/- for School Education by Rs. 100/-.

Private Schools managements are charging heavy fees, causing great hardship to the middle class people.

83. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 13,686,26,02,000/- for School Education by Rs. 100/-.

Mid day Meals supplied in the Schools are of most inferior quality.

84. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 13,686,26,02,000/- for School Education by Rs. 100/-.

Proper Toilets are not being provided in schools there by specially Girl students are facing lot of problems.

85. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 13,686,26,02,000/- for School Education by Rs. 100/-.

Government is not able to supply the Uniforms and Text Books in time.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

86. Sri Turupu Jayaprakash Reddy:- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

Lands of Osmania University is being allotted to private persons for construction of Buildings, commercial Complexes.

87. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

Large scale scarcity of Lecturer posts in prevailing. Students are suffering.

88. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

Due to allocation of minimum budget to Universities, quality education is not able to be provided and also development of Universities has come to stand still.

89. Smt. Anasuya Dansari:- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

వివిధ విశ్వ విద్యాలయాలల్లో అధ్యాపక, బోధనేతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందువల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.

90. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,962,78,59,000/- for Higher Education by Rs. 100/-.

Government Universities are being totally neglected and Private Universities are encouraged in the State.

DEMAND NO. XIV - TECHNICAL EDUCATION

91. Sri Turupu Jayaprakash Reddy:- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక ఐ.టి.ఐ. కేంద్రాలలో సరైన మౌలిక సదుపాయాలు లేనందుకు.

92. Sri Turupu Jayaprakash Reddy:- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

అనేక ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల సందర్భాల్లో మేరిట్‌కు తిలోదకాలు ఇస్తున్నందుకు.

93. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

అనేక ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రమాణాల మేరకు మౌలిక సదుపాయాలు లేనందుకు.

94. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

ఐ.టి.ఐ. మరియు పాలిటెక్నిక్ బోధకుల వేతనాలలో వ్యత్యాసం ఉంటున్నందుకు.

95. Sri Turupu Jayaprakash Reddy:- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 394,93,38,000/- for Technical Education by Rs. 100/-.

అనేక పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉన్నందుకు.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

96. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి చర్యలు తీసుకోనందుకు.

97. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో ఫిజికల్ ఫిట్‌నెస్ మరియు ఫిజికల్ లిటరసి కేంద్రాల ఏర్పాటుకు చర్యలను తీసుకోనందుకు.

98. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

ప్రస్తుత రంజీ క్రికెట్ పోటీలకు వేదికగా హైదరాబాదు అర్హతను దక్కించుకోనేందుకు చర్యలను తీసుకోనందుకు.

99. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

హైదరాబాద్‌లోని ఉప్పల్ అంతర్జాతీయ స్టేడియం నిర్వహణ విషయమై నిర్లక్ష్యదోరణిని చూపుతున్నందుకు.

100. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 176,64,57,000/- for Sports and Youth Services by Rs. 100/-.

హైదరాబాద్‌లోని క్రికెట్ అసోషియేషన్ పాలక మండలి సభ్యుల మధ్య సమన్వయాన్ని కల్పించే విషయంలో వైఫల్యం చెందుతున్నందుకు.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

101. Sri Duddilla Sridhar Babu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,711,03,29,000/- for Medical and Health by Rs. 100/-.

Financial benefit of Rs. 50,000/- to the family members of the patients who lost their lives due to Covid - 19.

102. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,711,03,29,000/- for Medical and Health by Rs. 100/-.

Several infrastructure like CT Scan, X-ray machine and others are not functioning properly and no technicians are available in government hospitals.

103. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,711,03,29,000/- for Medical and Health by Rs. 100/-.

Due to negligent attitude of the staff of the Niloufer hospital several newly born children have lost lives.

104. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,711,03,29,000/- for Medical and Health by Rs. 100/-.

Employees health cards are not being accepted similarly Arogyasree patient are not been admitted in private hospitals.

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

105. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Beatification and purification of Musi river have not taken up. Large scale encroachments on either side of musi river are taking place, no check.

106. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Permission given for the illegal constructions under GHMC and other parts of the state, no action has taken on them. But illegal structures are being demolished.

107. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Several people including political leaders have violated G.O.Ms. 111 and constructed huge Constructions and Farm Houses, Surroundings of Himayat Sagar and Osman Sagar.

108. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Government has failed in taking up the purification of Hussain Sagar Lake in Hyderabad.

109. Sri Bhatti Vikramarka Mallu :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 10,590,91,81,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-.

Government has failed in the extension of the Metro Rail from M.G.B.S. - Faluknuma to Rajiv Gandhi International Airport.

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

110. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Un-organised sector Labour is not being provided with minimum wages.

111. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Eradication of Child Labour in various Factories and Hotels is not being controlled.

112. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Regarding most inferior quality of Food is being supplied in various Hostels, no check.

113. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Building Construction Labour are not been given their rights. Government failed to protect their rights.

114. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 511,37,62,000/- for Labour and Employment by Rs. 100/-.

Several factories and companies are generating huge pollution there by causing health hazards to the common people, no check.

DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

115. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చిన్న దేవాలయాల జీర్ణోద్ధరణకు చర్యలు తీసుకోనందుకు.

116. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చిన్న దేవాలయాల మాన్యాలు అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ చర్యలు తీసుకోనందుకు.

117. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

శిధిలావస్థకు చేరుకుంటున్న అనేక ప్రముఖ దేవాలయాల మరమ్మత్తులకు చర్యలు తీసుకోనందుకు.

118. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక దేవాలయాల్లో పారిశుద్య నిర్వహణ సరైన విధంగా లేనందుకు.

119. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 411,04,71,000/- for Administration of Religious Endowments by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక దేవాలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ సిబ్బంది సంక్షేమానికి సరైన చర్యలు తీసుకోనందుకు.

DEMAND NO. XXIX - FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

120. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల అడవులు అక్రమంగా నరికివేత ఘటనలను అరికట్టలేక పోతున్నందుకు.

121. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

Greater Hyderabad పరిధిలోని అనేక పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్య వ్యర్థాల ఘటనలను నియంత్రించ లేక పోతున్నందుకు.

122. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు రవాణాకు సరైన సదుపాయాలను ఏర్పాటు చేయనందుకు.

123. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

రాష్ట్రంలోని అనేక చోట్ల పారిశ్రామిక వ్యర్థాల కారణంగా నీటి వనరులను కాలుష్యం బారిన పడకుండా పరిరక్షింప చేయలేక పోతున్నందుకు.

124. Sri Komatireddy Rajgopal Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,419,35,43,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-.

వన్య మృగాల రక్షణకు సరైన రక్షణ చర్యలు తీసుకోనందుకు.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

125. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism Art and Culture by Rs. 100/-.

మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పరిసరాలను టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయుటకు తగినన్ని నిధులను కేటాయించనందుకు.

126. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism Art and Culture by Rs. 100/-.

టూరిజం శాఖ పరిధిలోని హోటల్స్ నిర్వహణ బాధ్యత నుండి తప్పుకుంటున్నందుకు

127. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism Art and Culture by Rs. 100/-.

రాష్ట్రేతర ప్రాంతాలలోని అనేక పర్యాటక ప్రాంతాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించనందుకు.

128. Smt. Anasuya Dansari :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism Art and Culture by Rs. 100/-.

టూరిజం శాఖ వారి బస్సుల మరమ్మత్తులకు సరైన సౌకర్యాలను కల్పించనందుకు.

129. Sri Turupu Jayaprakash Reddy :- Deputy Speaker Sir, I beg to move :

To reduce the allotment of Rs. 849,76,43,000/- for Tourism Art and Culture by Rs. 100/-.

రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు లభించినప్పటికి దానిని తగినట్లుగా అభివృద్ధి చేయడానికి నిధులను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనందుకు.

MR. DEPUTY SPEAKER:- Cut Motions from 82-129 are moved:

The question is:

"That the Cut Motions from 82 to 129 are before the House"

(PAUSE)

The Motion was negatived and the Cut Motions were lost.

I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs.13,686,26,02,000/- under Demand No.XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.1,962,78,59,000/- under Demand No.XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.394,93,38,000/- under Demand No.XIV (14) – Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs.176,64,57,000/- under Demand No.XV (15) – Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs.849,76,43,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.10,711,03,29,000/- under Demand No.XVI (16) – Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs.10,590,91,81,000/- under Demand No.XVII (17) – Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs.511,37,62,000/- under Demand No.XX (20) – Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs.411,04,71,000/- under Demand No.XXVI (26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs.1,419,35,43,000/- under Demand No.XXIX (29) – Forest, Science, Technology and Environment."

(PAUSE)

The Motion was carried and the Demands were granted.

Now the House is adjourned to meet again at 10.00 A.M. on Monday, the 14th March, 2022.

(The House then adjourned at 10.45 PM)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad."